పదార్థము :- ఓ మానవులారా! (తత్) ఆ సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సనాతనుడు, అనాది, సచ్చిదానందస్వరూపుడు, నిత్యుడు, శుద్ధుడు, బుద్ధుడు, ముక్తస్వభావుడు, న్యాయకారి, దయాళువు, జగత్స్రష్ట, విశ్వ ధారణకర్త, సర్వప్రాణులయందు అంతర్యామియగునాతడు (ఏవ) మాత్రమే (అగ్నిః) జ్ఞానస్వరూపుడు, స్వయంప్రకాశకు డగుటచే అగ్ని (తత్) ఆతడు (ఆదిత్యః) ప్రలయకాలమున అందరిని గ్రహించువాడగుటచే ఆదిత్యుడు (తత్) ఆతడు (వాయుః) అనంతశక్తిమంతుడు మరియు సర్వమును ధరించువాడు. కావున వాయువు (తత్) ఆతడు (చన్ద్రమాః) ఆనందస్వరూపుడు మరియు ఆనందకారకుడగుటచే చంద్రుడు (తత్, ఏవ) ఆతడే (శుక్రమ్) శీఘ్రకారి లేక శుద్ధభావము గలవాడు అందువలన శుక్రుడు (తత్)ఆతడు (బ్రహ్మ) మహనీయుడగుటచే బ్రహ్మ (తాః) ఆయన (ఆపః) సర్వత్రవ్యాపకుడగుటచే (ఆప) జలము (ఉ) మరియు (సః) ఆతడు (ప్రజాపతిః) సకల ప్రజలకు స్వామియగుటచే ప్రజాపతియని మీరు తెలిసికొనుడు. ॥౧॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ పరమేశ్వరుని అగ్ని మున్నగు గౌణ నామములు గలవో, అదేవిధముగ ఇంకను ఇంద్రాది నామములును గలవు. ఆతని యుపాసనయే ఫలవంతమైనదగునని మీరెరుగుడు. ॥౧॥

1. God is Agni being Self-refulgent; He is Aditya as He engulfs all at the time of dissolution of the universe; He is Vayu as He is All-powerful; He is Chandrama as He is full of pleasure and is the giver of pleasure; He is Shukra as He is pure and quick in action; He is brahma as He is great; He is apa as he is All- pervading; He is Prajapati as He is the guardian of His creatures.

౧౬౮౨.సర్వ ఇత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, పరమాత్మా దేవతా, అనుష్టుప్ ఛందః, గాంధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౬౮౨ సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి ।

నైనమూర్ధ్వం న తిర్యఞ్చం న మధ్యే పరి జగ్రభత్ ॥౨॥

ప.వి:- సర్వే, నిమేషా ఇతి ని + మేషాః, జజ్ఞిరే, విద్యుత ఇతి వి + ద్యుతః, పురుషాత్, అధి, న, ఏనమ్, ఊర్ధ్వమ్, న, తిర్యఞ్చమ్, న, మధ్యే, పరి, జగ్రభత్. ॥౨॥

పదార్థః :-(సర్వే) (నిమేషాః) నేత్రోన్మీలనాదిలక్షణాః కలాకాష్ఠాదికాలావయవాః (జజ్ఞిరే) జాయన్తే. (విద్యుతః) విశేషేణ ద్యోతమానాత్ (పురుషాత్) పూర్ణాద్విభోః (అధి) (న) నిషేధే

(ఏనమ్) పరమాత్మానమ్ (ఊర్ధ్వమ్) ఉపరిస్థమ్ (న) (తిర్యఞ్చమ్) తిర్యక్ స్థితమధస్థం వా (న) (మధ్యే) (పరి) సర్వతః (జగ్రభత్) గృహ్ణాతి. ॥2॥

అన్వయః :- హే మనుష్యాః! యస్మాద్విద్యుతః పురుషాత్సర్వే నిమేషా అధి జజ్ఞిరే, తమేనం కోఽపి నోర్ధ్వం న తిర్యఞ్చం న మధ్యే పరి జగ్రభత్తం యూయం సేవధ్వమ్.॥2॥

భావార్థః :- హేమనుష్యాః! యస్య నిర్మాణేన సర్వే కాలావయవా జాతా, యచ్చోర్ధ్వమధో మధ్యే పార్శ్వతో దూరే నికటే వా కథయితుమశక్యం, యత్ సర్వత్ర పూర్ణం బ్రహ్మాఽస్తి తద్యోగాభ్యాసేన విజ్ఞాయ సర్వే భవన్త ఉపాసీరన్.॥2॥

పదార్థము :- ఓ మనుష్యులారా! ఏ (విద్యుతః) విశేషముగ ప్రకాశించు (పురుషాత్) పూర్ణ పరమాత్మనుండి (సర్వే) సమస్త (నిమేషాః) నిమిషము, కాలము, కాష్ఠము, మున్నగు కాలముయొక్క అవయవములున్నవియో (అధి, జజ్ఞిరే) అధికముగ నుత్పన్నమగుచున్నవి. అట్టి (ఏనమ్) ఈ పరమాత్మను ఎవ్వరును (న, ఊర్ధ్వమ్) పైనుండిగాని (న, తిర్యఞ్చమ్) అడ్డమునుండిగాని, అన్నిదిశలనుండిగాని, లేక క్రిందినుండిగాని మరియు (న, మధ్యే) మధ్యనుండి గాని (పరి, జగ్రభత్) ఏవైపునుండిగాని సంపూర్ణముగ గ్రహించజాలరు. ఆతనినే మీరు ఉపాసించుడు.॥2॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవనిరచనచే కాలముయొక్క అవయవములు అన్నియు ఉత్పన్నమైనవియో మరియు నెవడు పైనుండి, క్రిందినుండి, మధ్యనుండి, వెనుక, దూరము, సమీపమునుండి అని చెప్ప సాధ్యముగానివాడో, ఏ బ్రహ్మ సర్వత్ర నిండియున్నాడో, ఆతనిని యోగాభ్యాసముచేతనే దెలిసికొని మీరెల్లరును ఆతనినే యుపాసించుడు.॥2॥

2.All divisions of time sprang from the Resplendent, perfect God. No one hath comprehended Him from above, across; or in the midst.

౧౬౮౩.న తస్యేత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, హిరణ్యగర్భః పరమాత్మా దేవతా,నిచృత్ పంక్తిశ్ఛందః. పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నావిషయమే.

౧౬౮౩ న తస్య ప్రతిమాఽఅస్తి యస్య నామ మహద్యశః । హిరణ్యగర్భఽఇత్యేష మా మా హిꣳసీదిత్యేషా యస్మాన్న జాతఽఇత్యేషః ॥3॥

ప.వి:- న, తస్య, ప్రతిమేతి ప్రతి + మా, అస్తి, యస్య, నామ, మహత్, యశః, హిరణ్యగర్భ

ఇతి హిరణ్య + గర్భః, ఇతి, ఏషః, మా, మా, హిం॒సీత్, ఇతి, ఏషా, యస్మాత్, న, జాతః, ఇతి, ఏషః.॥3॥

పదార్థః :- (న) నిషేధే (తస్య) పరమేశ్వరస్య (ప్రతిమా) ప్రతిమీయంతే యయా తత్పరిమాపకం సదృశం తోలనసాధనం ప్రతికృతిరాకృతిర్వా (అస్తి) వర్తతే (యస్య) (నామ) నామస్మరణమ్ (మహత్) పూజ్యం బృహత్ (యశః) కీర్తికరం ధర్మ్యకర్మచరణమ్ (హిరణ్యగర్భః) సూర్యవిద్యుదాదిపదాధికరణః (ఇతి) (ఏషః) అన్తర్యామితయా ప్రత్యక్షః (మా) నిషేధే (మా) మాం జీవాత్మానమ్ (హింసీత్) హన్యాత్తాడయేద్విముఖం కుర్యాత్. (ఇతి) (ఏషా) ప్రార్థనా ప్రజ్ఞా వా (యస్మాత్) కారణాత్ (న) నిషేధే (జాతః) ఉత్పన్నః (ఇతి) (ఏషః) పరమాత్మా.॥3॥

అన్వయః :-హే మనుష్యాః! యస్య మహద్యశో నామాఽస్తి, యో హిరణ్యగర్భ ఇత్యేషో, యస్య మామా హింసీదిత్యేషా, యస్మాన్న జాత ఇత్యేష ఉపాసనీయోఽస్తి తస్య ప్రతిమా నాస్తి.॥3॥

యద్వా పక్షాన్తరమ్ - హిరణ్యగర్భ ఇత్యేష (౨౫.౧౦-౧౩) ఉక్తోఽనువాకో, మా మా హింసీదిత్యే షోక్తా (౧౨.౧౦౨) ఋుగ్, యస్మాన్న జాత ఇత్యేష (౮.౩౩. ౩౭) ఉక్తోఽనువాకశ్చ. యస్య భగవతోనామ మహద్యశోఽస్తి తస్య ప్రతిమా నాస్తి ॥3॥

భావార్థః :- హే మనుష్యాః! యో కదాచిద్దేహధారీ న భవతి, యస్య కిఞ్చిదపి పరిమాణం నాస్తి, యస్యాజ్ఞాపాలనమేవ నామస్మరణమస్తి, య ఉపాసితః సన్నుపాసకాననుగృహ్ణాతి, వేదానామనేకస్థలేషు యస్య మహత్త్వం ప్రతిపాద్యతే, యో న మ్రియతే, న విక్రియతే, న క్షీయతే, తస్యైవోపాసనాం సతతం కురుత. యద్యస్మాద్భిన్నస్యోపాసనాం కరిష్యన్తి, తర్హ్యనేన మహతా పాపేన యుక్తాః సన్తో భవన్తో దుఃఖక్లేశైర్హతా భవిష్యన్తి. ॥3॥

పదార్థము :- ఓ మానవులారా! (యస్య) ఎవనికి (మహత్) పూజనీయమైన గొప్ప (యశః) కీర్తిని గలిగించు ధర్మయుక్త కర్మాచరణయే (నామ) నామస్మరణమో, ఎవడు (హిరణ్యగర్భః) విద్యుత్తు, సూర్యుడు మున్నగు పదార్థముల కాధారమో (ఇతి) ఈవిధముగ (ఏషః) అంతర్యామి యగుటచే ప్రత్యక్షముగా నీతడు (మా మా హింసీత్) నన్ను తాడనమొనర్చకుడు లేక తననుండి నన్ను విముఖునిగా నొనర్చుడు (ఇతి) ఈవిధముగ (ఏషా) ఈ ప్రార్థన లేక ఈ బుద్ధి (యస్మాత్) ఏ కారణమునుండియు (న, జాతః) ఉత్పన్నముగాదు (ఇతి) ఈ ప్రకారముగ (ఏషః) ఈ పరమేశ్వరుడు ఉపాసనీయుడై యున్నాడు. (తస్య) ఆ పరమేశ్వరునికి (ప్రతిమా) ప్రతిమ, పరిమాణము, ఆతనికి సరితూగు సాధనము, ప్రతికృతి, మూర్తి, లేక ఆకృతివంటివి (న, అస్తి) ఏవియునులేవు. ఇది మొదటి పక్షము.॥3॥

రెండవపక్ష మిట్లుగలదు :- (హిరణ్య గర్భః) ఇందు ఇరువదియైదవ అధ్యాయములో ౧౦నుండి ౧౩వ మంత్రములవరకు (ఇతి, ఏషః) ఇట్లు చెప్పబడిన అనువాకము (మా, మా, హింసీత్) (ఇతి) ఇదేవిధముగ (ఏషా) ఈ బుక్కు పండ్రెండవ అధ్యాయములోని ౧౦౨వ మంత్రమైయున్నది. మరియు (యస్మాన్న జాతః - ఇత్యేష) ఇది ఎనిమిదవ అధ్యాయముయొక్క 36, 37 రెండుమంత్రముల అనువాకము. (యస్య) ఏ పరమేశ్వరునికి (నామ) ప్రసిద్ధమగు (మహత్) మహా (యశః) కీర్తిగలదో (తస్య) ఆతని (ప్రతిమా) ప్రతిబింబము [బొమ్మ] (న, అస్తి) లేదు. ఇది మొదటి పక్షము. ॥3॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవడు ఎప్పుడును దేహధారిగాడో, ఎవనికి ఏమాత్రమును పరిమాణము, సీమ [హద్దు] కారణము లేదో, ఎవనియాజ్ఞాపాలనమే నామస్మరణమో, ఎవడు ఉపాసించబడి తన ఉపాసకులపై అనుగ్రహముంచునో, వేదములందనేక స్థలములందు ఎవని మహత్త్వము బహుళముగా వర్ణించబడినదో, ఎవడు మరణించడో, వికృతి నొందడో, నష్టముగాడో ఆతని యుపాసనయే నిరంతరము జేయువలయును. ఆతనికి భిన్నముగా ఇతరముల నుపాసించువారు ఇట్టి మహాపాపముతో గూడినవారై దుఃఖములు, క్లేశములను పొందుచు నష్టము నొందగలరు. ॥3॥

3.There is no image of Him whose glory verily is great. He sustains within Himself all luminous objects like the Sun etc. May He not harm me, this is my prayer. As He is unborn, He deserves our worship.

౧౬౮౪. ఏష ఇత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, ఆత్మా దేవతా, భురిక్ త్రిష్టుప్ఛందః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నావిషయమే.

౧౬౮౪ ఏషో హ దేవః ప్రదిశోఽను సర్వాః పూర్వో హ జాతః సఽఉఽగర్భే

అన్తః। స ఏవ జాతః స జనిష్యమాణః ప్రత్యఙ్ జనాస్తిష్ఠతి సర్వతోముఖః ॥4॥

ప.వి:- ఏషః, హ, దేవః, ప్రదిశ ఇతి ప్ర + దిశః, అను, సర్వాః, పూర్వః, హ, జాతః, సః ఉ ఇత్యూ , గర్భే, అన్తరిత్యన్తః, సః, ఏవ, జాతః, సః, జనిష్యమాణః, ప్రత్యఙ్, జనాః, తిష్ఠతి, సర్వతోముఖ ఇతి సర్వతః + ముఖః. ॥4॥

పదార్థః :- (ఏషః) పరమాత్మా. అత్ర విభక్తేరలుక్ (హ) ప్రసిద్ధమ్ (దేవః) దివ్యస్వరూపః (ప్రదిశః) (అను) ఆనుకూల్యే (సర్వాః) దిశశ్చ (పూర్వః) ప్రథమః (హ) ప్రసిద్ధమ్ (జాతః) ప్రాకట్యం ప్రాప్తః (సః) (ఉ) ఏవ (గర్భే) అన్తఃకరణే (అన్తః) మధ్యే (సః)

ఏవ (జాతః) ప్రసిద్ధః (సః) (జనిష్యమాణః) ప్రసిద్ధిం ప్రాప్స్యమానః (ప్రత్యఙ్) ప్రతిపదార్థమఞ్చతి ప్రాప్నోతి (జనాః) విద్వాంసః (తిష్ఠతి) వర్తతే (సర్వతోముఖః) సర్వతో ముఖాద్యవయవా యస్య సః. ॥4॥

అన్వయః :- హే జనాః! ఏషో హ దేవః సర్వాః ప్రదిశోఽనువ్యాప్య స ఉ గర్భేఽన్తః పూర్వో హ జాతః, స ఏవ జాతః, స జనిష్యమాణః, సర్వతోముఖః ప్రత్యఙ్ తిష్ఠతి, స యుష్మాభి రుపాసనీయో వేదితవ్యశ్చ॥4॥

భావార్థః :-అయం పూర్వోక్త ఈశ్వరో జగదుత్పాద్య ప్రకాశితః సన్ సర్వాసు దిక్షు వ్యాప్యేన్ద్రియాణ్యన్తరేణ సర్వేన్ద్రియకర్మాణి సర్వగతత్వేన కుర్వన్ సర్వప్రాణినాం హృదయే తిష్ఠతి సోఽతీతానాగతేషు కల్పేషు జగదుత్పాదనాయ పూర్వం ప్రకటో భవతి, స ధ్యానశీలేన మనుష్యేణ జ్ఞాతవ్యో నాన్యేనేతి భావః ॥4॥

పదార్థము :- (జనాః) విద్వాంసులారా! (ఏషః) ఈ (హ) ప్రసిద్ధుడగు పరమేశ్వరుడు (దేవః) ఉత్తమ స్వరూపుడు (సర్వాః) అన్నిదిశలు మరియు (ప్రదిశః) విదిశలలో (అను) అనుకూలత్వముతో వ్యాప్తమైనవాడు (సః, ఉ,) ఆతడే (గర్భే) అంతఃకరణము (అన్తః) లోపల (పూర్వః) ప్రథమ కల్పముయొక్క ఆదియందు (హ) యున్నవాడు (జాతః) ప్రసిద్ధుడైనవాడు (సః, ఏవ) ఆతడే (జాతః) ప్రసిద్ధుడైనవాడు (సః) ఆతడు (జనిష్యమాణః) ఆగామి కల్పములందును ప్రథమమున ప్రసిద్ధిని పొందగలడు (సర్వతోముఖః) అన్నివైపులనుండి ముఖము మున్నగు అవయవములకార్యముగలవాడు, అనగా ముఖము మున్నగు ఇంద్రియముల కార్యములు సర్వత్రమొనర్చువాడు (ప్రత్యఙ్) సకలపదార్థములను పొందువాడు (తిష్ఠతి) అచలుడు, సర్వత్ర స్థిరమైనవాడునై యున్నాడు ఆతడే మనందరకును ఉపాసించుటకు, తెలిసికొనుటకు యోగ్యుడై యున్నాడు.॥4॥

భావార్థము :- ఈ పూర్వోక్త పరమేశ్వరుడు ప్రపంచము నుత్పన్నమొనర్చి, ప్రకాశితుడై సకల దిశలందు వ్యాపకుడై సర్వత్రవ్యాప్తుడై యుండుటచే ఇంద్రియములు లేకయే సకలేంద్రియముల కార్యములు ఒనర్చుచుండును. సర్వప్రాణుల హృదయములందును స్థిరమై యున్నాడు. ఆతడు భూత, భవిష్యత్కల్పములందు జగదుత్పత్తికన్న మొదటనే ప్రకటితుడై యున్నాడు. ఆతడు ధ్యానశీలురైన వారికి మాత్రమే తెలిసికొనదగినవాడు. కాని ఇతరులకు కాడు.॥4॥

4. O learned person, this very God pervadeth all regions. He was present in the minds of all in the last cycle of creation; He is present now, and will be present in future cycles. He exists, controlling everything, with His power of facing all directions!.

౧౬౬౫. యస్మాదిత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, పరమేశ్వరో దేవతా, భురిక్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౬౮౫ యస్మాజ్జాతం న పురా కిఞ్చనైవ య ఆబభూవ భువనాని విశ్వా।

ప్రజాపతిః ప్రజయా సꣳరరాణస్త్రీణి జ్యోతీꣳషి సచతే స షోడశీ ॥౫॥

ప.వి:- యస్మాత్, జాతమ్, న, పురా, కిమ్, చన, ఏవ, యః, ఆబభూవేత్యా + బభూవ, భువనాని, విశ్వా, ప్రజాపతిరితి ప్రజా + పతిః, ప్రజయా, సꣳరరాణ ఇతి సమ్ + రరాణః, త్రీణి, జ్యోతీꣳషి, సచతే, సః షోడశీ.॥౫॥

పదార్థః :- (యస్మాత్) పరమేశ్వరాత్ (జాతమ్) ఉత్పన్నమ్ (న) నిషేధే (పురా) పురస్తాత్ (కిమ్) (చన) కిఞ్చిదపి (ఏవ) (యః) (ఆ బభూవ) సమన్తాద్భవతి (భువనాని) లోకజాతాని సర్వాఽధికరణాని (విశ్వా) సర్వాణి (ప్రజాపతిః) ప్రజాయాః పాలకోఽధిష్ఠాతా (ప్రజయా) ప్రజాతయా (సమ్) (రరాణః) సమ్యక్ రమమాణః (త్రీణి) విద్యుత్సూర్యచన్ద్రరూపాణి (జ్యోతీంషి) తేజోమయాని ప్రకాశకాని (సచతే) సమవైతి (సః) (షోడశీ) షోడశ కలా యస్మిన్ సన్తి సః.॥౫॥

అన్వయః :- హే మనుష్యాః! యస్మాత్ పురా కిఞ్చన న జాతం, యస్సర్వత ఆబభూవ, యస్మిన్ విశ్వా భువనాని వర్తన్తే, స ఏవ షోడశీ ప్రజయా సహ సంరరాణః ప్రజాపతిస్త్రీణి జ్యోతీంషి సచతే.॥౫॥

భావార్థః :- యస్మాదీశ్వరోఽనాదిర్వర్తతే తతస్తస్మాత్పూర్వం కిమపి భవితున్న శక్యమ్. స ఏవ సర్వాసు ప్రజాసు వ్యాప్తో జీవానాం కర్మాణి పశ్యన్ సంస్తదనుకూలఫలం దదన్న్యాయం కరోతి, యేన ప్రాణాదీని షోడశ వస్తూని సృష్టాన్యతః స షోడశీత్యుచ్యతే. ప్రాణః, శ్రద్ధాఽకాశం, వాయురగ్నిర్జలం, పృథివీన్ద్రియం మనోఽన్నం, వీర్యం, తపో, మన్త్రః, కర్మ, లోకాః నామ చ షోడశ కలాః. ప్రశ్నోపనిషది షష్ఠే ప్రశ్నే వర్ణితాః ఏతత్సర్వం షోడశాత్మకం జగత్ పరమాత్మని వర్తతే తేనైవ నిర్మితం పాల్యతే చ.॥౫॥

పదార్థము :- ఓ మానవులారా! (యస్మాత్) ఏ పరమేశ్వరునకు (పురా) పూర్వము (కిమ్, చన) ఏదియును (న జాతమ్) ఉత్పన్నము కానప్పుడును (యః) ఎవడన్ని దిశలందు (ఆబభూవ) చక్కగా వర్తమానుడైయున్నాడో, ఎవనియందు (విశ్వా) సకల (భువనాని) పదార్థముల కాధారములగు సకలలోకములు వెలయుచున్నవియో (సః, ఏవ) ఆతడే (షోడశీ) పదహారు కళలుగల (ప్రజయా) ప్రజలతో గూడ (సమ్,

రరాణః) చక్కగా రమణ మొనర్చుచు (ప్రజాపతిః) ప్రజారక్షకుడు, అధిష్ఠాతయునై (త్రీణి) మూడు (జ్యోతీంషి) తేజోమయ సూర్యచంద్ర విద్యుద్రూప ప్రకాశ జ్యోతులను (సచతే) సంయుక్తపరచును. ॥౫॥

భావార్థము :- పరమేశ్వరు డనాది యగు కారణమున ఆతనికన్న పూర్వమెద్దియును ఉండజాలదు. ఆతడే సర్వప్రజలందు వ్యాప్తమై జీవులకర్మలను జూచుచు వానికి తగిన ఫలముల నిచ్చుచు న్యాయము గలిగించుచుండును. ప్రాణము మున్నగు పదునారు (షోడశ) వస్తువులను రచించుటచే నాతడు ''షోడశీ'' యని పించుకొనును. ఆ షోడశ వస్తువులివి. ॥౫॥

''ప్రాణము, శ్రద్ధ, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివి, ఇంద్రియములు, మనస్సు, అన్నము, వీర్యము, తపము, మంత్రము, కర్మ, లోకము, నామము'' లనునవి. ఈ షోడశ కళలు ప్రశ్నోపనిషత్తునందును గలవు. ఈ సమస్త షోడశ వస్తురూప జగత్తంతయు పరమాత్మయందు గలదు. ఆతడే దానిని నిర్మించినాడు. మరియు నాతడే పాలించుచున్నాడు. ॥౫॥

5. Before Whom, naught whatever sprang to being; Who with His presence aids all creatures. God, the Guardian of His subjects, rejoicing in His offspring, maintains the three great Lustres. He is Shodashi.

౧౬౮౬. యేనేత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, పరమాత్మా దేవతా, నిచృత్ త్రిష్టుప్ఛందః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౬౮౬ యేన ద్యౌరుగ్రా పృథివీ చ దృఢా యేన స్వః స్తభితం యేన నాకః ।
యో౨ అన్తరిక్షే రజసో విమానః కస్మై దేవాయ హవిషా విధేమ ॥౬॥

ప.వి:- యేన, ద్యౌః, ఉగ్రా, పృథివీ, చ, దృఢా, యేన, స్వరితి స్వః, స్తభితమ్, యేన, నాకః, యః, అన్తరిక్షే, రజసః, విమాన ఇతి వి + మానః, కస్మై, దేవాయ, హవిషా, విధేమ ॥౬॥

పదార్థః :-(యేన) జగదీశ్వరేణ (ద్యౌః) సూర్యాదిప్రకాశవాన్ పదార్థః (ఉగ్రా) తీవ్రతేజస్కా (పృథివీ) భూమిః (చ) (దృఢా) దృఢీకృతా (యేన) (స్వః) సుఖమ్ (స్తభితమ్) ధృతమ్ (యేన) (నాకః) అవిద్యమానదుఃఖో మోక్షః (యః) (అన్తరిక్షే) మధ్యవర్తిన్యాకాశే (రజసః) లోకసమూహస్య. లోకా రజాంస్యుచ్యన్త ఇతి నిరుక్తమ్. (విమానః) వివిధం మానం యస్మిన్ సః (కస్మై) సుఖస్వరూపాయ (దేవాయ) స్వప్రకాశాయ సకలసుఖదాత్రే (హవిషా) ప్రేమభక్తిభావేన (విధేమ) పరిచరేమ ప్రాప్నుయామ వా. ॥౬॥

అన్వయః :- హే మనుష్యాః! యేనోగ్రా ద్యౌః పృథివీ చ దృఢా, యేన స్వః స్తభితం, యేన నాకః స్తభితో యోఽన్తరిక్షే వర్తమానస్య రజసో విమానోఽస్తి, తస్మై కస్మై దేవాయ వయం హవిషా విధేమైవం యూయమప్యేనం సేవధ్వమ్. ॥౬॥

భావార్థః :- హే మనుష్యాః! యః సకలస్య జగతో ధర్తా సర్వసుఖప్రదాతా మోక్షసాధక ఆకాశ ఇవ వ్యాప్తః పరమేశ్వరోఽస్తి, తస్యైవ భక్తిం కురుత ॥౬॥

పదార్థము :- ఓ మానవులారా! (యేన) ఏ జగదీశ్వరుడు (ఉగ్రా) తీవ్ర తేజోమయ (ద్యౌః) ప్రకాశయుక్తమగు సూర్యుడు మున్నగు పదార్థములను (చ) మరియు (పృథివీ) భూమిని (దృఢా) దృఢపరచినాడో (యేన) ఎవడు (స్వః) సుఖమును (స్తభితమ్) ధారణమొనర్చినాడో (యేన) ఎవడు (నాకః) సర్వదుఃఖరహితమగు మోక్షధారణమొనర్చినాడో (యః) ఎవడు (అన్తరిక్షే) అంతరిక్షమను ఆకాశమునందు న్నాడో, (రజసః) లోకసమూహములను (విమానః) అనేకవిధములుగ రక్షించుచుండునో, అట్టి (కస్మై) సుఖస్వరూపుడు (దేవాయ) స్వయంప్రకాశకుడు, సకల సుఖదాతయునగు ఈశ్వరునికై మేము (హవిషా) ప్రేమ, భక్తులతో (విధేమ) సేవకులము లేక ప్రాప్తులము అగుదుముగాక! ఇట్లే అందరును ఆతనినే సేవించవలెను. ॥౬॥

భావార్థము :- హే మానవులారా! సకలజగత్తును ధారణమొనర్చువాడు, సకలసుఖములనిచ్చువాడు, ముక్తి ధాముడు, ఆకాశమువలె వ్యాపకుడు నగు ఏ పరమేశ్వరుడు గలడో మన మాతని భక్తినే సలుప వలయును. ॥౬॥

6. May we realise with love and devotion, God, the Embodiment of happiness; Who has made the heavens strong, and the beautiful Earth firm, is full of pleasure, and being free from all miseries is all Bliss is the Maker of all worlds in the space.

౧౬౮౭. యం క్రన్దసీత్యస్య స్వయం బ్రహ్మ ఋషిః, పరమాత్మా దేవతా; స్వరాడతిజగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౬౮౭ యం క్రన్దసీఽఅవసా తస్తభానేఽఅభ్యైక్షేతాం మనసా రేజమానే।
యత్రాధి సూరఽఉదితో విభాతి కస్మై దేవాయ హవిషా విధేమ।
ఆపో హ యద్ బృహతీర్యశ్చిదాపః ॥౭॥

ప.వి:- యమ్, క్రన్దసీఽఇతి క్రన్దసీ, అవసా, తస్తభానే ఇతి తస్త + భానే, అభి, ఐక్షేతామ్, మనసా, రేజమానేఽఇతి రేజమానే, యత్ర, అధి, సూరః, ఉదిత ఇత్యుత్ + ఇత, విభాతీతి

వి + భాతి, కస్మై, దేవాయ, హవిషా, విధేమ, ఆపః, హ, యత్, బృహతీః, యః, చిత్, ఆపః.॥౭॥

పదార్థః :- (యమ్) (క్రన్దసీ) గుణైః ప్రశంసనీయే (అవసా) రక్షణాదినా (తస్తభానే) ధారికే (అభి) ఆభిముఖ్యే (ఐక్షేతామ్) ఈక్షేతాం పశ్యతః (మనసా) విజ్ఞానేన (రేజమానే) చలన్త్యౌ భ్రమన్త్యౌ (యత్ర) యస్మిన్ (అధి) ఉపరి (సూరః) సూర్యః (ఉదితః) ఉదయం ప్రాప్తః (విభాతి) విశేషేణ ప్రకాశయన్ ప్రకాశయితా భవతి (కస్మై) సుఖసాధకాయ (దేవాయ) శుద్ధస్వరూపాయ (హవిషా) ఆదాతవ్యేన యోగాభ్యాసేన (విధేమ) (ఆపః) వ్యాప్తాః (హ) కిల (యత్) యాః (బృహతీః) మహత్యః (యః) (చిత్) అపి (ఆపః) ఆకాశః.॥౭॥

అన్వయః :- హే మనుష్యాః! యం పరమాత్మానం ప్రాప్తే తస్తభానే రేజమానే క్రన్దసీ ద్యావాపృథివ్యా వవసా సర్వం ధరతో యత్ర సూరోఽధ్యుదితో, యద్ యా బృహతీరాపో హ యశ్చిదాపః సన్తి తాశ్చిదపి విభాతి, తం తౌ చాఽధ్యాపకోపదేశకౌ మనసా అభ్యైక్షేతాం, తస్మై కస్మై దేవాయ హవిషా వయం విధేమైనం యూయమపి భజత.॥౭॥

భావార్థః :- హే మనుష్యాః! యత్ర సర్వాభివ్యాపకేశ్వరే సూర్యపృథివ్యాదయో లోకా భ్రమన్తః సన్తో దృశ్యన్తే యేన ప్రాణ ఆకాశోఽపి వ్యాప్తస్తం స్వాత్మస్థం యూయముపాసీధ్వమ్.॥౭॥

పదార్థము :- ఓ మానవులారా! (యమ్) ఏ పరమేశ్వరుని ప్రాప్తించునవి అనగా ఆతని అధికారమున నుండునట్టి నీ (తస్తభానే) సమస్తమును ధారణమొనర్చునట్టి (రేజమానే) చలాయమానములగు (క్రన్దసీ) స్వంతగుణములచే ప్రశంసించదగిన సూర్యచంద్ర పృథివీలోకములను (అవసా) రక్షణాదులతో సర్వమును ధారణమొనర్చుచున్నవి (యత్ర) ఏ యీశ్వరునందు (సూరః) సూర్యలోకము (అధి, ఉదితః) చక్కగా ఉదయమును పొందుచున్నదో (యత్) ఏది (బృహతీః) మహత్తరమగు (ఆపః) వ్యాప్తమగు ఏ జలముకలదో (హ, యః) నిశ్చితముగ ఏ (చిత్) కూడ (ఆపః) ఆకాశమున్నదో దానినికూడ (విభాతి) విశేషముగ ప్రకాశితమొనర్చుచు ప్రకాశకుడగుచున్నాడో, అట్టి పరమేశ్వరుని అధ్యాపకోపదేశకులు (మనసా) విజ్ఞానముద్వారా (అభి, ఐక్షే, తామ్) అభిముఖులై చూచుచుందురు. అట్టి (కస్మై) సుఖదాతయు (దేవాయ) శుద్ధస్వరూపుడునగు పరమేశ్వరునికై (హవిషా) పొందదగిన యోగాభ్యాసముద్వారా మేము (విధేమ) సేవించువారమగుదుముగాక! ఇదేవిధముగ మీరును ఆతనిని సేవించి సుఖించుడు.॥౭॥

భావార్థము :- మానవులారా! అన్నివైపులనుండి ప్రకాశకుడగు పరమేశ్వరునియందు సూర్యుడు, పృథివి మున్నగు లోకముల భ్రమణమొనర్చుచు గాన్పించునో ఎవడు ప్రాణము మరియు ఆకాశమునుకూడ

వ్యాపించియున్నాడో, అట్టి మనయాత్మలందే స్థితుడైయున్న పరమేశ్వరుని మీరు ఉపాసించుడు.॥౭॥

7. Whom, the Sun and Earth, the supporters of all, moving in their orbits, worthy of praise for their virtues, affording shelter to humanity, do acknowledge; in Whom the Sun shines in full; Who shines after manifesting great waters and vast space; Whom the teacher and preacher visualise through intellect; may we through concentration realise Him, who is full of lustre and happiness.

౧౬౮౮.వేన ఇత్యస్య స్వయమ్భు బ్రహ్మ ఋషిః;పరమాత్మా దేవతా;నిచృత్ త్రిష్టుప్ ఛందః,ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమహ. మరల నా విషయమే.

౧౬౮౮ వేనస్తత్పశ్యన్నిహితం గుహా సద్యత్ర విశ్వం భవత్యేకనీడమ్ ।

తస్మిన్నిదం సం చ వి చైతి సర్వ్ꣳస ఓతః ప్రోతశ్చ విభూః ప్రజాసు ॥౮॥

ప.వి:- వేనః, తత్, పశ్యత్, నిహితమితి ని + హితమ్, గుహా, సత్, యత్ర, విశ్వమ్, భవతి, ఏకనీడమిత్యేక + నీడమ్, తస్మిన్, ఇదమ్, సమ్, చ, వి, చ, ఏతి, సర్వమ్, సః, ఓత ఇత్యా + ఉతః, ప్రోత ఇతి ప్ర + ఉతః, చ, విభూరితి వి + భూః, ప్రజాస్వితి ప్ర + జాసు.॥౮॥

పదార్థః :- (వేనః) పణ్డితో విద్వాన్ (తత్) చేతనబ్రహ్మ (పశ్యత్) పశ్యతి. (నిహితమ్) స్థితమ్ (గుహా) గుహాయాం బుద్ధౌ గుప్తే కారణే వా (సత్) నిత్యమ్ (యత్ర) యస్మిన్ (విశ్వమ్) సర్వం జగత్ (భవతి) (ఏకనీడమ్) ఏకస్థానమ్ (తస్మిన్) (ఇదమ్) జగత్ (సమ్) (చ) (వి) (చ) (ఏతి) (సర్వమ్) (సః) (ఓతః) ఊర్ధ్వతన్తుః పట ఇవ (ప్రోతః) తిర్యక్తన్తుషు పట ఇవ (చ) (విభూః) వ్యాపకః (ప్రజాసు) ప్రకృతిజీవాదిషు ॥౮॥

అన్వయః :- హే మనుష్యాః! యత్ర విశ్వమేకనీడం భవతి, తద్గుహా నిహితమ్ సద్ వేనః పశ్యత్. తస్మిన్నిదం సర్వం సమేతి చ వ్యేతి చ, స విభూః ప్రజాస్వోతః ప్రోతశ్చ, స ఏవ సర్వైరుపాసనీయోఽస్తి ॥౮॥

భావార్థః :-హే మనుష్యాః! విద్వానేవ యం బుద్ధిబలేన జానాతి యః సర్వేషామాకాశాదీనాం పదార్థనా మధికరణ మస్తి యత్ర సంహారకాలే సర్వం జగల్లీయతే, సర్గకాలే చ యతో నిస్సరతి, యేన వ్యాప్తేన వినా కిఞ్చిదపి వస్తున వర్తతే, తం విహాయాఽన్యం కఞ్చిదప్యుపాస్యమీశ్వరం మా విజానన్తు ॥౮॥

పదార్థము :- ఓ మానవులారా! (యత్ర) ఎవనియందు (విశ్వమ్) జగత్తంతయును (ఏకనీడమ్) ఒకే ఆశ్రమము గలదియైనది (భవతి) అగునో (తత్) అట్టి (గుహా) బుద్ధి, లేక గుప్తకారణమునందు (నిహితమ్) స్థితమైయున్నది (సత్) నిత్యచేతనుడగు బ్రహ్మను (వేనః) పండితుడగు విద్వాంసుడు (పశ్యత్) జ్ఞానదృష్టితో జూచును (తస్మిన్) ఆతనియందు (ఇదమ్) ఈ (సర్వమ్) సర్వజగత్తు (సమ్.ఏతి) ప్రళయకాలమున లీనమగును (చ) మరియు ఉత్పత్తి సమయమున (వి) వేరుగా స్థూలరూపము (చ) కూడ అగును (సః) ఆతడు (విభూః) అనేక రూపములందువ్యాప్తుడై (ప్రజాసు) ప్రజలయందు (ఓతః) పడుగునందలి పోగులవలె (చ) మరియు (ప్రోతః) పేకయందలి పోగులవలె, వస్త్రమునందలి పడుగుపేకలవలె ఓతప్రోత మగుచున్నాడు. ఆతడే అందరకు ఉపాసనీయుడని తెలిసికొనుడు.।౮॥

భావార్థము :- మానవులారా! విద్వాంసులుమాత్రమే ఎవనిని బుద్ధిబలముచే నెరుగుదురో ఎవడు ఆకాశము మున్నగు పదార్థములకు ఆధారమో, ప్రళయకాలమున సర్వజగమెవనియందు లీనమై, ఉత్పత్తికాలమున ఎవనినుండి వెలువడుచున్నదో, సర్వవ్యాపకుడగు ఈశ్వరుడు లేక ఏ వస్తువునుండదో, ఆతనిని వదలి ఏ యితరులను ఉపాసనీయ ఈశ్వరుడుగా నెంచకుడు.।౮॥

8. The sage beholdeth the eternal conscious God hidden in the inmost recesses of the heart; in Whom this world hath found a solitary abode. In Him is this universe dissolved and then created. He is ubiquitious, and pervades souls and matter like warp and woof.

౧౭౨౯. ప్ర తదిత్యస్య స్వయమ్భు బ్రహ్మ ఋషిః; విద్వాన్ దేవతా, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౭౨౯ ప్ర తద్వోచేదమృతం ను విద్వాన్ గన్ధర్వో ధామ విభృతం గుహా సత్।
త్రీణి పదాని నిహితా గుహాస్య యస్తాని వేద స పితుః పితాऽసత్ ।౯॥

ప.వి:- ప్ర, తత్, వోచేత్, అమృతమ్, ను, విద్వాన్, గన్ధర్వః ధామ, విభృతమితి వి + భృతమ్, గుహా, సత్, త్రీణి, పదాని, నిహితేతి ని + హితా, గుహా, అస్య, యః, తాని, వేద, సః, పితుః, పితా, అసత్.।౯॥

పదార్థః :- (ప్ర) (తత్) చేతనం బ్రహ్మ (వోచేత్) గుణకర్మస్వభావత ఉపదిశేత్ (అమృతమ్) నాశరహితమ్ (ను) సద్యః (విద్వాన్) పణ్డితః (గన్ధర్వః) యో గాం వేదవాచం

ధరతి సః (ధామ) ముక్తిసుఖస్య స్థానమ్ (విభృతమ్) విశేషేణ ధృతమ్ (గుహా) బుద్ధౌ (సత్) నిత్యమ్ (త్రీణి) ఉత్పత్తిస్థితిప్రలయాః కాలా వా (పదాని) జ్ఞాతుమర్హాణి (నిహితా) నిహితాని (గుహా) బుద్ధౌ (అస్య) అవినాశినః (యః) (తాని) (వేద) జానాతి (సః) (పితుః) జనకస్యేశ్వరస్య వా (పితా) జ్ఞానప్రదానేనాస్తికత్వేన వా రక్షకః ఇతి (అసత్) భవేత్.॥౯॥

అన్వయః :- హే మనుష్యాః! యో గన్ధర్వో విద్వాన్ గుహా విభృతమమృతం ధామ తత్ సన్ను ప్రవోచేత్ యాన్యస్య గుహా నిహితాని పదాని త్రీణి సన్తి, తాని చ వేద, స పితుః పితాఽసత్.॥౯॥

భావార్థః :- హే మనుష్యాః! య ఈశ్వరస్య ముక్తిసాధకం బుద్ధిస్థం స్వరూపముపదిశేయుర్యథార్థతయా పదార్థానాం పరమాత్మనశ్చ గుణకర్మస్వభావాన్ విజానీయుస్తే వయోవృద్ధానాం పితౄణామపి పితరో భవితుం యోగ్యాః సన్తీతి విజానీత ॥౯॥

పదార్థము :- ఓ మానవులారా! (యః) ఎవడు (గన్ధర్వః) వేదవాణిని ధారణమొనర్చువాడు (విద్వాన్) పండితుడు (గుహా) బుద్ధిని (విభృతమ్) విశేషముగ ధారణమొనర్చిన (అమృతమ్) నాశరహితము (ధామ) ముక్తిస్థానము (తత్) అట్టి (సత్) నిత్యచేతనబ్రహ్మ (ను) శీఘ్రముగ (ప్ర,వోచేత్) గుణకర్మస్వభావముల సహితముగ ఉపదేశించునో మరియు నెవడు (అస్య) ఈ యవినాశి బ్రహ్మయొక్క (గుహా) జ్ఞానమునందు (నిహితా) స్థితమైన (పదాని) తెలిసికొనదగిన (త్రీణి) మూడు [ఉత్పత్తి, స్థితి, ప్రళయములు లేక భూత భవిష్యద్వర్తమాన కాలములు] గలవో (తాని) వానిని ఎవడు (వేద) ఎరుగునో (సః) ఆతడు (పితుః) తన తండ్రి లేక సర్వరక్షకుడగు పరమేశ్వరుని (పితా) జ్ఞానమునిచ్చు లేక ఆస్తికత్వమును రక్షించువారు (అసత్) అగుచున్నాడు. ॥౯॥

భావార్థము :- మానవులారా! ఏ విద్వాంసులు ఈశ్వరునియొక్క ముక్తిసాధకమును బుద్ధియొక్క స్వరూపమును ఉపదేశించెదరో, శ్రేష్ఠ పదార్థములను మరియు పరమేశ్వరుని గుణకర్మస్వభావములను తెలిసికొందురో, వారు వయస్సునందును పెద్దవారగు పితరులు మున్నగువారనిపించుకొనుటకును రక్షణకును యోగ్యులగుదురని ఎంచవలయును.॥౯॥

9. May the learned person, who knows the Vedas, soon expatiate upon the Eternal and Conscious God, the Imperishable abode of salvation, and hidden in intellect. There are three steps ro know the eternal God, placed in comprehension. He who knows them becomes the watchman of God through theism.

౧౬౯౦.స న ఇత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః,పరమాత్మా దేవతా,నిచృత్త్రిష్టుప్ ఛందః,ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౬౮౦ స నో బన్ధుర్జనితా స విధాతా ధామాని వేద భువనాని విశ్వా।
యత్ర దేవా ఉ అమృతమానశానాస్తృతీయే ధామన్నధ్యైరయన్త ॥౧౦॥

ప.వి:-సః, నః, బన్ధుః, జనితా, సః, విధాతేతి వి + ధాతా, ధామాని, వేద, భువనాని, విశ్వా, యత్ర, దేవాః, అమృతమ్, ఆనశానాః, తృతీయే,ధామన్, అధ్యైరయన్తేత్యధి + ఐరయన్త.॥౧౦॥

పదార్థః :-(సః) (నః) అస్మాకమ్ (బన్ధుః) భ్రాతేవ మాన్యః సహాయః (జనితా) జనయితా. అత్ర జనితా మన్త్ర ఇతి అ. ౬.౪.౫౩ ణిలోపః (సః) (విధాతా) సర్వేషాం పదార్థానాం కర్మఫలానాం చ విధానకర్తా (ధామాని) జన్మస్థాననామాని (వేద) జానాతి (భువనాని) లోకలోకాన్తరాణి (విశ్వా) సర్వాణి (యత్ర) యస్మిన్ జగదీశ్వరే (దేవాః) విద్వాంసః (అమృతమ్) మోక్షసుఖమ్ (ఆనశానాః) ప్రాప్నువన్తః (తృతీయే) జీవప్రకృతిభ్యాం విలక్షణే (ధామన్) ధామన్యాధారభూతే (అధ్యైరయన్త) సర్వత్ర స్వేచ్ఛయా విచరన్తి. ॥౧౦॥

అన్వయః :- హే మనుష్యాః! యత్ర తృతీయే ధామన్నమృతమానశానా దేవా అధ్యైరయన్త, యో విశ్వా భువనాని ధామాని చ వేద, స నో బన్ధుర్జనితా, స విధాతా ఉ స్తీతి నిశ్చినుత ॥౧౦॥

భావార్థః :- హే మనుష్యాః! యస్మిఞ్ఛుద్ధస్వరూపే పరమాత్మని యోగినో విద్వాంసో ముక్తిసుఖం ప్రాప్య మోదన్తే స ఏవ సర్వజ్ఞః సర్వోత్పాదకః సర్వదా సహాయకారీ చ మన్తవ్యో నేతర ఇతి.॥౧౦॥

పదార్థము :- ఓ మానవులారా! (యత్ర) ఎవడు (తృతీయే) జీవుడు మరియు ప్రకృతులకు విలక్షణమై (ధామన్) ఆధారరూప జగదీశ్వరుని యందు (అమృతమ్) మోక్ష సుఖమును (ఆనశానాః) పొందుచున్నవాడై (దేవాః) విద్వాంసుడునై (అధ్యైరయన్త) సర్వత్ర స్వేచ్ఛగ విహరించుచుండునో, ఎవడు (విశ్వా) సకల (భువనాని) లోక లోకాంతరముల మరియు (ధామాని) జన్మ, స్థాన, నామములను (వేద) ఎరుగునో (సః) ఆ పరమాత్మ (నః) మాకు (బన్ధుః) సహోదరునివంటి మాన్య సహాయకుడు (జనితా) ఉత్పన్నమొనర్చువాడు (సః) ఆతడే (విధాతా) సకల పదార్థముల మరియు కర్మఫలముల విధానమొనర్చువాడని మీరు నిశ్చయముగ నెరుగుడు. ॥౧౦॥

భావార్థము :- ఏ పరమాత్మయందు యోగులు, విద్వాంసులు ముక్తిసుఖమును పొంది ఆనందము ననుభవించెదరో ఆతనినే సర్వజ్ఞుడు, సర్వోత్పాదకుడు, సర్వదా సహాయకారియని ఎంచవలయును. ఇతరుల విశ్వసించరాదు.॥౧౦॥

He is our Brother, our Father and Begetter. He knows all beings and all worlds. In Him, the third high stage, the learned obtaining the bliss of salvation, move at will.

౧౬౯౧.పరీత్యేత్యస్య స్వయంభు బ్రహ్మ ఋషిః, పరమాత్మా దేవతా,నిచృత్త్రిష్టుప్ ఛందః, ధైవతః సర్వః.

పునస్తమేవ విషయమాహ. మఱల నా విషయమే.

౧౬౯౧ పరీత్య భూతాని పరీత్య లోకాన్ పరీత్య సర్వాః ప్రదిశో దిశశ్చ ।

ఉపస్థాయ ప్రథమజామృతస్యాత్మనాఽత్మానమభి సం వివేశ ॥౧౧॥

ప.వి:- పరీత్యేతి పరి + ఇత్య, భూతాని, పరీత్యేతి పరి + ఇత్య, లోకాన్, పరీత్యేతి పరి + ఇత్య, సర్వాః, ప్రదిశ ఇతి ప్ర + దిశః, దిశః, చ, ఉపస్థాయేత్యుప + స్థాయ, ప్రథమజామితి ప్రథమ + జామ్, ఋతస్య, ఆత్మనా, ఆత్మానమ్; అభి, సమ్, వివేశ ॥౧౧॥

పదార్థః :- (పరీత్య) పరితః సర్వతోఽభివ్యాప్య (భూతాని) (పరీత్య) (లోకాన్) ద్రష్టవ్యాన్ పృథివీసూర్యాదీన్ (పరీత్య) (సర్వాః) (ప్రదిశః) ఆగ్నేయాద్యా ఉపదిశః (దిశః) పూర్వాద్యాః (చ) అధః ఉపరి చ (ఉపస్థాయ) పరితాప సంసేవ్య వా (ప్రథమజామ్) ప్రథమోత్పన్నాం వేదచతుష్టయీమ్ (ఋతస్య) సత్యస్య (ఆత్మనా) స్వస్వరూపేణాన్తః కరణేన చ (ఆత్మానమ్) స్వరూపమధిష్ఠానం వా (అభి) ఆభిముఖ్యే (సమ్) సమ్యక్ (వివేశ) ప్రవిశతి.॥౧౧॥

అన్వయః :-హే విద్వన్ ! త్వం యో భూతాని పరీత్య లోకాన్ పరీత్య సర్వాః ప్రదిశో దిశశ్చ పరీత్య ఋతస్యాత్మానమభిసంవివేశ ప్రథమజాముపస్థాయాత్మనా తం ప్రాప్నుహి.॥౧౧॥

భావార్థః :-హే మనుష్యాః! యూయం ధర్మాచరణవేదయోగాభ్యాససత్సఙ్గాదిభిః కర్మభిః శరీరపుష్టి మాత్మాన్తఃకరణశుద్ధిం చ సంపాద్య సర్వత్రాభివ్యాప్తం పరమాత్మానం లబ్ధ్వా సుఖినో భవత.॥౧౧॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! ఎవడు (భూతాని) సర్వప్రాణులందు (పరీత్య) అన్నివైపులనుండి వ్యాపకుడై (లోకాన్) పృథివి, సూర్యుడు మున్నగు లోకములయందు (పరీత్య) అన్నిదిశలనుండి వ్యాప్తుడై (చ) మరియు పైన, క్రింద (సర్వాః) సకల (ప్రదిశః) ఆగ్నేయము మున్నగు ఉపదిశలు, మరియు (దిశః) తూర్పుమున్నగు దిశలందును (పరీత్య) అన్నివైపులనుండి వ్యాపకుడై (ఋతస్య) సత్యముయొక్క-

(ఆత్మానమ్) స్వరూపము లేక అధిష్ఠానమునందు (అభి, సమ్, వివేశ) సమ్ముఖమునుండియే చక్కగా ప్రవేశించుచుండునో (ప్రథమజామ్) మొదటి కల్పాదియందు ఉత్పన్నమైన చతుర్వేదరూప జ్ఞానమును (ఉపస్థాయ) చదివి లేక చక్కగా సేవించి (ఆత్మనా) నీ శుద్ధస్వరూపమును అంతఃకరణముద్వారా ప్రాప్తించుకొనుము.॥౧౧॥

భావార్థము :- ఓ మానవులారా! మీరు ధర్మాచరణము, వేదముయొక్క యోగముయొక్క అభ్యాసము మరియు సత్సంగము మున్నగు కర్మలచే శారీరక పుష్టి, ఆత్మ మరియు అంతఃకరణముల శుద్ధిని సాధించి సర్వత్ర అభివ్యాప్తమైయున్న పరమాత్మను ప్రాప్తించుకొని సుఖవంతులగుడు.॥౧౧॥

God manifests Himself pervading the five elements, all the worlds and all the Quarters and Mid-quarters. The learned person having studied the four Vedas created in the beginning, unites himself with God, the Embodiment of Truth.

౧౬౯.౨.పరీత్యస్య స్వయమ్భు బ్రహ్మ ఋషిః, పరమాత్మా దేవతా,నిచృత్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౬౯౨ పరి ద్యావాపృథివీ సద్యఽఇత్వా పరి లోకాన్ పరి దిశః పరి స్వః।

ఋతస్య తన్తుం వితతం విచృత్య తదపశ్యత్తదభవత్తదాసీత్ ॥౧౨॥

ప.వి:- పరి, ద్యావాపృథివీ ఇతి ద్యావాఽపృథివీ, సద్యః, ఇత్వా, పరి, లోకాన్, పరి, దిశః, పరి, స్వరితి స్వః, ఋతస్య, తన్తుమ్, వితతమితి వి + తతమ్, విచృత్యేతి వి + చృత్య, తత్, అపశ్యత్, తత్, అభవత్, తత్, ఆసీత్.॥౧౨॥

పదార్థః :- (పరి) సర్వతః (ద్యావాపృథివీ) సూర్యభూమీ (సద్యః) శీఘ్రమ్ (ఇత్వా) ప్రాప్య (పరి) సర్వతః (లోకాన్) ద్రష్టవ్యాన్ సృష్టిస్థాన్ భూగోలాన్ (పరి) (దిశః) పూర్వాద్యాః (పరి) (స్వః) సుఖమ్ (ఋతస్య) సత్యస్య (తన్తుమ్) కారణమ్ (వితతమ్) విస్తృతమ్ (విచృత్య) వివిధతయా గ్రన్థిత్వా బధ్వా (తత్) (అపశ్యత్) పశ్యతి (తత్) (అభవత్) భవతి (తత్) (ఆసీత్) అస్తి ॥౧౨॥

అన్వయః :- హే మనుష్యా ! యః పరమేశ్వరో ద్యావాపృథివీ సద్య ఇత్వా పర్యపశ్యద్యో లోకాన్ సద్య ఇత్వా పర్యభవత్ యో దిశః సద్య ఇత్వా పర్యాసీద్యః స్వః సద్య ఇత్వా పర్యపశ్యద్య

ఋతస్య వితతం తన్తుం విచృత్య తత్సుఖమపశ్యద్యేన తత్సుఖమభవద్యతస్తద్విజ్ఞానమాసీత్తం యథావద్విజ్ఞాయోపాసీరన్ ॥౧౨॥

భావార్థః :-యే మనుష్యాః పరమేశ్వరమేవ భజన్తి, తన్నిర్మితాం సృష్టిం సుఖాయోపయుఞ్జతే, త ఐహికం పారమార్థికం విద్యాజన్యం సుఖం చ సద్యః ప్రాప్య సతతమానన్దన్తి ॥౧౨॥

పదార్థము :- ఓ మానవులారా! ఏ పరమేశ్వరుడు (ద్యావాపృథివీ) సూర్యుడు మరియు భూమిని (సద్యః) వెంటనే (ఇత్వా) పొంది (పరి, అపశ్యత్) అన్నివైపులనుండి చూచుచున్నాడో, ఎవడు (లోకాన్) చూడదగినట్టి సృష్టియందలి భూగోళములను శీఘ్రముగ వ్యాపించి (పరి,అభవత్) అన్నివైపులనుండి ప్రకటమగుచున్నాడో, ఎవడు (దిశః) తూర్పు మున్నగు దిశలను శీగ్రముగ వ్యాపించి (పరి, ఆసీత్) అన్నివైపుల విద్యమానుడై యున్నాడో, ఎవడు (స్వః) సుఖములకు ఆకరమై (పరి) అన్నివైపులనుండి చూచుచున్నాడో, ఎవడు (ఋతస్య) సత్యముయొక్క (వితతమ్) విస్తృత (తన్తుమ్) కారణములను (విచృత్య) అనేక విధములుగ బంధించి (తత్) ఆ సుఖమును జూచుచుండునో, ఎవనినుండి (తత్) ఆ సుఖముకలిగెనో, ఎవనిచే (తత్) ఆ విజ్ఞానము కలిగినదో ఆతనిని యథావతుగ దెలిసికొని ఉపాసనమొనర్చుడు.॥౧౨॥

భావార్థము :- ఏ మనుష్యులు పరమేశ్వరునే యుపాసించుచు, ఆతడు రచించిన సృష్టిని సుఖముకొరకు ఉపయోగించుకొందురో, వారి ఇహలోక పరలోకములు రెండును మరియు విద్యద్వారా సంప్రాప్తమైన సుఖములను శీగ్రముగా పొంది నిరంతరము ఆనందము ననుభవించుచుందురు. ॥౧౨॥

12. God fully pervading the Heaven and Earth, the worlds, the Quarters, the eternal bliss; controlling the lengthened thread of Matter, views it, masters it, was its master and will remain so.

౧౬౯౩. సదసస్పతిమిత్యస్య మేధాకామ ఋషిః, ఇన్ద్రో దేవతా, భురిగ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౬౯౩ సదసస్పతిమద్భుతం ప్రియమిన్ద్రస్య కామ్యమ్ ।

సనిం మేధామయాసిషఀస్వాహా ॥౧౩॥

ప.వి:- సదసః, పతిమ్, అద్భుతమ్, ప్రియమ్, ఇన్ద్రస్య, కామ్యమ్, సనిమ్, మేధామ్, అయాసిషమ్ స్వాహా.॥౧౩॥

పదార్థః :-(సదసః) సభాయా జ్ఞానస్య న్యాయస్య దణ్డస్య వా (పతిమ్) పాలకం స్వామినమ్ (అద్భుతమ్) ఆశ్చర్యగుణకర్మస్వభావమ్ (ప్రియమ్) ప్రీతివిషయం ప్రసన్నకరం

ప్రసన్నం వా (ఇన్ద్రస్య) ఇన్ద్రియాణాం స్వామినో జీవస్య (కామ్యమ్) కమనీయమ్ (సనిమ్) సనన్తి సంవిభజన్తి సత్యాఽసత్యే యయా తామ్ (మేధామ్) సఙ్గతాం ప్రజ్ఞామ్ (అయాసిషమ్) ప్రాప్నుయామ్ (స్వాహా) సత్యయా క్రియయా వాచా వా ॥౧౩॥

అన్వయః :- హే మనుష్యాః! అహం స్వాహా యం సదసస్పతిమద్భుతమిన్ద్రస్య కామ్యం ప్రియం పరమాత్మాన ముపాస్య సంసేవ్య చ సనిం మేధామయాసిషం తం పరిచర్యైతాం యూయమపి ప్రాప్నుత. ॥౧౩॥

భావార్థః :- హే మనుష్యాః! సర్వశక్తిమన్తం పరమాత్మానం సేవన్తే, తే సర్వాః విద్యాః ప్రాప్య శుద్ధయా ప్రజ్ఞయా సర్వాణి సుఖాని లభన్తే.॥౧౩॥

పదార్థము :- ఓ మానవులారా! నేను (స్వాహా) సత్యక్రియ లేక వాణిద్వారా ఎట్టి (సదసః) సభా, జ్ఞానము, న్యాయము, దండనమునకు (పతిమ్) రక్షకుడను. (అద్భుతమ్) ఆశ్చర్యమగు గుణకర్మస్వభావములు గలవాడను (ఇన్ద్రస్య) ఇన్ద్రియములకు నాయకుడగు జీవుని (కామ్యమ్) కమనీయమగు (ప్రియమ్) ప్రీతివిషయమున ప్రసన్నపరచువాడు లేక ప్రసన్నరూపుడగు పరమాత్మ ఉపాసన లేక సేవల నొనర్చి (సనిమ్) సత్యాసత్యములను చక్కగా విభాజన మొనర్చు నా (మేధామ్) ఉత్తమ బుద్ధిని (అయాసిషమ్) ప్రాప్తించుకొనుచున్నానో మీరును అట్టి పరమేశ్వరుని సేవించి ఈ బుద్ధిని పొందుడు. ॥౧౩॥

భావార్థము :- ఏ మానవులు పరమాత్మను సేవించెదరో వారు సమస్త విద్యలను పొంది శుద్ధమగు బుద్ధిద్వారా సుఖప్రాప్తిని పొందగలరు. ॥౧౩॥

Having worshipped with - truthful action and speech, God Wondrous, the lovely Friend of soul, may I acquire wisdom which discriminates between truth and untruth.

౧౬౪. యామిత్యస్య మేధాకామ ఋషిః, పరమాత్మా దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

మానుష్యైరీశ్వరాద్ బుద్ధిర్యాచనీయేత్యాహ. మానవు లీశ్వరునినుండి బుద్ధిని యాచించవలయును.

౧౬౪ యాం మేధాం దేవగణాః పితరశ్చోపాసతే ।

తయా మామద్య మేధయాగ్నే మేధావినం కురు స్వాహా ॥౧౪॥

ప.వి:- యామ్, మేధామ్, దేవగణా ఇతి దేవ + గణాః, పితరః, చ, ఉపాసత ఇత్యుప + ఆసతే, తయా, మామ్, అద్య, మేధయా, అగ్నే, మేధావినమ్, కురు, స్వాహా.॥౧౪॥

పదార్థః :- (యామ్) (మేధామ్) ప్రజ్ఞాం ధనం వా. మేధేతి ధననా...నిఘం. ౨.౧౦. (దేవగణాః) దేవానాం విదుషాం సమూహాః (పితరః) పాలయితారో విజ్ఞానినః (చ) (ఉపాసతే) ప్రాప్య సేవన్తే (తయా) (మామ్) (అద్య) (మేధయా) (అగ్నే) స్వప్రకాశత్వేన విద్యావిజ్ఞాపక! (మేధావినమ్) ప్రశస్తా మేధా విద్యతే యస్య తమ్ (కురు) (స్వాహా) సత్యయా వాచా.॥౧౪॥

అన్వయః :-హే అగ్నే! విద్వన్నధ్యాపక! జగదీశ్వర! వా దేవగణాః పితరశ్చ యాం మేధాముపాసతే, తయా మేధయా మామద్య స్వాహా మేధావినం కురు.॥౧౪॥

భావార్థః :-మనుష్యాః! పరమేశ్వరముపాస్యాప్తం విద్వాంసం సంసేవ్య శుద్ధం విజ్ఞానం ధర్మజం ధనఞ్చ ప్రాప్తుమిచ్ఛేయురన్యాంశ్చైవం ప్రాపయేయుః.॥౧౪॥

పదార్థము :- (అగ్నే) స్వయంప్రకాశరూపుడ వగుటచే విద్యను స్మరణకుదెచ్చు ఈశ్వరా! లేక అధ్యాపకుడవునగు విద్వాంసుడా! (దేవగణాః) అనేకమంది విద్వాంసులు (చ) మరియు (పితరః) రక్షణయొనర్చు జ్ఞానులు (యామ్) ఎట్టి (మేధామ్) బుద్ధి, లేక ధనమును (ఉపాసతే) ప్రాప్తించుకొని సేవించెదరో (తయా) అట్టి (మేధయా) బుద్ధి లేక ధనముచే (మామ్) నన్ను (అద్య) ఇప్పుడు (స్వాహా) సత్యవాణిచే (మేధావినమ్) ప్రశంసనీయ బుద్ధి మరియు ధనము గలవానిగా (కురు) ఒనర్చుము.॥౧౪॥

భావార్థము :- మానవులు పరమేశ్వరునుపాసించుచు మరియు ఆప్త విద్వాంసులను చక్కగా సేవించుచు ధర్మయుక్తమగు ధనమును, పొందుట కిచ్ఛగించవలెను. మరియు ఇతరులకును దానిని ప్రాప్తింపజేయవలెను.॥౧౪॥

That wisdom which the sages and scholars long for; with that wisdom, O God with Thy truthful speech, make me wise today.

౧౫. మేధామిత్యస్య మేధాకామ ఋషిః, పరమేశ్వరవిద్వాంసౌ దేవతే,నిచృద్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౫ మేధామ్మే వరుణో దదాతు మేధామగ్నిః ప్రజాపతిః ।

మేధామిన్ద్రశ్చ వాయుశ్చ మేధాం ధాతా దదాతు మే స్వాహా ॥౧౫॥

ప.వి:- మేధామ్, మే, వరుణః, దదాతు, మేధామ్, అగ్నిః, ప్రజాపతిరితి ప్రజా + పతిః, మేధామ్, ఇన్ద్రః, చ,వాయుః చ మేధామ్, ధాతా, దదాతు, మే, స్వాహా ॥౧౫॥

పదార్థః :- (మేధామ్) శుద్ధాం ధియం ధనం వా (మే) మహ్యమ్ (వరుణః) శ్రేష్ఠః (దదాతు) (మేధామ్) (అగ్నిః) విద్యాప్రకాశితః (ప్రజాపతిః) ప్రజాయాః పాలకః (మేధామ్) (ఇన్ద్రః) పరమైశ్వర్యవాన్ (చ) (వాయుః) బలిష్ఠో బలప్రదః (చ) (మేధామ్) (ధాతా) సర్వస్య సంసారస్య రాజ్యస్య (దదాతు) (మే) మహ్యమ్ (స్వాహా) ధర్మ్యయా క్రియయా.॥౧౫॥

అన్వయః :- హే మనుష్యాః! యథా వరుణః పరమేశ్వరో విద్వాన్ వా స్వాహా మే మేధాం దదాతు, అగ్నిః ప్రజాపతిర్మేధాం దదాతు. ఇన్ద్రో మేధాం దదాతు. వాయుశ్చ మేధాం దదాతు. ధాతా చ మే మేధాం దదాతు తథా యుష్మభ్యమపి దదాతు.॥౧౫॥

భావార్థః :- మనుష్యా యథాఽఽత్మార్థం గుణకర్మస్వభావం సుఖం చేచ్ఛేయుస్తాదృశమేవాఽన్యార్థమ్. యథా స్వస్యోన్నతయే ప్రార్థయేయుస్తథా పరమేశ్వరస్య విదుషాఞ్చ సకాశాదన్యేషామపి ప్రార్థయేయుర్న కేవలం ప్రార్థనామేవ కుర్యుః; కిం తర్హి? సత్యాచరణమపి. యదా యదా విదుషాం సమీపం గచ్ఛేయుస్తదా తదా సర్వేషాం కల్యాణాయ ప్రశ్నోత్తరాణి కుర్యుః.॥౧౫॥

పదార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ (వరుణః) అతిశ్రేష్ఠుడగు పరమేశ్వరుడు లేక విద్వాంసుడు (స్వాహా) ధర్మయుక్త క్రియద్వారా (మే) నాకొరకు (మేధామ్) శుద్ధబుద్ధిని లేక ధనమును (దదాతు) ఇచ్చెదరో (అగ్నిః) విద్యచేప్రకాశించువాడు (ప్రజాపతిః) ప్రజారక్షకుడు (మేధామ్) బుద్ధిని ప్రసాదించునో, (ఇన్ద్రః) పరమైశ్వర్యవంతుడు (మేధామ్) అట్టి బుద్ధినిచ్చుగాక! (చ) మరియు (వాయుః) బలదాత, బలవంతుడు (మేధామ్) బుద్ధిని ప్రసాదించుగాక (చ) మరియు (ధాతా) విశ్వమంతటిని లేక రాజ్యమును ధారణమొనర్చు ఈశ్వరుడు లేక విద్వాంసుడు (మే) నాకొరకు బుద్ధి ధనములను (దదాతు) ఇచ్చునో, అటులనే మీయందరకును ఇచ్చుగాక.॥౧౫॥

భావార్థము :- మానవులే విధముగ తమకొరకు చక్కని గుణకర్మస్వభావములను గోరెదరో అటులనే ఇతరులకొరకును కోరవలయును. ఏవిధముగా తమ యున్నతిని గోరెదరో అదేవిధముగా పరమేశ్వరుని మరియు విద్వాంసుల సాన్నిధ్యముచే ఇతరుల యున్నతికొరకును ప్రార్థించవలయును. కేవలము ప్రార్థనజేయుటయేకాదు. సత్యాచరణమును కూడ సలుపవలయును. ఎప్పుడెప్పుడు విద్వాంసుల సన్నిధికి వెళ్లుదురో, అప్పుడప్పుడు సర్వజనుల కల్యాణమును గూర్చియే ప్రశ్నోత్తరముల నొనర్చవలెను. ॥౧౫॥

15. May the Supreme God grant me wisdom, in consonance with the performance of religious duty. May the Omniscient God and rotector of man grant me wisdom. May the Omnipotent God grant me wisdom, May the Almighty Father grant me wisdom, May the Ruler of the universe grant me wisdom.

౧౬౯౬. ఇదం మ ఇత్యస్య శ్రీకామ ఋషిః, విద్వద్రాజానౌ దేవతే, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౬౯౬ ఇదం మే బ్రహ్మ చ క్షత్రం చోభే శ్రియమశ్నుతామ్ ।

మయి దేవా దధతు శ్రియముత్తమాం తస్యై తే స్వాహా ॥౧౬॥

ప.వి:- ఇదమ్, మే, బ్రహ్మ, చ, క్షత్రమ్, చ, ఉభే ఇత్యుభే, శ్రియమ్, అశ్నుతామ్, మయి, దేవాః, దధతు, శ్రియమ్, ఉత్తమామిత్యుత్ + తమామ్, తస్యై, తే, స్వాహా ॥౧౬॥

పదార్థః :-(ఇదమ్) (మే) మమ (బ్రహ్మ) వేదేశ్వరవిజ్ఞానం తద్వత్కులమ్ (చ) (క్షత్రమ్) రాజ్యం ధనుర్వేదవిద్యా క్షత్రియకులమ్ (చ) (ఉభే) (శ్రియమ్) రాజలక్ష్మీమ్ (అశ్నుతామ్) ప్రాప్నుతామ్ (మయి) (దేవాః) విద్వాంసః (దధతు) ధరన్తు (ప్రియమ్) శోభాం లక్ష్మీం చ (ఉత్తమామ్) అతిశ్రేష్ఠామ్ (తస్యై) శ్రియై (తే) తుభ్యమ్ (స్వాహా) సత్యాచరణయా క్రియయా.॥౧౬॥

అన్వయః:-హే పరమేశ్వర! భవత్కృపయా, హే విద్వన్! తవ పురుషార్థేన చ స్వాహా మే మమేదం బ్రహ్మ చ క్షత్రం చోభే శ్రియమశ్నుతాం, యథా దేవా మయ్యుత్తమాం శ్రియం దధతు, తథాఽన్యేష్వపి. హే జిజ్ఞాసో! తే తుభ్యం తస్యై వయం ప్రయతేమహి.॥౧౬॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యాః పరమేశ్వరాజ్ఞాపాలనేన విదుషాం సేవయా సత్కారేణ సర్వేషాం మనుష్యాణాం మధ్యాద్బ్రాహ్మణక్షత్రియౌ సుశిక్ష్య విద్యాదిసద్గుణైః సంయోజ్య, సర్వేషా మున్నతిం విధాయ, స్వాత్మవత్సర్వేషు వర్తేరన్, తే సర్వపూజ్యాః స్యురితి.॥౧౬॥

పదార్థము:-ఓ పరమేశ్వర! తమ కృప మరియు ఓ విద్వాంసుడా! నీ పురుషార్థముచే (స్వాహా) సత్యాచరణరూపక్రియచే (మే) నాయొక్క (ఇదమ్) ఈ (బ్రహ్మ) వేదము ఈ శరీరవిజ్ఞానము మరియు వీనినెరుగువాడు (చ) మరియు (క్షత్రమ్) రాజ్యము, ధనుర్వేద విద్య మరియు వంశము (చ) కూడ ఈ (ఉభే) ఉభయులును (శ్రియమ్) రాజ్యలక్ష్మిని (అశ్నుతామ్) పొందుదురుగాక! (దేవాః) విద్వాంసులు (మయి) నాకొరకు (ఉత్తమామ్) అతిశ్రేష్ఠమగు (శ్రియమ్) శోభ, లేక లక్ష్మిని (దధతు) ధరింతురుగాక! ఓ జిజ్ఞాసువా! (తే) నీకొరకును (తస్యై) అట్టి శ్రీకొరకు మేమును ప్రయత్నింతుము. ॥౧౬॥

భావార్థము:- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ మానవులు ఈశ్వరాజ్ఞాపాలనము, విద్వాంసుల సేవాసత్కారములతో సర్వమానవుల మధ్య తమ జ్ఞానమును బ్రాహ్మణ, క్షత్రియులను ఉత్తమ శిక్ష, విద్యాదులచే సంయుక్తపరచి, ఉన్నతికొరకు విదానమొనర్చి సర్వాత్మలను తనయాత్మవలె నెంచుదురో వారెల్లరకును పూజించదగినవా రగుదురు. ॥౧౬॥

O God, through Thy grace, leading a life of truth, may these Brahmanas and Kshatriyas of my country enjoy the splendour and wealth of my government. Just as the learned persons bestow best splendour and wealth on me, so O seeker after truth may we try for that splendour and wealth for thee!.

అత్ర పరమేశ్వరవిద్వత్బుజ్ఞాధన ప్రాప్త్యుపాయగుణవర్ణ నాదేతదర్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహాసఙ్గతిర్వేద్యా.

ఈ యధ్యాయమునందు పరమేశ్వరుడు, విద్వాంసుడు, బుద్ధి, ధనప్రాప్తికి ఉపాయములను వర్ణింపబడినందున ఈ యధ్యాయమున చెప్పబడిన అర్థమునకు పూర్వాధ్యాయార్థముతో సంగతిగలదని యెంచవలయును.

ఇతి శ్రీమత్పరమ విద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయత దయానంద సరస్వతీస్వామి నా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభాషితే యజుర్వేదభాష్యే ద్వాత్రింశోఽధ్యాయః పూర్తిమగాత్

ఇతి ద్వితీయోఽధ్యాయః సమాప్తః

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్య భాషావిభూషిత

యజుర్వేదభాష్యమునందలి ముప్పదిరెండవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండ

లాంతర్గత బీబీపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు,

శిష్యుడునునగు 'చతుర్వేద భాష్యానువాద భాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ

పీఠాధిపతులునైన పం. లోకవులహరి సిద్ధాంతాచార్యులచే నొనర్చబడిన ఆంధ్రానువాదము;

పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదము నందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల

గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కలాప్రపూర్ణ, వేదతత్త్వ

వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు

లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య

'వంగ్టి కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పదిరెండవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతి: శాంతి: శాంతి:.

యజుర్వేదభాష్యము

33వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	అగ్న్యాదిపదార్థములను తెలుసుకొని కార్యమును సాధించవలయును.	౧,౨,౨౨
2.	విద్వాంసులేమి చేయవలయును?	౩-౫,౭,౮,౧౨-౧౪,౧౮,౩౪, ౩౫,౪౨,౪౫,౪౬,౫౩-౫౮,౬౨
3.	రాత్రింబగళ్ళు జగమును రక్షించుచున్నవి.	౫
4.	మానవుడు సూర్యునివలె దోషములను వినాశమొనర్చవలయును.	౯,౧౦,౧౧
5.	రాజధర్మవిషయము	౧౫-౧౭,౨౦,౨౬-౩౦,౩౨,౩౩,౩౬, ౫౦-౫౨,౬౩-౭౦,౮౨-౮౫
6.	మానవులు ఆభూషణాదులను రక్షించవలయును.	౧౩
7.	మానవులీశ్వరునే పూజించవలయును.	౨౩-౨౫,౩౭-౪౧,౭౯-౮౧,౯౭
8.	సూర్యమండల మెటులున్నది?	౩౧,౪౩
9.	వాయుసూర్యులెటువంటివారు?	౪౪,౭౧
10.	స్త్రీ ఏమి చేయవలయును?	౫౯
11.	మానవులు మోక్షమును ఎట్లు పొందుచున్నారు?	౬౦
12.	సభాసేనాపతులేమి చేయవలయును?	౬౧
13.	అధ్యాపకోపదేశకుల విషయం	౭౨,౭౪-౭౮,౯౨,౯౪,౯౫,౯౯
14.	యాననిర్మాణవిషయం	౭౩
15.	మాతాపితరులు స్వసంతానమునకై ఏమి చేయవలయును	౭౭
16.	ఉషఃకాలవిషయం	౯౩

అథ త్రయస్త్రింశత్తమాధ్యాయః

అస్మిన్నధ్యాయే సప్తనవతిర్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ। యద్భద్రం తన్న౽ఆ సువ ॥య.30.3॥

౧౬౭౭. అస్యేత్యస్య వత్సప్రీర్ఋషిః, అగ్నయో దేవతాః, స్వరాట్ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథాగ్న్యాదిపదార్థాన్ విజ్ఞాయ కార్యం సాధ్యమిత్యాహ .

అగ్న్యాది పదార్థములను తెలిసికొని కార్యమును సాధించవలయును

౧౬౭౭ అస్యాజరాసో దమామరిత్రా౽ అర్చద్ధూమాసో౽ అగ్నయః పావకాః ।

శ్వితీచయః శ్వాత్రాసో భురణ్యవో వనర్షదో వాయవో న సోమాః ॥౧॥

ప.వి:- అస్య, అజరాసః, దమామ్, అరిత్రాః, అర్చద్ధూమాస ఇత్యర్చత్ + ధూమాసః, అగ్నయః, పావకాః, శ్వితీచయః, శ్వాత్రాసః, భురణ్యవః, వనర్షదః, వనసద ఇతి వన+సదః, వాయవః, న, సోమాః.॥౧॥

పదార్థః :-(అస్య) పరమేశ్వరస్య (అజరాసః) వయోహానిరహితాః (దమామ్) గృహాణామ్. అత్ర నుడభావే పూర్వసవర్ణదీర్ఘః (అరిత్రాః) యే౽రిభ్యస్త్రాయన్తే తే (అర్చద్ధూమాసః) అర్చన్తః సుగన్ధియుక్తా ధూమా యేషాన్తే (అగ్నయః) విద్యుదాదయః (పావకాః) పవిత్రీకరాః (శ్వితీచయః) యే శ్వితిం శ్వేతవర్ణం చిన్వన్తి తే (శ్వాత్రాసః) శ్వాత్రం ప్రవృద్ధం ధనం యేభ్యస్తే, శ్వాత్రమితి ధననా... నిఘం. ౨.౧౦. (భురణ్యవః) ధర్తారో గతిమన్తశ్చ (వనర్షదః) యే వనేషు రశ్మిషు సీదన్తి తే, అత్ర వా ఛన్దసీతి రుడాగమః (వాయవః) పవనాః (న) ఇవ (సోమాః) ఐశ్వర్యప్రాపకాః ॥౧॥

అన్వయః :-హే మనుష్యాః! యే౽స్య జగదీశ్వరస్య సృష్టావజరాసో౽రిత్రా అర్చద్ధూమాసః పావకాః శ్వితీచయః శ్వాత్రాసో భురణ్యవః సోమా అగ్నయో వనర్షదో వాయవో న దమాం ధారకాః సన్తి, తాన్ యూయం విజానీత.॥౧॥

భావార్థః :-అత్రోపమాలంకారః. యది మనుష్యా అగ్నివాయ్వాదీన్ సృష్టిస్థాన్ పదార్థాన్ విజానీయుస్తర్హ్యేతేభ్యో బహూనుపకారాన్ గ్రహీతుం శక్నుయుః ॥౧॥

పదార్థము :- ఓ మానవులారా (అస్య) ఈ పూర్వాధ్యాయమున చెప్పబడిన సృష్టియందు (అజరాసః) ఒకే వయస్సుగలవి (అరిత్రాః) శత్రువులనుండి గాపాడునవి (అర్చద్ధూమాసః) సుగంధిత ధూమముతోగూడి (పావకాః) పవిత్రకారకము (శ్వితీచయః) శ్వేత [తెల్లని] వర్ణములను సంచయమొనర్చునవి (శ్వాత్రాసః) ధనమును వృద్ధిపరచుహేతువులను (భురణ్యవః) ధారణమొనర్చునవి లేక గమనశీలమ్మైన (సోమాః) ఐశ్వర్యములను పొందునవి యగు (అగ్నయః) విద్యుత్తు మున్నగువాని యగ్నులు (వనర్షదః) వనములలో లేక కిరణములలో నుండునట్టి (వాయవః) పవనముల (న) వలె (దమామ్) గృహములను మీరు తెలిసికొనుడు. ॥౧॥

భావార్థము :-ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. మనుష్యులు అగ్ని వాయువు మున్నగు సృష్టియందలి పదార్థములను దెలిసికొనిన వానిచే అనేకోపకారములను సాధించుకొనవలయును. ॥౧॥

1. In this God's creation, may the fires, ever active,protections against foes, coupled with fragrant somke, purifying, white wealth-producing, ever stirring, recipients of prosperity, seated in woods, rays and water, and potent like winds preserve our houses.

౧౬౫౮. హరయ ఇత్యస్య విశ్వరూప ఋషిః, అగ్నయో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౬౫౮ హరయో ధూమకేతవో వాతజూతాఉఉప ద్యవి। యతన్తే వృథగగ్నయః ॥౨॥

ప. వి:- హరయః, ధూమకేతవ ఇతి ధూమ+కేతవః, వాతజూతా ఇతి వాత + జూతాః, ఉప, ద్యవి, యతన్తే, వృథక్, అగ్నయః ॥౨॥

పదార్థః:-(హరయః) హరణశీలాః (ధూమకేతవః) కేతురివ ధూమో జ్ఞాపకో యేషాన్తే (వాతజూతాః) వాయునా ప్రాప్తతేజస్కాః (ఉప) (ద్యవి) ప్రకాశే (యతన్తే) (వృథక్) పృథక్ వర్ణవ్యత్యయః (అగ్నయః) పావకాః. ॥౨॥

అన్వయః:-హే మనుష్యాః! యే ధూమకేతవో వాతజూతా హరయోఽగ్నయో వృథక్ ద్యవి ఉపయతన్తే, తాన్ కార్యసిద్ధయే సంప్రయుఙ్గ్ధ్వమ్ ॥౨॥

భావార్థః :-హేమనుష్యాః యేషాం ధూమో విజ్ఞాపకో వాయుః ప్రదీపకో హరణశీలతా చ యేషు వర్తతే, తేఽగ్నయః సన్తీతి విజానీత. ॥౨॥

పదార్థము :- ఓ మానవులారా! (ధూమకేతవః) తన్నుదెలియపరచు పతాకము ధూమము గల (వాతజాతః) వాయువుద్వారా తేజమును పొందునది (హరయః) హరణశీల మగు (అగ్నయః) అగ్నులు (పృథక్) అనేక విధములుగ (ద్యవి) ప్రకాశ నిమిత్తము (ఉప, యతన్తే) ఏవి యత్నమొనర్చునో వానిని కార్యసిద్ధికొరకు ఉపయోగమునకు తెండు. ॥౨॥

భావార్థము :- ఓ మానవులారా! వేనిని ధూమమే జ్ఞానము (గుర్తు) గలిగించునో, వాయువు ప్రజ్జ్వలన మొనర్చునో, వేనియందు హరణశీలత్వము గలదో, వానిని అగ్నులుగా దెలిసికొనుడు. ॥౨॥

2. Various flames of fire, moving in nature, bannered with the smoke, fanned by the wind, rise, aflot to heaven.

౧౬౯౯. యజాన ఇత్యస్య గోతమ ఋషిః, అగ్నిర్దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః।

విద్వద్భిర్మనుష్యైః కిం కార్య మిత్యాహ. విద్వాంసు లేమి చేయవలయును ?

౧౬౯౯ యజా నో మిత్రావరుణా యజా దేవాꣳ౨॥ ఋతం బృహత్ ।

అగ్నే యక్షి స్వం దమమ్ ॥౩॥

ప. వి:- యజ, నః, మిత్రావరుణా, యజ, దేవాన్, ఋతమ్, బృహత్, అగ్నే, యక్షి, స్వమ్, దమమ్ ॥౩॥

పదార్థః :-(యజ) సత్కురు (నః) అస్మాకమ్ (మిత్రావరుణా) సుహృచ్ఛ్రేష్ఠౌ (యజ) దేహ్యుపదిశ, అత్రోభయత్ర ద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః (దేవాన్) విదుషశ్చ (ఋతమ్) సత్యమ్ (బృహత్) మహత్ (అగ్నే) విద్వన్ (యక్షి) సంగమయ (స్వమ్) స్వకీయమ్ (దమమ్) గృహమ్ ॥౩॥

అన్వయః :-హే అగ్నే! త్వం నో మిత్రావరుణా దేవాంశ్చ యజ. బృహదృతం యజ. యేన స్వం దమం యక్షి. ॥౩॥

భావార్థః:-హే విద్వాంసో జనాః! అస్మాకం మిత్ర శ్రేష్ఠవిదుషాం సత్కర్తారః సత్యోపదేశకాః స్వగృహకార్యసాధకా యూయం భవత ॥౩॥

పదార్థము :- (అగ్నే) ఓ విద్వాంసుడా! నీవు (నః) మాయొక్క (మిత్రావరుణా) మిత్రులు, శ్రేష్ఠులు మరియు (దేవాన్) విద్వాంసులను (యజ) సత్కారమొనర్చుము (బృహత్) గొప్ప (ఋతమ్) సత్యమును గురించి (యజ) ఉపదేశమొనర్చుము. అందువల్ల (స్వమ్) స్వంత (దమమ్) గృహమును (యక్షి) సంబద్ధమొనర్చుము. ॥౩॥

భావార్థము :- ఓ విద్వాంసులారా! మా మిత్రులు మరియు శ్రేష్ఠులనగు విద్వాంసుల సత్కార మొనర్చుచు, సత్యోపదేశకులు మరియు స్వంతగృహముల కార్యములను సాధింపజేయగలవారుగా మీ రగుడు.॥3॥

3. O learned person, honour our friends, revere persons, and scholars. Preach grand truth unto us, and manage thy domestic affairs!.

౧౭౦౦. యుక్ష్వేత్యస్య విశ్వరూప ఋషిః, అగ్నిర్దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరలనదే విషయము.

౧౭౦౦ యుక్ష్వా హి దేవహూతమాꣳ॥ అశ్వాꣳ॥ అగ్నే రథీరివ ।
ని హోతా పూర్వ్యః సదః ॥4॥

ప.వి:- యుక్ష్వ, హి, దేవహూతమానితి దేవ + హూతమాన్, అశ్వాన్, అగ్నే, రథీరివేతి రథీః + ఇవ, ని, హోతా, పూర్వ్యః, సదః.॥4॥

పదార్థః:- (యుక్ష్వ) యోజయ. అత్ర ద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః (హి) ఖలు (దేవహూతమాన్) యే దేవైర్విద్వద్భిరహ్వాయన్తే స్తూయన్తే తేఽతిశయితాస్తాన్ (అశ్వాన్) ఆశుగామినోఽగ్న్యాదీన్ తురఙ్గాన్ వా (అగ్నే) విద్వన్ (రథీరివ) యథా సారథిస్తథా. అత్ర మత్వర్థే ఈర్ ప్రత్యయః (ని) నితరామ్ (హోతా) ఆదాతా (పూర్వ్యః) పూర్వైః కృతవిద్యః (సదః) అత్రాడభావః ॥4॥

అన్వయః :- హే అగ్నే! త్వం రథీరివ దేవహూతమానశ్వాన్ యుక్ష్వ, హోతా పూర్వ్యః సన్ హి ని సదః ॥4॥

భావార్థః:- అత్రోపమాలంకారః. యథా సుశిక్షితః సారథిరశ్వైరనేకాని కార్యాణి సాధ్నోతి తథా కృతవిద్యో జనోఽగ్న్యాదిభిరనేకాని కార్యాణి సాధ్నుయాత్ ॥4॥

పదార్థము :- (అగ్నే) ఓ విద్వాంసుడా! నీవు (రథీరివ) సారథివలె (దేవహూతమాన్) విద్వాంసులచే అతిగా స్తుతించబడిన (అశ్వాన్) శీఘ్రగాములగు అగ్న్యాదులను లేక అశ్వములను (యుక్ష్వ) యుక్తపరచుము (పూర్వ్యః) పూర్వజులగు విద్వాంసులచే విద్యలను పొందిన (హోతా) గ్రహణమొనర్చుచు (హి) నిశ్చయముగ (ని, సదః) స్థిరముగలవాడ వగుము. ॥4॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఉత్తమ శిక్షితుడగు సారథి అశ్వములచే ఎట్లు అనేకకార్యములను సాధించుకొనునో అటులనే విద్వాంసులును అగ్న్యాదులద్వారా అనేక కార్యములను సాధించుకొనవలెను.॥4॥

4.O learned person, just as a charioteer yokes fast horses higly praised by the experts, so shouldst thou arrange fast burning fires, and verily take thy seat as Hota instructed by the aged sages!.

౧౭౦౧.ద్వే ఇత్యస్య కుత్సఋషిః, అగ్నిర్దేవతా, స్వరాట్ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

రాత్రిదివసౌ జగత్పాలకావిత్యాహ. రాత్రింబగళ్ళు జగమును రక్షించుచున్నవి.

౧౭౦౧ ద్వే విరూపే చరతః స్వర్థే౽అన్యాన్యా వత్సముప ధాపయేతే ।
హరిరన్యస్యాం భవతి స్వధావాఞ్ఛుక్రో౽అన్యస్యాం దదృశే సువర్చాః॥౫॥

ప.వి:- ద్వే ఇతి ద్వే, విరూపే ఇతి వి+రూపే, చరతః, స్వర్థే ఇతి సు+అర్థే, అన్యాన్యేత్యన్యా + అన్యా, వత్సమ్, ఉప, ధాపయేతే౽ఇతి ధాపయేతే, హరిః, అన్యస్యామ్, భవతి, స్వధావానితి స్వధా + వాన్, శుక్రః, అన్యస్యామ్, దదృశే, సువర్చా ఇతి సు + వర్చాః ॥౫॥

పదార్థః :- (ద్వే) (విరూపే) విరుద్ధస్వరూపే (చరతః) (స్వర్థే) సుష్ఠు అర్థః ప్రయోజనం యయోస్తే (అన్యాన్యా) భిన్నా భిన్నా ఏకైకా కాలభేదేన (వత్సమ్) వసన్తి భూతాన్యస్మింస్తం సంసారం వదతి సతతమితి వత్సో బాలస్తం వా (ఉప) (ధాపయేతే) పాయయతః (హరిః) మనోహరీ చన్ద్రో బాలో వా (అన్యస్యామ్) రాత్రౌ యోషితి వా (భవతి) (స్వధావాన్) ప్రశస్తస్వధా అమృతరూపా గుణా విద్యన్తే యస్మిన్ సః (శుక్రః) పావకః సూర్య ఆశుకారీ బాలశ్చ (అన్యస్యామ్) ప్రకాశరూపాయాం దివసవేలాయాం జాయాయాం వా (దదృశే) దృశ్యతే (సువర్చాః) సుష్ఠుతేజాః ॥ ౫ ॥

అన్వయః :-హే మనుష్యాః! యథా స్వర్థే ద్వే విరూపే స్త్రియౌ చరతో౽న్యాన్యా చ వత్సముపధాప యేతే తయోరన్యస్యాం స్వధావాన్ హరిర్భవతి శుక్రః సువర్చా అన్యస్యాం దదృశే తథా ద్వే రాత్ర్యహనీ వర్తేతే ఇతి జానీత. ॥౫॥

భావార్థః :-అత్రానుభయరూభేదరూపకో౽లఙ్కారః :-యథా ద్వేస్త్రియౌ వా గావావపత్యప్రయోజనే పృథక్ పృథక్ వర్తమానే కాలభేదేనైకం బాలం పాలయేతాం తయోరే కస్యాం హృద్యో మహాగుణీ శాన్తిశీలో బాలో జాయేత। ఏకస్యాఞ్చ శీఘ్రకారీ తేజస్వీ శత్రుతాపకో బాలో జాయేత, తథా ద్వే రాత్ర్యహనీ భిన్నస్వరూపే కాలభేదేనైకం సంసారం పాలయతః. కథం

రాత్రిరమృతవర్షకం చిత్తప్రసాదకం చన్ద్రమసముత్పాద్య దివసరూపా చ పావకరూపం శోభనప్రకాశం సూర్యముత్పాద్యేతి పూర్వాన్వయః ॥౫॥

పదార్థము :- ఓ మానవులారా! (స్వర్థే) ఉత్తమ ప్రయోజనములుగల (ద్వే) ఇరువురు (విరూపే) భిన్న భిన్న రూపములుగల స్త్రీలు (చరతః) భోజనాదుల నొనర్చుచు (అన్యాన్యా) ఒక్కొక్కరు వేర్వేరు సమయములందు (వత్సమ్) నిరంతరము మాట్లాడునట్టి ఒక బాలకుని (ఉప, ధాపయేతే) చేరదీసికొని పాలను ద్రావింతురు. ఆ యిరువురినుండి (అన్యస్యామ్) ఒకర్తెయందు (స్వధావన్) ప్రశస్తమగు శాంతిమున్నగు అమృత మయమగు గుణములతో (హరిః) మనోహరుడగు పుత్రుడు (భవతి) అగును. మరియు (శుక్రః) శీఘ్రకారి (సువర్చాః) సుందరుడగు తేజస్వి (అన్యస్యామ్) రెండవయామెయందు గలిగినవాడెట్లు (దదృశే) కనబడుచున్నాడో, [అదేవిధముగ చక్కని ప్రయోజనకారులగు రెండు నల్లని, తెల్లని భిన్నరూపములుగల రాత్రి బవళులు వర్తమానములై యున్నవి. మరి యవి ఒక్కొక్క టి వేర్వేరు సమయములందు సంసార [ప్రపంచ] రూప బాలునొకనికి దుగ్ధాదులను ద్రాగించును. ఆ రెండింటినుండి ఒకటి రాత్రియందు అమృతరూప గుణములుగల మనస్సును ప్రసన్నపరచు చంద్రు డుత్పన్నమగును. మరియు రెండవదియగు పగలురూపమున దినమునందు పవిత్రకర్త, చక్కని తేజస్వియగు సూర్యరూప పుత్రుడు కాన్పించుచున్నాడని] మీరెరుగుడు. ॥౫॥

భావార్థము :- ఈ మంత్రమందు అనుభయాభేద రూపకాలంకారము గలదు. ఇరువురు స్త్రీలు లేక గోవులు సంతాన ప్రయోజనమును గోరి వేర్వేరుగానుండి వేర్వేరు సమయములందు ఒకబాలకుని రక్షించునట్లైన, ఆ యిరువుర నుండి ఒకర్తెయందు హృదయమునకు ప్రియముగలిగించు మహాగుణశాలి, శాంతిశీలుడగు బాలుడును, రెండవ యామెయందు శీఘ్రకారి, తేజస్వి, శత్రుభయంకరుడగు బాలుకుడుండునట్లే భిన్న స్వరూపములు గల దిన రాత్రములు వేర్వేరు సమయములందొక జగద్రూప బాలకుని పాలించుచున్నవి. ఎట్లన :- రాత్రి అమృతమును వర్షించు, చిత్తమును ప్రసన్న మొనర్చునట్టి చంద్రరూప బాలకుని ఉత్పన్నమొనర్చును. దిన [పగటి] రూప స్త్రీ తేజోమయుడు, ఉత్తమ ప్రకాశవంతుడునగు సూర్యరూప పుత్రుని ఉత్పన్నపరచును. [అని పూర్వమంత్రముతో అన్వయపరచుకొన వలెను]. ॥౫॥

5. Just as two women, with fair aim, unlike in semblance, feed themselves, and each in succession nourishes a child in embryo, and one bears a quiet, fascinating babe, and the other an active, fair, shining babe, so do dark and bright night and day exist, and work for upliftment of the world as a child. In one of them is born the peaceful Moon, pleasing the mind; and in the other is born the beautiful, purifying and lustrous Sun.

౧౭౦౨. అయమిత్యస్య కుత్స ఋషిః, అగ్నిర్దేవతా, భురిక్పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

విద్వద్భిః కిం కర్తవ్యమిత్యాహ. విద్వాంసు లేమి చేయవలయును?

౧౭౦౨ అయమిహ ప్రథమో ధాయి ధాతృభిర్హోతా యజిష్ఠోఽఅధ్వరేష్వీడ్యః।
యమప్నవానో భృగవో విరురుచుర్వనేషు చిత్రం విభ్వం విశేవిశే ॥౬॥

ప.వి:- అయమ్, ఇహ, ప్రథమః, ధాయి, ధాతృభిరితి ధాతృ + భిః, హోతా, యజిష్ఠః, అధ్వరేషు, ఈడ్యః, యమ్, అప్నవానః, భృగవః, విరురుచురితి వి + రురుచుః, వనేషు, చిత్రమ్, విభ్వమితి విభ్వమ్, విశేవిశ ఇతి విశే + విశే. ॥౬॥

పదార్థః :- (అయమ్) విద్యుదాదిస్వరూపః (ఇహ) అస్మిన్ సంసారే (ప్రథమః) విస్తీర్ణః (ధాయి) ధ్రియతే (ధాతృభిః) ధర్తృభిః (హోతా)సుఖదాతా (యజిష్ఠః) అతిశయేన యష్టా సఙ్గమయితా (అధ్వరేషు) అహింసనీయేషు వ్యవహారేషు (ఈడ్యః) అధ్యేషణీయః (యమ్) (అప్నవానః) సుసన్తానయుక్తాః సుశిష్యాః (భృగవః) పరిపక్వజ్ఞానాః (విరురుచుః) విశేషేణ దీపయేయుః (వనేషు) కిరణేషు వా (చిత్రమ్) అద్భుతగుణకర్మస్వభావమ్ (విభ్వమ్) విభుంవిద్యుదాఖ్యమగ్నిమ్ (విశే, విశే) ప్రజాయై, ప్రజాయై ॥౬॥

అన్వయః:-హే మనుష్యాః! యథా ధాతృభిరిహ విశే విశేఽయం ప్రథమో హోతా యజిష్ఠోఽధ్వరేష్వీడ్యో ధాయి, యథా భృగవశ్చాప్నవానో యం వనేషు చిత్రం విభ్వం విరురుచుస్తం యూయం ధరత ప్రకాశయత చ.॥౬॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే విద్వాంస ఇహ విద్యుద్విద్యాం జానన్తి తే సర్వాః ప్రజాః సర్వసుఖయుక్తాః కర్తుం శక్నువన్తి ॥౬॥

పదార్థము :-(నాసత్యా) అసత్యాచరణములనుండి దూరముగనుండి (రుద్రవర్తనీ) దుష్టులనేడ్పించు న్యాయాధీశుని వంటి ఆచరణగల (దస్రా) దుష్టులను తొలగించు విద్వాంసులారా! (వృక్తబర్హిషః) ఏ యజ్ఞమునుండి వేరుగా, అనగా భోజనార్థము (యువాకవః) మిమ్ము కోరువారు (సుతాః) సిద్ధపరచినట్టి పదార్థములుగలవో, వానిని మీరు (ఆ, యాతమ్) బాగుగా పొందుడు.॥౫౮॥

భావార్థము :-విద్యల నాకాంక్షించు వారికి విద్యల నిచ్చుట విద్వాంసులకు ముఖ్య కర్తవ్యమై యున్నదని ఎరుగవలయును.॥౫౮॥

58. O lovers of truth, kingly extirpators of the impious, come, and enjoy the substances prepared for your meals; eagerly waiting for ye both!.

౧౭౫౯.విదద్యదీత్యస్య కుశిక ఋషిః, ఇన్ద్రో దేవతా, భురిక్ పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథ స్త్రీ కిం కుర్యాదిత్యాహ. స్త్రీ యేమి చేయవలయును?

౧౭౫౯ విదద్యదీ సరమా రుగ్ణమద్రేర్మహి పాథః పూర్వ్యꣳసధ్ర్యక్కః।
అగ్రన్న యత్సుపద్యక్షరాణా మచ్ఛా రవం ప్రథమా జానతీ గాత్ ॥౫౯॥

ప.వి:- విదత్, యది, సరమా, రుగ్ణమ్, అద్రేః, మహి, పాథః, పూర్వ్యమ్, సధ్ర్యక్, కరితి కః, అగ్రమ్, నయత్, సుపదీతి సు + పదీ, అక్షరాణామ్, అచ్ఛ, రవమ్, ప్రథమా, జానతీ, గాత్.।।౫౯।।

పదార్థః :- (విదత్) జానీయాత్. అడభావః. (యది) అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (సరమా) సమానం రమా రమణమస్యాః సా (రుగ్ణమ్) రోగిణమ్ (అద్రేః) మేఘాత్ (మహి) మహత్ (పాథః) అన్నమ్ (పూర్వ్యమ్) పూర్వం లబ్ధమ్ (సధ్ర్యక్) యః సహాఞ్చతీతి సః (కః) కుర్యాత్ (అగ్రమ్) పురః (నయత్) ప్రాప్నువత్ (సుపదీ) శోభనా పాదా యస్యాః సా (అక్షరాణామ్) (అచ్ఛ) సమ్యక్. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (రవమ్) శబ్దమ్ (ప్రథమా) ప్రఖ్యాతా (జానతీ) విజ్ఞానవతీ (గాత్) ప్రాప్నోతు.।।౫౯।।

అన్వయః :-యది సరమా ప్రథమా సుపద్యక్షరాణాం రవం జానతీ రుగ్ణం విదదగ్రన్న యత్సధ్ర్యక్ పూర్వ్యం మహ్యద్రే రుత్పన్నం పాథః కః కుర్యాత్పతిమచ్ఛ గాత్తర్హి సా సర్వం సుఖ మాప్నుయాత్.।।౫౯।।

భావార్థః :- యా స్త్రీ వైద్యవత్సర్వేషాం హితకారిణ్యోషధవదన్నం సాద్ధుం శక్నుయాద్య థాయోగ్యం భాషణం విజానీయాత్ సోత్తమం సుఖం సతతమాప్నుయాత్. ।।౫౯।।

పదార్థము :- (యది) ఒకవేళ (సరమా) పతికనుకూలముగా రమణమొనర్చు ((ప్రథమా) ప్రసిద్ధమైన (సుపదీ) చక్కనినడకగల (అక్షరాణామ్) అకారాది వర్ణములను (రవమ్) చెప్పుటకు (జానతీ) తెలిసికొనుచు (రుగ్ణమ్) వ్యాధిగ్రస్థులను (విదత్) తెలిసికొనునో (అగ్రమ్) ఎదుటికి [ముందుకు] (నయత్) చేర్చునట్టి (సధ్ర్యక్) తోడుగా నుండునట్టి (పూర్వ్యమ్) పూర్వులు పొందినట్టి (మహి) మహాశ్రేష్ఠగుణములతో (అద్రేః) మేఘములనుండి ఉత్పన్నమైన (పాథః) అన్నమును (కః) చేయునో, అనగా భోజనార్థము సిద్ధపరచునో మరియు పతికి (అచ్ఛ) చక్కగా (గాత్) ప్రాప్తించునో యామె సుఖియైయుండగలదు.।।౫౯।।

భావార్థము :- ఏ మహిళామణి వైద్యునివలె అందరకు హితకారిణి, ఓషధివలె అన్నమును సిద్ధపరుచు సమర్థురాలో మరియు యథానుకూలముగా మాట్లాడుటను ఎరుగునో యామె నిరంతరము ఉత్తమ సుఖములను పొందగలదు.।।౫౯।।

59. A wife, obedient to her husband, renowned, light-footed, eloquent in speech, sympathetic to the patients, attains to happiness when she lives peacefully with her husband, and nicely cooks the food highly efficacious, and grown through rain, conducive to our physical growth, brought daily in use, and relished by our ancestors.

౧౭౫౯.నహీత్యస్య విశ్వామిత్ర ఋషిః, వైశ్వానరో దేవతా, భురిక్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ మనుష్యాః కథం మోక్షమాప్నువన్తీత్యాహ. మానవు లెట్లు మోక్షమును పొందుచున్నారు?

౧౭౫౯ నహి స్పశమవిదన్నన్యమస్మాద్వైశ్వానరాత్పురఽఏతారమగ్నేః ।
ఏమేనమవృధన్నమృతాఽఅమర్త్యం వైశ్వానరం క్షైత్రజిత్యాయ దేవాః॥౬౦॥

ప.వి:- నహి, స్పశమ్, అవిదన్, అన్యమ్, అస్మాత్, వైశ్వానరాత్, పురఽఏతారమితి పురః + ఏతారమ్, అగ్నేః, ఆ, ఈమ్, ఏనమ్, అవృధన్, అమృతాః, అమర్త్యమ్, వైశ్వానరమ్, క్షైత్రజిత్యాయ, దేవాః.॥౬౦॥

పదార్థః :-(నహి) (స్పశమ్) దూతమ్ (అవిదన్) విజానన్తి (అన్యమ్)(అస్మాత్) (వైశ్వానరాత్) సర్వనరహితకరాత్ (పుర ఏతారమ్) అగ్రే గన్తారం శీఘ్రకారిణం (అగ్నేః) పావకాత్ (ఆ) (ఈమ్) సర్వతః (ఏనమ్) (అవృధన్) వర్ధయన్తి (అమృతా) మృత్యుధర్మ రహితాః (అమర్త్యమ్) మృత్యుధర్మరహితమ్ (వైశ్వానరమ్) విశ్వస్య నాయకమ్ (క్షైత్రజిత్యాయ) యయా క్రియయా క్షేత్రాణి జయన్తి తస్యా భావాయ (దేవాః) విద్వాంసః. ॥౬౦॥

అన్వయః :- యేఽమృతా దేవా అమర్త్యం వైశ్వానరం క్షైత్రజిత్యాయైనమావృధన్త ఈమస్మాద్వైశ్వానరా దగ్నేః పుర ఏతార మన్యం స్పశం నహ్యవిదన్.॥౬౦॥

భావార్థః :-హే నాశోత్పత్తిరహితా మనుష్యదేహధరా జీవా విజయాయోత్పత్తినాశరహితం జగత్ స్వామినం పరమాత్మాన ముపాస్యాతో భిన్నం తద్వన్నోపాసన్తే తే బన్ధం విహాయ మోక్ష మభి గచ్ఛేయుః.॥౬౦ ॥

పదార్థము :- (అమృతాః) ఆత్మస్వరూపముచే మరణధర్మ రహితులు (దేవాః) విద్వాంసులు (అమర్త్యమ్) సదా వ్యాపకస్వరూపులై (వైశ్వానరమ్) సర్వమును నడుపునట్టి (ఏనమ్) ఈ యగ్నిని (క్షైత్రజిత్యాయ) భూమిని జయించు క్రియతో భూరాజ్యము గలుగుటకు (ఆ, అవృధన్) ఎవరు చక్కగా వృద్ధి పరచెదరో, వారు (ఈమ్) అన్నివైపులనుండి (అస్మాత్) ఇట్టి (వైశ్వానరాత్) సకల మానవుల హితకారి (అగ్నేః) అగ్నిద్వారా (పుర ఏతారమ్) మొదట చేర్చునది (అన్యమ్) ఇతరులెవరికైన (స్పశమ్) దూతగ (నహి, అవిదత్) ఎరుగరు [తలచరు].॥౬౦॥

భావార్థము :- ఏ ఉత్పత్తి నాశరహితుడగు, మానవదేహధారియగు జీవుడు విజయముకొరకు ఉత్పత్తి నాశరహితుడు, జగత్స్వామియగు పరమాత్మ నుపాసించుచు వానికి భిన్నముగుదానిని తనవలె నెంచనివారు బంధవిముక్తులై మోక్షమును పొందెదరు.।౬౦॥

60. The divine immortal souls recognise none as their protector, but this loving and foremost God. For sovereignty of this land, they glorify with their praise, the Eternal God, the Friend of all.

౧౭౫౭. ఉగ్రేత్యస్య భరద్వాజ ఋషిః, ఇన్ద్రాగ్నీ దేవతే, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

సభాసేనేశౌ కిం కుర్యాతా మిత్యాహ. సభాసేనాపతు లేమి చేయవలెను?

౧౭౫౭ ఉగ్రా విఘనినా మృధఽ ఇన్ద్రాగ్నీ హవామహే।
తా నో మృడాతఽ ఈదృశే ।౬౧॥

ప.వి:- ఉగ్రా, విఘనినేతి వి + ఘనినా, మృధః, ఇన్ద్రాగ్నీఽఇతీన్ద్రాగ్నీ, హవామహే, తా, నః, మృడాతః, ఈదృశే.।౬౧॥

పదార్థః :- (ఉగ్రా) ఉగ్రబలౌ తేజస్విస్వభావౌ. అత్ర విభక్తేర్లుక్ సంహితాయా మితి దీర్ఘః. (విఘనినా) విశేషేణ హన్తారౌ (మృధః) హింసకాన్ (ఇన్ద్రాగ్నీ) సభాసేనాధీశౌ (హవామహే) ఆహ్వయామః (తా) తౌ (నః) అస్మాన్ (మృడాతః) సుఖయతః (ఈదృశే) ఈదృగ్ లక్షణే సఙ్గ్రామాది వ్యవహారే.।౬౧॥

అన్వయః :-హే మనుష్యాః! వయం యావుగ్రా మృధో విఘనినేన్ద్రాగ్నీ హవామహే తా ఈదృశే నోఽస్మాన్మృడాతః.।౬౧॥

భావార్థః :- యౌ సభాసేనాధ్యక్షౌ పక్షపాతం విహాయ బలం వర్ధయిత్వా శత్రూన్ విజయన్తే తౌ సర్వేషాం సుఖప్రదౌ భవతః.।౬౧॥

పదార్థము :- ఓ మానవులారా! మేము ఏ (ఉగ్రా) మహాబలి, తేజఃస్వభావముగల (మృధః) హింసకులను (విఘనినా) విశేషముగా సంహరించు (ఇన్ద్రాగ్నీ) సభాపతి, సేనాపతులను (హవామహే) పిలుచుచున్నామో (తా) వారిరువురు (ఈదృశే) ఈవిధమగు సంగ్రామాది వ్యవహారములందు (నః) మమ్ము (మృడాతః) సుఖులనుగ నొనర్చుచున్నారు.।౬౧॥

భావార్థము :- ఏ సభాసైనికాధ్యక్షులు పక్షపాతరహితులై బలమును వృద్ధిపరచుకొని శత్రువులను జయించెదరో వారెల్లరకును సుఖమును గలిగించువా రగుదురు.।౬౧॥

61. We invoke the head of the State and the commander-in-chief, strong, and dispellers of foes. May they be kind to us in the battle-field.

౧౭౫౮. ఉపాస్మై యిత్యస్య దేవత ఋషిః, సోమో దేవతా, నిచృద్ గాయత్రీ ఛన్దః షడ్జః స్వరః.

అథాధ్యాపకాధ్యేతారః కథం వర్తేరన్నిత్యాహ. ఉపాధ్యాయుడు విద్యార్థులు ఎట్లు ప్రవర్తించవలయును?

౧౭౫౮ ఉపాస్మైగాయతా నరః పవమానాయేన్దవే।
అభి దేవాం౨॥ ఇయక్షతే॥౬౨॥

ప. వి:- ఉప, అస్మై, గాయత, నరః, పవమానాయ ఇన్దవే, అభి, దేవాన్, ఇయక్షతే.॥౬౨॥

పదార్థః :- (ఉప) (అస్మై) (గాయత) శాస్త్రాణి పాఠయత. అత్ర సంహితాయామితి దీర్ఘః. (నరః) నాయకాః (పవమానాయ) పవిత్రకర్త్రే (ఇన్దవే) ఋజవే విద్యార్థినే(అభి)(దేవాన్) విదుషః (ఇయక్షతే) యష్టుం సత్కర్తు మిచ్ఛతే. అత్ర ఛాన్దసో వర్ణలోప ఇత్యభ్యాసయ కారలోపః.॥౬౨॥

అన్వయః :-హే నరో యూయం దేవానభీయక్షత ఉస్మై పవమానాయేన్దవ ఉప గాయత.॥౬౨॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా జిజ్ఞాసవోఽధ్యాపకాన్ సన్తుష్టాన్ కర్తుమిచ్ఛన్తి తథాఽధ్యాపకా అపి తానధ్యాపయితు మిచ్ఛేయుః.॥౬౨॥

పదార్థము :- (నరః) నాయక, అధ్యాపకులారా! మీరు (దేవాన్) విద్వాంసులను (అభి) సర్వదిశలనుండి (ఇయక్షతే) సత్కారమొనర్చుచు (అస్మై) ఈ (పవమానాయ) పవిత్రమొనర్చునట్టి (ఇన్దవే) చిరుప్రాయుడగు [కోమలమగు] విద్యార్థికి (ఉపగాయత) సమీపస్థుడవై సకలశాస్త్రములను చదివించుచుండుము.॥౬౨॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ జిజ్ఞాసువులు అధ్యాపకులను సంతుష్టపరచదలచెదరో, అదేవిధముగ అధ్యాపకులును వారిని చక్కగా చదివించుటకై ఆత్రత నొందవలెను.॥౬౨॥

62. O teacher! instruct in religious lore this student, anxious for maintaining good character, and willing to honour the learned!.

౧౭౫౯. యే త్వేత్యస్య విశ్వామిత్ర ఋషిః, ఇన్ద్రో దేవతా, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

అథ రాజధర్మ విషయ మాహ. రాజధర్మ విషయము.

೧೭೫೯ యే త్వాహిహత్యే మఘవన్నవర్ద్ధన్యే శామ్బరే హరివో యే గవిష్టౌ ।

యే త్వా నూనమనుమదన్తి విప్రాః పిబేన్ద్ర సోమꣳసగణో మరుద్భిః॥౬3॥

ప.వి:- యే, త్వా, అహిహత్య ఇత్యహి + హత్యే, మఘవన్నితి మఘ + వన్, అవర్ద్ధన్, యే, శామ్బరే, హరివ ఇతి హరి + వః, యే, గవిష్టావితి గో + ఇష్టౌ, యే, త్వా, నూనమ్, అనుమదన్తీత్యను + మదన్తి, విప్రాః, పిబ, ఇన్ద్ర, సోమమ్, సగణ ఇతి స + గణః, మరుద్భిరితి మరుత్ + భిః.॥౬3॥

పదార్థః :- (యే) (త్వా) త్వామ్ (అహిహత్యే) అహేర్మేఘస్య హత్యా హననం యస్మిం స్తస్మిన్ (మఘవన్) పరమపూజితధనయుక్త ! సేనాపతే (అవర్ద్ధన్) వర్ద్ధయేయుః (యే) (శామ్బరే) శమ్బరస్య మేఘస్యాఽయం సఙ్గ్రామస్తస్మిన్ (హరివః) ప్రశస్తా హరయః కిరణా ఇవాఽశ్వా విద్యన్తే యస్య తత్సమ్బుద్ధౌ (యే) (గవిష్టౌ) గవాం కిరణానాం సఙ్గత్యామ్ (యే) (త్వా) త్వామ్ (నూనమ్) నిశ్చితమ్ (అనుమదన్తి) ఆనుకూల్యేన హృష్యన్తి (విప్రాః) మేధావినః (పిబ) (ఇన్ద్ర) పరమైశ్వర్యయుక్త విద్వన్! (సోమమ్) సదౌషధి రసమ్ (సగణః) గణైః సహ వర్త్తమానః (మరుద్భిః) వాయుభి రివ మనుష్యైః.॥౬3॥

అన్వయః :- హే మఘవన్! యే విప్రా అహిహత్యే గవిష్టౌ సూర్యమివ త్వాఽవర్ద్ధన్. హే హరివో! యే శామ్బరే విద్యుత మివ త్వాఽవర్ద్ధన్, యే నూనం త్వామనుమదన్తి, యే చ త్వాం రక్షన్తి.హే ఇన్ద్ర!తై ర్మరుద్భిఃసహ సగణః సూర్యో రసమివ మనుష్యైః సహ సోమం పిబ॥౬3॥

భావార్థః :- అత్ర వాచక లుప్తోపమాలఙ్కారః. యథా మేఘసూర్యసఙ్గ్రామే సూర్యస్యైవ విజయో జాయతే తథా మూర్ఖాణాం విదుషాఞ్చ సఙ్గ్రామే విదుషామేవ విజయోభవతి.॥౬3॥

పదార్థము :-(మఘవన్) ఉత్తమపూజనీయ ధనవంతుడవగు నో సేనాపతీ! (యే) ఏ (విప్రాః) బుద్ధిశాలురు (అహిహత్యే) మేఘములను కోసివేయు (గవిష్టౌ) కిరణసంబంధముగల సంగరమందు కిరణములు సూర్యుని తేజస్సువలె (త్వా) నిన్ను (అవర్ద్ధన్) ఉత్సాహపరచునో, అట్టి (హరివః) ప్రశంసనీయ, కిరణములవలె తళుకులీను అశ్వములుగల ఓ శూరవీరులారా! (యే) ఎవరు (శామ్బరే) మేఘములు, సూర్యుని సంగ్రామమందలి విద్యుత్తువలె (త్వా) నిన్ను వృద్ధినొందించెదరో (యే) ఎవరు (నూనమ్) నిశ్చయముగ నీకు (అనుమదన్తి) అనుకూలతతో ఆనందితులగుదురో (యే) ని న్నెవరు రక్షణ యొనర్చెదరో (ఇన్ద్ర)

ఉత్తమైశ్వర్యశాలీ! (మరుద్భిః) వాయువువలె (సగణః) గణము[లతో] గూడియున్న సూర్యుడు రసమును గ్రహించుచున్నటుల రసమును గ్రహించవలెను. అదేవిధముగ నీవు మనుష్యులతోగూడ (సోమమ్) శ్రేష్ఠమగు ఓషధీరసమును (పిబ) పానమొనర్చుము. ।౬౩॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. సూర్యుడు మరియు మేఘముల సంగ్రామమందు సూర్యునకే విజయము లభించునట్లు మూర్ఖులు మరియు విద్వాంసుల సంగ్రామము [శాస్త్రార్థము]నందు విద్వాంసులకే విజయముగలుగును. ।౬౩॥

63. O venerable wealthy commander of the army, just as in the conflict between the sun and the cloud, rays make the sun victorious, so learned persons encourage thee. O heroic person, possessing horses shining like the praiseworthy rays, the learned advance thee like lightning in the fight between the sun and the cloud. Verily do these persons rejoice following in thy wake and affording thee protection. O valorous person, just as the sun with its host of winds imbibes water. so do thou drink with thy man the juice of medicinal herbs!.

౧౮౬౦. జనిష్ఠా ఇత్యస్య గౌరీవితి ఋషిః, ఇన్ద్రో దేవతా, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౬౦ జనిష్ఠాఽఉగ్రః సహసే తురాయ మన్ద్రఽఓజిష్ఠో బహులాభిమానః।

అవర్ద్ధన్నిన్ద్రమ్మరుతశ్చిదత్ర మాతా యద్వీర న్దధనద్ధనిష్ఠా ।౬౪॥

ప.వి:- జనిష్ఠాః, ఉగ్రః, సహసే, తురాయ, మన్ద్రః, ఓజిష్ఠః, బహులాభిమాన ఇతి బహుల + అభిమానః, అవర్ద్ధన్, ఇన్ద్రమ్, మరుతః, చిత్, అత్ర, మాతా, యత్, వీరమ్, దధనత్, ధనిష్ఠా. ।౬౪॥

పదార్థః :-(జనిష్ఠాః) జనయేః. అత్ర లుఙ్యడభావః. (ఉగ్రః) తేజస్విస్వభావః (సహసే) బలాయ (తురాయ) శీఘ్రత్వాయ (మన్ద్రః) స్తుత ఆనన్దప్రదః (ఓజిష్ఠః) అతిశయేన ఓజస్వీ (బహులాభిమానః) బహులో బహువిధోఽభిమానో యస్య సః (అవర్ద్ధన్) వర్ద్ధయేయుః (ఇన్ద్రమ్) సూర్యమ్ (మరుతః) వాయవః (చిత్) ఇవ (అత్ర) అస్మిన్ రాజ్యపాలన వ్యవహారే (మాతా) జననీ (యత్) యమ్ (వీరమ్) శౌర్యాదిగుణయుక్తం పుత్రమ్ (దధనత్) అపోషయత్ అనకారాగమశ్ఛాన్దసః (ధనిష్ఠా) అతిశయేన ధనినీ. ।౬౪॥

అన్వయః :-హే రాజన్ ధనిష్ఠా మాతా యద్వీరం దధనదిన్ద్రం మరుతశ్చిదివ సభ్యా యం త్వా మవర్ధన్త్స త్వమత్ర సహసే తురాయ ఉగ్రో మన్ద్ర ఓజిష్ఠో బహులాభిమానః సన్ సుఖం జనిష్ఠాః.॥64॥

భావార్థః :-అత్రోపమాలఙ్కారః. యః స్వయం బ్రహ్మచర్యేణ శరీరాత్మబలయుక్తో విద్వాన్ స దుష్టాన్ ప్రత్యుగ్రః కఠినస్వభావః శ్రేష్ఠే సోఽన్యస్వభావః సన్ బహుసుసభ్యావృతో ధర్మాత్మా భూత్వా న్యాయవినయాభ్యాం రాజ్యం పాలయేత స సర్వతో ఽభివర్ధేత.॥64॥

పదార్థము :- ఓ రాజా! (ధనిష్ఠా) అత్యంత ధనశాలిని (మాతా, యత్) వీరవతియగు తల్లి ఏ విధముగ (వీరమ్) శూరత్వము మున్నగు గుణములతో గూడిన పుత్రుని (దధనత్) పుష్టివంతునిగ నొనర్చుచున్నదో (చిత్) ఏవిధముగ (ఇన్ద్రమ్) సూర్యుని (మరుతః) వాయువులు పెంపొందజేయుచున్నవో, అదేవిధముగా సభాసదులు నిన్ను (అవర్ధన్) యోగ్యత్వము మున్నగువానిద్వారా పెంపొందజేయుదురుగాక! కావున నీవు (అత్ర) ఈ రాజ్యపరిపాలనారూప వ్యవహారమునందు (సహసే) బలము మరియు (తురాయ) శీఘ్రత్వము కొరకు (ఉగ్రః) తేజోవంత స్వభావుడుగ (ఇన్ద్రః) స్తుతి ప్రార్థనలను పొందిన ఆనందదాతయును (ఓజిష్ఠః) అతిపరాక్రమశాలి మరియు (బహులాభిమానః) అనేక విధములగు పదార్థముల అభిమానముగలవాడవై అనేక సుఖములను (జనిష్ఠాః) ఉత్పన్నమొనర్చుము.॥64॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఎవడు స్వయముగ బ్రహ్మచర్యముతో శరీరాత్మల బలయుక్తుడు, విద్వాంసుడై, దుష్టుల యెడ కఠిన స్వభావము గలవాడునై శ్రేష్ఠుల విషయమున మార్దవ స్వభావము గలిగియుండి అనేక ఉత్తమ సభ్యులతోగూడ ధర్మాత్ముడై న్యాయము వినయములతో రాజ్యపాలన మొనర్చునో యాతడన్ని దిశలనుండి పెంపొందును.॥64॥

64. O King, thy most wealthy mother has been nourishing thee a hero, just as air strengthens the Sun, so learned persons strengthen thee. Create pleasure, being mighty for victorious valour, exulting, strongest, full of pride and courage!.

౧౨౬౧. ఆ తూన ఇత్యస్య వామదేవ ఋషిః ఇన్ద్రో దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పున స్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౨౬౧ ఆ తూ నఽఇన్ద్ర వృత్రహన్నస్మాకమర్ద్ధమా గహి।
మహాన్మహీభిరూతిభిః॥65॥

ప. వి:- ఆ, తు, నః, ఇన్ద్ర, వృత్రహన్నితి వృత్ర + హన్, అస్మాకమ్, అర్ధమ్, ఆ, గహి, మహాన్, మహీభిః, ఊతిభిరిత్యూతి + భిః.॥65॥

పదార్థః :- (ఆ) సమన్తాత్ (తు) క్షిప్రమ్. అత్ర ఋచి తును... ఇతి దీర్ఘః. (నః) అస్మాన్ (ఇన్ద్ర) పరమైశ్వర్యవన్ (వృత్రహన్) శత్రూణాం వినాశక (అస్మాకమ్) (అర్ధమ్) వర్ధనమ్ (ఆ) (గహి) ప్రాప్నుహి (మహాన్) పూజనీయతమః (మహీభిః) మహతీభిః (ఊతిభిః) రక్షాదిభిః.।౬౫॥

అన్వయః :- హే వృత్రహన్నిన్ద్ర! త్వమస్మాకమర్ధ మాగహి. మహాన్ సన్మహీభిరూతిభి ర్నోఽస్మాన్ త్వాఽఽదధనత్.।౬౫॥

భావార్థః :- అత్ర పూర్వస్మాన్మన్త్రాద్దధనదితి పదమనువర్తతే. హే రాజన్! యథా భవానస్మాకం రక్షకోఽస్తి తథా వయమపి భవన్తం వర్ధయేమ. సర్వే వయం ప్రీత్యా మిలిత్వా దుష్టాన్నివార్య శ్రేష్ఠాన్ ధనాఢ్యాన్ కుర్యామ.।౬౫॥

పదార్థము :- (వృత్రహన్) శత్రువినాశకా! (ఇన్ద్ర) ఉత్తమైశ్వర్యశాలివగు ఓ రాజా! నీవు (అస్మాకమ్) మాయొక్క (అర్ధమ్) వృద్ధి మరియు ఉన్నతులను (ఆ, గహి) బాగుగాపొందుము. మరియు (మహాన్) అత్యంత పూజనీయుడవై (మహీభిః) బహుళ (ఊతిభిః) రక్షణాది క్రియలతో (నః) మమ్ము (తు, ఆ, దధనత్) శీఘ్రమే బాగుగా పుష్టిపరచుము.।౬౫॥

భావార్థము :- (ఈ మంత్రమున పూర్వమంత్రమునుండి 'దధనత్' అనుపదము అనువృత్తియైనది.) ఓ రాజా! మాయెడల మీరెట్లు రక్షకులు, వర్ధకులు నగుచున్నారో, మేముకూడా నిన్ను పెంపొందింతుము. మే మెల్లరము ప్రీతితో కలిసిమెలిసియుండి దుష్టులను దొలగించి శ్రేష్ఠులను ధనాఢ్యులనొనర్తుము.।౬౫॥

65. O King, the slayer of foes, work hard for our advancement. Mighty one, protect us with thy mighty aids!.

౧౭౬౬. త్వమిన్ద్రేత్యస్య నృమేధ ఋషిః, ఇన్ద్రో దేవతా, భురిగనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౭౬౬ త్వమిన్ద్ర ప్రతూర్త్తిష్వభి విశ్వాఽఅసి స్పృధః।
అశస్తిహా జనితా విశ్వతూరసి త్వన్తూర్య తరుష్యతః।౬౬॥

ప. వి:- త్వమ్, ఇన్ద్ర, ప్రతూర్త్తిష్వితి ప్ర+తూర్త్తిషు, అభి, విశ్వాః, అసి, స్పృధః, అశస్తిహేత్యశస్తి+హా, జనితా, విశ్వతూరితి విశ్వ + తూః, అసి, త్వమ్, తూర్య, తరుష్యతః.।౬౬॥

పదార్థః :- (త్వమ్) (ఇన్ద్ర) పరమైశ్వర్యప్రద (ప్రతూర్తిషు) హననకర్మసు సఙ్గ్రామేషు (అభి) (విశ్వాః) సర్వాః (అసి) భవసి (స్పృధః) స్పర్ధమానా ఈర్ష్యాయుక్తాః శత్రుసేనాః (అశస్తిహా) అప్రశంసానాం దుష్టానాం హన్తా (జనితా) సుఖాని ప్రాదుర్భావుకః (విశ్వతూః) విశ్వాన్ శత్రూన్ తూర్యతి హినస్తి సః (అసి) (త్వమ్) (తూర్య) హింధి (తరుష్యతః) హనిష్యతః శత్రూన్.।౬౬॥

అన్వయః :- హే ఇన్ద్ర ! యత స్త్వం ప్రతూర్తిషు విశ్వా స్పృధోఽభ్యసి అశస్తిహా జనితా విశ్వతూస్పృ స్త్వం విజయమానసి. తస్మాత్తరుష్యతస్తూర్య.।౬౬॥

భావార్థః :- యే పురుషా అధర్మ్యకర్మనివర్తకాః సుఖానాం జనకా యుద్ధవిద్యాసు కుశలాః స్యు స్తే శత్రూన్ విజేతుం శక్నుయుః.।౬౬॥

పదార్థము :-(ఇన్ద్ర) ఉత్తమైశ్వర్యప్రదాతవగు ఓ రాజా! ఏ కారణమున (త్వమ్) నీవు (ప్రతూర్తిషు) వినాశకరమగు సంగ్రామములందు (విశ్వాః) శత్రువుల సమస్త (స్పృధః) ఈర్ష్యాయుక్త సైన్యములను (అభి, అసి) తిరస్కరించుచున్నావో (అశస్తిహా) ఏ ప్రశంసలను పొందని దుష్టశత్రువుల సంహారకుడవు (జనితా) సుఖముల నుత్పన్నమొనర్చువాడవు (విశ్వతూః) సమస్త శత్రుసంహారకుడవగు (త్వమ్) నీవు విజయుడవునై (అసి) ఉన్నావు. కావున (తరుష్యతః) హననయోగ్యమగు శత్రువులను (తూర్య) సంహరించుము.।౬౬॥

భావార్థము :-ఏ రాజు అధర్మముతో గూడిన కర్మలను దొలగించి సుఖముల నుత్పాదనమొనర్చునో, మరియు యుద్ధవిద్యలందు కుశలుడో, ఆతడు శత్రువులను జయించుటకు సమర్థుడగుచున్నాడు.।౬౬॥

66. King, Thou in thy battles, art subduer of all hostile bands. Thou art the destroyer of the depraved, the genitor of happiness, the slayer of foes, the conqueror, vanquish the foes who wish to kill us!.

౧౨౬౩. అను తే శుష్మ మిత్యస్య నృమేధ ఋషిః, ఇన్ద్రో దేవతా, పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౨౬౩ అను తే శుష్మం తురయన్తమీయతుః క్షోణీ శిశుం న మాతరా।
విశ్వాస్తే స్పృధః శ్నథయన్త మన్యవే వృత్రం యదిన్ద్ర తూర్వసి ।౬౭॥

ప.వి:- అను, తే, శుష్మమ్, తురయన్తమ్, ఈయతుః, క్షోణీఽఇతి క్షోణీ, శిశుమ్, న, మాతరా, విశ్వాః, తే, స్పృధః, శ్నథయన్త, మన్యవే, వృత్రమ్, యత్, ఇన్ద్ర, తూర్వసి.।౬౭॥

పదార్థః :-(అను) (తే) తవ (శుష్మమ్) శత్రూణాం శోషకం బలమ్ (తురయన్తమ్) హింసన్తమ్ (ఈయతుః) గచ్ఛతః (క్షోణీ) స్వపరభూమీ. క్షోణీతి పృథివీ నా... నిఘం. ౧.౧. (శిశుమ్) బాలకమ్ (న) ఇవ (మాతరా) మాతాపితరౌ (విశ్వాః) అఖిలాః (తే) తవ (స్పృధః) అరిసేనాః (శ్నథయన్త) శ్నథయన్తి హతా భవన్తి. అత్రాడభావః (మన్యవే) క్రోధాత్. పంచమ్యర్థే చతుర్థీ. (వృత్రమ్) న్యాయావరకం శత్రుమ్ (యత్) యమ్ (ఇన్ద్ర) శత్రువిదారక (తూర్వసి) హినస్తి.॥౬౭॥

అన్వయః :- హే ఇన్ద్ర యస్య తే తురయన్తం శుష్మం శిశుం మాతరా న క్షోణీ అన్వీయతు స్తస్య తే మన్యవే విశ్వాః స్పృధః శ్నథయన్త యద్యం వృత్రం శత్రుం త్వం తూర్వసి స పరాజితో భవతి.॥౬౭॥

భావార్థః :-అత్రోపమాలంకారః. యేషాం రాజపురుషాణాం హృష్టాః పుష్టా యుద్ధం ప్రతిజానానాః సేనాః స్యుస్తే సర్వత్ర విజయమాప్నుయుః.॥౬౭॥

పదార్థము :- (ఇన్ద్ర) శత్రునాశకుడవునగు ఓ రాజా! (తే) నీయొక్క (తురయన్తమ్) శత్రువులను సంహరించుచు (శుష్మమ్) వారిని శుష్కింపజేయు బలమును (శిశుమ్) బాలురు (మాతరా) మాతాపితలకు (న) వలె (క్షోణీ) తమరి, ఇతరుల భూములు (అను, ఈయతుః) అనుకూలముగ ఎట్లు లభించుచున్నవో, అట్లే (తే) నీయొక్క (మన్యవే) క్రోధముచే (విశ్వః, స్పృధః) ఈర్ష్యాపరులగు సమస్త శత్రుసైన్యములు (శ్నథయన్త) నష్టభ్రష్టమగునట్లు వధించుము. (యత్) ఏ (వృత్రమ్) న్యాయవిరోధకులగు శత్రువులను నీవు (తూర్వసి) హతమొనర్చుచున్నావో, వారు పరాజితులగుచున్నారు. ॥౬౭॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. ఏ రాజులకు బలవీర్యపరాక్రమములుగలిగి యుద్ధనైపుణ్యముగలిగి ప్రతిజ్ఞయొనర్చు సైన్యము లుండునో వారు సర్వత్ర విజయప్రాప్తిని పొందెదరు.॥౬౭॥

67. O King, just as sire and mother walk after the child, so do thy enemies and their terrotories fall into thy hands. When thou killest thy unjust foe, all his forces are weakened before thy indignation!.

౧౭౬౪. యజ్ఞ ఇత్యస్య కుత్స ఋషిః, ఆదిత్యా దేవతాః, స్వరాట్ పఙ్క్తిః ఛన్దః, నిషాదః స్వరః.

పున స్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౬౪ యజ్ఞో దేవానాం ప్రత్యేతి సుమ్నమాదిత్యాసో భవతా మృడయన్తః। ఆ

వోఽర్వాచీసుమతిర్వవృత్యాదఁహోశ్చిద్యా వరివోవిత్తరాసత్ ॥౬౮॥

ప.వి:- యజ్ఞః, దేవానామ్, ప్రతి, ఏతి, సుమ్నమ్, ఆదిత్యాసః, భవత, మృడయన్తః, ఆ, వః, అర్వాచీ, సుమతిరితి సు+మతిః, వవృత్యాత్, అంహోః, చిత్, యా, వరివోవిత్తరేతి వరివో విత్+తరా, అసత్.॥౬౮॥

పదార్థః :- (యజ్ఞః) సజ్జన్తవ్యః సఙ్గ్రామాది వ్యవహారః (దేవానామ్) విదుషామ్ (ప్రతి) (ఏతి) ప్రాప్నోతి (సుమ్నమ్) సుఖం కర్తుమ్ (ఆదిత్యాసః) సూర్యవత్తేజస్వినః (భవత). అత్ర సంహితాయామితి దీర్ఘః. (మృడయన్తః) సుఖయన్తః (ఆ) (వః) యుష్మాకమ్ (అర్వాచీ) అస్మదభిముఖీ (సుమతిః) శోభనా ప్రజ్ఞా (వవృత్యాత్) ఆవర్తతామ్. వృతు ధాతోర్లిజి వికరణాత్మనేపదం వ్యత్యయేన శ్లుర్ద్విత్వం చ. (అంహోః) అపరాధినః (చిత్) అపి (యా) (వరివోవిత్తరా) యాఽతిశయేన పరిచరణలబ్ధ్రీ (అసత్) స్యాత్.॥౬౮॥

అన్వయః :-హే ఆదిత్యాసః పూర్ణవిద్యా ! యూయం యథా దేవానాం యజ్ఞో సుమ్నం ప్రత్యేతి తథా మృడయన్తో భవత. యథా వో వరివో విత్తరాఽర్వాచీ సుమ తిరావవృత్యాదంహో శ్చిత్తథా సుఖకరీ అసత్ ॥౬౮॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యస్య దేశస్య మధ్యే పూర్ణవిద్యా రాజకర్మకరాః స్యు స్తత్ర సర్వేషామేకా మతిర్భూత్వా సుఖమత్యంతం వర్ధేత.॥౬౮॥

పదార్థము :-(ఆదిత్యాసః) సూర్యునివంటి తేజోవంతులగు పూర్ణ విద్వాంసులగు జనులారా! ఎట్లు (దేవానామ్) విద్వాంసుల (యజ్ఞః) సంగతి యోగ్యమగు సంగ్రామము మున్నగు వ్యవహారములు (సుమ్నమ్) సుఖమును గలిగించుటకు (ప్రత్యేతి) తారుమారుగా ప్రాప్తించుచున్నవో, అటులనే (మృడయన్తః) సుఖమును గలిగించువారు (భవత) అగుడు, ఎట్లు (వః) నీయొక్క (వరివోవిత్తరా) అత్యంతసేవను ప్రాప్తించుకొనిన (అర్వాచీ) మాకు అనుకూలమగు (సుమతిః) ఉత్తమ బుద్ధి (ఆ, వవృత్యాత్) ఉత్తమముగా వర్తించుచున్నదో (అంహోః) అపరాధులకు (చిత్) కూడ అటులనే సుఖమును గలుగజేయునట్టి అనుకూలమగు బుద్ధి (అసత్) మాకు కలుగునుగాక! ॥౬౮॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ దేశమునందు పూర్ణ విద్వాంసుడగు రాజు, మరియు కర్మచారిగణ ముండునో అందరు ఏకాభిప్రాయముగలవారై ఉందురో అక్కడ అత్యంత సుఖములు వర్ధిల్లును.॥౬౮॥

68. Struggle is a source of happiness for the learned. O well-read scholars remain firm in happiness. Let your favour be directed towards us; which may bring us riches even from the sinful foe!

౧౭౬౫.అదబ్ధేభి రిత్యస్య భరద్వాజ ఋషిః, సవితా దేవతా, నిచృజ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౬౫ అదబ్ధేభిః సవితః పాయుభిష్ట్వꣳ శివేభిరద్య పరి పాహి నో గయమ్। హిరణ్య జిహ్వః సువితాయ నవ్యసే రక్షా మాకిర్నోఽఅఘశꣳస ఈశత।౬౯॥

ప.వి:- అదబ్ధేభిః, సవితరితి సవితః, పాయుభిరితి పాయుభిః, త్వమ్, శివేభిః, అద్య, పరి, పాహి, నః, గయమ్, హిరణ్యజిహ్వ ఇతి హిరణ్య + జిహ్వః, సువితాయ, నవ్యసే, రక్ష, మాకిః, నః, అఘశంసః, ఈశత.।౬౯॥

పదార్థః :- (అదబ్ధేభిః) అహింసితైః (సవితః) అనేకపదార్థోత్పాదక తేజస్విన్ ! విద్వన్ రాజన్ ! (పాయుభిః) రక్షణైః (త్వమ్) (శివేభిః) కల్యాణకారకైః (అద్య) (పరి) (పాహి) రక్ష (నః) అస్మాకమ్ (గయమ్) ప్రశంసనీయ మపత్యం ధనం గృహం వా. గయ ఇత్యపత్య నామ. నిఘం. ౨.౨. ధననామ. ౨.౧౦. గృహ నామ చ. 3.౪. (హిరణ్యజిహ్వః) హిరణ్యం హితరమణీయా జిహ్వావాగ్యస్య సః. హితరమణమ్భవతీతి వా హృదయరమణమ్భవతీతి వా. నిరు... ౨.౧౦. జిహ్వేతి వాఙ్నామ. నిఘం. ౧.౧౧. (సువితాయ) ఐశ్వర్యాయ (నవ్యసే) అతిశయేన నవీనాయ (రక్ష). అత్రద్వచోఽతస్తిఙ ఇతి దీర్ఘః. (మాకిః) నిషేధే (నః) అస్మాన్ (అఘశంసః) అఘస్య పాపస్య స్తోతా చోరః (ఈశత) సమర్థో భవేత్.।౬౯॥

అన్వయః :-హే సవిత స్త్వమదబ్ధేభిః శివేభిః పాయుభి రద్యనో గయం పరిపాహి హిరణ్యజిహ్వః సన్ నవ్యసే సువితాయ నో రక్ష యతోఽఘశంసో నో మాకిరీశత.।౬౯॥

భావార్థః :- ప్రజాజనైః రాజపురుషా ఏవం సమ్బోధనీయా యూయ మస్మాక మపత్య ధన గృహాదీనాం పదార్థానాం రక్షణేన నవీనం నవీనమైశ్వర్యం ప్రాపయ్యాస్మభ్యం పీడా ప్రదానద్దారే రక్షత.।౬౯॥

పదార్థము :- (సవితః) అనేక పదార్థముల ఉత్పాదకుడవు, తేజోవంతుడవు, విద్వాంసుడవునగు నో రాజా! (త్వమ్) నీవు (అదబ్ధేభిః) హింసించకూడనివి (శివేభిః) కల్యాణకారక (పాయుభిః) రక్షణలతో (అద్య) నేడు (నః) మాయొక్క (గయమ్) ప్రశంసనీయ సంతాన, ధన,గృహములను (పరిపాహి) అన్నివైపులనుండి

రక్షణయొనర్చుము (హిరణ్యజిహ్వః) అందరిహితమందే ఆనంద మొందదగిన వాక్కుగల నీవు (నవ్యసే) అతినూతనమగు (సువితాయ) ఐశ్వర్యముకొరకు (నః) మమ్ము (రక్ష) రక్షణనొనర్చుము. అందుచే (అఘశంసః) పాపముల ప్రశంస నొనర్చు దుష్టులు, చోరులు మాపై (మాకిః, ఈశత) దండెత్తుటకు కాకుందురుగాక! ॥౬౯॥

భావార్థము :- ఓ రాజపురుషులారా! మీరు సంతానము ధనము, గృహము, మరియు పదార్థములు మున్నగువానిని చక్కగా కాపాడుటద్వారా నవీన ఐశ్వర్యములను ప్రాప్తింపజేసి మమ్ము బాధలకు గురిజేయు దుష్టులను దూరపరచి, నాశమొందించుడని ప్రజలు రాజపురుషులను కోరవలెను. ॥౬౯॥

69. O King with non-violent, propitious aids, protect this day, on all sides, our progeny, riches and home. Master of speech conducive to the welfare of all, keep us for newest bliss; let no evil-wisher lord over us!.

౧౭౬౬. ప్ర వీరయేత్యస్య వసిష్ఠ ఋషిః, వాయు ర్దేవతా, విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౬౬ ప్ర వీరయా శుచయో దద్రిరే వామధ్వర్యుభిర్మధుమన్తః సుతాసః।
వహ వాయో నియుతో యాహ్యచ్ఛా పిబా సుతస్యాన్ధసో మదాయ ॥౭౦॥

ప.వి:- ప్ర, వీరయేతి వీర + యా, శుచయః, దద్రిరే, వామ్, అధ్వర్యుభిరిత్యధ్వర్యు + భిః, మధుమన్త ఇతి మధు + మన్తః, సుతాసః, వహ, వాయోఽఇతి వాయో, నియుత ఇతి ని + యుతః, యాహి, అచ్ఛ, పిబ, సుతస్య, అన్ధసః, మదాయ. ॥౭౦॥

పదార్థః :- (ప్ర) (వీరయా) వీరయుక్తయా (శుచయః) పవిత్రాః (దద్రిరే) విదీర్ణాన్ కుర్వన్తి వ్యత్యయే నాత్రాత్మనేపదమ్ (వామ్) యువయోః రాజప్రజాజనయోః (అధ్వర్యుభిః) హింసాఽన్యాయంవర్జితైః సహ (మధుమన్తః) ప్రశస్తవిజ్ఞానయుక్తాః (సుతాసః) విద్యాసుశిక్షాభ్యాం నిష్పన్నాః (వహ) ప్రాపయ (వాయో) వాయువద్వర్తమాన బలిష్ఠ రాజన్! (నియుతః) నితరాం మిశ్రితామిశ్రితాన్ వాయ్వాదిగుణాన్ (యాహి) ప్రాప్నుహి (అచ్ఛ) సమ్యక్. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (పిబ) అత్రద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః (సుతస్య) నిష్పన్నస్య (అన్ధసః) అన్నస్య (మదాయ) ఆనన్దాయ. ॥౭౦॥

అన్వయః :- హే రాజప్రజాజనౌ! యే వాం మధుమన్తః సుతాసః శుచయో జనా

అధ్వర్యుభిః వీరయా సేనయా శత్రూన్ ప్ర దద్రిరే తైః సహ. హే వాయో! త్వం నియుతః వహ అచ్ఛ యాహి మదాయ సుతస్యాన్ధసో రసం చ పిబ.॥౭౦॥

భావార్థః :- యే పవిత్రాచరణా రాజప్రజాభక్తా విజ్ఞానవన్తో వీరసేనయా శత్రూన్ విదృణన్తి తాన్ ప్రాప్య రాజాఽఽనన్దితో భవేత్. తథా స్వస్మై ఆనన్ద మిచ్ఛేత్తథా రాజప్రజాజనేభ్యోఽపి కాఙ్క్షేత.॥౭౦॥

పదార్థము :- ఓ రాజప్రజలారా! (వామ్) మీ యిరువురి (మధుమన్తః) ప్రశంసనీయ జ్ఞానయుక్తమగు (సుతాసః) విద్య మరియు ఉత్తమశిక్షణద్వారా సాధించబడినట్టి (శుచయః) పవిత్ర మానవులు (అధ్వర్యుభిః) హింసా మరియు అన్యాయములకు దూరముగ నుండువారితో గూడ (వీరాయ) వీరులగు సైన్యములతో శత్రువులను (ప్ర, దద్రిరే) ఎట్లు విదీర్ణపరచుచున్నారో, వారితోగూడ (వాయూ) వాయువువంటి బలిష్ఠుడవగు ఓ రాజా! నీవు (నియుతః) నిరంతరము సంయుక్త వియుక్త మగునట్టి వాయువు మున్నగు వాని గుణములను (వహ) పొందుము. మరియు (అచ్ఛ, యాహి) చక్కగా ప్రాప్తించుము, మరియు (మదాయ) ఆనందముకొరకు (సుతస్య) సిద్ధపరచబడినట్టి (అన్ధసః) అన్నరసమును (పిబ) పానమొనర్చుము. ॥౭౦॥

భావార్థము :- పవిత్రాచరణమునందుండు రాజు ప్రజలకు హితమును సమకూర్చు వీరులగు సైన్యములతో శత్రువులను విదీర్ణపరచువారిని పొందిన రాజు ఆనందితుడై యుండవలెను. రాజు ఏవిధముగ తన కొరకు ఆనందమును కోరుకొనునో, అదేవిధముగ ప్రజలకును కోరుచుండవలయును.॥౭౦॥

70. O officials and people, your noble persons full of praiseworthy knowledge, education and nice instructions, with the help of the non-violent and just, rend asunder the foes with and army of brave soldiers!.

O King, strong like the wind, possess the qualities of joining and separating like the air, invade courageously thy enemies, and drink for thy rapture the sap of well-prepared food!.

౧౭౬౭. గావ ఇత్యస్య వసిష్ఠ ఋషిః, మిత్రావరుణౌ దేవతే, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

అథ పృథివీసూర్యౌ కీదృశావిత్యాహ. ధరణి సూర్యు లెటులున్నవి?

౧౭౬౭ గావఽఉపావతావతం మహీ యజ్ఞస్య రప్సుదా।

ఉభా కర్ణా హిరణ్యయా॥౭౧॥

ప.వి:- గావః, ఉప, అవత, అవతమ్, మహీఽఇతి మహీ, యజ్ఞస్య, రప్సుదా, ఉభా, కర్ణా, హిరణ్యయా.॥౭౧॥

పదార్థః :- (గావః) కిరణాః (ఉప) (అవత) రక్షత (అవతమ్) కూపమ్ (మహీ) ద్యావాపృథివ్యౌ (యజ్ఞస్య) సఙ్గతస్య సంసారస్య (రప్సుదా) సురూపప్రదే (ఉభా) ఉభే (కర్ణా) కర్త్ర్యౌ. (హిరణ్యయా) జ్యోతిః ప్రచురే.॥౭౧॥

అన్వయః :-హే మనుష్యా! యథా రప్సుదా ఉభా కర్ణా హిరణ్యయా మహీ యజ్ఞస్యావత మివ రక్షికే భవతో గావశ్చ రక్షకాః స్యు స్తథైతాన్ యూయముపావత.॥౭౧॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా కృషీవలాః కూపోదకేన క్షేత్రాణ్యారామాంశ్చ సంరక్ష్య శ్రీమన్తో భవన్తి తథా పృథివీసూర్యౌ సర్వేషాం శ్రీకారకే భవతః.॥౭౧॥

పదార్థము :- ఓ మానవులారా! ఎట్లు (రప్సుదా) చక్కని రూపము నిచ్చునవి (ఉభా) రెండు (కర్ణా) కార్యసాధకములు (హిరణ్యయా) జ్యోతిః స్వరూపములునగు (మహీ) మహాపరిమాణముగల సూర్యుడు, భూమి (యజ్ఞస్య) స్నేహియగు విశ్వమును (అవతమ్) కూపమువలె రక్షణయొనర్చునవి యగుచున్నవో, మరియు (గావః) కిరణములెట్లు రక్షకము లగుచున్నవో, అటులనే వానిని మీరు (ఉప, అవత) రక్షణయొనర్చుడు.॥౭౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకార మున్నది. ఏవిధముగా కృషీవలురు [రైతులు] కూపజలములచే పంటచేలను, తోటలను చక్కగా రక్షణయొనర్చి ధనవంతు లగుదురో, అదేవిధముగ పృథివి, సూర్యులు అందరకును ధనకారకులు, ప్రాణదాతలు నగుచున్నారు.॥౭౧॥

71. O men, just as both immense Sun and Earth, full of brilliance, the fulfillers of all transactions, the bestowers of beauty, guard this organised world like a well, and ryas also guard it, so should ye guard them!.

౧౭౬౮.కావ్య యోరిత్యస్య దక్ష ఋషిః, విద్వాన్ దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

అథాఽధ్యాపకోపదేశక విషయమాహ. అధ్యాపకోపదేశకుల విషయము.

౧౭౬౮ కావ్యయోరాజానేషు క్రత్వా దక్షస్య దురోణే।రిశాదసా సధస్థఽఆ॥౭౨॥

ప.వి:- కావ్యయోః, ఆజానేష్విత్యా + జానేషు, క్రత్వా, దక్షస్య, దురోణే, రిశాదసా, సధస్థ ఇతి సధ + స్థే, ఆ.॥౭౨॥

పదార్థః :-(కావ్యయోః) కవిభిర్విద్వద్భిర్నిర్మితయోర్వ్యవహారపరమార్థ ప్రతిపాదక యోర్గ్రన్థయోః (ఆజానేషు) సమన్తాజ్జాయన్తే విద్వాంసో యైస్తేషు పఠనపాఠనాది వ్యవహారేషు

(క్రత్వా) ప్రజ్ఞయా కర్మణా వా (దక్షస్య) కుశలస్య జనస్య (దురోణే) గృహే (రిశాదసా) అవిద్యాది దోషనాశకావధ్యాపకోపదేశకౌ (సధస్థే) సహ తిష్ఠన్తి యత్ర (ఆ) సమన్తాత్.॥౭౨॥

అన్వయః :- హే రిశాదసా కావ్యయోరా రాజానేషు క్రత్వా దక్షస్య సధస్థే దురోణే యువామాగచ్ఛతమ్.॥౭౨॥

భావార్థః :- హే మనుష్యా ! యావధ్యాపకోపదేశకౌ రాజప్రజాజనాన్ ప్రాజ్ఞాన్ బలయుక్తా నరోగాన్ పరస్పరస్మిన్ ప్రీతిమతో ధర్మాత్మనః పురుషార్థినః సంపాదయేతాం తౌ పితృవత్స త్కర్తవ్యౌ స్తః.॥౭౨॥

పదార్థము :- (రిషాదసా!) అవిద్య మున్నగుదోషముల నష్టమొనర్చు అధ్యాపకోపదేశకులారా! మీరిరువురు (కావ్యయోః) కవులు, విద్వాంసులు సృష్టించిన వ్యవహార పరమార్థముల ప్రతిపాదకములగు గ్రంథములందు (ఆజానేషు) విద్వాంసులనొనర్చు పఠనపాఠనాది వ్యవహారములందు (క్రత్వా) బుద్ధిద్వారానో కర్మయొనర్చుటద్వారానో (దక్షస్య) కుశలుడగువాని (సధస్థే) కలిసిమెలసియుండునట్టి (దురోణే) గృహమునకు మీరు (ఆ) వచ్చుచు నుండుడు.॥౭౨॥

భావార్థము :- మానవులారా! ఏ అధ్యాపక, ఉపదేశకులు రాజును, ప్రజలను బుద్ధిశాలురగ, శక్తివంతులుగ, ఆరోగ్యవంతులుగ, పరస్పర ప్రీతిగలవారుగ, ధర్మాత్ములుగ, పురుషార్థపరులుగ నొనర్తురో వారు తండ్రివలె సత్కారార్హులు.॥౭౨॥

72. O teacher and preacher, the dispellers of the sins of nescience, come ye with force of intellect to the study circles where are studied the works of poets on worldly and spiritual topics, to the meeting place and the dwelling of a scholarly person!.

౧౭౬౯.దైవ్యావిత్యస్య దక్ష ఋషిః, అధ్వర్యూ దేవతే, నిచృద్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

అథ యాననిర్మాణ విషయమాహ. యాననిర్మాణ విషయము.

౧౭౬౯ దైవ్యా వధ్వర్యూ ఆ గతꣳ రథేన సూర్యత్వచా। మధ్వా యజ్ఞꣳ

సమఞ్జాథే॥తం ప్రత్నథా। అయం వేనః ॥౭౩॥

ప.వి:- దైవ్యౌ, అధ్వర్యూ౨ఇత్యధ్వర్యూ, ఆ, గతమ్, రథేన, సూర్యత్వచేతి సూర్య + త్వచా, మధ్వా, యజ్ఞమ్, సమ్, అఞ్జాథ ఇత్యఞ్జాథే ॥౭౩॥

పదార్థః :- (దైవ్యౌ) దేవేషు విద్వత్సు కుశలౌ (అధ్వర్యూ) ఆత్మనోఽధ్వర మహింసా మిచ్ఛన్తౌ (ఆ) (గతమ్) ఆగచ్ఛతమ్ (రథేన) రమణహేతునా యానేన (సూర్యత్వచా) సూర్య ఇవ ప్రదీప్తా త్వగ్ యస్య తేన (మధ్వా) మధురభాషణేన (యజ్ఞమ్) గమనాఖ్యం వ్యవహారమ్ (సమ్) (అఞ్జాథే) ప్రకటయతమ్.॥23॥

అన్వయః :- హే దైవ్యా వధ్వర్యూ! యువాం సూర్యత్వచా రథేనాగతమాగత్య మధ్వా యజ్ఞం సమఞ్జాథే.॥23॥

భావార్థః :- మనుష్యైర్యాని భూజలాన్తరిక్ష గమకాని సుశోభితాని సూర్యవత్ప్రకాశితాని యానాని నిర్మాతవ్యాని తైరభీష్టాః కామాః సాధనీయాః.॥23॥

పదార్థము :- (దైవ్యౌ) విద్వాంసులందు కుశలురు, ప్రవీణులు (అధ్వర్యూ) స్వాత్మయందు అహింసా ధర్మములను గోరునట్టి విద్వాంసులారా! మీరిరువురును (సూర్యత్వచా) సూర్యునివలె కాంతిగలవారై (రథేన) ఆనందమునకు హేతువగు యానముతో (ఆ, గతమ్) వచ్చుచుండుడు. వచ్చిన పిదప (మధ్వా) మధురమగు భాషణముచే (యజ్ఞమ్) నడచుచున్న వ్యవహార రూపమును (సమ్, అఞ్జాథే) చక్కగా ప్రకటపరచుడు.॥23॥

భావార్థము :- మానవులు పృథివి, జలము, అంతరిక్షములందు చక్కగా విహరించగల ఉత్తమ శోభావంతములు, సూర్యునివలె ప్రకాశితములునగు యానములను నిర్మించుకొని ఇష్టకామ్యార్థములను సాధించుకొనవలెను. ॥23॥

73. Ye two learned persons, believers in non-violence, come hither in the sun - bright plane, and explain fully to us the conduct of life!.

౧౭౭౦. తిరశ్చీన ఇత్యస్య ప్రజాపతి ఋషిః, సూర్యో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ విద్వద్విషయ మాహ. విద్వాంసుని విషయము.

౧౭౭౦ తిరశ్చీనో వితతో రశ్మిరేషామధః స్విదాసీ3దుపరి స్విదాసీ3త్। రేతోధాఽఆసన్మహిమానఽఆసన్త్స్వధాఽఅవస్తాత్ప్రయతిః పరస్తాత్॥24॥

ప.వి:- తిరశ్చీనః, వితత ఇతి వి + తతః, రశ్మిః, ఏషామ్, అధః, స్విత్, ఆసీత్, ఉపరి, స్విత్, ఆసీత్, రేతోధా ఇతి రేతః + ధాః, ఆసన్, మహిమానః, ఆసన్, స్వధా, అవస్తాత్, ప్రయతిరితి ప్ర + యతిః, పరస్తాత్.॥24॥

పదార్థః :-(తిరశ్చీనః) తిర్యగ్గమనః (వితతః) విస్తృతః (రశ్మిః) కిరణో దీప్తిః (ఏషామ్) విద్యుత్సూర్యాదీనామ్ (అధః) అర్వాక్ (స్విత్) అపి (ఆసీత్) అస్తి (ఉపరి) (స్విత్) (ఆసీత్) అస్తి (రేతోధాః) యే రేతో వీర్యం దధతి తే (ఆసన్) సన్తు (మహిమానః) పూజ్యమానాః (ఆసన్) స్యుః (స్వధా) యే స్వం దధతి తే. అత్ర విభక్తిలోపః (అవస్తాత్) అవరస్మాత్ (ప్రయతిః) ప్రయతనశీలం (పరస్తాత్) పరస్మాత్.॥౭౪॥

అన్వయః :-హే మనుష్యా! ఏషాం తిరశ్చీనో వితతో రశ్మిరధః స్విదాసీదుపరి స్విదాసీదవస్తాత్పరస్తాచ్చ ప్రయతి రస్తి తద్విజ్ఞానేన రేతోధా ఆసన్ మహిమానః స్వధా సన్తో భవన్త ఉపకారకా ఆసన్.॥౭౪॥

భావార్థః :-హే మనుష్యా! యస్యా విద్యుతో దీప్తి రన్తస్థా సతీ సర్వాసు దిక్షు వ్యాప్తాఽస్తి సైవ సర్వం దధాతీతి యూయం విజానీత. ॥౭౪॥

పదార్థము :- ఓ మానవులారా! (ఏషామ్) ఈ విద్యుత్తు మరియు సూర్యాదుల (తిరశ్చీనః) వంకరనడకగల (వితతః) విస్తారయుక్తమగు (రశ్మిః) కిరణములు లేక దీప్తి (అధః) క్రింద (స్విత్) కూడ (ఆసీత్) ఉన్నవి (ఉపరి) పైన (స్విత్) కూడ (ఆసీత్) ఉన్నవి మరియు (అవస్తాత్) ఈ వైపునుండి మరియు (పరస్తాత్) ఆవైపునుండి (ప్రయతిః) ప్రయత్నశీలమైయున్నవి. వాని విజ్ఞానముచే (రేతోధాః) పరాక్రమమును ధరించువారలు (ఆసన్) అగుదురుగాక! మరియు (మహిమానః) పూజనీయుడు మరియు (స్వధా) తమ ధనాదిపదార్థముల ధారణమొనర్చు హేతువులగుచు మీరు ఉపకారశీలురు (ఆసన్) అగుడు. ॥౭౪॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ విద్యుత్తు యొక్క దీప్తి సర్వమునందుండుచును, సకల దిశలందు వ్యాప్తమైయున్నదో, అదియే సర్వమును ధారణమొనర్చుచున్నది. దానినిమీరు చక్కగా తెలిసికొనుడు.॥౭౪॥

74. The transverse and extended light of the sun and lightning is found above and below. It is struggling from hither and thither. With its knowledge men should gain strength, and become venerable and philanthropic with their wealth.

౧౭౭౧.ఆ రోదసీత్యస్య విశ్వామిత్ర ఋషిః విద్వాన్ దేవతా, నిచృజ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౭౭౧ ఆ రోదసీఽ అపృణదా స్వర్మహజ్జాతం యదేనమపసోఽ అధారయన్।
సోఽ అధ్వరాయ పరిణీయతే కవిరత్యో న వాజసాతయే చనోహితః॥౭౫॥

ప.వి:- ఆ, రోదసీఽ ఇతి రోదసీ, అపృణత్, ఆ, స్వః, మహత్, జాతమ్, యత్, ఏనమ్,

అపసః, అధారయన్, సః, అధ్వరాయ, పరి, నీయతే, కవిః, అత్యః, న, వాజసాతయఽఇతి వాజ + సాతయే, చనోహితఽఇతి చనః + హితః.॥౭౫॥

పదార్థః :- (ఆ) సమన్తాత్ (రోదసీ) ద్యావాపృథివ్యౌ (అప్రుణత్) ప్రుణాతి వ్యాప్నోతి (ఆ) (స్వః) అన్తరిక్షమ్ (మహత్) (జాతమ్) (యత్) (ఏనమ్) (అపసః) కర్మాణి (అధారయన్) ధారయన్తి (సః) (అధ్వరాయ) అహింసాఖ్యాయ శిల్పమయాయ యజ్ఞాయ (పరి) సర్వతః (నీయతే) ప్రాప్యతే (కవిః) శబ్దహేతుః (అత్యః) యోఽతతి వ్యాప్నోత్యధ్వానం సోఽశ్వః (న) ఇవ (వాజసాతయే) వాజస్య వేగస్య సంభజనాయ (చనోహితః) చనసే పృథివ్యాద్యన్నాయ హితకారీ. చన ఇత్యన్ననామ...నిరు. ౬.౧౬. ॥౭౫॥

అన్వయః :- హే మనుష్యా! యద్యో విద్యుద్రూపోఽగ్నీ రోదసీ మహజ్జాతం స్వశ్చాఽఽ పృణదేనమపస అధారయన్ యశ్చ కవిరధ్వరాయ వాజసాతయే చాత్యోన విద్వద్భిః పరిణీయతే స చ నో హితోఽస్తీతి యూయం విజానీత.॥౭౫॥

భావార్థః :-మనుష్యై రనేకవిధై ర్విజ్ఞానకర్మభి ర్విద్యుద్విద్యాం లబ్ధ్వా భూమ్యాదిషు వ్యాప్తో విభాజకశ్చ సాధితః సన్ యానాదీనాం సద్యో గమయితాఽగ్నిః కార్యేషూప యోక్తవ్యః.॥౭౫॥

పదార్థము :- ఓ మానవులారా! (యత్) ఏ విద్యుద్రూపాగ్ని (రోదసీ) సూర్యుడు, పృథివి మరియు (మహత్) మహా (జాతమ్) ప్రసిద్ధమగు (స్వః) అంతరిక్షమున (ఆ,అప్రుణత్) చక్కగా వ్యాప్తమగుచున్నదో (ఏనమ్) ఈ యగ్నిని (అపసః) కర్మలు (ఆ, అధారయన్) బాగుగా ధారణమొనర్చుచున్నవియో, ఎయ్యది (కవిః) శబ్దము గలుగుటకు హేతువగుచున్నదో, అట్టి అగ్ని (అధ్వరాయ) అహింసానామక, శిల్పవిద్యారూప యజ్ఞమును మరియు (వాజసాతయే) వేగమును చక్కగా సేవించుటకొరకు (అత్యః) మార్గమును వ్యాప్తపరచునట్టి అశ్వముల (న) వలె విద్వాంసులు (పరి, నీయతే) పొందినారో (సః) అది (చనోహితః) పృథివి మున్నగు అన్నము కొరకు హితకారియై యున్నదని మీరు తెలిసికొనుడు.॥౭౫॥

భావార్థము :- మానవులు అనేక విధములగు విజ్ఞానము, మరియు కర్మలచే విద్యుత్తు రూపాగ్నియొక్క విద్యను చక్కగా ప్రాప్తిజేసికొని భూమ్యాదులందు వ్యాప్తము, విభాగకర్త, సాధించబడిన యానములను శీఘ్రముగా గమ్యమునకు చేర్చునట్టి అగ్నిని కార్యములందు ఉపయుక్త పరచవలయును.॥౭౫॥

75. Electricity hath filled the Heaven and Earth and the great apparent realm of light. This fire is utilised through application; being the cause of sound, it is used for non-violent industrial concerns. For fastness in battle it is used as a horse that covers distances quickly. It is helpful for the growth of food grains from the Earth.

౧౭౭౨. ఉక్థేభి రిత్యస్య వసిష్ఠ ఋషిః, ఇన్ద్రాగ్నీ దేవతే, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

కీదృశా జనాః సత్కారార్హాః స్యురిత్యాహ. ఎటువంటి జనులు సత్కరించ యోగ్యులు?

౧౭౭౨ ఉక్థేభిర్వృత్రహన్తమా యా మన్దానా చిదా గిరా।ఆఙ్గూషైరావివాసతః॥౭౬॥

ప.వి:-ఉక్థేభిః, వృత్రహన్తమేతి వృత్రహన్ + తమా, యా, మన్దానా, చిత్, ఆ, గిరా, ఆఙ్గూషైః, ఆవివాసత ఇత్యా + వివాసతః.॥౭౬॥

పదార్థః :- (ఉక్థేభిః) ప్రశంసనీయైః స్తుతిసాధకై ర్వేదవిభాగైర్మన్త్రైః (వృత్రహన్తమా) అతిశయేన వృత్రాణామావరకాణాం పాపినాం హన్తారౌ (యా) యౌ (మన్దానా) ఆనన్దప్రదౌ. అత్ర సర్వత్ర విభక్తే ర్డాదేశః (చిత్)ఇవ (ఆ) సమన్తాత్ (గిరా) వాణ్యా (ఆఙ్గూషైః) సమన్తాద్ఘోషైః (ఆవివాసతః) సమన్తాత్ పరిచరతః.॥౭౬॥

అన్వయః :- యా మన్దానా వృత్రహన్తమా సభాసేనాధ్యక్షౌ చిదివ గిరా ఆఙ్గూషై రుక్థేభిశ్శిల్పవిజ్ఞాన మావివాసతస్తావధ్యాపకోపదేశకౌ మనుష్యై రాసేవనీయౌ.॥౭౬॥

భావార్థః :- యే మనుష్యాః !సభాసేనాధ్యక్షవద్విద్యాదికార్యసాధకాః సూపదేశైః సర్వాన్ విదుషః సమ్పాదయన్తః ప్రవృత్తాః స్యుస్త ఏవ సర్వైః సత్కర్తవ్యా భవేయుః.॥౭౬॥

పదార్థము :-(యా) ఎవరు (మన్దానా) ఆనందదాయకములగు (వృత్రహన్తమా) ధర్మనిరోధకులగు పాపాత్ములను నాశమొనర్చు సభా, సేనాపతుల (చిత్) వంటి (గిరా) వాణిని (ఆఙ్గూషైః) చక్కగా ఘోషణమొనర్చు మరియు (ఉక్థేభిః) ప్రశంసనీయ స్తుతుల సాధకమగు వేదముయొక్క భాగరూప మంత్రములద్వారా శిల్పవిజ్ఞానమును (ఆవివాసతః) చక్కగా సేవనమొనర్చెదరో,అట్టి అధ్యాపక, ఉపదేశకులను (ఆ) ఉత్తమవిధిగా సేవించవలయును. ॥౭౬॥

భావార్థము :- సభాపతి, సేనాధిపతులవలె విద్య మున్నగు కార్యములను సాధించుచు చక్కని ఉపదేశములచే ఎల్లరను విద్వాంసులనుగ జేయుచు ప్రవృత్తులైయుందురో, వారు మాత్రమే అందరిచే సత్కరించదగినవారైయుందురు. ॥౭౬॥

76. The teacher and preacher are deserving of praise, who like the King and Commander of the army, the bestowers of happiness and chastisers of the irreligious sinners, spread technical knowledge through vedic verses, speech and proclamations.

౧౭౭౩.ఉప న ఇత్యస్య సుహోత్ర ఋషిః, విశ్వేదేవా దేవతాః, నిచృద్గాయత్రీ ఛన్దః షడ్జః స్వరః.

అథ పితరౌ స్వసన్తానాన్ ప్రతి కిం కుర్యాతామిత్యాహ.మాతాపితరులు స్వసంతానముకొరకై యేమి యొనర్చవలెను?

౧౭౭౩ ఉప నః సూనవో గిరః శృణ్వన్త్వమృతస్య యేసుమృడీకా భవన్తు నః॥౭౭॥

ప.వి:- ఉప, నః, సూనవః, గిరః, శృణ్వన్తు, అమృతస్య, యే, సుమృడీకా ఇతి సు + మృడీకాః, భవన్తు, నః.॥౭౭॥

పదార్థః:-(ఉప) (నః) అస్మాకమ్ (సూనవః) అపత్యాని (గిరః) (శృణ్వన్తు) (అమృతస్య) నాశరహితస్య పరమేశ్వరస్య నిత్యస్య వేదస్య వా (యే) (సుమృడీకాః) సుష్ఠు సుఖకరాః (భవన్తు) (నః) అస్మభ్యమ్.॥౭౭॥

అన్వయః :-యే నః సూనవోఽమృతస్య గిర ఉపశృణ్వన్తు తే నస్సుమృడీకా భవన్తు. ॥౭౭॥

భావార్థః :- యది మాతాపితరౌ స్వపుత్రాన్ కన్యాశ్చ బ్రహ్మచర్యేణ వేదవిద్యయా సుశిక్షయా చ యుక్తాన్ కృత్వా శరీరాత్మబలవతః కుర్యాతాం తర్హి తేభ్యోఽత్యన్త సుఖకరౌ స్యాతామ్.॥౭౭॥

పదార్థము :-(యే) ఏ (నః) మాయొక్క (సూనవః) సంతానము (అమృతస్య) నాశరహిత పరమేశ్వరుని సంబంధిత మరియు సదా వేదముల (గిరః) వాణులను (ఉప, శృణ్వన్తు) అధ్యాపకుల సాన్నిధ్యమున వినెదరో, వారు (నః) మాయెడ (సుమృడీకాః) ఉత్తమసుఖము గలిగించువారు (భవన్తు) కాగలుగుదురు.॥౭౭॥

భావార్థము:-ఏ తల్లిదండ్రులు తమ పుత్రులను మరియు కన్యలగు పుత్రికలను బ్రహ్మచర్యముతోగూడ వేదవిద్యలను మరియు ఉత్తమ శిక్షణగలవారిగ జేసి, శరీరాత్మల బలశాలురుగ నొనర్చినచో వారు దేశము మరియు జాతికి అత్యంత హితకారులగుదురు.॥౭౭॥

77. May our sons listen about the Immortal God, to the eternal preachings of the Vedas from their teachers, and bring us joy.

౧౭౭౪. బ్రహ్మాణీత్యస్య అగస్త్య ఋషిః, ఇన్ద్రమరుతౌ దేవతే, విరాట్ త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునర్విద్వాంసః కిం కుర్యు రిత్యాహ. మరల విద్వాంసు లేమి చేయవలెను ?

౧౭౭౪ బ్రహ్మాణి మే మతయః శగ్ంసుతాసః శుష్మఽఇయర్త్తి ప్రభృతో మేఽఅద్రిః।
ఆ శాసతే ప్రతి హర్యన్త్యుక్థేమా హరీ వహతస్తా నోఽఅచ్ఛ ॥౭౮॥

ప. వి:– బ్రహ్మాణి, మే, మతయః, శమ్, సుతాసః, శుష్మః, ఇయర్త్తి, ప్రభృత ఇతి ప్రభృతః, మే, అద్రిః, ఆ, శాసతే, ప్రతి, హర్యన్తి, ఉక్థా, ఇమా, హరీఽఇతి హరీ, వహతః, తా, నః, అచ్ఛ.॥౭౮॥

పదార్థః :-(బ్రహ్మాణి) ధనాని (మే) మహ్యమ్ (మతయః) మేధావినః. మతయ ఇతి మేధావి నామ...నిఘం. 3.౧౫. (శమ్) సుఖమ్ (సుతాసః) విద్యాసుశిక్షాభ్యాం నిష్పన్నా ఐశ్వర్యవన్తః (శుష్మః) బలకరః (ఇయర్త్తి) అర్పయతి. అత్రాన్తర్గతో ణిచ్ (ప్రభృతః) ప్రకర్షేణ హవనాదినా పోషితః (మే) మహ్యమ్ (అద్రిః) మేఘః (ఆ) (శాసతే) ఆశాం కుర్వన్తి. (ప్రతి) (హర్యన్తి) కామయన్తే (ఉక్థా) ప్రశంసనీయాని వేదవచాంసి (ఇమా) ఇమాని (హరీ) హరణశీలావధ్యాపకాఽధ్యేతారౌ (వహతః) ప్రాపయతః (తా) తాని (నః) అస్మభ్యమ్ (అచ్ఛ).॥౭౮॥

అన్వయః :- సుతాసో మతయో మే యాని బ్రహ్మాణి ప్రతి హర్యన్తి ఇమోక్థాఽఽశాసతే శుష్మః ప్రభృతోఽద్రిర్మే యత్ శమియర్త్తి తా తాని నోఽస్మభ్యం హర్యచ్ఛ వహతః.॥౭౮॥

భావార్థః :- హే విద్వాంసో యేన కర్మణా విద్యామేధోన్నతిః స్యాత్తత్కురుత. యే యుష్మద్విద్యాసుశిక్షే కామయన్తే తాన్ ప్రీత్యా ప్రయచ్ఛత. యే భవద్భ్యోఽధికస్తేభ్యో యూయం విద్యా గృహ్ణీత.॥౭౮॥

పదార్థము :- (సుతాసః) విద్యా ఉత్తమ శిక్షణలతో గూడిన ఐశ్వర్యశాలురు (మతయః) బుద్ధిశాలురు (మే) నాకొరకు ఏ (బ్రహ్మాణి) ధనములను (ప్రతి, హర్యన్తి) ప్రసిద్ధిగా కాంక్షించెదరో, (ఇమా) ఇట్టి (ఉక్థా) ప్రశంసనీయ వేదవచనముల (ఆ, శాసతే) అభిలషించెదరో మరియు (శుష్మః) బలకారి (ప్రభృతః) శ్రేష్ఠులుగ యజ్ఞాదులచే పుష్టపరచబడిన (అద్రిః) మేఘములు (మే) నాకొరకు నే (శమ్) సుఖములను (ఇయర్త్తి) అందించుచున్నవో (తా) వానిని (నః) మాకొరకు (హరీ) హరణశీలురగు అధ్యాపకులు, విద్యార్థి (అచ్ఛ, వహత్) చక్కగా లభింపజేయుచున్నారు. ॥౭౮॥

భావార్థము :- ఓ విద్వాంసులారా! ఏ కర్మద్వార విద్య మరియు మేధస్సు వృద్ధియగునో అట్టి క్రియలనే యొనర్చుడు. మీనుండి విద్య మరియు ఉత్తమ శిక్షణల నాశించువారికి ప్రేమపూర్వకముగ నొసగుడు. మీకన్న అధిక విద్వాంసులు తటస్థించిన వారిచే మీరు విద్యలను గ్రహించుడు.॥౭౮॥

78. Endowed with knowledge and good education, the prosperous, wise persons, expect riches, and desire for Vedic instructions from me. Just as the strong cloud well fed through Homa, brings me joy, so should the teacher and the taught teach us different sorts of Vedic knowledge.

౧౭౭౫. అనుత్తమిత్యస్య అగస్త్య ఋషిః, ఇన్ద్రో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథేశ్వర విషయమాహ. ఈశ్వర విషయము చెప్పబడినది.

౧౭౭౫ అనుత్తమా తే మఘవన్నకిర్ను న త్వావాఀ ౨॥ఽఅస్తి దేవతా విదానః।
న జాయమానో నశతే న జాతో యాని కరిష్యా కృణుహి ప్రవృద్ధ ॥౭౯॥

ప. వి:- అనుత్తమ్, ఆ, తే, మఘవన్నితి మఘ + వన్, నకిః, ను, న, త్వావాన్నితి త్వా + వాన్, అస్తి, దేవతా, విదానః, న, జాయమానః, నశతే, న, జాతః, యాని, కరిష్యా, కృణుహి, ప్రవృద్ధేతి ప్ర + వృద్ధ.॥౭౯॥

పదార్థః :- (అనుత్తమ్) అప్రేరితమ్. నసత్త నిషత్తనుత్త... అ.౮.౨.౬౧. ఇతి నిపాతనమ్. (ఆ) స్మరణే (తే) (మఘవన్) బహుధనయుక్త! (నకిః) ఆకాఙ్క్షాయామ్ (ను) సద్యః(న) (త్వావాన్) త్వయా సదృశః (అస్తి) (దేవతా) దేవ ఏవ దేవతా. స్వార్థే తల్ (విదానః) విద్వాన్ (న) (జాయమానః) ఉత్పద్యమానః (నశతే) వ్యాప్నోతి. నశదితి వ్యాప్తి కర్మా. నిఘం. ౨.౧౮. (న) (జాతః) ఉత్పన్నః (యాని) జగదుత్పత్త్యాదికర్మాణి (కరిష్యా) కరిష్యసి. సిజ్ లోపో దీర్ఘశ్చాత్ర ఛాన్దసః. (కృణుహి) కరోషి. లడర్థే లోట్. (ప్రవృద్ధ).॥౭౯॥

అన్వయః :- హే ప్రవృద్ధ మఘవన్నీశ్వర! యస్య తేఽనుత్తం స్వరూపమస్తి న కోఽపి త్వావాన్ దేవతా విదానో స్వస్తి భవాన్ న జాయమానోఽస్తి న జాతోఽస్తి యాని కరిష్యా కృణుహి చ తాని కశ్చిన్నకిరానశతే స త్వం సర్వోపాస్యోఽసి.॥౭౯॥

భావార్థః :- హే మనుష్యా! యః పరమేశ్వరోఽఖిలైశ్వర్యోఽసదృశోఽనన్తవిద్యో నోత్పద్యతే నోత్పన్నో నోత్పత్స్యతే సర్వేభ్యో మహానస్తి తమేవ యూయం సతతము పాసీత.॥౭౯॥

పదార్థము :- (ప్రవృద్ధ) సర్వశ్రేష్ఠుడవు, సర్వపూజ్యుడవు (మఘవన్) అపరిమిత ధనములు గల పరమేశ్వరా! ఏ (తే) నీయొక్క (అనుత్తమ్) అప్రేరిత స్వరూపము గలదో, (త్వావాన్) నీకు సరియగు (దేవతా) పూజించదగిన ఇష్టదైవము (విదానః) విద్వాంసుడు (ను) నిశ్చయముగ ఎవ్వరును (న, అస్తి) లేరు. నీవు (జాయమానః) ఉత్పన్నమగువాడవు (న) కావు. మరియు (జాతః) ఉత్పన్నము (న) కాలేదు. ఏ నీవు (యాని) జగదుత్పత్తి మున్నగు కర్మలను (కరిష్యా) చేసి యున్నావో మరియు (కృణుహి) చేయుదువో,

అందునెవ్వరును (నకిః, ఆ, నశతే) స్మరణశక్తిద్వార వ్యాప్తుడు గాజాలడు. కావుననే నీవు సర్వమునకు ఉపాసనీయదేవుడవు.॥౭౯॥

భావార్థము :- మానవులారా! పరమేశ్వరుడు అనంత ఐశ్వర్యవంతుడు. ఆతడుత్పన్నముకాలేదు, కాడు, కాబోడు. ఆతని సమమెవ్వరునులేరు. ఆతనినే సేవించవలెను.॥౭౯॥

79. O Mighty God, The nature is matchless. Among the learned sages not one is found Thy equal!.

Thou wast never born, nor is born, None can comprehend what Thou hast done or shalt do.

౧౭౭౬. తదిత్యస్య బృహద్దివ ఋషిః, మహేన్ద్రో దేవతా, పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౭౭౬ తదిదాస భువనేషు జ్యేష్ఠం యతో జజ్ఞఉఉగ్రస్త్వేషనృమ్ణః।
సద్యో జజ్ఞానో నిరిణాతి శత్రూనను యం విశ్వే మదన్త్యూమాః॥౮౦॥

ప.వి:- తత్, ఇత్, ఆస, భువనేషు, జ్యేష్ఠమ్, యతః, జజ్ఞే, ఉగ్రః, త్వేషనృమ్ణ ఇతి త్వేష + నృమ్ణః, సద్యః, జజ్ఞానః, నిరిణాతి, శత్రూన్, అను, యమ్, విశ్వే, మదన్తి, ఊమాః.॥౮౦॥

పదార్థః :-(తత్) (ఇత్) (ఆస) అస్తి. అత్ర ఛన్దస్యుభయథేతి లిట ఆర్ధధాతుక సంజ్ఞాభావః. (భువనేషు) లోకలోకాన్తరేషు (జ్యేష్ఠమ్) వృద్ధం శ్రేష్ఠమ్ (యతః) యస్మాత్ (జజ్ఞే) (ఉగ్రః) తీక్ష్ణ స్వభావః (త్వేషనృమ్ణః) త్వేషం సుప్రకాశితం నృమ్ణం ధనం యస్య సః (సద్యః) (జజ్ఞానః) జాయమానః (నిరిణాతి) హినస్తి (శత్రూన్) (అను) (యమ్) (విశ్వే) సర్వే (మదన్తి) హృష్యన్తి (ఊమాః) రక్షాదికర్మకర్తారః.॥౮౦॥

అన్వయః :-హే మనుష్యా! యత ఉగ్రస్త్వేషనృమ్ణో వీరో జజ్ఞే యో జజ్ఞానః శత్రూన్ సద్యో నిరిణాతి విశ్వా ఊమా యమనుమదన్తి తదిదేవ బ్రహ్మ భువనేషు జ్యేష్ఠమాసేతి విజానీత.॥౮౦॥

భావార్థః :-హే మనుష్యా! యస్యోపాసనాచ్ఛూరా వీరత్వముపలభ్య శత్రూన్ హన్తుం శక్నువన్తి యముపాస్య విద్వాంస ఆనన్దితా భూత్వా సర్వానానన్దయన్తి తమేవ సర్వోత్కృష్టం సర్వోపాస్యం పరమేశ్వరం సర్వే నిశ్చిన్వన్తు. ॥౮౦॥

పదార్థము :- ఓ మానవులారా! (యతః) ఎవనినుండి (ఉగ్రః) తేజః స్వభావముగల (త్వేష నృమ్ణః) చక్కని ప్రకాశవంతమగు ధనయుక్తులగు వీరుడు (జజ్ఞే) ఉత్పన్నమైనాడో (జజ్ఞానః) ఎవడు ఈ సర్వము నుత్పన్నమెనర్చినాడో (శత్రూన్) శత్రువులను (సద్యః) శీఘ్రముగానే (నిరిణాతి) నిరంతరము చంపుచున్నాడో (విశ్వే) సమస్త (ఊమాః) రక్షణ మున్నగు కర్మలొనర్చువాడు (యమ్) ఎవని (అను) వెనుక (మదన్తి) ఆనంద మొందుచున్నారో (తత్, ఇత్) ఆ పరబ్రహ్మ పరమాత్మయే (భువనేషు) లోకలోకాంతరములందు (జ్యేష్ఠమ్) సర్వోన్నతుడు, శ్రేష్ఠుడు, మాన్యవరుడై (ఆస) ఉన్నాడని మీరు తెలిసికొనుడు. ।౮౦॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవని ఉపాసనచే శూర వీరత్వమును పొంది శత్రుసంహారమొనర్ప గలుగుదురో, ఎవనిని యారాధించి విద్వాంసులానందితు లగుచుందురో మరియు సకలజనుల నానంద పరచుచుందురో, ఆతడే సర్వోత్కృష్టుడు, సకల మానవుల కుపాసనీయుడునగు పరమేశ్వరుడని సకల మానవులును నిశ్చయించుకొనవలయును. ।౮౦॥

80. In all the worlds God is the Best and Highest whence sprang the valiant, wealthy hero. Quickly when born he overcomes his foemen. All benefactors of humanity who follow God derive joy.

౧౭౭౭. ఇమా ఇత్యస్య మేధాతిథి ర్ఋషిః, విశ్వే దేవా దేవతాః, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౭౭౭ ఇమాऽఉ త్వా పురూవసో గిరో వర్ద్ధన్తు యా మమ।
పావకవర్ణాః శుచయో విపశ్చితోऽభి స్తోమైరనూషత ।౮౧॥

ప.వి:- ఇమాః, ఊం ఉ ఇతూం, త్వా, పురూవసో, పురువసో ఇతి పురు+వసో, గిరః, వర్ద్ధన్తు, యాః, మమ, పావకవర్ణా ఇతి పావక + వర్ణాః, శుచయః, విపశ్చిత ఇతి విపః + చితః, అభి, స్తోమైః, అనూషత. ।౮౧॥

పదార్థః :- (ఇమాః) వక్ష్యమాణాః (ఉ) నిశ్చయార్థే (త్వా) త్వామ్(పురూవసో) పురుష బహుషు వాసకర్తః (గిరః) వాచః (వర్ద్ధన్తు) వర్ధయన్తు (యాః) (మమ) (పావకవర్ణాః) పావకవత్ పవిత్రో గౌరో వర్ణో యేషాన్తే బ్రహ్మవర్చస్వినః (శుచయః) పవిత్రీభూతాః (విపశ్చితః) విద్వాంసః (అభి) (స్తోమైః) పదార్థ విద్యాప్రశంసనైః (అనూషత) ప్రశంసన్తు. ।౮౧॥

అన్వయః :- హే పురూవసో పరమాత్మన్ ! యా ఇమా మమ గిర స్త్వా ఉ వర్ధన్తు తాః ప్రాప్య పావకవర్ణాః శుచయో విపశ్చిత స్తోమై రభ్యనూషత.౹౮౧౹౹

భావార్థః :- మనుష్యైః సదైవేశ్వర స్తుతిప్రార్థనోపాసనాభిస్తదస్తిత్వప్రతిపాదనేనాఽభ్యాస సత్యభాషణాభ్యాఞ్చ స్వవాచః శుద్ధాః సంపాద్య విద్వాంసో భూత్వా సర్వాః పదార్థవిద్యాః ప్రాప్తవ్యాః.౹౮౧౹౹

పదార్థము :-(పురూవసో) అనేక పదార్థములందువసించునట్టి పరమాత్మా! (యాః, ఇమాః) ఏ యీ (మమ) నాయొక్క (గిరః) వాణులు (త్వా) నిన్ను (ఉ) నిశ్చయముగ (వర్ధన్తు) వృద్ధిపరచుగాక! వానిని పొంది (పావకవర్ణాః) అగ్నివంటి వర్ణముగల తేజోవంతులు (శుచయః) పవిత్రమగు (విపశ్చితః) విద్వాంసులు (స్తోమైః) పదార్థ విద్యల ప్రశంసలతో (అభి అనూషత) అన్నివైపులనుండి ప్రశంసించెదరుగాక! ౹౮౧౹౹

భావార్థము :- మానవులు సర్వదా పరమేశ్వరుని స్తుతి, ప్రార్థన, ఉపాసన మరియు నా యీశ్వరుని సత్తాను ప్రతిపాదనమొనర్చుట, యోగాభ్యాసము, సత్యభాషణములచే తమ వాణులను శుద్ధపరచుకొని విద్వాంసులునై సకల పదార్థవిద్యలను ప్రాప్తిజేసికొనవలయును.౹౮౧౹౹

81. May these my songs of praise verily exalt Thee, God Who is Omnipresent.

Men, radiant like fire, pure, full of knowledge, sing Thy praises admiring material objects.

౧౭౭౪. యస్యేత్యస్య మేధాతిథి ఋషిః, విశ్వేదేవా దేవతాః, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథ రాజధర్మవిషయమాహ. రాజధర్మ విషయము.

౧౭౭౪ యస్యాయం విశ్వఽఆర్యో దాసః శేవధిపాఽఅరిః।

తిరశ్చిదర్యే రుశమే పవీరవి తుభ్యేత్సోఽఅజ్యతే రయిః॥౮౨॥

ప.వి:- యస్య, అయమ్, విశ్వః, ఆర్యః, దాసః, శేవధిపా ఇతి శేవధి + పాః, అరిః, తిరః, చిత్, అర్యే, రుశమే, పవీరవి, తుభ్య, ఇత్, సః, అజ్యతే, రయిః.౹౮౨౹౹

పదార్థః:- (యస్య) (అయమ్) (విశ్వః) సర్వః (ఆర్యః) ధర్మ్యగుణకర్మస్వభావః (దాసః) సేవకః (శేవధిపాః) యః శేవధిం నిధిం పాతి రక్షతి ధర్మాదికార్యే కరే చ న వ్యేతి స శేవధిపాః. నిధిః శేవధిరితి యాస్కః. నిరు. ౨.౪ (అరిః) శత్రుః (తిరః) అన్తర్ధానం గతః (చిత్) అపి (అర్యే) ధనస్వామిని వైశ్యాదౌ (రుశమే) హింసకే (పవీరవి) యో ధనాదిరక్షాయై పవీరం

శస్త్రం వాతి ప్రాప్నోతి తస్మిన్ (తుభ్య) తుభ్యమ్. అత్ర వా ఛాన్దసో వర్ణలోపః (ఇత్) ఏవ (సః) (అజ్యతే) ప్రాప్యతే (రయిః) ధనమివ.॥౮౨॥

అన్వయః:- హే రాజన్! యస్య తవాయం విశ్వ ఆర్యో దాసః శేవధిపా అరిః పవీరవి రుశమేఽర్యే తిరశ్చిత్తుభ్యేత్స త్వం రయిరజ్యతే.॥౮౨॥

భావార్థః:- యస్య రాజ్ఞః సర్వ ఆర్యా రాజ్యరక్షకాః సేవకాః సన్తి ధనాదికరస్యాదాతా చ శత్రుస్తస్మాదపి యేన భవతా ధనాదికరో గృహ్యతే స సర్వోత్తమశ్రీః స్యాత్.॥౮౨॥

పదార్థము :- ఓ రాజా (యస్య) ఏ నీయొక్క (అయమ్) ఈ (విశ్వః) సమస్త (ఆర్యః) ధర్మముతో గూడిన గుణ కర్మ స్వభావములుగలవాడు (దాసః) సేవకునివంటి ఆజ్ఞకారి (శేవధిపాః) కుదువపెట్టిన ధనమును గాపాడువాడు, అనగా ధర్మాది కార్యములందుగాని లేక రాజసుంకము [పన్ను] చెల్లించుట యందుగాని ధనమును వ్యయపరచువాడు (అరిః) శత్రువులయు (పవీరవి) ధనాదులయు రక్షణకొరకు శస్త్రములను సమకూర్చువాడు (రుశమే) హింసక వ్యవహారముల లేక (అర్యే) ధనస్వాములగు వైశ్యాదులకొరకు (తిరః) దాగియుండువాడు (చిత్) కూడ (తుభ్య) నీకొరకు (ఇత్) నిశ్చయముగ నున్నాడో (సః) అట్టి నీవు (రయిః) ధనమువలె (అజ్యతే) ప్రాప్తమగుచున్నావు.॥౮౨॥

భావార్థము :- ఏ రాజునకు రాజ్యరక్షణకొరకు అందరు ఆర్యులుందురో మరియు ఆజ్ఞాపాలకులై యుందురో, రాజ్యకరము [పన్ను]ల నీయకుండు [ఎగబెట్టు] వారినుండి కూడా పన్నులను రాబట్టుకొనెదరో, వారందరికన్న నుత్తమ శోభావంతులగుదురు.॥౮౨॥

82. O King, this man of high character is obedient to thee. The miser who hides his treasure is thy enemy. The hidden wealth of wealthy trader, protected against arms and violence, is meant for thee!.

౧౭౭౯.అయమిత్యస్య మేధాతిథి ఋషిః, విశ్వేదేవా దేవతాః, నిచృత్సతో బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౭౯ అయꣳసహస్రమృషిభిః సహస్కృతః సముద్రఽఇవ పప్రథే।

సత్యః సో అస్య మహిమా గృణే శవో యజ్ఞేషు విప్రరాజ్యే ॥౮౩॥

ప.వి:- అయమ్, సహస్రమ్, ఋషిభిరిత్యృషి + భిః, సహస్కృతః, సహః కృత ఇతి సహః + కృతః, సముద్రఃఽఇవేతి సముద్రః + ఇవ, పప్రథే, సత్యః, సః, అస్య, మహిమా, గృణే,

శవః, యజ్ఞేషు, విప్రరాజ్య ఇతి విప్ర + రాజ్యే.॥౮౩॥

పదార్థః :- (అయమ్) రాజా (సహస్రమ్) (ఋషిభిః) వేదార్థవిద్భిః (సహస్కృతః) సహసా బలేన నిష్పన్నః (సముద్ర ఇవ) సాగర ఇవాఽన్తరిక్షమివ వా (పప్రథే) భవతి (సత్యః) సత్సు వ్యవహారేషు విద్వత్సు వా సాధుః (సః) (అస్య) (మహిమా) మాహాత్మ్యమ్ (గృణే) స్తౌమి (శవః) బలమ్ (యజ్ఞేషు) సఙ్గతేషు రాజకర్మసు (విప్రరాజ్యే) విప్రాణాం మేధావినాం రాజ్యే రాష్ట్రే.॥౮౩॥

అన్వయః :- హే మనుష్యా! యద్యయం సభేశో రాజా రాజర్షిభిః సహ సహస్ర మసఙ్ఖ్యం జ్ఞానం ప్రాప్తః సహస్కృతః సత్యోఽస్త్యస్య మహిమా సముద్రఇవ పప్రథే తర్హి స ప్రజాజనోఽహమస్య యజ్ఞేషు విప్రరాజ్యే చ శవో గృణే.॥౮౩॥

భావార్థః :- యే రాజాదయో రాజజనా విద్వత్సఙ్గప్రియాః సాహసినః సత్యగుణకర్మస్వభావా మేధావి రాజ్యేఽధికృతాః సఙ్గతాని న్యాయవినయయుక్తాని కర్మాణి కుర్వన్తి తేషామాకాశమివ కీర్త్తిర్విస్తీర్ణా భవతి.॥౮౩॥

పదార్థము :- ఓ మానవులారా! (అయమ్) సభాపతియగు ఈ రాజు (ఋషిభిః) వేదార్థవేత్తలగు రాజర్షులతోగూడ (సహస్రమ్) అసంఖ్యాకవిధములగు జ్ఞానమును పొంది (సహస్కృతః) బలసంపన్నులై (సత్యః) శ్రేష్ఠవ్యవహారములందు, విద్వాంసులందు ఉత్తమ చతురులు (అస్య) వీరి (మహిమా) మహత్త్వము (సముద్ర ఇవ) సముద్రము, అంతరిక్షమువలె (పప్రథే) ప్రసిద్ధమైయుండును. (సః) అట్టి పూర్వము చెప్పియున్న ప్రజనగు నేను ఈ రాజుయొక్క (యజ్ఞేషు) సంగతములగు రాచకార్యములందు మరియు (విప్రరాజ్యే) బుద్ధిశాలుర రాజ్యములో (శవః) బలమును గూర్చి (గృణే) స్తుతియొనర్తును.॥౮౩॥

భావార్థము :- రాజు మున్నగు రాజపురుషులు విద్వాంసుల సాంగత్యమున ప్రీతినుంచువారు, సాహసులు, సత్యమగు గుణకర్మస్వభావములతో గూడినవారునై, బుద్ధిశాలుర రాజ్యమందు అధికారమునందుండి సాంగత్యము, న్యాయము మరియు వినయముతోగూడిన కార్యములొనర్చువారి కీర్తిఖ్యాతులు ఆకాశమువలె విస్తరించుచుండును. ॥౮౩॥

83. The King is endowed with innumerable branches of knowledge through sages, the knowers of the Vedas, possesses vast strength, and is famous for his noble actions, His greatness is spread vast like the ocean. I praise firmness in the administration of the wise and well-organised government functions.

౧౭౮౦. అదబ్ధేభి రిత్యస్య భరద్వాజ ఋషిః, సవితా దేవతా, నిచృజ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౮౦ అదబ్ధేభిః సవితః పాయుభిష్ట్వꣳ శివేభిరద్య పరి పాహి నో గయమ్।హిరణ్యజిహ్వః సువితాయ నవ్యసే రక్షా మాకిర్నో అఘశꣳసఽఈశత ।౮౪॥

ప.వి:- అదబ్ధేభిః, సవితరితి సవితః, పాయుభిరితి పాయు+భిః, త్వమ్, శివేభిః, అద్య, పరి, పాహి, నః, గయమ్, హిరణ్యజిహ్వ ఇతి హిరణ్య + జిహ్వః, సువితాయ, నవ్యసే, రక్ష, మాకిః, నః, అఘశంసః, ఈశత.।౮౪॥

పదార్థః :- (అదబ్ధేభిః) అహింసనీయైః (సవితః) సకలైశ్వర్యయుక్త (పాయుభిః) వివిధై రక్షణోపాయైః (త్వమ్) (శివేభిః) మంగలకారకైః (అద్య) (పరి) సర్వతః (పాహి) రక్ష (నః) అస్మాకమ్ (గయమ్) ప్రజామ్ (హిరణ్యజిహ్వః) హిరణ్యా హితరమణీయా జిహ్వా వాగ్ యస్య (సువితాయ) ఐశ్వర్యాయ (నవ్యసే) అతిశయేన నవీనాయ (రక్ష) పాలయ. అత్ర ద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః. (మాకిః) నిషేధే (నః) అస్మాన్ (అఘశంసః) దుష్టః స్తేనః (ఈశత) సమర్థో భవేత్.।౮౪॥

అన్వయః:-హే సవితా రాజం స్త్వమద్యాఽదబ్ధేభిః శివేభిః పాయుభిర్నో గయం పరిపాహి హిరణ్యజిహ్వః స నవ్యసే సువితాయ నోఽస్మాన్ రక్ష యతోఽఘశంసోఽస్మదుపరి మాకిరీశత.।౮౪॥

భావార్థః:-రాజ్ఞాం యోగ్యతాఽస్తి సర్వస్యాః ప్రజాయాః సన్తానాన్ బ్రహ్మచర్యవిద్యాదాన స్వయంవర వివాహై ర్దస్యుభ్యో రక్షణేన చోన్నయేయు రితి.।౮౪॥

పదార్థము :- (సవితః) సమగ్ర ఐశ్వర్యశాలివగు ఓ రాజా! (త్వమ్) నీవు (అద్య) నేడు (అదబ్ధేభిః) చెరిపివేయదగని (శివేభిః) శుభకరములగు (పాయుభిః) అనేక విధముల రక్షణోపాయములచే (నః) మాయొక్క (గయమ్) ప్రజలను (పరిపాహి) అన్నివైపులనుండి రక్షణయొనర్చుము (హిరణ్యజిహ్వః) సర్వజనహితమందు రమణమొనర్చదగిన వాణితో గూడియున్న (నవ్యసే) అతి నవీనమగు (సువితాయ) ఐశ్వర్యముకొరకు (నః) మమ్ము (రక్ష) రక్షణ యొనర్చుము. దానిచే మమ్ము (అఘశంసః) దుష్టులు, చోరులు బాధించ (ఈశత) సమర్థులు లేక శాసకులు (మాకిః) కాకుందురుగాక!।౮౪॥

భావార్థము :- రాజు తన ప్రజల సంతానములను, బ్రహ్మచర్యము, విద్యాభ్యాసము, స్వయంవరవిధిగా వివాహమొనర్పజేయుట, మరియు చోరులు మున్నగు దుష్టులనుండి కాపాడుట తన పరమకర్తవ్యముగ నెంచవలయును.।౮౪॥

84. O supreme King, protect this day our dependants from all sides with different kinds of harmless, lucky aids. Endowed with speech contribuing to the welfare of all, protect us for newest prosperity, whereby no evil-minded thief may have his sway over us!.

౧౭౮౫. ఆ నో ఇత్యస్య జమదగ్ని ర్ఋషిః, వాయు ర్దేవతా, విరాడ్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరలనదే విషయము.

౧౭౮౫ ఆ నో యజ్ఞం దివిస్పృశం వాయో యాహి సుమన్మభిః।
అన్తః పవిత్ర ఉపరి శ్రీణానో౨యꣳశుక్రో అయామి తే।౮౫॥

ప.వి:-ఆ, నః, యజ్ఞమ్, దివిస్పృశమితి దివి + స్పృశమ్, వాయో౨ఇతి వాయో, యాహి, సుమన్మభి రితి సుమన్మ+భిః, అన్తరిత్యన్తః, పవిత్రే, ఉపరి, శ్రీణానః, అయమ్, శుక్రః, అయామి, తే.।౮౫॥

పదార్థః :-(ఆ) సమన్తాత్ (నః) అస్మాకమ్ (యజ్ఞమ్) సఙ్గతం వ్యవహారమ్ (దివిస్పృశమ్) విద్యాప్రకాశయుక్తమ్ (వాయో) వాయువద్వర్త్తమాన (యాహి) ప్రాప్నుహి (సుమన్మభిః) శోభనై ర్విజ్ఞానైః (అన్తః) ఆభ్యన్తరే (పవిత్రః) శుద్ధాత్మా (ఉపరి) ఉత్కర్షే (శ్రీణానః) ఆశ్రయం కుర్వాణః (అయమ్) (శుక్రః) ఆశుకర్త్తా వీర్యవాన్ (అయామి) ప్రాప్నోమి (తే) తవ.।౮౫॥

అన్వయః :-హే వాయో రాజన్! యథా౨హమన్తః పవిత్ర ఉపరి శ్రీణానో౨యం శుక్రః సన్ సుమన్మభిస్తే దివిస్పృశం యజ్ఞమయామి తథా త్వం నో దివిస్పృశం యజ్ఞమా యాహి. ।౮౫॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యాదృశేన వర్త్తమానేన వృత్తేన రాజా ప్రజాసు చేష్టేత తాదృశేనైవ భావేన ప్రజా రాజని వర్త్తేత. ఏవ ముభౌ మిలిత్వా సర్వం న్యాయవ్యవహారమలం కుర్యాతామ్.।౮౫॥

పదార్థము :-(వాయో) వాయువువలె వర్తమానుడవగు ఓ రాజా! నే నెట్లు (అన్తః) అంతఃకరణమునందు (పవిత్రః) పవిత్రాత్ముడను (ఉపరి) ఉన్నతిని (శ్రీణానః) ఆశ్రయించువాడను

(అయమ్) ఇట్లు (శుక్రః) శీఘ్రవంతుడను, పరాక్రమశాలినినై (సుమన్మభిః) చక్కని విజ్ఞానములతో (తే) నీయొక్క (దివిస్పృశమ్) విద్యా ప్రకాశములతో (యజ్ఞమ్) సాంగత్య వ్యవహారములను (అయామి) పొందుచున్నానో, అటులనే నీవును (నః) మాయొక్క విద్యాప్రకాశముతో గూడిన ఉత్తమ వ్యవహారములను (ఆ, యాహి) ఉత్తమముగా పొందుము. ।౮౫॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఎటువంటి ప్రవర్తనచే రాజు ప్రజలయెడ వర్తించునో, అదేభావముతో ప్రజలును రాజు విషయమున వర్తించవలయును. ఇదేవిధముగా రాజు మరియు ప్రజలు ఐకమత్యముచే న్యాయవ్యవహారములను పూర్ణపరచవలెను. ।౮౫॥

85. O king, qucik like air, just as I, enternally pure, believing in progress, active and valorous, with nice store of knowledge, attend thy literary conclaves, so shouldst thou ours!.

౧౭౮౨. ఇన్ద్రవాయూ ఇత్యస్య తాపస ఋషిః, ఇన్ద్రవాయూ దేవతే, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౮౨ ఇన్ద్రవాయూ సుసందృశా సుహవేహ హవామహే।

యథా నః సర్వ ఇజ్జనో౽నమీవః సఙ్గమే సుమనా౽అసత్ ।౮౬॥

ప.వి:- ఇన్ద్రవాయూ ఇతీన్ద్ర + వాయూ, సుసన్దృశేతి సు+సన్దృశా, సుహవేతి సు + హవా, ఇహ, హవామహే, యథా, నః, సర్వః, ఇత్, జనః, అనమీవః, సఙ్గమ ఇతి సమ్ + గమే, సుమనా ఇతి సు + మనాః, అసత్. ।౮౬॥

పదార్థః :- (ఇన్ద్రవాయూ) రాజప్రజాజనౌ (సుసన్దృశా) సుష్ఠు సమ్యక్ ద్రష్టారౌ (సుహవా) సుష్ఠ్వాహవనీయౌ (ఇహ) (హవామహే) స్వీకుర్మహే (యథా) (నః) అస్మాకమ్ (సర్వః) (ఇత్) ఏవ (జనః) (అనమీవః) అరోగః (సఙ్గమే) సఙ్గ్రామే సమాగమే వా. సఙ్గమ ఇతి సఙ్గ్రామ నా...నిఘం.౨.౧౭ (సుమనాః) ప్రసన్న చిత్తః (అసత్) భవేత్. ।౮౬॥

అన్వయః:- వయం యౌ సుసన్దృశా సుహవా ఇన్ద్రవాయూ ఇహ హవామహే యథా సఙ్గమే నో౽నమీవః సుమనాః సర్వ ఇజ్జనో అసత్ తథా తౌ కుర్యాతామ్. ।౮౬॥

భావార్థః :- అత్రోపమాలఙ్కారః. తథైవ రాజప్రజాజనాః ప్రయతేరన్ యథా సర్వే మనుష్యాదయః ప్రాణినో౽రోగాః ప్రసన్నమనసో భూత్వా పురుషార్థినః స్యుః. ।౮౬॥

పదార్థము :- (సుసన్దృశా) సుందరముగ, చక్కగా జూచువారు (సుహవా) చక్కగా పిలువదగినవారు (ఇన్ద్రవాయూ) రాజు మరియు ప్రజలను (ఇహ) ఈ ప్రపంచమున (హవామహే) వేము వెట్లు స్వీకరించుచున్నామో (యథా) ఎట్లు (సజ్గమే) సంగ్రామము లేదా సమాగమమునందు (నః) మాయొక్క (సర్వః, ఇత్) సమస్త (జనః) మనుష్యులు (అనమీవః) ఆరోగ్యవంతులు (సుమనాః) ప్రసన్నచిత్తులు (అసత్) అగుచున్నారో, అదేవిధముగ వా రౌనర్చవలయును.॥౮౬॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమాలంకారము గలదు. మానవులు మొదలుకొని సకల ప్రాణులు ఆరోగ్యవంతులు, ప్రసన్నచిత్తులు, పురుషార్థపరులుగా నుండునట్లు రాజు, రాజపురుషులు ప్రయత్నించవలయును. ॥౮౬॥

86. We accept as our masters in this world, the knig and the Commander-in-chief, fair to see and fit to be invoked, so that in the Assembly and battle, all our men be happy and free from disease.

౧౭౮౩.ఋధగిత్యస్య జమదగ్ని ర్ఋషిః, మిత్రావరుణౌ దేవతే, నిచృద్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యుదియే.

౧౭౮౩ ఋధగిత్థా స మర్త్యః శశమే దేవతాతయే।

యో నూనం మిత్రావరుణావభిష్టయఽఆచక్రే హవ్యదాతయే॥౮౭॥

ప.వి:- ఋధక్, ఇత్థా, సః, మర్త్యః, శశమే, దేవతాతయ ఇతి దేవ + తాతయే, యః, నూనమ్, మిత్రావరుణౌ, అభిష్టయే, ఆచక్ర ఇత్యా + చక్రే, హవ్యదాతయ ఇతి హవ్య + దాతయే.॥౮౭॥

పదార్థః :- (ఋధక్) యూ సమృధ్నోతి సః (ఇత్థా) అస్మాద్ధేతోః (సః) (మర్త్యః) మనుష్యః (శశమే) శామ్యతి నిరుపద్రవో భవతి. అత్ర ఏత్వాభ్యాసలోపాభావశ్ఛాన్దసః (దేవతాతయే) దేవేభ్యో విద్వద్భ్యోదివ్యగుణేభ్యో వా (యః) (నూనమ్) నిశ్చితమ్ (మిత్రావరుణౌ) ప్రాణోదానావివ రాజప్రజాజనౌ (అభిష్టయే) అభీష్టసుఖప్రాప్తయే (ఆచక్రే) సేవతే. అత్ర గన్ధనావక్షేపణ...అ. ౧.౩. ౩౨ ఇతి కరోతేః సేవనార్థ ఆత్మనేపదమ్. (హవ్యదాతయే) హవ్యానా మాదాతు మర్హాణా మాదానాయ.॥౮౭॥

అన్వయః :- యో దేవతాతయ ఋధగ్మర్త్యోఽభీష్టయే హవ్యదాతయే చ మిత్రావరుణౌ నూనమాచక్రే స నర ఇత్థా శశమే ।౮౭॥

భావార్థః :- యే శమదమాదిగుణాన్వితాః రాజప్రజాజనా ఇష్టసుఖసిద్ధయే ప్రయతేరఁస్తేఽవశ్యం సమృద్ధిమన్తో భవేయుః. ।౮౭॥

పదార్థము :- (యః) ఎవరు (దేవతాతయే) విద్వాంసులలేక దివ్యగుణములకొరకు (ఋధక్) సమృద్ధిగల (మర్త్యః) మనుష్యులు (అభిష్టయే) అభీష్టసిద్ధిని పొందుటకు మరియు (హవ్యదాతయే) పొందదగిన పదార్థముల ప్రాప్తికొరకు (మిత్రావరుణౌ) ప్రాణోదానములవంటి రాజుప్రజలను (నూనమ్) నిశ్చితముగ (ఆచక్రే) సేవించునో (సః) అట్టిమానవుడు (ఇత్థా) ఈ పై హేతువుచే (శశమే) శాంతిగలవాడు, ఉపద్రవరహితుడు అగుచున్నాడు. ।౮౭॥

భావార్థము :- శమదమాది గుణములతో గూడిన రాజు మరియు ప్రజలు ఇష్టసుఖముల సిద్ధికొరకు ప్రయత్నమొనర్చినట్లైన, వారు అవశ్యముగ సమృద్ధిగలవా రగుదురు. ।౮౭॥

87. The prosperous person, who for the acquisition of noble traits, the acquirement of desired happiness, obtaining things worthy of possession, verily serves the king and public leaders, becomes thereby peaceful in mind and free from trouble.

౧౭౮౪.ఆ యాతమిత్యస్య వసిష్ఠ ఋషిః, అశ్వినౌ దేవతే, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౮౪ ఆ యాతముప భూషతం మధ్వః పిబతమశ్వినా।
దుగ్ధం పయో వృషణా జేన్యావసూ మా నో మర్ధిష్టమా గతమ్ ।౮౮॥

ప.వి:- ఆ, యాతమ్, ఉప, భూషతమ్, మధ్వః, పిబతమ్, అశ్వినా, దుగ్ధమ్, పయః, వృషణా, జేన్యావసూ ఇతి జేన్యా + వసూ, మా, నః, మర్ధిష్టమ్, ఆ, గతమ్. ।౮౮॥

పదార్థః :- (ఆ) (యాతమ్) ప్రాప్నుతమ్ (ఉప) (భూషతమ్) అలం కురుతమ్ (మధ్వః) మధురం వైద్యకశాస్త్రప్రసిద్ధం రసమ్. అత్ర కర్మణి షష్ఠీ (పిబతమ్) (అశ్వినా) విద్యాదిశుభగుణవ్యాపినౌ రాజప్రజాజనౌ (దుగ్ధమ్) పూర్ణం కురుతమ్ (పయః) ఉదకమ్. పయ ఇత్యుదక నా..నిఘం.౧.౧౨ (వృషణా) వీర్యవన్తౌ (జేన్యావసూ) యౌ జేన్యాన్ జయశీలాన్ వాసయతో యద్వా జేన్యం జేతవ్యం జితం వా వసు ధనం యాభ్యాం తౌ (మా) (నః) అస్మాన్ (మర్ధిష్టమ్) హింస్తమ్ (ఆ) (గతమ్) సమన్తాత్ప్రాప్నుతమ్. ।౮౮॥

అన్వయః :-హే వృషణా జేన్యావసూ అశ్వినా! యువాం సుఖవరాయయాతం ప్రజా ఉపభూషతం మధ్వః పిబతం పయో దుగ్ధం నోఽస్మాన్మా మర్ధిష్టం ధర్మేణ విజయమాగతమ్.॥౮౮॥

భావార్థః :-యే రాజప్రజాజనాః సర్వాన్ విద్యాసుశిక్షాభ్యామలం కుర్యుః సర్వత్ర కుల్యాదిద్వారా జలం గమయేయుః శ్రేష్ఠాన్న హింసిత్వా దుష్టాన్ హింస్యుస్తే విజేతారః సన్తోఽతులాం శ్రియం ప్రాప్య సతతం సుఖం లభేరన్ ॥౮౮॥

పదార్థము :- (వృషణా) ఓ పరాక్రమవంతులారా! (జేన్యావసూ) జయశీలురను వసింపజేయు లేక జయించదగిన లేక ధనమునెవరు జయించినారో, అట్లే (అశ్వినా) విద్య మున్నగు శుభగుణములందు వ్యాప్తులగు ఓ రాజా! ఓ ప్రజలారా! మీ యిరువురును సుఖములను (ఆ, యాతమ్) చక్కగా పొందుడు. ప్రజలను (ఉపభూషతమ్) సుశోభితుల నొనర్చుడు (మధ్వః) వైద్యశాస్త్రమున కనుగుణ్యముగ సిద్ధపరచినట్టి మధుర రసమును (పిబతమ్) పానమొనర్చుడు (పయః) జలములను (దుగ్ధమ్) పూర్ణమొనర్చుడు. ఎవ్వరును జలములులేక దుఃఖితులు గారాదు (నః) మమ్ము (మా, మర్ధిష్టమ్) బాధించకుడు మరియు ధర్మయుక్తముగ విజయమును (ఆ, గతమ్) చక్కగా పొందుడు. ॥౮౮॥

భావార్థము :- ఏ రాజు మరియు ప్రజలు అందరను విద్య, ఉత్తమ శిక్షణంచే సుశోభితులనుగ నొనర్తురో, అంతటను కాలువలు మున్నగు జలమార్గములద్వారా జలమునందింతురో, శ్రేష్ఠులను గౌరవించుచు, దుష్టులను లేకుండజేయుదురో అట్టివారు విజయవంతముగ అతులసంపదలుగలవారై నిరంతరము సుఖముల ననుభవించగలరు. ॥౮౮॥

88. O king and public leaders, valiant, conquerors of riches, immersed in knowledge, attain to happiness, adorn to subjects, drink the medically prepared juice, arrange for the supply of water, injure us not, and gain victory through righteousness!.

౧౨౮౯. ప్రైత్విత్యస్య కణ్వ ఋషిః, విశ్వే దేవా దేవతాః, భురిగనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యు రిత్యాహ. మరల మానవు లేమి చేయవలయును?

౧౨౮౯ ప్రైతు బ్రహ్మణస్పతిః ప్ర దేవ్యేతు సూనృతా ।

అచ్ఛా వీరం నర్యం పఙ్క్తిరాధసం దేవా యజ్ఞం నయన్తు నః ॥౮౯॥

ప.వి:- ప్ర, ఏతు, బ్రహ్మణః, పతిః, ప్ర, దేవీ, ఏతు, సూనృతా, అచ్ఛ, వీరమ్, నర్యమ్, పఙ్క్తిరాధసమితి పఙ్క్తి + రాధసమ్, దేవాః, యజ్ఞమ్, నయన్తు, నః. ॥౮౯॥

పదార్థః :- (ప్ర) (ఏతు) ప్రాప్నోతు (బ్రహ్మణస్పతిః) ధనస్య వేదస్య వా పాలకః స్వామీ (ప్ర) (దేవీ) శుభగుణై ర్దేదీప్యమానా (ఏతు) ప్రాప్నోతు (సూనృతా) సత్యలక్షణోజ్జ్వలితా వాక్ (అచ్ఛ). అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (వీరమ్) (నర్యమ్) నృషు సాధుమ్ (పఙ్క్తిరాధసమ్) పఙ్క్తేః సమూహస్య రాధః సంసిద్ధిర్యస్మాత్తమ్ (దేవాః) విద్వాంసః (యజ్ఞమ్) సఙ్గతధర్మ్యం వ్యవహారకర్తారమ్ (నయన్తు) ప్రాపయన్తు వా (నః) అస్మాన్.॥౮౯॥

అన్వయః:- హే మనుష్యా యథాయం యథా నో౾స్మాన్ బ్రహ్మణస్పతిః ప్రైతు సూనృతాదేవీ ప్రైతు నర్యం పఙ్క్తిరాధసం యజ్ఞం వీరం దేవా౾చ్ఛ నయన్తు తథా౾స్మాన్ ప్రాప్నుత.॥౮౯॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే విదుషః సత్యాం వాచం సర్వోపకారాన్ వీరాంశ్చ ప్రాప్నుయుస్తే సమ్యక్ సుఖోన్నతిం కుర్యుః.॥౮౯॥

పదార్థము :- ఓ మానవులారా! ఏ కెటుల (నః) మాకు (బ్రహ్మణః, పతిః) ధనము మరియు వేదముల రక్షకుడు, అధిష్ఠాత యగు విద్వాంసుడు (ప్ర, ఏతు) ప్రాప్తించునో (సూనృతా) సత్యలక్షణములతో ప్రజ్వలితమగు (దేవీ) శుభగుణములతో ప్రకాశవంతమగు వాణి (ప్ర, ఏతు) లభించునో (నర్యన్) మానవులందుత్తముడు (పంక్తి, రాధసమ్) సమూహమును సమకూర్చువాడు (యజ్ఞమ్) సంగతము, ధర్మయుక్త వ్యవహారకర్త (వీరమ్) శూరవీరుని (దేవాః) విద్వాంసులు (అచ్ఛ, నయన్తు) ఉత్తమముగా పొందుచున్నారో, అటులనే మీరు మాకు ప్రాప్తించుడు. ॥౮౯॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. విద్వాంసులను, సత్యవాణిని, సర్వోపకారులగు వీరుల నెవరు ప్రాప్తింపజేసెదరో, వారు చక్కని సుఖముల నున్నతపరచగలరు.॥౮౯॥

89. May the master of wealth and vedic lore come nigh unto us, may we cultivate truthful speech. May the learned associate with an exalted and brave person, the lover of humanity and follower of the path of rectitude.

౧౭౮౯. చన్ద్రమా ఇత్యస్య త్రిత ఋషిః, ఇన్ద్రో దేవతా, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౮౯. చన్ద్రమా౾అప్స్వన్తరా సుపర్ణో ధావతే దివి। రయిం పిశఙ్గం

బహులం పురుస్పృహꣳ హరిరేతి కనిక్రదత్ ॥౯౦॥

ప.వి:- చన్ద్రమాః, అప్స్విత్యప్ + సు, అన్తః, ఆ, సుపర్ణః౾ఇతి సు + పర్ణః, ధావతే, దివి,

రయిమ్, పిశఙ్గమ్, బహులమ్, పురుస్పృహమితి పురు + స్పృహమ్, హరిః, ఏతి, కనిక్రదత్.॥౯౦॥

పదార్థః :- (చన్ద్రమాః) శైత్యకరః (అప్సు) వ్యాప్తేఽన్తరిక్షే (అన్తః) మధ్యే (ఆ) (సుపర్ణః) శోభనాని పర్ణాని పతనాని యస్య సః (ధావతే) సద్యో గచ్ఛతి (దివి) సూర్యప్రకాశే (రయిమ్) శ్రియమ్ (పిశఙ్గమ్) సువర్ణాదివద్వర్ణయుతమ్ (బహులమ్) పుష్కలమ్ (పురుస్పృహమ్) బహుభిః స్పృహణీయమ్ (హరిః) అశ్వ ఇవ (ఏతి) గచ్ఛతి (కనిక్రదత్) భృశం శబ్దయన్.॥౯౦॥

అన్వయః :- హే మనుష్యా యూయం యథా సుపర్ణ శ్చన్ద్రమా కనిక్రదద్ధరి రివ దివ్యప్స్వన్తరా ధావతే పురుస్పృహం బహులం పిశఙ్గం రయిం చైతి తథా పురుషార్థినః సన్తో వేగేన శ్రియం ప్రాప్నుత.॥౯౦॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా యథా సూర్యేణ ప్రకాశితా శ్చన్ద్ర లోకా అన్తరిక్షే గచ్ఛన్త్యాగచ్ఛన్తి యథోత్తమోఽశ్వ ఉచ్చైః శబ్దయన్ సద్యో ధావతి తథా భూతా సన్తో యూయ మతీవోత్తమా మతులాం శ్రియం ప్రాప్య సర్వాన్ సుఖయత.॥౯౦॥

పదార్థము :- ఓ మానవులారా! (సుపర్ణః) సుందరనడకగల (చన్ద్రమాః) శీతలకారుడగు చంద్రుడు (కనిక్రదత్) శీఘ్రముగా శబ్దమొనర్చుచు, సకిలించుచున్న (హరిః) అశ్వమువలె (దివి) సూర్యప్రకాశమునందు (అప్సు) అంతరిక్షము (అన్తః) మధ్య (ఆ, ధావతే) అతిశీఘ్రముగ సుందరముగ ఎట్లు నడచుచున్నదో మరియు (పురుస్పృహమ్) అనేకులచే కాంక్షించదగినది (బహులమ్) అధికముగ (పిశఙ్గమ్) సువర్ణము మున్నగువానివంటి వర్ణములతో గూడిన (రయిమ్) శోభావంతమగు కాంతిని (ఏతి) ఎట్లు పొందుచున్నాడో, అటులనే మీరు పురుషార్థపరులై లక్ష్మిని పొందుడు.॥౯౦॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఏ విధముగ సూర్యునిచే ప్రకాశితమగు చంద్రుడు మున్నగు లోకములు అంతరిక్షమున రాకపోకలొనర్చుచుండునో, ఏవిధముగ ఉత్తమాశ్వము గొప్పగా ధ్వనియొనర్చుచు శీఘ్రముగ పరుగిడుచుండునో, అటులనే మీరును అత్యుత్తమము, అపూర్వమునగు శోభను పొంది సర్వమునకు సుఖము గలిగించుడు. ॥౯౦॥

90. The moon with beautiful gaits, like a loud-neighing horse, runs in the atmosphere, receiving light from the sun. Object of many a man's desire, abundantly golden-hued, she acquires beauty, lustre and grandeur.

౧౭౮౭. దేవస్త్వేవ మిత్యస్య మనుర్ఋషిః, విశ్వేదేవా దేవతాః, విరాట్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునారాజధర్మ విషయమాహ. మరల రాజధర్మ విషయము.

౧౭౮౭ దేవన్దేవం వో౽వసే దేవన్దేవమభిష్టయే।

దేవన్దేవꣳహువేమ వాజసాతయే గృణన్తో దేవ్యా ధియా ॥౯౧॥

ప.వి:- దేవన్దేవమితి దేవమ్ + దేవమ్, వః, అవసే, దేవన్దేవమితి దేవమ్ + దేవమ్, అభిష్టయే, దేవన్దేవమితి దేవమ్ + దేవమ్, హువేమ, వాజసాతయ ఇతి వాజ + సాతయే, గృణన్తః, దేవ్యా, ధియా.॥౯౧॥

పదార్థః :- (దేవన్దేవమ్) విద్వాంసం విద్వాంసం దివ్యం దివ్యం పదార్థం వా (వః) యుష్మాకమ్ (అవసే) రక్షణాద్యాయ (దేవన్దేవమ్) (అభిష్టయే) ఇష్టసుఖాయ (దేవన్దేవమ్) (హువేమ) ఆహ్వయామః స్వీకుర్యామ వా (వాజసాతయే) వాజానాం వేగాదీనాం సవ్భాగాయ (గృణన్తః) స్తువన్తః (దేవ్యా) దేదీప్యమానయా (ధియా) ప్రజ్ఞయా కర్మణా వా.॥౯౧॥

అన్వయః :- హే మనుష్యాః! దేవ్యా ధియా గృణన్తో వయం యథా వో౽వసే దేవన్దేవం హువేమ వో౽భిష్టయే దేవన్దేవం హువేమ వో వాజసాతయే చ దేవన్దేవం హువేమ. తథా యూయం మహ్యేవ మస్మభ్యం కురుత. ॥౯౧॥

భావార్థః :- యే రాజపురుషాః సర్వేషాం ప్రాణినాం హితాయ విదుషః సత్కృత్యైతైః సత్యోపదేశాన్ ప్రచార్య సృష్టిపదార్థాన్ విజ్ఞాయ సర్వాభీష్టం సంసాధ్య సగ్రామాన్ జయన్తి తే దివ్యాం కీర్తిం ప్రజ్ఞాఞ్చ లభన్తే.॥౯౧॥

పదార్థము :- మానవులారా! (దేవ్యా) ప్రకాశవంతమగు (ధియా) బుద్ధి లేక కర్మచే (గృణన్తః) స్తుతియొనర్చుచు మే మెట్లు (వః) మీయొక్క (అవసే) రక్షణాదులకొరకు (దేవన్దేవమ్) ప్రతి విద్వాంసులను లేక ఉత్తమోత్తమ పదార్థములను (హువేమ) పిలుతుమో లేక గ్రహించుచున్నామో, మీయొక్క (అభిష్టయే) అభీష్ట సుఖములకొరకు (దేవన్దేవమ్) ప్రతి విద్వాంసుని లేక ఉత్తమమగు ప్రతి పదార్థమును మరియు మీయొక్క (వాజసాతయే) వేగాదులను చక్కగా పొందుటకై (దేవన్దేవమ్) ప్రతి విద్వాంసుని లేక ప్రతి ఉత్తమ పదార్థమును స్వీకరించెదమో, అదేవిధముగా మీరును మాకొరకు ఒనర్చుడు.॥౯౧॥

భావార్థము :- ఏ రాజపురుషులు సకల ప్రాణుల హితముకొరకు విద్వాంసులను సత్కరించి, వారిచే సత్యోపదేశములను ప్రచారమొనర్చుచు, సృష్టి పదార్థములను దెలిసికొని సకలాభీష్టములను సాధించుకొని సంగ్రామములందు విజయము పొందుదురో, వా రుత్తమకీర్తిని, బుద్ధిని ప్రాప్తిజేసికొనుచున్నారు.॥౯౧॥

91. Singing their praises with godlike wisdom, let us invoke each learned person for your protection; each scholar for the acquisition of desired happiness, and each sage for enjoying progress.

౧౭౮౮. దివీత్యస్య మేధ ఋషిః, వైశ్వానరో దేవతా, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పున ర్విద్వాంసః కిం కుర్యు రిత్యాహ. విద్వాంసు లేమి చేయవలెను?

౧౭౮౮ దివి పృష్టోఽఅరోచతాగ్నిర్వైశ్వానరో బృహన్।
క్ష్మయా వృధానఽఓజసా చనోహితో జ్యోతిషా బాధతే తమః॥౯౨॥

ప.వి:- దివి, పృష్టః, అరోచత, అగ్నిః, వైశ్వానరః, బృహన్, క్ష్మయా, వృధానః, ఓజసా, చనోహిత ఇతి చనః + హితః జ్యోతిషా, బాధతే తమః.॥౯౨॥

పదార్థః :-(దివి) ప్రకాశే (పృష్టః) సిక్తః స్థితః (అరోచత) రోచతే ప్రకాశతే (అగ్నిః) సూర్యాఖ్యః (వైశ్వానరః) విశ్వేషాం నరాణాం హితః (బృహన్) మహాన్ (క్ష్మయా) పృథివ్యా సహ. క్ష్మేతి పృథివీ నా...నిఘం. ౧.౧. (వృధానః) వర్ద్ధమానః (ఓజసా) బలేన (చనోహితః) ఓషధిపాకసామర్థ్యేన అన్నాదీనాం హితః (జ్యోతిషా) స్వప్రకాశేన (బాధతే) నివర్త్తయతి (తమః) రాత్ర్యన్ధకారమ్. తమ ఇతి రాత్రి నా..నిఘం. ౧.౭.॥౯౨॥

అన్వయః:- హే విద్వాంసో మనుష్యా! యథా దివి పృష్టో వైశ్వానరో క్ష్మయా వృధాన ఓజసా బృహన్ చనోహితోఽగ్ని ర్జ్యోతిషా తమో బాధతేఽరోచత చ యథా శ్రేష్ఠైర్గుణైరవిద్యాన్ధకారం నివర్త్య యూయమపి ప్రకాశితకీర్త్తయో భవత.॥౯౨॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే విద్వాంసః సూర్యః తమ ఇవ దుష్టాచార మవిద్యాన్ధకారం చ నివర్త్య విద్యాం ప్రకాశయేయు స్తే సూర్య ఇవ సర్వత్ర ప్రకాశిత ప్రశంసా భవేయుః.॥౯౨॥

పదార్థము :- ఓ విద్వాంసులారా! ఎట్లు (దివి) ఆకాశమునందు (పృష్టః) స్థిరము (వైశ్వానరః) సర్వమానవహితకారి (క్ష్మయా) పృథివితో గూడ (వృధానః) పెంపొందిన (ఓజసా) బలముతో (బృహన్) గొప్పదగు (చనోహితః) ఓషధులను పక్వమొనర్చగల సామర్థ్యముతో అన్నాదులను ధరించునదియు (అగ్నిః) సూర్యరూపాగ్ని (జ్యోతిషా) స్వప్రకాశముద్వారా (తమః) రాత్రిరూప అంధకారమును (బాధతే) నివృత్తపరచుచున్నదో మరియు (అరోచత) ప్రకాశించుచున్నదో, అట్టి ఉత్తమ గుణములచే అవిద్యయను అంధకారమును దూరపరచి మీరును ప్రకాశమయ కీర్తివంతులగుడు.॥౯౨॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ విద్వాంసులు సూర్యుడు అంధకారమును రూపుమాపునట్లు దుష్టాచారములను మరియు అవిద్యాంధకారమును దొలగించి విద్యను ప్రకాశపరచెదరో, వారు సూర్యునివలె సర్వత్ర ప్రకాశితులు, ప్రశంసనీయు లగుదురు.॥౯౨॥

92. O learned person, just as the Sun, set in heaven, the benefactor of humanity, increasing in his power on Earth, ripens medicines and grows food, removes darkness of the night with his lustre, and shines forth, so should ye dispell ignorance and gain glory!.

౧౨౮౯. ఇన్ద్రాగ్నీత్యస్య సుహోత్ర ఋషిః, ఇన్ద్రాగ్నీ దేవతే, భురిగనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథోషర్విషయ మాహ. ఉషఃకాల విషయము.

౧౨౮౯ ఇన్ద్రాగ్నీ౨ అపాదియమ్పూర్వాగాత్పద్వతీభ్యః।

హిత్వీ శిరో జిహ్వయా వావదచ్చరత్త్రింశత్పదా న్యక్రమీత్॥౯౩॥

ప.వి:- ఇన్ద్రాగ్నీ ఇతీన్ద్రాగ్నీ, అపాత్, ఇయమ్, పూర్వా, ఆ, అగాత్, పద్వతీభ్యః౨ ఇతి పత్ + వతీభ్యః, హిత్వీ, శిరః, జిహ్వయా, వావదత్, చరత్, త్రింశత్, పదా, ని, అక్రమీత్.॥౯౩॥

పదార్థః :-(ఇన్ద్రాగ్నీ) అధ్యాపకోపదేశకౌ (అపాత్) అవిద్యమానౌ పాదౌ యస్యాః సా (ఇయమ్) (పూర్వా) ప్రథమా (ఆ) (అగాత్) ఆగచ్ఛతి (పద్వతీభ్యః) బహవః పాదా యాసు ప్రజాసు తాభ్యః సుప్తాభ్యః ప్రజాభ్యః (హిత్వీ) హిత్వా త్యక్త్వా (శిరః) ఉత్తమాఙ్గమ్ (జిహ్వయా) వాచా (వావదత్) భృశం వదతి (చరత్) చరతి (త్రింశత్) ఏతత్సఙ్ఖ్యాకాన్ (పదా) ప్రాప్తిసాధకాన్ ముహూర్తాన్ (ని) (అక్రమీత్) క్రమతే.॥౯౩॥

అన్వయః :-హే ఇన్ద్రాగ్నీ! యేం యువమపాద్పద్వతీభ్యః పూర్వా ఆఽగాచ్ఛిరో హిత్వీ ప్రాణినాం జిహ్వయా వావదచ్చరత్త్రింశత్పదాన్యక్రమీత్సోషా యువాభ్యాం విజ్ఞేయా.॥౯౩॥

భావార్థః :-హే మనుష్యా! యా వేగవతీ పాదశిర ఆద్యవయవరహితా ప్రాణి ప్రబోధాత్పూర్వభావనీ జాగరణహేతుః ప్రాణిముఖై ర్భృశం వదతీవ త్రింశన్ముహూర్తానన్తరం ప్రతి ప్రదేశమాక్రమీత్ సోషా యుష్మాభి ర్నిద్రాలస్యే విహాయ సుఖాయ సేవనీయా.॥౯౩॥

పదార్థము :- (ఇన్ద్రాగ్నీ) అధ్యాపకోపదేశకులారా! (ఇయమ్) ఈ (అపాత్) పాదములు లేనిది

(పద్వతీభ్యః) అనేక పాదములుగల ప్రజలకన్న (పూర్వా) పూర్వమే ఉత్పన్నమై (ఆ, అగాత్) వచ్చుచున్నది (శిరః) శిరస్సును (హిత్వీ) వదలివేసి, అనగా శిరములేని ప్రాణుల (జిహ్వయా) వాణులతో (వావదత్) శీఘ్రముగ మాటలాడుచున్నది [అనగా; కుక్కుటము [కోడి] మున్నగువాని కూతలద్వార ఉషఃకాలము ప్రతీతమగుచున్నది. ఇందువల్ల మాటలాడు ధర్మము ఉషఃకాలమునందు ఆరోపణ మొనర్చబడుచున్నది] (చరత్) మరియు ఎట్లు విహరించుచున్నదో (త్రింశత్) ముప్పది (పదా) ప్రాప్తిసాధకములగు ముహూర్తములను (ని, అక్రమీత్) నిరంతరము ఆక్రమించుచున్నదో, అదియే ఉషః [ప్రాతః]కాలము అని మీరు తెలిసికొనవలయును.॥౯3॥

భావార్థము :- మానవులారా! వేగవంతమైనది, పాదములు, శిరస్సు మున్నగు అవయవములు లేనిది, ప్రాణులు మేల్కొనుటకు పూర్వమే జాగృతికి హేతువు, ప్రాణులముఖములతో శీఘ్రముగా పలుకుచున్నట్లు (30) ముహూర్తము (౬౦ ఘడియ) లకు తరవాత ప్రతి స్థానము నేది ఆక్రమించునో అట్టి ఉషను నిద్ర, ఆలస్యములను వదలి (ఆ ప్రాతఃకాలమున) మీ సుఖముకొరకు సేవించవలయును.॥౯3॥

93. O teacher and preacher; this footless Dawn, first comes to those with feet. Being headless, speaking loudly with the tongue of birds, she goes down for twenty four hours!.

౧౭౯౦. దేవాస ఇత్యస్య మనుర్ఋషిః, విశ్వేదేవా దేవతాః, పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

కే మనుష్యా విద్వాంసో భవితుమర్హన్తీత్యాహ. ఎట్టిమానవులు విద్వాంసులు కాగలరు?

౧౭౯౦ దేవాసో హి ష్మా మనవే సమన్యవో విశ్వే సాకꣳ సరాతయః।

తే నో౽అద్య తే అపరన్తుచే తు నో భవన్తు వరివోవిదః॥౯౪॥

ప. వి:- దేవాసః, హి, స్మ, మనవే, సమన్యవ ఇతి స + మన్యవః, విశ్వే, సాకమ్, సరాతయ ఇతి స + రాతయః, తే, నః, అద్య, తే, ఉపరమ్, తుచే, తు, నః, భవన్తు, వరివోవిద ఇతి వరివః + విదః.॥౯౪॥

పదార్థః :- (దేవాసః) విద్వాంసః (హి) (స్మ) ప్రసిద్ధౌ. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. షత్వం చ ఛాన్దసమ్ (మనవే) మనుష్యాయ (సమన్యవః) సమానో మన్యుః క్రోధో యేషాన్తే (విశ్వే) సర్వే (సాకమ్) సహ (సరాతయః) సమానా రాతయో దానాని యేషాన్తే (తే) (నః) అస్మాకమ్ (అద్య) (తే) (అపరమ్) భవిష్యతికాలే (తుచే) పుత్రపౌత్రాద్యాయాఽపత్యాయ.

తుగిత్యపత్య నా...నిఘం.౨.౨. (తు) (నః) అస్మాకమ్ (భవన్తు) (వరివోవిదః) యే వరివః పరిచరణం విదన్తి జానన్తి యద్వా వరివో ధనం వేదయన్తి ప్రాపయన్తి తే.॥౯౪॥

అన్వయః:-హే మనుష్యా! యే సరాతయః సమన్యవో విశ్వే దేవాసః సాకమద్య నో మనవే స్మ వరివోవిదో భవన్తు తే త్వపరం నస్తుచేఽస్మభ్యఞ్చ వరివోవిదో భవన్తు తే హి యుష్మభ్యం వరివోవిదః స్యుః.॥౯౪॥

భావార్థః :- యే మనుష్యాః! పరస్పరేభ్యః సుఖాని దద్యుర్యే సాకం దుష్టానాముపరి క్రోధం కుర్యస్తే పుత్రపౌత్రవన్తో భూత్వా మనుష్యసుఖోన్నతయే సమర్థా విద్వాంసో భవితుమర్హన్తి.॥౯౪॥

పదార్థము :- ఓ మానవులారా! (సరాతయః) సమమైన దానము నొనర్చువారు (సమన్యవః) సమానక్రోధముగలవారు (విశ్వే) సమస్త (దేవాసః) విద్వాంసులు (సాకమ్) కలిసి మెలిసి (అద్య) నేడు (నః) మా (మనవే) మానవులకొరకు (స్మ) ప్రసిద్ధులైన (వరివోవిదః) సత్కారములనెరుగు, లేక ధనమును లభింపజేయువారు (భవన్తు) ఎట్లు అగుదురో (తు) మరియు (తే) వారు (అపరమ్) భవిష్యత్కాలములో (నః) మా (తుచే) పుత్ర పౌత్రాది సంతానములకొరకు మరియు మాకొరకును సత్కారములనెరుగువారు, మరియు ధనప్రాప్తి గలిగించువారగుదురో (తే,హి) అట్టివారే మీకొరకును సత్కారముల నెరుగు లేక ధనప్రాప్తిని గలిగించువా రగుదురుగాక! ॥౯౪॥

భావార్థము :- ఏ మనుష్యులు ఒండొరులకు సుఖముల గలిగించుకొందురో, ఎవరు కలిసిమెలిసి దుష్టులను దూరమొనర్చెదరో, వారే పుత్రపౌత్రాదులు గలవారలై మానవుల సుఖోన్నతికై సమర్థులు, విద్వాంసులుగా దగినవారు.॥౯౪॥

94. May all learned persons, equally charitably disposed, and equally full of righteous indignation, in unison, be the bringers of riches, today and hereafter, for a thoughtful person, for us and our progeny.

౧౭౯౧.అపాధమదిత్యస్య నృమేధ ఋషిః, ఇన్ద్రో దేవతా, భురిక్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథ కే జనా దుఃఖనివారణసమర్థాః సన్తీత్యాహ.

ఏ మానవులు దుఃఖనివారణ సమర్థులగుదురు?

౧౭౯౧ అపాధమదభిశస్తీరశస్తిహాథేన్ద్రో ద్యుమ్న్యాభవత్।

దేవాస్తఽ ఇన్ద్ర సఖ్యాయ యేమిరే బృహద్భానో మరుద్గణ ॥౯౫॥

ప.వి:- అప, అధమత్, అభిశస్తీరిత్యభి + శస్తీః, అశస్తిహేత్యశస్తి + హా, అథ, ఇన్ద్రః, ద్యుమ్నీ, ఆ, అభవత్, దేవాః, తే, ఇన్ద్ర, సఖ్యాయ, యేమిరే, బృహద్భానో ఇతి బృహత్ + భానో, మరుద్గణేతి మరుత్ + గణ.।౯౫॥

పదార్థః:- (అప) దూరీకరణే (అధమత్) ధమంతి (అభిశస్తీః) అభితో హింసాః (అశస్తిహా) అప్రశస్తానాం దుష్టానాం హన్తా (అథ) (ఇన్ద్రః) పరమైశ్వర్యవాన్ సభాపతీ రాజా (ద్యుమ్నీ) బహు ప్రశంసాధనయుక్తః (ఆ) (అభవత్) భవతు (దేవాః) విద్వాంసః (తే) తవ (ఇన్ద్ర) పరమైశ్వర్యప్రద సభాపతే! రాజన్! (సఖ్యాయ) మిత్రత్వాయ (యేమిరే) సంయమం కుర్వన్తి (బృహద్భానో) బృహన్తో భానవః కిరణా ఇవ కీర్తయో యస్య తత్సమ్బుద్ధౌ (మరుద్గణ) మరుతాం మనుష్యాణాం వాయూనాం వా గణః సమూహో యస్య తత్సమ్బుద్ధౌ.।౯౫॥

అన్వయః:- యే బృహద్భానో మరుద్గణ ఇన్ద్ర! దేవా స్తే సఖ్యాయ యేమిరేఽథద్యుమ్నీన్ద్రో భవానభిశస్తీ రపాఽఽధమద శస్తిహాఽభవద్భవతు.।౯౫॥

భావార్థః:- యే మనుష్యా! ధార్మికాణాం న్యాయాధీశానాం ధనాఢ్యానాం వా మిత్రతాం కుర్వన్తి తే యశస్వినో భూత్వా సర్వేషాం దుఃఖనివారణాయ సూర్యవద్భవన్తి.।౯౫॥

పదార్థము :- (బృహద్భానో) మహాకిరణములవలె ప్రకాశమయకీర్తిగల (మరుద్గణ) మానవుల లేక పవనముల సమూహముతో కార్యసాధకుడవు (ఇన్ద్ర) పరమైశ్వర్యములను ప్రసాదించు నో సభాపతి రాజా! (దేవాః) విద్వాంసులు (తే) నీయొక్క (సఖ్యాయ) మైత్రికొరకు (యేమిరే) సంయమముగాను (అథ) మరియు (ద్యుమ్నీ) అనేక ప్రశంసనీయ ధనశాలివి (ఇన్ద్రః) పరమైశ్వర్యవంతుడవగు నీవు (అభిశస్తీః) అందరినుండి హింసలను (అప, ఆ, అధమత్) దూరమువరకు బెదిరించి పారద్రోలుచున్నావు (అశస్తిహా) దుష్ట నాశకుడవు (అభవత్) అగుము.।౯౫॥

భావార్థము :- ఏ మనుష్యులు ధార్మిక న్యాయాధీశుల లేక ధనాఢ్యుల మిత్రత్వమొనర్చెదరో వారే యశోవంతులై సమస్త దుఃఖముల దొలగించుటయందు సూర్యునివంటి వా రగుచున్నారు.।౯౫॥

95.O King refulgent with fame, lord of the hosts of men, the learned strive to win thy love. O supreme King, suppressor of violence from all sides, chastiser of the ignoble, be thou the master of riches!.

౧౭౯౬. ప్ర వ ఇత్యస్య నృమేధ ఋషిః, ఇన్ద్రో దేవతా, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పున ర్మనుష్యైః కిం కర్తవ్య మిత్యాహ. మానవు లేమి యొనర్చవలెను?

౧౭౬౨ ప్ర వ॒ఽఇన్ద్రా॑య బృహ॒తే మరు॑తో॒ బ్రహ్మా॑ర్చత।

వృ॒త్రగ్ం హ॑నతి వృత్ర॒హా శ॒తక్ర॑తు॒ర్వజ్రే॑ణ శ॒తప॑ర్వణా॥౯౬॥

ప.వి:- ప్ర, వః, ఇన్ద్రాయ, బృహతే, మరుతః, బ్రహ్మ, అర్చత, వృత్రమ్, హనతి, వృత్రహేతి వృత్ర+హా, శతక్రతురితి శత+క్రతుః, వజ్రేణ, శతపర్వణేతి శత+పర్వణా.॥౯౬॥

పదార్థః:-(ప్ర) (వః) యుష్మభ్యమ్ (ఇన్ద్రాయ) పరమైశ్వర్యాయ (బృహతే) (మరుతః) మనుష్యాః (బ్రహ్మ) ధనమన్నం వా (అర్చత) సత్కురుత (వృత్రమ్) మేఘమ్ (హనతి) హన్తి. అత్ర బహులం ఛన్దసీతి శపో లుక్ న (వృత్రహా) యో వృత్రం హన్తి (శతక్రతుః) శతమసఙ్ఖ్యాతాః క్రతవః ప్రజ్ఞాః కర్మాణి వా యస్య సః (వజ్రేణ) శస్త్రాస్త్రవిశేషేణ (శతపర్వణా) శతస్యాసఙ్ఖ్యాతస్య జీవజాతస్య పర్వ పాలనం యస్మాత్తేన.॥౯౬॥

అన్వయః:- హే మరుతో మనుష్యా ! యః శతక్రతుః సేనాపతిః శతపర్వణా వజ్రేణ వృత్రహా సూర్యో వృత్ర మివ బృహత ఇన్ద్రాయ శత్రూన్ హనతి వో బ్రహ్మ ప్రాపయతి తం యూయం ప్రార్చత.॥౯౬॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా ! యే సూర్యో మేఘమివ శత్రూన్ హత్వా యుష్మదర్థ మైశ్వర్య మున్నయన్తి తేషాం సత్కారం యూయం కురుత సదా కృతజ్ఞా భూత్వా కృతఘ్నతాం త్యక్త్వా ప్రాజ్ఞాః సన్తో మహదైశ్వర్యం ప్రాప్నుత.॥౯౬॥

పదార్థము :- (మరుతః) ఓ మానవులారా! (శతక్రతుః) అసంఖ్యాక విధములగు బుద్ధి లేక కర్మలుగల సేనాధీశుడగు (శతపర్వణా) ఎవనిచే అసంఖ్యాక జీవుల పాలనమొనర్చబడునో, అట్టి (వజ్రేణ) శస్త్రాస్త్రములచే (వృత్రహా) మేఘహంతకుడగు సూర్యుడు (వృత్రమ్) మేఘమునకు వలె (బృహతే) గొప్ప (ఇన్ద్రాయ) ఐశ్వర్యముకొరకు శత్రువులను (హనతి) సంహరించుచున్నాడో మరియు (వః) మీకొరకు (బ్రహ్మ) ధనము లేక అన్నమును ప్రాప్తింపజేయునో ఆతనిని మీరు (ప్ర, అర్చత) సత్కరించుడు. ॥౯౬॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. మానవులారా! సూర్యుడు మేఘములనువలె ఎవడు శత్రువులను నాశమొనర్చి మీకొరకు ఐశ్వర్యముల పెంపొందించునో, వానిని మీరు సత్కరించుడు. కృతఘ్నతను వదలి సదా కృతజ్ఞులై, ప్రాజ్ఞులై మహదైశ్వర్యములను పొందుడు.॥౯౬॥

96.O men, the Commander of the army with manifold acts, affording protection to the millions, with warlike weapons, like sun the slayer of clouds, slays the foes for mighty prestige, and secures wealth and food for ye, so should ye show him respect!.

౧౭౯౩. అస్యేత్యస్య మేధాతిథి ఋషిః, మహేన్ద్రో దేవతా, స్వరాట్ సతో బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథ మనుష్యైః పరమాత్మా స్తోతవ్య ఇత్యుపదిశ్యతే. మానవులు పరమాత్మను స్తుతించవలెను.

౧౭౯౩ అస్యేదిన్ద్రో వావృధే వృష్ణ్య౯శవో మదే సుతస్య విష్ణవి।
అద్యా తమస్య మహిమానమాయవోఽను ష్టువన్తి పూర్వథా
ఇమా ఉ త్వా। యస్యాయమయ౯సహస్రమ్। ఊర్ధ్వఽఊ షు ణః॥౯౭॥

ప.వి:- అస్య, ఇత్, ఇన్ద్రః, వావృధే, వవృధఽ ఇతి వవృధే, వృష్ణ్యమ్, శవః, మదే, సుతస్య, విష్ణవి, అద్య, తమ్, అస్య, మహిమానమ్, ఆయవః, అను, స్తువన్తి, పూర్వథేతి పూర్వ+థా.॥౯౭॥

పదార్థః:- (అస్య) సంసారస్య (ఇత్) ఏవ (ఇన్ద్రః) పరమైశ్వర్యయుక్తో రాజా (వావృధే) వర్ధయతి (వృష్ణ్యమ్) వృషా సమర్థ స్తస్యేమమ్ (శవః) బలముదకం వా. శవ ఇతి ఉదక నా... నిఘం. ౧.౧౨. (మదే) ఆనన్దాయ (సుతస్య) ఉత్పన్నస్య (విష్ణవి) వ్యాపకే పరమేశ్వరే. అత్ర వాచ్ఛన్దసీతి ఘి సంజ్ఞాకార్యాభావే గుణాదేశేఽవాదేశః. (అద్య) అత్ర నిపాతస్య చేతి దీర్ఘః (తమ్) (అస్య) పరమాత్మనః (మహిమానమ్) మహత్వమ్ (ఆయవః) యే స్వకర్మఫలాని యాన్తి తే మనుష్యాః. ఆయవ ఇతి మనుష్య నా...నిఘం. ౨.౩ (అను) (స్తువన్తి) ప్రశంసన్తి (పూర్వథా) పూర్వే ఇవ.॥౯౭॥

అన్వయః:- హే మనుష్యా! య ఇన్ద్రో జీవో విష్ణవి సుతస్యాఽస్య మదే వృష్ణ్యం శవోఽద్య వావృధేఽస్య పరమాత్మన ఇన్మహిమానం పూర్వథా యమాయవోనుష్టువన్తి తం యూయమపి స్తువత.॥౯౭॥

భావార్థః:- హే మనుష్యా! యది యూయం సర్వత్ర వ్యాపకస్య సర్వజగదుత్పాదకస్యాఖిలాధారకస్య పరమైశ్వర్య ప్రాపకస్యాజ్ఞాం మహిమానం చ విజ్ఞాయ సర్వస్య సంసారస్యోపకారం కురుత. తర్హి యూయమ్ సతత మానన్దం ప్రాప్నుతేతి.॥౯౭॥

పదార్థము :- ఓ మానవులారా! (ఇన్ద్రః) పరమైశ్వర్యవంతుడగురాజు (విష్ణవి) సర్వవ్యాపకుడగు పరమాత్మయందు (సుతస్య) ఉత్పన్నమైనట్టి (అస్య) జగముయొక్క (మదే) ఆనందముకొఱకు (వృష్ణ్యమ్) పరాక్రమము (శవః) బలము మరియు జలములను (అద్య) ఈ వర్తమాన సమయమందు (వావృధే) ఎట్లు

పెంపొందించుచున్నాడో (అస్య) ఈ పరమాత్మయొక్క (ఇత్ మహిమానమ్) మహిమలను (పూర్వథా) పూర్వజులవలె (ఆయవః) తమ కర్మఫలములను పొందునట్టి మానవులు (అను, స్తువన్తి) అనుకూలముగా ఎట్లు స్తుతియొనర్చు చున్నారో అట్లే (తమ్) వారిని కూడ మీరు స్తుతియొనర్చుడు. ॥౯౨॥

భావార్థము :- ఓ మానవులారా! మీరు ఏ సర్వవ్యాపకుడు, సమస్త జగత్తునుత్పన్నపరచినవాడు, సర్వాధారుడు, ఉత్తమ ఐశ్వర్యపాలకుడు, ప్రాపకుడునగు నా పరమేశ్వరుని ఆజ్ఞ మరియు మహిమలను దెలిసికొని సమస్త జగత్తున కుపకారమొనర్చినచో మీరు నిరంతరము ఆనందమును పొందుదురు. ॥౯౨॥

O men, the mighty king, always enhances his power and valour, and arranges for the supply of water, for the happiness of the world created by God. Human beings anxious for the fruit of their actions sing the glory of God like their forefathers. Praise ye alos Him!.

అత్రాగ్నిప్రాణోదానాఽహర్నిశసూర్యాగ్ని రాజైశ్వర్యోత్తమయాన విద్వచ్ఛ్రీవైశ్వానరేన్ద్ర ప్రజ్ఞావరుణాఽశ్వ్యన్న సూర్యరాజ ప్రజాపరీక్షకేన్ద్రవాయ్వాదిగుణవర్ణనాదేత దధ్యాయోక్తార్థస్య పూర్వాధ్యాయేన సహ సఙ్గతిర్వేద్యా॥

ఈ యధ్యాయమునందు అగ్ని, ప్రాణము, ఉదానము, పగలు, రాత్రి, సూర్యుడు, విద్యుత్తు, రాజు, ఐశ్వర్యము, ఉత్తమ యానము, విద్వాంసుడు, లక్ష్మి, వైశ్వానరుడు, ఈశ్వరుడు, ఇంద్రుడు, బుద్ధి, వరుణుడు అశ్వినులు, అన్నము, చంద్రుడు, రాజు, ప్రజలు, పరీక్షకుడు, ఇంద్రవాయువులు మున్నగు పదార్థముల గుణముల వర్ణనమున్నది. ఇందుచే ఈ యధ్యాయమున చెప్పబడిన అర్థమునకు పూర్వాధ్యాయమందు చెప్పియున్న అర్థముతో సంబంధముగలదని యెరుగవలయును.

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యాణాం శ్రీయుత పరమవిదుషాం విరజానన్ద సరస్వతీస్వామినాం శిష్యేణ శ్రీ పరమహంస పరివ్రాజకాచార్యేణ శ్రీమద్దయానన్ద సరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సమన్వితే సుప్రమాణయుక్తే యజుర్వేదభాష్యే త్రయస్త్రింశోఽధ్యాయః సమాప్తి మగమత్.

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్య భాషావిభూషిత
యజుర్వేదభాష్యమునందలి ముప్పదిమూడవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండ
లాంతర్గత పిచిపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు,
శిష్యుడుమనగు 'చతుర్వేద భాష్యానువాద భాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ
పీఠాధిపతులునైన 'పం. లోకమలహరి సిద్ధాంతాచార్యుల'చే నొనర్చబడిన ఆంధ్రానువాదము;
పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల
గ్రామవాస్తవ్యులు స్వ. శివసీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వ
వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు
లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య
'వంట్టి కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన
ముప్పది మూడవఅధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

34వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	మనస్సును వశపరచుకొను విషయము	౧-౬,౮,౯
2.	ఎవరు శత్రువులను జయించగలరు?	౭
3.	విదుషీమణులైన కుమారీరత్నము లేమి చేయవలయును?	౧౦,౧౧,౪౦
4.	మానవులీశ్వరాజ్ఞను పాలించవలయును.	౧౨,౧౩,౪౧,౪౭
5.	విద్వాంసులేమి చేయవలయును?	౧౪,౧౬,౨౭-౨౯,౩౪,౪౮,౫౬
6.	ఎవడు రాజ్యాధికారమునందు నియమించయోగ్యుడు?	౧౫
7.	ఎవరు పితరులు?	౧౭
8.	ఆప్తుని లక్షణము	౧౮
9.	సభాధ్యక్షుడైన రాజు ఏమి చేయవలయును?	౧౯-౨౩,౪౬
10.	సూర్యుడేమి చేయుచున్నాడు?	౨౪-౨౬
11.	సభాసేనాపతులేమి చేయవలయును?	౩౦
12.	విద్యుత్తువలన ఏమి సాధించవలయును?	౩౧
13.	రాత్రివర్ణన	౩౨
14.	ఉషఃకాలవర్ణన	౩౩
15.	మానవులు ఐశ్వర్యము(ధనము)ను సంపాదించవలయును.	౩౫,౩౭-౫౦
16.	ఈశ్వరప్రార్థన	౩౬,౪౩-౪౫,౫౭,౫౮
17.	ఎవరు జగత్తుకు మేలు కలుగజేయుదురు?	౪౭
18.	ఎవరు ఋషు లగుచున్నారు?	౪౯
19.	బ్రహ్మచర్యప్రశంసావిషయం	౫౧,౫౨
20.	సర్వరక్షకులెవరు?	౫౪
21.	వాక్కు విషయం.	౫౪
22.	శరీరేంద్రియముల విషయం	౫౫

అథ చతుస్త్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే అష్టపఞ్చాశన్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ। యద్భద్రం తన్నఽఆ సువ ॥య.30.3॥

౧౭౬౪. యజ్జాగ్రత ఇత్యస్య శివసంకల్ప ఋషిః, మనో దేవతా, విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ మనసో వశీకరణవిషయమాహ.

ఈ మంత్రమందిపుడు మనస్సును వశపరచుకొను విషయము వివరించబడును.

౧౭౬౪ యజ్జాగ్రతో దూరముదైతి దైవం తదు సుప్తస్య తథైవైతి ।

దూరఙ్గమం జ్యోతిషాం జ్యోతిరేకన్తన్మే మనః శివసఙ్కల్పమస్తు॥౧॥

ప.వి:- యత్, జాగ్రతః, దూరమ్, ఉదైతీత్యుత్ + ఐతి, దైవమ్, తత్, ఉఽ ఇత్యూఽ, సుప్తస్య, తథా, ఏవ, ఏతి, దూరఙ్గమమితి దూరమ్ + గమమ్, జ్యోతిషామ్, జ్యోతిః, ఏకమ్, తత్, మే, మనః, శివసఙ్కల్పమితి శివ + సఙ్కల్పమ్ అస్తు. ॥౧॥

పదార్థః :-(యత్)(జాగ్రతః) (దూరమ్) (ఉదైతి) ఉద్గచ్ఛతి (దైవమ్) దేవ ఆత్మని భవం దేవస్య జీవాత్మనః సాధనమితి వా (తత్) యత్. వ్యత్యయః (ఉ) (సుప్తస్య) శయానస్య (తథా) తేనైవ ప్రకారేణ (ఏవ) (ఏతి) అన్తర్గచ్ఛతి (దూరఙ్గమమ్) యద్దూరం గచ్ఛతి గమయతి వాఽనేకపదార్థాన్ గృహ్ణాతి తత్ (జ్యోతిషామ్) శబ్దాదివిషయ ప్రకాశకానామిన్ద్రియాణామ్ (జ్యోతిః) ప్రకాశకం ప్రవర్తకమాత్మా మనసా సంయుజ్యతే మన ఇన్ద్రియేణేన్ద్రియమర్థేనేతి మహర్షివాత్స్యాయనోక్తేః (ఏకమ్) అసహాయమ్ (తత్) (మే) మమ (మనః) సంకల్పవికల్పాత్మకమ్ (శివసంకల్పమ్) శివః కల్యాణకారీ ధర్మవిషయః సంకల్ప ఇచ్ఛా యస్య తత్ (అస్తు) భవతు.॥౧॥

అన్వయః :- హే జగదీశ్వర విద్వన్ వా! భవదనుగ్రహేణ యద్ దైవం దూరఙ్గమం జ్యోతిషాం జ్యోతిరేకం జాగ్రతో దూరముదైతి. తదు సుప్తస్య తథైవాన్తరేతి, తన్మే మనః శివసంకల్పమస్తు.॥౧॥

భావార్థః :- యే మనుష్యాః పరమేశ్వరాజ్ఞాసేవనం విద్వత్సంగం కృత్వా అనేకవిధసామర్థ్య యుక్తం మనః శుద్ధం సమ్పాదయన్తి, యజ్జాగృతావస్థాయాం విస్తృతవ్యవహారం తత్సుషుప్తౌ శాన్తం భవతి యద్వేగవతాం వేగవత్తరం, జ్ఞానస్య సాధకత్వాదిన్ద్రియాణామపి ప్రవర్తకం నిగృహ్ణన్తి తేఽశుభవ్యవహారం విహాయ శుభాచరణే ప్రేరయితుం శక్నువన్తి. ॥౧॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! రాజా! నీ కృపచే (యత్) ఏది (దైవమ్) ఆత్మయందున్న లేక జీవాత్మకు సాధనమగు (దూరఙ్గమమ్) అతిదూరము పయనించు మానవులను దూరమువరకు గొనిపోవునది లేక అనేక పదార్థములను గ్రహణమొనర్చునది (జ్యోతిషామ్) శబ్దాది ఇంద్రియములు ప్రకాశపరచునది శ్రోత్రాది ఇంద్రియములను (జ్యోతిః) ప్రవృత్తపరచునది (ఏకమ్) ఒంటరిది (జాగ్రతః) జాగ్రదావస్థయందు (దూరమ్) బహుదూరముదగువరకు (ఉత్, ఏతి) పరుగెత్తునది (ఉ) మరియు (తత్) ఎయ్యది (సుప్తస్య) నిదురించుచున్నవాని (తథా, ఏవ) అదేవిధముగా (ఏతి) లోపలి అంతఃకరణములోనికి చేరునదియైన (తత్) ఆ (మే) నాయొక్క (మనః) సంకల్ప వికల్పాత్మకమైన మనస్సు (శివసంకల్పమ్) కల్యాణప్రదమైన ధర్మవిషయక ఆకాంక్షలు గలది (అస్తు) అగుగాక! ॥౧॥

భావార్థము :- ఏ మనుష్యులు పరమేశ్వరాజ్ఞలను సేవించుచు, విద్వాంసుల సాంగత్య మొనర్చుచు అనేక విధములగు సామర్థ్యములతో గూడిన మనస్సును శుద్ధపరచుకొందురో, ఎయ్యది జాగ్రదావస్థయందు విస్తృత వ్యవహారములు గల యా మనస్సే సుషుప్త్యవస్థయందు శాంతినిపొందుచున్నదో, ఎయ్యది వేగవంతమగు పదార్థములందు, అతి వేగముగలదియు, జ్ఞానమునకు సాధనమునగుటచే ఇన్ద్రియముల ప్రవర్తకము నగునదియగు మనస్సును ఎవరు వశమొనర్చుకొందురో, వారే అశుభవ్యవహారములను త్యజించి, శుభవ్యవహారములందు దానిని ప్రవృత్తమొనర్పగలుగుదురు. ॥౧॥

1. That which, divine, mounts far when man is waking, that which returns to him when he is sleeping.

The lights' one light that goeth to a distance, may that, my mind, be moved by auspicious resolve.

౧౭౯౫ యేన కర్మాణీత్యస్య శివసంకల్ప ఋషిః, మనో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౯౫ యేన కర్మాణ్యపసో మనీషిణో యజ్ఞే కృణ్వన్తి విదథేషు ధీరాః।
యదపూర్వం యక్షమన్తః ప్రజానాం తన్మే మనః శివసఙ్కల్పమస్తు ॥౨॥

ప.వి:- యేన, కర్మాణి, అపసః, మనీషిణః, యజ్ఞే, కృణ్వన్తి, విదథేషు, ధీరాః, యత్,

అపూర్వమ్, యక్షమ్, అన్తరిత్యన్తః, ప్రజానామితి ప్ర + జానామ్, తత్, మే, మనః, శివసంకల్పమితి శివ + సంకల్పమ్ అస్తు.॥2॥

పదార్థః :- (యేన) మనసా (కర్మాణి) కర్తుమీప్సితతమాని క్రియమాణాని (అపసః) అపః కర్మ తద్వన్తః సదా కర్మనిష్ఠాః (మనీషిణః) మనస ఈషిణో దమనకర్తారః (యజ్ఞే) అగ్నిహోత్రాదౌ ధర్మేణ సఙ్గతవ్యవహారే యోగాభ్యాసే వా (కృణ్వన్తి) కుర్వన్తి (విదథేషు) విజ్ఞానయుద్ధాదివ్యవహారేషు (ధీరాః) ధ్యానవన్తో మేధావినః. ధీర ఇతి మేధావినా.. నిఘం. 3. 15. (యత్) (అపూర్వమ్) అనుత్తమగుణకర్మస్వభావమ్ (యక్షమ్) పూజనీయం సంగతం వా.. అత్రౌణాదికః సన్ ప్రత్యయః. (అన్తః) మధ్యే (ప్రజానామ్) ప్రాణిమాత్రాణామ్ (తత్) (మే) మమ (మనః) మననవిచారాత్మకమ్ (శివసఙ్కల్పమ్) ధర్మేష్టమ్ (అస్తు).॥2॥

అన్వయః:-హే పరమేశ్వర వా విద్వన్భవత్సఙ్గేన యేనాపసో మనీషిణో ధీరా యజ్ఞే విదథేషు చ కర్మాణి కృణ్వన్తి, యదపూర్వం ప్రజానామన్తర్యక్షం వర్తతే తన్మే మనః శివసఙ్కల్పమస్తు.॥2॥

భావార్థః:-మనుష్యైః పరమేశ్వరస్యోపాసనేన సువిచారవిద్యాసత్సఙ్గైరన్తః కరణమధర్మాచారాన్నివర్త్యధర్మాచారే ప్రవర్తనీయమ్.॥2॥

పదార్థము :- ఓ పరమేశ్వరా లేదా విద్వాంసుడా! ఎప్పుడైతే నీ సాంగత్యముచే (యేన) ఏ (అపసః) సదా ధర్మయుక్త కర్మనిష్ఠులు (మనీషిణః) మనస్సును అణచియుంచువారు (ధీరాః) ధ్యానమొనర్చునట్టి బుద్ధిశాలురు (యజ్ఞే) అగ్నిహోత్రాదులు, ధర్మసంయుక్త వ్యవహారములు, యోగయజ్ఞములందు, (విదథేషు) విజ్ఞాన సంబంధ యుద్ధము మున్నగు వ్యవహారములందు (కర్మాణి) అత్యంత ఇష్టకర్మలను (కృణ్వన్తి) చేయుచుందురో (యత్) ఏది (అపూర్వమ్) సర్వోత్తమ గుణకర్మస్వభావము గలది (ప్రజానామ్) ప్రాణిమాత్రుల (అన్తః) హృదయములందు (యక్షమ్) పూజనీయము, కలిసి ఏకీభూతమగుచున్నదో (తత్) అట్టి (మే) నాయొక్క (మనః) మననము మరియు ఆలోచనము నొనర్చు మనస్సు (శివసంకల్పమ్) శుభసంకల్పము గలది (అస్తు) అగుగాక!॥2॥

భావార్థము :- మానవులు పరమేశ్వరుని ఉపాసన, పవిత్రాలోచనలు, విద్య మరియు సత్సంగములచే తమ అంతఃకరణములను అధర్మాచరణమునుండి నివృత్తమొనర్చి, ధర్మాచరణములందు ప్రవృత్తమొనర్చదగును. ॥2॥

2. Whereby the virtuous, thoughtful and wise persons, in religious performances, learned assemblies and battles, perform their duties. The peerless spirit stored in living creatures, may that, my mind be moved by auspicious resolve.

౧౭౩౬.యత్ ప్రజ్ఞానమిత్యస్య శివసఙ్కల్ప ఋషిః, మనో దేవతా, స్వరాట్ త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౩౬ యత్ప్రజ్ఞానముత చేతో ధృతిశ్చ యజ్జ్యోతిరన్తరమృతం ప్రజాసు ।

యస్మాన్నఽఋతే కిఞ్చన కర్మ క్రియతే తన్మే మనః శివసంకల్పమస్తు ॥3॥

ప.వి:- యత్, ప్రజ్ఞానమితి ప్ర + జ్ఞానమ్, ఉత, చేతః, ధృతిః, చ, యత్, జ్యోతిః, అన్తః, అమృతమ్, ప్రజాస్వితి ప్ర + జాసు, యస్మాత్, న, ఋతే, కిమ్, చన, కర్మ, క్రియతే, తత్, మే, మనః, శివసంకల్పమితి శివ + సఙ్కల్పమ్, అస్తు. ॥3॥

పదార్థః :- (యత్) (ప్రజ్ఞానమ్) ప్రజానాతి యేన తద్బుద్ధిస్వరూపమ్ (ఉత) అపి (చేతః) చేతతి స్మరతి యేన తత్ (ధృతిః) ధైర్యరూపమ్ (చ) చకారాల్లజ్జాదీన్యపి కర్మాణి యేన క్రియన్తే (యత్) (జ్యోతిః) ద్యోతమానమ్ (అన్తః) అభ్యన్తరే (అమృతమ్) నాశరహితమ్ (ప్రజాసు) జనేషు (యస్మాత్) (మనసః) (నః) (ఋతే) వినా (కిమ్) (చన) కిఞ్చిదపి (కర్మ) (క్రియతే) (తత్) (మే) జీవాత్మనో మమ (మనః) సర్వకర్మసాధనమ్ (శివసంకల్పమ్) శివే కల్యాణకరే పరమాత్మని కల్ప ఇచ్ఛాఽస్య తత్ (అస్తు) భవతు ॥3॥

అన్వయః:-హే జగదీశ్వర పరమయోగిన్ విద్వన్వా! భవజ్జ్ఞాపనేన యత్ప్రజ్ఞానం చతే ఉత చేతః ధృతి ర్యచ్చ ప్రజాస్వన్తరమృతం జ్యోతిర్యస్మాదృతే కిఞ్చన కర్మ న క్రియతే తన్మే మనః శివసంకల్పమస్తు.॥3॥

భావార్థః :- హే మనుష్యాః! యదన్తఃకరణబుద్ధిచిత్తమనోఽహఙ్కారవృత్తిత్వాచ్చతుర్విధ మన్తః ప్రకాశం ప్రజానాం సర్వకర్మసాధకం నాశరహితం మనోఽస్తి తన్న్యాయే సత్యాచరణే చ ప్రవర్త్య పక్షపాతాఽన్యాయాఽధర్మాచరణాదన్యాయం నివర్తయత. ॥3॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! పరమయోగివగు విద్వాంసుడా! నీవు హెచ్చరించుటచే (యత్) ఎయ్యది (ప్రజ్ఞానమ్) విశేషజ్ఞానము నుత్పన్నపరచు బుద్ధిరూపము (ఉత) మరియును (చేతః) స్మృతిసాధనమగు (ధృతి) ధైర్యస్వరూపమో (యత్,చ) మరియు నెయ్యది లజ్జ మున్నగు కర్మలకు హేతువో (ప్రజాసు) మానవుల (అన్తః) అంతఃకరణమందు ఆత్మకు తోడైయుండుటచే (అమృతమ్) నాశరహితము (జ్యోతిః) ప్రకాశకరూపము (యస్మాత్) ఏది (ఋతే, కిమ్,చన) లేకుండా ఎట్టి (కర్మ) కార్యములు (న,క్రియతే)

చేయబడవో (తత్) అట్టి (మే మనః) జీవాత్మనగు నా (మనః) సమస్త కర్మలందు సాధనరూపమగు మనస్సు (శివసంకల్పమ్) కల్యాణకారియగు పరమాత్మయందు ఇచ్ఛగలది (అస్తు) అగుగాక.॥౩॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ యంతఃకరణము, బుద్ధి, చిత్తము మరియు అహంకార రూపము గలదగుటచే నాలుగువిధములుగ అంతరంగమునందు ప్రకాశపరచునట్టి ప్రాణుల సకలకర్మల సాధకమగు ఏ యవినాశి మనస్సుగలదో దానిని న్యాయసత్యాచరణమునందు ప్రవృత్తమొనర్చి మీరు పక్షపాతము, అన్యాయము, అధర్మాచరణము నుండి నివృత్తి జేయుడు. ॥౩॥

3. That which is wisdom, intellect, and firmness, immortal light which creatures have within them. That without which men can do no single action, may that, my mind, hanker after God and moved by noble resolve.

౧౮౯౭. యేనేదమిత్యస్య శివసంకల్ప ఋషిః మనో దేవతా, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౯౭ యేనేదం భూతం భువనం భవిష్యత్పరిగృహీతమమృతేన సర్వమ్ ।

యేన యజ్ఞస్తాయతే సప్తహోతా తన్మే మనః శివసఙ్కల్పమస్తు ॥౪॥

ప.వి:- యేన, ఇదమ్, భూతమ్, భువనమ్, భవిష్యత్, పరిగృహీతమితి పరి + గృహీతమ్, అమృతేన, సర్వమ్, యేన, యజ్ఞః, తాయతే, సప్తహోతేతి సప్త + హోతా, తత్, మే, మనః శివసఙ్కల్పమితి శివ + సఙ్కల్పమ్, అస్తు.॥౪॥

పదార్థః:- (యేన) మనసా (ఇదమ్) వస్తుజాతమ్ (భూతమ్) అతీతమ్ (భువనమ్) భవతీతి భువనమ్. వర్తమానకాలస్య సంబంధి. ఔణాదికః క్యుః (భవిష్యత్) యదుత్పత్స్యమానం భావి (పరిగృహీతమ్) పరితః సర్వతో గృహీతం జ్ఞాతమ్ (అమృతేన) నాశరహితేన పరమాత్మనా సహ యుక్తేన (సర్వమ్) సమగ్రమ్ (యేన) (యజ్ఞః) అగ్నిష్టోమాదిర్విజ్ఞానమయో వా వ్యవహారో వా (తాయతే) తన్యతే విస్తీర్యతే (సప్తహోతా) అగ్నిష్టోమేఽపి సప్తహోతారో భవన్తి (తత్) (మే) మమ (మనః) యోగయుక్తం చిత్తమ్ (శివసంకల్పమ్) శివో మోక్షరూపసంకల్పో యస్య తత్ (అస్తు) భవతు.॥౪॥

అన్వయః:- హే మనుష్యాః! యేనామృతేన భూతం భువనం భవిష్యత్సర్వమిదం పరిగృహీతం భవతి యేన సప్తహోతా యజ్ఞస్తాయతే, తన్మే మనః శివసంకల్పమస్తు.॥౪॥

భావార్థః: హే మనుష్యాః! యచ్చిత్తం యోగాభ్యాససాధనోపసాధనసిద్ధం భూతభవిష్య ద్వర్తమానజ్ఞం సర్వసృష్టివిజ్ఞాతృకర్మోపాసనాజ్ఞానసాధకం వర్తతే తత్సదైవ కల్యాణప్రియం కురుత.॥౪॥

పదార్థము :- ఓ మనుష్యులారా! (యేన) ఏ (అమృతేన) అవినాశియగు పరమాత్మతో కూడియున్న మనస్సుతో (భూతమ్) గడచిపోయిన (భువనమ్) వర్తమానకాల (భవిష్యత్) జరుగనున్న (సర్వమ్, ఇదమ్) ఈ త్రికాలస్థ సమస్త వ్యవహారములను (పరిగృహీతమ్) అన్నిదిశలనుండి తెలిసికొన బడుచున్నవియో (యేన) దేనిచే (సప్తహోతా) ఏడుగురు హోతలు, పంచప్రాణములు, ఆరవది ఆత్మ, ఏడవది అవ్యక్తము అను నీ యేడు ఇచ్చి పుచ్చుకొను వ్యవహార మెందు జరుగునో, అట్టి (యజ్ఞః) అగ్నిష్టోమాదులు లేక విజ్ఞానరూప వ్యవహారములు (తాయతే) విస్తృతపరచబడునో (తత్) అట్టి (మే) నాయొక్క (మనః) యోగముతో గూడిన చిత్తము (శివసంకల్పమ్) మోక్షరూప సంకల్పముగలది (అస్తు) అగుగాక!॥౪॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ చిత్తము యోగాభ్యాసమునకు సాధనోపసాధనములచే సాధించబడునట్టి భూతభవిష్యద్వర్తమానకాలము జ్ఞాత, సమస్త సృష్టి విషయముల నెరుగునది, జ్ఞాన కర్మోపాసన లెద్దానికి సాధనములో దానిని ఎల్లప్పుడును కల్యాణప్రదమునకు ప్రియమైనదిగా నొనర్చుకొనుడు. ॥౪॥

4. Whereby, coupled with immortal God, the past, present and future all are comprehended, whereby spreads sacrifice by Seven Hotas, may that, my mind, aim at salvation.

౧౭౫౮. యస్మిన్నిత్యస్య శివసంకల్ప ఋషిః, మనో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవత స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౫౮ యస్మిన్నృచః సామ యజూꣳషి యస్మిన్ ప్రతిష్ఠితా రథనాభావివారాః।

యస్మిꣳశ్చిత్తꣳ సర్వమోతం ప్రజానాం తన్మే మనః శివసంకల్పమస్తు ॥౫॥

ప. వి:- యస్మిన్, ఋచః, సామ, యజూꣳషి, యస్మిన్, ప్రతిష్ఠితా, ప్రతిష్ఠితేతి ప్రతి + స్థితా, రథనాభావివేతి రథనాభౌ + ఇవ, అరాః, యస్మిన్, చిత్తమ్, సర్వమ్, ఓతమిత్యా + ఉతమ్, ప్రజానామితి ప్ర + జానామ్, తత్, మే, మనః శివసఙ్కల్పమితి శివ + సఙ్కల్పమ్, అస్తు ॥౫॥

పదార్థః :-(యస్మిన్) మనసి (ఋచః) ఋగ్వేదః (సామ) సామవేదః (యజూంషి) యజుర్వేదః (యస్మిన్) (ప్రతిష్ఠితా) ప్రతిష్ఠితాని (రథనాభావివ) యథా రథస్య రథచక్రస్య మధ్యేమే కాష్ఠే సర్వేఽవయవా లగ్నా భవన్తి తథా (అరాః) రథచక్రావయవా (యస్మిన్) (చిత్తమ్) సర్వపదార్థవిషయిజ్ఞానమ్ (సర్వమ్) సమగ్రమ్ (ఓతమ్) సూత్రే మణిగణా ఇవ ప్రోతమ్ (ప్రజానామ్) (తత్) (మే) మమ (మనః) (శివసఙ్కల్పమ్) శివః కల్యాణకారో వేదాదిసత్యశాస్త్రప్రచారసఙ్కల్పో యస్మింస్తత్ (అస్తు) భవతు.॥5॥

అన్వయః :-రథనాభావివారా యస్మిన్మనసి ఋచః సామ యజూంసి ప్రతిష్ఠితా యస్మిన్నథర్వాణః ప్రతిష్ఠితా భవన్తి యస్మిన్ ప్రజానాం సర్వంచిత్తమోతమస్తి తన్మే మనః శివసఙ్కల్పమస్తు.॥5॥

భావార్థః :-అత్రోపమావాచకలుప్తోపమాలఙ్కారౌ. హే మనుష్యా! యుష్మాభిర్యస్య స్వాస్థ్య ఏవ వేదాదిపఠనపాఠనవ్యవహారో ఘటతే తత్ మన ఏవ వేదాదివిద్యాధారం యత్ర సర్వేషాం వ్యవహారాణాం జ్ఞానం సఞ్చితం భవతి తదన్తఃకరణం విద్యాధర్మాచరణేన పవిత్రం సంపాదనీయమ్.॥5॥

పదార్థము :- (యస్మిన్) ఏ మనస్సునందు (రథనాభావివ, అరాః) ఏ విధముగ రథచక్రముల మధ్యగల అడ్డలేక బుడ్డియందు ఆకులు తగిలియుండునో, అట్లే (ఋచః) ఋగ్వేదము (సామ) సామవేదము (యజూంషి) యజుర్వేదము (ప్రతిష్ఠితా) అన్నివైపులనుండి స్థితము మరియు (యస్మిన్) దేనియందు అథర్వవేదము స్థితమైయున్నదో (యస్మిన్) దేనియందు (ప్రజానామ్) ప్రాణుల (సర్వమ్) సమగ్ర (చిత్తమ్) సర్వ పదార్థసంబంధ జ్ఞానము (ఓతమ్) సూత్రము [దారము] నందలి మణులవలె సంయుక్తములై యున్నవియో (తత్) అట్టి (మే) నాయొక్క (మనః) మనస్సు (శివసంకల్పమ్) కల్యాణకారకములగు వేదములు మున్నగు సత్యశాస్త్రముల ప్రచారరూప సంకల్పము గలది (అస్తు) అగు గాక!॥5॥

భావార్థము :- ఈ మంత్రములో ఉపమా మరియు వాచకలుప్తోపమాలంకారములు గలవు. ఓ మానవులారా! ఏ మనస్సు ఆరోగ్యవంతముగ నుండుటచేతనే వేదములు మున్నగు విద్యలకు ఆధారము మరియు దేనియందు సమస్త వ్యవహారముల జ్ఞానము ఏకత్రితమైయుండునో అట్టి అంతఃకరణమును విద్య మరియు ధర్మాచరణములందు మీరు పవిత్రపరచుకొనుటయోగ్యమై యున్నది. ॥5॥

5. wherein the Richas, Samans, Yajur-verses and the Atharva veda, like spokes within a cart's nave, are included, and all the knowledge of human beings is inwoven, may that, my mind, be actuated with the noble resolve of proapgating the Vedas.

౧౨౯౯.సుషారథిరిత్యస్య శివసఙ్కల్ప ఋషిః, మనో దేవతా, స్వరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౭౮౯ సుషారథిరశ్వానివ యన్మనుష్యాన్నేనీయతేఽభీశుభిర్వాజినఽఇవ ।
హృత్ప్రతిష్ఠం యదజిరం జవిష్ఠం తన్మే మనః శివసఙ్కల్పమస్తు ॥౬॥

ప.వి:- సుషారథిః సుసారథిరితి సు + సారథిః, అశ్వానివేత్యశ్వాన్ + ఇవ, యత్, మనుష్యాన్, నేనీయతే, అభీశుభిరిత్యభీశు + భిః, వాజినఽఇవేతి వాజినః + ఇవ, హృత్ప్రతిష్ఠమ్, హృత్ప్రతిష్ఠమితి హృత్ + ప్రతిష్ఠమ్, యత్, అజిరమ్, జవిష్ఠమ్, తత్, మే, మనః, శివసంకల్పమితి శివ + సంకల్పమ్, అస్తు ॥౬॥

పదార్థః :-(సుషారథిః) శోభనశ్చాసౌ సారథిర్యానచాలయితా (అశ్వానివ) యథాశ్వాన్ కశయా సర్వతశ్చాలయతి తథా (యత్) (మనుష్యాన్) మనుష్యగ్రహణముభయలక్షకం ప్రాణిమాత్రస్య (నేనీయతే) భృశమితస్తతో నయతి గమయతి (అభీశుభిః) రశ్మిభిః. అభీశవ ఇతి రశ్మినా...నిఘం. ౧.౫. (వాజినఇవ) సుశిక్షితానశ్వానివ (హృత్ప్రతిష్ఠమ్) హృది ప్రతిష్ఠా స్థితిర్యస్య తత్ (యత్) (అజిరమ్) విషయాదిషు ప్రక్షేపకం జరాద్యవస్థారహితం వా (జవిష్ఠమ్) అతిశయేన వేగవత్తరమ్ (తత్) (మే) మమ (మనః) (శివసఙ్కల్పమ్) మఙ్గలనియమేష్టమ్ (అస్తు) భవతు.॥౬॥

అన్వయః :-యత్ సుషారథిరశ్వానివ మనుష్యాన్నేనీయతేఽభీశుభిర్వాజినఇవ నియచ్ఛతి చ బలాత్ సారథిరశ్వానివ ప్రాణినో నయతి యద్ధృత్ప్రతిష్ఠమజిరం జవిష్ఠమస్తి తన్మే మనః శివసఙ్కల్పమస్తు.॥౬॥

భావార్థః :- అత్రోపమాలంకారః. యత్రాసక్తం తత్రైవ ప్రగ్రహైః సారథిః తురఙ్గానివ వశే స్థాపయతి సర్వేఽవిద్వాంసో యదనువర్తన్తే విద్వాంసశ్చ యత్స్వవశం కుర్వన్తి యచ్ఛుద్ధం సత్సుఖకార్యశుద్ధం సద్దుఃఖకారి యజ్జితం సిద్ధిం యదజితమసిద్ధిం ప్రయచ్ఛతి తన్మనో మనుష్యైః స్వవశం సదా రక్షణీయమ్.॥౬॥

పదార్థము :-(యత్) ఏ మనస్సు (సుషారథిః) ఏవిధముగ చతురుడు, ఉత్తముడునైన సారథి (అశ్వానివ) కళ్లెముద్వారా అశ్వములను అన్నివైపులనుండి నడుపుచుండునో, అదేవిధముగ (మనుష్యాన్) మనుష్యాది ప్రాణులను (నేనీయతే) త్వరత్వరగా అటు నిటు నడిపించుచున్నదో మరియు (అభీశుభిః)

ఏవిధముగ త్రాళ్లచే (వాజిన ఇవ) వేగవంతములగు అశ్వములను సారథి వశపరచుకొనునో నియమమునందుంచునో (యత్) ఏది (హృత్ప్రతిష్ఠమ్) హృదయమున స్థిరమై (అజిరమ్) విషయాదులందు ప్రేరకము లేక వృద్ధాప్యము మున్నగు వయోపరిమిత రహితము మరియు (జవిష్ఠమ్) అత్యంత వేగవంతమునై యున్నదో (తత్) అట్టి (మే) నా (మనః) మనస్సు (శివసంకల్పమ్) మంగళ ప్రదమగు నియమములందు ఇష్టపడునది (అస్తు) అగుగాక! ॥౬॥

భావార్థము :-ఈ మంత్రములో రెండుపమాలంకారములు గలవు. సారథి ఏ పదార్థములవైపు రథమును నడుపదలచునో, అచ్చోటికే అశ్వములను త్రోలునట్లు ప్రాణులను గొనిపోవునో నేవిధముగ చతురుడగు సారథి కళ్లెముద్వారా వేగవంతములగు అశ్వములను వశముననుంచునో మూర్ఖులెల్లరు దేనికి వశవర్తులైయుందురో, విద్వాంసు లెద్దానిని వశమున నుంచుకొనెదరో, ఎయ్యది శుద్ధమగు సుఖములను గలిగించుచు, అశుద్ధమగు దుఃఖములను సైతము గలిగించు సామర్థ్యము గలిగియున్నదో, మరియు నేది జయించబడిన సిద్ధిని, జయించజాలని అసిద్ధిని గలిగించుచుండునో, అట్టి మనస్సును మానవులు వశమున నుంచుకొన వలయును. ॥౬॥

6. As a skilful charioteer drives with reins the fleet-foot horses, so does the mind control men. It dwell within the heart, is free from old age, drives men into sensuality, and is most rapid. May that, my mind, be moved by right intention.

౧౮౦౦.పితుమిత్యస్యాగస్త్య ఋషిః, అన్నం దేవతా, ఉష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

అథ కః శత్రూన్ విజేతుం శక్నోతీత్యాహ. ఎవరు శత్రువులను జయించగలరు?

౧౮౦౦ పితుం ను స్తోషమ్మహో ధర్మాణ్ణ న్తవిషీమ్ ।
యస్య త్రితో వ్యోజసా వృత్రం విపర్వమర్దయత్ ॥౭॥

ప.వి:- పితుమ్, ను, స్తోషమ్, మహః, ధర్మాణమ్, తవిషీమ్, యస్య, త్రితః, వి, ఓజసా, వృత్రమ్, విపర్వమితి వి + పర్వమ్, అర్దయత్ ॥౭॥

పదార్థః :-(పితుమ్) అన్నమ్ (ను) సద్యః (స్తోషమ్) స్తువే (మహః) మహాన్తమ్ (ధర్మాణమ్) పక్షపాతరహితం న్యాయాచరణం ధర్మమ్ (తవిషీమ్) బలయుక్తాం సేనామ్. తవిషీతి బలనా...నిఘం. ౨.౯. (యస్య) (త్రితః) త్రిషు కాలేషు. సప్తమ్యర్థే తసిః. (వి) (ఓజసా) ఉదకేన సహ. ఓజస ఇత్యుదక నా...నిఘం.౧.౧౨. (వృత్రమ్) మేఘమ్ (విపర్వమ్) విగతాని పర్వాణి గ్రన్థయో యస్య తమ్ (అర్దయత్) అర్దయతి నాశయతి.॥౭॥

అన్వయః :-అహం యస్య పితుం మహో ధర్మాణం తవిషీం ను స్తోషం స రాజపురుషః త్రితః సూర్య ఓజసా సహ వర్తమానం విపర్వం వృత్రం వ్యర్దయదివ శత్రూఞ్జేతుం శక్నోతి. ॥౭॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యేన సత్యో ధర్మో బలవతీ సేనా పుష్కలాన్నాదిసామగ్రీ చ ధ్రియంతే, స సూర్యో మేఘమివ శత్రూన్ విజేతుం శక్నుయాత్.॥౭॥

పదార్థము :- నేను (యస్య) ఎవని (పితుమ్) అన్నమును (మహః) గొప్పదగు (ధర్మాణమ్) పక్షపాత రహితమగు న్యాయాచరణరూప ధర్మమును మరియు (తవిషీమ్) బలముతో గూడిన సైన్యమును (ను) శీఘ్రముగ (స్తోషమ్) స్తుతింతునో, ఆ రాజపురుషుడు (త్రితః) ముక్కాలములందును సూర్యునివలె (ఓజసా) జలములతో వర్తమానుడై (విపర్వమ్) భిన్నభిన్నమైన మేఘరూప గ్రంథులు [ముడులు] గల (వృత్రమ్) మేఘములను (వి, అర్దయత్) విశేషముగ నష్టపరచుచున్నదో, అటులనే శత్రుసంహారమునకు సమర్థుడగుచున్నాడు. ॥౭॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఎవరు సత్యము, ధర్మము, శక్తిమంతమైన సేన, పుష్కలమగు అన్నాది ద్రవ్యములు ధారణమొనర్చి యుందురో వారు సూర్యుడు మేఘములనువలె శత్రువులను జయించగలరు.॥౭॥

7. I glorify eagerly the king who possesses food, justice and a strong army. He conquers the foes, just as the sun rends limb by limb the cloud filled with water.

౧౮౦౧. అన్విదిత్యస్యాగస్త్య ఋషిః, అనుమతిర్దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మరల మానవు లేమి చేయవలయును?

౧౮౦౧ అన్విదనుమతే త్వం మన్యాసై శఞ్చ నస్కృధి ।

క్రత్వే దక్షాయ నో హిను ప్ర ణఽ ఆయూంషి తారిషః ॥౮॥

ప.వి:- అను, ఇత్, అనుమత ఇత్యను + మతే, త్వమ్, మన్యాసై, శమ్, చ, నః, కృధి, క్రత్వే, దక్షాయ, నః, హిను, ప్ర, నః, ఆయూంషి, తారిషః.॥౮॥

పదార్థః :- (అను) (ఇత్) ఏవ (అనుమతే) అనుకూలా మతిర్యస్య తత్సమ్బుద్ధౌ (త్వమ్) (మన్యాసై) మన్యస్వ (శమ్) సుఖమ్ (చ) (నః) అస్మాన్ (కృధి) కురు (క్రత్వే) ప్రజ్ఞాయై (దక్షాయ) బలాయ చతురత్వాయ వా (నః) అస్మాన్ (హిను) వర్ధయ (ప్ర) (నః) అస్మాకమ్ (ఆయూంషి) జీవనాదీని (తారిషః) సన్తారయసి.॥౮॥

అన్వయః :-హే అనుమతే సభాపతే విద్వంస్త్వం! యచ్ఛమనుమన్యాసై తేన యుక్తాన్నస్కృధి, క్రత్వే దక్షాయ నో హిను చ న ఆయూంషి చేత్ప్రతారిషః.॥౮॥

భావార్థః :-మనుష్యైర్యథా స్వార్థసిద్ధయే ప్రయత్యతే తథైవాన్యార్థేఽపి ప్రయత్నో విధేయః యథా స్వస్య కల్యాణవృద్ధీ అన్వేష్టవ్యే తథాఽన్యేషామపి. ఏవం సర్వేషాం పూర్ణమాయుః సమ్పాదనీయమ్.॥౮॥

పదార్థము :-(అనుమతే) అనుకూల బుద్ధిగల సభాపతివగు ఓ విద్వాంసుడా! (త్వమ్) నీవు ఎద్దానిని (శమ్) సుఖకరము (అను, మన్యాసై) అనుకూలమని అంగీకరింతువో, దానిచే (నః) మమ్ము (కృధి) అటులనే యొనర్చుము (క్రత్వే) బుద్ధి (దక్షాయ) బలము లేక చతురత్వముకొరకు (నః) మమ్ము (హిను) వృద్ధి నొందించుము. (చ) మరియు (నః) మాయొక్క (ఆయూంషి) ఆయువును (ఇత్) నిశ్చయముగ (ప్ర, తారిషః) చక్కగా పూర్ణ మొనర్చుము.॥౮॥

భావార్థము :- మానవు లేవిధముగ స్వార్థసిద్ధికొరకు ప్రయత్నమొనర్చెదరో, అటులనే అన్యార్థమునకు [ఇతరులకొరకు] ప్రయత్నమొనర్చవలయును. ఎట్లు తమ కల్యాణమును వాంఛించేదరో, ఎట్లు స్వంత వృద్ధిని కోరెదరో, అటులనే ఇతరులకొరకును కాంక్షించుచు సకలజనుల ఆయుష్యమును వృద్ధిపరచవలెను.॥౮॥

8. O learned king of favourable disposition, grant us happiness, which thou dost consider conducive. Urge us to wisdom, and strength; and prolong the days of our life!.

౧౮౦౨.అను న ఇత్యస్యాగస్త్య ఋషిః, అనుమతిర్దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౮౦౨ అను నోఽద్యానుమతిర్యజ్ఞం దేవేషు మన్యతామ్ ।

అగ్నిశ్చ హవ్యవాహనో భవతం దాశుషే మయః॥౯॥

ప.వి:-అను, నః, అద్య, అనుమతిరిత్యను + మతిః, యజ్ఞమ్, దేవేషు, మన్యతామ్, అగ్నిః, చ, హవ్యవాహన ఇతి హవ్య + వాహనః, భవతమ్, దాశుషే, మయః ॥౯॥

పదార్థః :-(అను) (నః) అస్మాకమ్ (అద్య) ఇదానీమ్ (అనుమతిః) అనుకూలం విజ్ఞానమ్ (యజ్ఞమ్) సుఖదానసాధనం వ్యవహారమ్ (దేవేషు) విద్వత్సు (మన్యతామ్) (అగ్నిః) పావకవత్తేజస్వీ తజ్జ్ఞో వా (చ) సముచ్చయే (హవ్యవాహనః) యో హవ్యాని గ్రహీతుం యోగ్యాని వస్తూని వహతి ప్రాపయతి (భవతమ్) (దాశుషే) దాత్రే (మయః)

సుఖకారిణౌ. మయ ఇతి సుఖనా..నిఘం. 3.౬.॥౯॥

అన్వయః :-యో౽నుమతిరద్య దేవేషు నో యజ్ఞమనుమన్యతాం స హవ్యవాహనో౽గ్నిశ్చ యువాం దాశుషే మయః సుఖకారిణౌ భవతమ్.॥౯॥

భావార్థః :-యే మనుష్యా సత్కర్మానుష్ఠానే౽నుమతిదాతారో దుష్టకర్మానుష్ఠానస్య నిషేధకాస్తే౽గ్న్యాది విద్యయా సుఖం సర్వేభ్యః ప్రయచ్ఛన్తి.॥౯॥

పదార్థము :-(అనుమతిః) ఎవరు అనుకూల విజ్ఞానవంతులో (అద్య) నేడే (దేవేషు) విద్వాంసులందు (నః) మాయొక్క (యజ్ఞమ్) సుఖమునకు సాధనరూప వ్యవహారమును (అను మన్యతామ్) అనుకూలముగ నెంచెదరో వారు (చ) మరియు (హవ్యవాహనః) పొందదగిన పదార్థములను ప్రాప్తింపజేయునట్టి (అగ్నిః) అగ్నివంటితేజస్వి లేక అగ్నివిద్యనెరిగిన విద్వాంసులగు మీ రిరువురు (దాశుషే) దానశీలురగు మానవులకొరకు (మయః) సుఖకారులు (భవతమ్) అగుడు.॥౯॥

భావార్థము :-ఏ మనుష్యులు సత్కర్మల అనుష్ఠానములందు అనుమతి నిచ్చుచు మరియు దుష్కార్యాచరణమును నిషేధించెదరో వారు అగ్ని మున్నగు విద్యలద్వారా సకలమానవులకు సుఖముల నీయగలుగుదురు. ॥౯॥

9. May the man of favourable knowledge approve friendly this day our sacrifice among the learned. May he and master of the science of oblation bearing fire, bring bliss to the charitably disposed person.

౧౮౦౩.సినీవాలీత్యస్య గృత్సమద ఋషిః, సినీవాలీ దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ విదుష్యః కుమార్యః కిం కుర్యు రిత్యాహ. విదుషీమణులైన కుమారీరత్నము లేమి చేయవలయును?

౧౮౦౩ సినీవాలి పృథుష్టుకే యా దేవానామసి స్వసా ।

జుషస్వ హవ్యమాహుతం ప్రజాం దేవి దిదిడ్ఢి నః॥౧౦॥

ప.వి:- సినీవాలి, పృథుష్టుకే, పృథుస్తుక ఇతి పృథు + స్తుకే, యా, దేవానామ్, అసి, స్వసా, జుషస్వ, హవ్యమ్, ఆహుతమిత్యా + హుతమ్ ప్రజామితి ప్ర + జామ్, దేవి, దిదిడ్ఢి, నః.॥౧౦॥

పదార్థః :- (సినీవాలి) సినీ ప్రేమబద్ధా చాసౌ బలకారిణీ చ తత్సమ్బుద్ధౌ (పృథుష్టుకే) పృథుర్విస్తీర్ణాష్టుకా స్తుతిః కేశభారః కామో వా యస్య తత్సమ్బుద్ధౌ మహాస్తుతే పృథుకేశభారే పృథుకామే వా (యా) (దేవానామ్) విదుషామ్ (అసి) (స్వసా) భగినీ (జుషస్వ) సేవస్వ

(హవ్యమ్) ఆదాతుమర్హమ్ (ఆహుతమ్) సమన్తాత్ వరదీక్షాదికర్మభిః స్వీకృతం పతిమ్ (ప్రజామ్) సుసన్తానరూపామ్ (దేవి) విదుషి (దిదిడ్ఢి) దిశ దేహి. అత్ర దిశ ధాతోర్బహులం ఛన్దసీతి శపః శ్లుః (నః) అస్మభ్యమ్.॥౧౦॥

అన్వయః :-హే సినీవాలి పృథుష్టుకే దేవి విదుషి కుమారి! యా త్వం దేవానాం స్వసాఽసి సా హవ్యమాహుతం పతిం జుషస్వ నః ప్రజాం దిదిడ్ఢి.॥౧౦॥

భావార్థః :-హే కుమార్యో! యూయం బ్రహ్మచర్యేణ సమగ్రా విద్యాః ప్రాప్య యువతయో భూత్వా స్వేష్టాన్ స్వపరీక్షితాన్ వర్తు మర్హాన్ పతీన్ స్వయం వృణుత తైః సహానన్ద్య ప్రజా ఉత్పాదయత.॥౧౦॥

పదార్థము :- (సినీవాలి) ప్రేమతోగూడిన బలము నొసగు (పృథుష్టుకే) విస్తృతమైనస్తుతించదగిన శిరోజములుగల లేక కామితములు గలిగియున్న (దేవి) విదుషీ కుమారీరత్నమా! (యా) ఏ నీవు (దేవానామ్) విద్వాంసుల (స్వసా) సోదరివియై (అసి) ఉన్నావో, అట్టి నీవు (హవ్యమ్) గ్రహించదగిన (ఆహుతమ్) ఉత్తమ విధిగా వరించిన దీక్షాది కర్మలచే స్వీకరించిన పతిని (జుషస్వ) సేవించుము. మరియు (నః) మాకొరకు (ప్రజామ్) ఉత్తమ సంతాన రూప ప్రజను (దిదిడ్ఢి) ఇమ్ము.॥౧౦॥

భావార్థము :- ఓ కుమారీరత్నములారా! మీరు బ్రహ్మచర్యాశ్రమముతోగూడి సమస్త విద్యలను పొంది యువావస్థయందు స్వయముగ పరీక్షించి వరించదగిన పతులను వరించుడు. ఆ పతులతో ఆనందముగా నుండి ఉత్తమ సంతానము నుత్పన్నపరచుడు.॥౧౦॥

10. O lovely, strong, broad-stressed, famous, beautiful, educated virgin, sister of the learned, accept the desired husband, and grant us progeny!.

౧౮౦౪.పఞ్చేత్యస్య గృత్సమద ఋషిః, సరస్వతీ దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౦౪ పఞ్చ నద్యః సరస్వతీమపి యన్తి సస్రోతసః ।
సరస్వతీ తు పఞ్చధా సో దేశేఽభవత్సరిత్ ॥౧౧॥

ప.వి:- పఞ్చ, నద్యః, సరస్వతీమ్, అపి, యన్తి, సస్రోతస ఇతి స + స్రోతసః, సరస్వతీ, తు, పఞ్చధా, సా, ఊఀ ఇత్యూఀ, దేశే, అభవత్, సరిత్.॥౧౧॥

పదార్థః :-(పఞ్చ) పఞ్చజ్ఞానేన్ద్రియవృత్తయః (నద్యః) నదీవ ప్రవాహరూపాః (సరస్వతీమ్) ప్రశస్తవిజ్ఞానవతీం వాచమ్ (అపి) (యన్తి) ప్రాప్నువన్తి (సస్రోతసః) సమానం మనో రూపం స్రోతః ప్రవాహో యాసాన్తాః (సరస్వతీ) (తు) అవధారణే (పఞ్చధా) పఞ్చజ్ఞానేన్ద్రియశబ్దాదివిషయప్రతిపాదనేన పఞ్చప్రకారాః (సా) (ఉ) (దేశే) స్వనివాసే స్థానే (అభవత్) భవతి (సరిత్) యా సరతి గచ్ఛతి సా.॥౧౧॥

అన్వయః :-మనుష్యైః సస్రోతసః పఞ్చ నద్యః యాం సరస్వతీమపి యన్తి సా ఉ సరిత్ సరస్వతీ దేశే పఞ్చధా త్వభవదితి విజ్ఞేయా.॥౧౧॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. మనుష్యైర్యా వాణీ పఞ్చశబ్దాదివిషయాశ్రితా సరిద్వర్తతే తాం విజ్ఞాయ యథావత్ప్రసార్య మధురా శ్లక్ష్ణా ప్రయోక్తవ్యా.॥౧౧॥

పదార్థము :- మానవులు (సస్రోతసః) ఒకే మనస్సువంటి ప్రవాహముగల (పంచ) ఐదు (నద్యః) నదులవంటి ప్రవాహరూప జ్ఞానేంద్రియముల వృత్తిద్వారా (సరస్వతీమ్) ఏ ప్రశస్తమైన విజ్ఞానయుక్త వాణిని (అపి,యన్తి) పొందుచున్నారో (సా,ఉ) అట్టి (సరిత్) నడచునట్టి (సరస్వతీ) వాణి (దేశే) తన నివాసస్థానమునందు (పఞ్చధా) ఐదు జ్ఞానేంద్రియముల, శబ్దము మున్నగు ఐదువిషయముల ప్రతిపాదన మొనర్చుటచే ఐదువిధములు (తు) మాత్రమే (అభవత్) అగునని ఎరుగవలెను.॥౧౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. మానవులు శబ్దము మున్నగు పంచవిషయముల నాశ్రయించి నదీప్రవాహమువలె నున్న వాణిని దెలిసికొని యథోక్తముగా ప్రచారమొనర్చి మధురము మరియు లక్షణయుక్తమగు వేదవాణిని ప్రచారమొనర్చవలయును.॥౧౧॥

11. Five organs of cognition, emanating from their common source, the mind, like five rivers speed onward to speech. The flowing speech, in its dwelling place, the mouth, becomes fivefold.

౧౮౦౫.త్వమగ్న ఇత్యస్య హిరణ్యస్తూప ఆఙ్గిరస ఋషిః, అగ్నిర్దేవతా, విరాట్ జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

అథ జనైరీశ్వరాజ్ఞా పాల్యేత్యాహ. మానవు లీశ్వరాజ్ఞను పాలించవలయును.

౧౮౦౫ త్వమగ్నే ప్రథమో అఙ్గిరా ఋషిర్దేవో దేవానామభవః శివః సఖా।

తవ వ్రతే కవయో విద్మనాపసోఽజాయన్త మరుతో భ్రాజదృష్టయః ॥౧౨॥

ప.వి:- త్వమ్, అగ్నే, ప్రథమః, అఙ్గిరాః, ఋషిః, దేవః, దేవానామ్, అభవః, శివః, సఖా,

తవ, వ్రతే, కవయః, విద్మనాపస ఇతి విద్మనా +అపసః, అజాయన్త, మరుతః, భ్రాజదృష్టయ ఇతి భ్రాజత్ + ఋష్టయః.॥౧౨॥

పదార్థః :-(త్వమ్) (అగ్నే) పరమేశ్వర విద్వన్ వా (ప్రథమః) ప్రఖ్యాతః (అఙ్గిరాః) అఙ్గానాం రస ఇవ వర్తమానో యద్వాऽఙ్గేభ్యో జీవాత్మభ్యో సుఖం రాతి దదాతి సః (ఋషిః) జ్ఞాతా (దేవః) దివ్యగుణ కర్మస్వభావః (దేవానామ్) విదుషామ్ (అభవః) భవేః (శివః) కల్యాణకారీ (సఖా) మిత్రః (తవ) (వ్రతే) శీలే నియమే వా (కవయః) మేధావినః (విద్మనాపసః) విద్మనాని విదితాన్యపాంసి కర్మాణి యేషాంతే (అజాయన్త) జాయన్తే (మరుతః) మనుష్యాః (భ్రాజదృష్టయః) భ్రాజన్త్యః శోభమానా ఋష్టయ ఆయుధాని యేషాన్తే.॥౧౨॥

అన్వయః:- హే అగ్నే! యతస్త్వమ్ ప్రథమోऽఙ్గిరా దేవానాం దేవః శివః సఖా ఋషిర భవస్తస్మాత్తవ వ్రతే విద్మనాపసో భ్రాజదృష్టయః కవయో మరుతోऽజాయన్త.॥౧౨॥

భావార్థః:-యది మనుష్యాః సర్వసుహృదం విద్వాంసం సర్వమిత్రం పరమాత్మానఞ్చ సఖాయం మత్వా విజ్ఞాన నిమిత్తాని కర్మాణి కృత్వా ప్రకాశితాత్మనో భవేయుస్తర్హి తే విద్వాంసో భూత్వా పరమేశ్వరస్యాజ్ఞాయాం వర్తితుం శక్నుయుః.॥౧౨॥

పదార్థము :-(అగ్నే) పరమేశ్వరా! లేదా విద్వాంసుడా! ఏ కారణమున (త్వమ్) నీవు (ప్రథమః) ప్రఖ్యాత (అఙ్గిరాః) అవయవముల సారభూతమగు రసమువలె, జీవాత్మలకు సుఖములనిచ్చు (దేవానామ్) విద్వాంసులమధ్య (దేవః) ఉత్తమ గుణకర్మస్వభావములతో గూడిన (శివః) కల్యాణకారి (సఖా) మిత్రుడు (ఋషిః) జ్ఞానివి (అభవః) కావలయును. అందువల్ల (తవ) నీయొక్క (వ్రతే) స్వభావము లేదా నియమమునందు (విద్మనాపసః) ప్రసిద్ధకర్మలుగల (భ్రాజదృష్టయః) ఉత్తమ ఆయుధములతోగూడిన (కవయః) బుద్ధిశాలురగు (మరుతః) మనుష్యులు (అజాయన్త) ఉత్పన్నమగుచుందురు. ॥౧౨॥

భావార్థము :-ఒకవేళ మనుష్యుడు సర్వప్రాణులకు మిత్రుడు, విద్వాంసుడునై సర్వమునకు హితకారియగు పరమేశ్వరునకు మిత్రునిగా విజ్ఞానముకొరకే కర్మలను ప్రకాశపరచు ఆత్మగలవాడగుచో నాతడు విద్వాంసుడై పరమేశ్వరుని ఆజ్ఞలందు ప్రవర్తించువాడు గాగలడు.॥౧౨॥

12. O God, may Thou the Most-renowned, the Assuager of souls, the Master of knowledge, the Scholar of scholars, be our Well-wisher and Friend!.

After Thy holy Law, sages and ordinary mortals, wise and prudent in actions with their splendid weapons, are born.

౧౩౦౬ త్వన్న ఇత్యస్య హిరణ్యస్తూప ఆఙ్గిరస ఋషిః, అగ్నిర్దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

రాజేశ్వరౌ కథం సేవనీయావిత్యాహ. రాజును, ఈశ్వరుని ఎట్లు సేవించవలయును?

౧౮౦౬ త్వన్నో అగ్నే తవ దేవ పాయుభిర్మఘోనో రక్ష తన్వశ్చ వన్ద్య ।
త్రాతా తోకస్య తనయే గవామస్యనిమేషꣳ రక్షమాణస్తవ వ్రతే ॥౧౩॥

ప.వి:- త్వమ్, నః, అగ్నే, తవ, దేవ, పాయుభిరితి పాయు + భిః, మఘోనః, రక్ష, తన్వః, చ, వన్ద్య, త్రాతా, తోకస్య, తనయే, గవామ్, అసి, అనిమేషమిత్యని + మేషమ్, రక్షమాణః, తవ వ్రతే.॥౧౩॥

పదార్థః :-(త్వమ్) (నః) అస్మాకమ్ (అగ్నే) రాజన్నీశ్వర వా (తవ) (దేవ) దివ్యగుణ కర్మస్వభావ (పాయుభిః) రక్షాదిభిః (మఘోనః) బహుధనయుక్తాన్ (రక్ష) (తన్వః) శరీరాణి (చ) (వన్ద్య) వన్దితుం స్తోతుం యోగ్య (త్రాతా) రక్షితా (తోకస్య) అపత్యస్య (తనయే) పౌత్రస్య. అత్ర విభక్తివ్యత్యయః (గవామ్) ధేన్వాదీనామ్ (అసి) (అనిమేషమ్) నిరన్తరమ్ (రక్షమాణః) (తవ) (వ్రతే) సునియమే.॥౧౩॥

అన్వయః :-హే అగ్నే! దేవ తవ వ్రతే వర్తమానాన్ మఘోనోఽస్మాన్ తవ పాయుభిస్త్వం రక్ష న స్తన్వశ్చ రక్ష. హేవన్ద్య! యతస్త్వమనిమేషం రక్షమాణస్తోకస్య తనయే గవాఞ్చ త్రాతాసి తస్మాదస్మాభిర్నిత్యం సత్కర్తవ్య ఉపాసనీయశ్చాసి.॥౧౩॥

భావార్థః :-అత్ర శ్లేషాలంకారః. య ఈశ్వరగుణకర్మస్వభావాజ్ఞానుకూలత్వే వర్తన్తే యేషామీశ్వరో విద్వాంసశ్చ సతతం రక్షకాః సన్తి తే శ్రియా దీర్ఘాయుషా ప్రజాభిశ్చ రహితాః కదాచిన్న భవన్తి.॥౧౩॥

పదార్థము :- (దేవ) ఉత్తమ గుణ, కర్మ, స్వభావ యుక్తుడవగు (అగ్నే) నో పరమేశ్వరా! లేదా రాజా! (తవ) నీయొక్క (వ్రతే) ఉత్తమనియమములందు వర్తించు (మఘోనః) అనేక ధనయుక్తులమగు మాయొక్క (తవ) నీయొక్క (పాయుభిః) రక్షణాదులకు హేతువగు కర్మలచే (త్వమ్) నీవు (రక్ష) రక్షణనొనర్పుము (చ) మరియు (నః) మాయొక్క (తన్వః) శరీరములను కాపాడుము (వన్ద్య) స్తుతించదగిన ఈశ్వరా! నీవు (అనిమేషమ్) నిరంతరము (రక్షమాణః) రక్షణయొనర్పుచు (తోకస్య) సంతానములగు పుత్రీపుత్రులను (తనయే) పౌత్రీపౌత్రులను మరియు (గవామ్) గోవులు మున్నగు వాని (త్రాత) రక్షకుడవునై (అసి) ఉన్నావు. కావుననే మాకు సర్వదా సత్కారము మరియు ఉపాసనాయోగ్యుడవై యున్నావు.॥౧౩॥

భావార్థము:-ఈ మంత్రమున శ్లేషాలంకారము గలదు. ఏ మనుష్యుడు పరమేశ్వరుని గుణకర్మ స్వభావముల, మరియు ఆజ్ఞలకు అనుకూలముగా వర్తమానుడైయుండునో, ఎవనిని ఈశ్వరుడు మరియు

విద్వాంసులు నిరంతరము రక్షణయొనర్చువారై యుందురో వారు లక్ష్మి, దీర్ఘాయుష్యము, ఉత్తమ సంతానములచే సురక్షితులై సుఖముల ననుభవింతురు.॥౧౩॥

13. O God, noble in qualities, actions and nature, preserve our wealthy patrons and our bodies with Thy succours. O Venerable God, Guard art thou of our sons, grandsons and cows, incessantly protecting in Thy holy law!.

౧౮౦౭.ఉత్తానాయామిత్యస్య దేవశ్రవదేవవాతౌ భారతావృషీ, అగ్నిర్దేవతా, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునర్విద్వాన్ కిం కుర్యాదిత్యాహ. విద్వాంసు లేమి చేయవలయును?

౧౮౦౭ ఉత్తానాయామవ భరా చికిత్వాన్త్సద్యః ప్రవీతా వృషణం జజాన ।

అరుషస్తూపో రుశదస్య పాజ ఇడాయాస్పుత్రో వయునేఽజనిష్ట ॥౧౪॥

ప.వి:-ఉత్తానాయామ్, అవ, భర, చికిత్వాన్, సద్యః, ప్రవీతేతి ప్ర + వీతా, వృషణమ్, జజాన, అరుషస్తూప ఇత్యరుష + స్తూపః, రుశత్, అస్య, పాజః, ఇడాయాః, పుత్రః, వయునే, అజనిష్ట.॥౧౪॥

పదార్థః :- (ఉత్తానాయామ్) ఉత్కృష్టతయా విస్తీర్ణాయాం భూమావాన్తరిక్షే వా (అవ) అర్వాచీనే (భర). అత్ర ద్వ్యచోఽత స్తిజ ఇతి దీర్ఘః (చికిత్వాన్) జ్ఞానవాన్ (సద్యః) (ప్రవీతా) కమితా (వృషణమ్) వృష్టికరం యజ్ఞమ్ (జజాన) జనయతే. అత్రాన్తర్గతో ణిచ్ ప్రత్యయః. (అరుషస్తూపః) యోఽరుషానహింసకాన్ ఉచ్ఛ్రాయయతి సః (రుశత్) సురూపమ్ (అస్య) (పాజః) బలమ్ (ఇడాయాః) ప్రశంసితాయాః (పుత్రః) (వయునే) విజ్ఞానే (అజనిష్ట) జాయతే.॥౧౪॥

అన్వయః:-హే విద్వꣳస్త్వం యథా చికిత్వాన్ ప్రవీతా విద్వానుత్తానాయాం వృషణం జజానాఽరుశస్తూప ఇడాయాః పుత్రో వయునేఽజనిష్టాఽస్య రుశత్పాజశ్చాఽజనిష్ట తథా సద్యోఽవభర. ॥౧౪॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యది మనుష్యా అస్యాం సృష్టౌ బ్రహ్మచర్యాదినా కుమారాన్ కుమారీంశ్చ ద్విజాన్ సమ్పాదయేయుస్తర్హ్యేతే సద్యో విద్వాంసః స్యుః.॥౧౪॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! ఎట్లు (చికిత్వాన్) జ్ఞానవంతుడు (ప్రవీతా) కామితవములుగల విద్వాంసుడు (ఉత్తానాయామ్) ఉత్కర్షముతో విస్తీర్ణమైయున్న భూమి లేక అంతరిక్షమునందు (వృషణమ్) వర్షమునకు హేతువగు యజ్ఞమును (జజాన) ప్రకటమొనర్చునో మరియు (అరుషస్తూపః) రక్షకులగువారి నున్నతమొనర్చునట్టి (ఇడాయాః) ప్రశంసనీయ మహిళామణియొక్క (పుత్రః,వయునే) విజ్ఞానమునందు (అజనిష్ట) ప్రసిద్ధమగుచున్నదో (అస్య) దీని (రుశత్) సుందర రూపముతో గూడిన (పాజః) బలము ప్రసిద్ధమగుచున్నదో, అటులనే నీవు (సద్యః) శీఘ్రముగానే (అవభర) నీ పక్షమును పుష్టియొనర్చు కొనుము. ॥౧౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఒకవేళ సృష్టియందు బ్రహ్మచర్యాదుల సేవనముద్వారా కన్యలను, కుమారులను ద్విజులుగ నొనర్చినట్లైన వీ రెల్లరును శీఘ్రముగానే విద్వాంసులు కాగలుగుదురు. ॥౧౪॥

14. O learned person, just as a well-versed, aspiring scholar performs sacrifice (yajna) for the sake of rain in this vast Earth and atmosphere, and the son of a praiseworthy woman, acting as the promoter of non-violent persons, becomes famous for his knowledge and establishes his beautiful strength, so shouldst thou nourish thyself!.

౧౮౦౮. ఇడాయా ఇత్యస్య దేవశ్రవదేవవాతౌ భారతావృషీ, అగ్నిర్దేవతా, విరాడనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

కింభూతో జనో రాజ్యాధికారే స్థాపనీయ ఇత్యాహ.

ఎట్టి మానవుడు రాజ్యాధికారమునందు నియమించబడుటకు యోగ్యుడు?

౧౮౦౮ ఇడాయాస్త్వా పదే వయం నాభా పృథివ్యా౨ అధి ।

జాతవేదో ని ధీమహ్యగ్నే హవ్యాయ వోఢవే ॥౧౫॥

ప. వి:- ఇడాయాః, త్వా, పదే, వయమ్, నాభా, పృథివ్యాః, అధి, జాతవేద ఇతి జాత + వేదః, ని, ధీమహి, అగ్నే, హవ్యాయ, వోఢవే ॥౧౫॥

పదార్థః:-(ఇడాయాః) ప్రశంసితాయా వాచః (త్వా) త్వామ్ (పదే) ప్రతిష్ఠాయామ్ (వయమ్) అధ్యాపకోపదేశకాః (నాభా) నాభౌ మధ్యే (పృథివ్యాః) విస్తీర్ణాయా భూమేః (అధి) ఉపరి (జాతవేదః) జాతప్రజ్ఞాన (ని) నితరామ్ (ధీమహి) స్థాపయేమ (అగ్నే) అగ్నిరివ తేజస్విన్ విద్వన్ రాజన్!(హవ్యాయ)హోతుం దాతుమర్హమ్. అత్ర విభక్తివ్యత్యయః (వోఢవే) వోఢుం ప్రాప్తుం ప్రాపయితుం వా.॥౧౫॥

అన్వయః:-హే జాతవేదోఽగ్నే ! వయమిడాయాః పదే పృథివ్యా అధి నాభా త్వా హవ్యాయ వోఢవే ని ధీమహి.॥౧౫॥

భావార్థః:-హే విద్వన్ రాజన్! యస్మిన్నధికారే త్వాం వయం స్థాపయేమ తమధికారం ధర్మపురుషార్థాభ్యాం యథావత్సాధ్నుహి.॥౧౫॥

పదార్థము :- (జాతవేదః) ఉత్పన్నబుద్ధిగలవాడా! (అగ్నే) అగ్నివంటి తేజస్వివి, విద్వాంసుడవునగు ఓరాజా! (వయమ్) అధ్యాపకులము మరియు ఉపదేశకులమునగు మేము (ఇడాయాః) ప్రశంసనీయ వాణియొక్క (పదే) వ్యవస్థకు మరియు(పృథివ్యాః) విస్తృతమగు భూమికి (అధి)పైన (నాభా) మధ్యభాగమందు (త్వా) నిన్ను (హవ్యాయ) ఈయదగిన పదార్థములను (వోఢవే) ప్రాప్తినొందుటకు, ప్రాప్తింపజేయుటకొరకు (నిధీమహి) నిరంతరము ఇతరులకు స్థాపించుచున్నాము.॥౧౫॥

భావార్థము :- విద్వాంసుడవగు ఓ రాజా! ఏ యధికారమునందు నిన్ను మేము స్థిరపరచుచున్నామో, అట్టి యధికారమును ధర్మము మరియు పురుషార్థముతో యథావతుగా సాధించుము.

15. O sagacious king, we establish thee on the Earth in its centre in the post of a ruler, for granting us valuable substances!.

౧౮౯. ప్రమన్మహ ఇత్యస్య నోధా ఋషిః, ఇన్ద్రో దేవతా, విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
మనుష్యైర్విద్యాధర్మౌ వర్ధనీయావిత్యాహ. మానవులు విద్యను, ధర్మమును పెంపొందజేయవలయును.

౧౮౯ ప్ర మన్మహే శవసానాయ శూషమాఙ్గూషం గిర్వణసేఽఅఙ్గిరస్వత్।
సువృక్తిభిః స్తువత ఋగ్మియాయార్చామార్కం నరే విశ్రుతాయ ॥౧౬॥

ప. వి:-ప్ర, మన్మహే, శవసానాయ, శూషమ్, ఆఙ్గూషమ్, గిర్వణసే, అఙ్గిరస్వత్, సువృక్తిభిరితి సువృక్తి + భిః, స్తువతే, ఋగ్మియాయ, అర్చామ, అర్కమ్, నరే, విశ్రుతాయేతి వి + శ్రుతాయ.॥౧౬॥

పదార్థః :-(ప్ర) (మన్మహే) యాచామహే. మన్మహ ఇతి యాఞ్చాకర్మా నిఘం. 3.౧౯. (శవసానాయ) విజ్ఞానాయ (శూషమ్) బలమ్ (ఆఙ్గూషమ్) విద్యాశాస్త్రబోధమ్. ఆఙ్గూష ఇతి పదనా. నిఘం. ౪.౨. (గిర్వణసే) గిరః సుశిక్షితా వాచో వనన్తి సంభజన్తి వా తస్మై (అఙ్గిరస్వత్) ప్రాణవత్ (సువృక్తిభిః) సుష్ఠు వృజతే దోషాన్ యాసు క్రియాసు తాభిః (స్తువతే) యః శాస్త్రార్థాన్ స్తౌతి (ఋగ్మియాయ) యో ఋచో మినోత్యధీతే తస్మై (అర్చామ)

సత్కార్యావు (అర్కమ్) అర్చనీయమ్ (నరే) నాయకాయ (విశ్రుతాయ) విశేషేణ శ్రుతా గుణా యస్మింస్తస్మై. ॥౧౬॥

అన్వయః:-హే మనుష్యాః! యథా వయం సువృక్తిభిః శవసానాయ గిర్వణసే ఋగ్మియాయ విశ్రుతాయ స్తువతే నరేఽఙ్గిరస్వదాఙ్గూషం శూషం ప్రమన్మహే ఏవమర్కమర్చామ. తథైతం ప్రతి యూయమపి వర్తధ్వమ్.॥౧౬॥

భావార్థః:-అత్రోపమావాచకలుప్తోపమాలంకారౌ. మనుష్యైః సత్కరణీయస్య సత్కారం నిరాదరణీయస్య నిరాదరం కృత్వా విద్యాధర్మౌ సతతం వర్ధనీయౌ.॥౧౬॥

పదార్థము :- ఓ మానవులారా! మే మెట్లు (సువృక్తిభిః) దోషరహితములగు క్రియలచే (శవసానాయ) విజ్ఞానముకొరకు (గిర్వణసే) సుశిక్షిత వాణులతోగూడ (ఋగ్మియాయ) ఋచల [ఋక్కుల] ను చదువువాడు (విశ్రుతాయ) ఉత్తమ గుణశాలియని చెప్పబడువాడు (స్తువతే) శాస్త్రముల అర్థములను తెలుపు (నరే) నాయకుడగువానికొరకు (అఙ్గిరస్వత్) ప్రాణములవంటి (ఆఙ్గూషమ్) విద్య మరియు శాస్త్రబోధనా రూపమగు (శూషమ్) బలమును (ప్ర, మన్మహే) కోరుచుందుమో మరియు (అర్కమ్) పూజనీయుడవగు నిన్ను (అర్చామ) సత్కరించు చున్నామో, అటులనే ఈ విద్వాంసునియెడ మీరును వర్తించుడు. ॥౧౬॥

భావార్థము :- ఈ మంత్రమున ఉపమా మరియు వాచకలుప్తోపమాలంకారములు గలవు. మానవులు సత్కరించదగినవారిని సత్కరించుచు, నిరాదరణమొనర్చదగినవారిని నిరాదరణమొనర్చుచు విద్య మరియు ధర్మములను నిరంతరము వృద్ధిపరచుచుండవలయును.॥౧౬॥

16. O men, just as we, with sinless acts, for the ske of knowledge, the reciters in well-trained utterances of vedic verses, replete with instructions, expatiate on religious lore, and long for the hero, the force of knowledge, and scriptures, dear like vital breath, and honour this venerable person, so should ye!.

౧౮౧౦. ప్ర వ ఇత్యస్య నోధా ఋషిః, ఇన్ద్రో దేవతా, నిచృత్త్రిష్టుప్, ఛన్దః, ధైవతః స్వరః.

అథ కే పితరః సన్తీత్యాహ. ఎవరు పితరులు?

౧౮౧౦ ప్ర వో మహే మహి నమో భరధ్వమాఙ్గూష్యꣳ శవసానాయ సామ ।
యేనా నః పూర్వే పితరః పదజ్ఞా అర్చన్తో అఙ్గిరసో గా అవిన్దన్ ॥౧౭॥

ప.వి:- ప్ర, వః, మహే, మహి, నమః, భరధ్వమ్, ఆఙ్గూష్యమ్, శవసానాయ, సామ, యేన, నః, పూర్వే, పితరః, పదజ్ఞా ఇతి పద + జ్ఞాః, అర్చన్తః అఙ్గిరసః, గాః, అవిన్దన్ ॥౧౭॥

పదార్థః :-(ప్ర) (వః) యుష్మభ్యమ్ (మహే) మహతే (మహి) మహత్సత్కారార్థమ్ (నమః) సత్కర్మాన్నం వా (భరధ్వమ్) ధరత (ఆఙ్గూషమ్) ఆఙ్గూషాయ సత్కారాయ బలాయ వా హితమ్ (శవసానాయ) బ్రహ్మచర్యసుశిక్షాభ్యాం శరీరాత్మబలయుక్తాయ (సామ) సామవేదమ్ (యేన) అత్ర సంహితాయామితి దీర్ఘః. (నః) అస్మాకమస్మాన్ వా (పూర్వే) పూర్వజాః (పితరః) పాలకా జ్ఞానినః (పదజ్ఞాః) యే పదం జ్ఞాతవ్యం ప్రాపణీయమాత్మ స్వరూపం జానన్తి తే (అర్చన్తః) సత్క్రియాం కుర్వన్తః (అఙ్గిరసః) సర్వస్యాః సృష్టేర్విద్యాఙ్గ విదః (గాః) సుశిక్షితా వాచః (అవిన్దన్) లభ్యేరన్.॥౧౭॥

అన్వయః :- యే మనుష్యాః! యథా పదజ్ఞా నోఽస్మానర్చన్తోఽఙ్గిరసః పూర్వే నః పితరో యేన మహే శవసానాయ వశ్చాఽఽఙ్గూష్యం సామగాశ్చావిన్దన్ తేన తేభ్యో యూయం మహి నమః ప్రభరధ్వమ్.॥౧౭॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యాః! యే విద్వాంసో యుష్మాన్ విద్యాసుశిక్షాభ్యాం విపశ్చితో ధార్మికాన్ కుర్యుస్తానేవ పూర్వాఽధీతవిద్యాన్ పితౄన్ విజానీత.॥౧౭॥

పదార్థము :- ఓ మానవులారా! ఎట్లు (పదజ్ఞాః) తెలిసికొన లేదా పొందదగిన ఆత్మస్వరూపమును దెలిసికొనువారు (నః) మమ్ము (అర్చన్తః) సత్కారమొనర్చుచు (అఙ్గిరసః) సమస్త సృష్టి విద్యను, దాని అవయవాంగములను ఎరుగువారు (పూర్వే) పూర్వజులునగు (పితరః) రక్షకులైన జ్ఞానులు (యేన) ఎద్దానిచే (మహే) గొప్ప (శవసానాయ) బ్రహ్మచర్యము మరియు ఉత్తమ శిక్షణద్వారా శరీరాత్మల బలములచే గూడినవారు (వః) మీకొరకు (ఆఙ్గూషమ్) సత్కారము లేదా బలముకొరకు ఉపయోగించుకొను (సామ) సామవేదము మరియు (గాః) ఉత్తమశిక్షితమగు వాణులను (అవిన్దన్) ప్రాప్తించుకొందురో, వానివల్లనే మీరు (మహి) గొప్ప సత్కారముకొరకు (నమః) ఉత్తమ కర్మ లేదా అన్నమును (ప్ర, భరధ్వమ్) ధారణ మొనర్చుడు. ॥౧౭॥

భావార్థము :-ఇందు వాచకలుప్తోపమాలంకార మున్నది. ఓ మానవులారా! ఏ విద్వాంసులు మీకు విద్య మరియు ఉత్తమ శిక్షణచే పండితునిగ, ధర్మాత్మునిగ నొనర్చెదరో వారినే మొదట చెప్పుకొనదగిన పితరులని మీరు తెలిసికొనుడు.॥౧౭॥

17. O men, just as the knowers of the true nature of soul, showing respect unto us, knowing all the branches of the science of creation, and learned ancestors, for the great man imbued with physical and spiritual force, and for you, grant us disciplined speech and the knowledge of the Sama Veda, highly useful for the attainment of strength, unto them should ye show respect and offer food!.

౧౮౧౧.ఇచ్ఛన్తీత్యస్య దేవశ్రవా దేవవాతశ్చ భారతావృషీ,ఇన్ద్రో దేవతా,నిచృత్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథాప్తలక్షణమాహ. ఆప్తుని లక్షణము?

౧౮౧౧ ఇచ్ఛన్తి త్వా సోమ్యాసః సఖాయః సున్వన్తి సోమం దధతి ప్రయాఀసి ।

తితిక్షన్తే అభిశస్తిం జనానామిన్ద్ర త్వదా కశ్చన హి ప్రకేతః ॥౧౮॥

ప.వి:-ఇచ్ఛన్తి, త్వా, సోమ్యాసః, సఖాయః సున్వన్తి, సోమమ్, దధతి, ప్రయాఀసి, తితిక్షన్తే, అభిశస్తి మిత్యభి + శస్తిమ్, జనానామ్, ఇన్ద్ర, త్వత్, ఆ, కః, చన, హి, ప్రకేత ఇతి ప్ర + కేతః ॥౧౮॥

పదార్థః:-(ఇచ్ఛన్తి) (త్వా) త్వామ్ (సోమ్యాసః) సోమేష్వైశ్వర్యాదిషు సాధవః (సఖాయః) సుహృదః సన్తః (సున్వన్తి) నిష్పాదయన్తి (సోమమ్) ఐశ్వర్యాదికమ్ (దధతి) ధరన్తి (ప్రయాంసి) కమనీయాని విజ్ఞానాదీని (తితిక్షన్తే) సహన్తే (అభిశస్తిమ్) దుర్వచనవాదమ్ (జనానామ్) మనుష్యాణామ్ (ఇన్ద్ర) రాజన్! (త్వత్) తవ సకాశాత్ (ఆ) సమన్తాత్ (కః) (చన) అపి (హి) యతః (ప్రకేతః) ప్రకృష్టా కేతా ప్రజ్ఞా యస్య సః.॥౧౮॥

అన్వయః:-హే ఇన్ద్ర! హే సోమ్యాసః సఖాయః సోమం సున్వన్తి ప్రయాంసి దధతి, జనానామభిశస్తిమా తితిక్షన్తే చ తాంస్త్వం సతతం సత్కురు హి యతస్త్వత్ప్రకేతః కశ్చన నాస్తి తస్మాత్సర్వే త్వా త్వామిచ్ఛన్తి ॥౧౮॥

భావార్థః:-హే మనుష్యా! ఇహ నిన్దాస్తుతిహానిలాభాదీన్ తితిక్షవః పురుషార్థినః సర్వైః సహ మైత్రీమాచరన్త ఆప్తాః స్యుస్తే సర్వైః సేవనీయాః సత్కర్తవ్యాశ్చ త ఏవ సర్వేషామధ్యాపకా ఉపదేష్టారశ్చ స్యుః. ॥౧౮॥

పదార్థము :- (ఇన్ద్ర) సభాధ్యక్షుడవగు ఓ రాజా! ఎవరు (సోమ్యాసః) ఐశ్వర్యము పొందుటయందు ఉత్తమ స్వభావముగలవారు (సఖాయః) మిత్రులై (సోమమ్) ఐశ్వర్యాదులను (సున్వన్తి) సాధింతురో (ప్రయాంసి) కోరదగిన విజ్ఞానాది గుణములను (దధతి) ధరించుచున్నారో మరియు (జనానామ్) మానవులయొక్క (అభిశస్తిమ్) దుర్వ్యసనములను, వాదవివాదములను (ఆ, తితిక్షన్తే) చక్కగా సహించుచుండెదరో, వారిని నీవు నిరంతరము సత్కరించుచుండుము (హి) ఈ కారణమున (త్వత్) నీకన్న (ప్రకేతః) ఉత్తమబుద్ధిశాలురు (కః, చన) ఎవ్వరును ఉండరు. కావున (త్వా) సమస్త ప్రజలు నిన్ను (ఇచ్ఛన్తి) కోరుచుందురు. ॥౧౮॥

భావార్థము :-ఈ ప్రపంచములో ఏ మానవులు నిందాస్తుతులను, హానిలాభములు మున్నగువానిని సహించు పురుషార్థపరులై అందరియెడ మిత్రత్వము నాచరించుచు ఆప్తవరులైయుందురో, అట్టివారే అందరకు సేవించదగిన మరియు సత్కరించదగినవారై యుందురు. మరియు నట్టివారే అందరకు అధ్యాపకులు, ఉపదేశకులు ఐయుండవలెను.॥౧౮॥

18.O king, honour those, who are affluent, friendly, gleaners of might, masters of knowledge, silent endurers of the abuses of the people. None is wiser than thee, hence all long for thee!.

౧౮౧౨.న త ఇత్యస్య దేవశ్రవా దేవవాతశ్చ భారతావృషీ, ఇన్ద్రో దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునః సభాధ్యక్షః కిం కుర్యాదిత్యాహ. సభాధ్యక్షుడైన రాజు ఏమి చేయవలయును?

౧౮౧౨ న తే దూరే పరమా చిద్రజాంస్యా తు ప్ర యాహి హరివో హరిభ్యామ్।
స్థిరాయ వృష్ణే సవనా కృతేమా యుక్తా గ్రావాణః సమిధానే అగ్నౌ ॥౧౯॥

ప.వి:- న, తే, దూరే, పరమా, చిత్, రజాంసి, ఆ, తు, ప్ర, యాహి, హరివ ఇతి హరి + వః, హరిభ్యామితి హరి + భ్యామ్, స్థిరాయ, వృష్ణే, సవనా, కృతా, ఇమా, యుక్తాః, గ్రావాణః, సమిధాన ఇతి సమ్ + ఇధానే, అగ్నౌ.॥౧౯॥

పదార్థః :-(న) నిషేధే (తే) తవ సకాశాత్ (దూరే) విప్రకృష్టే (పరమా) పరమాణి దూరస్థాని (చిత్) అపి (రజాంసి) స్థానాని (ఆ) (తు) హేతౌ (ప్ర) (యాహి) గచ్ఛ (హరివః) ప్రశస్తౌ హరీ విద్యేతే యస్య తత్సమ్బుద్ధౌ (హరిభ్యామ్) ధారణాకర్షణవేగగుణైర్యుక్తాభ్యాం తురఙ్గాభ్యాం జలాఽగ్నిభ్యాం వా (స్థిరాయ) (వృష్ణే) సుఖసేచకాయ పదార్థాయ (సవనా) ప్రాతఃసవనాదీని కర్మాణి (కృతా) కృతాని (ఇమా) ఇమాని (యుక్తాః) ఏకీభూతాః (గ్రావాణః) గర్జనాకర్తారో మేఘాః. గ్రావేతి మేఘ నా.. నిఘం. ౧.౧౦. (సమిధానే) సమిధ్యమానే. అత్ర యకోలుక్ (అగ్నౌ). ॥౧౯॥

అన్వయః :- హే హరివో రాజన్! యథా సమిధానేఽగ్నౌ ఇమా సవనా కృతా తు గ్రావాణో యుక్తా భూత్వాఽఽగచ్ఛన్తి తథా స్థిరాయ వృష్ణే హరిభ్యామాప్రయాహి. ఏవం కృతే పరమా చిద్రజాంసి తే దూరే న భవన్తి.॥౧౯॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే విద్వాంసో! యథా పావకేనోత్పాదితా వర్షితా మేఘాః పృథివ్యాః సమీపే భవన్త్యాకర్షణేన దూరమపి గచ్ఛన్తి, తథాఽగ్న్యాదియానైర్గమనే కృతే కోపి దేశో దూరే న భవతి. ఏవం పురుషార్థం కృత్వాఽలమైశ్వర్యాణి జనయత.॥౧౯॥

పదార్థము:-(హరివః) ప్రశస్తమగు అశ్వములు గలిగిన ఓ రాజా! ఎట్లు (సమిధానే) ప్రదీప్తమొనర్చబడిన (అగ్నౌ) అగ్నియందు (ఇమాః, సవనా) ఈ ప్రాతఃకాలసవనము మున్నగు యజ్ఞకర్మలు (కృతా) చేయబడుచుండునో (తు) ఈ హేతువుచేతనే (గ్రావాణః) గర్జనమొనర్చుచుండు మేఘములు (యుక్తాః) కలసికట్టుగా వచ్చుచుండునో, అదేవిధముగ (స్థిరాయ) దృఢమగు (వృష్ణే) సుఖదాయకములగు విద్య మున్నగు పదార్థములకై (హరిభ్యామ్) ధారణాకర్షణములచే, వేగవంతములగు అశ్వముల లేదా జలము మరియు అగ్నిచే (ఆ, ప్ర, యాహి) శ్రేష్ఠముగారమ్ము. ఇట్లొనర్చుటచే (పరమా) దూరస్థములు (చిత్) కూడ (రజాంసి) స్థానములు (తే) నీకు (దూరే) దూరము (న) కాజాలవు.॥౧౯॥

భావార్థము :- ఈ మంత్రమున వాచక లుప్తోపమాలంకారముగలదు. ఓ విద్వాంసులారా! ఏవిధముగా అగ్నిచే నుత్పన్నమైన వర్షమేఘములు పృథివికి సమీపస్థములై, ఆకర్షణముద్వారా దూరముకూడా వెళ్ళుచుండునో, అటులనే అగ్నియానములద్వారా ప్రయాణమొనర్చుటచే ఏదేశమును దూరమైయుండదు. ఈ విధముగా పురుషార్థముల నొనర్చి సంపూర్ణైశ్వర్యముల నుత్పన్నమొనర్చుడు.॥౧౯॥

19. O king, just as in the kindled fire these morning yajnas are performed, whereby the clouds come together, so come thou hither in conveyances moved by water and fire for acquiring permanent happiness. In this way even the distant place are not far for thee!.

౧౮౧౩. అషాఢమిత్యస్య గోతమ ఋషిః, సోమో దేవతా, నిచృత్‌త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ రాజధర్మవిషయమాహ. రాజధర్మ విషయము చెప్పెను.

౧౮౧౩ అషాఢం యుత్సు పృతనాసు పప్రిం స్వర్షామప్సాం వృజనస్య గోపామ్।
భరేషుజాం సుక్షితిం సుశ్రవసం జయన్తం త్వామను మదేమ సోమ ॥౨౦॥

ప.వి:-అషాఢమ్, యుత్స్వితి యుత్ + సు, పృతనాసు, పప్రిమ్, స్వర్షామ్, స్వఃసామితి స్వః + సామ్, అప్సామ్, వృజనస్య, గోపామ్, భరేషుజామితి భరేషు + జామ్, సుక్షితిమితి సు + క్షితిమ్, సుశ్రవసమితి సు + శ్రవసమ్, జయన్తమ్, త్వామ్, అను, మదేమ, సోమ॥౨౦॥

పదార్థః :-(అషాఢమ్) సోఢుమనర్హమ్ (యుత్సు) యుద్ధేషు (పృతనాసు) మనుష్యసేనాసు (పప్రిమ్) పూర్ణబలవిద్యం పాలకం వా (స్వర్షామ్) యః స్వః సుఖం సనతి సమ్భజతి తమ్ (అప్సామ్) యో௨పో జలాని ప్రాణాన్ సనోతి దదాతి తమ్ (వృజనస్య) బలస్య (గోపామ్) రక్షకమ్ (భరేషుజామ్) భరేషు భరణీయేషు సఙ్గ్రామేషు జేతారమ్ (సుక్షితిమ్) శోభనా క్షితిః పృథివీరాజ్యం యస్య తమ్. క్షితిరితి పృథివీ నా...నిఘం..౧.౧. (సుశ్రవసమ్) శోభనాని శ్రవాంస్యన్నాని యశాంసి వా యస్య తమ్ (జయన్తమ్) శత్రూణాం విజేతారమ్ (త్వామ్) (అను) పశ్చాత్ (మదేమ) (సోమ) సకలైశ్వర్యసమ్పన్న!.॥౨౦॥

అన్వయః:- హే సోమ రాజన్ సేనాపతే వా వయం యం యుత్స్వషాఢం పృతనాసు పప్రిం స్వర్షామప్సాం వృజనస్య గోపాం భరేషుజాం సుక్షితిం సుశ్రవసం జయన్తం త్వామను మదేమ.॥౨౦॥

భావార్థః:- యస్య రాజ్ఞః సేనాపతేర్వోత్తమస్వభావేన రాజసేనాః ప్రజాజనాః ప్రీతాః స్యుర్యేషు ప్రీతేషు రాజా ప్రీతః స్యాత్తత్ర ధ్రువో విజయో నిశ్చలం పరమైశ్వర్యం పుష్కలా ప్రతిష్ఠా చ భవతి.॥౨౦॥

పదార్థము :-(సోమ) సమస్తైశ్వర్యయుక్తుడవగు నో రాజా! లేదా సేనాపతీ! మేము (యుత్సు) యుద్ధములందు (అషాఢమ్) సహింపసాధ్యముగాని (పృతనాసు) మనుష్య సైన్యములందు (పప్రిమ్) విద్యాయుక్తమగు పూర్ణబలము గలవాడవు లేక రక్షకుడవు (స్వర్షామ్) సుఖముల సేవించువాడవు, లేక (అప్సామ్) జలములను లేక ప్రాణముల నిచ్చువాడవు (వృజనస్య) బలముయొక్క (గోపామ్) రక్షకుడవు (భరేషుజామ్) ధారణమొనర్పదగు సంగ్రామములందు జయించువాడవు (సుక్షితిమ్) సుందరమగు పృథివీరాజ్యముగలవాడవు (సుశ్రవసమ్) చక్కని అన్నము లేక కీర్తితోగూడ (జయన్తమ్) శత్రువులను జయించువాడవగు (త్వామ్) నిన్ను (అనుమదేమ) అనుమోదించెదముగాక!॥౨౦॥

భావార్థము :-ఏ రాజు మరియు సేనాపతియొక్క ఉత్తమ స్వభావములచే రాజపురుషులు, సైన్యములు, ప్రజలెల్లరును ప్రసన్నతతో నుందురో, నెవరిప్రసన్నతయందే రాజు ప్రసన్నుడై యుండగలడో అచ్చట దృఢవిజయము, ఉత్తమ నిశ్చలైశ్వర్యములు, మరియు చక్కని ప్రతిష్ఠ గలుగ గలదు.॥౨౦॥

20. Invincible in fight, saviour of armies, giver of happiness, giver of life, protector of might, winner of battles, sovereign lord of the Earth, exeeding famous, victor, in thee may we rejoice, O King!.

౧౮౧౪.సోమ ఇత్యస్య గోతమ ఋషిః, సోమో దేవతా, భురిక్ పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౧౪ సోమో ధేనుగ్ం సోమో అర్వన్తమాశుగ్ం సోమో వీరం కర్మణ్యం దదాతి।

సాదన్యం విదథ్యగ్ం సభేయం పితృశ్రవణం యో దదాశదస్మై ॥౨౧॥

ప.వి:-సోమః, ధేనుమ్, సోమః, అర్వన్తమ్, ఆశుమ్, సోమః వీరమ్, కర్మణ్యమ్, దదాతి, సాదన్యమ్, సదన్యమితి సదన్యమ్, విదథ్యమ్, సభేయమ్, పితృశ్రవణమితి పితృ + శ్రవణమ్, యః, దదాశత్, అస్మై.॥౨౧॥

పదార్థః :- (సోమః) ఐశ్వర్యవాన్ (ధేనుమ్) విద్యాధారాం వాచమ్ (సోమః) సత్యాచారే ప్రేరకః (అర్వన్తమ్) వేగేన గచ్ఛన్తమశ్వమ్ (ఆశుమ్) మార్గాన్ సద్యోఽశ్నువన్తమ్ (సోమః) శరీరాత్మబలమ్ (వీరమ్) శత్రుబలాని వ్యాప్నువన్తమ్ (కర్మణ్యమ్) కర్మణా సమ్పన్నమ్ (దదాతి) (సాదన్యమ్) సాదనేషు స్థాపనేషు సాధుం (విదథ్యమ్) విదథే యజ్ఞే సాధుమ్ (సభేయమ్) సభాయాం సాధుమ్ (పితృశ్రవణమ్) పితుః సకాశాచ్ఛ్రవణం యస్య తమ్ (యః)(దదాశత్) దదాతి (అస్మై) సోమాయ రాజ్ఞేఽధ్యాపకాయోపదేశకాయ వా.॥౨౧॥

అన్వయః:-యో మనుష్యోఽస్మై సోమాయోచితం దదాశత్తస్మై సోమో ధేనుం దదాతి సోమోఽర్వన్తమాశుం దదాతి సోమః కర్మణ్యం సాదన్యం విదథ్యం పితృశ్రవణం సభేయం వీరం చ దదాతి.॥౨౧॥

భావార్థః:-యేఽధ్యాపకోపదేశకా! రాజపురుషా! వా సుశిక్షితాం వాచమగ్న్యాదితత్త్వవిద్యాం పురుషజ్ఞానం సభ్యతాఞ్చ సర్వేభ్యః ప్రదద్యుస్తే సర్వైః సత్కర్తవ్యాః స్యుః ॥౨౧॥

పదార్థము:- (యః) ప్రజలయందలి ఏ మనుష్యుడు (అస్మై) ధర్మిష్ఠుడగు ఈ రాజు లేదా అధ్యాపకుడు లేక ఉపదేశకునకు ఉచిత పదార్థములను (దదాతి) ఇచ్చుచున్నాడో, ఆతనికి (సోమః) సత్యాచరణమున ప్రేరణ నొనర్చునట్టి రాజు మున్నగువారు (అర్వన్తమ్) వేగముగా నడచునట్టి మరియు (ఆశుమ్) మార్గమును శీఘ్రముగా వ్యాప్తపరచు [శీఘ్రముగా దాటు] అశ్వము నిచ్చును. మరియు (సోమః) శారీరిక, ఆత్మిక బలములతో గూడిన రాజు మున్నగు (కర్మణ్యమ్) కర్మయుక్తుడగు పురుషార్థి (సాదన్యమ్) కూర్చుండజేయుటయందు ప్రవీణుడు (విదథ్యమ్) యజ్ఞకర్మలందు కుశలుడు (పితృశ్రవణమ్) ఆచార్యులు, పితరులచే విద్యనభ్యసించువాడు (సభేయమ్) సభయందు కూర్చుండదగిన (వీరమ్) శత్రువుల బలములందు వ్యాప్తమగు శూరవీరులను ఇచ్చుచున్నాడు.॥౨౧॥

భావార్థము :- ఏ అధ్యాపకుడు, ఉపదేశకుడు లేక రాజపురుషుడు సుశిక్షితవాణి, అగ్న్యాదుల తత్త్వవిద్య, పురుషజ్ఞానము మరియు సభ్యతను సమస్త ప్రజలకు ప్రదానమొనర్చెదరో, వారెల్లరును సత్కరించ యోగ్యులగుదురు. ॥౨౧॥

21. To him who reveres the king, teacher or preacher, he gives speech, full of learning, wealth, conducive to truthful conduct, a fleet steed, a brave son, active in duties, well-mannered, skilled in the performance of sacrifice (yajna), recipient of knowledge from his father, and competent in council.

౧౮౧౫. త్వమిత్యస్య గోతమ ఋషిః, సోమో దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౧౫ త్వమిమా ఓషధీః సోమ విశ్వాస్త్వమపో అజనయస్త్వఙ్గాః ।
త్వమా తతన్థోర్వన్తరిక్షం త్వం జ్యోతిషా వి తమో వవర్థ॥౨౨॥

ప. వి:- త్వమ్, ఇమాః, ఓషధీః, సోమ, విశ్వాః, త్వమ్, అపః, అజనయః, త్వమ్, గాః, త్వమ్, ఆ, తతన్థ, ఉరు, అన్తరిక్షమ్, త్వమ్, జ్యోతిషా, వి, తమః, వవర్థ ॥౨౨॥

పదార్థః :-(త్వమ్) (ఇమాః) (ఓషధీః) సోమాద్యాః (సోమ) సోమవల్లీవ సర్వరోగవినాశక! (విశ్వాః) సర్వాః (త్వమ్) (అపః) జలాని కర్మ వా (అజనయః) జనయేః (త్వమ్) (గాః) పృథివీర్ధేనూః వా (త్వమ్) (ఆ) (తతన్థ) తనోషి (ఉరు) బహు (అన్తరిక్షమ్) జలమాకాశం వా (త్వమ్) (జ్యోతిషా) ప్రకాశేన (వి) (తమః) అన్ధకారం రాత్రిమ్ (వవర్థ) వృణోషి ॥౨౨॥

అన్వయః :-హే సోమ రాజన్! యస్త్వం విశ్వా ఇమా ఓషధీస్త్వం సూర్యఇవాఽపస్త్వం గాశ్చాఽజనయస్త్వం సూర్య ఉర్వన్తరిక్షమా తతన్థ సవితా జ్యోతిషా తమ ఇవ న్యాయేనాఽన్యాయం వివవర్థ, స త్వమస్మాభిర్మాననీయోఽసి. ॥౨౨॥

భావార్థః :- యే జనా ఓషధ్యో రోగానివ దుఃఖాని హరన్తి ప్రాణా ఇవ బలం జనయన్తి యే రాజజనాః సూర్యో రాత్రిమివాఽధర్మాఽవిద్యాఽన్ధకారం నివర్తయన్తి తే జగత్పూజ్యాః కుతో న స్యుః. ॥౨౨॥

పదార్థము :-(సోమ) ఉత్తమ సోమవల్లి ఓషధులవలె రోగనాశకుడవునగు నో రాజా! (త్వమ్) నీవు (ఇమాః) ఈ (విశ్వాః) సమస్త (ఓషధీః) సోమలత మున్నగు ఓషధులను (త్వమ్) నీవు సూర్యునివలె (అపః)

జలములను లేక కర్మలను మరియు (త్వమ్) నీవు (గాః) పృథివి లేక గోవులను (అజనయః) ఉత్పన్నము లేక ప్రకటమొనర్చుము (త్వమ్) నీవు సూర్యునివలె (ఉరు) అధికముగ (అన్తరిక్షమ్) అవకాశము [ఆకాశము]ను (ఆతతన్థ) ఎట్లు విస్తృతపరచుచున్నావో (త్వమ్) నీవు సూర్యునివలె (జ్యోతిషా) ప్రకాశముతో (తమః) అంధకారమును అణచివేయుదువో, అదేవిధముగ న్యాయముచే అన్యాయమును (వి, వవర్థ) ఆచ్ఛాదితమొనర్చెదవు కావున నీవు మాకు మాననీయుడవై యున్నావు.॥౨౨॥

భావార్థము :- ఏ మనుష్యులు ఔషధములు రోగములనువలె దుఃఖములను హరించెదరో, ప్రాణములవలె బలమును ప్రకటపరచెదరో మరియు ఏ రాజపురుషులు సూర్యుడు రాత్రినివలె అధర్మము, అవిద్యయను అంధకారమును నివారించెదరో అట్టివారు జగత్తునకు పూజనీయులగుదురు. ॥౨౨॥

22. These herbs, these milch-kine, and these running waters, all these, O Soma, Thou hast generated. The spacious firmament hast Thou expanded, and with light hast Thou dispelled the darkness!.

౧౦౧౬. దేవేనేత్యస్య గోతమ ఋషిః, సోమో దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యాదియే.

౧౦౧౬ దేవేన నో మనసా దేవ సోమ రాయో భాగꣳ సహసావన్నభి యుధ్య ।

మా త్వా తనదీశిషే వీర్యస్యోభయేభ్యః ప్ర చికిత్సా గవిష్టౌ ॥౨౩॥

ప. వి:-దేవేన, నః, మనసా, దేవ, సోమ, రాయః, భాగమ్, సహసావన్నితి సహసా + వన్, అభి, యుధ్య, మా, త్వా, ఆ, తనత్, ఈశిషే, వీర్యస్య, ఉభయేభ్యః, ప్ర, చికిత్స, గవిష్టావితి గో+ఇష్టౌ ॥౨౩॥

పదార్థః:- (దేవేన) దివ్యగుణకర్మస్వభావయుక్తేన (నః) అస్మభ్యమ్ (మనసా) (దేవ) దివ్యగుణ సమ్పన్న (సోమ) అఖిలైశ్వర్యప్రాపక! (రాయః) ధనస్య (భాగమ్) సేవనీయమంశమ్ (సహసావన్) సహోఽధికం బలం విద్యతే యస్య తత్సమ్బుద్ధౌ. అత్ర ప్రథమార్థే తృతీయాయా అలుక్. (అభి) అభిముఖ్యే (యుధ్య) యోధయ గమయ. అత్ర అన్తర్భావితణ్యర్థః యుధ్యతిర్గతికర్మా. నిఘం ౨.౧౪ (మా) నిషేధే (త్వా) త్వామ్ (ఆ) (తనత్) సఙ్కుచేత్. అత్రోపసర్గాచ్ఛాదైర్ఘ్య ఇత్యాద్యప్రాప్తషియుపాఠా త్తనుధాతోః స్వగణే లేట్ ప్రయోగః (ఈశిషే) సమర్థో భవతి (వీర్యస్య) వీరకర్మణః. అత్రాధీగర్థదయేశాం కర్మణి

౨.౩.౫౨. ఇతి కర్మణి షష్ఠీ (ఉభయేభ్యః) ఐహికపారమార్థికసుఖేభ్యః (ప్ర) (చికిత్స) రోగనివారణాయేవ విఘ్ననివారణోపాయం కురు. అత్ర సంహితాయామితి దీర్ఘః (గవిష్టౌ) గోః స్వర్గస్య సుఖవిశేషస్యేష్టావిచ్ఛాయాం సత్యామ్. ౹౨౩౹౹

అన్వయః:- హే సహసావన్త్సోమదేవ రాజన్! యస్త్వం దేవేన మనసా రాయో భాగం నోఽభియుధ్య యతస్త్వం వీర్యస్యేశిషే త్వా కశ్చిన్మా ఆతనత్ స త్వం గవిష్టావుభయేభ్యః ప్రచికిత్స. ౹౨౩౹౹

భావార్థః:- రాజాదివిద్వద్భిః కపటాదిదోషాన్ విహాయ శుద్ధేన భావేన సర్వేభ్యః సుఖమభిలష్య వీర్యం వర్ధనీయం యేన దుఃఖనివృత్తిః సుఖవృద్ధిరిహాముత్ర చ స్యాత్తత్ర సతతం ప్రయతితవ్యమ్. ౹౨౩౹౹

పదార్థము :- (సహసావన్) అధికతమ సేనాబలములుగల (సోమ) సంపూర్ణైశ్వర్యములుగలిగిన (దేవ) దివ్యగుణయుక్తుడవగు నో రాజా! ఏ నీవు (దేవేన) ఉత్తమగుణకర్మస్వభావములతో గూడిన (మనసా) మనస్ఫూర్తిగా (రాయః) ధనముల (భాగమ్) అంశమును (నః) మాకొరకు (అభియుధ్య) అన్నివైపులనుండి లభింపజేయుము. అందువల్ల నీవు (వీర్యస్య) వీరకర్మలొనర్చుటకు (ఈశిషే) సమర్థవంతుడవగుదువు. దీనిచే (త్వా) నిన్నెవరును (మా, ఆ, తనత్) అణచివేయలేరు. కావున నీవు (గవిష్టౌ) సుఖేచ్ఛకు హేతువగు (ఉభయేభ్యః) ఇహ పరలోక సుఖములకై (ప్ర, చికిత్స) రోగనివారణమునకు వలె విఘ్నములను దొలగించుటకు ఉపాయముల నొనర్చుము. ౹౨౩౹౹

భావార్థము :-రాజు మున్నగు విద్వాంసులు కపటము మున్నగు దోషములను వదలి పవిత్రభావముతో అందరి సుఖములను వృద్ధిపరచుచు, దుఃఖనివృత్తి, సుఖప్రవృత్తికొరకు ఇహ, పరలోక సౌఖ్యములకై నిరంతరము ప్రయత్నించవలయును. ౹౨౩౹౹

23. O King, possessing a strong army, might, and fine attributes, with thy godly spirit, win for us a share of riches!.

Thou art the lord of valour, let none subdue thee. With a desire for extreme happiness, in this world and the next, remove our impediments just as a disease is removed.

౧౮౧౭. అష్టావిత్యస్యాఽఽఙ్గిరసో హిరణ్యస్తూప ఋషిః,సవితా దేవతా, భురిక్ పఙ్క్తిశ్ఛన్దః,పంచమః స్వరః.

అథ సూర్యః కిం కరోతీత్యాహ.సూర్యుడేమి చేయుచున్నాడు?

౧౮౧౭ అష్టౌ వ్యఖ్యత్కకుభః పృథివ్యాస్త్రీ ధన్వ యోజనా సప్త సిన్ధూన్ ।

హిరణ్యాక్షః సవితా దేవ ఆగాద్దధద్రత్నా దాశుషే వార్యాణి ౹౨౪౹౹

ప.వి:-అష్టౌ, వి, అఖ్యత్, కకుభః, పృథివ్యాః, త్రీ, ధన్వ, యోజనా, సప్త, సిన్ధూన్, హిరణ్యాక్ష ఇతి హిరణ్య + అక్షః, సవితా, దేవః, ఆ, అగాత్, దధత్, రత్నా, దాశుషే వార్యాణి.॥౨౮॥

పదార్థః:-(అష్టౌ) (వి) (అఖ్యత్) విఖ్యాపయతి (కకుభః) సర్వా దిశః. కకుభ ఇతి దిఙ్నా... నిఘం. ౧.౬ (పృథివ్యాః) భూమేః సమ్బన్ధినీః (త్రీ) త్రీణి (ధన్వ) ధన్వేత్యన్తరిక్షనా.. నిఘం. ౧.౩. (యోజనా) యోజనాని (సప్త,సిన్ధూన్) భూమసముద్రమారభ్య మేఘాదూర్ధ్వాఽవయవపర్యన్తాన్ సాగరాన్ (హిరణ్యాక్షః) హిరణ్యాని జ్యోతీంషి అక్షీణీవ యస్య సః (సవితా) సూర్యః (దేవః) ద్యోతకః (ఆ) (అగాత్) ఆగచ్ఛతి (దధత్) దధానః సన్ (రత్నా) రమణీయాని పృథివీస్థాని (దాశుషే) దానశీలాయ జీవాయ (వార్యాణి) వర్తుం స్వీకర్తుం యోగ్యాని. ॥౨౮॥

అన్వయః:-హే మనుష్యాః! యథా హిరణ్యాక్షో దేవః సవితా దాశుషే వార్యాణి రత్నా దధత్ త్రీ ధన్వ యోజనా సప్త సిన్ధూన్ పృథివ్యా అష్టౌ కకుభో వ్యఖ్యదాగాచ్ఛ తథైవ యూయం భవత.॥౨౮॥

భావార్థః:-హే మనుష్యాః! యథా సూర్యేణ పృథివీమారభ్య ద్వాదశక్రోశపర్యన్తగురుత్వ లఘుత్వ యుతానాం సప్తవిధానామపామవయవాః సర్వా దిశశ్చ విభజ్యన్తే, వర్షాదినా సర్వేభ్యః సుఖం దీయతే, తథా శుభగుణకర్మస్వభావైర్దిగన్తాం కీర్తిం సమ్ప్రాద్య వివిధైశ్వర్యదానేన మనుష్యాదీన్ ప్రాణినః సతతం సుఖయత.॥౨౮॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! ఎట్లు (హిరణ్యాక్షః) నేత్రములవలె రూపములను దర్శింపజేయు జ్యోతులుగలవాడు (దేవః) ప్రేరకుడు (సవితా) సూర్యుడు (దాశుషే) దానశీల ప్రాణులకొరకు (వార్యాణి) స్వీకరించదగిన (రత్నా) పృథివియందలి ఉత్తమపదార్థములను (దధత్) ధారణమొనర్చుడు (త్రీ) మూడు (ధన్వ) అవకాశరూపములు (యోజనా) యోజనములు [౧౨ క్రోసులు] మరియు (సప్త) ఏడు (సిన్ధూన్) పృథివిసంబంధ సముద్రములు మొదలు మేఘములపై అవయవముల పర్యంతముగల ఏడుసముద్రములు మరియు (పృథివ్యాః) భూమికి సంబంధించిన (అష్టౌ) ఎనిమిది (కకుభః) దిశలను (వి, అఖ్యత్) ప్రసిద్ధముగా ప్రఖ్యాతమొనర్చునో, అదేవిధముగా మీరును అగుడు.॥౨౮॥

భావార్థము:-ఓ మానవులారా! ఏవిధముగా సూర్యునినుండి భూమివరకు పండ్రెండు క్రోసులపర్యంతము తేలికైన భారముతో గూడిన ఏడు విధములగు జలముల అవయవములు దిశలు విభజింప

బడుచున్నవో మరియు వర్షములు మున్నగు వానిచే సకల ప్రాణులకు సుఖమునీయబడుచుండునో, అదే విధముగా శుభగుణకర్మ స్వభావములచే దిశలందు కీర్తిని వ్యాపింపజేసి అనేక విధములగు ఐశ్వర్యముల నిచ్చుచు సర్వప్రాణులను సదా సుఖమున నుంచుడు.॥౨౪॥

24. The radiant, urging sun, comes giving choice treasures to the charitably disposed person. His brightness illumines the earth's eight directions, the three regions, and the seven rivers upto twelve miles.

౧౮౧౮.హిరణ్యపాణిరిత్యస్యాఙ్గిరసో హిరణ్యస్తూప ఋషిః,సవితా దేవతా,నిచృజ్జగతీ ఛన్దః,నిషాదః స్వరః.

పునస్తమేవ విసయమాహ. మరల నావిషయమే చెప్పబడినది.

౧౮౧౮ హిరణ్యపాణిః సవితా విచర్షణిరుభే ద్యావాపృథివీ అన్తరీయతే ।

అపామీవాం బాధతే వేతి సూర్యమభి కృష్ణేన రజసా ద్యామృణోతి॥౨౫॥

ప.వి:-హిరణ్యపాణిరితి హిరణ్య + పాణిః, సవితా, విచర్షణిరితి వి + చర్షణిః, ఉభే + ఇత్యుభే, ద్యావాపృథివీ ఇతి ద్యావాపృథివీ, అన్తః, ఈయతే, అప, అమీవామ్, బాధతే, వేతి, సూర్యమ్, అభి, కృష్ణేన, రజసా, ద్యామ్, ఋణోతి.॥౨౫॥

పదార్థః :-(హిరణ్యపాణిః) హిరణ్యం జ్యోతిః పాణిరివ యస్య సః (సవితా) ఐశ్వర్యప్రదః (విచర్షణిః) విశేషేణ దర్శకః(ఉభే)(ద్యావాపృథివీ) ప్రకాశభూమీ (అన్తః) మధ్యే) (ఈయతే) ప్రాప్య గచ్ఛతి (అప) దూరీకరణే (అమీవామ్) వ్యాధిరూపమన్ధకారమ్ (బాధతే) దూరీకరోతి (వేతి) అస్తమేతి (సూర్యమ్) సవితృలోకః. అత్ర విభక్తివ్యత్యయః (అభి) సర్వతః (కృష్ణేన) కృష్ణవర్ణేన (రజసా) అన్ధకారలక్షణేన (ద్యామ్) (ఋణోతి) గచ్ఛతి ప్రాప్నోతి. ఋణోతీతి గతికర్మా నిఘం.. ౨.౧౪.॥౨౫॥

అన్వయః :-హే మనుష్యాః! యో హిరణ్యపాణిర్విచర్షణిః సవితా సూర్యం యదోభే ద్యావా పృథివీ అన్తరీయతే తదాఽమీవామపబాధతే యదా చ వేతి తదా కృష్ణేన రజసా ద్యామభి ఋణోతి.తం యూయం విజానీత ॥౨౫॥

భావార్థః:-హే మనుష్యా! యథా సూర్యః సన్నిహితాంల్లోకానాకృష్య ధరతి తథైవాఽనేక లోకాఽలంకృతం సూర్యాదికం సర్వం జగదభివ్యాప్యాఽఽకృష్యేశ్వరో దధాతీతి యూయం విజానీత, నహీశ్వరమన్తరేణ సర్వస్య విధాతా ధర్తా అన్యః కశ్చిత్సమ్భవితుమర్హతి.॥౨౫॥

పదార్థము :- ఓ మానవులారా! ఎవడు (హిరణ్యపాణిః) హస్తములవలె జలములు మున్నగు వానిని గ్రహించు ప్రకాశరూప కిరణములచే గూడి (విచర్షణిః) విశేషించి, సర్వప్రాణులకు సమస్తమును చూపునట్టి (సవితా) సకల పదార్థముల ఉత్పత్తికి హేతువగు (సూర్యమ్) సూర్యలోకమున, ఎప్పుడు (ఉభే) ఉభయములగు (ద్యావాపృథివీ) ఆకాశము మరియు భూమికి (అన్తః) మధ్యన (ఈయతే) ఉదయించి తిరుగుచుండునో, అప్పుడు అతడు (అమీ,వామ్) వ్యాధిరూప అంధకారమును (అప, బాధతే) దూరము పారద్రోలును. మరియు ఎప్పుడు (వేతి) అస్తమయ సమయమున (కృష్ణేన) (రజసా) నల్లని అంధకార రూపమునుండి (ద్యామ్) ఆకాశమున (అభి, ఋణోతి) అన్నివైపులనుండి వ్యాప్తుడగుచున్నాడో అట్టి సూర్యుని మీరు తెలిసికొనుడు.॥౨౫॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ సూర్యుడు తన సమీపవర్తి లోకములను ఆకర్షణము ద్వారా ధారణమొనర్చుచున్నాడో, అదేవిధముగా అనేక లోకములచే శోభాయమానుడు, సూర్యాది సకల జగత్తునందు అన్నివైపుల వ్యాప్తమైయున్న పరమేశ్వరుడు సమస్తమును ఆకర్షణద్వారా మరియు ధారణమొనర్చుచున్నాడు. ఇట్లని మీరు తెలిసికొనుడు. ఏలన ఈశ్వరుడు గాక మరెవ్వరును దీనిని చేయజాలరు. సర్వస్రష్ట, ధర్త, హర్త యగుటకు ఆతడే సమర్థుడు.॥౨౫॥

25. The sun, the recipient of water with his rays, the radiant rays, the exhibitor of all substances, the creator of all edibles, rises and moves between the Heaven and Earth, and removes the disease of darkness.

At the time of setting it fills the atmosphere on all sides with dark night.

౧౮౧౯. హిరణ్యహస్త ఇత్యస్య ఆఙ్గిరసో హిరణ్యస్తూప ఋషిః, సవితా దేవతా,

విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౧౯ హిరణ్యహస్తో అసురః సునీథః సుమృడీకః స్వవాఀ యాత్వర్వాఙ్।

అపసేధ న్రక్షసో యాతుధానానస్థాద్దేవః ప్రతిదోషం గృణానః ॥౨౬॥

ప. వి:- హిరణ్యహస్త ఇతి హిరణ్య + హస్తః, అసురః, సునీథ ఇతి సు+నీథః, సుమృడీక ఇతి సు+మృడీకః, స్వవానితి స్వ+వాన్, యాతు, అర్వాఙ్, అపసేధన్నిత్యప+సేధన్, రక్షసః, యాతు ధానానితి యాతు+ధానాన్, అస్థాత్, దేవః, ప్రతిదోషమితి ప్రతి+దోషమ్, గృణానః.॥౨౬॥

పదార్థః :- (హిరణ్యహస్తః) హిరణ్యాని జ్యోతీంషి హస్తవదస్య సః (అసురః) ప్రక్షేప్తా (సునీథః) యః సుష్ఠు నయతి సః (సుమృడీకః) సుష్ఠు సుఖకరః (స్వవాన్) స్వే స్వకీయాః ప్రకాశాదయో గుణా విద్యన్తే యస్మిన్ సః. అత్ర దీర్ఘాదటి సమానపాదే అ. ౮.౩.౯. ఇతి రుత్వే భో భగో... ఇత్యనేన రోర్యాదేశే చ, హలి సర్వేషామితి లోపః (యాతు) ప్రాప్నోతు (అర్వాఙ్) యోఽర్వాచీనాన్ అఞ్చతి ప్రాప్నోతి సః (అపసేధన్) దూరీకుర్వన్ (రక్షసః) దస్యుచోరాదీన్ (యాతుధానాన్) అన్యాయేన పరపదార్థధారకాన్ (అస్థాత్) ఉత్తిష్ఠతి ఉదేతి (దేవః) ప్రకాశకః (ప్రతిదోషమ్) ప్రతిజనం యో దోషస్తమ్. అత్రోత్తరపదలోపః (గృణానః) ఉచ్చారయన్ ప్రకటయన్.॥౨౬॥

అన్వయః :-హే మనుష్యాః! యో హిరణ్యహస్తః సునీథోఽసురః సుమృడీకః స్వవాన్ దేవో రక్షసో యాతుధానానపసేధన్ ప్రతిదోషం గృణానశ్చాస్థాత్సోఽర్వాఙ్ స్మత్సుఖాయ యాతు తద్వదుద్యం భవత.॥౨౬॥

భావార్థః:-హే మనుష్యాః! సదైవౌదార్యేణ యాచమానేభ్యో హిరణ్యాదికం దత్వా దుష్టాచారాన్ తిరస్కృత్య ధార్మికేభ్యః సుఖం ప్రదాయాఽహర్నిశం సూర్యవత్ప్రశంసితా భవత. ॥౨౬॥

పదార్థము :-ఓ మానవులారా! (హిరణ్యహస్తః) హస్తములవంటి ప్రకాశములుగల (సునీథః) చక్కగా లభింపజేయు (అసురః) జలాదులను విరజిమ్మజేయు (సుమృడీకః) శ్రేష్ఠసుఖముల గలిగింపజేయు (స్వవాన్) స్వయంప్రకాశము మున్నగు గుణములచే (దేవః) ప్రకాశకమునగు సూర్యలోకము (యాతుధానాన్) అన్యాయముగ ఇతరుల పదార్థములను హరించునట్టి (రక్షసః) దోపిడికాండ్రు, దొంగలు మున్నగువారిని (అపసేధన్) తొలగించును. అనగా [దోపిడికాండ్రు, చోరులు మున్నగువారు సూర్యోదయ మగుటతో తమ కృత్యములను జేయజాలరు. రాత్రులందే తమ కార్యములను జేసికొనుచుందురు.] మరియు (ప్రతిదోషమ్) మానవులకుగల దోషములను (గృణానః) ప్రకటపరచుచు ఎట్లు (అస్థాత్) ఉదయమగుచున్నదో, అది (అర్వాఙ్) సమీపమునగల పదార్థములను పొందుచున్నదై మన సుఖములకొరకు (యాతు) ప్రాప్తించునో, అట్లు మీరును అగుడు.॥౨౬॥

భావార్థము :-మానవులారా! మీరు యాచకులకు ఉదారత్వముతో సువర్ణాదులనీయుడు. దుష్టాచారులను తిరస్కరించుడు. ధార్మికులగువారికి సుఖముల గలిగించుచు ప్రతిదినము సూర్యునివలె ప్రశంసితులగుడు.॥౨౬॥

26. The Sun, with its hands of gleaming rays, kind benefactor, the bringer of rain, the giver of happiness, self refulgent, driving off demons and thieves, rises, removing human physical weaknesses. May he bring us happiness, illuminating all substances.

౧౮౨౦.యే త ఇత్యస్యాఙ్గిరసో హిరణ్యస్తూప ఋషిః, సవితా దేవతా, విరాట్ త్రిష్టుప్ ఛన్దః,ధైవతః స్వరః.
అథాధ్యాపకోపదేశక విషయమాహ. అధ్యాపక, ఉపదేశకుల విషయ మిందు జెప్పెను.

౧౮౨౦ యే తే పన్థాః సవితః పూర్వ్యాసోఽరేణవః సుకృతా అన్తరిక్షే ।
తేభిర్నో అద్య పథిభిః సుగేభీ రక్షా చ నో అధి చ బ్రూహి దేవ ॥౨౭॥

ప.వి:- యే, తే, పన్థాః, సవితరితి సవితః, పూర్వ్యాసః, అరేణవః, సుకృతా ఇతి సు + కృతాః, అన్తరిక్షే, తేభిః, నః, అద్య, పథిభిరితి పథి + భిః, సుగేభిరితి సు + గేభిః, రక్షా, చ, నః, అధి, చ, బ్రూహి, దేవ. ॥౨౭॥

పదార్థః:-(యే) (తే) తవ (పన్థాః) మార్గాః. అత్ర వచనవ్యత్యయేనైకవచనమ్ (సవితః) సవితృవదైశ్వర్యప్రద (పూర్వ్యాసః) పూర్వైరాప్తైః సేవితాః (అరేణవః) అవిద్యమానా రేణవో యేషు తే (సుకృతాః) సుష్ఠునిష్పాదితాః (అన్తరిక్షే) ఆకాశే (తేభిః) తైః (నః) అస్మాన్ (అద్య) ఇదానీమ్ (పథిభిః) మార్గైః (సుగేభిః) సుఖేన గమనాఽధికరణైః (రక్షా) అత్ర ద్వ్యచోఽత స్తిఙ ఇతి దీర్ఘః (చ) (నః) అస్మాన్ (అధి) ఉపరిభావే (చ) (బ్రూహి) ఉపదిశ (దేవ) సుఖవిద్య యోర్దాతః.॥౨౭॥

అన్వయః:-హే సవితర్దేవాఽఽప్తవిద్వన్! యస్య తే సూర్యస్యాన్తరిక్షే ఇవ యేం పూర్వ్యాసోఽరేణవః సుకృతాః పన్థాః సన్తి తేభిస్సుగేభిః పథిభిరద్య నో నయ తత్ర గచ్ఛతో నో రక్షా చ నోఽస్మాంశ్చాధి బ్రూహి. ఏవం సర్వాన్ ప్రతి బోధయ.॥౨౭॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే విద్వాంసో! యుష్మాభిర్యథా సూర్యస్యాఽన్తరిక్షే నిర్మలాః మార్గాః సన్తి, తథైవోపదేశాధ్యాపనాభ్యాం విద్యాధర్మసుశీలప్రదాః పన్థానః ప్రచరణీయాః.॥౨౭॥

పదార్థము :- (సవితః) సూర్యునివలె ఐశ్వర్యముల నిచ్చు (దేవ) విద్య మరియు సుఖదాతయగు ఆప్త విద్వాంసుడా! ఏ (తే) నీవలెనే సూర్యునికి (అన్తరిక్షే) ఆకాశమున గమనమునకు శుద్ధ మార్గముగలదో, అటులనే (యే) ఏ (పూర్వ్యాసః) పూర్వజులగు ఆప్తజనులు సేవించునట్టి (అరేణవః) ధూళి మున్నగునవి లేనట్టి (సుకృతాః) చక్కగా సాధించిన (పన్థాః) ఏ మార్గముగలదో (తేభిః) అట్టి (సుగోభిః) సుఖవంతముగ నడచిన (పథిభిః) మార్గములో (అద్య) నేడు (నః) మమ్ము నడుపుము. ఈ మార్గములందు నడచుచున్న

మాయొక్క (రక్ష) రక్షణను కూడ (చ) ఒనర్చుము (చ) మరియు (నః) మాకు (అధి బ్రూహి) అధికతరముగ ఉపదేశమొనర్చుము. అటులనే సర్వజనులను జాగృతపరచుము. ॥౨౭॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ విద్వాంసులారా! ఏవిధముగా ఆకాశమునందు సూర్యుని మార్గము నిర్మలముగానున్నదో, అదేవిధముగు ఉపదేశము మరియు అధ్యాపనము ద్వారా విద్య, ధర్మము, సుశీలత్వమును గలిగించు మార్గములను గూర్చి ప్రచారమొనర్చుడు. ॥౨౭॥

27. O highly learned fellow, brilliant like the Sun, thy dustless pathways, followed by the ancient scholars, are well established in the air's mid region, like those of the Sun. Come by those paths so fair to travel: make us ever tread upon them, preserve us and instruct us!.

౧౮౨౧. ఉభేత్యస్య ప్రస్కణ్వ ఋషిః, అశ్వినౌ దేవతే, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే ఇందు చెప్పెను.

౧౮౨౧ ఉభా పిబతమశ్వినోభా నః శర్మ యచ్ఛతమ్ । అవిద్రియాభిరూతిభిః॥౨౮॥

ప. వి:- ఉభా, పిబతమ్, అశ్వినా, ఉభా, నః, శర్మ, యచ్ఛతమ్, అవిద్రియాభిః, ఊతిభిరిత్యూతి + భిః. ॥ ౨౮॥

పదార్థః :- (ఉభా) ద్వౌ (పిబతమ్) (అశ్వినా) సూర్యాచన్ద్రమసావివాఽధ్యాపకోపదేశకౌ. (ఉభా) ద్వౌ (నః) అస్మభ్యమ్ (శర్మ) శ్రేష్ఠం శరణం సుఖం వా (యచ్ఛతమ్) దద్యాతమ్ (అవిద్రియాభిః) అచ్ఛిద్రాభిః (ఊతిభిః) రక్షణాదిభిః. ॥౨౮॥

అన్వయః :- హే అశ్వినా! ఉభా యువాం యత్రోత్తమం రసం పిబతం తచ్ఛర్మోభా యువామవిద్రియాభిరూతిభీ రక్షితం గృహం నో యచ్ఛతమ్. ॥౨౮॥

భావార్థః :- అధ్యాపకోపదేశకైః సదోత్తమగృహరచననివాసోపదేశాన్ కృత్వా యత్ర పూర్ణా రక్షా స్యాత్తత్ర సర్వే ప్రేరణీయాః. ॥౨౮॥

పదార్థము :- (అశ్వినా) సూర్యచంద్రులవంటి అధ్యాపకోపదేశకులారా! (ఉభా) మీరుభయులెచ్చట ఉత్తమ రసమును (పిబతమ్) సేవించెదరో అచ్చట (శర్మ) ఉత్తమాశ్రయ స్థానము లేక సుఖమును (ఉభా) మీరిరువురు (అవిద్రియాభిః) ఛిద్రరహితము మరియు రక్షణ మున్నగు క్రియలచే సురక్షితగృహమును (నః) మాకొరకు (యచ్ఛతమ్) ఈయుడు [ఒసగుడు]. ॥౨౮॥

భావార్థము :- అధ్యాపకోపదేశకులు ఉత్తమ గృహములను నిర్మించి నివాసమొనర్చుటకు పూర్ణరక్షణలతో సుఖముగ నుండుటకు సదా అందరికి ప్రేరణనీయవలెను.

28. O teacher and preacher, lustrous like the Sun and Moon, grant us well protected, faultless, comfortable houses where ye may drink nice juices!.

౧౮౨౨. అప్నస్వతీమిత్యస్య కుత్స ఋషిః, అశ్వినౌ దేవతే, విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే

౧౮౨౨ అప్నస్వతీమశ్వినా వాచమస్మే కృతం నో దస్రా వృషణా మనీషామ్ ।

అద్యూత్యేఽవసే ని హ్వయే వాం వృధే చ నో భవతం వాజసాతౌ ॥౨౯॥

ప. వి:- అప్నస్వతీమ్, అశ్వినా, వాచమ్, అస్మేఽ ఇత్యస్మే, కృతమ్, నః దస్రా, వృషణా, మనీషామ్, అద్యూత్యే, అవసే, ని, హ్వయే, వామ్, వృధే, చ, నః, భవతమ్, వాజసాతావితి వాజ + సాతౌ ॥౨౯॥

పదార్థః :- (అప్నస్వతీమ్) ప్రశస్తాన్యప్నాంసి కర్మాణి విద్యన్తే యస్యాస్తామ్ (అశ్వినా) సకల విద్యావ్యాపినావధ్యాపకోపదేశకౌ! (వాచమ్) వాణీమ్ (అస్మే) అస్మాకమ్ (కృతమ్) కురుతమ్ (నః) అస్మాకమ్ (దస్రా) దుఃఖోపక్షయితారౌ (వృషణా) సుఖస్య వర్షయితారౌ (మనీషామ్) ఉత్తమాం ప్రజ్ఞామ్ (అద్యూత్యే) అవిద్యమానాని ద్యూతాని యస్మింస్తస్మిన్భవే (అవసే) రక్షణాయ (ని, హ్వయే) నితరాం స్తౌమి (వామ్) యువామ్ (వృధే) వర్ధనాయ (చ) (నః) అస్మాకమ్ (భవతమ్) (వాజసాతౌ) వాజస్య ధనస్య విభాజకే సఙ్గ్రామే. ॥౨౯॥

అన్వయః:-హే దస్రా వృషణాఽశ్వినా! యువామస్మే వాచం మనీషాం చాప్నస్వతీం కృతం నోఽద్యూత్యేఽవసే స్థాపయతమ్. వాజసాతౌ నో వృధే చ భవతం యౌ వామహన్నిహ్వయే తౌ మామున్నయతమ్. ॥౨౯॥

భావార్థః :- యే మనుష్యా నిష్కపటానాప్తాన్దయాలూన్ విదుషః సతతం సేవన్తే తే ప్రగల్భా ధార్మికా విద్వాంసో భూత్వా సర్వతో వర్ధమానా విజయినః సన్తః సర్వేభ్యః సుఖదా భవన్తి. ॥౨౯॥

పదార్థము :-(దస్రా) దుఃఖనాశకులు (వృషణా) సుఖముల వర్షింపజేయు (అశ్వినా) సకల విద్యలందు వ్యాప్తులునగు అధ్యాపక, ఉపదేశకులారా! మీరిరువురు (అస్మే) మాయొక్క (వాచమ్) వాణిని (చ) మరియు (మనీషామ్) బుద్ధిని (అప్నస్వతీమ్) ప్రశస్త కర్మలనొనర్చునవిగా (కృతమ్) చేయుడు (నః) మాయొక్క (అద్యూత్యే) ద్యూత [జూద] రహిత స్థానములందగు కర్మలందు (అవసే) రక్షణకొరకు స్థితమొనర్చుడు

(వాజసాతౌ) ధనమును విభజించగల సంగ్రామములందు (నః) మాయొక్క (వృధే) అభివృద్ధికై (భవతమ్) ఉద్యుతులగుడు (వామ్) ఏ మీ (ని, హ్వయే) స్తుతులనొనర్చుచున్నానో, అట్టి మీ రుభయులు మమ్ము ఉన్నతపరచుడు. ॥౨౯॥

భావార్థము :- ఏ మనుష్యులు నిష్కపటులు, ఆప్తులు, దయాళువులు, విద్వాంసులు నగువారిని నిరంతరము సేవించుచుండెదరో, వారు ప్రతిభావంతులు, ధార్మికులు, విద్వాంసులునై అన్నిదిశలనుండి విజయులగుచు అందరకు సుఖదాయకులగుదురు. ॥౨౯॥

29. O learned teacher and preacher, the dispellers of afflictions, and givers of joys, make ye our speech and wisdom effective. Protect us against gambling, strive for your prosperity in battle. I praise ye both; work for my advancement!.

౧౮౨౩. ద్యుభిరిత్యస్య కుత్స ఋషిః, అశ్వినౌ దేవతే, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ సభాసేనాధిపౌ కిం కుర్యాతామిత్యాహ. సభాసేనాధిపతులు ఏమి చేయవలయును?

౧౮౨౩ ద్యుభిరక్తుభిః పరి పాతమస్మానరిష్టేభిరశ్వినా సౌభగేభిః।

తన్నో మిత్రో వరుణో మామహన్తామదితిః సిన్ధుః పృథివీ ఉత ద్యౌః ॥30॥

ప.వి:- ద్యుభిరితి ద్యు + భిః, అక్తుభిరిత్యక్తు + భిః, పరి, పాతమ్, అస్మాన్, అరిష్టేభిః, అశ్వినా, సౌభగేభిః, తత్, నః, మిత్రః, వరుణః, మామహన్తామ్, అదితిః, సిన్ధుః, పృథివీ, ఉత, ద్యౌః.॥30॥

పదార్థః :- (ద్యుభిః) దివసైః (అక్తుభిః) రాత్రిభిః (పరి) సర్వతః (పాతమ్) రక్షతమ్ (అస్మాన్) (అరిష్టేభిః) అహింసితైః (అశ్వినా) సభాసేనేశౌ! (సౌభగేభిః) శ్రేష్ఠానాం ధనానాం భావైః (తత్) తాన్ (నః) అస్మాన్ (మిత్రః) సఖా (వరుణః) దుష్టానాం బన్ధకః (మామహన్తామ్) సత్కుర్వన్తు (అదితిః) పృథివీ (సిన్ధుః) సప్తవిధః సముద్రః (పృథివీ) అన్తరిక్షమ్ (ఉత) అపి (ద్యౌః) ప్రకాశః.॥30॥

అన్వయః :- హే అశ్వినా! యథాఽదితిః సిన్ధుః పృథివీ ఉత ద్యౌస్తన్నో మామహన్తాం తథా మిత్రో వరుణశ్చ యువాం ద్యుభిరక్తుభిరరిష్టేభిః సౌభగేభిరస్మాన్ పరిపాతమ్.॥30॥

భావార్థః :- అత్రవాచకలుప్తోపమాలఙ్కారః. హే సభాధీశాదివిద్వాంసో! యథా పృథివ్యాదీని

తత్వాని సర్వాన్ ప్రాణినో రక్షన్తి, తథైవ వర్ధమానా ఐశ్వర్యైరహర్నిశం సర్వాన్ మనుష్యాన్ వర్ధయన్తు.॥30॥

పదార్థము :- (అశ్వినా) ఓ సభా సేనాధ్యక్షులారా! ఎట్లు (అదితిః) పృథివి (సన్ధుః) ఏడువిధములగు సముద్రములు (పృథివీ) ఆకాశము (ఉత) మరియు (ద్యౌః) ప్రకాశము (తత్) అవి (నః) మమ్ము (మామహన్తామ్) సత్కారమొనర్చునో, అటులనే (మిత్రః) మిత్రులు మరియు (వరుణః) దుష్టులను బంధించు లేక ఆటంకపరచు మీ రిరువురు (ద్యుభిః) పగలు (అక్తుభిః) మరియు రాత్రులందు (అస్మాన్) మమ్ము (పరిపాతమ్) అన్నివైపులనుండి రక్షించుడు.॥30॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా పృథివి మున్నగు తత్త్వములు సమస్త ప్రాణుల రక్షణమొనర్చుచుండునో అదేవిధముగా సభాధీశుడు మున్నగు విద్వాంసులు రాత్రింబవళ్లు సకల ప్రజలను అభివృద్ధి పరచుచుండవలయును.॥30॥

30. O King and Commander of the army, just as the Earth, Ocean, atmosphere and heaven portect us, so ye both, friendly and chastisers of the wicked, through day and night, protect us on every side, with harmless riches!.

౧౮౨౪.ఆ కృష్ణేనేత్యస్య హిరణ్యస్తూప ఋషిః, సూర్యో దేవతా, విరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ విద్యుతా కిం సాధ్యమిత్యాహ. విద్యుత్తువల నేమి సాధించవలయును?

౧౮౨౪ ఆ కృష్ణేన రజసా వర్తమానో నివేశయన్నమృతం మర్త్యఞ్చ ।
హిరణ్యయేన సవితా రథేనా దేవో యాతి భువనాని పశ్యన్ ॥30॥

ప.వి:-ఆ, కృష్ణేన, రజసా, వర్తమానః, నివేశయన్నితి ని + వేశయన్, అమృతమ్, మర్త్యమ్, చ, హిరణ్యయేన, సవితా, రథేన, ఆ, దేవః, యాతి, భువనాని, పశ్యన్.॥30॥

పదార్థః:-(ఆ) సమన్తాత్(కృష్ణేన) కర్షితేన (రజసా) లోకసమూహేన సహ (వర్తమానః) (నివేశయన్) నిత్యం ప్రవేశయన్ (అమృతమ్) నాశరహితం కారణమ్ (మర్త్యమ్) నాశసహితం కార్యమ్ (చ) (హిరణ్యయేన) తేజోమయేన (సవితా) ఐశ్వర్యప్రదః (రథేన) రమణీయేన స్వరూపేణ (ఆ) (దేవః) దేదీప్యమానః (యాతి) ప్రాప్నోతి (భువనాని) భవనాధికరణాని వస్తూని (పశ్యన్) సంప్రేక్షమాణః.॥30॥

అన్వయః:- హే విద్వꣳ స్త్వం య ఆకృష్ణేన రజసా సహ వర్తమానః సతతమమృతం

మర్త్యఞ్చ నివేశయన్ హిరణ్యయేన రథేన సవితా దేవో విద్యుద్భువనాని యాతి తం పశ్యన్ సన్ సమ్ప్రయుఙ్గ్ధి ॥30॥

భావార్థః:-హే మనుష్యాః! యా విద్యుత్కార్యం కారణం సమ్ప్రకాశ్య సర్వత్రాఽభివ్యాప్తా తేజోమయీ సద్యోగామినీ సర్వాకర్షికా వర్తతే తాం ప్రేక్షమాణాః సన్తః సంప్రయుజ్యాఽభీష్టాని సద్యో యాత ॥30॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! నీవు ఏ (ఆ,కృష్ణేన) ఆకర్షితమైన (రజసా) లోకసమూహములతో గూడ (వర్తమానః) వర్తమానుడవై నిరంతరము (అమృతమ్) నాశరహితమగు కారణమును (చ) మరియు (మర్త్యమ్) నాశనమగు కార్యమును (నివేశయన్) [వానివాని] కక్షలందు స్థిరపరచుచు (హిరణ్యయేన) తేజఃస్వరూపమును (రథేన) రమణీయ స్వరూపముతో గూడ (సవితా) ఐశ్వర్యదాత (దేవః) దేదీప్యమానమగు విద్యుద్రూపాగ్ని (భువనాని) ప్రాపంచిక వస్తువులను (యాతి) పొందుచున్నదో దానిని (పశ్యన్) చూచుచు చక్కగా ప్రయోగమొనర్చుడు.॥30॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ విద్యుత్తు కార్యకారణరూపములను చక్కగా ప్రకాశపరచుచు సర్వత్ర వ్యాప్తమగుచు తేజఃస్వరూపము, శీఘ్రగామి యగుచు సమస్తమును ఆకర్షణమొనర్చునదై యున్నదో దానిని చూచుచు, ప్రయోగాత్మకముగ కోరిన స్థలములందు శీఘ్రముగ విహరించుచుండును. ॥30॥

31. O learned person, with full observation, use full well the lustrous electriciry, which resides in the solar system, standing through attraction, fixes in its respective sphere the immortal cause and the mortal effect, and with its blazing beautiful nature, grants prosperity, and pervades material objects!.

౧౮౨౫.ఆ రాత్రీత్యస్య కుత్స ఋషిః, రాత్రిర్దేవతా, పథ్యా బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథ రాత్రివర్ణనమాహ. రాత్రి వర్ణన ఇందు చెప్పబడెను.

౧౮౨౫ ఆ రాత్రి పార్థివꣳ రజః పితురప్రాయి ధామభిః ।
దివః సదాꣳసి బృహతీ వి తిష్ఠస ఆ త్వేషం వర్తతే తమః ॥31॥

ప.విః-ఆ, రాత్రి, పార్థివమ్, రజః, పితుః, అప్రాయి, ధామభిరితి ధామ + భిః,దివః, సదాꣳసి, బృహతీ, వి, తిష్ఠసే, ఆ, త్వేషమ్, వర్తతే, తమః ॥31॥

పదార్థః :- (ఆ) సమన్తాత్ (రాత్రి) రాత్రిః. అత్ర లిఙ్గవ్యత్యయః (పార్థివమ్) పృథివ్యాః సమ్బన్ధి (రజః) లోకః (పితుః) మధ్యలోకస్య (అప్రాయి) పూర్యన్తే (ధామభిః) సర్వైస్థానైః

(దివః) ప్రకాశస్య (సదాంసి) సీదన్తి యేషు తాన్యధికరణాని (బృహతీ) మహతీ (వి) (తిష్ఠసే) తిష్ఠతే, ఆక్రమంతే వ్యాప్నోతి (ఆ) (త్వేషమ్) స్వకాన్త్యా ప్రకృష్టమ్ (వర్తతే) (తమః) అన్ధకారః.॥32॥

అన్వయః :-హే మనుష్యాః! యా బృహతీ రాత్రి దివః సదాంసి వితిష్ఠసే యయా పితుర్ధామభిః పార్థివం రజ ఆ అప్రాయి, యస్యాశ్చ త్వేషం తమ ఆ వర్తతే తాం యుక్త్యా సేవధ్వమ్.॥32॥

భావార్థః :-హే మనుష్యాః! యా పృథివ్యాదేశ్ఛాయా రాత్రౌ ప్రకాశం నిరోధయంతి సర్వమావృణోతి తాం యథావత్సేవన్తామ్.॥32॥

పదార్థము :- ఓ మానవులారా! ఎయ్యది (బృహతీ) గొప్ప (రాత్రి) రాత్రి (దివః) ప్రకాశము యొక్క (సదాంసి) స్థానములందు (వి, తిష్ఠసే) వ్యాప్తమగుచున్నదో, ఏరాత్రి (పితుః) తన మరియు సూర్యుని మధ్యనుండు లోకముల (ధామభిః) సమస్త స్థానములతోగూడ (పార్థివమ్) పృథివిసంబంధమగు (రజః) లోకములను (ఆ, అప్రాయి) చక్కగా పూర్ణమొనర్చినదో, ఎయ్యది (త్వేషమ్) తన కాంతితో అభివృద్ధియైన (తమః) అంధకారమునకు (ఆ, వర్తతే) రాకపోకలొనర్చుచున్నదో, దానిని యుక్తితో ఉపయోగించుకొనుడు.॥32॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ పృథివి మున్నగువాని నీడ [ఛాయ] రాత్రియందు ప్రకాశమును ఆపివేయుచుండునో దానిని మీరు చక్కగా సేవించుడు.॥32॥

32.O men, use properly the great Night, which covers the places of light, which hath filled the planet Earth and Sun's mid regions, whose terrific darkness comes and goes!.

౧౮౨౬.ఉష ఇత్యస్య గోతమ ఋషిః, ఉషర్దేవతా, నిచృత్పురోష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునరుషోవర్ణనముపదిశ్యతే. మరల ఉషఃకాల వర్ణన.

౧౮౨౬ ఉషస్తచ్చిత్రమా భరాస్మభ్యం వాజినీవతి ।
యేన తోకం చ తనయం చ ధామహే ॥33॥

ప.వి:-ఉషః, తత్, చిత్రమ్, ఆ, భర, అస్మభ్యమ్, వాజినీవతీతి వాజినీ + వతి, యేన, తోకమ్, చ, తనయమ్, చ, ధామహే ॥33॥

పదార్థః:- (ఉషః) ఉషోవద్వర్తమానే (తత్) (చిత్రమ్) అద్భుతస్వరూపమ్ (ఆ) (భర) పోషయ (అస్మభ్యమ్) (వాజనీవతి) బహ్వన్నాద్యైశ్వర్యయుక్తే (యేన) (తోకమ్) సద్యోజాతమపత్యమ్ (చ) (తనయమ్) ప్రాప్తకుమారావస్థమ్ (చ) (ధామహే) ధరేమ.॥33॥

అన్వయః:- హే వాజినీవత్యుషర్వద్వర్తమానే స్త్రి! యథా వాజినీవత్యుషా యాదృశం చిత్రం స్వరూపం ధరతి తత్తాదృశమస్మభ్యం త్వమాభర యేన వయం తోకం చ తనయం చ ధామహే.॥33॥

పదార్థము:- (బ్రహ్మణః) ధనములను (పతే) రక్షించువాడా! (ఇన్ద్ర) ఐశ్వర్యకారకుడవగు ఓ విద్వాంసుడా! (దేవయన్తః) దివ్యమగు విద్వాంసులను గోరుచు మే మెట్లు (త్వా) నిన్ను (ఈమహే) యాచించుచున్నామో, ఏ నిన్ను (సుదానవః) ఉత్తమదాతలగు (మరుతః) మానవులు (ఉప, ప్ర, యన్తు) సమీపముననే ప్రయత్నపూర్వకముగ పొందుచున్నారో, అట్టినీవు (ఉత్, తిష్ఠ) మేల్కొనుము (సచా) సత్యముయొక్క సంబంధముతో (ప్రాశూః) ఉత్తమభోగములొనర్చువాడవు (భవ) అగుము. ॥౫౬॥

భావార్థము :-ఓ విద్వాంసుడా! విద్యను గోరువా రెవరైన నిన్నాశ్రయించినచో వారికి విద్యలను బోధించుటకు నీవు సంసిద్ధుడ వగుము. ॥ ౫౬ ॥

56. Arise, O learned person, the guardian of Vedic wealth, we longing for learned teachers pray to thee. May those persons who give good gifts, approach thee, and enjoy thou in a righteous manner the gifts offered!.

౧౮౫౦. ప్రనూనమిత్యస్య కణ్వ ఋషిః, బ్రహ్మణస్పతిర్దేవతా, విరాట్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః. అథేశ్వరవిషయమాహ. ఈశ్వరుని విషయ మిందు చెప్పెను.

౧౮౫౦ ప్ర నూనం బ్రహ్మణస్పతిర్మన్త్రం వదత్యుక్థ్యమ్ ।
యస్మిన్నిన్ద్రో వరుణో మిత్రో అర్యమా దేవా ఓకాంసి చక్రిరే ॥౫౭॥

ప.వి:- ప్ర, నూనమ్, బ్రహ్మణః, పతిః, మన్త్రమ్, వదతి, ఉక్థ్యమ్, యస్మిన్, ఇన్ద్రః, వరుణః, మిత్రః, అర్యమా, దేవాః, ఓకాంసి, చక్రిరే ॥౫౭॥

పదార్థః :- (ప్ర) (నూనమ్) నిశ్చితమ్ (బ్రహ్మణః) వేదవిద్యాయాః (పతిః) పాలకః (మన్త్రమ్) (వదతి) (ఉక్థ్యమ్) ఉక్థేషు ప్రశంసనీయేషు సాధుమ్ (యస్మిన్) (ఇన్ద్రః) విద్యుత్సూర్యో వా (వరుణః) జలం చన్ద్రో వా (మిత్రః) ప్రాణోఽన్యే వాయవశ్చ (అర్యమా) సూత్రాత్మా (దేవాః) దివ్యగుణాః (ఓకాంసి) నివాసాన్ (చక్రిరే) కృతవన్తః సన్తి.॥౫౭॥

అన్వయః :- హే మనుష్యా! యస్మిన్నిన్ద్రో వరుణో మిత్రోఽర్యమా దేవా ఓకాంసి చక్రిరే, స బ్రహ్మణస్పతిః పరమాత్మోక్థ్యం మన్త్రం వేదాఖ్యం నూనం ప్రవదతీతి విజానీత.॥౫౭॥

భావార్థః:- హే మనుష్యా ! యస్మిన్ పరమాత్మని సర్వం జగత్కారణం కార్యం జీవాశ్చ వసన్తి యశ్చ సర్వేషాం జీవానాం హితసాధకం వేదోపదేశం కృతవానస్తి తమేవ యూయం భజత ॥౫౭॥

పదార్థము :- ఓ మానవులారా! (యస్మిన్) ఏ పరమాత్మయందు (ఇన్ద్రః) విద్యుత్తు, లేక సూర్యుడు (వరుణః) జలములు లేక చంద్రుడు (మిత్రః) ప్రాణములు లేక ఇతర అపానాదివాయువులు (అర్యమా) సూత్రాత్మయగు వాయువు (దేవాః) ఈ యుత్తమగుణములు గలిగిన వన్నియును (ఓకాంసి) నివాసములను (చక్రిరే) చేసికొని యున్నవియో అవి (బ్రహ్మణః) వేదవిద్యల (పతిః) రక్షకుడగు జగదీశ్వరుడు (ఉక్థ్యమ్) ప్రశంసనీయ పదార్థములందు శ్రేష్ఠమగు (మన్త్రమ్) వేదరూపమంత్రభాగమును (నూనమ్) నిశ్చయముగ (ప్ర, వదతి) చక్కగా తెలుపుచున్నాడని ఎరుగుడు.॥౫౭॥

భావార్థము :- ఓ మానవులారా! ఏ పరమాత్మయందు కార్యకారణరూప సమస్త జగమంతయు మరియు జీవాత్మలు నివసించియున్నవో, ఎవడు సకల జీవుల హితసాధకములగు వేదముల నుపదేశించెనో, యాతనినే మీరెల్లరును భక్తితో సేవించుడు, ఉపాసించుడు.॥౫౭॥

57. God, in Whom the Sun, Moon, breath, air and all good attributes, seek their dwelling-place, is verily the Guardian of the Vedic lore. He preaches the solemn hymn of praise.

౧౮౫౧. బ్రహ్మణస్పత ఇత్యస్య గృత్సమద ఋషిః, బ్రహ్మణస్పతిర్దేవతా, నిచృత్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౮౫౧ బ్రహ్మణస్పతే త్వమస్య యన్తా సూక్తస్య బోధి తనయం చ జిన్వ ।
విశ్వన్తద్భద్రం యదవన్తి దేవా బృహద్వదేమ విదథే సువీరాః ॥౫౮॥

ప.వి:- బ్రహ్మణః, పతే, త్వమ్, అస్య, యన్తా, సూక్తస్యేతి సు+ఉక్తస్య, బోధి, తనయమ్, చ, జిన్వ, విశ్వమ్, తత్, భద్రమ్, యత్, అవన్తి, దేవాః, బృహత్, వదేమ విదథే, సువీరా ఇతి సు + వీరాః ॥౫౮॥

పదార్థః :- (బ్రహ్మణః) బ్రహ్మణ్డస్య (పతే) రక్షక ! (త్వమ్) (అస్య) (యన్తా) నియన్తా (సూక్తస్య) సుష్ఠు వక్తుమర్హస్య (బోధి) బోధయ (తనయమ్) విద్యాపుత్రమ్ (చ) (జిన్వ) ప్రీణీహి (విశ్వమ్) సర్వమ్ (తత్) (భద్రమ్) కల్యాణకరమ్ (యత్) (అవన్తి) రక్షన్త్యుపదిశన్తి (దేవాః) విద్వాంసః (బృహత్) మహత్ (వదేమ) ఉపదిశేమ (విదథే) విజ్ఞాపనీయే వ్యవహారే (సువీరాః) శోభనాశతే వీరాశ్చసువీరాః ॥౫౮॥

అన్వయః :- హే బ్రహ్మణస్పతే! దేవా విదథే యదవన్తి యత్ సువీరా వయం బృహద్వదేమ తస్యాస్య సూక్తస్య త్వం యన్తా భవ తనయం చ బోధి తద్భద్రం విశ్వం జిన్వ. ॥౫౮॥

భావార్థః :- హే జగదీశ్వర! భవానస్మాకం విద్యాయాః సత్యస్య వ్యవహారస్య చ నియన్తా భవత్వస్మాకమపత్యాని విద్యావన్తి కరోతు సర్వం జగద్యథావద్రక్షతు! సర్వత్ర న్యాయ్యం ధర్మం సుశిక్షాం పరస్పరప్రీతిం చ జనయత్వితి.॥౫౮॥

పదార్థము :-(బ్రహ్మణః) బ్రహ్మండ (పతే) రక్షకుడవునగు పరమేశ్వరా! (దేవాః) విద్వాంసులు (విదథే) ప్రకటించదగిన వ్యవహారములందు (యత్) వేనిని (అవన్తి) రక్షించుచున్నారో లేక ఉపదేశించుచున్నారో మరియు దేనిని (సువీరాః) సుందర, ఉత్తమ వీరులమగు మేము (బృహత్) మహాశ్రేష్ఠములని (వదేమ) చెప్పుదుమో, అట్టి (అస్య) ఈ (సూక్తస్య) చక్కగా చెప్పదగిన వచనములకు (త్వమ్) నీవు (యన్తా) నియమకర్తవగుము (చ) మరియు (తనయమ్) విద్యలను పవిత్రముగా నాలోచించు పుత్రునివంటి ప్రియపురుషునకు (బోధి) బోధించుము. మరియు (తత్) అట్టి (భద్రమ్) కల్యాణకరములగు (విశ్వమ్)

భావార్థము :- ఓ జగదీశ్వరా! నీవు మాయొక్క విద్య మరియు సత్యవ్యవహారములను నియమమున మొనర్చువాడవగుము. మా సంతానములను విద్యావంతులనుగ నొనర్చుము. సమస్త జగత్తును యథావతుగ రక్షించుము. న్యాయముతో గూడిన ధర్మమును, ఉత్తమ శిక్షణను మరియు పరస్పర ప్రీతిని ఉత్పన్న మొనర్చుము.॥౫౮॥

58. O God, Protector of the universe, the learned sing Thy praise in the yajna, and we brave people accept Thee as mighty, be Thou the Regulator of this our hymn, instruct the lover of knowledge, and satisfy all virtuous souls.

అస్మిన్నధ్యాయే మనసో లక్షణం, శిక్షా, విద్యేచ్ఛా, విద్వత్సఙ్గః, కన్యాప్రబోధో, విద్వల్లక్షణం రక్షాయాచనం, బలైశ్వర్యేచ్ఛా, సోమౌషధిలక్షణం, శుభేచ్ఛా, పరమేశ్వరసూర్యవర్ణనం, స్వరక్షా, ప్రాతరుత్థానం, పురుషార్థేనర్ద్ధిసిద్ధి ప్రాపణమీశ్వరస్య జగన్నిర్మాణం, మహారాజవర్ణనమశ్విగుణకథనమాయుర్వర్ధనం, విద్వత్ప్రాణలక్షణమీశ్వరకృత్యం చోక్తమతోఽస్యాఽధ్యాయార్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహ సఙ్గతిర్వేద్యా.

ఈ యధ్యాయమునందు మనస్సుయొక్క లక్షణము, శిక్షణ, విద్యాభిలాష, విద్వాంసుల సాంగత్యము, కన్యలకు ప్రబోధము, చైతన్యము, విద్వాంసుల లక్షణము, రక్షణకొరకు ప్రార్థన, బలము మరియు ఐశ్వర్యముల ఆకాంక్ష, సోమ ఓషధి లక్షణము, శుభకర్మలకోరిక, పరమేశ్వరుడు మరియు సూర్యుని వర్ణన, ఆత్మ (స్వ) రక్షణ, ప్రాతః సమయముననే లేచుట, పురుషార్థముచే బుద్ధి సిద్ధులను పొందుట, పరమేశ్వరుని జగద్రచన, మహారాజుల వర్ణన, అశ్వి (ఈశ్వర) గుణముల వర్ణనము, ఆయుష్యమును పెంపొందించుకొనుట, విద్వాంసుల, మరియు ప్రాణములవర్ణన, ఈశ్వరుని కర్తవ్యములను గూర్చి చెప్పబడినది. కావున నీ యధ్యాయమునందలి అర్థమునకు పూర్వాధ్యాయములో చెప్పబడిన అర్థముతో సంగతిగలదని యెరుగ వలయును.

ఇతి శ్రీమత్పరమవిద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయత దయానందసరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభూషితే యజుర్వేదభాష్యే చతుస్త్రింశోఽధ్యాయః పూర్తిమగాత్.

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్య భాషావిభూషిత యజుర్వేదభాష్యమునందలి ముప్పదినాల్గవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండ లాంతర్గత బీబీపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు, శిష్యుడునునగు 'చతుర్వేద భాష్యానువాద భాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ పీఠాధిపతులునైన పం. లోకమలహరి సిద్ధాంతాచార్యులచే నొనర్చబడిన ఆంధ్రానువాదము; పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కులప్రపూర్ణ, వేదతత్త్వ వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య 'మల్లెడి కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పది నాల్గవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

35వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	వ్యవహారగతి, జీవగతి	౧
2.	ఈశ్వరుని కర్తవ్యం	౨
3.	జీవుల కర్మగతి	౩
4.	మానవులేమి చేయవలయును?	౪,౭,౧౨,౧౩,౨౨
5.	కన్య ఏమి చేయవలయును?	౫
6.	ఈశ్వరోపాసనావిషయం	౬
7.	సృష్టిస్థ పదార్థములు మానవులకెట్లు సుఖకరము లగుచున్నవి?	౮,౯
8.	ఎవరు మోక్షమును పొందుచున్నారు?	౧౪,౧౫
9.	రాజధర్మవిషయం	౧౭-౧౯
10.	పితరులకు సేవ చేయు విషయం	౨౦
11.	కులీన గృహిణు లేమి చేయవలయును?	౨౧

అథ పఞ్చత్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే ద్వావింశతిర్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్న ఆ సువ ॥య.30.3॥

౧౮౫౨.అపేత్యస్య ఆదిత్యా దేవా వా ఋషయః, పితరో దేవతాః, పూర్వస్య పిపీలికామధ్యా గాయత్రీ, ద్యుభిరిత్యుత్తరస్య ప్రాజాపత్యా బృహతీ ఛందః, మధ్యమః స్వరః.

అథ వ్యవహారజీవయోర్గతి మాహ. వ్యవహారగతి జీవముగతి చెప్పబడెను.

౧౮౫౨ అపేతో యన్తు పణయోఽసుమ్నా దేవపీయవః। అస్య లోకః

సుతావతః।ద్యుభిరహోభిరక్తుభిర్వ్యక్తం యమో దదాత్వవసానమస్మై।౧॥

ప.వి:-అప, ఇతః, యన్తు, పణయః, అసుమ్నా, దేవపీయవ ఇతి దేవ + పీయవః, అస్య, లోకః, సుతావతః, సుతవత ఇతి సుత+వతః, ద్యుభిరితి ద్యుభిః, అహోభిరిత్యహః + భిః, అక్తుభిరిత్యక్తు + భిః, వ్యక్తమితి వి +అక్తమ్, యమః, దదాతు,అవసానమిత్యవ + సానమ్, అస్మై.॥౧॥

పదార్థః :-(అప) దూరీకరణే (ఇతః) అస్మాత్ (యన్తు) గచ్ఛన్తు (పణయః) వ్యవహారిణః (అసువమ్నా) అసుఖాని దుఃఖాని. సువమ్నమితి సుఖనా...నిఘం. 3.6. (దేవపీయవః) యే దేవానాం విదుషాం ద్వేష్టారః (అస్య) (లోకః) దర్శనీయః (సుతావతః) ప్రశస్తాని సుతాని వేదవిద్వత్ప్రేరితాని కర్మాణి యస్య తస్య (ద్యుభిః) ప్రకాశమానైః (అహోభిః) దినైః (అక్తుభిః) రాత్రిభిః (వ్యక్తమ్) ప్రసిద్ధమ్ (యమః) యన్తా (దదాతు) (అవసానమ్) అవకాశమ్ (అస్మై).॥౧॥

అన్వయః :-హే దేవపీయవః పణయోఽసువమ్నాఽన్యేభ్యో దదతి త ఇతోఽపయన్తు లోకో యమో ద్యుభిరహోభిరక్తుభిరస్య సుతావతో జనస్య సంబన్ధినేఽస్మై వ్యక్తమవసానం దదాతు.॥౧॥

భావార్థః :- య ఆప్తాన్విదుషో ద్విషన్తి తే సద్యో దుఃఖమాప్నువన్తి. యే జీవాః శరీరం త్యక్త్వా గచ్ఛన్తి తేభ్యో యథాయోగ్యమవకాశం దత్త్వా పరమేశ్వరస్తేషాం కర్మానుసారేణ సుఖదుఃఖాని దదాతి.॥౧॥

పదార్థము :- (దేవపీయవః) విద్వాంసులను ద్వేషించు ఏ (పణయః) వ్యవహారనిపుణులు ఇతరులకు (అసుమ్నా) దుఃఖములను గలిగించుచున్నారో, వారు (ఇతః) ఇచ్చటినుండి (అపయన్తు) దూరము తొలగిపోవుదురు గాక! (లోకః) చూడదగిన (యమః) సర్వనియన్తయగు పరమాత్మ (ద్యుభిః) ప్రకాశవంతమగు (అహోభిః) పగలు (అక్తుభిః) మరియు రాత్రులతో గూడ (అస్య) ఇట్టి (సుతావతః) వేదము లేక విద్వాంసులచే ప్రేరితమగు ప్రశస్తకర్మలనొనర్చు మానవత్వముగల (అస్మై) ఈ మానవునికొరకు (వ్యక్తమ్) ప్రసిద్ధమగు (అవసానమ్) అవకాశమును (దదాతు) ఇచ్చునుగాక!॥౧॥

భావార్థము :- ఆప్తులు, సత్యవాదులు ధర్మాత్ములు, విద్వాంసులునగువారిని ద్వేషించువారు శీఘ్రముగానే దుఃఖములను పొందుదురు. ఏ జీవులు భౌతికకాయము విడిచి వెళ్లుచుందురో వారికి వారియోగ్యతానుసారము అవకాశమును గలిగించి వారి కర్మానుసారము పరమేశ్వరుడు సుఖ, దుఃఖరూప ఫలముల నిచ్చును.॥౧॥

1. Businessmen who torment others, and are inimical to the learend, should get away from here. May the Beautiful God, grant this soul, the singer of vedic hymns, full opportunity for work with the lustre of knowledge during all the days and nights of life.

౧౮౫౩.సవితా తయిత్యస్య ఆదిత్యా దేవా ఋషయః, సవితా దేవతా,గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునరీశ్వరకర్తవ్యవిషయమాహ. ఈశ్వరుని కర్తవ్య విషయము.

౧౮౫౩ సవితా తే శరీరేభ్యః పృథివ్యాం లోకమిచ్ఛతు।

తస్మై యుజ్యన్తాముస్రియాః ॥౨॥

ప.వి:-సవితా, తే, శరీరేభ్యః, పృథివ్యామ్, లోకమ్, ఇచ్ఛతు, తస్మై, యుజ్యన్తామ్, ఉస్రియాః.॥౨॥

పదార్థః:- (సవితా) పరమాత్మా (తే) తవ (శరీరేభ్యః) దేహేభ్యః (పృథివ్యామ్) అన్తరిక్షే భూమౌవా (లోకమ్) కర్మానుకూలం సుఖదుఃఖప్రాపకమ్ (ఇచ్ఛతు) (తస్మై) (యుజ్యన్తామ్) (ఉస్రియాః) కిరణాః. ఉస్రా ఇతి రశ్మినా... నిఘం...౧.౫ ॥౨॥

అన్వయః:-హే జీవ! సవితా యస్య తే శరీరేభ్యః పృథివ్యాం లోకమిచ్ఛతు తస్మై తుభ్యముస్రియా యుజ్యన్తామ్.॥౨॥

భావార్థః:-హే జీవా యో జగదీశ్వరో యుష్మభ్యం సుఖమిచ్ఛతి కిరణద్వారా లోకలోకాన్తరం ప్రాపయతి స ఏవ యుష్మాభిర్న్యాయకారీ మన్తవ్యః.॥౨॥

పదార్థము :- ఓ జీవుడా! (సవితా) పరమాత్మ (తే) నీయొక్క (శరీరేభ్యః) జన్మజన్మాంతరముల శరీరములకొరకు (పృథివ్యామ్) అంతరిక్షము, లేకభూమియందు (లోకమ్) కర్మలకు అనుకూలములగు సుఖ దుఃఖముల సాధనరూపములో ప్రాప్తించిన స్థానమును (ఇచ్ఛతు) కోరునో (తస్మై) అట్టి నీకొరకు (ఉస్రియాః) ప్రకాశరూప కిరణములు (యుజ్యన్తామ్) ఉపకరించునుగాక! ॥౨॥

భావార్థము :-ఓ జీవులారా! ఏ జగదీశ్వరుడు మీకొరకు సుఖమును గోరి కిరణములద్వారా లోకలోకాంతరములకు చేర్చుచుండునో, యాతడే మీకు నిజమైన న్యాయకారియని తెలిసికొనుడు.॥౨॥

2. O soul; God grants for thy bodies in different births, according to thy deeds a happy or unhappy place on this earth. May radiant beams prove helpful to thee!.

౧౮౫౪.వాయురిత్యస్య ఆదిత్యా దేవా వా ఋషయః, సవితా దేవతా, ఉష్ణిక్ఛన్దః, ఋషభః స్వరః.

జీవానాం కర్మగతివిషయమాహ. జీవుల కర్మగతి విషయము.

౧౮౫౪ వాయుః పునాతు సవితా పునాత్వగ్నేర్భ్రాజసా సూర్యస్య వర్చసా ।

విముచ్యన్తాముస్రియాః ॥౩॥

ప.వి:- వాయుః, పునాతు, సవితా, పునాతు, అగ్నేః, భ్రాజసా, సూర్యస్య, వర్చసా, వి, ముచ్యన్తామ్, ఉస్రియాః.॥౩॥

పదార్థః :-(వాయుః) (పునాతు) పవిత్రయతు (సవితా) సూర్యః (పునాతు) (అగ్నేః) విద్యుతః (భ్రాజసా) దీప్త్యా (సూర్యస్య) (వర్చసా) ప్రకాశేన (వి) (ముచ్యన్తామ్) త్యజ్యన్తామ్ (ఉస్రియాః) కిరణాః ॥౩॥

అన్వయః:- హే మనుష్యా! వాయురగ్నేర్భ్రాజసా సూర్యస్య వర్చసా యానస్మాన్ పునాతు సవితా పునాతు ఉస్రియా విముచ్యన్తామ్ ॥౩॥

భావార్థః:- యదా జీవాః శరీరాణి త్యక్త్వా విద్యుతం సూర్యప్రకాశం వాయ్వాదీని చ ప్రాప్య గచ్ఛన్తి గర్భం ప్రవిశన్తి తదా కిరణాస్తాన్ త్యజన్తి ॥౩॥

పదార్థము :- ఓ మానవులారా! ఎట్లు (వాయుః) గాలి (అగ్నేః) విద్యుత్తుయొక్క (భ్రాజసా) దీప్తితో

(సూర్యస్య) సూర్యునియొక్క (వర్చసా) తేజముతో మమ్ము (పునాతు) పవిత్రపరచునో (సవితా) సూర్యుడు (పునాతు) పవిత్రమొనర్చునో అట్లే (ఉస్రియాః) కిరణములు (వి ముచ్యన్తామ్) వదలివేయునుగాక!॥3॥

భావార్థము :- జీవుడెప్పుడు శరీరమును వదలి విద్యుత్తును, సూర్యప్రకాశమును, వాయువు మున్నగు వానిని ప్రాప్తించుకొని గర్భమునందు ప్రవేశించునో, అపుడు కిరణములు వానిని వదలివేయుచున్నవి.॥3॥

3. O soul, let air purify thee, let God purify thee with lightning's glitter and sun's lustre. Let beams release thee!.

౧౦౫౫.అశ్వత్థ ఇత్యస్య ఆదిత్యా దేవా ఋషయః,వాయుః సవితా చ దేవతే,అనుష్టుప్ ఛన్దః,గాన్ధారః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౦౫౫ అశ్వత్థే వో నిషదనం పర్ణే వో వసతిష్కృతా ।
గోభాజ ఇత్కిలాసథ యత్సనవథ పూరుషమ్ ॥4॥

ప.వి:-అశ్వత్థే, వః, నిషదనమ్, నిసదనమితి ని+సదనమ్, పర్ణే, వః, వసతిః, కృతా, గోభాజ ఇతి గో + భాజః, ఇత్, కిల, అసథ, యత్, సనవథ, పూరుషమ్, పురుషమితి పురుషమ్.॥4॥

పదార్థః :-(అశ్వత్థే) శ్వః స్థాస్యతి న స్థాస్యతి వా తస్మిన్ననిత్యే సంసారే (వః) యుష్మాకమ్ (నిషదనమ్) స్థాపనమ్ (పర్ణే) పర్ణవచ్చంచలే జీవనే (వః) యుష్మాకమ్ (వసతిః) నివసతిః (కృతా) (గోభాజః) యే గాః పృథివీం వాచమిన్ద్రియాణి కిరణాన్ వా భజన్తి తే (ఇత్) ఏవ (కిల) (అసథ) భవథ (యత్) (సనవథ) సేవధ్వమ్ (పూరుషమ్) సర్వత్ర పూర్ణం పరమాత్మానమ్.॥4॥

అన్వయః:-హే జీవా! యేన జగదీశ్వరేణాశ్వత్థే వో నిషదనం కృతం,పర్ణే వో వసతిః కృతా, యత్పూరుషం కిల సనవథ తేన సహ గోభాజ ఇదర్వాయం ప్రయత్నేన ధర్మేఽసథ.॥4॥

భావార్థః:-మనుష్యైరనిత్యే సంసారేఽనిత్యాని శరీరాణి పదార్థాంశ్చ ప్రాప్య క్షణభఙ్గురే జీవనే ధర్మాచరణేన నిత్యం పరమాత్మానముపాస్యాఽఽత్మపరమాత్మసంయోగజం నిత్యం సుఖం ప్రాపణీయమ్.॥4॥

పదార్థము :- ఓ జీవులారా! ఏ జగదీశ్వరుడు (అశ్వత్థే) రేపటివరకు ఉండునా, ఉండదా! అనునటువంటి ఈ యనిత్య ప్రపంచములో (వః) మీయొక్క (నిషదనమ్) స్థితిని [స్థానమును] (పర్ణే) పర్ణమువంటి

చంచలజీవితమందు (వః) మీయొక్క (వసతిః) నివాసమును (కృతా) చేసియున్నాడో (యత్) ఆ (పురుషమ్) సర్వత్ర పరిపూర్ణుడైయున్న పరమాత్మను (కిల) మాత్రమే (సనవథ) సేవించుడు. ఆతనితోగూడ (గోభాజః) పృథివి, వాణి, ఇంద్రియములు లేక కిరణములను సేవించువారలై (ఇత్) మాత్రమే మీరు ప్రయత్నముతో ధర్మమునందు స్థిరము (అసథ) అగుడు.॥౪॥

భావార్థము :- మానవులు అనిత్యసంసారము (విశ్వము) నందు అనిత్యముగు శరీరములను, పదార్థములను ప్రాప్తించుకొని క్షణభంగుర జీవితమందు ధర్మాచరణముతో సదా పరమాత్మ యుపాసనము నొనర్చుచు, పరమాత్మల సంయోగముచే నుత్పన్నమగు నిత్యసుఖమును పొందవలెను.॥౪॥

4. O souls, God has placed ye in this ephemeral world, and made your mansion in this life, ever changing like a leaf worships the Perfect God alone. Through His grace, establish yourselves laboriously in religion, and acquire worldly possessions, Vedic lore and control over passions!.

౧౮౫౬.సవితేత్యస్యాదిత్యా దేవా వా ఋషయః, వాయుసవితారౌ దేవతే, అనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

కన్యా కిం కుర్యాదిత్యాహ. కన్య ఏమి చేయవలయును?

౧౮౫౬ సవితా తే శరీరాణి మాతురుపస్థ ఆ వపతు। తస్మై పృథివి శం భవ॥౫॥

ప.వి:-సవితా, తే, శరీరాణి, మాతుః, ఉపస్థ+ఇత్యుప +స్థే, ఆ, వపతు, తస్మై, పృథివి, శమ్, భవ.॥౫॥

పదార్థః:-(సవితా) ఉత్పత్తికర్తా పితా (తే) తవ (శరీరాణి) ఆశ్రయాన్ (మాతుః) జననీవన్మాన్య ప్రదాయాః పృథివ్యాః (ఉపస్థే) సమీపే (ఆ) (వపతు) స్థాపయతు (తస్మై) (పృథివి) భూమివద్వర్తమానే కన్యే (శమ్) సుఖకారిణీ (భవ).॥౫॥

అన్వయః:-హే పృథివి! త్వం యస్యాస్తే శరీరాణి మాతురుపస్థే సవితా ఆ వపతు, సా త్వం తస్మై పిత్రే శమ్భవ.॥౫॥

భావార్థః:- హే కన్యే! యుష్మాభిర్వివాహానన్తరమపి జనకస్య జనన్యాశ్చ మధ్యే ప్రీతిర్నైవ త్యాజ్యా కుతస్తాభ్యామేవ యుష్మాకం శరీరాణి నిర్మితాని పాలితాని చ సన్త్యతః.॥౫॥

పదార్థము :-(పృథివి) భూమివంటి సహనశీలవగు ఓ కన్యారత్నమా! నీవు (తే) నీయొక్క (శరీరాణి) ఆశ్రయమును (మాతుః) తల్లివలె మాన్యతనిచ్చు పృథివియొక్క (ఉపస్థే) సమీపమందు (సవితా) ఉత్పన్నమొనర్చు తండ్రి (ఆ,వపతు) స్థాపితమొనర్చునో, అట్టి నీవు (తస్మై) ఆ తల్లి దండ్రులకొరకు (శమ్) సుఖకారిణివి (భవ) అగుము.॥౫॥

భావార్థము :- ఓ కన్యామణులారా! మీరు వివాహానంతరముకూడ తల్లిదండ్రులయెడ ప్రీతి వదలివేయకుడు. ఏలన వారిరువురిద్వారానే మీ శరీరములు ఉత్పన్నమైనవి. మరియు పోషించి పెంపొందించబడినవని మరువకుడు. ॥౫॥

5. O girl, forbearing like the earth, the father establishes thy asylum on the Earth, kind like a mother, Be pleasant unto him!.

౧౮౫౭. ప్రజాపతావిత్యస్యాదిత్యా దేవా ఋషయః, ప్రజాపతిర్దేవతా, ఉష్ణిక్ఛన్దః, ఋషభః స్వరః.

ఈశ్వరోపాసనావిషయమాహ. ఈశ్వరోపాసన విషయము.

౧౮౫౭ ప్రజాపతౌ త్వా దేవతాయాముపోదకే లోకే నిదధామ్యసౌ ।
అప నః శోశుచదఘమ్ ॥౬॥

ప.వి:- ప్రజాపతావితి ప్రజా+పతౌ, త్వా, దేవతాయామ్, ఉపోదక ఇత్యుప+ఉదకే, లోకే, ని, దధామి, అసౌ, అప, నః, శోశుచత్, అఘమ్. ॥౬॥

పదార్థః :-(ప్రజాపతౌ) ప్రజాయాః పాలకే పరమేశ్వరే (త్వా) త్వామ్ (దేవతాయామ్) పూజనీయాయామ్ (ఉపోదకే) ఉపగతాన్యుదకాని యస్మింస్తస్మిన్ (లోకే) దర్శనీయే (ని) (దధామి) (అసౌ) (అప) (నః) అస్మాకమ్ (శోశుచత్) భృశం శోషయంతు (అఘమ్) పాపమ్. ॥౬॥

అన్వయః :-హే జీవ! యోఽసౌ నోఽఘమపశోశుచత్తస్యాం ప్రజాపతౌ దేవతాయాముపోదకే లోకే చ త్వా నిదధామి. ॥౬॥

భావార్థః :-హే మనుష్యా! యో జగదీశ్వర ఉపాసితః సన్ పాపాచరణాత్ పృథక్ కారయతి తస్మిన్నేవ భక్తికరణాయ యుష్మానహం స్థిరీకరోమి యేన సదైవ యూయం శ్రేష్ఠం సుఖదర్శనం ప్రాప్నుయాత. ॥౬॥

పదార్థము :- ఓ జీవుడా! (అసౌ) ఈ లోకము (నః) మనయొక్క (అఘమ్) పాపములను (అప, శోశుచత్) శీఘ్రముగా శుష్కింపజేయును. అట్టి (ప్రజాపతౌ) ప్రజల రక్షకుడు (దేవతాయామ్) పూజనీయుడగు పరమేశ్వరుని (ఉపోదకే) ప్రాప్తించిన, సమీపమందున్న ఉదకముగల (లోకే) దర్శించదగిన స్థానమునందు (త్వా) నీయొక్క (నిదధామి) ధారణము నిరంతరమొనర్చెదను. ॥౬॥

భావార్థము :- ఓ మానవులారా! ఉపాసించబడిన పరమేశ్వరుడు మిమ్ము పాపాచరణమునుండి వేరుగా నుంచును. ఆతనియందు భక్తియుంచుటకు నేను మిమ్ము స్థిరపరచుచున్నాను. దీనిచే మీరు శ్రేష్ఠసుఖములను ప్రాప్తించుకొనగలరు. ॥౬॥

6. O soul, May God soon drive away our sin. I establish thee in Him, the Protector of men and Worthy of worship, near a beautiful place full of water!.

౧౮౫౮. పరమిత్యస్య సఙ్కుసుక ఋషిః, యమో దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౮౫౮ పరం మృత్యో అను పరేహి పన్థాం యస్తే అన్య ఇతరో దేవయానాత్ ।

చక్షుష్మతే శృణ్వతే తే బ్రవీమి మా నః ప్రజాం రీరిషో మోత వీరాన్ ॥౭॥

ప.వి:-పరమ్, మృత్యో ఇతి మృత్యో, అను, పరా, ఇహి, పన్థామ్, యః, తే, అన్యః, ఇతరః, దేవయానాదితి దేవ+యానాత్, చక్షుష్మతే, శృణ్వతే, తే, బ్రవీమి, మా, నః, ప్రజామితి ప్ర + జామ్, రీరిషః, రిరిష ఇతి రీరిషః, మా, ఉత, వీరాన్ ॥౭॥

పదార్థః :- (పరమ్) ప్రకృష్టమ్ (మృత్యో) మృత్యుః. అత్ర వ్యత్యయః (అను) (పరా) (ఇహి) దూరం గచ్ఛతు (పన్థామ్) మార్గమ్ (యః) (తే) తవ (అన్యః) (ఇతరః) భిన్నః (దేవయానాత్) దేవా విద్వాంసో యాన్తి యస్మింస్తస్మాత్ (చక్షుష్మతే) ప్రశస్తం చక్షుర్విద్యతే యస్య తస్మై (శృణ్వతే) యః శృణోతి తస్మై (తే) తుభ్యమ్ (బ్రవీమి) ఉపదిశామి (మా) (నః) అస్మాకమ్ (ప్రజామ్) (రీరిషః) హింస్యాః (మా) (ఉత) అపి (వీరాన్) ప్రాప్తవిద్యాన్ శరీరబలయుక్తాన్. ॥ ౭ ॥

అన్వయః:-హే మనుష్య ! యస్తే దేవయానాదితరోఽన్యో మార్గోఽస్తి తం పన్థాం మృత్యో పరేహి మృత్యుః పరైతు యతస్త్వం పరం దేవయానమన్విహి అతఏవ చక్షుష్మతే శృణ్వతేఽహం తే బ్రవీమి యథా మృత్యుర్నః ప్రజాం న హింస్యాదుతాపి వీరాన్న హన్యాత్తథా త్వం ప్రజాం మా రీరిష ఉతాపి వీరాన్ మా రీరిషః ॥ ౭ ॥

భావార్థః :-మనుష్యైర్యావజ్జీవనం తావద్విద్వన్మార్గేణ గత్వా పరమాయుర్లబ్ధవ్యమ్. కదాచిద్వినా బ్రహ్మచర్యేణ స్వయంవరం కృత్వాఽల్పాయుషీః ప్రజా నోత్పాదనీయా నచైతాసాం బ్రహ్మచర్యానుష్ఠానేన వియోగః కర్తవ్యః. ॥౭॥

పదార్థము:- ఓ మానవా! (యా) ఏ (తే) నీయొక్క (దేవయానాత్) మార్గమునందు విద్వాంసులు నడచెదరో, అందుకు (ఇతరః) భిన్నముగు (అన్యః) ఇతర మార్గములుగలవో, అట్టి (పన్థామ్) మార్గమునకు (మృత్యో) మృత్యువు (పరా, ఇహి) దూరము తొలగునుగాక! నీవు (పరమ్) ఉత్తమదేవ [దివ్య] మార్గమును (అను) అనుకూలముగ పొందుము. ఇందువల్ల (చక్షుష్మతే) ఉత్తమనేత్రములు గలవాడవు (శృణ్వతే) వినువాడవు నగు (తే) నీకొరకు (బ్రవీమి) ఉపదేశించుచున్నాను. ఏవిధముగ మృత్యువు (నః) మా ప్రజలను, మా వీరులను కబళించదో, అట్లే నీవును (ప్రజామ్) సంతానాదులను (మా, రీరిషః) చంపకుము లేక విషయాదులచే నష్టపరచకుము (ఉత) మరియు (వీరాన్) విద్య మరియు శారీరక బలముచే గూడిన వీరులను (మా) నష్టపరచకుము. ॥౭॥

భావార్థము :- మానవులు జీవితాంతము ఉత్తమ విద్వాంసుల మార్గమున నడచుచు దీర్ఘాయువును పొందవలెను. బ్రహ్మచర్యము, స్వయంవరవివాహ విధానముచే ఎప్పుడును అల్పాయుష్కులగు సంతానము నుత్పన్నపరచవలదు. ఈ సంతానమును బ్రహ్మచర్యానుష్ఠానమునుండి వేరుగా నుంచరాదని తెలియ నలయును. ॥౭॥

7. Go hence, O Death, pursue thy special pathway apart from that which the virtuous are won't to tread. To thee that sees and hears, I say, 'Kill not our offspring, injure not our heroes!.

౧౮౫౯. శం వాత ఇత్యస్య ఆదిత్యా దేవా వా ఋషయః, విశ్వేదేవా దేవతాః, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

సృష్టిస్థాః పదార్థాః కథం మనుష్యాణాం సుఖకారిణః స్యురిత్యాహ.

సృష్టిస్థ పదార్థములు మానవుల కెట్లు సుఖకరము లగుచున్నవి?

౧౮౫౯ శం వాతః శగ్ంహి తే ఘృణిః శం తే భవన్త్విష్టకాః।

శం తే భవన్త్వగ్నయః పార్థివాసో మా త్వాభి శూశుచన్ ॥౮॥

ప. వి:- శమ్, వాతః, శమ్, హి, తే, ఘృణిః, శమ్, తే, భవన్తు, ఇష్టకాః, శమ్, తే, భవన్తు, అగ్నయః, పార్థివాసః, మా, త్వా, అభి, శూశుచన్ ॥౮॥

పదార్థః:-(శమ్) సుఖకరః (వాతః) వాయుః (శమ్) (హి) యతః (తే) (ఘృణిః) రశ్మివాన్ సూర్యః (శమ్) (తే) (భవన్తు) (ఇష్టకాః) వేద్యాం చితాః (శమ్) (తే) (భవన్తు) (అగ్నయః) పావకాః (పార్థివాసః) పృథివ్యాం విదితాః (మా) (త్వా) త్వామ్ (అభి) (శూశుచన్) భృశం శోకం కుర్యుః. ॥౮॥

అన్వయః:-హే జీవ! తే వాతః శం భవతు ఘృణిః శం హి భవతు ఇష్టకాస్తే శం భవన్తు పార్థివాసోఽగ్నయస్తే శం భవన్త్వేతే త్వా మభి శూశుచన్.॥౮॥

భావార్థః :- హే జీవాస్తథైవ యుష్మాభిర్ధర్మ్యే వ్యవహారే వర్తితవ్యం యథా జీవతాం మృతానాం చ యుష్మాకం సృష్టిస్థా వాయ్వాదయః పదార్థాః సుఖకరాః స్యుః.॥౮॥

పదార్థము :- ఓ జీవా! (తే) నీకొరకు (వాతః) వాయువు (శమ్) సుఖకారకమగు గాక! (ఘృణిః) కిరణములతో గూడిన సూర్యుడు (శమ్, హి) సుఖకారకుడగును గాక! (ఇష్టకాః) వేదికయందు చయనమొనర్చ [పేర్చ] బడిన ఇటుకలు(తే) నీకొరకు (శమ్) సుఖదాయకము (భవన్తు) అగును గాక! (పార్థివాసః) పృథివిపై ప్రసిద్ధమగు (అగ్నయః) విద్యుత్తు మున్నగు అగ్నులు (తే) నీకొరకు (శమ్) కల్యాణప్రదములు (భవన్తు) అగు గాక! ఇవి యన్నియును (త్వా) నిన్ను (మా అభి, శూశుచన్) అన్నివైపులనుండి ఎప్పుడు శోకము గలిగించునవి కాకుండుగాక! ॥౮॥

భావార్థము :- ఓ జీవులారా! మీ కెప్పుడును అనగా బ్రతికి యున్నప్పుడును, మరణించిన పిదపను సృష్టియొక్క వాయువు మున్నగు పదార్థములు సుఖకారులగునట్లు ధర్మయుక్త వ్యవహారములందు మీరు సదా వర్తించుచుండుడు.॥౮॥

౮. Pleasant to thee be wind and Sun, and pleasant be the bircks to thee. Pleasant to thee be the terreistrial fires; let not these things put thee to grief.

౧౮౬౦.కల్పన్తామిత్యస్యాదిత్యా దేవా ఋషయః, విశ్వేదేవా దేవతాః,విరాట్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ.మరల విషయ మయ్యదియే.

౧౮౬౦ కల్పన్తాన్తే దిశస్తుభ్యమాపః శివతమాస్తుభ్యం భవన్తు సిన్ధవః ।

అన్తరిక్షꣳశివం తుభ్యం కల్పన్తాం తే దిశః సర్వాః ॥౯॥

ప.విః- కల్పన్తామ్, తే, దిశః, తుభ్యమ్, ఆపః, శివతమా ఇతి శివ + తమాః, తుభ్యమ్, భవన్తు, సిన్ధవః, అన్తరిక్షమ్, శివమ్, తుభ్యమ్, కల్పన్తామ్, తే, దిశః, సర్వాః.॥౯॥

పదార్థః :- (కల్పన్తామ్) సమర్థా భవన్తు (తే) తుభ్యమ్ (దిశః) పూర్వాద్యాః (తుభ్యమ్) (ఆపః) ప్రాణా బలాని వా (శివతమాః) అతిశయేన సుఖకరాః (తుభ్యమ్) (భవన్తు) (సిన్ధవః) నద్యః సముద్రా వా (అన్తరిక్షమ్) ఆకాశమ్ (శివమ్) సుఖకరమ్. శివమితి సుఖ నా... నిఘం. 3.6. (తుభ్యమ్) (కల్పన్తామ్) (తే) తుభ్యమ్ (దిశః) ఐశాన్యాద్యాః (సర్వాః) సమగ్రాః.॥౯॥

అన్వయః :-హే జీవ! తే దిశశ్శివతమాః కల్పన్తాం తుభ్యమాపః శివతమా భవన్తు తుభ్యం సిన్ధవః శివతమా భవన్తు. తుభ్యం శివమన్తరిక్షం భవతు తే సర్వా దిశః శివతమాః కల్పన్తామ్.॥౯॥

భావార్థః :- యేఽధర్మం విహాయ సర్వథా ధర్మమాచరన్తి తేభ్యః పృథివ్యాదయః సర్వే సృష్టిస్థాః పదార్థా మంగలకారిణో భవన్తి.॥౯॥

పదార్థము :- ఓ జీవుడా! (తే) నీకొరకు (దిశః) తూర్పు మున్నగు దిశలు (శివతమాః) అత్యంత సుఖకారకములు (కల్పన్తామ్) సమర్థవంతములు అగుగాక! (తుభ్యమ్) నీకొరకు (ఆపః) ప్రాణములు లేక జలములు అతిసుఖకారులగుగాక (తుభ్యమ్) నీ కొరకు (సిన్ధవః) నదులు మరియు సముద్రములు అతి సుఖవంతములు (భవన్తు) అగుగాక! (తుభ్యమ్) నీకొరకు (అన్తరిక్షమ్) ఆకాశము (శివమ్) కల్యాణ ప్రదమగు గాక! మరియు (తే) నీకొరకు (సర్వాః) సమస్త (దిశః) ఈశాన్యము మున్నగు విదిశలు అత్యంత కల్యాణకారకములు (కల్పన్తామ్) సమర్థములగుగాక!॥౯॥

భావార్థము :- అధర్మమును త్యజించి అన్నివిధములుగ ధర్మాచరణము నొనర్చువారికి పృథివి మున్నగు సృష్టి సంబంధ సకలపదార్థములు అత్యంత మంగళప్రదము లగును.॥౯॥

9. O soul, let the regions, the waters, and the seas be most propitious for thee. Auspicious unto thee be the atmosphere. Prosper all sub-quarters well for thee!.

౧౮౬౧. అశ్మన్వతీత్యస్య సుచీక ఋషిః, విశ్వేదేవా దేవతాః, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

కే దుఃఖాత్తరన్తీత్యాహ. ఎవరు దుఃఖములనుండి తరించుచున్నారు?

౧౮౬౧ అశ్మన్వతీ రీయతే సꣳరభధ్వముత్తిష్ఠత ప్ర తరతా సఖాయః ।
అత్రా జహీమోఽశివా యే అసఞ్ఛివాన్వయముత్తరేమాభి వాజాన్ ॥౧౦॥

ప.విః- అశ్మన్వతీత్యశ్మన్+వతీ, రీయతే, సమ్, రభధ్వమ్, ఉత్, తిష్ఠత, ప్ర, తరత, సఖాయః, అత్ర, జహీమః, అశివాః, యే, అసన్, శివాన్, వయమ్, ఉత్, తరేమ, అభి, వాజాన్.॥౧౦॥

పదార్థః :- (అశ్వన్వతీ) బహవోఽశ్మానో మేఘాః పాషాణా వా విద్యన్తే యస్యాం సృష్టౌ వద్యాం వా సా (రీయతే) గచ్ఛతి (సమ్) సమ్యక్ (రభధ్వమ్) ప్రారమ్భం కురుత (ఉత్)

(తిష్ఠత) ఉద్యతా భవత (ప్ర) (తరత) దుఃఖాన్యుల్లఙ్ఘయత. అత్ర సంహితాయామితి దీర్ఘః (సఖాయః) సుహృదః సన్తః (అత్ర) అస్మిన్ సంసారే సమయే వా. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః (జహీమః) త్యజామః (అశివాః) అకల్యాణకరాః (యే) (అసన్) సన్తి (శివాన్) సుఖకరాన్ (వయమ్) (ఉత్) (తరేమ) ఉల్లంఘయేమ (అభి) (వాజాన్) అత్యుత్తమానన్నాది భోగాన్.॥౧౦॥

అన్వయః :- హే సఖాయో! యాఽశ్మన్వతీ రీయతే తయా వయం యేఽత్రాశివా అసన్స్తాన్ జహీమః శివాన్వాజానభ్యుత్తరేమ తథా యూయం సంరభధ్వముత్తిష్ఠత ప్రతరత చ.॥౧౦॥

భావార్థః :- యే మనుష్యా బృహత్యా నౌకయా సముద్రమివాఽశుభాచరణాని దుష్టాంశ్చ తీర్త్వా ప్రయత్నేనోద్యమినో భూత్వా మఙ్గలాన్యాచరేయుస్తే దుఃఖసాగరం సహజతః సన్తరేయుః.॥౧౦॥

పదార్థము :- (సఖాః) ఓ మిత్రులారా! ఏది (అశ్మన్వతీ) అనేక మేఘములు లేక శిలలు, రత్నములు లేదా నదీప్రవాహములతో నీ సృష్టి (రీయతే) నడచుచున్నదో, దానితోకూడ ఎట్లు (వయమ్) మేము (యే) ఏ (అత్ర) ఈ జగమునందు లేక కాలమునందు (అశివాః) అకల్యాణకారకములు (అసన్) కలవో, వానిని (జహీమ) వదలివేయుచున్నామో, మరియు (శివాన్) సుఖవంతములు (వాజాన్) అత్యుత్తమ మగు అన్నము మున్నగు భాగములను (అభి, ఉత్, తరేమ) అన్నివైపులనుండి తరించి వెళ్ళుదుమో, అనగా భోగించెదమో, అటులనే మీరును (సం రభధ్వమ్) చక్కగా ప్రారంభించుడు (ఉత్తిష్ఠత) ఉద్యుతు లగుడు. మరియు (ప్రతరత) దుఃఖములను ఉల్లంఘించుడు.॥౧౦॥

భావార్థము:- ఏ మనుష్యులు గొప్పనౌకద్వారా సముద్రమును దాటెదరో, అటులనే అశుభాచరణములు మరియు దుష్టులను దాటివేసి ప్రయత్నపూర్వకముగ ఉద్యమించి శుభాచరణములొనర్చువారు సహజముగానే దుఃఖసాగరమును దాటిపోగలుగుదురు.॥౧౦॥

10. On flows this stormy, sensual river-like world, work cautiously, my friends, arise and overcome all obstacles.

Let us abandon what is profitless in this world, and enjoy excellent foods.

౧౮౬౨. అపాఘమిత్యస్య శునః శేప ఋషిః, ఆపో దేవతాః, విరాడనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ కే పవిత్రకారకా ఇత్యాహ. ఏ మానవులు పవిత్రకారకులు?

౧౮౬౨ అపాఘమప కిల్బిషమప కృత్యామపో రపః।
అపామార్గ త్వమస్మదప దుఃష్వప్న్యꣳసువ ॥౧౧॥

ప. వి:- అప, అఘమ్, అప, కిల్బిషమ్, అప, కృత్యామ్, అపో + ఇత్యపో, రపః, అపామార్గ, అపమార్గేత్యప + మార్గ, త్వమ్, అస్మత్, అప, దుఃష్వప్న్యమ్, దుఃష్వప్న్యమితి దుః + స్వప్న్యమ్, సువ.॥౧౧॥

పదార్థః :-(అప) దూరీకరణే (అఘమ్) పాపమ్ (అప) (కిల్బిషమ్) స్వాన్తస్థం మలమ్ (అప) (కృత్యామ్) దుష్క్రియామ్ (అపో) దూరీకరణే (రపః) బాహ్యేన్ద్రియచాఞ్చల్యజన్యమపరాధమ్ (అపామార్గ) రోగనివారకోఽపామార్గ ఓషధిరివ పాపదూరీకర్తః (త్వమ్) (అస్మత్) అస్మాకం సకాశాత్ (అప) (దుఃష్వప్న్యమ్) దుష్టశ్చాసౌ స్వప్నో నిద్రా చ తస్మిన్ భవమ్ (సువ) ప్రేరయ.॥౧౧॥

అన్వయః :- హే అపామార్గ! త్వమస్మదఘమపసువ కిల్బిషమపసువ కృత్యామపసువ రపోఽపోసువ దుఃష్వప్న్యమపసువ.॥౧౧॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథాఽపామార్గాద్యోషధయో రోగాన్నివార్య ప్రాణినః సుఖయన్తి తథా స్వయం సర్వేభ్యో దోషేభ్యః పృథగ్భూత్వాఽన్యానశుభాచరణాత్ పృథక్ కృత్వా యే శుద్ధా భవన్త్యన్యాన్ భావయన్తి చ త ఏవ మనుష్యాదీనాం పవిత్రకరాః సన్తి.॥౧౧॥

పదార్థము :- (అపామార్గ) అపామార్గము [ఉత్తరేణి] అను ఓషధి ఎట్లురోగములను దొలగించునో, అటులనే పాపములను దూరమొనర్చు సజ్జనుడా! (త్వమ్) నీవు (అస్మత్) మా సమీపమునుండి (అఘమ్) పాపములను (అప, సువ) దూరమొనర్చుము. (కిల్బిషమ్) మనుస్సునందలి మాలిన్యమును నీవు (అప) దూరమొనర్చుము. (కృత్యామ్) దుష్టక్రియలను (అప) దూరమొనర్చుము. (రపః) బాహ్యేంద్రియముల చంచలరూప అపరాధములను (అపో) దూరమొనర్చుము. మరియు (దుఃష్వప్న్యమ్) దుఃస్వప్నములు [కలతనిద్రయందు సంభవముగు చెడుకలలు లేక ఆలోచనలను] (అప) దూరమొనర్చుము.॥౧౧॥

భావార్థము :- ఈ మంత్రములో ఉపమాలంకార మున్నది. ఏవిధముగా అపామార్గ [ఉత్తరేణి] అను ఓషధి మరియు ఇతరోషధులు వ్యాధులను దొలగించి ప్రాణులకు సుఖమును సమకూర్చుచున్నవో, అదేవిధముగా తాము సమస్త దోషములకు దూరముగనుండి ఇతర మానవులను అశుభాచరణములనుండి వేరుగ నుంచి తాము శుద్ధులై యుండి ఇతరులను శుద్ధులుగ నుంచువారే మనుష్యులు మున్నుగువారిని పవిత్రమొనర్చుటకు యోగ్యు లగుదురు. ॥౧౧॥

11. O God, the Remover of sins, drive away from us sin, the impurity of soul, evil deeds, the offence committed by our unsteady external organs, and evil thoughts!.

౧౮౬౩.సుమిత్రియా న ఇత్యస్యాదిత్యా దేవా ఋషయః,ఆపో దేవతాః,నిచృదనుష్టుప్ ఛన్దః,ఋషభః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౮౬౩ సుమిత్రియా న ఆప ఓషధయః సన్తు దుర్మిత్రియాస్తస్మై సన్తు ।

యోఽస్మాన్ ద్వేష్టి యం చ వయం ద్విష్మః ॥౧౨॥

ప.వి:- సుమిత్రియా ఇతి సు + మిత్రియాః, నః, ఆపః, ఓషధయః, సన్తు, దుర్మిత్రియా ఇతి దుః + మిత్రియాః, తస్మై సన్తు, యః, అస్మాన్, ద్వేష్టి, యమ్, చ, వయమ్, ద్విష్మః.॥౧౨॥

పదార్థః :-(సుమిత్రియాః) శోభనా మిత్రా ఇవ(నః) అస్మభ్యమ్ (ఆపః) ప్రాణా జలాని వా (ఓషధయః) సోమాద్యాః (సన్తు) (దుర్మిత్రియాః) దుర్మిత్రాః శత్రవ ఇవ దుఃఖప్రదాః (తస్మై) (సన్తు) (యః) (అస్మాన్) ధర్మాత్మనః (ద్వేష్టి) అప్రసన్నయతి (యమ్) దుష్టాచారిణమ్ (చ) (వయమ్) (ద్విష్మః) అప్రీతయామః.॥౧౨॥

అన్వయః :-హే మనుష్యా! యా ఆప ఓషధయో నోఽస్మభ్యం సుమిత్రియాః సన్తు తా యుష్మభ్యమపి తాదృశ్యో భవన్తు. యోఽస్మాన్ ద్వేష్టి యం చ వయం ద్విష్మస్తస్మై ఏతా దుర్మిత్రియాః సన్తు.॥౧౨॥

భావార్థః :-యే రాగద్వేషాదిదోషాన్ విహాయ సర్వేషు స్వాత్మవద్వర్తన్తే తేభ్యో ధర్మాత్మభ్యః సర్వే జలౌషధ్యాదయః పదార్థాః సుఖకరా భవన్తి యే చ స్వాత్మపోషకాః పరద్వేషిణస్తేభ్యోఽధర్మాత్మభ్యః సర్వ ఏతే దుఃఖకరా భవన్తి మనుష్యైర్ధర్మాత్మభిః సహ ప్రీతిర్దుష్టాత్మభిః సహోఽప్రీతిశ్చసతతం కార్యా పరన్తు తేషా మప్యన్తఃకరణేన కల్యాణమేషణీయమ్.॥౧౨॥

పదార్థము :- ఓ మానవులారా! (ఆపః) ప్రాణములు లేక జలములు మరియు (ఓషధయః) సోమలతాది ఓషధులు (నః) మాకొరకు (సుమిత్రియాః) ప్రాణస్నేహితునివలె హితకారకములు (సన్తు) అగుగాక! మీకొరకును అదేవిధముగ అగుగాక! (యః) ఎవరు (అస్మాన్) ధర్మాత్ములగు మమ్ము (ద్వేష్టి) ద్వేషించుచుందురో (చ) మరియు (యమ్) ఏ దుష్టాచారి యెడ (వయమ్) మేము (ద్విష్మః) అసంతుష్టులుగ నుందుమో (తస్మై) వారికొరకు నా పదార్థములు (దుర్మిత్రియాః) శత్రువులకు వలె దుఃఖదాయకము (సన్తు) అగునుగాక!॥౧౨॥

భావార్థము :- రాగద్వేషములు మున్నగు దోషములను వదలి అందరియెడ తన ఆత్మకువలె ప్రవర్తించు ధర్మాత్ములకొరకై సర్వ ఓషధులు, జలములు మున్నగు పదార్థములు సుఖకారకము లగును. మరియు

స్వార్థమునందు ప్రీతియుంచి ఇతరులను ద్వేషించు నా ధర్మహీనులకు ఉపరోక్త పదార్థములన్నియును దుఃఖదాయకము లగును. మానవులు ధర్మాత్ములయెడ ప్రీతి మరియు దుష్టులయెడ నిరంతరము అప్రీతియే యుంచవలయును. కాని మనస్ఫూర్తిగా అట్టి దుష్టులకు హితమునే కోరవలెను.॥౧౨॥

12. To us let waters, and the medicinal plants be friendly, to him who hates us, whom we hate, unfriendly.

౧౮౬౪.అనడ్వానిత్యస్యాదిత్యా దేవా ఋషయః, కృషీవలా దేవతాః,స్వరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

కే మనుష్యాః కార్యం సాద్ధుం శక్నువన్తీత్యాహ. ఏ మానవులు కార్యములను సాధించ గలరు ?

౧౮౬౪ అనడ్వాహమన్వారభామహే సౌరభేయఌం స్వస్తయే ।

స న ఇన్ద్ర ఇవ దేవేభ్యో వహ్నిః సన్తరణో భవ ॥౧౩॥

ప.వి:- అనడ్వాహమ్, అన్వారభామహ ఇత్యను ఆరభామహే, సౌరభేయమ్, స్వస్తయే, సః, నః, ఇన్ద్ర ఇవేతీన్ద్రః + ఇవ, దేవేభ్యః, వహ్నిః, సన్తరణ ఇతి సమ్ + తరణః, భవ.॥౧౩॥

పదార్థః :- (అనడ్వాహమ్) యోఽనాంసి శకటాని వహతి తద్వద్వర్త్తమానమ్ (అన్వారభామహే) యానాని రచయిత్వా తత్ర స్థాపయేమ (సౌరభేయమ్) సురభ్యా అపత్యమ్ (స్వస్తయే) సుఖాయ (సః) (నః) అస్మభ్యమ్ (ఇన్ద్ర ఇవ) విద్యుదివ (దేవేభ్యః) విద్వద్భ్యః (వహ్నిః) సద్యో వోఢాగ్నిః (సన్తరణః) యః సమ్యగధ్వనస్తారయతి పారం కరోతి సః (భవ) భవతు.॥౧౩॥

అన్వయః :-హే విద్వన్! యో వహ్నిర్నో దేవేభ్యః సన్తరణో భవతి తం సౌరభేయమనడ్వాహమివ వర్త్తమానమగ్నిం వయం స్వస్తయేఽన్వారభామహే. స తుభ్యం ఇన్ద్ర ఇవ భవ భవతు.॥౧౩॥

భావార్థః :- యే మనుష్యా విద్యుదాద్యగ్నివిద్యయా యానాదీని కార్యాణి కర్త్తుమారభన్తే తే బలిష్ఠైర్వృషభైః కృషీవలా ఇవ స్వకార్యాణి సాద్ధుం శక్నువన్తి విద్యుదివేతస్తతో గన్తుఞ్చ.॥౧౩॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! (వహ్ని) శీఘ్రముగా చేర్పించు ఏ యగ్ని (నః, దేవేభ్యః) విద్వాంసులమగు మాకొరకు (సన్తరణః) చక్కగా మార్గముల దాటించునది యగునో, అట్టి (సౌరభేయమ్) సురభి గోవుయొక్క సంతానము (అనడ్వాహమ్) శకటము మున్నగువానిని లాగునట్టి ఎద్దువలె నున్న యగ్నిని

మేము (స్వస్తయే) సుఖముకొరకు (అన్వారభామహే) యానములను సిద్ధపరచి వానియందు ప్రాణులను స్థిరమొనర్చిన (సః) అది నీకొరకు (ఇన్ద్ర ఇవ) విద్యుత్తువలె (భవ) అగుగాక! ॥౧౩॥

భావార్థము :- ఏ మనుష్యులు విద్యుత్తు మున్నగు అగ్నివిద్యలచే యానములు మున్నగువానిని నిర్మించుట మున్నగు కార్యముల నభ్యసించెదరో వా రతిశక్తివంతమగు ఎద్దులచే వ్యవసాయమొనర్చువారికి దీటగు కార్యములను సాధించగలరు. మరియు విద్యుదగ్నివలె అటునిటు సంచరించగలుగుదురు. ॥౧౩॥

13. Electricity carries us the learned to distant places, Just as an ox carries the cart, so we use this electricity for prosperity in preparing planes and seating people therein. May that serve as lightning for you.

౧౮౬౫ ఉద్వయన్తమిత్యస్యాదిత్యా దేవా ఋషయః, సూర్యో దేవతా, విరాడనుష్టుప్ ఛన్దః, గాంధారః స్వరః.

కే మోక్షమధిగచ్ఛన్తీత్యాహ. ఎవరు మోక్షమును పొందుచున్నారు ?

౧౮౬౫ ఉద్వయన్తమసస్పరి స్వః పశ్యన్త ఉత్తరమ్ ।
దేవం దేవత్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమమ్ ॥౧౪॥

ప.వి:- ఉత్, వయమ్, తమసః, పరి, స్వరితి స్వః, పశ్యన్తః, ఉత్తరమిత్యుత్ + తరమ్, దేవమ్, దేవత్రేతి, దేవ + త్రా, సూర్యమ్, అగన్మ, జ్యోతిః, ఉత్తమమిత్యుత్+తమమ్. ॥౧౪॥

పదార్థః :- (ఉత్) (వయమ్) (తమసః) అన్ధకారాత్ (పరి) వర్జనే (స్వః) స్వప్రకాశమాదిత్యమ్ (పశ్యన్తః) ప్రేక్షమాణాః (ఉత్తరమ్) దుఃఖేభ్య ఉత్తారకం పరత్ర వర్తమానమ్ (దేవమ్) విజయాది లాభప్రదమ్ (దేవత్రా) దేవేషు విద్వత్సు ప్రకాశమయేషు సూర్యాదిషు వా (సూర్యమ్) అన్తర్యామిరూపేణ స్వవ్యాప్త్యా చరాఽచరాత్మానం పరమాత్మానం (అగన్మ) విజానీయామ (జ్యోతిః) స్వప్రకాశమ్ (ఉత్తమమ్) సర్వోత్కృష్టమ్. ॥౧౪॥

అన్వయః :- హే మనుష్యా ! వయం యం తమసస్పరి స్వరివ వర్తమానం దేవత్రా దేవం జ్యోతిరుత్తమముత్తరం సూర్యం పశ్యన్తః సన్తః పర్యుదగన్మ తమేవ యూయమపి సర్వతో విజానీత. ॥౧౪॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే మనుష్యా! యథా సూర్యం పశ్యన్తో దీర్ఘాయుషో ధర్మాత్మానో జనాః సుఖం లభన్తే తథైవ ధార్మికా యోగినో మహాదేవం సర్వప్రకాశకం జన్మమృత్యుక్లేశాదిభ్యః పృథగ్ వర్తమానం సచ్చిదానన్దస్వరూపం పరమాత్మానం సాక్షాద్విజ్ఞాయ మోక్షమవాప్య సతతమానన్దన్తి. ॥౧౪॥

పదార్థము :- ఓ మానవులారా! (వయమ్) మేము ఏ (తమసః) అంధకారమున కావల (స్వః) స్వయంప్రకాశరూపుడగు సూర్యునివలెనున్న (దేవత్రా) విద్వాంసుల లేక ప్రకాశమయ సూర్యాది పదార్థములందు (దేవమ్) విజయము మున్నగు లాభములను గలిగించువాడు (జ్యోతిః) స్వయంప్రకాశమయ స్వరూపుడు (ఉత్తమమ్) సర్వోత్తముడు (ఉత్తరమ్) దుఃఖములనుండి దరిజేర్చువాడు (సూర్యమ్) అంతర్యామి రూపమున వ్యాప్తమైయుండి సకలచరాచరములకు స్వామియగు పరమాత్మను (పశ్యన్తః) జ్ఞానదృష్టిచే జూచుచు (పరి ఉత్, అగన్మ) అన్నివైపులనుండి ఉత్కృష్టతతో ఎరుగుదుమో, వానిని మీరును తెలిసికొనుడు. ॥౧౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఏవిధముగ సూర్యుని జూచుచు దీర్ఘాయుష్మంతులగు ధర్మాత్ములు సుఖప్రాప్తిని పొందెదరో, అదేవిధముగ ధర్మాత్ములగు యోగులు మహాదేవుడు, సర్వప్రకాశకుడు, జన్మమరణక్లేశాదులు లేనివాడు, సచ్చిదానందస్వరూపుడగు పరమాత్మను సాక్షాత్కారమొనర్చుకొని మోక్షమును పొంది నిరంతరము ఆనందము ననుభవించు చుందురు. ॥౧౪॥

14. May we always keeping in view, eagerly know and realize God, free from the darkness of ignorance, Self-Effulgent, Releaser from afflictions, the most Learned of the learned, the Light that is most Excellent.

౧౦౬౬. ఇమమిత్యస్య సఙ్కుసుక ఋషిః, ఈశ్వరో దేవతా, త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౦౬౬ ఇమం జీవేభ్యః పరిధిం దధామి మైషాం ను గాదపరో అర్థమేతమ్ ।

శతం జీవన్తు శరదః పురూచీరన్తర్మృత్యుం దధతాం పర్వతేన ॥౧౫॥

ప. వి:- ఇమమ్, జీవేభ్యః, పరిధిమితి పరి + ధిమ్, దధామి, మా, ఏషామ్, ను, గాత్, అపరః, అర్థమ్, ఏతమ్, శతమ్, జీవన్తు, శరదః, పురూచీః, అన్తః, మృత్యుమ్, దధతామ్, పర్వతేన. ॥౧౫॥

పదార్థః :-(ఇమమ్) ప్రత్యక్షమ్ (జీవేభ్యః) ప్రాణధారకేభ్యః స్థావరశరీరేభ్యశ్చ (పరిధిమ్) మర్యాదామ్ (దధామి) వ్యవస్థాపయామి (మా) (ఏషామ్) జీవానామ్ (ను) సద్యః (అగాత్) ప్రాప్నుయాత్ (అపరః) అన్యః (అర్థమ్) ద్రవ్యమ్ (ఏతమ్) ప్రాప్తమ్ (శతమ్) (జీవన్తు) (శరదః)(పురూచీః) యాః పురూణి బహూని వర్షాణ్యఞ్చన్తి తాః (అన్తః) మధ్యే (మృత్యుమ్) (దధతామ్) ధారయన్తు (పర్వతేన) జ్ఞానేన బ్రహ్మచర్యాదినా వా. ॥౧౫॥

అన్వయః:- అహం పరమేశ్వర ఏషాం జీవానామేతమర్థమపరో మా ను గాదితీమం జీవేభ్యః పరిధిం దధావ్యేవమాచరన్తో భవన్తః పురూచీః శతం శరదో జీవన్తు పర్వతేన మృత్యుమన్తర్ధ ధతామ్.॥౧౫॥

భావార్థః:- హే మనుష్యా! యే పరమేశ్వరేణ వ్యవస్థాపితాం ధర్మాచరణం కార్యమధర్మా చరణం త్యాజ్యమితి మర్యాదాం నోల్లఙ్ఘన్తేఽన్యాయేన పరపదార్థాన్న స్వీకుర్వన్తి తేఽరోగాః సన్తశ్శతం వర్షాణి జీవితుం శక్నువన్తి నేతర ఈశ్వరాజ్ఞాభఙ్క్తారః. యే పూర్ణేన బ్రహ్మచర్యేణ విద్యా అధీత్య ధర్మమాచరన్తి తాన్మృత్యుర్మధ్యే నాప్నోతీతి.॥౧౫॥

పదార్థము :- పరమేశ్వరుడనగు నేను (ఏషామ్) ఈ జీవుల (ఏతమ్) పరిశ్రమద్వారా పొందినట్టి (అర్థమ్) ద్రవ్యములను (అపరః) ఇతరులెవ్వరును (మా,ను,గాత్) తేలికగా ప్రాప్తించుకొనవలదు. ఈవిధముగ (ఇమమ్) ఈ (జీవేభ్యః) జీవులకొరకు (పరిధిమ్) మర్యాదను (దధామి) వ్యవస్థితమొనర్చు చున్నాను. ఈ విధముగ ఆచరించుచు మీరు (పురూచీః) అనేక సంవత్సరములు అనగా (శతమ్) నూరు (శరదః) శరదృతువులు సంపూర్ణముగ (జీవన్తు) జీవించుడు (పర్వతేన) జ్ఞానము లేక బ్రహ్మచర్యాదులచే (మృత్యుమ్) మృత్యువును (అన్తః, దధతామ్) అణచివేయుడు, అనగా దూరమొనర్చుడు.॥౧౫॥

భావార్థము :- ఓ మానవులారా! పరమేశ్వరుడేర్పరచిన ధర్మాచరణముచేయుచు అధర్మాచరణమును త్యజించుట యను మర్యాద నతిక్రమించక, అన్యాయముగ ఇతరుల పదార్థములను ఎవరు గ్రహింపక యుందురో, వారారోగ్యవంతులై నూరువత్సరములవరకు జీవించగలరు. మరియు ఈశ్వరాజ్ఞకు విరోధులై యుండరు. పూర్ణ బ్రహ్మచర్యముతో విద్యలనభ్యసించి ధర్మాచరణమం దుండువారికి మధ్యకాలములో మృత్యువు దరిజేరదు.॥౧౫॥

15. So that none may confiscate speedily the wealth amassed through exertion by these souls, I establish a law of morality, following which you can live for a hundred lengthened autumns, and keep death away through celibacy and knowledge.

౧౮౬౭ అగ్న ఇత్యస్యాదిత్యా దేవా ఋషయః, అగ్నిర్దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

కే జనా దీర్ఘాయుషో భవన్తీత్యాహ. ఏ మానవులు దీర్ఘాయువును పొందుదురు?

౧౮౬౭ అగ్న ఆయూంషి పవస ఆ సువర్జోమిషఞ్చ నః।

ఆరే బాధస్వ దుచ్ఛునామ్ ॥౧౬॥

ప.వి:-అగ్నే, ఆయూంషి, పవసే, ఆ, సువ, ఊర్జమ్, ఇషమ్, చ, నః, ఆరే, బాధస్వ, దుచ్ఛునామ్.॥౧౬॥

పదార్థః:- (అగ్నే) పరమేశ్వర విద్వన్ వా (ఆయూంషి) అన్నాదీని జీవనాని వా. ఆయురిత్యన్న నా... నిఘం. ౨.౧ (పవసే) పవిత్రీకరోషి (ఆ) (సువ) జనయ (ఊర్జమ్) బలమ్ (ఇషమ్) విజ్ఞానమ్ (చ) (నః) అస్మభ్యమ్ (ఆరే) దూరే నికటే వా (బాధస్వ) (దుచ్ఛునామ్) దుష్టాః శ్వాన ఇవ వర్తమానాస్తాః హింస్రాః ప్రాణినః.అత్ర కర్మణి షష్ఠీ॥౧౬॥

అన్వయః:- హే అగ్నే! త్వమాయూంషి పవసే న ఊర్జమిషం చాసువ దుచ్ఛునామారే బాధస్వ. ॥౧౬॥

భావార్థః :- యే మనుష్యా దుష్టాచరణదుష్టసఙ్గౌ విహాయ పరమేశ్వరాప్తయోః సేవాం కుర్వన్తి తే ధన ధాన్యయుక్తాః సన్తో దీర్ఘాయుషో భవన్తి.॥౧౬॥

పదార్థము :- (అగ్నే) పరమేశ్వరా! లేక విద్వాంసుడా! నీవు (ఆయూంషి) అన్నము మున్నగు పదార్థములను లేక జీవితములను (పవసే) పవిత్రపరచుచున్నావు (నః) మాకొరకు (ఊర్జమ్) బలము (చ) మరియు (ఇషమ్) విజ్ఞానమును (ఆ,సువ) చక్కగా ఉత్పన్నపరచుము. మరియు (దుచ్ఛునామ్) శునకములవంటి దుష్ట హింసక ప్రాణులను (ఆరే) దూరమునందు లేక సమీపమునందును (బాధస్వ) తాడనమొనర్చుము [గట్టిగా శిక్షింపుము].॥౧౬॥

భావార్థము :- ఏ మనుష్యులు దుష్టుల ఆచరణమును, సాంగత్యమును వదలివేసి పరమేశ్వరుని, మరియు ఆప్తులు, సత్యవాదులగు విద్వాంసుల సేవలనొనర్చెదరో, వారు సకలైశ్వర్యములతో దీర్ఘాయుష్మంతులై యుందురు.॥౧౬॥

16. O God, Thou purifiest our lives. Grant us vigorous strength and knowledge. Punish adequately the violent far or near!.

౧౮౬౮ ఆయుష్మానిత్యస్య వైఖానస ఋషిః, అగ్నిర్దేవతా, స్వరాట్ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ రాజధర్మవిషయమాహ. రాజధర్మ విషయము.

౧౮౬౮ ఆయుష్మానగ్నే హవిషా వృధానో ఘృతప్రతీకో ఘృతయోనిరేధి। ఘృతం పీత్వా మధు చారు గవ్యం పితేవ పుత్రమభి రక్షతాదిమాన్త్స్వాహా ॥౧౭॥

ప.వి:- ఆయుష్మాన్, అగ్నే, హవిషా, వృధానః, ఘృతప్రతీక ఇతి ఘృత + ప్రతీకః, ఘృతయోనిరితి ఘృత + యోనిః, ఏధి, ఘృతమ్, పీత్వా, మధు, చారు, గవ్యమ్, పితేవేతి

పితా + ఇవ, పుత్రమ్, అభి, రక్షతాత్, ఇమాన్, స్వాహా ॥౧౭॥

పదార్థః :- (ఆయుష్మాన్) బహ్వాయుర్విద్యతే యస్య సః (అగ్నే) అగ్నిరివ వర్తమాన రాజన్ (హవిషా) ఘృతాదినా (వృధానః) వర్ధమానః. అత్ర బహులం ఛన్దసీతి శానచి శపో లుక్. (ఘృతప్రతీకః) యో ఘృతముదకం ప్రత్యాయయతి సః (ఘృతయోనిః) ఘృతం ప్రదీప్తం తేజో యోనిః కారణం గృహం వా యస్య సః (ఏధి) భవ (ఘృతమ్) (పీత్వా) (మధు) మధురమ్ (చారు) సున్దరమ్ (గవ్యమ్) గోర్వికారమ్ (పితేవ) (పుత్రమ్) (అభి) అభిముఖ్యే (రక్షతాత్) రక్ష (ఇమాన్) (స్వాహా) సత్యయా క్రియయా.॥౧౭॥

అన్వయః :-హే అగ్నే! యథా హవిషా వృధానో ఘృతప్రతీకో ఘృతయోనిరగ్నిర్వర్ధతే తథాఽఽయుష్మాంస్త్వమేధి. మధు చారు గవ్యం ఘృతం పీత్వా పుత్రం పితేవ స్వాహేమానభి రక్షతాత్.॥౧౭॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యథా సూర్యాదిరూపేణాగ్నిర్బాహ్యాభ్యన్తరః సన్ సర్వాన్ రక్షతి తథైవ రాజా పితృవద్వర్తమానః సన్ పుత్రమివేమాః ప్రజాః సతతం రక్షేత్.॥౧౭॥

పదార్థము :- (అగ్నే) అగ్నివంటి తేజశ్శాలివగు ఓ రాజా! ఎట్లు (హవిషా) ఘృతాదులచే (వృధానః) వృద్ధియైన (ఘృతప్రతీకః) జలముల ప్రసిద్ధముచేయు (ఘృతయోనిః) ఎద్దానికి ప్రదీప్త తేజము కారణమో లేక గృహముగ గలిగియున్న అగ్ని యెటుల వృద్ధియగునో, అటులనే (ఆయుష్మాన్) గొప్ప వయస్సు గలవాడవుగ నీవు (ఏధి) అగుము (మధు) మధురమగు (చారు) సుందరమైన (గవ్యమ్) గోవు (ఘృతమ్) ఘృతమును (పీత్వా) త్రాగి (పుత్రమ్) పుత్రునకు (పితేవ) తండ్రివలె (స్వాహా) సత్యమగు క్రియద్వారా (ఇమాన్) ఈ ప్రజలగు మానవులను (అభి) ప్రత్యక్షముగ అన్నివిధముల (రక్షతాత్) రక్షణయొనర్చుము. ॥౧౭॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ అగ్ని సూర్యుడు మున్నగు రూపములచే లోపల, వెలుపల నుండి సర్వమును రక్షణయొనర్చునో, అదేవిధముగ రాజు తండ్రివలె వర్తించుచు ఈ ప్రజలను కన్నబిడ్డలనువలె నిరంతరము రక్షించుచుండవలయును.॥౧౭॥

17. O King, brilliant like fire, just as fire fanned by butter, with source of lustre, waxes with oblations, so shouldst thou live long!.

When thou ahst assimilated the cow' fair savoury ghee, guard nicely, as a father guards his son, thy subjects.

౧౮౯౯.పరీమ ఇత్యస్య భారద్వాజః శిరమ్బిఠ ఋషిః, ఇన్ద్రో దేవతా,విరాడనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮. పరీమే గామనేషత పర్యగ్నిమహృషత ।

దేవేష్వక్రత శ్రవః క ఇమాఀ2॥ ఆ దధర్షతి ॥౧౮॥

ప.వి:-పరి, ఇమే, గామ్, అనేషత, పరి, అగ్నిమ్, అహృషత, దేవేషు, అక్రత, శ్రవః, కః, ఇమాన్, ఆ, దధర్షతి. ॥౧౮॥

పదార్థః:-(పరి) సర్వతః (ఇమే) (గామ్) వాణీం పృథివీం వా (అనేషత) (పరి) సర్వతః (అగ్నిమ్) (అహృషత) హరత (దేవేషు) విద్వత్సు (అక్రత) కురుత. అత్ర మంత్రే ఘసేతి చ్లేర్లుక్ (శ్రవః) అన్నమ్ (కః) (ఇమాన్) (ఆ) (దధర్షతి) ధర్షయితుం శక్నోతి. అత్ర లేటి వ్యత్యయేన శ్లుః.॥౧౮॥

అన్వయః :-హే రాజజనాః! య ఇమే యూయం గాం పర్యనేషతాఽగ్నిం పర్యహృషత. ఏషు దేవేషు శ్రవోఽక్రతైవం భూతానిమాన్భవతః క ఆ దధర్షతి.॥౧౮॥

భావార్థః :-అత్ర వాచక లుప్తోపమాలంకారః. యే రాజజనాః పృథివీవద్ధీరా అగ్నివతేజస్వినోఽన్నవ దాయుష్కరాః సన్తో ధర్మేణ ప్రజా రక్షన్తి తేఽతులాం రాజశ్రియమాప్నువన్తి.॥౧౮॥

పదార్థము :- ఓ రాజపురుషులారా! (ఇమే) ఇట్టిమీరు (గామ్) వాణి లేక పృథివిని (పరి, అనేషత) స్వీకరించుడు (అగ్నిమ్) అగ్నిని (పరి, అహృషత) అన్నివైపులనుండి హరించుడు. అనగా కార్యమునందు ఉపయోగించుకొనుడు. ఈ (దేవేషు) విద్వాంసులందు (శ్రవః) అన్నమును (అక్రత) ఒనర్చుడు. ఈవిధముగ నుండు (ఇమాన్) మిమ్ము (కః) ఎవ్వడును (ఆ, దధర్షతి) భయపరచలేడు.॥౧౮॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకార మున్నది. ఏ రాజపురుషులు పృథివివంటి ధీరత్వము, అగ్నివంటి తేజము, అన్నమువంటి ఆయుర్వర్ధకముగ నుండి ధర్మయుక్తముగ ప్రజాపాలన మొనర్తురో, వారు అతులరాజ్యలక్ష్మిని పొందగలరు.॥౧౮॥

18. If all study the Vedas, enter domestic life after due ceremony, listen to the spiritual teachings of the learned; who will then attack them with success?.

౧౯. క్రవ్యాదమిత్యస్య దమన ఋషిః, అగ్నిర్దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౭౦ క్రవ్యాదమగ్నిం ప్ర హిణోమి దూరం యమరాజ్యం గచ్ఛతు రిప్రవాహః।
ఇహైవాయమితరో జాతవేదా దేవేభ్యో హవ్యం వహతు ప్రజానన్ ॥౧౯॥

ప.వి:-క్రవ్యాదమితి క్రవ్య+అదమ్, అగ్నిమ్,ప్ర, హినోమి, దూరమ్, యమరాజ్యమితి యమరాజ్యమ్ గచ్ఛతు, రిప్రవాహః ఇతి రిప్ర + వాహః, ఇహ, ఏవ, అయమ్, ఇతరః, జాతవేదా ఇతి జాత + వేదాః, దేవేభ్యః, హవ్యమ్, వహతు, ప్రజానన్నితి ప్ర + జానన్.॥౧౯॥

పదార్థః :- (క్రవ్యాదమ్) యః క్రవ్యం మాంసమత్తి తమ్ (అగ్నిమ్) అగ్నిమివాఽన్యాన్ పరితాపకమ్ (ప్ర) (హినోమి) గమయామి (దూరమ్) (యమరాజ్యమ్) యమస్య న్యాయాధీశస్య స్థానమ్ (గచ్ఛతు) (రిప్రవాహః) యే రిప్రం పాపం వహన్తి తాన్ (ఇహ) అస్మిన్ సంసారే (ఏవ) (అయమ్) (ఇతరః) భిన్నః (జాతవేదాః) జాతప్రజ్ఞానః (దేవేభ్యః) ధార్మికేభ్యో విద్వద్భ్యః (హవ్యమ్) ఆదాతుమర్హం విజ్ఞానమ్ (వహతు) ప్రాప్నోతు (ప్రజానన్) ప్రకర్షేణ జానన్ సన్.॥౧౯॥

అన్వయః :-ప్రజానన్నహం క్రవ్యాదమగ్నిమివ వర్తమానం యం దూరం ప్రహిణోమి యాంశ్చ రిప్రవాహాంశ్చ దూరం ప్రహిణోమి స యమరాజ్యం గచ్ఛతు తే చ ఇహేతరోఽయం జాతవేదా దేవేభ్యో హవ్యమేవ వహతు.॥౧౯॥

భావార్థః :- అత్ర వాచకలుప్తోపమాలంకారః. హే న్యాయాధీశాః! యూయం దుష్టాచారిణః సంతాడ్య ప్రాణాదపి వియోజ్య శ్రేష్ఠాన్ సత్కృత్యేహ సృష్ట్వా సామ్రాజ్యం కురుత. ॥౧౯॥

పదార్థము :- (ప్రజానన్) బాగుగా తెలిసికొనుచున్న నేను (క్రవ్యాదమ్) మాంసమును దినువాడు (అగ్నిమ్) అగ్నివలె ఇతరులను దుఃఖములపాలుజేసి దహించునట్టి దుష్టులను (దూరమ్) దూరముగనుండు పారద్రోలునట్లు నేనును (ప్ర హిణోమి) తరిమివేయుదును. మరియు (రిప్రవాహః) పాపములను మోయుచుండు దుష్టులను దూరమొనర్చెదను. ఆతడు మరి యా పాపాత్ములెల్లరును (యమరాజ్యమ్) న్యాయాధీశుడగు రాజుయొక్క న్యాయాలయమునకు (గచ్ఛతు) వెళ్లుదురుగాక! మరియు (ఇహ) ఈ ప్రపంచమున (ఇతరః) ఇతరులు (అయమ్) ఈ (జాతవేదాః) ధర్మాత్ములగు విద్వాంసులు(దేవేభ్యః) ధార్మికవిద్వాంసులచే (హవ్యమ్) గ్రహించదగిన విజ్ఞానమును (ఏవ) కూడ (వహతు) ప్రాప్తింతురుగాక! ॥౧౯॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. న్యాయాధీశులగు ఓ రాజపురుషులారా! మీరు దుష్టాచారులను బాగుగా తాడనమొనర్చుచు ప్రాణములను కూడా హరించుటకును

లెక్క చేయక శ్రేష్ఠులను సత్కరించుచు ఈ సృష్టియందు సామ్రాజ్యము, అనగా చక్రవర్తి రాజ్యము నేలుడు.॥౧౯॥

19. I, the knower, drive away the eater of raw meat, and the tormentor of men like fire, and cast aside the sinners.

Let all criminals be brought before the Court of Justice. Let a noble soul, in this world, derive useful knowledge from the learned.

౧౮౭౧.వహ వపామిత్యస్యాదిత్యా దేవా ఋషయః.జాతవేదా దేవతాః,స్వరాట్ త్రిష్టుప్ ఛన్దః,ధైవతః స్వరః.

అథ పితృసేవనవిషయమాహ. పితరులకు సేవచేయు విషయము.

౧౮౭౧ వహ వపాం జాతవేదః పితృభ్యో యత్రైనాన్వేత్థ నిహితాన్పరాకే। మేదసః కుల్యా ఉపతాన్త్స్రవన్తు సత్యా ఏషామాశిషః సం నమన్తాం స్వాహా॥౨౦॥

ప.వి:- వహ, వపామ్, జాతవేద ఇతి జాత +వేదః, పితృభ్య ఇతి పితృ + భ్యః, యత్ర, ఏనాన్, వేత్థ, నిహితానితి ని + హితాన్, పరాకే, మేదసః, కుల్యాః, ఉప, తాన్, స్రవన్తు, సత్యాః, ఏషామ్, ఆశిషి ఇత్యా+శిషః, సమ్, నమన్తామ్, స్వాహా.॥౨౦॥

పదార్థః :-(వహ) ప్రాప్నుహి (వపామ్) వపన్తి యస్యాం భూమౌ తామ్ (జాతవేదః) జాతప్రజ్ఞానః (పితృభ్యః) జనకేభ్యో విద్యాశిక్షాదాతృభ్యో వా (యత్ర) (ఏనాన్) (వేత్థ) జానాసి (నిహితాన్) (పరాకే) దూరే (మేదసః) స్నిగ్ధాః (కుల్యాః) జలప్రవాహోధారాః (ఉప) (తాన్) జనాన్ (స్రవన్తు) ప్రాప్నువన్తు (సత్యాః) సత్సు సాధ్వ్యః (ఏషామ్) (ఆశిషః) ఇచ్ఛాః (సమ్) సమ్యక్ (నమన్తామ్) ప్రాప్నువన్తు (స్వాహా) సత్యయా క్రియయా.॥౨౦॥

అన్వయః :- హే జాతవేదస్త్వం యత్రైతాన్ పరాకే నిహితాన్ వేత్థ తత్ర పితృభ్యో వపాం వహ యథా మేదసః కుల్యాస్తానుపస్రవన్తు తథా స్వాహైషామాశిషః సత్యాః సన్నమన్తామ్.॥౨౦॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలంకారః. యే దూరే స్థితాన్ పితౄన్ విదుషశ్చాహూయ సత్కుర్వన్తి యథాఽఽరామవృక్షాదీన్ జలవాయూ వర్ధయతస్తథైతేషామిచ్ఛాః సత్యాః సత్యః సర్వతో వర్ధన్తే.॥౨౦॥

పదార్థము :- (జాతవేదః) ఉత్తమజ్ఞానమును పొందినవాడా! నీవు (యత్ర) ఎచ్చట (ఏతాన్) ఈ (పరాకే) దూరమున నున్న (నిహితాన) స్థిరమైన పితృజనులను (వేత్థ) ఎరిగెదవో, అచ్చట (పితృభ్యః) జనకుడు లేక విద్యాశిక్షణనిచ్చు సజ్జనులగు పితరులనుండి (వపామ్) పంటలు పండించదగిన భూమిని (వహ) పొందుము. ఎట్లు (మేదసః) ఉత్తమ (కుల్యాః) జలప్రవాహముగల నదులు లేక కాలువలు (తాన్) ఆ సజ్జనులకు (ఉప, స్రవన్తు) సమీపమునసే లభించునట్లు (స్వాహా) సత్యక్రియచే (ఏషామ్) వీరి (ఆశిషః) కోరికలు (సత్యాః) సత్యములై (సమ్, నమన్తామ్) ప్రాప్తించుగాక! ॥౨౦॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. దూరమునందుండు పితరులను మరియు విద్వాంసులను పిలిచికొని సత్కారమొనర్చువారి కామితములు ఉద్యానములందలి వృక్షాదులను జలవాయువులు పెంపొందజేయునట్లు సత్యముగువారి కోరికలు అన్నివైపులనుండి పూర్ణమగును. ॥౨౦॥

20. O intelligent person, thou knowest thy parents established far away, for them cultivate the land. Let rivulets full of water flow to meet them, and let their truthful wishes be accomplished in a decent manner!.

౧౮౭౨.స్యోనేత్యస్య మేధాతిథిరృషిః, పృథివీ దేవతా, నిచృద్ గాయత్రీ, అపన ఇతి ప్రాజాపత్యా గాయత్రీఛన్దః, షడ్జః స్వరః.

గృహిణీ కీదృశీ స్యాదిత్యాహ. కులీనగృహిణి ఎటులుండవలయును?

౧౮౭౨ స్యోనా పృథివి నో భవానృక్షరా నివేశనీ ।

యచ్ఛా నః శర్మ సప్రథాః। అప నః శోశుచదఘమ్ ॥౨౧॥

ప.వి:- స్యోనా, పృథివి, నః, భవ, అనృక్షరా, నివేశనీతి ని + వేశనీ, యచ్ఛ, నః, శర్మ, సప్రథా ఇతి స + ప్రథాః, అప, నః, శోశుచత్, అఘమ్ ॥౨౧॥

పదార్థః :-(స్యోనా) సుఖకరీ (పృథివి) భూమిరివ వర్తమానే (నః) అస్మభ్యమ్ (భవ) (అనృక్షరా) నిష్కణ్టకా (నివేశనీ) నివిశన్తే యస్యాం సా (యచ్ఛ) దేహి. అత్ర ద్వ్యచోఽతస్తిఙ ఇతి దీర్ఘః (నః) అస్మభ్యమ్ (శర్మ) సుఖమ్ (సప్రథాః) విస్తీర్ణేన ప్రశంసనేన సహ వర్తమానాః (అప) దూరీకరణే (నః) అస్మాకమ్ (శోశుచత్) భృశం శోధయతు (అఘమ్) పాపమ్. ॥౨౧॥

అన్వయః:- హే పృథివి భూమిరివ వర్తమానే స్త్రి! త్వం యథాఽనృక్షరా నివేశనీ భూమిః స్యోనా భవతి తథా నో భవ సప్రథాః సతీ నశ్శర్మ యచ్ఛ. యథా న్యాయేశో నోఽఘమపశోశుచత్తథాఽపరాధం దూరం గమయ. ॥౨౧॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలంకారః. యా స్త్రీ పృథివీవత్ క్షమశీలా క్రూరతాది దోషరహితా బహుప్రశంసితా అన్యేషామపి దోషనివారికా భవతి సైవ గృహకృత్యే యోగ్యా భవతి.॥౨౧॥

పదార్థము :-(పృథివి) భూమివంటి క్షమాశీలత్వముగల ఓ మహిళామణీ! నీ వెటుల (అనృక్షరా) కంటకాదులులేని (నివేశనీ) కూర్చుండుట కాధారమగు భూమి (స్యోనా) సుఖకారకమగునట్లు (నః) మాకొరకు (భవ) అగుదువో, నీవు (సప్రథాః) అత్యంత ప్రశంసలతో గూడియున్న (నః) మాకొరకు (శర్మ) సుఖమును (యచ్ఛ) ఇమ్ము. ఏవిధముగ న్యాయాధీశుడు (నః) మాయొక్క (అఘమ్) పాపములను (అప, శోశుచత్) శీఘ్రముగ దూరమొనర్చునో లేక శుద్ధపరచునో అటులనే నీవు మా అపరాధములను దూరమొనర్చుము.॥౨౧॥

భావార్థము:-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ స్త్రీ పృథివివంటి క్షమాగుణముగలది, క్రూరత్వము మున్నగు దోషములకు దూరముగ నుండి అధికప్రశంసనీయముగ ఇతరుల దోషములను తొలగించునదై యుండునో, అట్టి మహిళయే గృహకృత్యములకు యోగ్యమైయుండును.॥౨౧॥

21. O wife calm like the Earth, give us far reaching pleasure, as does the Earth, free from thorn, our resting-place. Just as a just ruler drives away our sin, so shouldst thou eradicate our evil!.

౧౮౭౩. అస్మాదిత్యస్యాదిత్యా దేవా ఋషయః, అగ్నిర్దేవతా, స్వరాడ్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౮౭౩ అస్మాత్ త్వమధి జాతోఽసి త్వదయం జాయతాం పునః।

అసౌ స్వర్గాయ లోకాయ స్వాహా ॥౨౨॥

ప. వి:- అస్మాత్, త్వమ్, అధి, జాతః, అసి, త్వత్, అయమ్, జాయతామ్, పునరితి పునః, అసౌ, స్వర్గాయేతి స్వః + గాయ, లోకాయ, స్వాహా.॥౨౨॥

పదార్థః:-(అస్మాత్) లోకాత్ (త్వమ్) (అధి) ఉపరిభావే (జాతః) (అసి) భవతి (త్వత్) తవ సకాశాదుత్పన్నః (అయమ్) పుత్రః (జాయతామ్) ఉత్పద్యతామ్ (పునః) పశ్చాత్ (అసౌ) విశేషనామా (స్వర్గాయ) విశేషసుఖభోగాయ (లోకాయ) ద్రష్టవ్యాయ (స్వాహా) సత్యయా క్రియయా.॥౨౨॥

అన్వయః:- హే విద్వన్! యతస్త్వమస్మాల్లోకాదధిజాతోఽసి తస్మాదయం త్వత్పునరసౌ స్వాహా స్వర్గాయ లోకాయ జాయతామ్.॥౨౨॥

భావార్థః:- హే మనుష్యా! యుష్మాభిరిహ మనుష్యశరీరం ధృత్వా విద్యాసుశిక్షాసుశీల ధర్మయోగ విజ్ఞానాని సఞ్చిత్య ముక్తిసుఖాయ ప్రయతితవ్యమిదమేవ మనుష్యజన్మసాఫల్యం వేద్యమితి.॥౨౨॥

పదార్థము:- ఓ విద్వాంసుడా! (త్వమ్) నీవు (అస్మాత్) ఈ లోకమునుండి, అనగా ఇప్పటిమానవుల కన్న (అధి) అన్నిటికిపైన (జాతః) ప్రసిద్ధుడవై (అసి) ఉన్నావు. కావున (అయమ్) ఈ పుత్రుడు (త్వత్) నీకన్న (పునః) వెనక (అసౌ) విశేషప్రఖ్యాతుడై (స్వాహా) సత్యక్రియలచే (లోకాయ) చూడదగిన (స్వర్గాయ) విశేష సుఖము లనుభవించుటకై (జాయతామ్) సమర్థవంతుడగుగాక!॥౨౨॥

భావార్థము :- మానవులారా! మీరు మనుష్య జన్మ నెత్తినందుకు ఈ ప్రపంచమున విద్య, ఉత్తమశిక్షణ, శ్రేష్ఠస్వభావము, ధర్మము, యోగాభ్యాసము మరియు విజ్ఞానమును చక్కగా పొంది ముక్తిసుఖమునకై ప్రయత్నమొనర్చుడు. ఈ యమోఘమగు మానుషజన్మమును సఫలవంతమొనర్చుకొనుడు. ॥౨౨॥

22. O learned person, thou art foremost amongst men. May this son born anew from thee, be fair to look at, and enjoy fair reputation and happiness!.

అస్మిన్నధ్యాయే వ్యవహారజీవగతిజన్మమృత్యుసత్యాఽఽశీరగ్నిసత్యేచ్ఛానాం వ్యాఖ్యానాదేతదధ్యాయోక్తార్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహ సఙ్గతిరస్తీతి వేద్యమ్ ॥

ఈ అధ్యాయమునందు వ్యవహారము, జీవగతి, జన్మము, మృత్యువు, సత్యము, ఆశీర్వాదము, అగ్ని, సత్యేచ్ఛ మొదలగునవి వ్యాఖ్యానించబడినవగుటచే నీ యధ్యాయమునందు జెప్పబడిన యర్థము పూర్వాధ్యాయమున చెప్పబడిన యర్థముతో సంగతి కలదని గ్రహించవలయును.

ఇతి శ్రీమత్పరమవిద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయత దయానంద సరస్వతీస్వామి నా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభూషితే యజుర్వేదభాష్యే పంచత్రింశోఽధ్యాయః పూర్తిమగాత్.

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామివిరచితసంస్కృతార్య భాషావిభూషిత యజుర్వేదభాష్యమునందలి ముప్పది యైదవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండలాంతర్గత బీబీపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు, శిష్యుడునునగు **'చతుర్వేదభాష్యానువాదభాస్కర'** బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ పీఠాధిపతులునైన **'పం. లోకమలహరి సిద్ధాంతాచార్యుల'**చే నొనర్చబడిన ఆంధ్రానువాదము; పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వవేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకులునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య **'మఱ్ఱి కృష్ణారెడ్డి'** సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పదియైదవ అధ్యాయము సమాప్తము.

యజుర్వేదభాష్యము

36వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	విద్వత్సంగముచే నేమగును?	౧
2.	ఈశ్వరప్రార్థనావిషయం	౨-౮,౨౦-౨౨,౨౪
3.	ఇతరుల సుఖమును కూడ కోరవలయును	౯-౧౨
4.	పతివ్రతయైన స్త్రీ ఎటులుండును?	౧౩-౧౬
5.	మానవు లెట్లు ప్రయత్నం చేయవలెను?	౧౭-౧౯
6.	పదార్థము లెట్లు హితకరము లగుచున్నవి?	౨౩

అథ షట్త్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే చతుర్వింశతిర్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్నఽఆ సువ ॥య.30.3॥

౧౮౭౪.ఋచమిత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, అగ్నిర్దేవతా, పంక్తిశ్ఛన్దః, పంచమః స్వరః.

అథ విద్వత్సఙ్గేన కిఞ్జాయత ఇత్యాహ. విద్వత్సంగముచే నేమగును?

౧౮౭౪ ఋచం వాచం ప్ర పద్యే మనో యజుః ప్ర పద్యే సామ ప్రాణం ప్ర పద్యే

చక్షుః శ్రోత్రం ప్ర పద్యే। వాగోజః సహౌజో మయి ప్రాణాపానౌ ॥౧॥

ప.వి:-ఋచమ్, వాచమ్, ప్ర, పద్యే, మనః, యజుః, ప్ర, పద్యే, సామ, ప్రాణమ్, ప్ర, పద్యే, చక్షుః, శ్రోత్రమ్, ప్ర, పద్యే, వాక్, ఓజః, సహ, ఓజః, మయి, ప్రాణాపానౌ ॥౧॥

పదార్థః :- (ఋచమ్) ప్రశంసనీయమృగ్వేదమ్ (వాచమ్) వాణీమ్ (ప్ర) (పద్యే) ప్రాప్నుయామ్ (మనః) మననాత్మకం చిత్తమ్ (యజుః) యజుర్వేదమ్ (ప్ర) (పద్యే) (సామ) సామవేదమ్ (ప్రాణమ్) (ప్ర) (పద్యే) (చక్షుః) చష్టే పశ్యతి యేన తత్ (శ్రోత్రమ్) శృణోతి యేన తత్ (ప్ర) (పద్యే) (వాక్) వాణీ (ఓజః) మానసం బలమ్ (సహ) (ఓజః) శారీరం బలమ్ (మయి) ఆత్మని (ప్రాణాపానౌ) ప్రాణశ్చాఽపానశ్చ తావుచ్ఛ్వాసనిఃశ్వాసౌ.॥౧॥

అన్వయః :-హే మనుష్యా! యథా మయి ప్రాణాపానౌ దృఢౌ భవేతాం మమ వాగోజః ప్రాప్నుయాత్తయా తాభ్యాం చ సహాఽహమోజః ప్రాప్నుయామృచం వాచం ప్రపద్యే మనో యజుః ప్రపద్యే సామ ప్రాణం ప్రపద్యే చక్షుః శ్రోత్రం ప్రపద్యే తథా యూయమేతాని ప్రాప్నుత.॥౧॥

భావార్థః :-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే విద్వాంసో! యుష్మత్సఙ్గేన మమ ఋగివ ప్రశంసనీయా వాగ్యజురివ మనః సామ ఇవ ప్రాణః సప్తదశతత్త్వాత్మకం లిఙ్గం శరీరఞ్చ స్వస్థం నిరుపద్రవం సమర్థం భవతు.॥౧॥

పదార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ (మయి)నా యాత్మయందు (ప్రాణాపానౌ) ప్రాణము మరియు అపానము దృఢములగునో, నాయొక్క (వాక్) వాణి (ఓజః) మానసబలమును పొందుచున్నదో, ఆ

విధముగ శ్వాసల (సహ) తో కూడ నేను (ఓజః) శరీరబలమును పొందుదును (ఋచమ్) ఋగ్వేదరూప (వాచమ్) వాణిని (ప్ర, పద్యే) పొందుదును (మనః) మననమొనర్చువారివలె (యజుః) యజుర్వేదమును (ప్ర, పద్యే) ప్రాప్తించుకొందును (ప్రాణమ్) ప్రాణక్రియ, అనగా యోగాభ్యాసము మున్నగు ఉపాసనలకు సాధనమగు (సామ) సామవేదమును (ప్ర, పద్యే) ఎట్లు పొందుదునో, (చక్షుః) ఉత్తమ నేత్రములను మరియు (శ్రోత్రమ్) శ్రేష్ఠమగు కర్ణములను (ప్ర, పద్యే) ఎట్లు పొందుదునో, అదేవిధముగ ఈయన్నిటిని మీరును ప్రాప్తించుకొనుడు.॥౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ విద్వాంసులారా! మీ సాంగత్యమున నాకు ఋగ్వేదమువంటి ప్రశంసనీయమగు వాణి, యజుర్వేదమువంటి మనస్సు, సామవేద సదృశమగు ప్రాణము మరియు పదునేడు తత్త్వములతో గూడిన లింగశరీరము, ఆరోగ్యవంతము, సకల ఉపద్రవరహితమునై సమర్థవంతమగు గాక!॥౧॥

1. May inbreath and outbreath be strengthened in my soul. May my speech acquire mental strength, whereby I may gain physical strengh.

May my speech be commendable like the Rig Veda, my mind reflective like the Yajur Veda. May I master the Sama Veda, the expositor of the science of yoga. May I possess good eyes and ears.

౧౮౭౫. యన్మే ఛిద్రమిత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, బృహస్పతిర్దేవతా, నిచృత్పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథేశ్వరప్రార్థనావిషయమాహ. ఈశ్వర ప్రార్థనా విషయము.

౧౮౭౫ యన్మే ఛిద్రం చక్షుషో హృదయస్య మనసో వాతితృణ్ణం

బృహస్పతిర్మే తద్దధాతు। శం నో భవతు భువనస్య యస్పతిః ॥౨॥

ప. వి:- యత్, మే, ఛిద్రమ్, చక్షుషః, హృదయస్య, మనసః, వా, అతితృణ్ణమిత్యతితృణ్ణమ్, బృహస్పతిః, మే, తత్, దధాతు, శమ్, నః, భవతు, భువనస్య, యః, పతిః.॥౨॥

పదార్థః :- (యత్) (మే) మమ (ఛిద్రమ్) న్యూనత్వమ్ (చక్షుషః) నేత్రస్య (హృదయస్య) (మనసః) అన్తఃకరణస్య (వా) (అతితృణ్ణమ్) అతిహింసితం వ్యాకులత్వమ్ (బృహస్పతిః) బృహతామాకాశాదీనాం పాలక ఈశ్వరః (మే) మహ్యమ్ (తత్) (దధాతు) పుష్ణాతు (శమ్) (నః) అస్మభ్యమ్ (భవతు) (భువనస్య) భవన్తి భూతాని యస్మింస్తస్య (యః) (పతిః) పాలకః స్వామీశ్వరః॥౨॥

అన్వయః :-యన్మే చక్షుషో హృదయస్య ఛిద్రం మనసో వాతితృణ్ణమస్తి తద్బృహస్పతిర్మే దధాతు యో భువనస్య పతి రస్తి స నః శమ్భవతు॥౨॥

భావార్థః :-సర్వైర్మనుష్యైః పరమేశ్వరస్యోపాసనయాఽఽజ్ఞాపాలనే చాఽహింసాధర్మం స్వీకృత్య జితేన్ద్రియత్వం సంపాదనీయమ్.॥౨॥

పదార్థము :-(యత్) ఏ (మే) నాయొక్క (చక్షుషః) నేత్రములు లేక (హృదయస్య) అంతఃకరణముయొక్క (ఛిద్రమ్) న్యూనత్వము (వా) మరియు (మనసః) మనస్సుయొక్క (అతితృణ్ణమ్) వ్యాకులత్వముగలదో (తత్) దానిని (బృహస్పతిః) మహా ఆకాశాదులను పాలించు పరమేశ్వరుడు (మే) నాకొరకు (దదాతు) పుష్టివంతముగ పూర్ణపరచుగాక! (యః) ఎవడు (భువనస్య) విశ్వమంతటికి (పతిః) పాలకుడో, ఆతడు (నః) మాకొరకు (శమ్) కల్యాణకారి (భవతు) అగుగాక! ॥౨॥

భావార్థము :-సకల మానవులును పరమేశ్వరుని ఉపాసన మరియు ఆజ్ఞాపాలనమొనర్చుచు, అహింసా ధర్మములనుస్వీకరించి జితేంద్రియత్వమును సాధించవలెను.॥౨॥

2. Whatever defect I have of eye or heart, or perplesity of mind, that may God amend. Gracious to us be He, Protector of the world.

౧౮౭౬.భూర్భువః స్వరిత్యస్య విశ్వామిత్ర ఋషిః, సవితా దేవతా, దైవీ బృహతీ ఛన్దః, మధ్యః స్వరః.
తత్సవితు రిత్యస్య నిచృద్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.
అథేశ్వరోపాసనావిషయమాహ. ఈశ్వరోపాసనా విషయము.

౧౮౭౬ భూర్భువః స్వః। తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి।
ధియో యో నః ప్రచోదయాత్ ॥౩॥

ప.వి:- భూః, భువః, స్వః, తత్, సవితుః, వరేణ్యమ్, భర్గః, దేవస్య, ధీమహి, ధియః, యః, నః, ప్రచోదయాదితి ప్ర + చోదయాత్ ॥౩॥

పదార్థః:-(భూః) కర్మవిద్యామ్ (భువః) ఉపాసనావిద్యామ్ (స్వః) జ్ఞానవిద్యామ్ (తత్) ఇన్ద్రియైరగ్రాహ్యం పరోక్షమ్ (సవితుః) సకలైశ్వర్యప్రదస్యేశ్వరస్య (వరేణ్యమ్) స్వీకర్తవ్యమ్ (భర్గః) సర్వదుఃఖప్రణాశకం తేజః స్వరూపమ్ (దేవస్య) కమనీయస్య (ధీమహి) ధ్యాయేమ (ధియః) ప్రజ్ఞాః (యః) (నః) అస్మాకమ్ (ప్రచోదయాత్) ప్రేరయేత్.॥౩॥

అన్వయః :-హే మనుష్యా! యథా వయం భూర్భువః స్వరధీత్య యో నో ధియః ప్రచోదయాత్తస్య దేవస్య సవితుస్తద్వరేణ్యం భర్గో ధీమహి తథా యూయమప్యేతద్ధ్యాయత.॥3॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యాః కర్మోపాసనాజ్ఞానవిద్యాః సంగృహ్యాఖిలైశ్వర్య యుక్తేన పరమాత్మనా సహ స్వాత్మనో యుఞ్జతేఽధర్మాఽనైశ్వర్యదుఃఖాని విధూయ ధర్మైశ్వర్యసుఖాని ప్రాప్నువన్తి తానన్తర్యామీ జగదీశ్వరః స్వయం ధర్మాఽనుష్ఠానమధర్మత్యాగం చ కారయితుం సదైవేచ్ఛతి.॥3॥

పదార్థము :- ఓ మానవులారా! మే మెట్లు (భూః) కర్మకాండ విద్యను (భువః) ఉపాసనాకాండ విద్యను (స్వః) జ్ఞానకాండ విద్యను సంగ్రహపూర్వకముగా చదివి (యః) ఏది (నః) మాయొక్క (ధియః) ధారణావతి బుద్ధులను (ప్రచోదయాత్) ప్రేరేపించునో అట్టి (దేవస్య) కామించదగిన (సవితుః) సమస్తైశ్వర్యములను ప్రసాదించు నా పరమేశ్వరుని (తత్) ఈ ఇంద్రియగోచరముగాని [పరోక్షమైనట్టి] (వరేణ్యమ్) స్వీకరించదగిన (భర్గః) సమస్త దుఃఖవినాశకరమునగు యా తేజః నా స్వరూపమును (ధీమహి) ధ్యానించుచున్నామో, అటులనే మీరెల్లరును దానిని ధ్యానమొనర్చుడు.॥3॥

భావార్థము :- ఈ మంత్రమునందు వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ మనుష్యులు జ్ఞాన కర్మ ఉపాసనా విషయక విద్యలను చక్కగా గ్రహించి సంపూర్ణైశ్వర్యములతో గూడ పరమేశ్వరునియందు తమ యాత్మలను యుక్త మొనర్చెదరో, అధర్మ, అనైశ్వర్య, దుఃఖరూప మాలిన్యములను దొలగించుకొని ధర్మైశ్వర్యములను, మరియు సుఖములనుప్రాప్తిజేసికొనుచుందురో వారికి అంతర్యామి యగు జగదీశ్వరుడు స్వయముగనే ధర్మానుష్ఠానము, అధర్మత్యాగము నొనర్పజేయుటకు ఎల్లప్పుడును సిద్ధముగానుండును. ॥3॥

3. Oh men, just as we having studied the science of moral duty, the science of contemplation, and the science of sacred knowledge, meditate upon God, the Reliever of afflictions. Inaccessible through physical organs, the Giver of affluence, the Object of desire, the Impeller of our intellects, so should ye do!.

౧౮౭౭ కయా న ఇత్యస్య వామదేవ ఋషిః, ఇన్ద్రో దేవతా, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౭౭ కయా నశ్చిత్ర ఆ భువదూతీ సదావృధః సఖా। కయా శచిష్ఠయా వృతా ॥4॥

ప.వి:-కయా, నః, చిత్రః, ఆ, భువత్, ఊతీ, సదావృధ ఇతి సదా + వృధః, సఖా, కయా, శచిష్ఠయా, వృతా. ॥4॥

పదార్థః :-(కయా) (నః) అస్మాకమ్ (చిత్రః) అద్భుతగుణకర్మస్వభావః పరమేశ్వరః (ఆ) సమన్తాత్ (భువత్) భవేత్ (ఊతీ) రక్షణాదిక్రియయా. అత్ర తృతీయైకవచనస్య సుపాం సులుగితి పూర్వ సవర్ణః (సదావృధః) సదైవవర్ధమానః (సఖా) సుహృత్ (కయా) (శచిష్ఠయా) అతిశయేన శచీ ప్రజ్ఞా తయా (వృతా) వర్తమానయా.॥౪॥

అన్వయః:- స సదావృధశ్చిత్రో నః కయోతీ సఖా ఆభువత్ కయా వృతా శచిష్ఠయాఽస్మాన్ శుభేషు గుణకర్మస్వభావేషు ప్రేరయేత్.॥౪॥

భావార్థః:- వయమిదం యథార్థతయా న విజానీమః స ఈశ్వరః కయా యుక్త్యాఽస్మాన్ ప్రేరయతి యస్య సహాయేనైవ వయం ధర్మార్థకామమోక్షాన్ సాద్ధుం శక్నుమః.॥౪॥

పదార్థము :- (సదావృధః) ఎల్లప్పుడును వృద్ధియగు, అనగా ఎప్పుడును న్యూనత్వమును పొందునట్టి (చిత్రః) ఆశ్చర్యకరమగు గుణకర్మ స్వభావములతో గూడియున్న పరమేశ్వరుడు (నః) మాయొక్క (కయా) ఏవిధములగు (ఊతీ) రక్షణము మున్నగు క్రియలతో (సఖా) మిత్రుడు (ఆ, భువత్) అగునో, (కయా) అట్టివానిని (వృతా) కలిగియున్న (శచిష్ఠయా) అత్యంత ఉత్తమ బుద్ధితో మమ్ము శుభ గుణకర్మ స్వభావములందు ప్రేరేపించును. ॥౪॥

భావార్థము:-పరమేశ్వరుడు ఏ యుక్తిచే మనలను ప్రేరేపించునో, అనగా మనము ధర్మార్థకామ మోక్షములను సాధించ సమర్థులజేయునో, విషయమున మనము యథార్థమును దెలిసికొనజాలము. ॥౪॥

4. With what help does the ever-prospering, wonderful God become our Friend? With what constant, most mighty wisdom does He impel us to noble attributes, actions and natures. We cannot know.

౧౮౭౮ కస్త్వేత్యస్య వామదేవ ఋషిః, ఇన్ద్రో దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౭౮ కస్త్వా సత్యో మదానాం మంహిష్ఠో మత్సదన్ధసః। దృఢా చిదారుజే వసు ॥౫॥

ప.వి:- కః, త్వా, సత్యః, మదానామ్, మంహిష్ఠః, మత్సత్, అన్ధసః, దృఢా, చిత్, ఆరుజ ఇత్యారుజే వసు.॥౫॥

పదార్థః:-(కః) సుఖస్వరూపః (త్వా) త్వామ్ (సత్యః) సత్సు పదార్థేషు సాధురీశ్వరః (మదానామ్) ఆనన్దానాం మధ్యే (మంహిష్ఠః) అతిశయేన మంహితా వృద్ధః (మత్సత్) ఆనన్దయతి (అన్ధసః) అన్నాదేః సకాశాత్ (దృఢా) దృఢాని (చిత్) అపి (ఆరుజే)

దుఃఖభఞ్జకాయ జీవాయ (వసు) వసూని ధనాని. అత్ర సుపాం సులుగితి జసో లుక్.।౫॥

అన్వయః:-హే మనుష్యా ! మదానాం మంహిష్ఠః కః సత్యః ప్రజాపతిరన్ధసస్త్వా మత్సదారుజే తుభ్యం చిత్ దృఢా వసు ప్రయచ్ఛతి.।౫॥

భావార్థః:- హే మనుష్యా! యోऽన్నాదినా సత్యవిజ్ఞాపనేన చ ధనాని ప్రదాయ సర్వానానన్దయతి తం సుఖస్వరూపం పరమాత్మానమేవ యూయం నిత్యముపాధ్వమ్.।౫॥

పదార్థము :- ఓ మానవులారా! (మదానామ్) ఆనందమున (మంహిష్ఠః)అత్యంత ఉన్నతుడు (కః) సుఖస్వరూపుడు (సత్యః) విద్యమానమైయున్న పదార్థములందు అతిశ్రేష్ఠతముడు, ప్రజారక్షకుడునగు పరమేశ్వరుడు (అన్ధసః) అన్నాది పదార్థములతో (త్వామ్) నిన్ను (మత్సత్) ఆనందపరచుచున్నాడు. మరియు (ఆరుజే) దుఃఖనాశకుడవు నగు నీకొరకు (చిత్) కూడ (దృఢా) దృఢమగు (వసు) ధనములను ఇచ్చుచున్నాడు.।౫॥

భావార్థము :- ఎవడు అన్నాదులను మరియు సత్యమగు జ్ఞానమును, ధనాది పదార్థముల నిచ్చి అందరను ఆనందపరచునో అట్టి సుఖస్వరూపుడగు పరమాత్మను మాత్రమే మీరు సదా ఉపాసించుడు.।౫॥

5. O man, God, the Most advanced in happiness, the Embodiment of joy, grants thee happiness through food; and gives thy soul. He is the eradicator of misery, the giver of durable wealth!.

౧౮౭౯.అభీ షు ణ ఇత్యస్య వామదేవ ఋషిః, ఇన్ద్రో దేవతా, పాదనిచృద్ గాయత్రీ ఛన్దః షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౭౯ అభీ షు ణః సఖీనామవితా జరితౄణామ్। శతమ్భవాస్యూతిభిః ।౬॥

ప.విః-అభీ, సు, నః, సఖీనామ్, అవితా, జరితౄణామ్, శతమ్, భవాసి, ఊతిభిః ।౬॥

పదార్థః:-(అభి) సర్వతః. అత్ర నిపాతస్య చేతి దీర్ఘః (సు) శోభనే (నః) అస్మాకమ్ (సఖీనామ్) మిత్రాణామ్ (అవితా) రక్షితా (జరితౄణామ్) సత్యస్తావకానామ్ (శతమ్) అసంఖ్యమ్ (భవాసి) భవేః (ఊతిభిః) రక్షణాదిభిః.।౬॥

అన్వయః:-హే జగదీశ్వర! యతస్త్వం శతం దదద భ్యూతిభిర్నః సఖీనాం జరితౄణామవితా సు భవాసి తస్మాదస్మాభిః సత్కర్తవ్యోऽసి. ।౬॥

భావార్థః:-హే మనుష్యా! యో రాగద్వేషరహితానామజాతశత్రూణాం సర్వేషాం సుహృదాం మనుష్యాణామసంఖ్యమైశ్వర్యమతులం విజ్ఞానం చ ప్రదాయ సర్వతోऽభిరక్షతి తమేవ పరమేశ్వరం నిత్యం సేవధ్వమ్.।౬॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! నీవు (శతమ్) అసంఖ్యాక ఐశ్వర్యములనిచ్చుచు (అభి, ఊతిభిః) అన్నివైపులనుండి ఆరంభమైన రక్షాది క్రియలచే (నః) మాయొక్క (సఖీనామ్) మిత్రుల మరియు (జరితౄణామ్) సత్యస్తుతుల నొనర్చువారి (అవితా) రక్షణయొనర్చువాడవు (సు, భవాసి) చక్కగానగుము అందుచే మాకు సత్కారమొనర్చదగినవాడవగుదువు. ॥౬॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవరు రాగద్వేషరహితులో, ఎవ్వరితోనూ వైరభావము నుంచరో, అనగా అందరియెడ మిత్రభావముతోనుందురో అట్టి సర్వమిత్రులగు మనుష్యులకు అసంఖ్యాక ఐశ్వర్యములు మరియు అధికాధిక విజ్ఞానమునిచ్చి అన్నిదిశలనుండి రక్షించునట్టి పరమేశ్వరునే సేవించుడు. ॥౬॥

6. O God, Thou granting us manifold glories, and protecting us from all sides, dost fairly guard us, Thy friends, who praise Thee!.

౧౮౮౦.కయా త్వమిత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః,ఇన్ద్రో దేవతా,వర్ధమానా గాయత్రీ ఛన్దః,షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౮౮౦ కయా త్వం న ఊత్యాభి ప్ర మన్దసే వృషన్। కయా స్తోతృభ్య ఆ భర ॥౭॥

ప. వి:-కయా, త్వమ్, నః, ఊత్యా, అభి, ప్ర,మన్దసే, వృషన్, కయా, స్తోతృభ్య ఇతి స్తోతృభ్యః, ఆ, భర ॥౭॥

పదార్థః :-(కయా) (త్వమ్) (నః) అస్మాన్ (ఊత్యా) రక్షణాద్యయా క్రియయా (అభి) (ప్ర) (మన్దసే) సర్వత్ర ఆనన్దయసి (వృషన్) సుఖాభివర్షక (కయా) రీత్యా (స్తోతృభ్యః) ప్రశంసకేభ్యో మనుష్యేభ్యః (ఆ) (భర).॥౭॥

అన్వయః:-హే వృషన్నీశ్వర! త్వం కయోత్యా నోఽభిప్రమన్దసే కయా స్తోతృభ్యః సుఖమాభర.॥౭॥

భావార్థః:- హే భగవన్ పరమాత్మన్! యయా యుక్త్యా త్వం ధార్మికానానన్దయసి తాన్ సర్వతః పాలయసి తాం యుక్తిమస్మాన్ బోధయ.॥౭॥

పదార్థము :-(వృషన్) అన్నివైపులనుండి సుఖవర్షమును కురిపించు పరమేశ్వరా! (త్వమ్) నీవు (కయా) ఎట్టి (ఊత్యా) రక్షణాది క్రియలచే (నః) మమ్ము (అభి, ప్ర, మన్దసే) అన్నివైపులనుండి ఆనందపరచుచున్నావో (కయా) ఆరీతిగనే (స్తోతృభ్యః) నీ ప్రశంసనొనర్చువారికొరకు సుఖములను (ఆ, భర) చక్కగా ధారణమొనరింపజేయుదువు.॥౭॥

భావార్థము:- భగవానుడవగు నో పరమేశ్వరా! ఏ యుక్తిచే నీవు ధర్మాత్ములను ఆనందపరచుచుందువో, అన్నివైపులనుండి రక్షించుచుందువో, అట్టియుక్తిని మాకు విశదపరచుము.॥౭॥

7. O God, the Shower of joys from all sides, with what aid dost Thou delight us, in what way dost Thou bestow happiness on thy worshippers is not known to us.

౧౮౮౧.ఇన్ద్ర ఇత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, ఇన్ద్రో దేవతా,ద్విపాద్విరాడ్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౮౧ ఇన్ద్రో విశ్వస్య రాజతి శన్నో అస్తు ద్విపదే శం చతుష్పదే ॥౮॥

ప.వి:-ఇన్ద్రః, విశ్వస్య, రాజతి, శమ్, నః, అస్తు, ద్విపద ఇతి ద్వి + పదే, శమ్, చతుష్పదే, చతుః పద ఇతి చతుః + పదే. ॥౮॥

పదార్థః:- (ఇన్ద్రః) విద్యుదివేశ్వరః (విశ్వస్య) సంసారస్య మధ్యే (రాజతి) ప్రకాశతే (శమ్) సుఖమ్ (నః) అస్మాకమ్ (అస్తు) (ద్విపదే) పుత్రాద్యాయ (శమ్) (చతుష్పదే) గవాద్యాయ.॥౮॥

అన్వయః:-హే జగదీశ్వర! యో భవానిన్ద్ర ఇవ విశ్వస్య రాజతి తస్య భవతః కృపయా నో ద్విపదే శమస్తు నశ్చతుష్పదే శమస్తు.॥౮॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే జగదీశ్వర! యతో భవాన్ సర్వత్రాఽభివ్యాపకః మనుష్యపశ్వాదీనాం సుఖమిచ్ఛురసి తస్మాత్సర్వైరుపాసనీయోఽసి.॥౮॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! నీవు (ఇన్ద్రః) విద్యుత్తువలె (విశ్వస్య) విశ్వమునందు (రాజతి) ప్రకాశమానమైయున్నావు. అట్టి నీకృపచే (నః) మాయొక్క (ద్విపదే) పుత్రాదులకు (శమ్) సుఖములు (అస్తు) కలుగునుగాక మరియు మాయొక్క (చతుష్పదే) గోవులు మున్నగువానికొరకు (శమ్) సుఖములు గలుగునుగాక! ॥౮॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ జగదీశ్వరా! నీవు అంతట, అన్నివైపులనుండి అభివ్యాప్తుడవైయుండి మానవులకు మరియు పశ్వాదులకు సుఖమును ఒసగువాడవై యున్నావు. కావుననే నీవు అందరకు ఉపాసనీయుడవు.॥౮॥

8.O God, like lightning Thou shinest in the universe, may weal attend our bipeds and our quadrupeds!.

౧౮౮౨.శన్న ఇత్యస్య దధ్యఙ్ జాథర్వణ ఋషిః, మిత్రాదయో లిఙ్గోక్తా దేవతాః, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

మనుష్యైః స్వార్థపరార్థసుఖమిషితవ్యమిత్యాహ.

మానవులు తమ సుఖముతో పాటు ఇతరుల సుఖమును కూడ కోరవలయును.

౧౮౮౨ శన్నో మిత్ర శ్శం వరుణః శన్నో భవత్వర్యమా ।

శన్న ఇన్ద్రో బృహస్పతిః శన్నో విష్ణురురుక్రమః ॥౯॥

ప. వి:- శమ్, నః, మిత్రః, శమ్, వరుణః, శమ్, నః, భవతు, అర్యమా, శమ్, నః, ఇన్ద్రః, బృహస్పతిః, శమ్, నః, విష్ణుః, ఉరుక్రమ ఇత్యురు + క్రమః ॥౯॥

పదార్థః :- (శమ్) సుఖకారి (నః) అస్మభ్యమ్ (మిత్రః) ప్రాణఇవ ప్రియః సఖా (శమ్) (వరుణః) జలమివ శాన్తిప్రదః (శమ్) (నః) అస్మభ్యమ్ (భవతు) (అర్యమా) యోఽర్యాన్ మన్యతే స న్యాయాధీశః (శమ్) (నః) అస్మభ్యమ్ (ఇన్ద్రః) పరమైశ్వర్యవాన్ (బృహస్పతిః) బృహత్యా వాచః పాలకో విద్వాన్ (శమ్) (నః) అస్మభ్యమ్ (విష్ణుః) వ్యాపకేశ్వరః (ఉరుక్రమః) ఉరు బహుక్రమః సంసారరచనే యస్య సః.॥౯॥

అన్వయః:-హే మనుష్యా ! యథా నో మిత్రః శం భవతు వరుణః శమ్భవత్వర్యమా నః శం భవతు ఇన్ద్రో బృహస్పతిర్నః శమ్భవతు ఉరుక్రమో విష్ణుర్నః శమ్భవతు తథా యుష్మభ్యమపి భవేత్.॥౯॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. మనుష్యైర్యథా స్వార్థం సుఖమేష్టవ్యం తథా పరార్థమపి. యథా చ తే స్వయం సత్సఙ్గమిచ్ఛేయుస్తథా తత్రాన్యానపి ప్రేరయేయుః.॥౯॥

పదార్థము :- ఓ మానవులారా! (నః) మాకొరకు (మిత్రః) ప్రాణములవంటి ప్రియమిత్రుడు (శమ్) ఎట్లు సుఖకారి (భవతు) అగునో (వరుణః) జలములవలె శాంతిని గలిగించువాడు (శమ్) సుఖకారి యగునో (అర్యమా) పదార్థముల స్వామి లేక వైశ్యులను మన్నించునట్టి న్యాయాధీశుడు (నః) మాకొరకు (శమ్) సుఖకారియగునో (ఇన్ద్రః) పరమైశ్వర్యవంతుడు (బృహస్పతిః) మహాన్ వేదరూప వాణికి రక్షకుడగు విద్వాంసుడు (నః) మాకొరకు (శమ్) కల్యాణకారి యగునో మరియు (ఉరుక్రమః) సృష్టిని రచించుటలో అతిశీఘ్రత్వము జూపు (విష్ణుః) సర్వవ్యాపకుడగు పరమేశ్వరుడు (నః) మాకొరకు (శమ్) కల్యాణ కారియగునో, అటులనే మీకొరకును యగుగాక! ॥౯॥

భావార్థము :- ఈ మంత్రమునందు వాచకలుప్తోపమాలంకార మున్నది. మానవులు తమకొరకెట్లు సుఖమును కాంక్షించెదరో, అట్లే ఇతరులకొరకును కోరవలయును. మరియు ఏవిధముగా తాము సత్సంగమొనర్చదలచెదరో, అటులనే ఇతరులను సైతము ఇందుకై ప్రేరేపించుట యోగ్యము.॥౯॥

May God, friendly like breath, be gracious unto us; may God, Tranquiliser like water be king to us; may God the Just be benevolent to us; may God the Mighty, and Guardian of the vedic speech be comfort-giving to us, may the All-pervading God, the Vigilant Creator of the universe be pleasant to us.

౧౮౮౩.శన్నో వాత ఇత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః,వాతాదయో దేవతాః,విరాడనుష్టుప్ ఛన్దః,గాన్ధారః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మరల మానవు లేమి చేయవలయును?

౧౮౮౩ శన్నో వాతః పవతాం శన్నస్తపతు సూర్యః ।

శన్నః కనిక్రదద్దేవః పర్జన్యోఽ అభి వర్షతు ॥౧౦॥

ప.వి:-శమ్, నః, వాతః, పవతామ్, శమ్, నః, తపతు, సూర్యః, శమ్, నః, కనిక్రదత్, దేవః, పర్జన్యః, అభి, వర్షతు.॥౧౦॥

పదార్థః:-(శమ్) సుఖకారకః (నః) అస్మభ్యమ్ (వాతః) పవనః (పవతామ్) చలతు (శమ్) (నః) (తపతు) (సూర్యః) (శమ్) (నః) (కనిక్రదత్) భృశం శబ్దం కుర్వన్ (దేవః) దివ్యగుణయుక్తో విద్యుదాఖ్యః (పర్జన్యః) మేఘః (అభి) ఆభిముఖ్యే (వర్షతు).॥౧౦॥

అన్వయః:-హే పరమేశ్వర! విద్వన్ వా యథా వాతో నః శం పవతాం సూర్యో నః శం తపతు కనిక్రదద్దేవో నః శం భవతు. పర్జన్యో నోఽభివర్షతు తథాఽస్మాన్ శిక్షయ.॥౧౦॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా! యేన ప్రకారేణ వాయుసూర్యవిద్యున్మేఘాః సర్వేషాం సుఖకరాః స్యుస్తథాఽనుతిష్ఠత.॥౧౦॥

పదార్థము :- ఓ పరమేశ్వరా! లేక విద్వాంసుడా! ఎట్లు (వాతః) వాయువు (నః) మాకొరకు (శమ్) సుఖకారియై (పవతామ్) వీచునో (సూర్యః) సూర్యుడు (నః) మాకొరకు (శమ్) సుఖము గలిగించునట్లుగ (తపతు) తపించునో (కనిక్రదద్) అత్యంత శబ్దము నొనర్చుచు (దేవః) ఉత్తమ గుణములతోగూడిన విద్యుద్రూపాగ్ని (నః) మాకొరకు (శమ్) కల్యాణకారి యగునో మరియు (పర్జన్యః) మేఘములు మాకొరకు (అభి, వర్షతు) అన్నివైపులనుండి వర్షమును గురిపించునో అట్టి శిక్షనే మాకును ఒసగుము.॥౧౦॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఏవిధముగా వాయువు, సూర్యుడు, విద్యుత్తు, మేఘములు సర్వప్రాణులకు సుఖకారకము లగుచున్నవియో అట్టి యనుష్ఠానమునే మీరొనర్చుడు.॥౧౦॥

10. May the wind blow pleasantly for us. May the Sun warm us pleasantly. May lightning roar for us. May cloud send the rain on us pleasantly.

౧౭౭౪. అహాని శమిత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, లిఙ్గోక్తా దేవతాః, అతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౭౭౪ అహాని శం భవన్తు నః శగ్ం రాత్రీః ప్రతి ధీయతామ్।
శన్న ఇన్ద్రాగ్నీ భవతామవోభిః శన్న ఇన్ద్రావరుణా రాతహవ్యా।
శన్న ఇన్ద్రాపూషణా వాజసాతౌ శమిన్ద్రాసోమా సువితాయ శంయోః॥౧౧॥

ప.వి:- అహాని, శమ్, భవన్తు, నః, శమ్, రాత్రీః, ప్రతి, ధీయతామ్, శమ్, నః, ఇన్ద్రాగ్నీ ఇతీన్ద్రాగ్నీ, భవతామ్, అవోభిరిత్యవః + భిః, శమ్, నః, ఇన్ద్రావరుణా, రాతహవ్యేతి రాత + హవ్యా, శమ్, నః ఇన్ద్రాపూషణా, వాజసాతావితి వాజ + సాతౌ, శమ్, ఇన్ద్రాసోమా, సువితాయ, శంయోః.॥౧౧॥

పదార్థః:- (అహాని) దినాని (శమ్) సుఖకారకాణి (భవన్తు) (నః) అస్మభ్యమ్ (శమ్) (రాత్రీః) రాత్రయః (ప్రతి) (ధీయతామ్) ధీయన్తామ్. అత్ర వచనవ్యత్యయేనైకవచనమ్ (శమ్) (నః) అస్మభ్యమ్ (ఇన్ద్రాగ్నీ) విద్యుత్పావకౌ (భవతామ్) (అవోభిః) రక్షణాదిభిః సహ (శమ్) (నః) (ఇన్ద్రావరుణా) విద్యుజ్జలే (రాతహవ్యా) రాతం దత్తం హవ్యమాదాతవ్యం సుఖం యాభ్యాన్తే (శమ్) (నః) (ఇన్ద్రాపూషణా) విద్యుత్పృథివ్యౌ (వాజసాతౌ) వాజాన్యన్నాని సంభజన్తి యయా తస్యాం యుధి (శమ్) (ఇన్ద్రాసోమా) విద్యుదోషధిగణౌ (సువితాయ) ప్రేరణాయ (శంయోః) సుఖస్య.॥౧౧॥

అన్వయః:- హే పరమేశ్వర విద్వన్ వా! యథాఽవోభిః సహ శంయోః సువితాయ

నోఽహాని శం భవన్తు రాత్రీశ్శం ప్రతిధీయతామిన్ద్రాగ్నీ నః శం భవతాం రాతహవ్యా ఇన్ద్రావరుణా నః శం భవతాం వాజసాతావిన్ద్రాపూషణా నః శం భవతామిన్ద్రాసోమా చ శం భవతాం తథాఽస్మాననుశిక్షేతామ్.॥౧౧॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా! యదీశ్వరాప్తవిదుషాం శిక్షాయాం భవన్తః ప్రవర్తేరంస్తర్హ్యహర్నిశం భూమ్యాదయః సర్వే పదార్థా యుష్మాకం సుఖకరాః స్యుః.॥౧౧॥

పదార్థము :- ఓ పరమేశ్వరా! విద్వాంసుడా! ఎట్లు (అవోభిః) రక్షణలు మున్నగువానితో గూడ (శంయోః) సుఖముల (సువితాయ) ప్రేరణమునకై (నః) మాకొరకు (అహాని) దినములు [పగళ్లు] (శమ్) సుఖకరములు (భవన్తు) అగునో (రాత్రీః) రాత్రులు (శమ్) కల్యాణ (ప్రతి) ప్రదముగ (ధీయతామ్) మమ్ము ధారణమొనర్చునో (ఇన్ద్రాగ్నీ) విద్యుత్తు మరియు ప్రత్యక్ష [భౌతిక] అగ్ని (నః) మాకొరకు (శమ్) సుఖకారి (భవతామ్) యగుచున్నవియో (రాతహవ్యా) గ్రహించదగిన, సుఖమును గలిగించునవియగు (ఇన్ద్రావరుణా) విద్యుత్తు, జలములు (నః) మాకొరకు (శమ్) సుఖకారకములగునో (వాజసాతౌ) అన్నములను సేవించుటకు హేతువగు సంగ్రామములందు (ఇన్ద్రా పూషణా) విద్యుత్తు మరియు పృథివి (నః) మాకొరకు (శమ్) సుఖకారులగుచున్నవో (ఇన్ద్రాసోమా) విద్యుత్తు మరియు ఓషధులు (శమ్) సుఖముల గలిగించునవియగుచున్నవో, అట్టి శిక్షణనే అనుకూలరూపమున మాకొసగుము.॥౧౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఈశ్వరుడు మరియు ఆప్తులు, సత్యవాదులునగు విద్వాంసుల శిక్షణమున నుండునట్టి మీకు పగలు రాత్రులు, భూమి మున్నగు సకలపదార్థములు సుఖకరములు కాగలుగుచున్నవి.॥౧౧॥

11. May days pass pleasantly for us. May nights draw near delightfully. May lightning and fire, with their aids, bring us happiness. May the Sun and rain, givers of joy, comfort us.

౧౮౮౫.శన్నో దేవీరిత్యస్య దధ్యఙాథర్వణ ఋషిః, ఆపో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

కీదృశా జనాః సుఖసంపన్నా భవన్తీత్యాహ. ఎట్టి మానవులు సుఖసంయుక్తు లగుదురు?

౧౮౮౫ శన్నో దేవీరభిష్టయ ఆపో భవన్తు పీతయే। శంయోరభి స్రవన్తు నః ॥౧౨॥

ప.వి:-శమ్, నః, దేవీః, అభిష్టయే, ఆపః, భవన్తు, పీతయే, శంయోః,అభి, స్రవన్తు, నః.॥౧౨॥

పదార్థః:-(శమ్) (నః) అస్మభ్యమ్ (దేవీః) దివ్యాః (అభిష్టయే) ఇష్టసుఖసిద్ధయే (ఆపః) జలాని (భవన్తు) (పీతయే) పానాయ (శంయోః) సుఖస్య (అభి) సర్వతః (స్రవన్తు) వర్షన్తు (నః) అస్మభ్యమ్.॥౧౨॥

అన్వయః:-హే జగదీశ్వర విద్వన్వా! యథాఽభిష్టయే పీతయే దేవీరాపో నః శం భవన్తు నః శంయో ర్వృష్టిమభిస్రవన్తు తథోపదిశతమ్.॥౧౨॥

భావార్థః:-యే యజ్ఞాదినా శుద్ధాన్ జలాదిపదార్థాన్ శుద్ధాన్ సేవన్తే తేషాముపరి సుఖామృతస్య వృష్టిః సతతం భవతి.॥౧౨॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! విద్వాంసుడా! ఎట్లు (అభిష్టయే) ఇష్టసుఖములను సాధించుటకొరకు (పీతయే) పానమొనర్చుటకు (దేవీః) దివ్యమగు ఉత్తమ (ఆపః) జలములు (నః) మాకు (శమ్) సుఖకరములు (భవన్తు) అగుచున్నవో (నః) మాకొరకు (శంయోః) సుఖవృష్టి (అభి, స్రవన్తు) అన్నిదిశలనుండి కలుగుచున్నవియో అట్టి ఉపదేశమును మాకొనర్చుడు.॥౧౨॥

భావార్థము :- ఏ మనుష్యులు యజ్ఞాదులద్వారా శుద్ధమగు జలములు మున్నగు పదార్థములు సేవనమొనర్చెదరో వారిపై సుఖరూపమగు అమృతవర్షము నిరంతరము వర్షించుచుండును.॥౧౨॥

12. May beautiful waters be pleasant to us to drink and acquire happiness, and flow with health and strength to us.

౧౮౮౬.స్యోనేత్యస్య మేధాతిథిర్ఋషిః, పృథివీ దేవతా, పిపీలికా మధ్యా నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పతివ్రతా కీదృశీ స్యాదిత్యాహ. ప్రతివ్రతయైన స్త్రీ యెటులుండును?

౧౮౮౬ స్యోనా పృథివి నో భవానృక్షరా నివేశనీ। యచ్ఛా నః శర్మ సప్రథాః ॥౧౩॥

ప.వి:-స్యోనా, పృథివి, నః, భవ, అనృక్షరా, నివేశనీతి ని+వేశనీ, యచ్ఛ, నః, శర్మ, సప్రథా ఇతి స + ప్రథాః.॥౧౩॥

పదార్థః:- (స్యోనా) సుఖకరీ (పృథివి) భూమిః (నః) అస్మభ్యమ్ (భవ) భవతు. అత్ర పురుష వ్యత్యయః (అనృక్షరా) కణ్టకగర్తాదిరహితా (నివేశనీ) యయా నిత్యాన్ నివేశయతి సా (యచ్ఛ) దదాతు (నః)అస్మభ్యమ్(శర్మ) గృహమ్ (సప్రథాః) విస్తారేణ సహ వర్తమానాః॥౧౩॥

అన్వయః:-హే పృథివీవ వర్తమానే స్త్రి! యథాఽనృక్షరా నివేశనీ పృథివి నో భవతి తథా త్వం భవ సా సప్రథా నః శర్మ యచ్ఛేత్తథా స్యోనా త్వం నః శర్మ యచ్ఛ.॥౧౩॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా సర్వేషాం భూతానాం సుఖైశ్వర్యప్రదా పృథివీ వర్తతే తథైవ విదుషీ పతివ్రతా స్త్రీ పత్యాదీనామానన్దప్రదా భవతి.॥౧౩॥

పదార్థము :- పృథివివంటి క్షమాశీలవగు ఓ మహిళామణీ! ఎట్లు (అనృక్షరా) కంటకములు [ముళ్లు], గోతులు మున్నగునవిలేనట్టి (నివేశనీ) సదా స్థిరపదార్థముల స్థాపన మొనర్చునట్టి (పృథివి) భూమి (నః) మాకొరకగుచున్నదో, అట్లే నీవు (భవ) అగుము. ఆ పృథివి (సప్రథాః) విస్తారవంతమై (నః) మాకొరకు (శర్మ) స్థానమునిచ్చుచున్నదో, అటులనే (స్యోనా) సుఖమును గలిగించు నీవు (నః) మాకొరకు గార్హస్థ్యసుఖములను (యచ్ఛ) ఒసగుము. ॥౧౩॥

భావార్థము :- ఈ మంత్రములో వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా సకల ప్రాణులకు సుఖ ఐశ్వర్యములను ఇచ్చునట్టి పృథివిగలదో, అటులనే విదుషీ పతివ్రతయగు మహిళామణి, పతి మున్నగు కుటుంబీయులకు ఆనందమును గలిగించునదై యుండును.॥౧౩॥

13. O wife, calm like the Earth, just as the Earth free from thorns and pits, the resting place for all durable substances, is comfortable for us, so shouldst thou be. Just as wide Earth gives us place for dwelling, so shouldst thou delight - affording, give us domestic happiness!.

౧౫౭౭. ఆప ఇత్యస్య సిన్ధుద్వీప ఋషిః, ఆపో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౫౭౭ ఆపో హి ష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన। మహే రణాయ చక్షసే ॥౧౪॥

ప.వి:-ఆపః, హి, స్థ, మయోభువ ఇతి మయః + భువః, తాః, నః, ఊర్జే, దధాతన, మహే, రణాయ, చక్షసే. ॥ ౧౪॥

పదార్థః:-(ఆపః) జలానీవ శాన్తిశీలా విదుష్యః సత్స్త్రియః (హి) యతః (స్థ) భవత. అత్ర సంహితాయామితి దీర్ఘః (మయోభువః) యా మయః సుఖం భావయన్తి తాః. మయ ఇతి సుఖ నా...నిఘం. 3.౬. (తాః) (నః) అస్మాన్ (ఊర్జే) పరాక్రమాయ బలాయ వా (దధాతన) ధరత (మహే) మహతే (రణాయ) సఙ్గ్రామాయ. రణ ఇతి సఙ్గ్రామ నా...నిఘం.౨.౧౭. (చక్షసే) ప్రసిద్ధాయ.॥౧౪॥

అన్వయః:- హే ఆపః! స్త్రియో యథా మయోభువ ఆపో హి నో మహే రణాయ చక్షస ఊర్జే దధతు తథైతా యూయం దధాతన ప్రియాః స్థః.॥౧౪॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా సత్యః పతివ్రతాః స్త్రియః సర్వతః సర్వాన్ సుఖయన్తి తథైవ జలాదయః పదార్థాః సుఖకరాః సన్తీతి వేద్యమ్.॥౧౪॥

పదార్థము :- (ఆపః) జలమువంటి శాంతిశీలురు, విదుషీమణులు, శ్రేష్ఠులగు మహిళామణులారా! ఎట్లు (మయోభువః) సుఖముల నుత్పన్నపరచునట్టి జలము (హి) ఏ కారణమున (నః) మాకు (మహే) గొప్ప (రణాయ, చక్షసే) సంగ్రామములకొరకు లేక (ఊర్జే) బలపరాక్రమములకొరకు ధారణ, పోషణముల నొనర్చుచున్నదో అటులనే మీరు వీనిని (దధాతన) ధారణమొనర్చుడు. మరియు ప్రియమైనవారలు (స్థ) అగుడు. ॥౧౪॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకార మున్నది. పతివ్రతలగు మహిళలు ఎట్లు అన్నివిధముల నందరిని సుఖులుగ నుంచుదురో, అటులనే జలము మున్నగు పదార్థములు ఎల్లరకును సుఖకారియగునని యెరుగుడు.॥౧౪॥

14. O peaceful, learned, noble wives, just as beneficent waters sustain us for a big famous gith and energy, so should ye endear yourselves to us!.

౧౮౮౮. యో వ ఇత్యస్య సిన్ధుద్వీప ఋషిః, ఆపో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౮౮ యో వః శివతమో రసస్తస్య భాజయతేహ నః। ఉశతీరివ మాతరః॥౧౫॥

ప.విః-యః, వః, శివతమ ఇతి శివ+తమః, రసః, తస్య, భాజయత, ఇహ, నః, ఉశతీరివేత్యుశతీః + ఇవ, మాతరః.॥౧౫॥

పదార్థః :-(యః) (వః) యుష్మాకమ్ (శివతమః) అతిశయేన కల్యాణకరః (రసః) ఆనన్దవర్ధకః స్నేహరూపః (తస్య) రసమ్. అత్ర కర్మణి షష్ఠీ (భాజయత) సేవయత (ఇహ) అస్మిఞ్జగతి (నః) అస్మాన్ (ఉశతీరివ) కామయమానా ఇవ. అత్ర వాచ్ఛన్దసి ౬. ౧. ౧౦౬ ఇతి పూర్వసవర్ణాదేశః (మాతరః).॥౧౫॥

అన్వయః :- హే సత్స్త్రియో! యో వః శివతమో రసోఽస్తి తస్యేహ నో మాతరః పుత్రానుశతీరివ భాజయత.॥౧౫॥

భావార్థః:- యది హోమాదినాఽఽపః శుద్ధాః క్రియేరంస్తర్హ్యేతా మాతరోఽపత్యానీవ పతివ్రతా పతీనివ సర్వాన్ ప్రాణినస్సుఖయన్తి.॥౧౫॥

పదార్థము :- ఓ శ్రేష్ఠమగు స్త్రీరత్నములారా! (యః) ఎయ్యది (వః) మీయొక్క (శివతమః) అత్యంత కల్యాణకారి (రసః) ఆనందవర్ధకమగు స్నేహరూప రసముగలదో (తస్య) దానిని (ఇహ) ఈ ప్రపంచమునందు (నః) మాకు (ఉశతీరివ, మాతరః) పుత్రులనాకాంక్షించు తల్లులవలె (భాజయత) సేవింపజేయుడు.॥౧౫॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. హోమాదులద్వార శుద్ధపరచబడిన జలము తల్లి తనసంతానమువలె, పతివ్రతలు తమ పతులను ఎట్లు సుఖపరచుదురో, అట్లే సకలప్రాణులను సుఖకరముగ జేయు గాక! ॥౧౫॥

15. O noble wives, give us your most propitious affection in this world, like mothers longing for progeny!.

౧౮౮౯. తస్మా ఇత్యస్య సింధుద్వీప ఋషిః, ఆపో దేవతాః, గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౮౯ తస్మా అరఙ్గమామ వో యస్య క్షయాయ జిన్వథ।
ఆపో జనయథా చ నః॥౧౬॥

ప. వి:- తస్మై, అరమ్, గమామ, వః, యస్య, క్షయాయ, జిన్వథ, ఆపః, జనయథ, చ, నః.॥౧౬॥

పదార్థః:-(తస్మై) (అరమ్) అలమ్ (గమామ) ప్రాప్నుయామ (వః) యుష్మాన్ (యస్య) (క్షయాయ) నివాసాయ (జిన్వథ) ప్రీణయథ (ఆపః) జలానీవ (జనయథ) అత్ర సంహితాయామితి దీర్ఘః. (చ) (నః) అస్మాన్.॥౧౬॥

అన్వయః:-హే స్త్రియో! యథా యూయం నోఽస్మానాప ఇవ శాన్తాఞ్జనయథ తథా వో యుష్మాన్చ శాన్తా వయం జనయేమ యూయం యస్య క్షయాయ జిన్వథ తస్మై వయమ రఙ్గమామ.॥౧౬॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలంకారః. స్త్రీపురుషైః పరస్పరస్యాఽఽనన్దాయ జలవత్ప్రలతయా వర్తితవ్యం శుభాచరణైః పరస్పరమలంకృతైరేవ భవితవ్యమ్.॥౧౬॥

పదార్థము :- ఓ మహిళామణులారా! మీ రేవిధముగ (నః) మమ్ము (ఆపః) జలమువలె శాంతముగ (జనయథ) ఉంచెదరో అదేవిధముగ (వః) మిమ్ముకూడా మేము శాంతముగ నుంచెదముగాక! (చ) మరియు మీరు (యస్య) పతియొక్క ఏ (క్షయాయ) నివాసముకొరకు (జిన్వథ) ఆతనిని తృప్తి పరచెదరో (తస్మై)

దానికొరకు మేమును (అరమ్) పూర్ణసామర్థ్యముతో (గమామ) ప్రాప్తించెదము [పొందెదముగాక!]. ॥౧౬॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. స్త్రీపురుషులు [పతీపత్నులు] పరస్పరానందముకొరకు జలమువలె సరళతతో మృదుమధురముగా శుభాచరణముతో పరస్పరము సుశోభితులై యుండవలెను. ॥౧౬॥

16. O wives, just as ye make us calm like water, so should we make ye peaceful. As each of ye satisfies her husband for decent living for him, so may we acquire power and wealth for him.

౧౮౯౦. ద్యౌరిత్యస్య దధ్యఙాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, భురిక్ ఛక్వరీ ఛన్దః, ధైవతః స్వరః.

మనుష్యైః కథం ప్రయతితవ్యమిత్యాహ. మానవు లెట్లు ప్రయత్నము చేయవలెను?

౧౮౯౦ ద్యౌః శాన్తిరన్తరిక్షꣳశాన్తిః పృథివీ శాన్తిరాపః శాన్తిరోషధయః శాన్తిః ।
వనస్పతయః శాన్తిర్విశ్వే దేవాః శాన్తిర్బ్రహ్మ శాన్తిః సర్వꣳశాన్తిః శాన్తిరేవ
శాన్తిః సా మా శాన్తిరేధి ॥౧౭॥

ప. వి:- ద్యౌః, శాన్తిః, అన్తరిక్షమ్, శాన్తిః, పృథివీ, శాన్తిః, ఆపః, శాన్తిః, ఓషధయః, శాన్తిః, వనస్పతయః, శాన్తిః, విశ్వే, దేవాః, శాన్తిః, బ్రహ్మ,శాన్తిః, సర్వమ్, శాన్తిః, శాన్తిః, ఏవ శాన్తిః, సా, మా, శాన్తిః, ఏధి. ॥౧౭॥

పదార్థః:- (ద్యౌః) ప్రకాశయుక్తః పదార్థః (శాన్తిః) శాన్తికరః (అన్తరిక్షమ్) ఉభయోర్లోకయో ర్మధ్యస్థ మాకాశమ్ (శాన్తిః) (పృథివీ) భూమిః (శాన్తిః) (ఆపః) జలాని ప్రాణా వా (శాన్తిః) (ఓషధయః) సోమాద్యాః (శాన్తిః) (వనస్పతయః) వటాదయః (శాన్తిః) (విశ్వే) సర్వే (దేవాః) విద్వాంసః (శాన్తిః) (బ్రహ్మ) పరమేశ్వరో వేదో వా (శాన్తిః) (సర్వమ్) అఖిలం వస్తు (శాన్తిః) (శాన్తిః) (ఏవ) (శాన్తిః) (సా) (మా) మామ్ (శాన్తిః) (ఏధి) భవతు. ॥౧౭॥

అన్వయః:- హే మనుష్యా! యా ద్యౌః శాన్తిరన్తరిక్షం శాన్తిః పృథివీ శాన్తిరాపఃశాన్తిరోషధయః శాన్తిర్వనస్పతయః శాన్తిర్విశ్వే దేవాః శాన్తిర్ బ్రహ్మ శాన్తిః సర్వం శాన్తిః శాన్తిరేవ శాన్తిర్మేధి సా శాన్తిర్యుష్మాక మపి ప్రాప్నోతు. ॥౧౭॥

భావార్థః:-హే మనుష్యా! యథా ప్రకాశాదయః పదార్థాః శాన్తికరాః స్యుస్తథా యూయం ప్రయతధ్వమ్.॥౧౭॥

పదార్థము :- ఓ మానవులారా! (ద్యౌః, శాన్తిః) ప్రకాశయుక్త పదార్థములు శాంతికారకము (అన్తరిక్షమ్) రెండు లోకముల మధ్యగల ఆకాశము (శాన్తిః) శాంతికారకము (పృథివీ) భూలోకము (శాంతిః) నిరుపద్రవమై సుఖకారకము (ఆపః) జలము లేక ప్రాణము (శాన్తిః) శాంతిదాయకము (ఓషధయః) సోమలత మున్నగు ఓషధులు (శాన్తిః) సుఖదాయకము (వనస్పతయః) వటవృక్షము మున్నగు వనస్పతులు (శాంతిః) శాంతికారకము (విశ్వే,దేవాః) సకల విద్వాంసులు (శాన్తిః) ఉపద్రవ నివారకము (బ్రహ్మ) పరమేశ్వరుడు లేక వేదము (శాన్తిః) సుఖదాయకము (సర్వమ్) సకల వస్తువులు (శాన్తిః) శాంతికారకములు (శాన్తిరేవ) శాంతియే (శాన్తిః) శాంతి (మా) నాకు (ఏధి) కలిగించుగాక! (సా) అట్టి (శాన్తిః) శాన్తి మీకొరకును సంపూర్ణముగా ప్రాప్తించుగాక!॥౧౭॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ ప్రకాశము మున్నగు పదార్థములు శాంతి నొసగునవియైయున్నవో అటులనే మీరును ప్రయత్నించుడు.॥౧౭॥

17. May sky be peaceful. May atmosphere be peaceful.May Earth be peaceful. May waters be peaceful. May medicinal herbs be peaceful. May plants be peaceful.

May all the learned persons be peaceful. May God and the Vedas be peaceful. May all the objects be peaceful; May peace itself be peaceful. May that peace come unto me.

౧౮౯౧.దృత ఇత్యస్య దధ్యఙాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, భురిగ్ జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

అథ కే ధర్మాత్మాన ఇత్యాహ. ఎవరు ధర్మాత్ములు కాగలుగుదురు?

౧౮౯౧ దృతే దృꣳహ మా మిత్రస్య మా చక్షుషా సర్వాణి భూతాని సమీక్షన్తామ్।
మిత్రస్యాహం చక్షుషా సర్వాణి భూతాని సమీక్షే।
మిత్రస్య చక్షుషా సమీక్షామహే ॥౧౮॥

ప.వి:- దృతే, దృꣳహ, మా, మిత్రస్య, మా, చక్షుషా, సర్వాణి, భూతాని, సమ్, ఈక్షన్తామ్, మిత్రస్య, అహమ్, చక్షుషా, సర్వాణి, భూతాని, సమ్, ఈక్షే మిత్రస్య, చక్షుషా, సమ్, ఈక్షామహే.॥౧౮॥

పదార్థః :-(దృతే) అవిద్యాన్ధకారనివారక జగదీశ్వర విద్వన్ వా (దృంహ) దృఢీకురు (మా) మామ్ (మిత్రస్య) సుహృదః (చక్షుషా) దృష్ట్యా (సర్వాణి) (భూతాని) ప్రాణినః (సమ్) (సమ్యక్) (ఈక్షన్తామ్) ప్రేక్షన్తాం పశ్యన్తు (మిత్రస్య) (అహమ్) (చక్షుషా) (సర్వాణి) (భూతాని) (సమ్) (ఈక్షే) పశ్యేయమ్ (మిత్రస్య) (చక్షుషా) (సమ్) (ఈక్షామహే) పశ్యేమ.॥౧౮॥

అన్వయః :-హే దృతే! యేన సర్వాణి భూతాని మిత్రస్య చక్షుషా మా సమీక్షన్తామహం మిత్రస్య చక్షుషా సర్వాణి భూతాని సమీక్షే ఏవం వయం సర్వే పరస్పరాన్ మిత్రస్య చక్షుషా సమీక్షామహే తత్రాస్మాన్ దృంహ ॥౧౮॥

భావార్థః :-త ఏవ ధర్మాత్మానో మనుష్యా యే స్వాత్మవత్సర్వాన్ ప్రాణినో మన్యేరన్ కఞ్చిదపి న ద్విషేయుర్మిత్రవత్సర్వాన్ సదోపకుర్యురితి.॥౧౮॥

పదార్థము :-(దృతే) అవిద్యారూప అంధకారమును దొలగించు పరమేశా! లేక విద్వాంసుడా! ఎద్దానిచే (సర్వాణి) సకల (భూతాని) ప్రాణులు (మిత్రస్య) మిత్రుని (చక్షుషా) దృష్టితో (మా) నన్ను (సమ్, ఈక్షన్తామ్) చక్కగా చూచునో (అహమ్) నేను (మిత్రస్య) మిత్రుని (చక్షుషా) దృష్టితో (సర్వాణి, భూతాని) సర్వప్రాణులను (సమీక్షే) చక్కగా ఎట్లు చూచెదనో ఆవిధముగానే మే మెల్లరము పరస్పరము (మిత్రస్య) మిత్రుల (చక్షుషా) దృష్టితో (సమీక్షామహే) చూచుకొనెదముగాక! ఈ విషయములో మమ్ము (దృంహ) దృఢవంతులుగ నొనర్చుము.॥౧౮॥

భావార్థము :- సకల ప్రాణులను తన ఆత్మవలెనే యెంచుచు, ఏ ప్రాణిని కూడా ద్వేషించక, హింసించక మిత్రదృష్టితో అన్నిప్రాణులను సత్కరించు ధర్మాత్ముడే ఎల్లరచే గౌరవించదగినవాడు. ॥౧౮॥

18. O God, the Dispeller of ignorance and darkness, strengthen me, May all beings regard me with the eye of a friend. May I regard all beings with the eye of a friend. With the eye of a friend do we regard one another!.

౧౯.దృతే దృంహ మేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః,ఈశ్వరో దేవతా,

పాదనిచృద్గాయత్రీ ఛన్దః,షడ్జః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౯ దృతే దృంహ మా। జ్యోక్తే సందృశి జీవ్యాసం జ్యోక్తే సందృశి జీవ్యాసమ్॥౧౯॥

ప.వి:-దృతే, దృꣳహ, మా, జ్యోక్, తే, సందృశీతి సమ్ + దృశి, జీవ్యాసమ్, జ్యోక్, తే, సందృశీతి సమ్ + దృశి, జీవ్యాసమ్ ॥౧౯॥

పదార్థః :-(దృతే) సకలమోహాఽఽవరణవిచ్ఛేదకోపదేశక వా పరమాత్మన్! (దృంహ) (మా) మామ్ (జ్యోక్) నిరన్తరమ్ (తే) తవ (సందృశి) సమ్యగ్ దర్శనే (జీవ్యాసమ్) (జ్యోక్) నిరన్తరమ్ (తే) తవ (సందృశి) సమానదర్శనే విషయే (జీవ్యాసమ్).॥౧౯॥

అన్వయః :-హే దృతే! యేనాఽహన్తే సందృశి జ్యోక్ జీవ్యాసం తే సందృశి జ్యోగ్జీవ్యాసం తత్ర మా దృంహ.॥౧౯॥

భావార్థః:-మనుష్యైరీశ్వరాజ్ఞాపాలనేన యుక్తాహారవిహారైశ్చ శతం వర్షాణి జీవనీయమ్.॥౧౯॥

పదార్థము :-(దృతే) సమగ్ర మోహ ఆవరణమును విచ్ఛేదమొనర్చు పరమేశ్వరా! లేక ఉపదేశక విద్వాంసుడా! ఎట్లు నేను (తే) నీయొక్క (సందృశి) చక్కగా చూచు లేక జ్ఞానమునందు (జ్యోక్) నిరంతరము (జీవ్యాసమ్) జీవింతునో (తే) నీయొక్క (సందృశి) సమానదృష్టి విషయమునందు (జ్యోక్) నిరంతరము (జీవ్యాసమ్) జీవనమును వ్యతీతపరచెదనో, అట్టి జీవన విషయమునందు (మా) నన్ను (దృంహ) దృఢవంతునిగ నొనర్చుము.॥౧౯॥

భావార్థము :- సకల మానవులును ఈశ్వరాజ్ఞాపాలనము మరియు యుక్తాహార విహారాదులచే నూరు సంవత్సరములు సుఖముగా జీవించుటకు ఉపాయముల నొనర్చుట యోగ్యమైయున్నది.॥౧౯॥

19. Do, O God, the Preventer of mental delusion, strengthen me. May I live long to look on Thee. May I live long to look on Thee!.

౧౮౯౩.నమస్తే హరస ఇత్యస్య లోపాముద్రా ఋషిః, అగ్నిర్దేవతా, భురిగ్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథేశ్వరోపాసనావిషయమాహ. ఈశ్వరోపాసనా విషయము.

౧౮౯౩ నమస్తే హరసే శోచిషే నమస్తేఽ అస్త్వర్చిషే। అన్యాఁస్తేఽ
అస్మత్తపన్తు హేతయః పావకోఽ అస్మభ్యꣳ శివో భవ ॥౨౦॥

ప.వి:-నమః, తే, హరసే, శోచిషే, నమః, తే, అస్తు, అర్చిషే, అన్యాన్, తే, అస్మత్, తపన్తు, హేతయః, పావకః, అస్మభ్యమ్, శివః, భవ ॥౨౦॥

పదార్థః:-(నమః) (తే) తుభ్యమ్ (హరసే) హరతి పాపాని తస్మై (శోచిషే) ప్రకాశాయ (నమః) (తే) తుభ్యమ్ (అస్తు) (అర్చిషే) స్తుతివిషయాయ (అన్యాన్) (తే) (అస్మత్) (తపన్తు) (హేతయః) వజ్ర ఇవ వ్యవస్థాః (పావకః) పవిత్రకర్తా (అస్మభ్యమ్) (శివః) కల్యాణకారకః (భవ).॥౨౦॥

అన్వయః:- హే భగవన్! హరసే శోచిషే తే నమో అర్చిషే తే నమోఽస్తు హేతయస్తేఽస్మదన్యాం స్తపన్తు త్వమస్మభ్యం పావకః శివో భవ.॥౨౦॥

భావార్థః:- హే పరమేశ్వర! వయం భవచ్ఛుభగుణకర్మస్వభావతుల్యాన స్మద్గుణకర్మస్వభావాన్ కర్తుం తే నమస్కుర్మో నిశ్చితమిదం జానీమోఽధార్మికాఁస్తే శాసనాః పీడయన్తి ధార్మికాఁశ్చానన్దయన్తి తస్మాన్మఙ్గలస్వరూపం భవన్తమేవ వయముపాస్మహే.॥౨౦॥

పదార్థము :- భగవంతుడవగు నో పరమేశ్వరా! (హరసే) పాపముల హరించు (శోచిషే) ప్రకాశకుడవునగు (తే) నీకొరకు (నమః) నమస్కారములు (అర్చిషే) స్తుతించదగినవాడవునగు (తే) నీకొరకు (నమః) నమస్కారములు (అస్తు) అగుగాక! (తే) నీయొక్క (హేతయః) వజ్రమువంటి దృఢమగు వ్యవస్థలు (అస్మత్) మానుండి (అన్యాన్) ఇతర అన్యాయకారులగు శత్రువులకు (తపన్తు) దుఃఖములు గలిగించుగాక! నీవు (అస్మభ్యమ్) మానిమిత్తము (పావకః) పవిత్రకర్తవు (శివః) కల్యాణకారుడవు (భవ) అగుము.॥౨౦॥

భావార్థము :- ఓ పరమేశ్వరా! మేము నీయొక్క శుభగుణకర్మస్వభావములవంటి గుణకర్మ స్వభావములనుగా నొనర్చుకొనుటకు నీకు నమస్కరించుచున్నాము. మరియు అధర్మాత్ములకు నీయొక్క శిక్ష పీడలను, ధర్మాత్ములకు ఆనందమును గలిగించునని మేము నిశ్చయముగ నెరుగుదుము. కావున మంగళప్రదాతవగు నిన్నే మే ముపాసించెదము.॥౨౦॥

20. Obeisance to God, the Queller of sins, the Source of light. Obeisance to God Worthy of adoration. May Thy punishments torment others. Be Thou Purifier, and Propitious unto us!.

౧౮౯౪.నమస్త ఇత్యస్య దధ్యఙ్ ఙాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౮౯౪ నమస్తే అస్తు విద్యుతే నమస్తే స్తనయిత్నవే ।

నమస్తే భగవన్నస్తు యతః స్వః సమీహసే॥౨౧॥

ప.వి:- నమః, తే, అస్తు, విద్యుత ఇతి వి + ద్యుతే, నమః, తే, స్తనయిత్నవే, నమః, తే,

భగవన్నితి భగ + వన్, అస్తు, యతః, స్వరితి స్వః,సమీహస ఇతి సమ్ + ఈహసే. ॥౨౧॥

పదార్థః:- (నమః) (తే) తుభ్యం పరమేశ్వరాయ (అస్తు) (విద్యుతే) విద్యుదివాఽభివ్యాప్తాయ (నమః) (తే) (స్తనయిత్నవే) స్తనయిత్నురివ దుష్టానాం భయంకరాయ (నమః) (తే) (భగవన్) అత్యన్తైశ్వర్యసమ్పన్న (అస్తు) (యతః) (స్వః) సుఖదానాయ (సమీహసే) సమ్యక్ చేష్టసే. ॥౨౧॥

అన్వయః:-హే భగవన్ ! యతస్త్వమస్మభ్యం స్వః సమీహసే తస్మాద్విద్యుతే తే నమోఽస్తు స్తనయిత్నవే తే నమోఽస్తు సర్వాభిరక్షకాయ తే నమశ్చ సతతం కుర్యామ.॥౨౧॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యాః! యస్మాదీశ్వరోఽస్మభ్యం సదాఽఽనన్దాయ సర్వాణి సాధనోపసాధనాని ప్రయచ్ఛతి తస్మాదయమస్మాభిః సేవ్యోఽస్తి.॥౨౧॥

పదార్థము :- (భగవన్) అనంతైశ్వర్యయుక్తుడవగు ఓ పరమేశ్వరా! (యతః) ఏ కారణముచే నీవు మాకొరకు (స్వః) సుఖముల నిచ్చుటకై (సమీహసే) చక్కని చేష్టలొనర్చుచున్నావో, అందువల్ల (విద్యుతే) విద్యుత్తువలె సర్వవ్యాపకుడవగు (తే) నీకొరకు (నమః) నమస్కారములు (అస్తు) అగుగాక! (స్తనయిత్నవే) భయంకరముగా గర్జించునట్టి విద్యుత్తువలె దుష్టులకు భయమును గొలుపు (తే) నీకొరకు (నమః) నమస్కారము (అస్తు) అగుగాక! మరియు సర్వ ప్రాణులను సకల విధములుగ రక్షణసేయు (తే) నీకొరకు (నమః) నిరంతరము నమస్కారములు ॥౨౧॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. పరమేశ్వరుడు మనకొరకు సదా ఆనందపరచుటకై సకల సాధనోపసాధనముల నిచ్చుచున్నాడు. కావున మనము ఆతనినే స్తుతించవలయును. ॥౨౧॥

21. Homage to Thee God pervading like lightning, Homage to Thee God, the Inspirer of awe for the sinners. Homage. O Bounteous Lord to Thee, as Thou desirest to give us happiness.

౧౮౯౩.యతోయత ఇత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః,ఈశ్వరో దేవతా,భురిగుష్ణిక్ ఛన్దః,ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౯౩ యతోయతః సమీహసే తతో నోఽ అభయం కురు ।

శం నః కురు ప్రజాభ్యోఽభయం నః పశుభ్యః ॥౨౨॥

ప.వి:- యతోయత ఇతి యతః +యతః, సమీహస ఇతి సమ్ + ఈహసే, తతః, నః, అభయమ్, కురు, శమ్, నః, కురు, ప్రజాభ్య ఇతి ప్ర + జాభ్యః, అభయమ్, నః, పశుభ్య ఇతి పశు + భ్యః.।౨౨॥

పదార్థః:- (యతోయతః) యస్మాద్యస్మాత్స్థానాత్ (సమీహసే) సమ్యక్ చేష్టసే (తతః) తస్మాత్తస్మాత్ (నః) అస్మాన్ (అభయమ్) నిర్భయమ్ (కురు) (శమ్) సుఖమ్ (నః) అస్మాకమ్ (కురు) ప్రజాభ్యః (అభయమ్) (నః) అస్మాకమ్ (పశుభ్యః) గవాదిభ్యః.।౨౨॥

అన్వయః:- హే భగవన్నీశ్వర! త్వం కృపాకటాక్షేణ యతోయతః సమీహసే, తతో నోఽభయం కురు. నః ప్రజాభ్యో నః పశుభ్యశ్చ శమభయం చ కురు.।౨౨॥

భావార్థః:-హే పరమేశ్వర ! భవాన్ యతః సర్వాభివ్యాప్తోఽస్తి తస్మాదస్మానన్యాంశ్చ సర్వేషు కాలేషు సర్వేషు దేశేషు సర్వేభ్యః ప్రాణిభ్యో నిర్భయాన్ కరోతు.।౨౨॥

పదార్థము :- ఓ భగవాన్ ఈశ్వరా! నీవు నీయొక్క కృపాకటాక్షముచే (యతోయతః) ఏ యే స్థానములనుండి (సమీహసే) చక్కని చేష్టలొనర్చెదవో (తతః) ఆ యా స్థలములనుండి (నః) మమ్ము (అభయమ్) భయరహితులనుగ (కురు) చేయుము (నః) మాయొక్క (ప్రజాభ్యః) ప్రజలను (నః) మాయొక్క (పశుభ్యః) గోవులు మున్నగు పశువులను (శమ్) సుఖయుక్తము మరియు (అభయమ్) భయరహితము (కురు) ఒనర్పుము.।౨౨॥

భావార్థము :- ఓ పరమేశ్వరా! నీ వేకారణమున సకలమునందు అభివ్యాప్తుడవైయున్నావో ఆ కారణముననే మమ్ము మరియు ఇతరుల నెల్లరను సర్వకాలములందు సకల దేశములందు, సకల ప్రాణులచే భయరహితుల నొనర్పుము.।౨౨॥

22. O God, from whatsoever place, Thou desirest, give us freedom from fear thence. Give to our people and our beasts happiness and fearlessness!.

౧౮౯౬.సుమిత్రియేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, సోమో దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

కథం పదార్థా హితకారిణో భవన్తీత్యాహ. పదార్థము లెట్లు హితకరము లగుచున్నవి?

౧౮౯౬ సుమిత్రియా న ఆప ఓషధయః సన్తు దుర్మిత్రియాస్తస్మై సన్తు ।

యోఽస్మాన్ ద్వేష్టి యఞ్చ వయం ద్విష్మః ।౨౩॥

ప.వి:- సుమిత్రియా ఇతి సు + మిత్రియాః, నః, ఆపః, ఓషధయః, సన్తు, దుర్మిత్రియా ఇతి దుః + మిత్రియాః, తస్మై, సన్తు, యః,అస్మాన్, ద్వేష్టి, యమ్, చ, వయమ్, ద్విష్మః.॥౨౩॥

పదార్థః :-(సుమిత్రియాః) శోభనం మిత్రమివ వర్తమానాః (నః) అస్మభ్యమ్ (ఆపః) ప్రాణా జలాని వా (ఓషధయః) యవాద్యాః (సన్తు) (దుర్మిత్రియాః) శత్రురివ విరుద్ధాః (తస్మై) (సన్తు) (యః) అధర్మీ (అస్మాన్) ధార్మికాన్ (ద్వేష్టి) అప్రీతయతి (యమ్) (చ) (వయమ్) (ద్విష్మః). ॥౨౩॥

అన్వయః:-హే మనుష్యా! యా ఇమా ఆప ఓషధయో నః సుమిత్రియాః సన్తు తా యోఽస్మాన్ ద్వేష్టి యం చ వయం ద్విష్మస్తస్మై దుర్మిత్రియాః సన్తు.॥౨౨॥

భావార్థః:-యథా జితాన్యనుకూలానీన్ద్రియాణి మిత్రవద్ధితకారీణి భవన్తి తథా జలాదయోఽపి పదార్థా దేశకాలానుకూల్యేన యథోచితం సేవితా హితకరా విరుద్ధం సేవితాశ్చ శత్రువద్దుఃఖదా భవన్తి.॥౨౨॥

పదార్థము :- ఓ మానవులారా (ఆపః) ప్రాణము లేక జలము (ఓషధయః) యవలు మున్నగు ఓషధులు (నః) మాకొరకు (సుమిత్రియాః) శ్రేష్ఠమిత్రునివలె (సన్తు) అగుగాక! అవి (యః) ఏ అధర్మాత్ములు (అస్మాన్) ధర్మాత్ములమగుమమ్ము (ద్వేష్టి) ద్వేషించెదరో (చ) మరియు (యమ్) ఎవరిని (వయమ్) మేము (ద్విష్మః) ద్వేషించెదమో (తస్మై) వారికొరకును (దుర్మిత్రియాః) శత్రువువలె విరోధములు (సన్తు) అగునుగాక! ॥౨౩॥

భావార్థము :-ఏవిధముగ జయించబడిన ఇంద్రియములు మనకు మిత్రులవలె హితకరములు అగుచున్నవో, అదేవిధముగ జలము మున్నగు పదార్థములు కూడ దేశకాలానుగుణ్యముగ తగిన విధముగ సేవించిన హితకారకములు అగును. అట్లుకాక విపరీతముగ సేవించినట్లైనచో శత్రువువలె దుఃఖదాయకములగునని తెలియవలెను. ॥౨౩॥

23. O God, let waters and plants be friendly to us; unfriendly to him who hates us, and whom we hate!.

౧౪౯౭. తచ్చక్షురిత్యస్య దధ్యఙ్జాథర్వణ ఋషిః,సూర్యో దేవతా,భురిగ్ బ్రాహ్మీ త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథేశ్వరప్రార్థనావిషయమాహ. ఈశ్వరప్రార్థనావిషయము.

౧౪౯౭ తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్। పశ్యేమ శరదః శతం
జీవేమ శరదః శతꣳ శృణుయామ శరదః శతం ప్ర బ్రవామ శరదః
శతమదీనాః స్యామ శరదః శతం భూయశ్చ శరదః శతాత్ ॥౨౪॥

ప.వి:- తత్, చక్షుః, దేవహితమితి దేవ + హితమ్, పురస్తాత్, శుక్రమ్, ఉత్, చరత్, పశ్యేమ, శరదః, శతమ్, జీవేమ, శరదః, శతమ్, శృణుయామ, శరదః, శతమ్, ప్ర, బ్రవామ, శరదః, శతమ్, అదీనాః, స్యామ, శరదః, శతమ్, భూయః, చ, శరదః, శతాత్ ॥౨౪॥

పదార్థః:-(తత్) చేతనం బ్రహ్మ (చక్షుః) చక్షురివ సర్వదర్శకమ్ (దేవహితమ్) దేవేభ్యో విద్వద్భ్యో హితకారి (పురస్తాత్) పూర్వకాలాత్ (శుక్రమ్) శుద్ధమ్ (ఉత్) (చరత్) చరతి సర్వం జానాతి (పశ్యేమ) (శరదః) (శతమ్) (జీవేమ) ప్రాణాన్ ధారయేమ (శరదః) (శతమ్) (శృణుయామ) శాస్త్రాణి మఙ్గలవచనాని చేతి శేషః (శరదః) (శతమ్) (ప్ర, బ్రవామ) అధ్యాపయేమోపదిశేమ వా (శరదః) (శతమ్) (అదీనాః) దీనతారహితాః (స్యామ) భవేమ (శరదః) (శతమ్) (భూయః) అధికమ్ (చ) పునః (శరదః) శతాత్.॥౨౪॥

అన్వయః:-హే పరమాత్మన్! భవాన్ యద్దేవహితం శుక్రం చక్షురివ వర్తమానం బ్రహ్మ పరస్తాదుచ్చరత్తత్త్వాం శతం శరదః పశ్యేమ శతం శరదో జీవేమ శతం శరదః శృణుయామ శతం శరదః ప్రబ్రవామ శతం శరదోఽదీనాః స్యామ శతాచ్ఛరదో భూయశ్చ పశ్యేమ జీవేమ శృణుయామ ప్రబ్రవామోఽదీనాః స్యామ చ.॥౨౪॥

భావార్థః :- హే పరమేశ్వర! భవత్కృపయా భవద్విజ్ఞానేన భవత్సృష్టిం పశ్యన్త ఉపయుఞ్జానాఽరోగాః సమాహితాః సన్తో వయం సకలేన్ద్రియైర్యుక్తాః శతాద్వర్షేభ్యోఽప్యధికం జీవేమ సత్యశాస్త్రాణి భవద్గుణాంశ్చ శృణుయామ వేదాదీనధ్యాపయేమ సత్యముపదిశేమ కదాచిత్కేనాపివస్తునా వినా పరాధీనా న భవేమ సదైవమాత్మవశాః సన్తః సతతమానన్దేమాఽన్యాంశ్చానన్దయేమేతి. ॥౨౪॥

పదార్థము :- ఓ పరమేశ్వరా! నీవెట్లు (దేవహితమ్) విద్వాంసులకు హితకారివి (శుక్రమ్) శుద్ధుడవు (చక్షుః) నేత్రములవలె సర్వమును చూచువాడవు (పురస్తాత్) పూర్వకాలము, అనగా అనాదికాలము నుండి

(ఉత్, చరత్) చక్కగా సమస్తము నెరిగినవాడవునైయున్నావో (తత్) అట్టి చేతన బ్రహ్మవగు నిన్ను (శతమ్ శరదః) నూరు వత్సరములవరకు (పశ్యేమ) చూచెదముగాక! (శతమ్, శరదః) నూరేళ్లవరకు (జీవేమ) ప్రాణములను ధరించెదముగాక! [జీవించెదముగాక] (శతమ్, శరదః) నూరు సంవత్సరముల పర్యంతము (శృణుయామ) శాస్త్రముల మరియు మంగళవచనములను వినెదముగాక! (శతమ్, శరదః) నూరేళ్ల పర్యంతము (ప్రబ్రవామ) చదివించెదము మరియు ఉపదేశించెదముగాక (శతమ్, శరదః) నూరువత్సరముల పర్యంతము (అదీనాః) దీనత్వములేకుండ (స్యామ) ఉండెదముగాక! (చ) మరియు (శతమ్, శరదః) నూరుసంవత్సరములకన్నను (భూయః) అధికకాలమువరకును [చూచెదము, జీవించెదము, వినెదము, చదివించెదము, ఉపదేశించుచుండెదము మరియు అదీనులమై యుందుముగాక!]॥౨౪॥

భావార్థము :- ఓ పరమేశ్వరా! నీకృప మరియు విజ్ఞానముతో నీసృష్టిరచనను గాంచుచు నీతో గలిసియుండి సావధానులము, రోగరహితులము, వీర్యవంతులము, శక్తిశాలురమై మేము చేతనములైన సర్వేంద్రియములతో గూడ నూరుసంవత్సరములు, అంతకన్న అధికకాలమువరకును జీవితులమై యుందుముగాక! సత్యశాస్త్రములను, నీ గుణములను వినెదముగాక. వేదాదులను చదువుచు చదివించు చుండెదముగాక! సత్యములనే యుపదేశించెదముగాక! ఎప్పుడును ఏ వస్తువుకొరతవలన పరాధీనులమై యుండకుండెదముగాక! సదా స్వతంత్రులమై నిరంతరము ఆనందముల ననుభవించుచు ఇతరులనెల్లరను ఆనందపరచుచుండెదముగాక! ॥౨౪॥

24. O God, Thou art the Well-wisher of the learned. Immaculate, the Exhibitor of every thing like the eye, the Eternal knower of every thing. Through Thy kindness may we see for a hundred years; may we live for a hundred years; may we listen for a hundred years to Vedic lore; may we preach the Vedas for a hundred years; may we live content independently for a hundred years; yea, even beyond a hundred years, see, live, hear, preach and be not dependent.

అత్ర పరమేశ్వరప్రార్థనం సద్గుణప్రాపణం సర్వేషాం సుఖభావనం పరస్పరమిత్రత్వావశ్యకకరణం దినచర్యాశోధనం ధర్మలక్షణమాయుర్వర్ధనం పరమేశ్వరవిజ్ఞానం చోక్తమత ఏతదర్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహ సఙ్గతిరస్తీతి వేద్యమ్.

ఈ యధ్యాయమునందు పరమేశ్వర ప్రార్థన, సర్వప్రాణుల సుఖమునకై విజ్ఞాపన, పరస్పరము మిత్రత్వముతో నుండు ఆవశ్యకత, దినచర్య విషయశోధనము, ధర్మలక్షణములు, ఆయువును పెంపొందించుకొనుట మరియు పరమేశ్వరుని తెలిసికొనుట యను విషయము లుపదేశించబడియున్నందున ఈ యధ్యాయార్థమునకు పూర్వాధ్యాయార్థముతో సంగతి గలదని ఎరుగవలయును.

ఇతి శ్రీమత్పరమవిద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయుత దయానందసరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభూషితే యజుర్వేదభాష్యే షట్త్రింశోఽధ్యాయః పూర్తిమగాత్.

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్య భాషావిభూషిత
యజుర్వేదభాష్యమునందలి ముప్పది ఆరవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశ్స్థ ఇందూరు మండ
లాంతర్గత బీబీపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు,
శిష్యుడునునగు **'చతుర్వేద భాష్యానువాద భాస్కర'** బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ
పీఠాధిపతులునైన **'పం. లోకమలహరి సిద్ధాంతాచార్య'** లచే నొనర్చబడిన ఆంధ్రానువాదము;
పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల
గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వ
వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు
లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య
'వుల్లి కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన
ముప్పది ఆరవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

37వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	మానవులేమి చేయవలయును?	౧,౬,౮,౯,౧౨,౧౩
2.	యోగాభ్యాస విషయం.	౨
3.	యజ్ఞవిషయం.	౩
4.	విదుషీస్త్రీ లెటులుందురు?	౪
5.	అధ్యాపకుని విషయం?	౫
6.	స్త్రీపురుషు లెటులుందురు?	౭
7.	ఎవరు గొప్పరాజ్యమును పొందుచున్నారు?	౧౦
8.	సజ్జనులెటులుందురు?	౧౧
9.	ఈశ్వరోపాసనావిషయం.	౧౪-౨౧

అథ సప్తత్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే ఏకవింశతిర్మన్త్రాః సన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్నఽఆ సువ ॥య.30.౧॥

౧౪౭౮.దేవస్యేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, సవితా దేవతా, నిచృదుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

అథ మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ.

మొదటి మంత్రమందు మానవు లేమి చేయవలయునను విషయము.

౧౪౭౮ దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో

హస్తాభ్యామ్। ఆ దదే నారిరసి ॥౧॥

ప.వి:-దేవస్య, త్వా, సవితుః, ప్రసవ ఇతి ప్ర + సవే, అశ్వినోః, బాహుభ్యామితి బాహు + భ్యామ్, పూష్ణః, హస్తాభ్యామ్, ఆ, దదే, నారిః, అసి ॥౧॥

పదార్థః:- (దేవస్య) సకలసుఖప్రదాతుః (త్వా) త్వామ్ (సవితుః) జగదుత్పాదకస్య (ప్రసవే) ఉత్పన్నే జగతి (అశ్వినోః) అధ్యాపకోపదేశకయోః (బాహుభ్యామ్) బలవీర్యాభ్యామ్ (పూష్ణః) పోషకస్య (హస్తాభ్యామ్) కరాభ్యామ్ (ఆ) (దదే) సమన్తాద్ గృహ్ణామి (నారిః) నాయకః (అసి).॥౧॥

అన్వయః:-హే విద్వన్! యతస్త్వం నారిరసి తస్మాత్ సవితుర్దేవస్య ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం త్వాఽఽదదే.॥౧॥

భావార్థః:-హే మనుష్యా! యూయం విద్వద్వరాన్ ప్రాప్య సంసేవ్యైతేభ్యో విద్యాశిక్షే గృహీత్వాఽత్ర సృష్టౌ నాయకా భవత.॥౧॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! నీవు (నారిః) నాయకుడవై (అసి) ఉన్నావు. అందుచే (సవితుః) జగదుత్పాదకుడు (దేవస్య) సమస్త సుఖములదాత (ప్రసవే) ఉత్పన్నమైన జగత్తునందు (అశ్వినోః) అధ్యాపకోపదేశకుల (బాహుభ్యామ్) బలపరాక్రమములచే (పూష్ణః) పుష్టికర్తల (హస్తాభ్యామ్) హస్తములచే (త్వా) నిన్ను (ఆ, దదే) శ్రేష్ఠముగా గ్రహించుచున్నాను.॥౧॥

భావార్థము :- ఓ మానవులారా! మీరు ఉత్తమ విద్వాంసుల నాశ్రయించి వారిద్వారా విద్యాశిక్షణలను పొంది ఈ సృష్టియందు నాయకులైయుండుడు.॥౧॥

1. O learned person, thou art a leader, so in this world created by God, the Giver of all happiness, with the strength and valour of the teacher and preacher, and with the assistance of a nourisher, I accept thee!.

౧౦౯౯. యుఞ్జత ఇత్యస్య శ్యావాశ్వ ఋషిః, సవితా దేవతా, జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

అథ యోగాభ్యాసవిషయమాహ. యోగాభ్యాస విషయము.

౧౦౯౯ యుఞ్జతే మన ఉత యుఞ్జతే ధియో విప్రా విప్రస్య బృహతో విపశ్చితః ।
వి హోత్రా దధే వయునావిదేక ఇన్మహీ దేవస్య సవితుః పరిష్టుతిః॥౧॥

ప.విః-యుఞ్జతే. మనః, ఉత, యుఞ్జతే, ధియః, విప్రాః, విప్రస్య, బృహతః, విపశ్చిత ఇతి విపః + చితః, వి, హోత్రాః, దధే, వయునావిత్, వయునవిదితి వయున + విత్, ఏకః, ఇత్, మహీ, దేవస్య, సవితుః, పరిష్టుతిః, పరిస్తుతిరితి పరి + స్తుతిః ॥౧॥

పదార్థః:- (యుఞ్జతే) సమాదధతి (మనః) సంకల్పవికల్పాత్మకమ్ (ఉత) అపి (యుఞ్జతే) (ధియః) ప్రజ్ఞాః కర్మాణి వా (విప్రాః) వివిధమేధావ్యాపినో మేధావినః (విప్రస్య) విశేషేణ సర్వత్ర వ్యాప్తస్య (బృహతః) సర్వేభ్యో మహతః (విపశ్చితః) అనన్తవిద్యస్య (వి) (హోత్రాః) యే జుహ్వత్యాదదతి తే (దధే) దధాతి (వయునావిత్) యో వయునాని ప్రజ్ఞానాని వేత్తి సః (ఏకః) అద్వితీయః (ఇత్) ఏవ (మహీ) మహతీ (దేవస్య) సకలజగత్ప్రకాశకస్య (సవితుః) సర్వాన్తర్యామిణః (పరిష్టుతిః) పరితః సర్వతః స్తుతిః ప్రశంసా.॥౧॥

అన్వయః:- హే మనుష్యా ! య ఏకో వయునావిజ్జగదీశ్వరో సర్వం విదధే యస్య సవితుర్దేవస్య మహీ పరిష్టుతిరస్తి హోత్రా విప్రా యోగినో యస్య బృహతో విపశ్చితో విప్రస్య మధ్యే మనో యుఞ్జత ఉత ధియో యుఞ్జతే తమిదేవ యూయముపాధ్వమ్.॥౧॥

భావార్థః:- హే మనుష్యా ! యో యోగిభిర్ధ్యేయో యస్య ప్రశంసాదృష్టాన్తాః సూర్యాదయో వర్తన్తే యః సర్వజ్ఞోఽసహాయః సచ్చిదానన్దస్వరూపోఽస్తి తస్మై సర్వే ధన్యవాదా దాతుమర్హా వర్తన్తే తమేవేష్టదేవం యూయం మన్యధ్వమ్.॥౧॥

పదార్థము :- ఓ మానవులారా! (వయునావిత్) ఉత్కృష్ట జ్ఞానప్రవీణుడు (ఏకః) అద్వితీయుడగు ఏ పరమేశ్వరుడు సమస్తమును (వి, దధే) రచించినాడో (సవితుః) సర్వాంతర్యామి (దేవస్య) సమస్త జగత్ప్రకాశకుడగు జగదీశ్వరుని యీ (మహీ) గొప్పనైన (పరిష్టుతిః) అన్నివైపులనుండి స్తుతిప్రశంస గలదో (హోత్రాః) శుభగుణముల గ్రహించి (విప్రాః) అనేక విధములగు బుద్ధులందు వ్యాప్తులు, జ్ఞానులు నగు యోగులు ఏ (బృహతః) సర్వోన్నతుడు (విపశ్చితః) అనంత విద్యావంతుడు (విప్రస్య) విశేషముగ సర్వవ్యాప్తుడగు పరమేశ్వరుని మధ్య (మనః) సంకల్ప వికల్పరూప మనస్సును (యుఞ్జతే) సమాహిత మొనర్చుచున్నారో (ఉత) మరియు (ధియః) బుద్ధి లేక కర్మలను (యుఞ్జతే) సంయుక్తపరచుచున్నారో (ఇత్) వానినే మీ రుపాసించుచుండుడు.॥౨॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవడు యోగులచే ధ్యానింపదగినవాడో, ఎవని ప్రశంసకు హేతువులుగ సూర్యచంద్రాదులు దృష్టాంతముగ నున్నవియో, ఎవడు ఇతర సహాయములేకయే సృష్టిని రచించెనో ఎవడు సర్వజ్ఞుడో, సచ్చిదానంద స్వరూపుడో, ఎవడు ఎల్లరచే ధన్యవాదములు పొందదగినవాడో, ఆతనినే ఇష్టదైవముగ నమ్ముడు.॥౨॥

2. The unequalled God, The Embodiment of knowledge, creates all beings. This is the great praise of Him, Who is Ubiquitous, and the Creator of the Universe. The noble and wise yogis concentrate their mind on and dedicate their action to, the Omnipresent God, the Highest knower. All should worship Him.

౧౯౦౦.దేవీత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, ద్యావాపృథివ్యౌ దేవతే, బ్రాహ్మీ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

అథ యజ్ఞవిషయమాహ. యజ్ఞ విషయము.

౧౯౦౦ దేవీ ద్యావాపృథివీ మఖస్య వామద్య శిరో రాధ్యాసం

దేవయజనే పృథివ్యాః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ॥౩॥

ప. విః-దేవీ౨ఇతి దేవీ, ద్యావాపృథివీ౨ఇతి ద్యావాపృథివీ, మఖస్య, వామ్, అద్య, శిరః, రాధ్యాసమ్, దేవయజన ఇతి దేవ + యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే ॥౩॥

పదార్థః:- (దేవీ) దివ్యగుణసమ్పన్నే (ద్యావాపృథివీ) ప్రకాశభూమివద్వర్త్తమానే (మఖస్య) యజ్ఞస్య (వామ్) యువయోః (అద్య) ఇదానీమ్ (శిరః) ఉత్తమాఙ్గమ్ (రాధ్యాసమ్) సంసాధయేయమ్ (దేవయజనే) దేవా విద్వాంసో యజన్తి యస్మింస్తస్మిన్ (పృథివ్యాః) భూమేర్మధ్యే (మఖాయ) యజ్ఞాయ (త్వా) త్వామ్ (మఖస్య) యజ్ఞస్య (త్వా) (శీర్ష్ణే) ఉత్తమాఙ్గాయ.॥౩॥

అన్వయః:- దేవీ ద్యావాపృథివ్యధ్యాపికోపదేశికే స్త్రియావద్య పృథివ్యా దేవయజనే వాం మఖస్య శిరో రాధ్యాసమ్. మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా రాధ్యాసమ్.॥3॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యాః! అత్ర జగతి యథా సూర్యభూమీ ఉత్తమాఙ్గవద్వర్తేతే తథైవ భవన్తః సర్వోత్తమా వర్తన్తాం యేన సర్వసఙ్గత్యధిష్ఠానో యజ్ఞః పూర్ణః స్యాత్.॥3॥

పదార్థము :-(దేవీ) ఉత్తమగుణసంపన్నులారా! (ద్యావాపృథివీ) ప్రకాశము, భూమివలెనున్న అధ్యాపిక మరియు ఉపదేశక మహిళామణులారా! (అద్య) ఈ సమయమున (పృథివ్యాః) పృథివియందు (దేవయజనే) విద్వాంసుల యజ్ఞస్థలమందు (వామ్) మీయిరువురి (మఖస్య) యజ్ఞముయొక్క (శిరః) ఉత్తమ అవయవమును నేను (రాధ్యాసమ్) చక్కగా సిద్ధపరచెదను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమ అవయవ సిద్ధికై (త్వా) నిన్ను మరియు (మఖాయ) యజ్ఞమునకై (త్వా) నిన్ను చక్కగా సిద్ధపరచెదనుగాక! ॥3॥

భావార్థము :-ఈమంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఈ విశ్వమునందు ఏ ప్రకారముగా సూర్యుడు మరియు భూమి ఉత్తమాంగములవలె వర్తమానమై యున్నవియో, అదే ప్రకారముగా మీరు అందరియెడ ఉత్తమముగా వర్తించుడు. ఇందువల్ల సర్వసంగతుల కాశ్రయమగు యజ్ఞము పూర్ణమగును.॥3॥

3. O mistress and preachress, highly qualified like the Sun and Earth, may I nicely accomplish, this day, on the Earth, in the sacrificial abode of the learned, the excellent final stage of the sacrifice (yajna) conducted by ye both. O priest I accept thee for the yejna and the successful termination of the yajna!.

౧౯౦౧.దేవ్య ఇత్యస్య దధ్యఙాథర్వణ ఋషిః, యజ్ఞో దేవతా, నిచృత్పఙ్క్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథ విదుష్యః స్త్రియః కీదృశ్యః స్యురిత్యాహ. విదుషీస్త్రీ లెటులుందురు?

౧౯౦౧ దేవ్యో వమ్ర్యో భూతస్య ప్రథమజా మఖస్య వో౽ద్య శిరో రాధ్యాసం దేవయజనే పృథివ్యాః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ॥4॥

ప.వి:- దేవ్యః, వమ్ర్యః, భూతస్య, ప్రథమజా ఇతి ప్రథమ + జాః, మఖస్య, వః, అద్య, శిరః, రాధ్యాసమ్, దేవయజన ఇతి దేవ +యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే.॥4॥

పదార్థః:- (దేవ్యః) దేదీప్యమానాః (మ్రవ్యః) అల్పవయస్యః (భూతస్య) ఉత్పన్నస్య (ప్రథమజాః) ప్రథమాజ్జాతాః (మఖస్య) యజ్ఞస్య (వః) యుష్మాన్ (అద్య) (శిరః) శిరోవత్ (రాధ్యాసమ్) (దేవయజనే) విదుషాం సఙ్గతికరణే (పృథివ్యాః) (మఖాయ) యజ్ఞాయ (త్వా) త్వామ్ (మఖస్య) యజ్ఞస్య నిర్మాపికామ్ (త్వా) త్వామ్ (శీర్ష్ణే) శిరోవద్వర్తమానాయ.॥౪॥

అన్వయః:-హే ప్రథమజా మ్రవ్యో దేవ్యో విదుష్యః! భూతస్య మఖస్య పృథివ్యా దేవయజనేఽద్య వః శిరోవదహమ్రాధ్యాసం మఖస్య త్వా మఖాయ శీర్ష్ణే త్వా రాధ్యాసమ్.॥౪॥

భావార్థః:-హే మనుష్యా ! యావత్ స్త్రియో విదుష్యో న భవన్తి తావదుత్తమా శిక్షా న వర్ధతే.॥౪॥

పదార్థము :-(ప్రథమజాః) ముందుగ నున్న (మ్రవ్యః) పిన్నవయస్సుగల (దేవ్యః) తేజోవంతురాండ్రగు విదుషీమణులు (భూతస్య) ఉత్పన్నము, సిద్ధమునైయున్న (మఖస్య) యజ్ఞ సంబంధముగల (పృథివ్యాః) పృథివియొక్క (దేవయజనే) విద్వాంసులసంగత స్థానమునందు (అద్య) నేడు (వః) మిమ్ము (శిరః) శిరమువంటి నేను (రాధ్యాసమ్) చక్కగా సిద్ధపరచెదను గాక! (మఖస్య) యజ్ఞమును నిర్మాణమొనర్చు (త్వా) నిన్ను (మఖాయ, శీర్ష్ణే) శిరస్సువలె వర్తమానమైయున్న యజ్ఞముకొరకు (త్వా) నిన్ను చక్కగా సిద్ధపరచెదనుగాక!॥౪॥

భావార్థము :- ఓ మానవులారా! స్త్రీలు విదుషీమణు లగునంతవరకు ఉత్తమ శిక్షణలు కూడ అభివృద్ధి నొందనని యెరుగుడు.॥౪॥

4. O early born, young, brilliant, learned women, I accept ye, this day in a place where the learned assemble, as head of the contemplated sacrifice, connected with the Earth. O lady, the performer of the yajna, I acknowledge thee as head of the yajna!.

౧౯౦౨. ఇయతీత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, యజ్ఞో దేవతా, స్వరాడ్ బ్రాహ్మీ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

అథాధ్యాపకవిషయమాహ. అధ్యాపకుని విషయము.

౧౯౦౨ ఇయత్యగ్రఽఆసీన్మఖస్య తేఽద్య శిరో రాధ్యాసం దేవయజనే

పృథివ్యాః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే॥౫॥

ప.వి:-ఇయతి, అగ్రే, ఆసీత్, మఖస్య, తే, అద్య, శిరః, రాధ్యాసమ్, దేవయజన ఇతి దేవ+యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా శీర్ష్ణే.॥౫॥

పదార్థః:-(ఇయతి) ఏతావతి (అగ్రే) (ఆసీత్) అస్తి (మఖస్య) యజ్ఞస్య (తే) తవ (అద్య) (శిరః) ఉత్తమగుణమ్ (రాధ్యాసమ్) (దేవయజనే) విదుషాం పూజనే (పృథివ్యాః) భూమేః (మఖాయ) సత్కారాఖ్యాయ (త్వా) త్వామ్ (మఖస్య) సఙ్గతికరణస్య (త్వా) (శీర్ష్ణే) ఉత్తమత్వాయ.॥౫॥

అన్వయః:-హే విద్వన్నహమగ్రే మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా రాధ్యాసమ్ యస్య తే మఖస్య శిర ఆసీత్ తం త్వామద్య పృథివ్యా ఇయతి దేవయజనే రాధ్యాసమ్.॥౫॥

భావార్థః:-త ఏవాఽధ్యాపకాః శ్రేష్ఠాః సన్తి యే పృథివ్యా మధ్యే సర్వాన్ సుశిక్షావిద్యా యుక్తాన్ కర్తుం శక్నువన్తి. ॥౫॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! నేను (అగ్రే) మొదట (మఖాయ)సత్కార రూపయజ్ఞమునకై (త్వా) నీయొక్క (మఖస్య) సాంగత్యమొనర్చు (శీర్ష్ణే) ఉత్తమత్వముకొరకు (త్వా) నిన్ను (రాధ్యాసమ్) సిద్ధమొనర్చెదను (తే) నీయొక్క (మఖస్య) యజ్ఞమునకు (శిరః) ఉత్తమగుణములు (ఆసీత్) కలవో, అట్టి నిన్ను (అద్య) నేడు (పృథివ్యాః) భూమిపై (ఇయతి) ఇందరు (దేవయజనే) విద్వాంసులను పూజించుటయందు చక్కగా సిద్ధమగుదుమాక [సిద్ధమొనర్చెదనుగాక]!॥౫॥

భావార్థము :- ప్రపంచమునందు సకల మానవులకు ఉత్తమ శిక్షణము మరియు విద్యలచే పూర్ణమొనర్చువారే శ్రేష్ఠమగు విద్వాంసులని తెలియవలెను.॥౫॥

5. O learned person, at first I accept thee for due reverence, for the excellence of association. Thy sacrifice is well-merited. This day, on the Earth, I make thee duly prosper by honouring so many scholars!.

౧౯౦౩.ఇన్ద్రస్యేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, యజ్ఞో దేవతా, భురిగతిజగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౯౦౩ ఇన్ద్రస్యౌజః స్థ మఖస్య వోఽద్య శిరో రాధ్యాసం దేవయజనే
పృథివ్యాః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే మఖాయ
త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ॥౬॥

ప.వి:- ఇన్ద్రస్య, ఓజః, స్థ, మఖస్య, వః, అద్య, శిరః, రాధ్యాసమ్, దేవయజన ఇతి దేవ

\+ యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే.।౬॥

పదార్థః:- (ఇన్ద్రస్య) పరమైశ్వర్యయుక్తస్య (ఓజః) పరాక్రమమ్ (స్థ) భవత (మఖస్య) యజ్ఞస్య (వః) యుష్మాన్ (అద్య) (శిరః) (రాధ్యాసమ్) (దేవయజనే) (పృథివ్యాః) భూమేః (మఖాయ) ధార్మికాణాం సత్కారనిమిత్తాయ (త్వా) త్వాం సత్కారమ్ (మఖస్య) ప్రియాచరణాఖ్యస్య వ్యవహారస్య (త్వా) త్వామ్ (శీర్ష్ణే) శిరః సంబన్ధినే వచసే (మఖాయ) శిల్పయజ్ఞవిధానాయ (త్వా) త్వామ్ (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) ఉత్తమగుణప్రచారకాయ (మఖాయ) విజ్ఞానోద్భావనాయ (త్వా) (మఖస్య) విద్యావృద్ధికరస్య వ్యవహారస్య (త్వా) (శీర్ష్ణే).।౬॥

అన్వయః:-హే మనుష్యా! యథాహమిన్ద్రస్యౌజో రాధ్యాసం తథాఽద్య పృథివ్యా దేవయజనే శిరోవద్ వో రాధ్యాసమ్ శీర్ష్ణే మఖాయ త్వా మఖస్య త్వా రాధ్యాసం శీర్ష్ణే మఖాయ త్వా మఖస్య త్వా రాధ్యాసం శీర్ష్ణే మఖాయ త్వా మఖస్య త్వా రాధ్యాసం తథా యూయమోజస్వినః స్థ ।౬॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యా ధర్మాణి కర్మాణి కుర్వన్తి తే సర్వేషు శిరోవద్భవన్తి.।౬॥

పదార్థము :- ఓ మానవులారా! నే నెట్లు (ఇన్ద్రస్య) పరమైశ్వర్యవంతుని (ఓజః) పరాక్రమమును (రాధ్యాసమ్) సాధించెదనో, అట్లే (అద్య) నేడు (పృథివ్యాః) భూమియందు పై (దేవయజనే) విద్వాంసులు పూజింపబడు స్థానమందు (శిరః) ఉత్తమ అవయవమువంటి (వః) మిమ్ము సిద్ధపరచెదను (శీర్ష్ణో) శిరస్సంబంధమగు (మఖాయ) ధర్మాత్ముల సత్కార సంబంధ వచనములకొరకు (త్వా) నిన్ను (మఖస్య) ప్రియాచరణరూపవ్యవహార సంబంధముగల (త్వా) నిన్ను సిద్ధపరతునుగాక! (శీర్ష్ణో) ఉత్తమగుణ ప్రచారకమగు (మఖాయ) శిల్పయజ్ఞవిధానమునకై (త్వా) నిన్ను (మఖస్య) సత్యాచరణరూప వ్యవహార సంబంధితమగు (త్వా) నిన్ను సిద్ధపరచెదనుగాక! (శీర్ష్ణో) ఉత్తమ (మఖాయ) విజ్ఞాన ప్రాకట్యముకొరకు (త్వా) నిన్ను మరియు (మఖస్య) విద్యాభివృద్ధి సంబంధ వ్యవహారములకై (త్వా) నిన్ను సిద్ధపరచెదనుగాక. అటులనే మీరును పరాక్రమవంతులు (స్థ) అగుడు.।౬॥

భావార్థము :- ఈ మంత్రములో వాచక లుప్తోపమాలంకారము గలదు. ధర్మయుక్త కార్యముల నొనర్చు మనుష్యులు అందరికి శిరోమణులై యుందురు.।౬॥

6. O men, just as I require the vitality of a glorious person, so may I, this day, on that part of the earth where the learned are whorshipped, like head, the chief organ, make ye prosperous!.

May I perfect thee in the use of intellectual words of honour for the sages, and usage of loving conduct. May I perfect thee, the preacher of good qualities, in the art of **artizanship**, and usage of loving conduct. May I perfect thee in the dissemination of excellent science, and acquisition. of knowledge. So should ye become valorous.

౧౯౦౪. ప్రైత్విత్యస్య కణ్వ ఋషిః, ఈశ్వరో దేవతా, నిచృదష్టిశ్ఛన్దః, మధ్యమః స్వరః.

స్త్రీపురుషాః కీదృశాః స్యురిత్యాహ. స్త్రీపురుషు లెటులుండవలయును?

౧౯౦౪ ప్రైతు బ్రహ్మణస్పతిః ప్ర దేవ్యేతు సూనృతా। అచ్ఛా వీరన్నర్యమ్పఙ్క్తి

రాధసన్దేవా యజ్ఞన్నయన్తు నః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే।

మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే॥౭॥

ప. వి:- ప్ర, ఏతు, బ్రహ్మణః, పతిః, ప్ర, దేవీ, ఏతు, సూనృతా, అచ్ఛ, వీరమ్, నర్యమ్, పఙ్క్తిరాధస మితి పఙ్క్తి + రాధసమ్, దేవాః, యజ్ఞమ్, నయన్తు, నః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే మఖాయ త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే.॥౭॥

పదార్థః :- (ప్ర) (ఏతు) ప్రాప్నోతు (బ్రహ్మణః) ధనస్య (పతిః) పాలకః (ప్ర) (దేవీ) విదుషీ (ఏతు) (సూనృతా) సత్యభాషణాదిసుశీలతాయుక్తా (అచ్ఛ). అత్ర నిపాతస్య చేతి దీర్ఘః. (వీరమ్) సర్వదుఃఖప్రక్షేప్తారమ్ (నర్యమ్) నృషు సాధుమ్ (పంక్తిరాధసమ్) యః పంక్తీః సముదాయాన్ రాధ్నోతి తమ్ (దేవాః) విద్వాంసః (యజ్ఞమ్) సుఖసఙ్గమకమ్ (నయన్తు) ప్రాపయన్తు (నః) అస్మాన్ (మఖాయ) విద్యావృద్ధయే (త్వా) త్వామ్ (మఖస్య) సుఖరక్షణస్య (త్వా) (శీర్ష్ణే) శిరోవద్వర్త్తమానాయ (మఖాయ) ధర్మాచరణనిమిత్తాయ (త్వా) (మఖస్య) ధర్మరక్షణస్య (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) సర్వసుఖకరాయ (త్వా) (మఖస్య) సుఖవర్ద్ధకస్య (త్వా) (శీర్ష్ణే) ఉత్తమసుఖప్రదాయ. ॥౭॥

అన్వయః :- హే విద్వన్! యం వీరం నర్యం పంక్తిరాధసం యజ్ఞం దేవా నోఽస్మాన్నయన్తు బ్రహ్మణస్పతిః ప్రైతు సూనృతా దేవ్యచ్ఛ ప్రైతు తం మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా వయమాశ్రయేమ.॥౭॥

భావార్థః :- యే మనుష్యా! యాః స్త్రియశ్చ స్వయం విద్యాదిగుణాన్ ప్రాప్యాన్యాన్ ప్రాపయ్య విద్యా సుఖ ధర్మవృద్ధయేఽధికాన్ సుశిక్షితాన్ విదుషః కుర్వన్తి తే తాంశ్చ సతతమానన్దన్తి.॥౭॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! (వీరమ్) సమస్త దుఃఖములను దొలగించు (నర్యమ్) మనుష్యులం దుత్తములు (పంక్తిరాధసమ్) సముదాయములను సిద్ధమొనర్చువారు (యజ్ఞమ్) సుఖప్రాప్తిని గలిగించుమానవుని (దేవాః) విద్వాంసులు (నః) మమ్ము (నయన్తు) ఎట్లు ప్రాప్తింపజేయుదురో (బ్రహ్మణః, పతిః) ధనమును గాపాడువాడు (ప్ర, ఏతు) చక్కగా ప్రాప్తించునో (సూనృతా) సత్యమునే పలుకు మున్నగు సుశీలత్వము గలిగిన (దేవీ) విదుషీరత్నము (అచ్ఛ, ప్ర, ఏతు) చక్కగా ప్రాప్తించునో, అట్టి (త్వా) నిన్ను (మఖాయ) విద్యాభివృద్ధికొరకు (మఖస్య) సుఖరక్షణకై (శీర్ష్ణే) ఉత్తమావయవముల కొరకై (త్వా) నిన్ను (మఖాయ) ధర్మాచరణముకొరకై (త్వా) నిన్ను (మఖస్య) ధర్మరక్షణయొక్క (శీర్ష్ణే) ఉత్తమాంగములకొరకై (త్వా) నిన్ను (మఖాయ) సకల సుఖముల గలిగించుటకై (త్వా) నిన్ను (మఖస్య) సకల సుఖములను గలిగించు సంబంధములో(శీర్ష్ణే) ఉత్తమ సుఖవంతునికొరకు (త్వా) నీ యాశ్రయమును పొందుదుము గాక.॥౭॥

భావార్థము :- ఏ స్త్రీపురుషులు స్వయముగా విద్య మున్నగు సద్గుణములను పొంది విద్య, సుఖము మరియు ధర్మవృద్ధికొరకు అధిక సుశిక్షితులను విద్వాంసుల నొనర్చెదరో అట్టి స్త్రీపురుషులు నిరంతరము ఆనందముగ నుండగలుగుదురు.॥౭॥

7. May the learned bring us in contact with a person, the dispeller of miseries, the leader of men, the controller of vast numbers in war, and the bestower of happiness. May we associate with the lord of wealth. May we acquire a truthful, good mannered, and well-read wife.

We seek thy shelter for the advancement of knowledge, and as unexcellent means of happiness. We seek thy shelter for performing religious duties, and as a nice instrument for protecting religion. We seek thy shelter as a harbinger of happiness, as an advancer and giver of happiness.

౧౯౦౮.మఖస్యేత్యస్య దధ్యఙ్ ఙాథర్వణ ఋషిః, యజ్ఞో దేవతా, స్వరాడతిధృతిశ్ఛన్దః, మధ్యమః స్వరః.

మనుష్యా విదుషా సహ కథం వర్తేరన్నిత్యాహ.

మానవులు విద్వాంసుల యెడల నెట్లు ప్రవర్తించవలయును ?

౧౯౦౮ మఖస్య శిరోఽసి మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖస్య శిరోఽసి మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖస్య శిరోఽసి మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే।

మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య
త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ౹౮॥

ప. వి:- మఖస్య, శిరః, అసి, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖస్య, శిరః, అసి, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖస్య, శిరః, అసి, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే.౹౮॥

పదార్థః :- (మఖస్య) బ్రహ్మచర్యాఖ్యస్య (శిరః) మూర్ధేవ (అసి) (మఖాయ) విద్యాగ్రహణానుష్ఠానాయ (త్వా) (మఖస్య) జ్ఞానస్య (త్వా) (శీర్ష్ణే) ఉత్తమవ్యవహారాయ (మఖస్య) మననాఖ్యస్య (శిరః) ఉత్తమాఙ్గవత్ (అసి) (మఖస్య) గార్హస్థ్యవ్యవహారాయ (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) (మఖస్య) గృహస్య(శిరః) శిరోవత్ (అసి)(మఖాయ) గృహస్థకార్యసఙ్గతికరణాయ (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) (త్వా) (మఖస్య) సద్వ్యవహారసిద్ధేః (త్వా) (శీర్ష్ణే) శిరోవద్వర్తమానాయ (మఖాయ) యోగాభ్యాసాయ (త్వా) (మఖస్య) సాఙ్గోపాఙ్గస్య యోగస్య (త్వా) (శీర్ష్ణే) శిరోవత్సర్వోపరి వర్తమానాయ (మఖాయ) ఐశ్వర్యప్రదాయ (త్వా) త్వామ్ (మఖస్య) ఐశ్వర్యప్రదస్య (త్వా) (శీర్ష్ణే) సర్వోత్కర్షాయ ౹౮॥

అన్వయః:- హే విద్వన్! యతస్త్వం మఖస్య శిరోఽసి తస్మాన్మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా. యతస్త్వం మఖస్య శిరోఽసి తస్మాన్మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా. యతస్త్వం మఖస్య శిరోఽసి తస్మాన్మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా. తస్మాన్మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా వయం సేవేమహి.౹౮॥

భావార్థః:- యే సత్క్రియామయా ఉత్తమాః సన్తి తేఽన్యానపి సత్కారిణో నిర్మాయ మస్తకవదుత్తమాఙ్గా భవేయుః. ౹౮॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! ఏ కారణమున నీవు (మఖస్య) బ్రహ్మచర్యాశ్రమరూప యజ్ఞము యొక్క (శిరః) శిరమువంటివాడవై (అసి) ఉన్నావో, ఆ కారణమున (మఖాయ) విద్యల గ్రహించు అనుష్ఠానమునకై (త్వా) నిన్ను (మఖస్య) జ్ఞానసంబంధ (శీర్ష్ణే) ఉత్తమ వ్యవహారముకొరకు (త్వా) నిన్ను, ఏ కారణమున నీవు (మఖస్య) ఆలోచనారూప యజ్ఞమునకు (శిరః) ఉత్తమాంగమువంటివాడవై (అసి) ఉన్నావో ఆ

కారణమునే (మఖాయ) గృహస్థుల వ్యవహారములకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణో) ఉత్తమావయవములకొరకు (త్వా) నిన్ను, ఏ కారణమున నీవు (మఖస్య) గృహాశ్రమముయొక్క (శిరః) ఉత్తమావయవముల వలె (అసి) ఉన్నావో ఆ కారణముననే (మఖాయ) గృహస్థుల కార్యములను సంగతపరచుటకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమ శిరమువంటి అవయవములకొరకు (త్వా) నిన్ను సేవించెదముగాక! కావున (మఖాయ) ఉత్తమ వ్యవహార సాధనకై (త్వా) నిన్ను (మఖస్య) సద్వ్యవహార సాధన సంబంధ (శీర్ష్ణే) ఉత్తమ అవయవములవలె వర్తమానమై యుండుటకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యోగాభ్యాసముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) సాంగోపాంగయోగముయొక్క (శీర్ష్ణే) సర్వోపరి వర్తమానమైయున్న విషయముకొరకు (త్వా) నిన్ను (మఖాయ) ఐశ్వర్యముల నిచ్చువారికొరకు (త్వా) నిన్ను (మఖస్య) ఐశ్వర్యము నిచ్చువారి (శీర్ష్ణే) సర్వోత్తమ కార్యముకొరకు (త్వా) నిన్ను మేము సేవనమొనర్చుదుముగాక! ।౮॥

భావార్థము :-సత్కారము లొనర్చుటయందు ఉత్తములగువారు ఇతరులను సైతము సత్కారవంతులుగ నొనర్చి మస్తకమువంటి ఉత్తమావయవములు గలిగినవార గుదురుగాక!।౮॥

8. O learned person, as thou art the ornament of Brahmcharya Ashram, so we serve thee for acquiring knowledge, and for its right use. As thou art the master of deep thinking, so we serve thee for knowing the duties of domestic life, and nice execution of sacrifice. As thou art the grace of domestic life, so we serve thee for directing the domestic people in their actions, and excellent execution of sacrifice. We serve thee for success in noble enterprises, and leading righteous dealings1.

We serve thee for learning yoga, and mastering all the intricacies of the science of yoga. We serve thee as giver of glory, and for performing all deeds of supremacy.

౧౯౦౬. అశ్వస్యేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, విద్వాన్ దేవతా, పూర్వస్యోత్తరస్య చ అతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.

కే మనుష్యాః సుఖినో భవన్తీత్యాహ. ఏ మానవులు సుఖవంతు లగుచున్నారు?

౧౯౦౬ అశ్వస్య త్వా వృష్ణః శక్నా ధూపయామి దేవయజనే పృథివ్యాః।
మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే।అశ్వస్య త్వా వృష్ణః శక్నా
ధూపయామి దేవయజనే పృథివ్యాః। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే।
అశ్వస్య త్వా వృష్ణః శక్నా ధూపయామి దేవయజనే పృథివ్యాః।

మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే।
మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే। మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే॥౯॥

ప.వి:- అశ్వస్య, త్వా, వృష్ణః, శక్నా, ధూపయామి, దేవయజన ఇతి దేవ + యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, అశ్వస్య, త్వా, వృష్ణః, శక్నా, ధూపయామి, దేవయజన ఇతి దేవ + యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, అశ్వస్య, త్వా, వృష్ణః, శక్నా, ధూపయామి, దేవయజన ఇతి దేవ + యజనే, పృథివ్యాః, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా శీర్ష్ణే.॥౯॥

పదార్థః :- (అశ్వస్య) వహ్న్యదేః (త్వా) త్వామ్ (వృష్ణః) బలవతః (శక్నా) శకృతా దుర్గన్ధాదినివారణ సామర్థ్యేన ధూమాదినా (ధూపయామి) సన్తాపయామి (దేవయజనే) విద్వద్యజనాధికరణే (పృథివ్యాః) అన్తరిక్షస్య (మఖాయ) వాయుశుద్ధికరణాయ (త్వా) (మఖస్య) శోధకస్య (త్వా) (శీర్ష్ణే) (అశ్వస్య) తురఙ్గస్య (త్వా) (వృష్ణః) వేగవతః (శక్నా) శకృతా (ధూపయామి) (దేవయజనే) దేవా యజన్తి యస్మిం స్తస్మిన్ (పృథివ్యాః) భూమేః (మఖాయ) పృథివ్యాదివిజ్ఞానాయ (త్వా) (మఖస్య) తత్వబోధస్య (త్వా) (శీర్ష్ణే) (అశ్వస్య) ఆశుగామినః (త్వా) (వృష్ణః) బలవతః (శక్నా) శకృతా (ధూపయామి) (దేవయజనే) విదుషాం పూజనే (పృథివ్యాః) భూమేః (మఖాయ) ఉపయోగాయ (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) శిరసే (మఖాయ) (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే).॥౯॥

అన్వయః :- హే మనుష్య! యథాఽహం పృథివ్యా దేవయజనే వృష్ణోఽశ్వస్య శక్నా త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా ధూపయామి. పృథివ్యా దేవయజనే వృష్ణోఽశ్వస్య శక్నా త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా ధూపయామి. పృథివ్యా దేవయజనే వృష్ణోఽశ్వస్య శక్నా త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా ధూపయామి.॥౯॥

భావార్థః:- అత్ర పునర్వచనమతిశయిత్వద్యోతనార్థమ్. యే మనుష్యా రోగాదిక్లేశ నివృత్తయే వహ్న్యాదీన్పదార్థాన్ సంప్రయుఞ్జతే తే సుఖినో జాయన్తే ॥౯॥

పదార్థము :- ఓ మానవ! నేను (పృథివ్యాః) అంతరిక్షముయొక్క (దేవయజనే) విద్వాంసుల యజ్ఞ స్థానమున (వృష్ణః) శక్తివంతమగు (అశ్వస్య) అగ్న్యాదుల (శక్నా) దుర్గంధమును పారద్రోలుటయందు సమర్థవంతమగు ధూమాదులచే (త్వా) నిన్ను (మఖాయ) వాయువును శుద్ధిపరచుటకొరకు (త్వా) నిన్ను (మఖస్య) శోధకుని (శీర్ష్ణే) శిరోరోగ నివారణకై (త్వా) నిన్ను (ధూపయామి) చక్కగా తపన మొనర్చుచున్నాను (పృథివ్యాః) పృథివియందు విద్వాంసులయొక్క (దేవయజనే) యజ్ఞస్థలమందు (వృష్ణః) వేగవంతమగు (అశ్వస్య) అశ్వముయొక్క (శక్నా) లద్దె [పేడ] చే (త్వా) నిన్ను (మఖాయ) పృథివ్యాదుల జ్ఞానముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) తత్త్వబోధ సంబంధ (శీర్ష్ణే) ఉత్తమావయవములకొరకు (త్వా) నిన్ను (మఖాయ) యజ్ఞసిద్ధికొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమావయవముల సిద్ధికొరకు (త్వా) నిన్ను (ధూపయామి) చక్కగా తపింపజేయుదును (పృథివ్యాః) భూమధ్యమందు (దేవయజనే) విద్వాంసుల పూజాస్థలమందు (వృష్ణః) శక్తివంతమగు (అశ్వస్య) శీఘ్రగామి అగ్నియొక్క(శక్నా) తేజము మున్నగువానిచే (త్వా) నిన్ను (మఖాయ) ఉపయోగముకొరకు(త్వా) నిన్ను (మఖస్య) ఉపయుక్త కార్యముకొరకు (శీర్ష్ణే) ఉత్తమ అవయవములకొరకు (త్వా) నిన్ను (మఖాయ) యజ్ఞముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమావయవములకొరకు (త్వా) నిన్ను (మఖాయ) యజ్ఞముకొరకు (త్వా) నిన్ను మరియు (మఖాయ) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమ అవయవములకొరకు (త్వా) నిన్ను (ధూపయామి) చక్కగా తపన మొనర్చుచున్నాను.॥౯॥

భావార్థము :- ఈ మంత్రమునందు పునరుక్తియొక్క ఆధిక్యతను బోధించుటకై యున్నది. ఏ మనుష్యులు రోగములు మున్నగు క్లేశముల నివారణకొరకు అగ్ని మున్నగువాని సంప్రయోగమొనర్చెదరో [యజ్ఞము నొనర్చెదరో] వారు సుఖవంతులగుదురు.॥౯॥

9. O sacrificer, on this Earth in a place where the learned perform yajna, with the powerful fire's strength of warding off bad smell, I fumigate thee for purifying the air, and for alleviating the brain disease of apurifier. On the Earth, in a place where the learned perform the yajna, with the strength of a powerful man, I fumigate thee for acquiring knowledge of the Earth, and knowing the principal part of the essential nature of learning On this earth, in a place where the learned are worshipped, with the lustre of powerful, fast fire I urge thee for its application, and for doing noble deeds. I prepare thee for the completion of the yajna, for the completion of the best part of the yajna. I goad thee for fame, and the most important part of the yajna, I stimulate thee for performing the yajna, and the most important part of the yajna!.

౧౯౦౭.ఋజవ ఇత్యస్య దధ్యఙ్ ఙాథర్వణ ఋషిః, విద్వాంసో దేవతాః,స్వరాట్ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

కే మహారాజ్యం ప్రాప్నువన్తీత్యాహ. ఎవరు గొప్ప రాజ్యమును బడయుచున్నారు?

౧౯౦౭ ఋజవే త్వా సాధవే త్వా సుక్షిత్యై త్వా । మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ।
మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే । మఖాయ త్వా మఖస్య త్వా శీర్ష్ణే ॥౧౦॥

ప.వి:-ఋజవే, త్వా, సాధవే, త్వా, సుక్షిత్యా౨ ఇతి సుక్షిత్యై, త్వా, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే, మఖాయ, త్వా, మఖస్య, త్వా, శీర్ష్ణే.॥౧౦॥

పదార్థః:-(ఋజవే) సరలాయ (త్వా) (త్వామ్) (సాధవే) పరోపకారసాధకాయ (త్వా) (సుక్షిత్యై) ఉత్తమాయై భూమ్యై (త్వా) (మఖాయ) విదుషాం సత్కారాయ (త్వా) (మఖస్య) యజ్ఞస్య (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) (త్వా) (మఖస్య) (త్వా) (శీర్ష్ణే) (మఖాయ) (త్వా) (మఖస్య) (త్వా) శీర్ష్ణే ॥౧౦॥

అన్వయః:-హే విద్వన్! ఋజవే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా సాధవే త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా సుక్షిత్యై త్వా మఖాయ త్వా మఖస్య శీర్ష్ణే త్వా వయం స్థాపయామః ॥౧౦॥

భావార్థః:- యే వినయసాధుత్వాభ్యాం యుక్తాః ప్రయత్నేన సర్వోపకారాఖ్యం యజ్ఞం సాధ్నువన్తి తే మహద్రాజ్యమాప్నువన్తి ॥౧౦॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! (ఋజవే) సరళ స్వభావముగలవారు (త్వా) నిన్ను (మఖాయ) విద్వాంసుల సత్కారముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) ఉత్తమావయవములకొరకు (త్వా) నిన్ను (సాధవే) పరోపకార సిద్ధియొనర్చువారికొరకు (త్వా) నిన్ను (మఖాయ) యజ్ఞముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క (శీర్ష్ణే) శిరముకొరకు (త్వా) నిన్ను (సుక్షిత్యై) ఉత్తమభూమికొరకు (త్వా) నిన్ను (మఖాయ) యజ్ఞముకొరకు (త్వా) నిన్ను (మఖస్య) యజ్ఞముయొక్క(శీర్ష్ణే) ఉత్తమావయవముల కొరకు (త్వా) నిన్ను మేము స్థాపిత మొనర్తుము.॥౧౦॥

భావార్థము :-ఎవరు వినయము మరియు ఋజుమార్గమునందు ప్రయత్నమొనర్చుచు సర్వోపకార రూప యజ్ఞమును సిద్ధించుకొనెదరో, అట్టివారు విశాలరాజ్యమును పొందగలుగుదురు.॥౧౦॥

10. O learned person we establish thee for sincerity, for honouring the learned, and for performing the yajna. We establish thee for philanthropy, for performing the yajna, and for finishing it to the end. We establish thee for land, for the yajna, and the best part of the yajna!.

౧౯౦౮. యమాయేత్యస్య దధ్యఙ్ ఙాథర్వణ ఋషిః, సవితా దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ సజ్జనాః కీదృశా భవన్తీత్యాహ. సజ్జను లెటులుండవలెను?

౧౯౦౮ యమాయ త్వా మఖాయ త్వా సూర్యస్య త్వా తపసే। దేవస్త్వా సవితా
మధ్వానక్తు పృథివ్యాః సꣳస్పృశస్పాహి। అర్చిరసి శోచిరసి తపోఽసి ॥౧౧॥

ప.వి:- యమాయ, త్వా, మఖాయ, త్వా, సూర్యస్య, త్వా, తపసే, దేవః, త్వా, సవితా, మధ్వా, అనక్తు, పృథివ్యాః, సꣳస్పృశ ఇతి సమ్ + స్పృశః, పాహి, అర్చిః, అసి, శోచిః, అసి, తపః, అసి.॥౧౧॥

పదార్థః:- (యమాయ) (త్వా) త్వామ్ (మఖాయ) న్యాయయానుష్ఠానాయ (త్వా) (సూర్యస్య) ప్రేరకస్యేశ్వరస్య (త్వా) (తపసే) ధర్మానుష్ఠానాయ (దేవః) దాతా (త్వా) (సవితా) ఐశ్వర్యకర్తా (మధ్వా) మధురేణ (అనక్తు) సంయునక్తు (పృథివ్యాః) భూమేః (సంస్పృశః) సమ్యక్ స్పర్శాత్ (పాహి) (అర్చిః) ప్రదీప్తిః (అసి) (శోచిః) శోచిరివ పవిత్రః (అసి) (తపః) ధర్మే శ్రమకర్తా (అసి).॥౧౧॥

అన్వయః:-హే విద్వన్! సవితా దేవో మఖాయ యమాయ త్వా సూర్యస్య తపసే గృహ్ణాతు పృథివ్యాస్త్వా మధ్వాఽనక్తు స త్వం సంస్పృశః పాహి యతస్త్వమర్చిరసి శోచిరసి తపోఽసి తస్మాత్త్వా సత్కుర్యామ.॥౧౧॥

భావార్థః :- యే న్యాయవ్యవహారేణ ప్రదీప్తయశసో భవన్తి తే దుఃఖస్పర్శాత్ పృథగ్ భూత్వా తేజస్వినో భవన్తి దుష్టాన్పరితాప్య శ్రేష్ఠాన్ సుఖయన్తి చ.॥౧౧॥

పదార్థము :-ఓ విద్వాంసుడా! (సవితా) ఐశ్వర్యకర్తయు (దేవః) దానశీలుడు (మఖాయ) న్యాయానుష్ఠానముకొరకు (యమాయ) నియమముకొరకు (త్వా) నిన్ను (సూర్యస్య) ప్రేరకుడు, ఈశ్వర సంబంధమగు (తపసే) ధర్మానుష్ఠానమునకై (త్వా) నిన్ను గ్రహించుగాక! (పృథివ్యాః) భూసంబంధమగు (త్వా) నిన్ను (మధ్వా) మధురత్వముచే (అనక్తు) సంయుక్తమొనర్చు గాక! ఐననీవు (సంస్పృశః) చక్కని స్పర్శచే (పాహి) రక్షణయొనర్చుము. ఏ కారణముచే నీవు (అర్చిః) తేజస్వివై (అసి) ఉన్నావో ఆ కారణమున నీవు (శోచిః) అగ్నిజ్వాలవంటి పవిత్రుడవై (అసి) ఉన్నావు. మరియు (తపః) ధర్మమునందు శ్రమించునట్టివాడవై (అసి) ఉన్నావు. కావుననే (త్వా) నీ సత్కారము చేయుదుముగాక. ॥౧౧॥

భావార్థము :- ఎవరు యథార్థ వ్యవహారములచే ప్రకాశవంతమగు కీర్తిగలవారో వారు దుఃఖ స్పర్శనుండి దూరమైయుండి తేజోవంతులగుదురు. మరియు వారు దుష్టులకు దుఃఖము గలిగించుచు శ్రేష్ఠులను సుఖవంతులుగ నొనర్తురు. ॥౧౧॥

11. O learned person, a glorious, charitable man, receives thee for the administration of justice, for the observance of religious obligations, and for the performance of religious practices as ordained by God. May he unite thee with the sweetness of worldly objects, but protect thyself from their evil attachment!.

As thou art noble, pure like the flame of fire, and embedded in religious austerity, hence we pay thee homage.

౧౯౦౯. అనాధృష్టేత్యస్య దధ్యఙ్ ఙాథర్వణ ఋషిః, పృథివీ దేవతా, స్వరాడుత్కృతిశ్ఛన్దః, షడ్జః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మానవు లేమి చేయువలయును?

౧౯౦౯ అనాధృష్టా పురస్తాదగ్నేరాధిపత్య ఆయుర్మే దాః। పుత్రవతీ దక్షిణతऽ

ఇన్ద్రస్యాऽధిపత్యే ప్రజాం మే దాః। సుషదా పశ్చాద్దేవస్య సవితురాధిపత్యే

చక్షుర్మే దాః। ఆశ్రుతిరుత్తరతో ధాతురాధిపత్యే రాయస్పోషం మే దాః।

విధృతిరుపరిష్టాద్బృహస్పతేరాధిపత్య ఓజో మే దాః।

విశ్వాభ్యో మా నాష్ట్రాభ్యస్పాహి మనోరశ్వాసి ॥౧౨॥

ప.వి:- అనాధృష్టా, పురస్తాత్, అగ్నేః, ఆధిపత్య ఇత్యాధి + పత్యే, ఆయుః మే దాః, పుత్రవతీతి పుత్ర + వతీ, దక్షిణతః, ఇన్ద్రస్య, ఆధిపత్య ఇత్యాధి + పత్యే, ప్రజామితి ప్ర + జామ్, మే, దాః, సుషదా, సుసదేతి సు + సదా, పశ్చాత్, దేవస్య, సవితుః, ఆధిపత్య ఇత్యాధి + పత్యే, చక్షుః, మే, దాః, ఆశ్రుతిరిత్యాశ్రుతిః, ఉత్తరతః, ధాతుః, ఆధిపత్య ఇత్యాధి + పత్యే, రాయః, పోషమ్, మే, దాః, విధృతిరితి వి + ధృతిః, ఉపరిష్టాత్, బృహస్పతేః, ఆధిపత్య ఇత్యాధి

+ పత్యే ఓజః, మే, దాః, విశ్వాభ్యః, మా, నాష్ట్రాభ్యః, పాహి, మనోః, అశ్వా, అసి ॥౧౨॥

పదార్థః:- (అనాధృష్టా) పరైర్ధర్షణరహితా (పురస్తాత్) పూర్వదేశాత్ (అగ్నేః) పావకస్య (ఆధిపత్యే) అధిపతేర్భావే (ఆయుః) జీవనప్రదమన్నమ్. ఆయురిత్యన్న నా.. నిఘం. ౨.౭. (మే) మహ్యమ్ (దాః) దద్యాః (పుత్రవతీ) ప్రశస్తాః పుత్రా విద్యన్తే యస్యాః సా (దక్షిణతః) దక్షిణాద్దేశాత్ (ఇన్ద్రస్య) విద్యుత ఐశ్వరస్య వా (ఆధిపత్యే) అధిష్ఠాతృత్వే (ప్రజామ్) (మే) మహ్యమ్ (దాః) దద్యాః (సుషదా) సుష్ఠు సీదన్తి యస్యాం సా (పశ్చాత్) పశ్చిమతః (దేవస్య) దేదీప్యమానస్య (సవితుః) సవితృమణ్డలస్య (ఆధిపత్యే) (చక్షుః) (మే) (మహ్యమ్) (దాః) (ఆశ్రుతిః) సమన్తాచ్ఛ్రవణం యస్యాః సా (ఉత్తరతః) (ధాతుః) ధర్త్తుర్వాయోః (ఆధిపత్యే) (రాయః) ధనస్య (పోషమ్) పుష్టిమ్ (మే) (దాః) (విధృతిః) వివిధా ధారణా యస్యాః సా (ఉపరిష్టాత్) ఊర్ధ్వాత్ (బృహస్పతేః) బృహతాం పాలకస్య సూత్రాత్మనః (ఆధిపత్యే) (ఓజః) బలమ్ (మే) (దాః) (విశ్వాభ్యః) సర్వాభ్యః (మా) మామ్ (నాష్ట్రాభ్యః) నష్టభ్రష్ట స్వభావాభ్యో వ్యభిచారిణీభ్యః (పాహి) (మనోః) అన్తఃకరణస్య (అశ్వా) వ్యాపికా (అసి) భవసి.॥౧౨॥

అన్వయః:- హే స్త్రి! త్వమనాధృష్టా సతీ పురస్తాదగ్నేరాధిపత్యే మ ఆయుర్దాః పుత్రవతీ సతీ దక్షిణత ఇన్ద్రస్యాధిపత్యే మే ప్రజాం దాః సుషదా సతీ పశ్చాత్సవితుర్దేవస్యాధిపత్యే మే చక్షుర్దా ఆశ్రుతిః సత్యుత్తరతో ధాతురాధిపత్యే మే రాయస్పోషం దాః. విధృతిః సత్యుపరిష్టాద్ బృహస్పతేరాధిపత్యే మ ఓజోదాః. యతో మనోరశ్వాఽసి తస్మాద్విశ్వాభ్యో నాష్ట్రాభ్యో మా పాహి.॥౧౨॥

భావార్థః:-హే మనుష్యా! యథాఽగ్నిర్జీవనం యథా విద్యుత్ ప్రజాం యథా సవితా దర్శనం ధాతా శ్రియం మహోశయో బలఞ్చ దదాతి తథైవ సులక్షణా పత్నీ సర్వాణి సుఖాని ప్రయచ్ఛతి తాం యథావద్రక్షత.॥౧౨॥

పదార్థము :- ఓ మహిళారత్నమా! నీవు (అనాధృష్టా) ఇతరులచే భయపెట్టబడనిదానవు (పురస్తాత్) పూర్వ [తూర్పు] దిశనుండి (అగ్నేః) అగ్నియొక్క (ఆధిపత్యే) అధికారమున (మే) నాకొరకు (ఆయుః) జీవన హేతువగు అన్నమును (దాః) ఇమ్ము (పుత్రవతీ) ప్రశంసనీయులగు పుత్రులు గలదానివై (దక్షిణతః) దక్షిణదిశనుండి (ఇన్ద్రస్య) విద్యుత్తు,లేక సూర్యునియొక్క (ఆధిపత్యే) ఆధిపత్యమున (మే) నాకొరకు (ప్రజామ్) ఉత్తమ సంతానమును (దాః) ఇమ్ము (సుషదా) ఉత్తమ స్థితిగల సంబంధము గలిగినదానవై (పశ్చాత్) పశ్చిమ [పడమర] దిశనుండి (దేవస్య) ప్రకాశమానమగు (సవితుః) సూర్యమండలముయొక్క (ఆధిపత్యే) స్వామిత్వమున (మే) నాకొరకు (చక్షుః) నేత్రములను (దాః) ఈయుము. (ఆశ్రుతిః) చక్కగా,

ఉత్తమముగా వినుదానవై నీవు (ఉత్తరతః) ఉత్తరమునుండి (ధాతుః) ధారణకర్తయగు వాయువుయొక్క (ఆధిపత్యే) యాజమాన్యమున (మే) నాకొరకు (రాయః) ధనముల (పోషమ్) పుష్టిని (దాః) ఇమ్ము (విధృతిః) అనేక విధములగు ధారణలు గలిగినదానవై (ఉపరిష్టాత్) పైనుండి (బృహస్పతే) గొప్ప గొప్ప పదార్థముల రక్షకుడగు సూత్రాత్మవాయువుయొక్క (ఆధిపత్యే) స్వామిత్వమునందు (మే) నాకొరకు (ఓజః) బలమును (దాః) ఇమ్ము. ఏవిధముగ (మనోః) మననశీలమగు అంతఃకరణముయొక్క (అశ్వా) వ్యాప్తిగలదానవై (అసి) ఉన్నావో అట్లే (విశ్వాభ్యః) సమస్త (నాష్ట్రాభ్యః) నష్టభ్రష్టస్వభావులగు వ్యభిచారిణులచే (మా) నన్ను (పాహి) రక్షణయొనర్పుము.॥౧౨॥

భావార్థము :- ఓ మానవులారా! అగ్ని జీవనమును, విద్యుత్తు ప్రజను, సూర్యుడు దృష్టిని, ధారణకర్తయగు పరమేశ్వరుడు లక్ష్మిని మరియు శోభను, మహాశయులు బలమును ఇచ్చుచున్నట్లు సులక్షణవతియగు భార్య సకల సుఖముల నిచ్చును. కావున ఆమెను చక్కగా రక్షణయొనర్పుడు.॥౧౨॥

12. O woman, unconquerable in the East, in Agni's overlordship, give me life. Rich in sons, in the South, in Sun's overlordship give me offspring.

Fair-seated in the West, in God Creator's overlordship, give me spiritual sight. Excellent in hearing, in the North, in air's overlordship, Give me increase of wealth.

Strong in convictions in the upper direction, in the overlordship of a learned master of the Vedas, give me energy.

Being filled with a reflective mind, protect me from women given to adultery!.

౧౯౧౦.స్వాహేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, విద్వాన్ దేవతా, నిచృద్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౧౦ స్వాహా మరుద్భిః పరి శ్రీయస్వ దివః సꣳస్పృశస్పాహి।

మధు మధు మధు ॥౧౩॥

ప.వి:- స్వాహా, మరుద్భిరితి మరుత్ + భిః, పరి, శ్రీయస్వ, దివః, సꣳస్పృశ ఇతి సమ్ + స్పృశః, పాహి, మధు, మధు, మధు.॥౧౩॥

పదార్థః:- (స్వాహా) సత్యాం క్రియామ్ (మరుద్భిః) మనుష్యైః సహ (పరి) సర్వతః (శ్రీయస్వ) సేవస్వ. అత్ర వికరణవ్యత్యయేన శ్యన్ (దివః) ప్రకాశాద్విద్యుతః (సంస్పృశః) యః సంస్పృశతి తస్మాత్ (పాహి) (మధు) కర్మ (మధు) ఉపాసనమ్ (మధు) విజ్ఞానమ్.॥౧౩॥

అన్వయః:-హే విద్వ౦స్త్వం మరుద్భిః స్వాహా మధు మధు మధు శ్రీయస్వ సంస్పృశో దేవో౽స్మాన్ పరి పాహి.౹౹౧౩౹౹

భావార్థః:- యే పూర్ణైర్విద్వద్భిః సహ కర్మోపాసనాజ్ఞానవిద్యాం సత్క్రియాం చ గృహీత్వా సేవన్తే తే సర్వతో రక్షితాః సన్తో మహదైశ్వర్యం ప్రాప్నువన్తి.౹౹౧౩౹౹

పదార్థము :- ఓ విద్వాంసుడా! నీవు (మరుద్భిః) మానవులతో గలిసి (స్వాహా) సత్క్రియ (మధు) కర్మ (మధు) ఉపాసన (మధు) విజ్ఞానమును (శ్రీయస్వ) సేవించుము. మరియు (సంస్పృశః) చక్కగా స్పర్శించునట్టి (దివః) ప్రకాశవంతమగు విద్యుత్తుతో మమ్ము (పరి,పాహి) అన్నివైపులనుండి రక్షించుము. ౹౹౧౩౹౹

భావార్థము :-పూర్ణవిద్వాంసులతో పాటు కర్మ, ఉపాసన, జ్ఞానములతో గూడియున్న విద్యలు మరియు ఉత్తమ క్రియలను చేపట్టి సేవించువారు అన్నివైపులనుండి రక్షణను పొందుచు గొప్ప ఐశ్వర్యములను ప్రాప్తించుకొందురు.౹౹౧౩౹౹

13. O learned person, in the company of other men, act thou nobly, protect us from the lightning-fall!.

Practice action, contemplation and knowledge.

౧౯౧౧.గర్భ ఇత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, భురిగనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథేశ్వరోపాసనావిషయమాహ. ఈశ్వరోపాసనా విషయము.

౧౯౧౧ గర్భో దేవానాం పితా మతీనాం పతిః ప్రజానామ్ ।

సం దేవో దేవేన సవిత్రా గత సꣳ సూర్యేణ రోచతే ౹౹౧౪౹౹

ప.విః-గర్భః, దేవానామ్, పితా, మతీనామ్, పతిః, ప్రజానామితి ప్ర + జానామ్, సమ్, దేవః, దేవేన, సవిత్రా, గత, సమ్, సూర్యేణ రోచతే.౹౹౧౪౹౹

పదార్థః :-(గర్భః) గర్భ ఇవాన్తఃస్థితః (దేవానామ్) విదుషాం పృథివ్యాదీనాం వా (పితా) జనక ఇవ (మతీనామ్) మననశీలానాం మేధావినాం మనుష్యాణామ్ (పతిః) పాలకః (ప్రజానామ్) ఉత్పన్నానాం పదార్థానామ్ (సమ్) ఏకీభావే (దేవః) స్వప్రకాశస్వరూపః (దేవేన) విదుషా (సవిత్రా) ప్రసవహేతునా (గత) ప్రాప్నుత. అత్ర లోటి శపో లుక్. (సమ్) (సూర్యేణ) ప్రకాశకేన సహ (రోచతే) ప్రకాశతే.౹౹౧౪౹౹

అన్వయః:- హే మనుష్యా! యో దేవానాం గర్భో మతీనాం పితా ప్రజానాం పతిర్దేవః పరమాత్మా సవిత్రా దేవేన సూర్యేణ సహ సంరోచతే తం యూయం సఙ్గత.॥౧౪॥

భావార్థః:- హే మనుష్యా! యః సర్వేషాం జనకః పితృవత్పాలకః సూర్యాదీనామపి ప్రకాశకః సర్వత్రాఽభివ్యాప్తో జగదీశ్వరోఽస్తి తమేవ పూర్ణం పరమాత్మానం సదైవోపాసతామ్.॥౧౪॥

పదార్థము :- ఓ మానవులారా! (దేవానామ్) విద్వాంసుల లేక పృథివి మున్నగు ముప్పదిమూడు దేవతలయొక్క (గర్భః) మధ్యస్థిత వ్యాప్తుడు (మతీనామ్) మననశీలురు, బుద్ధిమంతులునగు మనుష్యులకు (పితా) తండ్రివంటివాడు (ప్రజానామ్) ఉత్పన్నపదార్థములకు (పతిః) రక్షకుడు, స్వామి (దేవః) స్వయంప్రకాశ స్వరూపుడగు ఏ పరమాత్మ (సవిత్రా) ఉత్పత్తికి హేతువు (దేవేన, సూర్యేణ) చక్కగా ప్రకాశితుడగునో యాతనిని మీరు (సమ్, గత) చక్కగా పొందుడు.॥౧౪॥

భావార్థము :- సర్వము నుత్పన్నమొనర్చువాడు, తండ్రివంటివాడు, రక్షకుడు, స్వయంప్రకాశకుడు, సూర్యాది పదార్థములను ప్రకాశింపజేయువాడు, సర్వత్రా అభివ్యాప్తమైయున్న ఏ జగదీశ్వరుడు గలడో, అట్టి పరిపూర్ణుడగు పరమాత్మనే మానవు లెల్లరును ఉపాసించవలయును.॥౧౪॥

14. God pervades all the objects on Nature. He is Father of the wise, and Guardian of all living creatures.

He is Self Effulgent, and being Creator, shines like the shining man of knowledge. LEt all attaine Him.

౩౮.౧౫.సమగ్నిత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, అగ్నిర్దేవతా, నిచృద్ బ్రాహ్మ్యనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౩౮.౧౫ సమగ్నిరగ్నినా గత సం దైవేన సవిత్రా సꣳ సూర్యేణారోచిష్ట। స్వాహా
సమగ్నిస్తపసా గత సం దైవ్యేన సవిత్రా సꣳ సూర్యేణారూరుచత ॥౧౫॥

ప.వి:- సమ్, అగ్నిః, అగ్నినా, గత, సమ్, దైవేన, సవిత్రా, సమ్, సూర్యేణ, అరోచిష్ట, స్వాహా, సమ్, అగ్నిః, తపసా, గత, సమ్, దైవ్యేన, సవిత్రా, సమ్, సూర్యేణ, అరూరుచత.॥౧౫॥

పదార్థః :-(సమ్) సమ్యక్ (అగ్నిః) ప్రకాశకః (అగ్నినా) స్వయంప్రకాశేన జగదీశ్వరేణ (గత) విజానీత (సమ్) (దైవేన) దేవేన నిర్మితేన (సవిత్రా) ప్రేరకేణ (సమ్) (సూర్యేణ) (అరోచిష్ట) ప్రకాశతే (స్వాహా) సత్యయా క్రియయా (సమ్) (అగ్నిః) (తపసా)

ధర్మానుష్ఠానేన (గత) (సమ్) (దైవ్యేన) దేవేషు పృథివ్యాదిషు భవేన (సవిత్రా) ఐశ్వర్యకారకేణ (సమ్) (సూర్యేణ) ప్రేరకేణ (అరూరుచత) సమ్యక్ ప్రకాశతే.॥౧౫॥

అన్వయః:-హే మనుష్యా! యోఽగ్నినాఽగ్నిర్ దైవేన సవిత్రా సూర్యేణ సహ సమరోచిష్ట తం పరమాత్మానం యూయం స్వాహా సజ్గత యోఽగ్నిర్ దైవ్యేన సవిత్రా సూర్యేణ తపసా సమరూరుచత తం యూయం సజ్గత.॥౧౫॥

భావార్థః:- యే మనుష్యా అగ్నేరగ్నిం సవితుః సవితారం సూర్యస్య సూర్యం పరమాత్మానం విజానీయుస్తేభ్యోఽభ్యుదయనిఃశ్రేయసే సుఖే సమ్యక్ ప్రాప్నుతః.॥౧౫॥

పదార్థము :- ఓ మానవులారా! (అగ్నినా) స్వయంప్రకాశకుడగు జగదీశ్వరునిచే (అగ్నిః) ప్రకాశక అగ్ని (దైవేన) ఈశ్వరుడు రచించిన (సవిత్రా) ప్రేరకుడగు (సూర్యేణ) సూర్యునితో గూడ (సమ్, అరోచిష్ట) ఎవడు చక్కగా ప్రకాశించుచున్నాడో, అట్టి పరమాత్మను మీరు (స్వాహా) సత్యక్రియద్వారా (సమ్, గత) చక్కగా తెలిసికొనుడు. మరియు నెవడు (అగ్నిః) ప్రకాశకుడైన ఈశ్వరుడు (దైవ్యేన) పృథివ్యాదులందు గలిగినట్టి (సవిత్రా) ఐశ్వర్యముల కారకుడు (సూర్యేణ) ప్రేరకుడు (తపసా) ధర్మానుష్ఠానముచే (సమ్, అరూరుచత) చక్కగా ప్రకాశితుడగుచున్నాడో ఆతనిని మీరు (సమ్, గత) చక్కగా పొందుడు.॥౧౫॥

భావార్థము :- ఏ మనుష్యులు అగ్నికి అగ్ని, ఉత్పాదకులకు ఉత్పాదకుడు, సూర్యులకు సూర్యుడునగు పరమేశ్వరుని విశేషముగ తెలిసికొందురో వారికొరకు ఇహపరలోక సౌఖ్యములు చక్కగా ప్రాప్తించగలవు.॥౧౫॥

15. Fire duly receives light from the Self-Effulgent God, and from the impelling sun created by God.

Know Him truly through righteous conduct.

Through religious practices, attain to God, the Self-Illuminator, the Stimulator, and the Glorifier of all material objects.

౧౯౧౩. ధర్తేత్యస్య దధ్యఙ్ఙాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, భురిగ్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౯౧౩ ధర్తా దివో వి భాతి తపసస్పృథివ్యాం ధర్తా దేవో

దేవానామమర్త్యస్తపోజాః। వాచమస్మే ని యచ్ఛ దేవాయువమ్ ॥౧౬॥

ప.వి:-ధర్తా, దివః, వి, భాతి, తపసః, పృథివ్యామ్, ధర్తా, దేవః, దేవానామ్, అమర్త్యః,

తపోజా ఇతి తపః + జాః, వాచమ్, అస్మే ఇత్యస్మే, ని, యచ్ఛ, దేవాయువమ్, దేవయువమితి దేవ +యువమ్.॥౧౬॥

పదార్థః:-(ధర్తా) (దివః) ప్రకాశమయస్య సూర్యాదేః (వి, భాతి) విశేషేణ ప్రకాశతే (తపసః) ప్రతాపకస్య (పృథివ్యామ్) అన్తరిక్షే (ధర్తా) (దేవః) ప్రకాశ స్వరూపః (దేవానామ్) పృథివ్యాదీనామ్ (అమర్త్యః) మృత్యుధర్మరహితః (తపోజాః) యస్తపసో జాయతే ప్రకట్యతే సః (వాచమ్) సుశిక్షితాం వాణీమ్ (అస్మే) అస్మభ్యమ్ (ని) నితరామ్ (యచ్ఛ) దేహి (దేవాయువమ్) యా దేవాన్ పృథివ్యాదీన్ దివ్యగుణాన్విదుషో వా యావయతి తామ్.॥౧౬॥

అన్వయః:-హే విద్వన్! యః పృథివ్యాం తపసో దివో ధర్తా యస్తపోజా అమర్త్యో దేవో దేవానాం ధర్తా జగదీశ్వరో విభాతి తద్విజ్ఞానేనాఽస్మే దేవాయువం వాచం నియచ్ఛ.॥౧౬॥

భావార్థః:-హే విద్వాంసో! యః పరమేశ్వరః సర్వేషాం ధర్తా ప్రకాశకస్తపసా విజ్ఞాతవ్యోఽస్తి తజ్జ్ఞాపికాం విద్యామస్మభ్యం దత్త.॥౧౬॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! (పృథివ్యామ్) ఆకాశమునందు (తపసః) సమస్తమును తపింపజేయు (దివః) ప్రకాశమయ సూర్యాదులకు (ధర్తా) ధారణకర్త (తపోజాః) తపస్సుచే ప్రకటమగువాడు (అమర్త్యః) మరణధర్మరహితుడు (దేవః) ప్రకాశస్వరూపుడు (దేవానామ్) పృథివి మున్నగు ముప్పదిమూడుదేవతల (ధర్తా) ధారణకర్తయగు జగదీశ్వరుడు (వి, భాతి) విశేషముగా ప్రకాశితమగునో యాతని విజ్ఞానముచే (అస్మే) మాకొరకు (దేవాయువమ్) దివ్యగుణములుగల పృథివ్యాదులు లేక విద్వాంసుల సాంగత్యమొనర్చు (వాచమ్) వాణిని (ని, యచ్ఛ) నిరంతర మొసగుచుండుము.॥౧౬॥

భావార్థము :- ఓ విద్వాంసులారా! ఏ పరమేశ్వరుడు సర్వమును ధరించు ప్రకాశకుడో, తపస్సుద్వారానే విశేషించి తెలిసికొనదగినవాడో, అట్టివానిని దెలిసికొనునట్టి విద్యను మాకు ప్రసాదించుడు.॥౧౬॥

16. God is the Sustainer of the Sun, who imparts heat to all objects in the atmosphere. He is Immortal and realisable through austerity. Effulgent God is the Sustainer of all the forces of Nature. He shines lustrously. May He grant us Vedic speech, full of excellent teachings and companion of the learned.

౧౯౧౪. ఆపశ్యమిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఈశ్వరో దేవతా, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

ఈశ్వరోపాసకాః కీదృశా భవన్తీత్యాహ.

ఈశ్వరోపాసకు లెటు లుందురు?

౧౯౧౪ అపశ్యం గోపామనిపద్యమానమా చ పరా చ పథిభిశ్చరన్తమ్ ।

స సధ్రీచీః స విషూచీర్వసాన ఆ వరీవర్తి భువనేష్వన్తః ॥౧౭॥

ప.వి:- అపశ్యమ్, గోపామ్, అనిపద్యమానమిత్యని + పద్యమానమ్, ఆ, చ, పరా, చ, పథిభిరితి పథి + భిః, చరన్తమ్, సః, సధ్రీచీః, సః, విషూచీః, వసానః, ఆ, వరీవర్తి, భువనేషు, అన్తరిత్యన్తః. ॥౧౭॥

పదార్థః:-(అపశ్యమ్) పశ్యేయమ్ (గోపామ్) రక్షకమ్ (అనిపద్యమానమ్) అపదనశీలమచలమ్ (ఆ) (చ) (పరా)(చ) (పథిభిః) జ్ఞానమార్గైః (చరన్తమ్) ప్రాప్నువన్తమ్ (సః) (సధ్రీచీః) సహ వర్తమానాః (సః) (విషూచీః) వ్యాప్తాః (వసానః) ఆచ్ఛాదకః (ఆ) (వరీవర్తి) సమన్తాద్ భృశమావృణోతి సమన్తాద్వర్తతే వా (భువనేషు) లోకలోకాన్తరేషు (అన్తః) మధ్యే. ॥౧౭॥

అన్వయః:- హే మనుష్యా! అహం యం పథిభిరాచరన్తం పరాచరన్తమనిపద్యమానం గోపాం జగదీశ్వర మపశ్యం స చ సధ్రీచీః స చ విషూచీర్వసానః సన్ భువనేష్వన్తరావరీవర్తి తం యూయమపి పశ్యత. ॥౧౭॥

భావార్థః:- యే మనుష్యాః సర్వలోకాభివ్యాపినమన్తర్యామిరూపేణ ప్రాప్తమధార్మికైరవిద్వద్భిరయోగిభిరవిజ్ఞేయం పరమాత్మానం విజ్ఞాయాత్మనా యుఞ్జతే తే సర్వాన్ ధర్మ్యాన్మార్గాన్ప్రాప్య విశుధ్యన్తి. ॥౧౭॥

పదార్థము :- ఓ మానవులారా! నేను ఏ (పథిభిః) శుద్ధజ్ఞానమార్గములద్వారా (ఆ, చరన్తమ్) చక్కగా ప్రాప్తమగుచు (పరా) పరభాగమందును ప్రాప్తమగుచు (అని పద్యమానమ్) అచలుడు (గోపామ్) రక్షకుడగు జగదీశ్వరుని (అపశ్యమ్) చూతునో (స,చ) ఆతడుకూడ (సధ్రీచీః) తోడ్తోడ వర్తమానమై యుండు దిశలను (చ) మరియు (సః) అతనుకూడ (విషూచీః) వ్యాప్తమైయున్న ఉపదిశలను (వసానః) ఆచ్ఛాదిత మొనర్చువాడై (భువనేషు) లోకలోకాంతరముల (అన్తః) మధ్యన (ఆ, వరీవర్తి) శ్రేష్ఠముగా సర్వమును ఆవరించియున్నాడో లేక వర్తమానమై యున్నాడో ఆతనిని మీరెల్లరును సాక్షాత్కారమొనర్చు కొనుడు. ॥౧౭॥

భావార్థము :- ఏ మానవులు సకలలోకములందు అభివ్యాప్తుడైయుండి, అంతర్యామి రూపమున ప్రాప్తించువాడును, ధర్మరహితులు, విద్యారహితులు, యోగరహితులగువారికి తెలియరానివాడునగు పరమాత్మను

దెలిసికొని తమయాత్మలో నిలుపుకొనువారు సమస్త ధర్మయుక్త మార్గములను ప్రాప్తిజేసికొని శుద్ధులగుచుందురు. ॥౧౭॥

17. May I see God, the Protector, the Immovable, knowable through paths of virtue, here and hereafter. He encompassing the Quarters and subquarters, permeates all the worlds.

౧౮౧౮.విశ్వాసామిత్యస్య దధ్యఙ్ జాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, నిచృద్ అత్యష్టి శ్ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౮౧౮ విశ్వాసాం భువాం పతే విశ్వస్య మనసస్పతే విశ్వస్య వచసస్పతే సర్వస్య

వచసస్పతే దేవశ్రుత్త్వందేవ ఘర్మ దేవో దేవాన్ పాహ్యత్ర ప్రావీరను

వాన్దేవవీతయే। మధు మాధ్వీభ్యాం మధు మాధూచీభ్యామ్ ॥౧౮॥

ప.వి:-విశ్వాసామ్, భువామ్,పతే, విశ్వస్య, మనసః, పతే, విశ్వస్య, వచసః, పతే, సర్వస్య, వచసః, పతే, దేవశ్రుదితి దేవ + శ్రుత్, త్వమ్, దేవ, ఘర్మ, దేవః, దేవాన్, పాహి, అత్ర, ప్ర, అవీః, అను, వామ్, దేవవీతయ ఇతి దేవ + వీతయే,మధు, మాధ్వీభ్యామ్ మధు, మాధూచీభ్యామ్.॥౧౮॥

పదార్థః:- (విశ్వాసామ్) సమగ్రాణామ్ (భువామ్) పృథివీనామ్ (పతే) స్వామిన్ (విశ్వస్య) సమగ్రస్య (మనసః) సఙ్కల్పవికల్పాదివృత్తియుక్తస్యాన్తః కరణస్య (పతే) రక్షక (విశ్వస్య) (వచసః) వేదవాచః (పతే) పాలక (సర్వస్య) అఖిలస్య (వచసః) వచనస్య (పతే) రక్షక (దేవశ్రుత్) యో దేవాన్ విదుషః శృణోతి సః (త్వమ్) (దేవ) సర్వసుఖదాతః (ఘర్మ) ప్రదీపక (దేవః) రక్షకః సన్ (దేవాన్) ధార్మికాన్ విదుషః (పాహి) (అత్ర) అస్మిన్ జగతి (ప్ర) (అవీః) దేహి. అత్ర లోడర్థే లుఙడభావశ్చ. (అను) (వామ్) యువాభ్యామ్ (దేవవీతయే) దివ్యానాం గుణానాం వ్యాప్తయే (మధు) మధు విజ్ఞానమ్ (మాధ్వీభ్యామ్) మధురాదిగుణ యుక్తాభ్యాం విద్యాసుశిక్షాభ్యామ్ (మధు) మధురాదిగుణయుక్తం ధర్మమ్ (మాధూచీభ్యామ్) యౌ మధువిద్యామఞ్చతస్తాభ్యామ్.॥౧౮॥

అన్వయః:- హే విశ్వాసాం భువాం పతే విశ్వస్య మనసస్పతే విశ్వస్య వచసస్పతే సర్వస్య వచసస్పతే ఘర్మ దేవ జగదీశ్వర! దేవశ్రుద్దేవస్త్వమత్ర దేవాన్పాహి. మాధ్వీభ్యాం సహ మధు ప్రావీర్మాధూచీభ్యాం దేవవీతయే దేవాననుపాహీతి. హే అధ్యాపకోపదేశకౌ! వాం యువాభ్యామహమిదముపదిశేయమ్.॥౧౮॥

భావార్థః:- హే విద్వాంసో! యూయం విశ్వవేదాత్మమనసాం స్వామినం సర్వశ్రోతారం సర్వస్య రక్షితారం పరమాత్మానం విజ్ఞాయ దివ్యం సుఖం ప్రాప్యాన్యాన్ ప్రాపయత.॥౧౮॥

పదార్థము:- (విశ్వాసామ్) సకల (భువామ్) భువనములకు (పతే) స్వామీ! (విశ్వస్య) సకల (మనసః) సంకల్ప వికల్పాది వృత్తులతో యుక్తమైయున్న అంతఃకరణముయొక్క (పతే) రక్షకా! (విశ్వస్య) సమస్త (వచసః) వేదవాణుల (పతే) పాలకా! (సర్వస్య) సంపూర్ణ (వచసః) వచనమాత్రముల (పతే) పాలకా! (ఘర్మ) ప్రకాశకుడవునగు (దేవ) సర్వసుఖముల దాతవునగు జగదీశ్వరా! (దేవశ్రుత్) విద్వాంసుల స్తోత్రములను వినువాడవు (దేవః) రక్షకుడవునగు (త్వమ్) నీవు (అత్ర) ఈ జగమునందు (దేవాన్) ధార్మికవిద్వాంసులను (పాహి) రక్షించుము (మాధ్వీభ్యామ్) మధురగుణములుగల విద్య మరియు ఉత్తమ శిక్షణయొక్క (మధు) మధుర విజ్ఞానమును (ప్ర, అవీః) ఘనముగ నిమ్ము (మధూచీభ్యామ్) విషహరణమునకై మధువిద్యను పొందినట్టి అధ్యాపకోపదేశకులతో గూడ (దేవవీతయే) దివ్యగుణ ప్రాప్తికై విద్వాంసులను (అను) అనుకూలముగ రక్షణయొనర్చుము. ఈవిధముగా హే అధ్యాపక ఉపదేశకులారా! (వామ్) మీకు నేనుపదేశించెదను.॥౧౮॥

భావార్థము:- ఓ విద్వాంసులారా! మీరు సకల వేదముల, విద్వాంసుల, ఆత్మ మరియు మనస్సులకు స్వామి, సర్వమును వినువాడు, సర్వ రక్షకుడగు పరమాత్మను ఎరిగి ఉత్తమ సుఖముల ప్రాప్తించుకొని ఇతరులకు సుఖప్రాప్తిని గలిగించుడు.॥౧౮॥

18. Lord of all earths, Lord of all minds, Lord of all Vedic spech, thou Lord of speech Entire; Brilliant, happiness bestowing God, Listener to the supplications of the learned, Guardian, protect in this world the righteous learned persons. Give us the pleasant knowledge of useful instructions and excellent teachings. Protect favourably the learned for acquiring divine virtues, with the help of the teacher and preacher who know the science of honey, antodote to poison!.

౧౯౧౬.హృదే త్వేత్యస్యాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, విరాడుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౧౬ హృదే త్వా మనసే త్వా దివే త్వా సూర్యాయ త్వా।

ఊర్ధ్వో అధ్వరం దివి దేవేషు ధేహి ॥౧౯॥

ప.వి:-హృదే, త్వా, మనసే, త్వా, దివే, త్వా, సూర్యాయ, త్వా, ఊర్ధ్వః, అధ్వరమ్, దివి, దేవేషు, ధేహి ॥౧౯॥

పదార్థః:- (హృదే) హృదయస్య చేతనత్వాయ (త్వా) త్వామ్ (మనసే) విజ్ఞానవతేఽన్తః కరణాయ (త్వా) (దివే) విద్యాప్రకాశాయ విద్యుద్విద్యాయై వా (త్వా) (సూర్యాయ) సూర్యాదిలోకవిజ్ఞానాయ (త్వా) (ఊర్ధ్వః) సర్వేభ్య ఉత్కృష్టః (అధ్వరమ్) అహింసామయం యజ్ఞమ్ (దివి) దివ్యే వ్యవహారే (దేవేషు) విద్వత్సు (ధేహి) ప్రచారయ.॥౧౯॥

అన్వయః:- హే జగదీశ్వర! యం హృదే త్వా మనసే త్వా దివే త్వా సూర్యాయ త్వా ధ్యాయేమ స ఊర్ధ్వస్త్వం దివి దేవేషు చాధ్వరం ధేహి.॥౧౯॥

భావార్థః:- యే మనుష్యాః! సత్యభావేనాత్మాన్తఃకరణశుద్ధయే సృష్టివిద్యాయై చేశ్వరము పాసతే తాన్ స కృపాలురీశ్వరో విద్యాధర్మదానేన సర్వేభ్యో దుఃఖేభ్య ఉద్ధరతి.॥౧౯॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! (హృదే) హృదయచైతన్యమునకై (త్వా) నిన్ను (మనసే) విజ్ఞానవంతమగు అంతఃకరణ ప్రాప్తికై (త్వా) నిన్ను (దివే) విద్యయొక్క ప్రకాశము లేక విద్యుద్విద్యాప్రాప్తికై (త్వా) నిన్ను (సూర్యాయ) సూర్యుడు మున్నగు లోకలోకాంతరముల జ్ఞానప్రాప్తికై (త్వా) నిన్ను మేమెట్లు ధ్యానించెదమో, అట్లే (ఊర్ధ్వః) ఆ సర్వోన్నతుడవగు నీవు (దివి) ఉత్తమ వ్యవహారము మరియు (దేవేషు) విద్వాంసులందు (అధ్వరమ్) అహింసామయ యజ్ఞమును (ధేహి) ప్రచారమొనర్పుము.॥౧౯॥

భావార్థము :- ఏ మనుష్యులు సద్భావముచే ఆత్మ, అంతఃకరణ శుద్ధికొరకు, సృష్టివిద్యాజ్ఞానముకొరకు ఈశ్వరోపాసన నొనర్చెదరో, వారిని ఆ కృపాళువగు పరమేశ్వరుడు విద్య మరియు ధర్మ ప్రదానముచే సకల దుఃఖములనుండి తరింపజేయును.॥౧౯॥

19. O God, we meditate on Thee, for the purity of heart, for the steadfastness of mind, for the manifestation of knowledge, and for learning the science of heavens. Foremost Thou. Preach Thou the sacrifice free from violence, in noble dealings and amongst learned persons!.

౧౯౧౭.పితా న ఇత్యస్యాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, నిచృదతిజగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౧౭ పితా నోఽసి పితా నో బోధి నమస్తేఽఅస్తు మా మా హింసీః।

త్వష్టృమన్తస్త్వా సపేమ పుత్రా న్పశూ న్మయి ధేహి ప్రజా

మస్మాసు ధేహ్యరిష్టాహꣳసహపత్యా భూయాసమ్ ॥20॥

ప.వి:-పితా, నః, అసి, పితా, నః, బోధి, నమః, తే, అస్తు, మా, మా, హింసీః, త్వష్టృమన్త ఇతి త్వష్టృ + మన్తః, త్వా, సపేమ, పుత్రాన్, పశూన్, మయి, ధేహి, ప్రజామితి ప్ర + జామ్, అస్మాసు, ధేహి, అరిష్టా, అహమ్, సహపత్యేతి సహ + పత్యా, భూయాసమ్ ॥20॥

పదార్థః :-(పితా) జనక ఇవ (నః) అస్మాకమ్ (అసి) (పితా) రాజేవ పాలకః (నః) అస్మాన్ (బోధి) బోధయ (నమః) (తే) తుభ్యమ్ (అస్తు) (మా) నిషేధే (మా) మామ్ (హింసీః) హింసయా యుక్తం కుర్యాః (త్వష్టృమన్తః) బహవస్త్వష్టారః ప్రకాశాత్మానః పదార్థా విద్యన్తే యేషు తే (త్వా) త్వామ్ (సపేమ) సంబద్ధం కుర్యామ (పుత్రాన్) పవిత్రగుణకర్మస్వభావాన్ (పశూన్) గవాదీన్ (మయి) (ధేహి) (ప్రజామ్) రాష్ట్రమ్ (అస్మాసు) (ధేహి) (అరిష్టా) అహింసితా (అహమ్) (సహపత్యా) స్వామినా సహ (భూయాసమ్).॥20॥

అన్వయః :- హే జగదీశ్వర! త్వం నః పితాఽసి పితా సన్నోఽస్మాన్ బోధి తే నమోఽస్తు త్వం మా మా హింసీస్త్వష్టృమన్తో వయం త్వా సపేమ త్వం పుత్రాన్ పశూన్ మయి ధేహి, అస్మాసు ప్రజాం ధేహి యతోఽహమరిష్టా సతీ సహపత్యా భూయాసమ్.॥20॥

భావార్థః :-హే జగదీశ్వర! భవాన్ నోఽస్మాకం పితా స్వామీ బన్ధుర్మిత్రో రక్షకోఽసి, తస్మాత్త్వాం వయం సతతముపాస్మహే. హే స్త్రియో! యూయం పరమాత్మన ఏవోపాసనాం నిత్యం కురుత యతః సర్వాణి సుఖాని ప్రాప్నుత.॥20॥

పదార్థము :- ఓ జగదీశ్వరా! నీవు (నః) మాయొక్క (పితా) తండ్రివంటివాడవై (అసి) ఉన్నావు (పితా) రాజువంటి రక్షకుడవై (నః) మాకు (బోధి) బోధించుము. (తే) నీకొరకు (నమః) నమస్కారము (అస్తు) అగుగాక! నీవు (మా) నన్ను (మా, హింసీః) హింసాయుక్తునిగ నొనర్చకుము (త్వష్టృమన్తః) అతిస్వచ్ఛ ప్రకాశరూప పదార్థములుగల మేము (త్వా) నీతో (సపేమ) సంబంధమొనర్చెదము. నీవు (పుత్రాన్) పవిత్రమగు గుణకర్మ స్వభావశీలురగు సంతానములను మరియు (పశూన్) గోవులు మున్నగు పశువులను (మయి) నాయందు (ధేహి) ధారణమొనర్పజేయుము (అస్మాసు) మాయందు (ప్రజామ్) ప్రజలను (ధేహి) ధరింపజేయుము. అందుచే (అహమ్) నేను (అరిష్టా) అహింసితురాలనై (సహపత్యా) పతితోగూడ (భూయాసమ్) ఉండగలుగుదును.॥20॥

భావార్థము:- ఓ జగదీశ్వరా! నీవు మాకు తండ్రివి, స్వామివి, బంధువువు, మిత్రుడవు, రక్షకుడవునై

యున్నావు. కావున మేము నిన్ను నిరంతరము ఉపాసించుచుండెదము. ఓ స్త్రీలారా! మీరు ఎల్లప్పుడును పరమేశ్వరోపాసనయే యొనర్చుచుండుడు. ఇందువల్ల సకల సుఖములను పొందగలరు.॥౨౦॥

20. O God Thou art our Father, King-like instruct us fatherly. Obeisance be to Thee. Do not Thou harm me!.

May we, the masters of material objects win Thee. Vouchsafe my sons and cattle. Grant us offspring. Safe may I remain together with my husband.

౩౭.౨౧. అహః కేతునేత్యస్యాథర్వణ ఋషిః, ఈశ్వరో దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౩౭.౨౧ అహః కేతునా జుషతాꣳ సుజ్యోతిర్జ్యోతిషా స్వాహా ।

రాత్రిః కేతునా జుషతాꣳ సుజ్యోతిర్జ్యోతిషా స్వాహా ॥౨౧॥

ప.వి:-అహరిత్యహః, కేతునా, జుషతామ్, సుజ్యోతిరితి సు + జ్యోతిః, జ్యోతిషా, స్వాహా, రాత్రిః, కేతునా, జుషతామ్, సుజ్యోతిరితి సు + జ్యోతిః, జ్యోతిషా, స్వాహా.॥౨౧॥

పదార్థః :-(అహః) దినమ్ (కేతునా) జాగరూకేణ జ్ఞానేన జాగృతావస్థయా (జుషతామ్) సేవతామ్ (సుజ్యోతిః) విద్యాప్రకాశమ్ (జ్యోతిషా) సూర్యాదిప్రకాశేన వా ధర్మాదిప్రకాశేన (స్వాహా) సత్యయా క్రియయా (రాత్రిః) (కేతునా) ప్రజ్ఞయా సుకర్మణా వా (జుషతామ్) (సుజ్యోతిః) (జ్యోతిషా) ప్రకాశేన సహ (స్వాహా) సత్యయా వాచా.॥౨౧॥

అన్వయః :- హే విద్వన్ విదుషి స్త్రి వా! భవతీ స్వాహా కేతునా జ్యోతిషా చాహః సుజ్యోతిర్జుషతాం స్వాహా కేతునా జ్యోతిషా సహ సుజ్యోతీ రాత్రిరస్మాన్ జుషతామ్.॥౨౧॥

భావార్థః :-యే స్త్రీపురుషా దివాస్వాపం రాత్రావతిజాగరణం విహాయ యుక్తాహారవిహారా ఈశ్వరోపాసనతత్పరా భవేయుస్తానహర్నిశం సుఖకరం వస్తు ప్రాప్నోతి. అతో యథా ప్రజ్ఞా వర్ధేత తథానుష్ఠాతవ్యమితి.॥౨౧॥

పదార్థము :- ఓ విద్వాంసుడా! లేక విదుషీమణీ! నీవు (స్వాహా) సత్యక్రియతో (కేతునా) ప్రబలమగు జ్ఞానము లేక జాగ్రదావస్థచే మరియు (జ్యోతిషా) సూర్యుడు మున్నగు లేక ధర్మాదుల ప్రకాశముచే (అహః, సుజ్యోతిః) దినము, మరియు విద్యలను (జుషతామ్) సేవించుము (స్వాహా) సత్యవాణి (కేతునా) బుద్ధి మరియు సత్కర్మ (జ్యోతిషా) ప్రకాశముతోగూడ (సుజ్యోతిః) సుందర జ్యోతితోగూడ (రాత్రిః) రాత్రులందును మమ్ము (జుషతామ్) సేవింతువుగాక! ॥౨౧॥

భావార్థము :- ఏ స్త్రీపురుషులు పగటి నిద్ర, రాత్రి జాగరణలను త్యజించి, యుక్తాహారవిహారాదుల నొనర్చుచు, ఈశ్వరోపాసనయందు తత్పరు లగుదురో, వారికి రేయింబవళ్లు సుఖకరవస్తువులు ప్రాప్తించును. వానిద్వారా ఎట్లెట్లు బుద్ధి వికసించునో అట్లట్లు అనుష్ఠానాదులొనర్చవలయును.॥20॥

21. O learned person or woman, enjoy nicely day and knowledge, in a wide awake manner, in the light of the Sun and Dharma.

May night full of brightness, with her lustre, intelligence and action serve us excellently.

అత్రేశ్వరస్య యోగినః సూర్యపృథివ్యోర్యజ్ఞస్య సన్మార్గస్య స్త్రీపత్యోః పితృవద్వర్తమానస్య పరమేశ్వరస్య చ వర్ణనం యుక్తాహారవిహారస్య చానుష్ఠానముక్తమత ఏతదర్థస్య పూర్వాధ్యాయేన సహ సంగతిరస్తీతి వేద్యమ్

ఈ యధ్యాయమున యోగులు, సూర్యుడు, పృథివి, యజ్ఞము, సన్మార్గము, స్త్రీ పతులు, పితృతుల్యుడుగ నున్న పరమేశ్వరుడు వీరందరి వర్ణన, యుక్తాహార విహారముల యనుష్ఠానము చెప్పబడి యుండుటచే నీ యధ్యాయోక్తార్థమును పూర్వాధ్యాయోక్తార్థముతో సంగతి కలదని గ్రహించవలయును .

ఇతి శ్రీమత్పరమవిద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయుత దయానంద సరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభాషితే యజుర్వేదభాష్యే సప్తత్రింశోఽధ్యాయః పూర్తిమగాత్

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్య భాషావిభూషిత యజుర్వేదభాష్యమునందలి ముప్పదియేడవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండ లాంతర్గత బీబిపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు, శిష్యుడునునగు '**చతుర్వేద భాష్యానువాద భాస్కర**' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ పీఠాధిపతులునైన '**పం. లోకమలహరి సిద్ధాంతాచార్యు**' లచే నొనర్చబడిన ఆంధ్రానువాదము; పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వ వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకు లునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య '**మంజీ కృష్ణారెడ్డి**' సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పది యేడవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

38వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	స్త్రీ విషయం	౧,౩,౪
2.	స్త్రీపురుషుల వివాహవిషయం	౨,౫-౯,౧౧-౧౮,౨౦-౨౨,౨౪
3.	అధ్యాపకోపదేశకు లేమి చేయువలయును?	౧౦,౨౬
4.	రాజు ప్రజలు ఏమి చేయువలయును?	౧౯
5.	సజ్జన, దుర్జనులకృత్యము	౨౩
6.	యోగుల కర్తవ్యం	౨౫
7.	మానవుల కేవస్తువులు సుఖ మొసగుచున్నవి?	౨౭
8.	మానవులేమేమి చేయువలయును?	౨౮

అథ అష్టాత్రింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే అష్టావింశతిర్మన్త్రాఃసన్తీతివేదితవ్యమ్

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్న ఆ సువ ॥య.30.3॥

౧౯౧౯.దేవస్యేత్యస్యాథర్వణ ఋషిః, సవితా దేవతా, ఉష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

అథ పత్న్యా కింభూతయా భవితవ్యమిత్యాహ.

ప్రథమ మంత్రమందు స్త్రీ ఎటులుండవలయునను విషయము వివరింపబడును.

౧౯౧౯ దేవస్య త్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో

హస్తాభ్యామ్ । ఆ దదేఽదిత్యై రాస్నాఽసి ॥౧॥

ప.వి:-దేవస్య, త్వా, సవితుః, ప్రసవ ఇతి ప్ర + సవే, అశ్వినోః, బాహుభ్యామితి బాహు + భ్యామ్, పూష్ణః, హస్తాభ్యామ్, ఆ, దదే, అదిత్యై, రాస్నా, అసి.॥౧॥

పదార్థః:-(దేవస్య) కమనీయస్య (త్వా) త్వామ్ (సవితుః) సకలజగదుత్పాదకస్య (ప్రసవే) ఉత్పత్తిధర్మకే (అశ్వినోః) సూర్యాచన్ద్రమసోః (బాహుభ్యామ్) బలవీర్యాభ్యామివ భుజాభ్యామ్ (పూష్ణః) పోషకస్య (హస్తాభ్యామ్) గతిధారణాభ్యామివకరాభ్యామ్ (ఆ) (దదే) గృహ్ణీయామ్ (అదిత్యై) నాశరహితాయై నీత్యై (రాస్నా) దాత్రీ (అసి) భవసి.॥౧॥

అన్వయః:-హే విదుషి! యతస్త్వమదిత్యై రాస్నాసి తస్మాత్సవితుర్దేవస్య ప్రసవేఽశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం త్వాఽఽదదే.॥౧॥

భావార్థః:-హే స్త్రి! యథా సూర్యో భూగోలాన్ ప్రాణః శరీరమధ్యాపకోపదేశకౌ సత్యం గృహ్ణంతి తథైవ త్వామహం గృహ్ణామి త్వం సతతమనుకూలా సుఖప్రదా చ భవ.॥౧॥

పదార్థము :- ఓ విదుషీరత్నమా! ఏ నీవు (అదిత్యై) నాశరహితమగు నీతికొరకు (రాస్నా) దానశీలవై (అసి) ఉన్నావో, ఆ (సవితుః) సకల జగదుత్పాదకుడు (దేవస్య) కోరదగిన పరమేశ్వరుడు (ప్రసవే) ఉత్పన్నజగమునందు (అశ్వినోః) సూర్యచంద్రులనబడు (బాహుభ్యామ్) బలపరాక్రమవంతమగు బాహువులచే (పూష్ణః) పోషకమగు వాయువుయొక్క (హస్తాభ్యామ్) గమనము మరియు ధారణములవంటి హస్తములతో (త్వా) నిన్ను (ఆ,దదే) గ్రహించెదను. ॥౧॥

భావార్థము :- ఓ మహిళామణీ! ఏవిధముగా సూర్యుడు భూగోళమును, ప్రాణమును శరీరమును మరియు అధ్యాపకోపదేశకులు సత్యమును గ్రహణమొనర్చుచున్నారో, అటులనే నిన్ను నేను గ్రహించుచున్నాను. నీవు నిరంతరము అనుకూల సుఖము నిచ్చుదానవగుము.॥౧॥

1. O learned woman, thou art charitable in thy definite behaviour. In this world created by the Agreeable God, with arms powerful like the sun and moon and with hands strong, protective and retentive like the air, I take thee!.

౧౯౨౦. ఇడ ఇత్యస్యాథర్వణ ఋషిః, సరస్వతీ దేవతా, నిచృద్ గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

స్త్రీపురుషౌ కథం వివహేతామిత్యాహ. స్త్రీపురుషు లెటుల వివాహము చేసికొనవలయును?

౧౯౨౦ ఇడ ఏహ్యదిత ఏహి సరస్వత్యేహి। అసావేహ్యసావేహ్యసావేహి ॥౨॥

ప.వి:- ఇడే, ఏహి, అదితే, ఏహి, సరస్వతి, ఏహి, అసౌ, ఏహి, అసౌ, ఏహి, అసౌ, ఏహి.॥౨॥

పదార్థః:-(ఇడే) సుశిక్షితా వాగివ (ఏహి) ప్రాప్నుహి (అదితే) అఖణ్డితానన్దదే (ఏహి) (సరస్వతి) ప్రశస్తవిజ్ఞానయుక్తే (ఏహి) (అసౌ) (ఏహి) (అసౌ) (ఏహి) (అసౌ) (ఏహి).॥౨॥

అన్వయః:-హే ఇడే! త్వం మామేహి యోఽసౌ త్వాం ప్రాప్నుయాత్ తమేహి. హే అదితే! త్వమఖణ్డితానన్దమేహి యోఽసౌ త్వామఖణ్డితానన్దం దద్యాత్తమేహి. హే సరస్వతి! త్వం విద్వాంసమేహి యోఽసౌ సుశిక్షకః స్యాత్తమేహి.॥౨॥

భావార్థః:-యదా స్త్రీపురుషౌ వివాహం కర్తుమిచ్ఛేతాం తదా బ్రహ్మచర్యేణ విద్యయా స్త్రీపురుష ధర్మాచరణే విదిత్వైవ కుర్యాతామ్.॥౨॥

పదార్థము :-(ఇడే) సుశిక్షితవాణివంటి మహిళామణీ! నీవు నన్ను (ఏహి) గ్రహించుము [ప్రాప్తించుము]. ఏ (అసౌ) ఆతడు నీకు ప్రాప్తించునో, ఆతనికి నీవు (ఏహి) లభించుము (అదితే) అఖండితానందము నిచ్చుదానవగు నీవు అఖండితానందమును (ఏహి) పొందుము. ఏ (అసౌ) ఆతడు నీకు అఖండితానందమునిచ్చునో, ఆతనినే (ఏహి) పొందుము. (సరస్వతీ) ప్రశస్తముగు విజ్ఞానవతీ! నీవు విద్వాంసునే (ఏహి) ప్రాప్తించుకొనుము (అసౌ) ఆతడు సుశిక్షితుడై యుండవలెను. ఆతినిని (ఏహి) ప్రాప్తించుకొనుము.॥౨॥

భావార్థము :- స్త్రీపురుషులు వివాహమొనర్చుకొనదలచినప్పుడు బ్రహ్మచర్యము మరియు విద్యచే స్త్రీపురుషుల ధర్మము, ఆచరణమును చక్కగా నెరిగియే చేయవలయును.॥౨॥

2. O woman, well-instructed like speech, come unto me. Thou comest unto me, I go unto thee. O giver of entire happiness, may thou get full happiness. May thy husband give thee happiness; so acquire him!.

౧౯౨౧. ఆదిత్యా ఇత్యస్యాథర్వణ ఋషిః, పూషా దేవతా, భురిక్ సామ్నీ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

స్త్రియా కిం కార్యమిత్యాహ. స్త్రీ ఏమి చేయువలయును ?

౧౯౨౧ అదిత్యై రాస్నాసీన్ద్రాణ్యా ఉష్ణీషః। పూషాసి ఘర్మాయ దీష్వ ॥3॥

ప.వి:- అదిత్యై, రాస్నా, అసి, ఇన్ద్రాణ్యై, ఉష్ణీషః, పూషా, అసి, ఘర్మాయ, దీష్వ.॥3॥

పదార్థః:-(అదిత్యై) నిత్యవిజ్ఞానమ్. అత్ర కర్మణి చతుర్థీ (రాస్నా) దాత్రీ (అసి) (ఇన్ద్రాణ్యై) పరమైశ్వర్యకారిణ్యై రాజనీత్యై (ఉష్ణీషః) శిరోవేష్టనమివ (పూషా) భూమిరివ పోషికా (అసి (ఘర్మాయ) ప్రసిద్ధాఽప్రసిద్ధసుఖప్రదాయ యజ్ఞాయ (దీష్వ) దేహి. అత్ర శపో లుక్ ఛన్దస్యుభయథేత్యార్ధధాతుకత్వమ్.॥3॥

అన్వయః:-కన్యే! యా త్వమదిత్యై రాస్నాసి ఉష్ణీష ఇవేన్ద్రాణ్యై పూషాసి. సా త్వం ఘర్మాయ దీష్వ.॥3॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే స్త్రి! యథోష్ణీషాదీని వస్త్రాణి సుఖప్రదాని సన్తి తథాపత్యే సుఖాని ప్రయచ్ఛ ॥3॥

పదార్థము :-ఓ కన్యామణీ! నీవు (అదిత్యై) నిత్యవిజ్ఞానమును (రాస్నా) ఇచ్చునట్టి దానవై (అసి) ఉన్నావు (ఇన్ద్రాణ్యై) పరమైశ్వర్యమునిచ్చు నీతికొరకు (ఉష్ణీషః) శిరోవేష్టనముగు తలపాగవలె (పూషా) భూమివలె పోషించుదానవై (అసి) ఉన్నావు. కావున నీవు (ఘర్మాయ) ప్రసిద్ధ, అప్రసిద్ధ సుఖముల నిచ్చునట్టి యజ్ఞముకొరకు (దీష్వ) దానమునొనర్చుము.॥3॥

భావార్థము :-ఈ మంత్రములో వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగ తలపాగ మున్నగునవి సుఖము నిచ్చునవియై యున్నవియో, అదేవిధముగ నీవు పతికి సుఖమునిచ్చుదానవునగుము.॥3॥

3. O woman, thou art constant bestower of knowledge, a turban for supreme state politics, a protector like the Earth, dedicate thyself to pleasant domestic life!.

౧౯౨౨. అశ్విభ్యామిత్యస్యాథర్వణ ఋషిః, సరస్వతీ దేవతా, ఆర్చీ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౯౨౨ అశ్విభ్యాం పిన్వస్వ సరస్వత్యై పిన్వస్వేన్ద్రాయ పిన్వస్వ।
స్వాహేన్ద్రవత్స్వాహేన్ద్రవత్స్వాహేన్ద్రవత్ ॥౪॥

ప. వి:–అశ్విభ్యామ్, పిన్వస్వ, సరస్వత్యై, పిన్వస్వ, ఇన్ద్రాయ, పిన్వస్వ, స్వాహా, ఇన్ద్రవదితీన్ద్ర।వత్, స్వాహా, ఇన్ద్రవదితీన్ద్ర + వత్, స్వాహా, ఇన్ద్రవదితీన్ద్ర + వత్.॥౪॥

పదార్థః :-(అశ్విభ్యామ్) చన్ద్రసూర్యాభ్యామ్ (పిన్వస్వ) తృప్నుహి (సరస్వత్యై) సుశిక్షితాయై వాచే (పిన్వస్వ) (ఇన్ద్రాయ) పరమైశ్వరాయ (పిన్వస్వ) (స్వాహా) సత్యయా క్రియయా (ఇన్ద్రవత్) ఇన్ద్రం పరమైశ్వర్యం విద్యతే యస్మింస్తత్ గృహీత్వా (స్వాహా) సత్యయా వాచా (ఇన్ద్రవత్) చేతనాత్మగుణసంయుక్తం శరీరం ప్రాప్య (స్వాహా) (ఇన్ద్రవత్) విద్యుద్వత్.॥౪॥

అన్వయః :-హే! విదుషి స్త్రి! త్వమిన్ద్రవత్స్వాహాऽశ్విభ్యాం పిన్వస్వేన్ద్రవత్స్వాహా, సరస్వత్యై పిన్వస్వేన్ద్రవత్స్వాహేన్ద్రాయ పిన్వస్వ ॥౪॥

భావార్థః :-యే స్త్రీపురుషా విద్యుదాదివిద్యయైశ్వర్యమున్నయేయుస్తే సుఖమపి లభేరన్.॥౪॥

పదార్థము :-ఓ విదుషీరత్నమా! నీవు (ఇన్ద్రవత్) పరమైశ్వర్యవంతమగు వస్తువును పొంది (స్వాహా) సత్యక్రియచే (అశ్విభ్యామ్) సూర్యచంద్రులకొరకు (పిన్వస్వ) తృప్తినొందుము. (ఇన్ద్రవత్) చైతన్యగుణయుక్త శరీరమును పొంది (స్వాహా)సత్యవాణితో(సరస్వత్యై) సుశిక్షితవాణికొరకు (పిన్వస్వ) సంతుష్టురాలవగుము. (ఇన్ద్రవత్) విద్యుద్విద్యలను తెలిసికొని (స్వాహా) సత్యముద్వారా (ఇన్ద్రాయ) పరమోత్తమ ఐశ్వర్యముకొరకు (పిన్వస్వ) సంతుష్టురాలవగుము.॥౪॥

భావార్థము :- విద్యుదాది విద్యలచే ఐశ్వర్యముల నున్నతిపరచికొనిన స్త్రీపురుషులు సుఖములను కూడ ప్రాప్తిజేసికొనగలుగుదురు.॥౪॥

4. O learned woman, acquire excellence, satisfy well thy parents. Possessing body endowed with consciousness, please thy teachers with truthful speech!.

౧౯౨౩. యస్తే ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, వాగ్ దేవతా; నిచృదతిజగతీ ఛన్దః; నిషాదః స్వరః.

పునః స్త్రీపురుషౌ కిం కుర్యాతామిత్యాహ.

స్త్రీపురుషు లేమి చేయవలయును?

౧౯౨౩ యస్తే స్తనః శశయో యో మయోభూర్యో రత్నధా వసువిద్యః

సుదత్రః। యేన విశ్వా పుష్యసి వార్యాణి సరస్వతి తమిహ

ధాతవేఽకః। ఉర్వన్తరిక్షమన్వేమి ॥౫॥

ప. విః- యః, తే, స్తనః, శశయః, యః, మయోభూరితి మయః + భూః, యః, రత్నధా ఇతి రత్న + ధాః, వసువిదితి వసు + విత్, యః, సుదత్ర ఇతి సు + దత్రః, యేన, విశ్వా, పుష్యసి, వార్యాణి, సరస్వతి, తమ్, ఇహ, ధాతవే, అకరిత్యకః, ఉరు, అన్తరిక్షమ్, అను, ఏమి. ॥౫॥

పదార్థః:-(యః) (తే) తవ (స్తనః) దుగ్ధాధారమఙ్గమ్ (శశయః) శేతే యస్మిన్ సః (యః) (మయోభూః) యో మయః సుఖం భావయతి సః (యః) (రత్నధాః) యో రత్నాని దధాతి సః (వసువిత్) యో వసూని ధనాని విన్దతి ప్రాప్నోతి సః (యః) (సుదత్రః) శోభనం దత్రం దానం యస్య సః (యేన) (విశ్వా) సమగ్రాణి (పుష్యసి) (వార్యాణి) వరితుమర్హాణి (సరస్వతి) బహువిజ్ఞానయుక్తే (తమ్) (ఇహ) అస్మిన్ సంసారే (ధాతవే) ధాతుమ్ (అకః) కుర్యాః (ఉరు) బహు (అన్తరిక్షమ్) ఆకాశమ్ (అను) (ఏమి) ప్రాప్నోమి ॥౫॥

అన్వయః:- హే సరస్వతి స్త్రి! యస్తే శశయః స్తనో యో మయోభూర్యో రత్నధా వసువిద్యః సుదత్రో యేన విశ్వా వార్యాణి పుష్యసి తమిహ ధాతవేఽకః తేనాహముర్వన్తరిక్షమన్వేమి ॥౫॥

భావార్థః:- యది స్త్రీ న స్యాత్తర్హి బాలకానాం పాలనమప్యశక్యం భవేత్. యయా పురుషో బహు సుఖం యేన స్త్రీ చ పుష్కలం సుఖమాప్నుయాత్తౌ ద్వావితరేతరం వివహేతామ్ ॥౫॥

పదార్థము :- (సరస్వతి) అనేక విద్యలుగల ఓ మహిళామణీ! (యః) ఏ (తే) నీయొక్క (శశయః) వేని యాశ్రయమున శిశువులు చక్కగా నిదురించెదరో, అట్టి (స్తనః) క్షీరాధారములగు స్తనములు మరియు (యః) ఏ (మయోభూః) సుఖసాధకమగు (యః) ఏ (రత్నధాః) ఉత్తమోత్తమ గుణముల ధరించు (వసువిత్) ధనములను పొందువాడు మరియు (యః) ఏ (సుదత్రః) సుందర దానమునిచ్చునట్టి పతియొక్క (యేన)

ఎవనియాశ్రయమున (విశ్వా) సర్వ (వార్యాణి) పొందదగిన వస్తువులను (పుష్యసి) పుష్టపరచునో (తమ్) దానిని (ఇహ) ఈ ప్రపంచమున లేక గృహమునందు (ధాతవే) ధారణమొనర్చుటకు లేదా దుగ్ధపానమొనర్చజేయుటకు (అకః) నియమింపుము. దానిచే నేను (ఉరు) అధికతరమగు (అన్తరిక్షమ్) ఆకాశమును (అన్వేమి) అనుగమించగలను.।౫॥

భావార్థము :-స్త్రీలు లేనిచో బాలబాలికల రక్షణ జరుగుట మిగుల కఠినమే యగును. ఎట్టి స్త్రీవల్ల పురుషుడు అధిక సుఖవంతుడును ఏ పురుషునివల్ల స్త్రీ అధికముగ ఆనందితురాలును కాగలుగుదురో అట్టి వధూవరులే పరస్పరము వివాహమొనర్చుకొనవలయును.।౫॥

5. O highly learned woman, thy breast milks the child is made sleep. Thy husband is bringer of happiness, posessor of noble qualities, master of riches, and is charitable in nature. With his aid thou acquirest all desirable objects. Establish him in this house of acceptance. May I through him rise to the vast summit of prosperity!.

౧౯౨౪.గాయత్రమిత్యస్య దీర్ఘతమా ఋషిః, అశ్వినౌ దేవతే, నిచృదత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః స్వరః.

పునః స్త్రీపురుషయోః కీదృశః సమ్బన్ధః స్యాదిత్యాహ?

స్త్రీపురుషులయొక్క సంబంధము ఎటులుండవలయును?

౧౯౨౪ గాయత్రం ఛన్దోసి త్రైష్టుభం ఛన్దోసి ద్యావాపృథివీభ్యాన్త్వా
పరి గృహ్ణామ్యన్తరిక్షేణోప యచ్ఛామి ।
ఇన్ద్రాశ్వినా మధునః సారఘస్య ఘర్మం పాత వసవో
యజత వాట్ । స్వాహా సూర్యస్య రశ్మయే వృష్టివనయే ।౬॥

ప.వి:-గాయత్రమ్, ఛన్దః, అసి, త్రైష్టుభమ్, త్రైస్తుభమితి త్రైస్తుభమ్, ఛన్దః, అసి, ద్యావాపృథివీభ్యామ్, త్వా, పరి, గృహ్ణామి, అన్తరిక్షేణ, ఉప, యచ్ఛామి, ఇన్ద్ర, అశ్వినా, మధునః, సారఘస్య, ఘర్మమ్, పాత, వసవః, యజత, వాట్, స్వాహా, సూర్యస్య, రశ్మయే, వృష్టివనయ + ఇతి వృష్టి + వనయే.।౬॥

పదార్థః :- (గాయత్రమ్) గాయత్రీఛన్దసా ప్రకాశితమ్ (ఛన్దః) స్వతన్త్రాహ్లాదకరమివ (అసి) (త్రైష్టుభమ్) త్రిష్టుభా వ్యాఖ్యాతవర్ధజాతమ్ (ఛన్దః) స్వతన్త్రమివ (అసి) (ద్యావాపృథివీభ్యామ్) సూర్యభూమీభ్యామ్ (త్వా) త్వామ్ (పరి) సర్వతః (గృహ్ణామి) స్వీకరోమి (అన్తరిక్షేణ) ఉదకేన సహ ప్రతిజ్ఞాతామ్ (ఉప, యచ్ఛామి) గృహ్ణామి (ఇన్ద్ర) పరమైశ్వర్యయుక్త (అశ్వినా) ప్రాణాఽపానావివ కార్యసాధకౌ (మధునః) మధురాది గుణయుక్తస్య (సారఘస్య) సరఘాభిర్మధుమక్షికాభిర్నిర్మితస్య (ఘర్మమ్) సుఖవర్షకం యజ్ఞం (పాత) రక్షత (వసవః) పృథివ్యాదయ ఇవ ప్రథమవిద్యాకల్పాః (యజత) సఙ్గచ్ఛధ్వమ్ (వాట్) సుష్ఠు (స్వాహా) సత్యయా క్రియయా (సూర్యస్య) (రశ్మయే) శోధనాయ (వృష్టివనయే) వృష్టేః సంవిభాజకాయ.॥౬॥

అన్వయః :- హే ఇన్ద్ర! యథా త్వం గాయత్రం ఛన్ద ఇవ హృద్యాం స్త్రియం ప్రాప్తవానసి, త్రైష్టుభం ఛన్ద ఇవ ప్రశంసితాం లబ్ధవానసి తథాఽహం త్వా దృష్ట్వా ద్యావాపృథివీభ్యామ్ ప్రియాం స్త్రియం పరిగృహ్ణామ్యన్తరిక్షేణోపయచ్ఛామి. హే అశ్వినా! స్త్రీపురుషౌ యువాం తథైవ వర్తేయాథామ్. హే వసవో విద్వాంసో! యూయం స్వాహా మధునః సారఘస్య ఘర్మం పాత సూర్యస్య వృష్టివనయే రశ్మయే వాట్ యజత.॥౬॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా శబ్దానామర్థైః సహ వాచ్యవాచక సంబన్ధః, సూర్యేణ సహ పృథివ్యా రశ్మిభిస్సహ వృష్టేర్యజ్ఞేన సహ యజమానస్యర్త్విజా చాస్తి తథైవ వివాహితయోః స్త్రీ పురుషయోః సమ్బన్ధో భవతు.॥౬॥

పదార్థము:-(ఇన్ద్ర) పరమైశ్వర్యవంతుడా! నీ వెటుల (గాయత్రమ్) గాయత్రీఛందస్సుతో ప్రకాశితమగు మరియు (ఛన్దః) స్వతంత్రానందకారకమగు అర్థముకొరకు హృదయమునకు ప్రియమగు స్త్రీని పొందినవాడవై (అసి) ఉన్నావో (త్రైష్టుభమ్) త్రిష్టుప్ఛందముతో వ్యాఖ్యాతమైన (ఛన్దః) స్వతంత్రార్థమువలె ప్రశంసనీయ పత్నిని పొందినవాడవై (అసి) ఉన్నావో, అటులనే నేను (త్వా) నిన్ను చూచి (ద్యావాపృథివీభ్యామ్) భూమి సూర్యులచే అతిశోభాయమానమగు ప్రియస్త్రీని (పరి, గృహ్ణామి) అన్నివిధముల స్వీకరింతును. మరియు (అన్తరిక్షేణ) హస్తముతో జలములు గొని ప్రతిజ్ఞలనొనర్చిన దానిని (ఉపయచ్ఛామి) స్త్రీత్వముతో బాటు గ్రహించుచున్నాను. (అశ్వినా) ప్రాణాపానములవలె కార్యసాధకులగు ఓ స్త్రీపురుషులారా! మీరుభయులు అదేవిధముగా వర్తించుడు (వసవః) పృథివి మున్నగు వసువులవంటి ప్రథమశ్రేణికి చెందిన విద్వాంసులారా! మీరు (స్వాహా) సత్యక్రియచే (మధునః, సారఘస్య) మధుమక్షికములు సిద్ధపరచినట్టి మధురాది గుణయుక్తమగు తేనె మరియు (ఘర్మమ్) సుఖమునందించు యజ్ఞముయొక్క (పాత) రక్షణను చేయుడు (సూర్యస్య) సూర్యుని (వృష్టివనయే) వర్షమును విభాగమొనర్చు (రశ్మయే) సంశోధక కిరణముకొరకు (వాట్) శ్రేష్ఠముగా (యజత) సంగతమొనర్చుడు. ॥౬॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా శబ్దార్థములతో వాచ్య వాచకములకు, సూర్యునితో పృథివికి, కిరణములతో వర్షమునకు, యజ్ఞముతో యజమానులకు, ఋత్విజులకు సంబంధముగలదో, అదేవిధముగ వివాహిత పతీపత్నుల సంబంధ ముండునుగాక! ॥౬॥

6. O strong man, like the twentfour syllables of the Gayatri metre, observe thou celibacy for twentyfour years; like fortyfour syllables of Trishtup metre, observe thou celibacy for fortyfour years!.

I grasp thee dear wife beautified by the Sun and Earth, and accept thee who takes vow with water in hand. O husband and wife behave mutually like Pran and Apan to accomplish your tasks.

O Vasus, protect nicely the sacrifice and the sweet honey prepared by the bees. Work together well and nobly to make sun's beams bring rain!.

౩౮.౭.సముద్రాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, వాతో దేవతా, భురిగష్టిశ్ఛన్దః, మధ్యమః స్వరః.

పునః కృతవివాహౌ స్త్రీపుంసౌ కిం కుర్యాతామిత్యాహ. స్త్రీపురుషు లేమి చేయవలయును ?

౩౮.౭ సముద్రాయ త్వా వాతాయ స్వాహా। సరిరాయ త్వా వాతాయ స్వాహా। అనాధృష్యాయ త్వా వాతాయ స్వాహా। అప్రతిధృష్యాయ త్వా వాతాయ స్వాహా। అవస్యవే త్వా వాతాయ స్వాహా। అశిమిదాయ త్వా వాతాయ స్వాహా ॥౭॥

ప.వి:-సముద్రాయ, త్వా, వాతాయ, స్వాహా, సరిరాయ, త్వా, వాతాయ, స్వాహా, అనాధృష్యాయ, త్వా, వాతాయ, స్వాహా, అప్రతిధృష్యాయేత్య ప్రతి + ధృష్యాయ త్వా, వాతాయ, స్వాహా, అవస్యవే, త్వా, వాతాయ, స్వాహా, అశిమిదాయేత్యశిమి + దాయ, త్వా, వాతాయ, స్వాహా ॥౭॥

పదార్థః :-(సముద్రాయ) అన్తరిక్షే గమనాయ (త్వా) త్వామ్ (వాతాయ) వాయు విద్యాయై వాయోః శోధనాయ వా (స్వాహా) సత్యయా వాచా క్రియయా వా (సరిరాయ)

ఉదకశోధనాయ (త్వా) (వాతాయ) గృహస్థాయ వాయవే (స్వాహా) (అనాధృష్యాయ) భయ ఘర్షణరాహిత్యాయ (త్వా) (వాతాయ) ఓషధిస్థవాయువిజ్ఞానాయ (స్వాహా) (అప్రతిధృష్యాయ) అధర్షితం యోగ్యాన్ ప్రతి వర్తమానాయ (త్వా) (వాతాయ) వాయువేగగతివిజ్ఞానాయ (స్వాహా) (అవస్యవే) ఆత్మనోఽవమిచ్ఛవే (త్వా) (వాతాయ) ప్రాణశక్తివిజ్ఞానాయ (స్వాహా) (అశిమిదాయ) యదశ్యతే భుజ్యతే తదన్నం తన్మేదతే యస్మింస్తస్మై రసాయ (త్వా) (వాతాయ) ఉదానాయ (స్వాహా).॥౭॥

అన్వయః :-హే స్త్రి పురుష వాఽహం స్వాహా సముద్రాయ వాతాయ త్వా స్వాహా సరిరాయ వాతాయ త్వా స్వాహాఽనాధృష్యాయ వాతాయ త్వా స్వాహాఽప్రతిధృష్యాయ వాతాయ త్వా స్వాహాఽవస్యవే వాతాయ త్వా స్వాహాఽశిమిదాయ వాతాయ త్వోపయచ్ఛామి.॥౭॥

భావార్థః :-అత్ర పూర్వస్మాన్మన్త్రాదుపయచ్ఛామీతి పదే అనువర్తేతే. కృతవివాహా స్త్రీపురుషౌ సృష్టి విద్యోన్నతయే ప్రయతేయాతామ్.॥౭॥

పదార్థము :-ఓ స్త్రీ లేదా పురుషుడా! నేను (స్వాహా) సత్యక్రియచే (సముద్రాయ) ఆకాశముపై నడచుటకు (వాతాయ) వాయువిద్య లేక వాయువు శోధనకై (త్వా) నిన్ను (స్వాహా) సత్యక్రియచే (సరిరాయ) జలముల మరియు గృహసంబంధ వాయువును శోధించుటకొరకు (త్వా) నిన్ను (స్వాహా) సత్యవాణితో (అనాధృష్యాయ) భయము, బెదిరించుటలు లేకుండుటకై (వాతాయ) ఓషధీసంబంధ వాయువు నెరుగుటకొరకు (త్వా) నిన్ను (స్వాహా) సత్యవాణి లేదా క్రియద్వారా (అప్రతిధృష్యాయ) భయపరచ గూడనివారియెడ వర్తించుటకొరకు (వాతాయ) వాయువుయొక్క వేగగతిని దెలిసికొనుటకై (త్వా) నిన్ను (స్వాహా) సత్యక్రియచే (అవస్యతే) తమ రక్షణను గోరువారికొరకు మరియు (వాతాయ) ప్రాణశక్తిని విశేషముగా దెలిసికొనుటకై (త్వా) నిన్ను మరియు (స్వాహా) సత్యక్రియచే (అశిమిదాయ) స్నేహమొనర్చదగిన రసయుక్త భోగ్యాన్నము మరియు (వాతాయ) ఉదానవాయువులకొరకు (త్వా) నిన్ను సమీపమునందే స్వీకరించుచున్నాను.॥౭॥

భావార్థము :-ఈ మంత్రమునందు (ఉప, యచ్ఛామి) అను పదముల అనువృత్తి వచ్చి యున్నది. వివాహిత స్త్రీపురుషులు సృష్టి విద్య ఉన్నతికై ప్రయత్నించవలెను. ॥౭॥

7. O husband or wife, truly do I accept thee for purifying the air that moves in the atmosphere. nicely do I accept thee for purifying the air in the water and in the house. I enjoin thee to be fearless and unconquerable, and to know the air in medicinal herbs. Verily do I ask thee to be irresistible, and know the velocity of air. Nobly do I accept thee as protection-seeker, for knowing speciallly the force of breath. In a noble way do I accept thee for the juice in which eatable food creates viscosity, and for Udan breath!.

౧౯౨౬. ఇన్ద్రాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, ఇన్ద్రో దేవతా, అష్టిశ్ఛన్దః; మధ్యమః స్వరః.

పునః స్త్రీపురుషైః కిం కర్తవ్యమిత్యాహ. స్త్రీపురుషు లేమి చేయవలయును?

౧౯౨౬ ఇన్ద్రాయ త్వా వసుమతే రుద్రవతే స్వాహేన్ద్రాయ త్వాదిత్యవతే
స్వాహేన్ద్రాయ త్వాభిమాతిఘ్నే స్వాహా । సవిత్రే త్వఽఋభుమతే
విభుమతే వాజవతే స్వాహా బృహస్పతయే త్వా విశ్వదేవ్యావతే స్వాహా ॥౮॥

ప.వి:-ఇన్ద్రాయ, త్వా, వసుమత ఇతి వసు + మతే, రుద్రవత ఇతి రుద్ర + వతే, స్వాహా, ఇన్ద్రాయ, త్వా, ఆదిత్యవత ఇత్యాదిత్య + వతే, స్వాహా, ఇన్ద్రాయ, త్వా, అభిమాతిఘ్న ఇత్యభి + మాతిఘ్నే, స్వాహా, సవిత్రే, త్వా, ఋభుమత ఇత్యృభు + మతే, విభుమత ఇతి విభు + మతే, వాజవత ఇతి వాజ + వతే, స్వాహా, బృహస్పతయే, త్వా, విశ్వదేవ్యావతే, విశ్వదేవ్యవత ఇతి విశ్వఽ దేవ్య + వతే, స్వాహా ॥౮॥

పదార్థః:-(ఇన్ద్రాయ) పరమైశ్వర్యాయ (త్వా) త్వాం స్త్రియం పురుషం వా (వసుమతే) బహుధనయుక్తాయ (రుద్రవతే) బహవో రుద్రాః ప్రాణా విద్యన్తే యస్మింస్తస్మై (స్వాహా) సత్యయా వాచా క్రియయా వా (ఇన్ద్రాయ) దుఃఖవిదారకాయ (త్వా) (ఆదిత్యవతే) పూర్ణవిద్యాయుక్తపాండిత్యవతే (స్వాహా) (ఇన్ద్రాయ) పరమైశ్వర్యప్రదాయ (త్వా) (అభిమాతిఘ్నే) యోఽభిమాతీన్ శత్రూన్ హన్తి తస్మై (స్వాహా) (సవిత్రే) సవితృవిద్యావిదే (త్వా) (ఋభుమతే) బహవ ఋభవో మేధావినో విద్యన్తే యస్మింస్తస్మై (విభుమతే) విభవః పదార్థా విదితా యేన తస్మై (వాజవతే) పుష్కలాన్నయుక్తాయ (స్వాహా) (బృహస్పతయే) బృహత్యాః వాచః పత్యే (త్వా) (విశ్వదేవ్యావతే) విశ్వాని దేవ్యాని విద్యన్తే యస్మింస్తస్మై (స్వాహా).॥౮॥

అన్వయః:-హే స్త్రి పురుష! వాఽహం స్వాహా వసుమత ఇన్ద్రాయ త్వా స్వాహాఽఽదిత్యవతే రుద్రవత ఇన్ద్రాయ త్వా స్వాహాఽభిమాతిఘ్న ఇన్ద్రాయ త్వా స్వాహా సవిత్ర ఋభుమతే విభుమతే వాజవతే త్వా స్వాహా బృహస్పతయే విశ్వదేవ్యావతే త్వోపయచ్ఛామి.॥౮॥

భావార్థః:-అత్రాప్యుపయచ్ఛామీతి పదే అనువర్త్తేతే. యే స్త్రీపురుషా వసుభిరాదిత్యైరైశ్వర్యమున్నయన్తి తే విఘ్నాన్ హత్వా బుద్ధిమతః సన్తానాన్ ప్రాప్య సర్వస్య రక్షాం విధాతుం శక్నువన్తి.॥౮॥

పదార్థము :- ఓ స్త్రీ లేదా పురుషుడా! నేను (స్వాహా) సత్యవాణిచే (వసుమతే) అనేక ధనములలో (ఇన్ద్రాయ) ఉత్తమైశ్వర్యవంతులగు సంతానముకొరకు (త్వా) నిన్ను (స్వాహా) ఉత్తమ క్రియచే (ఆదిత్యవతే) సమస్త విద్యలయందు పాండిత్యవతియై (రుద్రవతే) అనేక ప్రాణుల బలము గలిగిన (ఇన్ద్రాయ) దుఃఖనాశకము నగు సంతానముకొరకు (త్వా) నిన్ను (స్వాహా) సత్యవాణిచే (అభిమాతిఘ్నే) శత్రువులను నశింపజేయు (ఇన్ద్రాయ) ఉత్తమైశ్వర్యముల నిచ్చు సంతానముకొరకు (త్వా) నిన్ను (స్వాహా) సత్యక్రియచే (సవిత్రే) సూర్యవిద్యనెరిగినట్టి (ఋభుమతే) అనేక బుద్ధిశాలురగు సఖులు గలది (విభుమతే) ఆకాశము మున్నగు విభుపదార్థముల నెరుగునది (వాజవతే) పుష్కల అన్నము గలదియునగు సంతానముకొరకు (త్వా) నిన్ను మరియు (స్వాహా) సత్యవాణిచే (బృహస్పతయే) గొప్పదైన వేదరూప వాణి రక్షకులగు (విశ్వదేవ్యావతే) సమస్త విద్వాంసుల హితకారి పదార్థములు గలిగిన సంతానమునకై (త్వా) నిన్ను గ్రహించుచున్నాను.।౮॥

భావార్థము :- ఈ మంత్రమునందును (ఉప, యచ్ఛామి) అను పదముల అనువృత్తి వచ్చియున్నది. ఏ స్త్రీపురుషులు పృథివి మున్నగు వసువుల మరియు చైత్రము మున్నగు మాసములచే తమ యైశ్వర్యములను వృద్ధిపరచుకొందురో వారు విఘ్నములను దొలగించుకొని బుద్ధిశాలురగు సంతానమును ప్రాప్తించుకొని సర్వప్రాణులను రక్షించుటకు సమర్థులగుదురు.।౮॥

8. O husband or wife, in true words, do I accept thee for the wealthy and powerful offspring. Truly do I accept thee for the erudite, self-controlled, miserykilling offspring. In truthful words, do I accept thee for the foe-killing, and affluent offspring. Truly do I accept thee for the offspring knowing the science of Sun, and befriending the wise, understanding the mighty atmosphere, and possessing stores of provisions. In true words do I accept thee for the offspring, the guardian of the Vedas, and the embodiment of noble virtues!.

౧౯౨౮. యమాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, వాయుర్దేవతా, భురిగ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౯౨౮ యమాయ త్వాఙ్గిరస్వతే పితృమతే స్వాహా।

స్వాహా ఘర్మాయ । స్వాహా ఘర్మః పిత్రే ।౯॥

ప.వి:-యమాయ, త్వా, అఙ్గిరస్వతే, పితృమత ఇతి పితృమతే, స్వాహా, స్వాహా, ఘర్మాయ, స్వాహా, ఘర్మః, పిత్రే.।౯॥

పదార్థః:-(యమాయ) న్యాయాధీశాయ (త్వా) త్వామ్ (అఙ్గిరస్వతే) విద్యుదాదివిద్యా యస్మిన్ విద్యన్తే తస్మై (పితృమతే) పితరః పాలకా విజ్ఞానినో విద్యన్తే యస్మింస్తస్మై (స్వాహా) (స్వాహా) (ఘర్మాయ) యజ్ఞాయ (స్వాహా) (ఘర్మః) యజ్ఞః (పిత్రే) పాలకాయ.॥౯॥

అన్వయః:- హే స్త్రీ పురుష వా! ఘర్మోఽహం స్వాహాఽఙ్గిరస్వతే యమాయ పితృమతే స్వాహా ఘర్మాయ స్వాహా పిత్రే త్వోపయచ్ఛామి ॥౯॥

భావార్థః:-అత్రోపయచ్ఛామీతి పదే అనువర్త్తేతే. యౌ స్త్రీపురుషౌ ప్రాణవన్న్యాయం జనకాన్ విదుషశ్చ సేవేతాం తౌ యజ్ఞవత్సర్వేషాం సుఖకరౌ స్యాతామ్ ॥౯॥

పదార్థము :-ఓ స్త్రీ లేదా పురుషుడా! (ఘర్మః) యజ్ఞమువలె ప్రకాశవంతుడనగు నేను (స్వాహా) సత్యవాణిచే (అంగిరస్వతే) విద్యుత్తు మున్నగు విద్యల జ్ఞాతలకొరకు (యమాయ) న్యాయాధీశునికొరకు (పితృమతే) రక్షకులగు జ్ఞానులతో గూడిన సంతానముకొరకు (స్వాహా) సత్యక్రియచే (ఘర్మాయ) యజ్ఞముకొరకు (స్వాహా) సత్యక్రియచే (పిత్రే) రక్షకులకొరకు (త్వా) స్వీకరించెదను.॥౯॥

భావార్థము :-ఈ మంత్రములోనూ 'ఉప, యచ్ఛామి' అను పదముల అనువృత్తి వచ్చినది. ఏ స్త్రీపురుషులు ప్రాణములవలె న్యాయమును పితరులను మరియు విద్వాంసులను సేవించుచుందురో వారు యజ్ఞమువలె నెల్లరకును సుఖకరులగుదురు.॥౯॥

౯. O husband or wife, I, resplendent like sacrifice, in true words do accept thee for the offspring, knowing the science of electricity, lover of justice, and friend of the learned. Verily do I accept thee for sacrifice. Truly do I accept thee as a protector!.

౩౮.౧౦. విశ్వా ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, అశ్వినౌ దేవతే, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునరధ్యాపకోపదేశకౌ కిం కుర్యాతామిత్యాహ. అధ్యాపకోపదేశకు లేమి చేయవలయును?

౩౮.౧౦ విశ్వా ఆశా దక్షిణసద్విశ్వాన్దేవానయాడిహ।

స్వాహాకృతస్య ఘర్మస్య మధోః పిబతమశ్వినా ॥౧౦॥

ప.వి:-విశ్వాః, ఆశాః, దక్షిణసదితి దక్షిణ+సత్, విశ్వాన్, దేవాన్, అయాట్, ఇహ, స్వాహాకృతస్యేతి స్వాహా + కృతస్య, ఘర్మస్య, మధోః, పిబతమ్, అశ్వినా.॥౧౦॥

పదార్థః :- (విశ్వాః) సర్వాః (ఆశాః) దిశః (దక్షిణసత్) యో దక్షిణే దేశే సీదతి (విశ్వాన్) సమగ్రాన్ (దేవాన్) శుభాన్ గుణాన్ విదుషో వా (అయాట్) యజేత్సఙ్గచ్ఛేత్

(ఇహ) అస్మిన్ సంసారే (స్వాహాకృతస్య) సత్యక్రియానిష్పన్నస్య (ఘర్మస్య) యజ్ఞస్య (మధోః) మధురాదిగుణయుక్తస్య (పిబతమ్) (అశ్వినా) అధ్యాపకోపదేశకౌ.॥౧౦॥

అన్వయః:- హే అశ్వినా! యథా యువామిహ స్వాహాకృతస్య ఘర్మస్య మధోరవశిష్టం భాగం పిబతం తథాఽయం దక్షిణసజ్జనో విశ్వా ఆశా విశ్వాన్దేవానయాట్ సజ్జచ్ఛేత్.॥౧౦॥

భావార్థః:- యథోపదేశకాఽధ్యాపకాః శిష్యైరన్నధ్యాపయేయుశ్చ తథైవ సర్వే సజ్జ్యేష్ఠాయుః.॥౧౦॥

పదార్థము :- (అశ్వినా) ఓ అధ్యాపక, ఉపదేశకులారా! మీరు (ఇహ) ఈ జగమునందు (స్వాహాకృతస్య) సత్యక్రియద్వారా సాధించిన (ఘర్మస్య, మధోః) మధురాది గుణములతో గూడిన యజ్ఞముయొక్క అవశేష భాగమును (పిబతమ్) పానమొనర్చుడు. అటులనే ఈ (దక్షిణసత్) వేదికపై దక్షిణభాగము [దిశ] నందు గూర్చుండునట్టి ఆచార్యుని (అయాట్) సేవ పూజనముల నొనర్చుడు.॥౧౦॥

భావార్థము :- ఏవిధముగ అధ్యాపకోపదేశకులు చదివించుట, ఉపదేశించుటలు చేయుదురో, అదే తీరున అందరును పాటించవలయును.॥౧౦॥

10. O teacher and preacher, in this world, taste ye the remnants of this pleasant well-arranged sacrifice. Let the priest seated in the south of the altar, accompany and worship the learned in all quarters!.

౧౯౨౯. దివి ధా ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, విరాడుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునః స్త్రీపురుషాః కిం కుర్యురిత్యాహ. స్త్రీపురుషు లేమి చేయవలయును ?

౧౯౨౯ దివి ధా ఇమం యజ్ఞమిమం యజ్ఞం దివి ధాః ।
స్వాహాఽగ్నయే యజ్ఞియాయ శం యజుర్భ్యః ॥౧౧॥

ప. వి:- దివి, ధాః, ఇమమ్, యజ్ఞమ్, ఇమమ్, యజ్ఞమ్, దివి, ధాః, స్వాహా, అగ్నయే, యజ్ఞియాయ, శమ్, యజుర్భ్య ఇతి యజుః + భ్యః ॥౧౧॥

పదార్థః:- (దివి) సూర్యాదిప్రకాశే (ధాః) ధేహి (ఇమమ్) గృహాశ్రమవ్యవహారోప యోగినమ్ (యజ్ఞమ్) సజ్గన్తవ్యమ్ (ఇమమ్) పరమార్థసిద్ధికరం సంన్యాసాశ్రమోప యోగినమ్ (యజ్ఞమ్) విద్వత్సంగయుక్తమ్ (దివి) విజ్ఞానప్రకాశే (ధాః) ధేహి (స్వాహా) సత్యయా క్రియయా (అగ్నయే) పావకాయ (యజ్ఞియాయ) యజ్ఞార్హాయ (శమ్) సుఖమ్ (యజుర్భ్యః) యాజకేభ్యో యజుర్వేద విభాగేభ్యో వా.॥౧౧॥

అన్వయః:-హే స్త్రీ పురుష వా! త్వం యజుర్భ్యః స్వాహాఽగ్నయే యజ్ఞియాయ దివీమం యజ్ఞం శం ధాః. దివీమం యజ్ఞం శం ధాః.॥౧౧॥

భావార్థః:-యే స్త్రీపురుషౌ బ్రహ్మచర్యేణాఽఖిలాం విద్యాసుశిక్షాం ప్రాప్య వేదరీత్యా కర్మాణ్యనుతిష్ఠే యుస్తేఽతులం సుఖం లభేరన్.॥౧౧॥

పదార్థము :- స్త్రీ లేక పురుషుడా! నీవు (యజుర్భ్యః) యజ్ఞమునొనర్చు లేక యజుర్వేదముయొక్క విభాగములనుండి (స్వాహా) సత్యక్రియతో (అగ్నయే, యజ్ఞియాయ) యజ్ఞకర్మకు దగిన అగ్నికొరకు (దివి) సూర్యాదుల ప్రకాశమునందు (ఇమమ్) ఇట్టి (యజ్ఞమ్) సాంగత్యమొనర్చదగిన గృహాశ్రమ వ్యవహారములకు ఉపయుక్తమగు యజ్ఞమును (శమ్) సుఖపూర్వకముగ (ధాః) ధారణమొనర్చి (దివి) విజ్ఞానముయొక్క ప్రకాశమునందు (ఇమమ్) ఈ పరమార్థసాధకమగు సన్న్యాసాశ్రమమునకు ఉపయోగకరమగు (యజ్ఞమ్) విద్వాంసుల సంగరూప యజ్ఞమును సుఖపూర్వకముగ (ధాః) ధారణమొనర్చుము.॥౧౧॥

భావార్థము :- స్త్రీపురుషులు బ్రహ్మచర్యముతోగూడ సకల విద్యలతోగూడిన ఉత్తమ శిక్షణను పొంది వేదోక్తముగ కర్మానుష్ఠానముల నొనర్చువారు అతులసుఖసంపదలను పొందుదురు.॥౧౧॥

11. O husband or wife, with the verses of the Yajur veda, in a nice way, in the light of the Sun, in the fire fit for yajna, perform with pleasure, the duty of domestic life. In the light of knowledge, perform with pleasure in the company of the learned, the Sanyas yajna; the giver of true spiritual knowledge!.

౧౯౩౦.అశ్వినేత్యస్య దీర్ఘతమా ఋషిః, అశ్వినా దేవతే, ఆర్చీ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరలనదే విషయము.

౧౯౩౦ అశ్వినా ఘర్మం పాతఁహార్ద్వానమహర్దివాభిరూతిభిః।
తన్త్రాయిణే నమో ద్యావాపృథివీభ్యామ్ ॥౧౨॥

ప.వి:-అశ్వినా, ఘర్మమ్, పాతమ్,హార్ద్వానమ్, అహః, దివాభిః, ఊతిభిరిత్యూతి + భిః, తన్త్రాయిణే, నమః, ద్యావాపృథివీభ్యామ్.॥౧౨॥

పదార్థః:-(అశ్వినా) సుశిక్షితౌ స్త్రీపురుషౌ (ఘర్మమ్) (పాతమ్) రక్షతమ్ (హార్ద్వానమ్) హృదం వనతి సమ్భజతి యేన తదేవ (అహః) ప్రతిదినమ్ (దివాభిః) అహర్నిశవర్తమానాభిః (ఊతిభిః) రక్షాదిభిః (తన్త్రాయిణే) తన్త్రాణి కలాశాస్త్రాణి అయితుం జ్ఞాతుం ప్రాప్తుం వా శీలం యస్య తస్మై (నమః) అన్నమ్ (ద్యావాపృథివీభ్యామ్) సూర్యాన్తరిక్షాభ్యామ్ ॥౧౨॥

అన్వయః:- హే అశ్వినా స్త్రీపురుషౌ! యువామహర్దివాభిరూతిభిస్త్రన్త్రాయిణే హార్ద్వానం ఘర్మం పాతం ద్యావాపృథివీభ్యాం తన్త్రాయిణే నమో దత్తమ్.॥౧౨॥

భావార్థః:- యథా భూమిసూర్యౌ సదా పరస్పరోపకారిణౌ సహ వర్తేతే తథా సౌహార్దేన సహితౌ సతతం స్త్రీపురుషౌ వర్తేయాతామ్.॥౧౨॥

పదార్థము :-(అశ్వినా) సుశిక్షితులగు స్త్రీపురుషులారా! మీరు (అహః) ప్రతిదినము (దివాభిః) దివారాత్రములందు వర్తమానమైయున్న (ఊతిభిః) రక్షణము మున్నగు క్రియలచే (తన్త్రాయిణే) శిల్పవిద్యా శాస్త్రముల నెరుగుట లేక ప్రాప్తించు కొనుటకై (హార్ద్వానమ్) హృదయమునందు గలిగిన జ్ఞానసంబంధ (ఘర్మమ్) యజ్ఞమును (పాతమ్) రక్షించుడు (ద్యావా పృథివీభ్యామ్) సూర్యుడు మరియు ఆకాశసంబంధముతో శిల్పశాస్త్రజ్ఞునికొరకు (నమః) అన్నము నీయుడు.॥౧౨॥

భావార్థము:- ఏవిధముగ భూమి మరియు సూర్యుడు పరస్పరము ఉపకార స్వభావముతో కలిసియుండునో, అదేవిధముగ స్త్రీ పురుషులు [పతీపత్నులు] పరస్పరము మిత్రభావముతో వర్తించ వలయును. ॥౧౨॥

12. O well educated husband and wife, protect daily the yajna, which broadens our mental vision, gives us scientific and technical knowledge, and is worth preservation day and night, in various ways. Give food and who respect to the technician who brings the Sun and atmosphere in service!.

౧౬౩౧. అపాతామిత్యస్య దీర్ఘతమా ఋషిః, అశ్వినౌ దేవతే, నిచృదుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నావిషయమే.

౧౬౩౧ అపాతామశ్వినా ఘర్మమను ద్యావాపృథివీఽ అమంస్సాతామ్।

ఇహైవ రాతయః సన్తు ॥౧౩॥

ప.వి:- అపాతామ్, అశ్వినా, ఘర్మమ్, అను, ద్యావాపృథివీ ఇతి ద్యావాపృథివీ, అమంస్సాతామ్, ఇహ, ఏవ, రాతయః, సన్తు ॥౧౩॥

పదార్థః:-(అపాతామ్) రక్షేతమ్ (అశ్వినా) సురీత్యా వర్తమానౌ స్త్రీపురుషౌ (ఘర్మమ్) గృహాశ్రమ వ్యవహారాఽనుష్ఠానమ్ (అను) ఆనుకూల్యే (ద్యావాపృథివీ) సూర్యభూమీ ఇవ (అమంసాతామ్) మన్యేతామ్ (ఇహ) అస్మిన్నాశ్రమే (ఏవ) (రాతయః) విద్యాదిసుఖదానాని (సన్తు).॥౧౩॥

అన్వయః:-హే అశ్వినా! యువాం వాయువిద్యుతావివ ఘర్మమపాతాం ద్యావాపృథివీ ఇవ ఘర్మమన్వమంసాతాం యత ఇహ రాతయ ఏవ సన్తు.॥౧౩॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యథా వాయువిద్యుతౌ భూమిసూర్యౌ సహ వర్తిత్వా సుఖాని దత్తస్తథైవ స్త్రీపురుషౌ ప్రీత్యా సహ వర్తమానౌ సర్వేభ్యోఽతులం సుఖం దద్యాతామ్.॥౧౩॥

పదార్థము :-(అశ్వినా) చక్కనిరీతిలోనుండు స్త్రీపురుషులారా! మీరు వాయువు మరియు విద్యుత్తువలె (ఘర్మమ్) గృహాశ్రమవ్యవహారముల అనుష్ఠానమును (అపాతామ్) రక్షణజేయుడు. (ద్యావాపృథివీ) భూమి సూర్యులవలె గృహాశ్రమ వ్యవహారముల యనుష్ఠానమును (అను, అమంసాతామ్) అనుమానమొనర్చుచుండుడు. అందువల్ల (ఇహ) ఈ గృహాశ్రమమందు (రాతయః) విద్యాదులచే జనించిన సుఖముల దానములు (ఏవ) మాత్రమే (సన్తు) జరుగుగాక! ॥౧౩॥

భావార్థము :-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏవిధముగా వాయువు, విద్యుత్తులు మరియు సూర్యుడు, భూమి కలిసియుండి సుఖముల నిచ్చుచుండునో అదే విధముగ, సతీపతులు ప్రేమతో గలిసియుండి అందరకు అతుల సుఖముల నీయవలెను.॥౧౩॥

13. O husband and wife, protect together the domestic life like air and lightning. Like the Sun and Earth judge together the responsibilities of the married life, whereby in this domestic life let your boons of knowledge and pleasure be bestowed on all!.

౧౯౩౨.ఇషే పిన్వస్వేత్యస్య దీర్ఘతమా ఋషిః, ద్యావాపృథివీ దేవతే,అతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౯౩౨ ఇషే పిన్వస్వోర్జే పిన్వస్వ బ్రహ్మణే పిన్వస్వ క్షత్రాయ పిన్వస్వ ద్యావా
పృథివీభ్యాం పిన్వస్వ। ధర్మాసి సుధర్మామేన్యస్మే నృమ్ణాని ధారయ
బ్రహ్మ ధారయ క్షత్రం ధారయ విశం ధారయ ॥౧౪॥

ప.వి:- ఇషే, పిన్వస్వ, ఊర్జే పిన్వస్వ, బ్రహ్మణే, పిన్వస్వ, క్షత్రాయ, పిన్వస్వ, ద్యావాపృథివీభ్యామ్, పిన్వస్వ, ధర్మ, అసి, సుధర్మేతి సు + ధర్మ, అమేని, అస్మేఽఇత్యస్మే, నృమ్ణాని, ధారయ, బ్రహ్మ ధారయ, క్షత్రమ్, ధారయ, విశమ్, ధారయ. ॥౧౪॥

పదార్థః:-(ఇషే) అన్నాద్యాయ (పిన్వస్వ) సేవస్వ (ఊర్జే) బలాద్యాయ (పిన్వస్వ) (బ్రహ్మణే) వేదవిజ్ఞానాయ పరమేశ్వరాయ వేదవిదే బ్రాహ్మణాయ వా (పిన్వస్వ) (క్షత్రాయ) రాజ్యాయ (పిన్వస్వ) (ద్యావాపృథివీభ్యామ్) భూమిసూర్యాభ్యామ్ (పిన్వస్వ) (ధర్మ) సత్యధారక (అసి) (సుధర్మ) శోభనో ధర్మో యస్య తత్సమ్బుద్ధౌ (అమేని) అహింసకః సన్. అత్ర సుపాం సులుగితి సులోపః.(అస్మే) అస్మభ్యమ్ (నృమ్ణాని) ధనాని (ధారయ) (బ్రహ్మ) వేదం బ్రాహ్మణం వా (ధారయ) (క్షత్రమ్) క్షత్రియం రాజ్యం వా (ధారయ) (విశమ్) ప్రజామ్ (ధారయ).॥౧౪॥

అన్వయః:-హే ధర్మ సుధర్మ పురుష స్త్రీ వా! త్వమమేన్యసి యేనాఽస్మే నృమ్ణాని ధారయ బ్రహ్మ ధారయ క్షత్రం ధారయ విశం ధారయ తేనేషే పిన్వస్వోర్జే పిన్వస్వ బ్రహ్మణే పిన్వస్వ క్షత్రాయ పిన్వస్వ ద్యావాపృథివీభ్యాం పిన్వస్వ.॥౧౪॥

భావార్థః:- యే స్త్రీపురుషా అహింసకా ధార్మికాః సన్తః స్వయం ధనాని విద్యాం రాజ్యం ప్రజాం చ ధృత్వాఽన్యాన్ధారయేయుస్తేఽన్నబలవిద్యారాజ్యాని ప్రాప్య భూమిసూర్యవద్భ్రష్టసుఖా జాయేరన్.॥౧౪॥

పదార్థము:-(ధర్మ) సత్యవ్రతుడా! (సుధర్మ) శ్రేష్ఠమగు ధర్మయుక్తులగు స్త్రీ లేక పురుషుడా! నీవు (అమేని) హింసాకృత్యములు లేనివాడవై (అసి) ఉన్నావు. కావున (అస్మే) మాకొరకు (నృమ్ణాని) ధనములను (ధారయ) ధరించుము (బ్రహ్మ) వేదమనెడి బ్రాహ్మణుని (ధారయ) ధారణమొనర్చుము (క్షత్రమ్) క్షత్రియుని లేక రాజ్యమును (ధారయ) ధారణమొనర్చుము (విశమ్) ప్రజలను (ధారయ) ధరించుము. కావున (ఇషే) అన్నాదులను (పిన్వస్వ) సేవించుము (ఊర్జే) బలము మున్నగువానికొరకు (పిన్వస్వ) సేవించుము (బ్రహ్మణే) వేదవిజ్ఞానము, పరమేశ్వరుడు లేక వేదజ్ఞుడగు బ్రాహ్మణునికొరకు (పిన్వస్వ) సేవనమొనర్చుము (క్షత్రాయ) రాజ్యముకొరకు (పిన్వస్వ) సేవించుము (ద్యావాపృథివీభ్యామ్) భూమి మరియు సూర్యునికొరకు (పిన్వస్వ) సేవనమొనర్చుము.॥౧౪॥

భావార్థము:- స్త్రీపురుషులు హింసారహితులు, ధర్మాత్ములునై స్వయముగ ధనము విద్య, రాజ్యము, ప్రజలను ధరించినవారలై, అన్నము, బలము, విద్య, ధనము రాజ్యములను పొంది భూమి సూర్యులవలె ప్రత్యక్షసుఖముల ననుభవించుచు ఇతరులకు సుఖములను గలిగించవలెను.॥౧౪॥

14. O husband or wife, the recipient of truth, religious. Minded, thou art free from violence, hence establish wealth for us, learn the Veda, acquire sovereignty, and preserve the subjects. Hence enjoy overflow for food, enjoy overflow for Vedic knowledge and God, enjoy overflow for energy, enjoy overflow for Vedic knowledge and God, enjoy overflow for political power, enjoy overflow for Heaven and Earth!.

౧౯౩౩.స్వాహా పూష్ణ ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, పూషాదయో లిఙ్గోక్తా దేవతాః, స్వరాడ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౩౩ స్వాహా పూష్ణే శరసే స్వాహా గ్రావభ్యః స్వాహా ప్రతిరవేభ్యః।
స్వాహా పితృభ్య ఊర్ధ్వబర్హిర్భ్యో ఘర్మపావభ్యః స్వాహా
ద్యావాపృథివీభ్యాꣳస్వాహా విశ్వేభ్యో దేవేభ్యః ॥౧౧॥

ప.వి:-స్వాహా, పూష్ణే, శరసే, స్వాహా, గ్రావభ్య ఇతి గ్రావ + భ్యః, స్వాహా, ప్రతిరవేభ్య ఇతి ప్రతి + రవేభ్యః, స్వాహా, పితృభ్య ఇతి పితృ + భ్యః, ఊర్ధ్వబర్హిర్భ్య ఇత్యూర్ధ్వ౽బర్హిః + భ్యః, ఘర్మపావభ్య ఇతి ఘర్మ + పావభ్యః, స్వాహా, ద్యావాపృథివీభ్యామ్, స్వాహా, విశ్వేభ్యః, దేవేభ్యః.॥౧౧॥

పదార్థః :-(స్వాహా) సత్యా క్రియా (పూష్ణే) పుష్టికారకాయ (శరసే) హింసకాయ (స్వాహా) సత్యా వాక్ (గ్రావభ్యః) గర్జకేభ్యో మేఘేభ్యః. గ్రావేతి మేఘ నా...నిఘం ౧ ౧౦. (స్వాహా) (ప్రతిరవేభ్యః) యే రవాన్ ప్రతిరువన్తి శబ్దాయన్తే తేభ్యః (స్వాహా) (పితృభ్యః) పాలకేభ్య ఋతవ ఇవ వర్తమానేభ్యః (ఊర్ధ్వబర్హిర్భ్యః) ఊర్ధ్వముత్కృష్టం బర్హిర్వర్ధనం యేభ్యస్తేభ్యః (ఘర్మపావభ్యః) ఘర్మేణ యజ్ఞేన పవిత్రీకర్తృభ్యః (స్వాహా) (ద్యావాపృథివీభ్యామ్) సూర్యాన్తరిక్షాభ్యామ్ (స్వాహా) (విశ్వేభ్యః) సమగ్రేభ్యః (దేవేభ్యః) దివ్యేభ్యో పృథివ్యాదిభ్యో విద్వద్భ్యో వా.॥౧౧॥

అన్వయః:-స్త్రీపురుషైః పూష్ణే శరసే స్వాహా ప్రతిరవేభ్యః స్వాహా గ్రావభ్యః స్వాహోర్ధ్వ బర్హిర్భ్యో ఘర్మపావభ్యః పితృభ్యః స్వాహా ద్యావాపృథివీభ్యాం స్వాహా విశ్వేభ్యో దేవేభ్యశ్చ స్వాహా సదా ప్రయోజ్యా.॥౧౧॥

భావార్థః:-స్త్రీపురుషైః సత్యేన విజ్ఞానేన సత్యయా క్రియయేదృశః పురుషార్థః కర్తవ్యో యేన విశ్వం పుష్టమానన్దితం స్యాత్.॥౧౧॥

పదార్థము :- స్త్రీ పురుషులెట్లుండవలయు నన (పృాష్ణే) పుష్టికారకులు (శరసే) హింసకులకొరకు (స్వాహా) సత్యక్రియ, అనగా అధర్మమునుండి తప్పించుటకు ఉపాయము (ప్రతిరవేభ్యః) శబ్దమునకు ప్రతిశబ్దము నొనర్చువారలకొరకు (స్వాహా) సత్యవాణి (గ్రావభ్యః) గర్జించునట్టి మేఘములకొరకు (స్వాహా) సత్యక్రియ (ఊర్ధ్వ బర్హిర్భ్యః) ఉత్తమ కక్షలవరకు వృద్ధియైన (ఘర్మపావభ్యః) యజ్ఞములచే ప్రపంచమును పవిత్రపరచువారు (పితృభ్యః) రక్షకములగు ఋతువులవలె వర్తమానమైయున్న సజ్జనుల కొరకు (స్వాహా) సత్యవాణి (ద్యావాపృథివీభ్యామ్) సూర్యుడు మరియు ఆకాశములకొరకు (స్వాహా) సత్యక్రియ (విశ్వేభ్యః) సమస్త (దేవేభ్యః) పృథివ్యాదుల లేక విద్వాంసులకొరకు (స్వాహా) సత్యక్రియ లేక సత్యవాణిని సదా ప్రయోగించవలెను.॥౧౫॥

భావార్థము :- స్త్రీ పురుషులు సత్యవిజ్ఞానము, సత్యక్రియలద్వారా పురుషార్థపరులై సకల ప్రాణులకు పుష్టి మరియు ఆనందమును గలిగించవలయును.॥౧౫॥

15. Husband and wife should try to save powerful, violent persons from irreligious acts. They should respect the pupils who repeat the utterances of their preceptor They should receive gladly the thundering clouds. They should respect the highly cultured people, who purify the world with sacrifice, and like seasons protect us. They should use respectful words for ladies and gentlemen dignified like the sun and Earth. They should always speak the truth to all the learned people.

౧౬౩౪.స్వాహా రుద్రాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, రుద్రాదయో దేవతాః, భురిగతిధృతిశ్ఛన్దః, షడ్జః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౬౩౪ స్వాహా రుద్రాయ రుద్రహూతయే స్వాహా సం జ్యోతిషా జ్యోతిః।
అహః కేతునా జుషతాం సుజ్యోతిర్జ్యోతిషా స్వాహా। రాత్రిః కేతునా
జుషతాం సుజ్యోతిర్జ్యోతిషా స్వాహా। మధు హుతమిన్ద్రతమేఽ
అగ్నావశ్యామ తే దేవ ఘర్మ నమస్తేఽఅస్తు మా మా హింసీః॥ ౧౬॥

ప.వి:- స్వాహా, రుద్రాయ, రుద్రహూతయ ఇతి రుద్ర + హూతయే, స్వాహా, సమ్, జ్యోతిషా, జ్యోతిః, అహరిత్యహః, కేతునా, జుషతామ్, సుజ్యోతిరితి, సు + జ్యోతిః,

జ్యోతిషా, స్వాహా, రాత్రిః, కేతునా, జుషతామ్, సుజ్యోతిరితి సు + జ్యోతిః, జ్యోతిషా, స్వాహా, మధు, హుతమ్, ఇన్ద్రతమ ఇతీన్ద్ర + తమే, అగ్నౌ, అశ్యామ, తే, దేవ, ఘర్మ, నమః, తే, అస్తు, మా, మా, హిꣳసీః ॥౧౬॥

పదార్థః:- (స్వాహా) (రుద్రాయ) జీవాయ (రుద్రహూతయే) రుద్రాః ప్రాణా జీవా వా హూయన్తే స్తూయన్తే యేన తస్మై (స్వాహా) (సమ్) (జ్యోతిషా) ప్రకాశేన (జ్యోతిః) ప్రకాశమ్ (అహః) దినమ్ (కేతునా) ప్రజ్ఞయా. కేతురితి ప్రజ్ఞానా...నిఘం. 3.౯ (జుషతామ్) సేవతామ్ (సుజ్యోతిః) శోభనం విద్యాదిసద్గుణప్రకాశమ్ (జ్యోతిషా) సత్యవిద్యోపదేశరూపప్రకాశేన (స్వాహా) (రాత్రిః) రాత్రిమ్. అత్ర విభక్తివ్యత్యయః (కేతునా) సంకేతరూపచిహ్నేన (జుషతామ్) (సుజ్యోతిః) ధర్మాదిసద్గుణప్రకాశమ్ (జ్యోతిషా) మననాదిరూపప్రకాశేన (స్వాహా) (మధు) మధురాదిగుణయుక్తం ఘృతాది (హుతమ్) వహ్నౌ ప్రక్షిప్తమ్ (ఇన్ద్రతమే) అతిశయేనైశ్వర్యకారకే విద్యుద్రూపే (అగ్నౌ) పావకే (అశ్యామ) ప్రాప్నుయామ (తే) తుభ్యమ్ (దేవ) విద్వన్ (ఘర్మ) ప్రకాశమాన (నమః) (తే) (అస్తు) (మా) నిషేధే (మా) మామ్ (హింసీః) హింస్యాః.॥౧౬॥

అన్వయః:- హే స్త్రీ పురుష వా! భవతి భవన్వా కేతునా రుద్రాయ రుద్రహూతయే స్వాహా జ్యోతిషా జ్యోతిః స్వాహా జ్యోతిషా సుజ్యోతిరహః స్వాహా సంజుషతామ్. కేతునా జ్యోతిషా సుజ్యోతిః రాత్రీ రాత్రిం స్వాహా జుషతామ్. హే దేవ ఘర్మ! యేన త ఇన్ద్రతమేఽగ్నౌ మధు హుతమశ్యామ తే నమోఽస్తు త్వం మా మా హింసీః.॥౧౬॥

భావార్థః:-మనుష్యైః ప్రాణానాం జీవనస్య సమాజస్య చ రక్షణాయ విజ్ఞానేన కర్మాణ్యహో రాత్రశ్చ యుక్త్వా సేవనీయః ప్రతిదినం ప్రాతః సాయం కస్తూర్యాదిసుగన్ధియుక్తం ఘృతం వహ్నౌ హుత్వా వాయ్వాదిశుద్ధిద్వారా నిత్యం మోదనీయమ్.॥౧౬॥

పదార్థము :- ఓ స్త్రీ లేక పురుషుడా! నీవు (కేతునా) బుద్ధిచే (రుద్రహూతయే) ప్రాణముల లేక జీవుల స్తుతినొనర్చునట్టి (రుద్రాయ) జీవునికొరకు (స్వాహా) సత్యవాణితో (జ్యోతిషా) ప్రకాశముతోగూడ (సుజ్యోతిః) ప్రకాశమును (స్వాహా) సత్యక్రియతోగూడిన (జ్యోతిషా) సత్యవిద్యల ఉపదేశరూప ప్రకాశముతో గూడ (సుజ్యోతిః) ఉత్తమ విద్యాదుల సద్గుణముల ప్రకాశము మరియు (అహః) దినము [పగలు] ను (స్వాహా) సత్యక్రియచే (సమ్, జుషతామ్) చక్కగా సేవించుము. (కేతునా) సంకేతరూప చిహ్నము, మరియు (జ్యోతిషా) మననము మున్నగు ప్రకాశములతోగూడ (సుజ్యోతిః) ధర్మాదిరూప సద్గుణముల ప్రకాశము,

మరియు (రాత్రిః) రాత్రిని (స్వాహా) సత్యక్రియచే (జుషతామ్) సేవించుడు (ఘర్మ) ప్రకాశవంతుడవగు నో (దేవ) విద్వాంసా! ఎయ్యది (తే) నీకొరకు (ఇన్ద్రతమే) అతిశయ ఐశ్వర్యములకు హేతువగు విద్యుత్తురూప (అగ్నౌ) అగ్నియందు (హుతమ్) హోమమొనర్చిన (మధు) మాధుర్యము మున్నగు గుణములతో గూడిన ఘృతాది పదార్థములు ఘ్రాణము [నాసికము] ద్వారా (అశ్యామ) ప్రాప్తించునో అట్టి (తే) నీకొరకు (నమః) నమస్కారము (అస్తు) ప్రాప్తించుగాక! నీవు (మా) నన్ను (మా హింసీః) హింసించకుము.॥౧౬॥

భావార్థము:-మానవులు ప్రాణుల జీవముల మరియు సమాజరక్షణకై విజ్ఞానముతోగూడ కర్మను రాత్రింబవళ్లు సంయుక్తపరచి సేవించవలయును. మరియు ప్రతిదినము ప్రాతఃసాయంకాలములందు కస్తూరి మున్నగు సుగంధిత ద్రవ్యములతో శుద్ధఘృతమును అగ్నియందు హోమమొనర్చి, వాయువు మున్నగు వాని శుద్ధిద్వారా నిత్యము ఆనందితులై యుండవలెను.॥౧౬॥

16. O husband or wife, for the soul that wisely extols the life breaths, let light combine with light in a righteous manner. Spend the day rightly combining the light of knowledge with the light of noble qualities!.

Wisely spend the night, rightly combining the light of contemplation with the light of noble religious qualities. May we enjoy through smell the sweet butter oblations put in the higly blazing fire. O Supreme God, I bow unto Thee. Let not Thou injure me!.

౧౬౩౭. అభీమమిత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్నిర్దేవతా, నిచృదతిశక్వరీ ఛన్దః, పఞ్చమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౬౩౭ అభీమం మహిమా దివం విప్రో బభూవ సప్రథాః। ఉత శ్రవసా

పృథివీం సం సీదస్వ మహాఀ ౨॥౨ అసి రోచస్వ దేవవీతమః।

వి ధూమమగ్నే అరుషం మియేధ్య సృజ ప్రశస్త దర్శతమ్ ॥౧౭॥

ప.వి:-అభి, ఇమమ్, మహిమా, దివమ్, విప్రః, బభూవ, సప్రథా ఇతి స + ప్రథాః, ఉత, శ్రవసా, పృథివీమ్, సమ్, సీదస్వ, మహాన్, అసి, రోచస్వ, దేవవీతమ ఇతి దేవ + వీతమః, వి, ధూమమ్, అగ్నే, అరుషమ్, మియేధ్య, సృజ, ప్రశస్త, దర్శతమ్ ॥౧౭॥

పదార్థః:-(అభి) ఆభిముఖ్యే (ఇమమ్) (మహిమా) (దివమ్) అవిద్యాగుణప్రకాశమ్ (విప్రః) మేధావీ (బభూవ) భవతి (సప్రథాః) సుకీర్తిప్రఖ్యాతియుక్తః (ఉత) అపి (శ్రవసా)

శ్రవణేనాఽన్నేన వా (పృథివీమ్) భూమిమ్ (సమ్) (సీదస్వ) సమ్యగాస్స్వ (మహాన్) (అసి) (రోచస్వ) అభితః ప్రీతో భవ (దేవవీతమః) యో దేవాన్ దివ్యాన్ గుణాన్ విదుషో వేతి వ్యాప్నోతి ప్రాప్నోతి సోఽతిశయితః (వి) (ధూమమ్) (అగ్నే) అగ్నిరివ ప్రకాశమాన విద్వన్! (అరుషమ్) ఆరక్తరూపవిశిష్టమ్ (మియేధ్య) దుష్టానాం ప్రక్షేపణశీల! (సృజ) సర్జయ (ప్రశస్త) (దర్శతమ్) దర్శనీయమ్.॥౧౭॥

అన్వయః:-హే ప్రశస్త మియేధ్యాఽగ్నే మహిమా సప్రథా విప్రస్త్వమిమం దివమభి బభూవ. ఉతాపి శ్రవసా పృథివీం సం సీదస్వ యతో దేవవీతమో మహానసి తస్మాద్రోచస్వారుషం దర్శతం ధూమం విసృజ. ॥౧౭॥

భావార్థః :- అయమేవ మనుష్యాణాం మహిమా యత్ బ్రహ్మచర్యేణ విద్యాం ప్రాప్య, సర్వత్ర విస్తార్య, శుభానాం గుణానాం ప్రచారం కృత్వా సృష్టివిద్యామున్నయన్తి.॥౧౭॥

పదార్థము :-(ప్రశస్త) ప్రశంసనీయుడవు (మియేధ్య) దుష్టులను దూరమొనర్చువాడవునగు (అగ్నే) అగ్నివలె ప్రకాశమానుడవు, తేజోవంతుడవునగు నో విద్వాంసా! (మహిమా) విశిష్టమగు ఉత్తమ మహాగుణములుగల (సప్రథాః) ప్రసిద్ధ ఉత్తమ కీర్తిగల (విప్రః) బుద్ధిశాలివగు నీవు (ఇమమ్) ఇట్టి (దివమ్) అవిద్య మున్నగు గుణములు గలవారలను (అభి, బభూవ) తిరస్కరించుచున్నావు (ఉత) మరియు (శ్రవసా) వినుటద్వారా లేక అన్నముతోగూడ (పృథివీమ్) భూమిపై (సమ్, సీదస్వ) చక్కగా కూర్చుండుము (దేవవీతమః) దివ్యగుణముల లేక విద్వాంసులను అతిగా పొందువాడవు (మహాన్) మహాత్ముడవునై (అసి) ఉన్నావు. కావున (రోచస్వ) అన్ని వైపులనుండి ప్రసన్నుడవగుము. మరియు (అరుషమ్) కొద్దిపాటి ఎరుపువర్ణముగల దీనిచేతనే (దర్శతమ్) చూడదగిన (ధూమమ్) ధూమము [పొగ]ను హోమముద్వారా (వి,సృజ) విశేషముగా నుత్పన్నమొనర్చుము.॥౧౭॥

భావార్థము :-ఎవరు బ్రహ్మచర్యముతోగూడ సకల విద్యలను పొంది, సర్వత్ర వ్యాపింపజేసి శుభగుణములను ప్రచారమొనర్చుచు సృష్టివిద్యను అభివృద్ధిపరచుచుందురో అట్టి మనుష్యులే మహిమాన్వితులని తెలియవలెను.॥౧౭॥

17. O learned person, famous, chastiser of the wicked, majestic, possessing far-spread glory, and wise, thou condemnest the spread of ignorance. Seat thee well on earth with plenty to eat. Thou art mighty. Be happy, thou best entertainer of the learned. Loosen through Homa the smoke ruddy and beautiful to see!.

౧౯౩౬ యా త ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా; భురిగాకృతిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునః స్త్రీపురుషాః కిం కుర్యురిత్యాహ.

స్త్రీపురుషు లేమి చేయవలయును?

౧౯౩౬ యా తే ఘర్మ దివ్యా శుగ్యా గాయత్ర్యాꣳహవిర్ధానే। సా త ఆ
ప్యాయతాన్నిష్ట్యాయతాన్తస్యై తే స్వాహా। యా తే ఘర్మాన్తరిక్షే శుగ్యా
త్రిష్టుబ్యాగ్నీధ్రే। సా త ఆ ప్యాయతాన్నిష్ట్యాయతాన్తస్యై తే స్వాహా।
యా తే ఘర్మ పృథివ్యాꣳ శుగ్యా జగత్యాꣳ సదస్యా।
సా త ఆ ప్యాయతాన్నిష్ట్యాయతాన్తస్యై తే స్వాహా ॥౧౮॥

ప.వి:- యా, తే, ఘర్మ, దివ్యా, శుక్, యా, గాయత్ర్యామ్, హవిర్ధాన ఇతి హవిః + ధానే, సా, తే, ఆ, ప్యాయతామ్, నిః, స్త్యాయతామ్, తస్యై, తే, స్వాహా, యా, తే, ఘర్మ, అన్తరిక్షే, శుక్, యా, త్రిష్టుభి, త్రిస్తుభీతి త్రి + స్తుభి, ఆగ్నీధ్రే, సా, తే, ఆ, ప్యాయతామ్, నిః, స్త్యాయతామ్, తస్యై, తే, స్వాహా, యా, తే, ఘర్మ, పృథివ్యామ్, శుక్, యా, జగత్యామ్, సదస్యా, సా, తే, ఆ, ప్యాయతామ్, నిః, స్త్యాయతామ్, తస్యై, తే, స్వాహా ॥౧౮॥

పదార్థః :-(యా) (తే) (ఘర్మ) ప్రకాశాత్మన్ (దివ్యా) దివ్యేషు గుణేషు భవా (శుక్) శోచన్తి విచారయన్తి యయా సా (యా) (గాయత్ర్యామ్) గాయతో రక్షికాయాం విద్యాయామ్ (హవిర్ధానే) హవిషాం ధారణే (సా) (తే) తవ (ఆ) (ప్యాయతామ్) సర్వతో వర్ధతామ్ (నిః) నితరామ్ (స్త్యాయతామ్). అత్ర వ్యత్యయేనాత్మనేపదమ్. సంహతా భవన్తు (తస్యై) (తే) తుభ్యమ్ (స్వాహా) ప్రశంసితా వాక్ (యా) (తే) తవ (ఘర్మ) దినమివ విశాలవిద్యా (అన్తరిక్షే) ఆకాశే (శుక్) సూర్యస్యేవ ప్రదీప్తిః (యా) (త్రిష్టుభి) త్రిష్టుభ్ నిర్మితే ఽర్థే (ఆగ్నీధ్రే) అగ్నీధః శరణే (సా) (తే) తవ (ఆ) (ప్యాయతామ్) (నిః) (స్త్యాయతామ్) (తస్యై) (తే) (స్వాహా) (యా) (తే) తవ (ఘర్మ) విద్యుతః ప్రకాశ ఇవ వర్తమాన (పృథివ్యామ్) భూమౌ (శుక్) ప్రదీప్తిః (యా) (జగత్యామ్) జగదన్వితాయాం సృష్టౌ (సదస్యా) సదసి సభాయాం భవా (సా)(తే) తవ (ఆ) (ప్యాయతామ్) (నిః) (స్త్యాయతామ్) (తస్యై) (తే) (స్వాహా) సత్యవిద్యా.॥౧౮॥

అన్వయః:- హే ఘర్మ విద్వన్ విదుషి వా! యా తే గాయత్ర్యాం హవిర్ధానే శుగ్యా చ దివ్యా వర్తతే సా త ఆప్యాయతాం నిష్ట్యాయతాం తస్యై తే స్వాహా స్యాత్. హే ఘర్మ! యా తేఽన్తరిక్షే శుగ్యా ఆగ్నీధ్రే త్రిష్టుభి శుగస్తి సా త ఆప్యాయతాం నిష్ట్యాయతాం తస్యై తే స్వాహా. హే ఘర్మ! యా తే పృథివ్యాం యా సదస్యా జగత్యాం శుగస్తి సా త ఆప్యాయతాం నిష్ట్యాయతాం తస్యై తే స్వాహా భవతు.॥౧౮॥

భావార్థః:- యే స్త్రీ పురుషా దివ్యాం క్రియాం శుద్ధాముపాసనాం పవిత్రం విజ్ఞానం చ ప్రాప్య ప్రకాశన్తే త ఏవ మనుష్యజన్మఫలాపన్నా భవన్తి. అన్యానపి తథైవ కుర్యుః.॥౧౮॥

పదార్థము:-(ఘర్మ) ప్రకాశవంతుడవగు ఓ విద్వాంసుడా! లేక విదుషీరత్నమా! (యా) ఏ (తే) నీయొక్క (గాయత్ర్యామ్) చదువునట్టివారి రక్షకమగు విద్య మరియు (హవిర్ధానే) హోమమొనర్పదగు పదార్థములను ధరించుటయందు (శుక్) ఆలోచనాసాధనరూపమగు క్రియ మరియు (యా) ఎయ్యది (దివ్యా) దివ్యగుణములతో గూడిన క్రియగలదో (సా) అది (తే) నిన్ను (ఆ, ప్యాయతామ్) అన్నివైపులనుండి వృద్ధిపరచుగాక! మరియు (నిః, ష్ట్యాయతామ్) నిరంతరము సంయుక్తముగుగాక! (తస్యై) అట్టి క్రియ (తే) నీకొరకు (స్వాహా) ప్రశస్త వాణియగుగాక! (ఘర్మ) పగటివలె ప్రకాశవంతమగు విద్యగలపురుషుడా! లేక మహిళా (యా) ఏది (తే) నీయొక్క (అన్తరిక్షే) ఆకాశవిషయములో (శుక్) సూర్యుని దీప్తివలె విమానాదుల గమన క్రియగలదో మరియు (యా) ఎయ్యది (ఆగ్నీధ్రే) అగ్నియొక్క ఆశ్రయమందు మరియు (త్రిష్టుభి) త్రిష్టుప్ ఛందస్సునుండి వచ్చిన అర్థమునందు ఆలోచనారూప క్రియగలదో (సా) అది (తే) నీకొరకు (ఆ, ప్యాయతామ్) పెంపొందుగాక! మరియు (ని, ష్ట్యాయతామ్) నిరంతరము సంయుక్తముగుగాక! (తస్యై) అట్టి క్రియ (తే) నీకొరకు (స్వాహా) సత్యవాణియగుగాక! (ఘర్మ) విద్యుత్ప్రకాశమువలెనున్న స్త్రీ లేదా పురుషుడా! (యా) ఎయ్యది (తే) నీయొక్క (పృథివ్యామ్) భూమిపై మరియు (యా) ఎయ్యది (సదస్యా) సభయందు జరిగిన (జగత్యామ్) చేతన ప్రజాయుక్త సృష్టియందు (శుక్) ప్రకాశయుక్త క్రియగలదో (సా) అది (తే) నీకొరకు (ఆ, ప్యాయతామ్) వృద్ధి చెందునుగాక! మరియు (నిః, ష్ట్యాయతామ్) నిరంతరము సంబద్ధముగుగాక! (తస్యై) అట్టి క్రియ (తే) నీకొరకు (స్వాహా) సత్యవాణియగుగాక! ॥౧౮॥

భావార్థము :- ఏ స్త్రీపురుషులు దివ్యక్రియలు, శుద్ధమగు ఉపాసన, పవిత్ర విజ్ఞానమును పొంది ప్రకాశవంతులగుదురో అట్టివారే మనుష్యజన్మను సాఫల్యమొనర్చుకొనువారై యుందురు. అట్టివా రితరులను గూడ తమవంటివారిగా నొనర్పవలెను.॥౧౮॥

18. O learned husband or wife, may thy meditation and divine contemplation for preserving the knowledge of the pupils, and the provisions of the yajna increase and be ever accomplished. True speech for that act and thee!.

O husband or wife bright like the day, that flight of thine in the air, with the help of electricity as expounded in Trishtup, may increase and be accomplished. True speech for that act and thee!.

O husband or wife, lustrous like electricity, that shining performance of thine on the Earth, in the Assembly, or amongst the people, may increase and be accomplished. True speech for that performance and thee!.

౧౯౩౮. క్షత్రస్యేత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, నిచృదుపరిష్టాద్బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

అథ రాజప్రజే కిం కుర్యాతామిత్యాహ. రాజు, ప్రజలు ఏమి చేయవలయును?

౧౯౩౮ క్షత్రస్య త్వా పరస్పాయ బ్రహ్మణస్తన్వం పాహి।

విశస్త్వా ధర్మణా వయమను క్రామామ సువితాయ నవ్యసే ॥౧౯॥

ప.వి:- క్షత్రస్య, త్వా, పరస్పాయ, పరః పాయేతి పరః + పాయ, బ్రహ్మణః, తన్వమ్, పాహి, విశః, త్వా, ధర్మణా, వయమ్, అను, క్రామామ, సువితాయ, నవ్యసే ॥౧౯॥

పదార్థః :-(క్షత్రస్య) రాజన్యకులస్య రాష్ట్రస్య వా (త్వా) త్వామ్ (పరస్పాయ) యేన పరానన్యాన్ పాతి తస్మై (బ్రహ్మణః) బ్రహ్మవిదః (తన్వమ్) శరీరమ్ (పాహి) (విశః) మనుష్యాదిప్రజాః. విశ ఇతి మనుష్యనా.. నిఘం. ౨.౩ (త్వా) త్వామ్ (ధర్మణా) ధర్మేణ (వయమ్) (అను) (క్రామామ) అనుక్రమేణ గచ్ఛేమ (సువితాయ) ఐశ్వర్యప్రాప్తయే (నవ్యసే) అతిశయేన నవీనాయ.॥౧౯॥

అన్వయః :-హే రాజన్! రాజ్ఞి వా! త్వం పరస్పాయ క్షత్రస్య బ్రహ్మణస్త్వా తన్వం పాహి యథా వయం నవ్యసే సువితాయ ధర్మణాఽనుక్రామామ తథైవ ధర్మేణ వర్తమానం త్వా విశోఽనుగచ్ఛన్తు.॥౧౯॥

భావార్థః :-రాజ్ఞా రాజపురుషైశ్చ ధర్మేణ విదుషః ప్రజాశ్చ సంరక్షణీయాః. ఏవం ప్రజాభీ రాజపురుషైశ్చ రాజా సదా సంరక్షణీయః. ఏవం న్యాయవినయాభ్యాం వర్తిత్వా రాజప్రజే నూతనమైశ్వర్యమున్నయేతామ్.॥౧౯॥

పదార్థము :- ఓ రాజా! లేదా రాణీ! నీవు (పరస్పాయ) ఏ కర్మలద్వారా ఇతరుల రక్షణ జరుగునో దానికొరకు (క్షత్రస్య) క్షత్రియవంశము లేక రాజ్యమును మరియు (బ్రహ్మణః) వేదవిదులగు బ్రాహ్మణకుల సంబంధమగు (త్వా) నీయొక్క (తన్వమ్) శరీరమును (పాహి) రక్షణ యొనర్చుము. ఎట్లు (వయమ్) మేము (నవ్యసే) నవీనమగు (సువితాయ) ఐశ్వర్యప్రాప్తికై (ధర్మణా) ధర్మముతోగూడ (అను క్రామామ) అనుకూలముగ నడతుమో, అదేవిధముగ ధర్మముతో వర్తించు (త్వా) నీకును అనుకూలముగ (విశః) ప్రజలు నడచుకొందురు గాక! ॥౧౯॥

భావార్థము :- రాజు రాజపురుషులు ధర్మయుక్తముగ విద్వాంసులను మరియు ప్రజలను రక్షించు చుండవలయును. అదేవిధముగ ప్రజలు రాజపురుషులను మరియు రాజును సదా రక్షించుచుండ వలెను. ఈవిధముగ న్యాయ, వినయములచే వర్తించుచు రాజు మరియు ప్రజలు నవీన నవీన ఐశ్వర్యములను ఉన్నతి నొందించుట యోగ్యమైయుండును.॥౧౯॥

19. O King, guard the body of the Kshatriya and Brahmana for affording protection to others, Just as we follow thee for acquiring new supremacy, so let thy subjects follow thee in a spirit of devotion!.

౧౯౩౮ చతుఃస్రక్తిరిత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతాః, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ. మానవు లేమి చేయవలయును?

౧౯౩౮ చతుః స్రక్తిర్నాభిర్ఋతస్య సప్రథాః స నో విశ్వాయుః సప్రథాః స నః సర్వాయుః సప్రథాః। అప ద్వేషో అప హ్వరో ఽన్యవ్రతస్య సశ్చిమ॥౨౦॥

ప.వి:- చతుఃస్రక్తిరితి చతుః + స్రక్తిః, నాభిః, ఋతస్య, సప్రథా ఇతి స+ ప్రథాః, సః, నః, విశ్వాయురితి విశ్వ+ఆయుః, సప్రథా ఇతి స + ప్రథాః, సః, నః, సర్వాయురితి సర్వ + ఆయుః, సప్రథా ఇతి స + ప్రథాః, అప, ద్వేషః, అప, హ్వరః, అన్యవ్రతస్యేత్యన్య + వ్రతస్య, సశ్చిమ.॥౨౦॥

పదార్థః:-(చతుఃస్రక్తిః) చతురస్రా (నాభిః) నాభిరివ (ఋతస్య) సత్యస్వరూపస్య (సప్రథాః) విస్తారేణ సహ వర్తమానః (సః) (నః) అస్మాన్ (విశ్వాయుః) సర్వమాయుర్యస్య (సప్రథాః) విస్తారేణ సహ వర్తమానః (సః) (నః) అస్మాన్ (సర్వాయుః) విస్తారేణ సహ వర్తమానః (సః) (నః) అస్మాన్ (సర్వాయుః) సమ్పూర్ణజీవనమ్ (సప్రథాః) విస్తీర్ణసుఖః (అప) దూరీకరణే (ద్వేషః) యే ద్విషన్తి తాన్ (అప) (హ్వరః) యే హ్వరన్తి కుటిలం గచ్ఛన్తి తాన్ (అన్యవ్రతస్య) అన్యేషాం పాలనే వ్రతం శీలం యస్య తస్య (సశ్చిమ) దూరే ప్రాప్నుయామ గమయేమ వా.॥౨౦॥

అన్వయః:- హే మనుష్యా! యథా చతుఃస్రక్తిర్నాభిరివ సప్రథా అన్యవ్రతస్యర్తస్య పరమాత్మనః సేవాం కరోతి స సప్రథా విశ్వాయుర్నోఽస్మాన్ బోధయతు స సప్రథాః

సర్వాయుర్నః పరమేశ్వరవిద్యాం గ్రాహయతు యేన వయం ద్వేషోపసశ్చిమ హ్వారో ఉప సశ్చిమ తథా యూయమపి కురుత.॥౨౦॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా! యథా ప్రాప్తరసా నాభీ రసముత్పాద్య సర్వాన్ శరీరావయవాన్ పుష్ణాతి తథా సేవితా విద్వాంస ఉపాసితః పరమేశ్వరశ్చ ద్వేషం కుటిలతాదిదోషాంశ్చ నివార్య సర్వాన్ జీవాన్ సంరక్షతీతి మత్వా తేషాం తస్య చ సతతం సేవా కార్యా.॥౨౦॥

పదార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ (చతుః, స్రక్తిః) చతుష్కోణములుగల (నాభిః) నాభి మధ్య మార్గమువలె నిష్పక్షికుడు (సప్రథాః) విస్తారవర్తనుడగు సత్పురుషుడు (అన్యవ్రతస్య) ఇతరలోకముల నన్నిటిని రక్షించు స్వభావముగల (ఋతస్య) సత్యస్వరూపుడగు పరమేశ్వరుని సేవించునో (సః) ఆతడే (సప్రథాః) విస్తృత కార్యముల నొనర్చువాడు (విశ్వాయుః) సంపూర్ణాయుష్యము గలవాడు (నః) మాకు బోధనొనర్చుగాక! (సః) ఆతడు (సప్రథాః) అధిక సుఖవంతుడు (సర్వాయుః) దీర్ఘాయువుగలవాడు (నః) మాకు పరమేశ్వర సంబంధ విద్యను గ్రహింపజేయుగాక! దానివల్ల మేము (ద్వేషః) ద్వేషించు శత్రువులను (అపసశ్చిమ) దూరము తరిమివేయుదుముగాక! మరియు ఎట్లు (హ్వారః) కుటిలాత్ములను (అప) వేరుచేయుదుమో, అదేవిధముగ మీరును యొనర్చుడు.॥౨౦॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఏవిధముగ రసమును పొందిన నాభి రసమునుత్పన్నపరచి శరీరావయవములను పుష్టివంతమొనర్చునో, అదేవిధముగ సేవించబడిన విద్వాంసులు లేక ఉపాసించబడిన పరమేశ్వరుడు ద్వేషము మరియు కుటిలత్వము మున్నగు దోషములను నివృత్త మొనర్పజేసి సకల ప్రాణుల రక్షణనొనర్చెదరో లేక ఒనర్చునో అట్టి విద్వాంసులను లేదా ఆ పరమేశ్వరుని నిరంతరము సేవించవలయును.॥౨౦॥

20. A godly person, like the four-cornered navel, serves in abundance, God, the Protector of the world and True in nature. May he, full of age and engagements teach us. May he, advanced in age and happiness instruct us in the knowledge God, so that we may whun the hateful enemies, and cast aside the crooked persons.

౧౯౩౯. ఘర్మైతదిత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే చెప్పెను.

౧౯౩౯ ఘర్మైతత్తే పురీషం తేన వర్ధస్వ చా చ ప్యాయస్వ।

వర్ధిషీమహి చ వయమా చ ప్యాసిషీమహి ॥౨౧॥

ప.వి:- ఘర్మ, ఏతత్, తే, పురీషమ్, తేన, వర్ధస్వ, చ, ఆ, చ, ప్యాయస్వ, వర్ధిషీమహి, చ, వయమ్, ఆ, చ, ప్యాసిషీమహి.॥౨౧॥

పదార్థః :-(ఘర్మ) పూజనీయతమ! (ఏతత్) (తే) తవ (పురీషమ్) వ్యాపనం పాలనం వా (తేన) (వర్ధస్వ) (చ) (ఆ) (చ) (ప్యాయస్వ) పుష్టేణ (వర్ధిషీమహి) పూర్ణాం వృద్ధిం ప్రాప్నుయామ (చ) (వయమ్) (ఆ) (చ) (ప్యాసిషీమహి) సర్వతో వర్ధేమ.॥౨౧॥

అన్వయః:- హే ఘర్మ సర్వతః ప్రకాశమయ జగదీశ్వర! విద్వన్ వా! యదేతత్తే పురీషమస్తి తేన త్వం వర్ధస్వ చాఽన్యాన్ వర్ధయ స్వయమాప్యాయస్వాఽన్యాంశ్చ పోషయ తవ కృపయా శిక్షయా వా, యథా వయం వర్ధిషీమహి తథా చాఽన్యాన్ వయం వర్ధయేమ, యథా చ వయమాప్యాసిషీమహి తథాఽ న్యాన్ సమన్తతః పోషయేమ తథా యూయమపి కురుత.॥౨౧॥

భావార్థః:-అత్ర శ్లేషవాచకలుప్తోపమాలఙ్కారౌ. హే మనుష్యా! యథేశ్వరేణ సర్వత్రాభివ్యాప్తేన సర్వం రక్ష్యతే పోష్యతే చ తథైవ వర్ధమానైః పుష్టైరస్మాభిః సర్వే జీవా వర్ధనీయాః పోషణీయాశ్చ.॥౨౧॥

పదార్థము :-(ఘర్మ) అత్యంత పూజనీయుడవు, అన్నివైపులనుండి ప్రకాశమయుడవునగు నో జగదీశ్వరా! లేక విద్వాంసా! (ఏతత్) ఈ (తే) నీయొక్క (పురీషమ్) ఏ వ్యాప్తి లేక పాలనముగలదో (తేన) దానిచే నీవు (వర్ధస్వ) వృద్ధియగుము (చ) మరియు ఇతరులను వృద్ధిపరచుము. నీవు స్వయముగ (ఆ,ప్యాయస్వ) పుష్టివంతుడవగుము (చ) మరియు నితరులను పుష్టిపరచుము. నీకృప లేక శిక్షణముచే ఏవిధముగ (వయమ్) మేము (వర్ధిషీమహి) పూర్ణవృద్ధిని పొందెదమో (చ) మరియు అదేవిధముగ ఇతరులను పెంపొందించెదమో (చ) మరియు నెట్లు మేము (ఆ, ప్యాసిషీమహి) అన్నివైపులనుండి వృద్ధియగుదుమో, అటులనే ఇతరులను నిరంతరము పుష్టిపరచెదముగాక! అట్లే మీరును చేయుడు.॥౨౧॥

భావార్థము:- ఈ మంత్రములో శ్లేష మరియు వాచకలుప్తోపమాలంకారములు గలవు. ఓ మానవులారా! ఏ ప్రకారముగ సర్వత్ర అభివ్యాప్తుడైయున్న పరమేశ్వరుడు సర్వమును రక్షించుచు పుష్టిపరచుచున్నాడో అటులనే రక్షితులము, పుష్టివంతులమగు మనమును సర్వప్రాణులను ప్రేమతో పోషించి వర్ధిల్లజేయవలెను.॥౨౧॥

21. O most Adorable God, this is Thy nourishing power. Be great thereby and make others also great. Be strong, make others strong!.

Through your compassion, just as we advance, let us make others advance. Just as we grow great, let us make others great.

౧౮౪౦. అచిక్రదదిత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, పరోష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౪౦ అచిక్రదద్వృషా హరిర్మహాన్మిత్రో న దర్శతః।
సꣳ సూర్యేణ దిద్యుతదుదధిర్నిధిః ॥౨౨॥

ప.వి:- అచిక్రదత్, వృషా, హరిః, మహాన్, మిత్రః, న, దర్శతః, సమ్, సూర్యేణ, దిద్యుతత్, ఉదధి రిత్యుద + ధిః, నిధిరితి ని + ధిః ॥౨౨॥

పదార్థః:-(అచిక్రదత్) శబ్దం కుర్వన్ (వృషా) వర్షకః (హరిః) ఆశుగన్తా (మహాన్) సర్వేభ్యో జ్యేష్ఠః (మిత్రః) సఖా (న) ఇవ (దర్శతః) ద్రష్టవ్యః (సమ్) (సూర్యేణ) సవిత్రా (దిద్యుతత్) విద్యోతతే (ఉదధిః) ఉదకాని ధీయన్తే యస్మిన్ స్తత్సముద్రోఽన్తరిక్షం వా (నిధిః) నిధీయన్తే పదార్థా యస్మిన్ సః ॥౨౨॥

అన్వయః:- హే మనుష్యా ! యో వృషా హరిర్మహానచిక్రదన్మిత్రో న దర్శతః సూర్యేణ సహ ఉదధి ర్నిధిరివ సందిద్యుతత్స ఏవ విద్యుద్రూపోఽగ్నిః సర్వైః సంప్రయోజ్యః.॥౨౨॥

భావార్థః:-అత్రోపమావాచకలుప్తోపమాలఙ్కారౌ. హే మనుష్యా! యథా వృషభాస్తు రఙ్గాశ్చ శబ్దాయన్తే, యథా సఖా సఖీన్ ప్రీతయతి తథైవ సర్వైర్లోకైః సహ వర్తమానా విద్యుత్ సర్వాన్ ప్రకాశయతి, తాం విజానీత.॥౨౨॥

పదార్థము :- ఓ మానవులారా! (వృషా) వర్షమునకు నిమిత్తము (హరిః) శీఘ్రముగా నడచునట్టి (మహాన్) అన్నిటికన్న గొప్పది (అచిక్రదత్) శబ్దము నొనర్చుచు (మిత్రః, న) మిత్రునివలె (దర్శతః) చూడదగినట్టి (సూర్యేణ) సూర్యునితోగూడ (ఉదధిః, నిధిః) పదార్థములనుంచు పుష్కలజలములు సమకూర్చుకొనునట్టి సముద్రము లేక ఆకాశమునందు (సమ్, దిద్యుతత్) చక్కగా ప్రకాశిత మగుచున్నదో అట్టి విద్యుద్రూపాగ్నియే సర్వజనులను కార్యములందుంచదగినదై యున్నది.॥౨౨॥

భావార్థము :-ఈ మంత్రములో ఉపమా, మరియు వాచకలుప్తోపమాలంకారములు గలవు. ఓ మానవులారా! ఏ ప్రకారముగా వృషభములు, అశ్వములు శబ్దమొనర్చునో మరియు నేవిధముగ సన్మిత్రుడు మిత్రులను తృప్తిపరచునో, అదే ప్రకారము విద్యుద్రూపాగ్ని సమస్త లోకములతో గలిసియుండి అన్నిటిని ప్రకాశపరచుచుండును. కావున దానిని మీరు తెలిసికొనుడు.॥౨౨॥

22. All should understand lightning-fire, the cause for rain fast in motion, mighty, roaring, like friend fair to see, shining with the Sun in the atmosphere, the ocean of water.

౧౯౪౧.సుమిత్రియా ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆపో దేవతాః, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ సజ్జనదుర్జనకృత్యమాహ. సజ్జన, దుర్జనుల కృత్యము.

౧౯౪౧ సుమిత్రియా న ఆప ఓషధయః సన్తు దుర్మిత్రియాస్తస్మై
సన్తు యోఽస్మాన్ ద్వేష్టి యఞ్చ వయం ద్విష్మః॥౨౩॥

ప.వి:-సుమిత్రియా ఇతి సు + మిత్రియాః, నః, ఆపః, ఓషధయః, సన్తు, దుర్మిత్రియా ఇతి దుః + మిత్రియాః, తస్మై, సన్తు, యః, అస్మాన్, ద్వేష్టి, యమ్, చ, వయమ్, ద్విష్మః.॥౨౩॥

పదార్థః :- (సుమిత్రియాః) సుష్టు సఖాయ ఇవ (నః) అస్మభ్యమ్ (ఆపః) ప్రాణా (ఓషధయః) సోమాద్యాః (సన్తు) (దుర్మిత్రియాః) దుష్టాని మిత్రాణీవ (తస్మై) (సన్తు) (యః) పక్షపాతేనాఽధర్మీ (అస్మాన్) (ద్వేష్టి) (యమ్) (చ) (వయమ్) (ద్విష్మః) న ప్రీణీమః.॥౨౩॥

అన్వయః:- హే మనుష్యా! ఆప ఓషధయో నోఽస్మభ్యం సుమిత్రియా ఇవ సన్తు. యోఽస్మాన్ ద్వేష్టి యఞ్చ వయం ద్విష్మస్తస్మై ఆప ఓషధయశ్చ దుర్మిత్రియా ఇవ సన్తు.॥౨౩॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యా అన్యేషాం సుపథ్యౌషధి ప్రాణవద్రోగ దుఃఖనివారకాస్తే ధన్యాః. యే చ కుపథ్యదుష్టౌషధవృత్త్యవదన్యేషాం దుఃఖప్రదాస్తాన్ ధిగ్ధిక్.॥౨౩॥

పదార్థము :- ఓ మానవులార! (ఆపః) ప్రాణము లేక జలము (ఓషధయః) సోమలత మున్నగు ఓషధులు (నః) మాకొరకు (సుమిత్రియాః) చక్కని మిత్రునివలె సుఖదాయకములు (సన్తు) అగుగాక! (యః) ఏ పక్షపాతగుణము, అధర్మగుణము గలవారు (అస్మాన్) ధర్మాత్ములమగు మమ్ము (ద్వేష్టి) ద్వేషించెదరో (చ) మరియు (యమ్) ఏ దుష్టుని (వయమ్) ధర్మాత్ములమగు మేము (ద్విష్మః) ద్వేషింతుమో (తస్మై) వారికి ప్రాణములు, జలములు, ఓషధులు (దుర్మిత్రియాః) దుష్టమిత్రులవలె దుఃఖదాయకములు (సన్తు) అగుగాక! ॥౨౩॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఇతరులకు చక్కని పథ్యము, ఔషధముల నిచ్చి ప్రాణమువలె రోగములను తొలగించు విద్వాంసులు ధన్యవాదములకు అర్హులైయుందురు.

కుపథ్యము, చెడు ఔషధములు, మున్నగువానిద్వారా మృత్యువువలె ఇతరులకు దుఃఖములను గలిగించువారు పదే పదే ధిక్కరించదగినవారై యుందురు.॥౨౩॥

23. To us let waters and plants be friendly, to him who hates us, whom we hate, unfriendly.

౧౯౪౨.ఉద్వయమిత్యస్య దీర్ఘతమా ఋషిః, సవితా దేవతా, విరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

కీదృశో జనః సుఖమాప్నుయాదిత్యాహ. ఎట్టి పురుషులు సుఖమును పొందుదురు?

౧౯౪౨ ఉద్వయన్తమసస్పరి స్వః పశ్యన్త ఉత్తరమ్ ।
దేవం దేవత్రా సూర్యమగన్మ జ్యోతిరుత్తమమ్ ॥౨౪॥

ప.వి:–ఉత్, వయమ్, తమసః, పరి, స్వరితి స్వః, పశ్యన్తః, ఉత్తరమిత్యుత్ + తరమ్, దేవమ్, దేవత్రేతి దేవ + త్రా, సూర్యమ్, అగన్మ, జ్యోతిః, ఉత్తమమిత్యుత్ + తమమ్ ॥౨౪॥

పదార్థః :- (ఉత్) (వయమ్) (తమసః) అన్ధకారాత్ (పరి) వర్జనే (స్వః) సుఖమ్ (పశ్యన్తః) (ఉత్తరమ్) సర్వేభ్యః పదార్థేభ్య ఉత్తరస్మిన్ వర్తమానమ్ (దేవమ్) దివ్యగుణ కర్మస్వభావమ్ (దేవత్రా) దేవేషు దివ్యేషు పదార్థేషు (సూర్యమ్) సవితృవత్ ప్రకాశమయమ్ (అగన్మ) (జ్యోతిః) సర్వస్య ప్రకాశకమ్ (ఉత్తమమ్) సర్వోత్కృష్టమ్.॥౨౪॥

అన్వయః :- హే మనుష్యాః! యథా వయం యం తమసః పృథక్ వర్తమానముత్తరం దేవత్రా దేవ ముత్తమం జ్యోతిః సూర్యం పశ్యన్తః సన్తః స్వః సుఖం పర్యుదగన్మ తథైవ యూయమపి ప్రాప్నుత.॥౨౪॥

భావార్థః:-అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యా విద్యుదాదివిద్యాం ప్రాప్య పరమాత్మానం సాక్షాత్పశ్యేయుస్తే ప్రకాశితాః సన్తః సుఖమవాప్నుయుః.॥౨౪॥

పదార్థము:-ఓ మానవులారా! ఎట్లు (వయమ్) మేము (తమసః) అంధకారమునకు వేరుగనున్నవాడు (ఉత్తరమ్) సకల పదార్థములకు ఉత్తర [ఉన్నత] భాగమందున్నవాడు (దేవత్రా) దివ్య, ఉత్తమ పదార్థములందు (దేవమ్) ఉత్తమ గుణ, కర్మ స్వభావము గలవాడు (ఉత్తమమ్) సర్వోత్తముడు (జ్యోతిః) సర్వప్రకాశకుడు (సూర్యమ్) సూర్యునివలె ప్రకాశ స్వరూపుడగు పరమేశ్వరుని (పశ్యన్తః) జ్ఞానదృష్టితో జూచుచు (స్వః) సుఖములను (పరి ఉత్ అగన్మ) అన్నివైపులనుండి ఉత్కృష్టముగా పొందెదమో, అటులనే మీరును పొందుడు.॥౨౪॥

భావార్థము :- ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. విద్యుత్తు మున్నగు విద్యలను పొంది పరమాత్మసాక్షాత్కార మొందినవారు ప్రకాశవంతులై నిరంతర సుఖములను ప్రాప్తించుకొందురు.।।౨౪।।

24. May we, looking mentally upon God, free from darkness, highest of all, noblest amongst the noble, the light that is most excellent, nicely attain to happiness on all sides.

౧౯౪౩. ఏధ ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, ఈశ్వరో దేవతా, సామ్నీ పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథాఽగ్నిమిషేణ యోగికృత్యమాహ. అగ్ని మిషతో యోగుల కర్తవ్యము.

౧౯౪౩ ఏధోఽస్యేధిషీమహి సమిదసి తేజోఽసి తేజో మయి ధేహి।।౨౫।।

ప.వి:- ఏధః, అసి, ఏధిషీమహి, సమిదితి సమ్ + ఇత్, అసి, తేజః, అసి, తేజః, మయి, ధేహి. ।।౨౫।।

పదార్థః :- (ఏధః) ఇన్ధతే ప్రదీపయన్తి తేన తద్వత్ (అసి) (ఏధిషీమహి) సర్వతో వర్ధయేమ (సమిత్) సమ్యక్ ప్రదీప్తేవ (అసి) (తేజః) ప్రకాశమయః (అసి) (తేజః) (మయి) (ధేహి).।।౨౫।।

అన్వయః :- హే పరమేశ్వర! యస్త్వమస్మదాత్మస్వేధ ఇవ ప్రకాశకోఽసి సమిదివాఽసి తేజోవత్సర్వ విద్యాదర్శకోఽసి స త్వం మయి తేజో ధేహి భవన్తం ప్రాప్య వయమేధిషీమహి.।।౨౫।।

భావార్థః :- హే మనుష్యా! యథేన్ధనేన ఘృతేన చాగ్నేర్జ్వాలా వర్ధతే తథైవోపాసితేన జగదీశ్వరేణ యోగినామాత్మానః ప్రకాశితా భవన్తి.।।౨౫।।

పదార్థము :- ఓ పరమేశ్వరా! నీవు మా ఆత్మలందు ఎట్టి (ఏధః) ప్రకాశమును గలిగించు ఇంధనమువలె ప్రకాశకుడవై (అసి) ఉన్నావో (సమిత్) చక్కగా ప్రదీప్తమగు అట్టి సమిధవలెను (అసి) ఉన్నావు (తేజః) ప్రకాశమయమగు విద్యుత్తువలె సమస్త విద్యలను దర్శింపజేయువాడవై (అసి) ఉన్నావు. అట్టినీవు (మయి) నాలో (తేజః) తేజస్సును (ధేహి) ధరింపజేయుము. నిన్ను పొంది మేము (ఏధిషీమహి) అన్నివైపులనుండి అభివృద్ధిని పొందెదముగాక! ।।౨౫।।

భావార్థము :- ఓ మానవులారా! ఇంధనములు మరియు ఘృతాదులచే అగ్నిజ్వాలలు వృద్ధియగునట్లు ఉపాసించబడిన జగదీశ్వరునిచే యోగుల ఆత్మలు ప్రకాశితమగుచుండును.।।౨౫।।

25.O God, Thou shinest in our souls, Thou art brilliant like the burning fuel, Thou art the Illuminator of knowledge like electricity give me light. May we progress in full, having acquired Thee!.

౧౯౪౪.యావతీత్యస్య దీర్ఘతమా ఋషిః, ఇన్ద్రో దేవతా, స్వరాట్ పంక్తిశ్ఛన్దః, పంచమః స్వరః.

పునర్విద్వాంసః కిం కుర్యురిత్యాహ. విద్వాంసు లేమి చేయవలయును?

౧౯౪౪ యావతీ ద్యావాపృథివీ యావచ్చ సప్త సిన్ధవో వితస్థిరే। తావన్తమిన్ద్ర తే

గ్రహమూర్జా గృహ్ణామ్యక్షితం మయి గృహ్ణామ్యక్షితమ్ ॥౨౬॥

ప.వి:-యావతీఽఇతి యావతీ, ద్యావాపృథివీఽఇతి ద్యావాపృథివీ, యావత్, చ, సప్త, సిన్ధవః వితస్థిరేఇతి వి + తస్థిరే, తావన్తమ్ ఇన్ద్ర, తే, గ్రహమ్, ఊర్జా, గృహ్ణామి, అక్షితమ్, మయి, గృహ్ణామి, అక్షితమ్. ॥౨౬॥

పదార్థః :-(యావతీ) యావత్పరిమాణే (ద్యావాపృథివీ) భూమిసూర్యౌ (యావత్) యావత్పరిమాణాః (చ) (సప్త) సప్త (సిన్ధవః) సముద్రాః (వితస్థిరే) విశేషేణ తిష్ఠన్తి (తావన్తమ్) (ఇన్ద్ర) విద్యుదివ వర్తమాన (తే) తవ (గ్రహమ్) గృహ్ణాతి యేన తమ్ (ఊర్జా) బలేన (గృహ్ణామి) (అక్షితమ్) క్షయరహితమ్ (మయి) (గృహ్ణామి) (అక్షితమ్) నాశరహితమ్.॥౨౬॥

అన్వయః:-హే ఇన్ద్ర! తే యావతీ ద్యావాపృథివీ యావచ్చ సప్త సిన్ధవో వితస్థిరే తావన్తమక్షితం గ్రహమూర్జాఽహం గృహ్ణామి తావన్తమక్షితమహం మయి గృహ్ణామి.॥౨౬॥

భావార్థః:-విద్వద్భిర్యావచ్ఛక్యం తావత్పృథివీవిద్యుదాదిగుణాన్ గృహీత్వాఽక్షయం సుఖమాప్తవ్యమ్. ॥౨౬॥

పదార్థము :-(ఇన్ద్ర) విద్యుత్తువలెనున్న పరమేశ్వరా! (తే) ఎన్ని (ద్యావాపృథివీ) సూర్యుడు భూమి (చ) మరియు (యావత్) ఎంతగొప్ప (సప్త, సిన్ధవః) సప్తసముద్రములు (వితస్థిరే) విశేషించి స్థిరములై యున్నవియో (తావన్తమ్)అన్నిటిని (అక్షితమ్) నాశరహితమగు (గ్రహమ్) గ్రహించుటకు సాధనరూపమగు సామర్థ్యమును (ఊర్జా) బలముతో నేను (గృహ్ణామి) స్వీకరించుచున్నాను మరియు అంతటి (అక్షితమ్) నాశరహితమగు సామర్థ్యమును నేను (మయి)నాయందు (గృహ్ణామి) గ్రహించుచున్నాను.॥౨౬॥

భావార్థము :- సాధ్యమైనంతవరకు విద్వాంసులగువారు భూగోళ, ఖగోళ, విద్యుత్తు మున్నగు వాని గుణములను గ్రహించి అక్షయ సుఖములను పొందవలయును.॥౨౬॥

26. O God, far as the Heaven and Earth are spread in compass, far as the seven oceans are extended, so vast do I take with strength Thy indestructible power of perseverance. I imbibe in me Thy imperishable power!.

౩౮।౨౭.మయి త్యదిత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, పంక్తిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

అథ మనుష్యాన్ కిం సుఖయతీత్యాహ. మానవుల కే వస్తువులు సుఖ మొసగుచున్నవి?

౩౮।౨౭ మయి త్యదిన్ద్రియం బృహన్మయి దక్షో మయి క్రతుః। ఘర్మస్త్రిశుగ్వి

రాజతి విరాజా జ్యోతిషా సహ బ్రహ్మణా తేజసా సహ॥౨౭॥

ప.వి:-మయి, త్యత్, ఇన్ద్రియమ్, బృహత్, మయి, దక్షః, మయి, క్రతుః, ఘర్మః, త్రిశుగితి త్రి+శుక్, వి, రాజతి, విరాజేతి వి+రాజా, జ్యోతిషా, సహ బ్రహ్మణా, తేజసా,సహ.॥౨౭॥

పదార్థః:-(మయి) ఇన్ద్రే జీవాత్మని (త్యత్) తత్ (ఇన్ద్రియమ్) మన ఆది (బృహత్) మహత్ (మయి) (దక్షః) బలమ్ (మయి) (క్రతుః) ప్రజ్ఞా కర్మ వా (ఘర్మః) ప్రతాపో యజ్ఞో వా (త్రిశుక్) తిస్రో మృదుమధ్యతీవ్రా దీప్తయో యస్య సః (వి రాజతి) విశేషేణ ప్రకాశతే (విరాజా) విశేషేణ ప్రకాశేన (జ్యోతిషా) ద్యోతమానేన (సహ) (బ్రహ్మణా) ధనేన (తేజసా) తీక్ష్ణేన (సహ).॥౨౭॥

అన్వయః:-హే మనుష్యా! యథా విరాజా జ్యోతిషా సహ బ్రహ్మణా తేజసా సహ చ త్రిశుక్ ఘర్మో విరాజతి తథా మయి బృహత్ త్యదిన్ద్రియం మయి దక్షో మయి క్రతుర్విరాజతి తథా యుష్మాసు స్వయం విరాజతామ్ ॥౨౭॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. హే మనుష్యా! యథాఽగ్నివిద్యుత్సూర్య రూపేణ త్రివిధః ప్రకాశో జగత్ప్రకాశయతి తథోత్తమం బలం కర్మ ప్రజ్ఞా ధర్మసఞ్చితం ధనం జితమిన్ద్రియం బృహత్సుఖం ప్రయచ్ఛతి.॥౨౭॥

పదార్థము :- ఓ మానవులారా! ఎట్లు (విరాజా) విశేషముగా ప్రకాశించు (జ్యోతిషా) ప్రదీప్తమగు జ్యోతితో (సహ) కూడ మరియు (బ్రహ్మణా, తేజసా) తీక్ష్ణకార్యసాధకమగు ధనముతో (సహ) కూడ (త్రిశుక్) మంద్ర, మధ్య, తీవ్ర దీప్తులు గలిగిన (ఘర్మః) ప్రతాపము (విరాజతి) విశేషముగ ప్రకాశించునో, అట్లే (మయి) జీవాత్మనగు నాయందు (బృహత్) గొప్పవగు (త్యత్) అట్టి (ఇన్ద్రియమ్) మనస్సు మున్నగు ఇంద్రియములు (మయి) నాయందు (దక్షః) బలము మరియు (మయి) నాయందు (క్రతుః) బుద్ధి, లేక కర్మవిశేషముగా ప్రకాశితమగుచున్నవో, అటులనే మీమధ్యకూడా విశేషముగ ప్రకాశితమగుగాక! ॥౨౭॥

భావార్థము :-ఈ మంత్రములో వాచకలుప్తోపమాలంకారము గలదు. ఓ మానవులారా! ఏవిధముగా అగ్ని, విద్యుత్తు, సూర్యుడు మువ్విధ రూపములుగ ప్రకాశించుచు జగత్తును ప్రకాశపరచుచున్నవో, అదేవిధముగ ఉత్తమ బలము, కర్మ, బుద్ధిని ధర్మయుక్తముగ సంచితపరచికొనిన ధనము, జయింపబడిన ఇంద్రియములు, మహా సౌఖ్యములను గ్రహించుచున్నవి.।౨౬॥

27. With lustrous fulgency, with readily serviceable riches, the yajna shines with triple light. In my soul be that great mental force, in my soul be strength, wisdom and action.

౧౯౪౬.పయస ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, యజ్ఞో దేవతా, స్వరాడ్ధృతిశ్ఛన్దః, పఞ్చమః స్వరః.

పునర్మనుష్యాః కిం కిం కుర్యురిత్యాహ. మానవు లేమేమి చేయవలయును ?

౧౯౪౬ పయసో రేతఽఆభృతం తస్య దోహమశీమహ్యుత్తరాముత్తరాం

సమామ్। త్విషః సంవృక్ క్రత్వే దక్షస్య తే సుషుమ్ణస్య తే

సుషుమ్ణాగ్ని హుతః। ఇన్ద్రపీతస్య ప్రజాపతిభక్షితస్య

మధుమతఽఉపహూతఽఉపహూతస్య భక్షయామి।౨౭॥

ప. వి:-పయసః, రేతః, ఆభృతమిత్యా + భృతమ్, తస్య, దోహమ్, అశీమహి ఉత్తరాముత్త రామిత్యుత్తరామ్ + ఉత్తరామ్, సమామ్, త్విషః, సంవృగితి సమ్ + వృక్, క్రత్వే, దక్షస్య, తే, సుషుమ్ణస్య, సుసుమ్నస్యేతి సు + సుమ్నస్య, తే, సుషుమ్ణ, సుసుమ్నేతి సు + సుమ్న, అగ్నిహుత ఇత్యగ్ని + హుతః, ఇన్ద్రపీతస్యేతీన్ద్ర + పీతస్య, ప్రజాపతిభక్షితస్యేతి ప్రజాపతి + భక్షితస్య, మధుమత ఇతి మధు + మతః, ఉపహూత ఇత్యుప + హూతః, ఉపహూతస్యేత్యుప + హూతస్య, భక్షయామి.।౨౭॥

పదార్థః:-(పయసః) ఉదకస్య దుగ్ధస్య వా (రేతః) వీర్యమ్ (ఆభృతమ్) సమన్తాత్ పుష్టం

ధృతం వా (తస్య) (దోహమ్) ప్రపూర్తిమ్ (అశీమహి) ప్రాప్నుయామ (ఉత్తరాముత్తరామ్) ఆగామినీమాగామినీమ్ (సమామ్) వేలామ్ (త్విషః) ప్రదీప్తస్య (సంవృక్) యః సంవృక్తే సః (క్రత్వే) ప్రజ్ఞాయై (దక్షస్య) బలస్య (తే) తవ (సుషుమ్ణస్య) శోభనం సుమ్నం సుఖం యస్య (తే) తవ (సుషుమ్ణ) శోభనసుఖయుక్త! (అగ్నిహుతః) అగ్నౌ హుతం ప్రక్షిప్తం యేన (ఇన్ద్రపీతస్య) సూర్యేణ జీవేన వా పీతస్య (ప్రజాపతిభక్షితస్య) ప్రజాస్వామినేశ్వరేణ సేవితస్య భక్షితస్య వా (మధుమతః) మధురాదిగుణయుక్తస్య (ఉపహూతః) ఉప సమీపే కృతాఽఽహ్వానః (ఉపహూతస్య) సమీపమాహూతస్య (భక్షయామి). ॥౨౮॥

అన్వయః:-హే సుషుమ్ణ! యథా త్వయా యస్య పయసో రేత ఆభృతం తస్య దోహముత్తరాముత్తరాం సమాం వయమశీమహి తస్య తే క్రత్వే త్విషో దక్షస్య త ఆభృతమశీమహి సుషుమ్ణస్యేంద్రపీతస్య ప్రజాపతిభక్షితస్యోపహూతస్య మధుమతః పయసో దోషాన్ సంవృక్ సన్నుపహూతోఽగ్నిహుతోఽహం భక్షయామి. ॥౨౮॥

భావార్థః:-మనుష్యైః సదా వీర్యం వర్ధనీయం, విద్యాదిశుభగుణా ధర్తవ్యాః, ప్రతిదినం సుఖం వర్ధనీయం, యథా స్వస్య సుఖమిచ్ఛేయుస్తథాఽన్యేషామప్యాకాఙ్క్షేరన్నితి. ॥౨౮॥

పదార్థము :-(సుషుమ్ణ) శోభన గుణయుక్తుడా! ఎట్లు నీవు, ఏ (పయసః) జలము లేక క్షీరములను (రేతః) పరాక్రమము (ఆభృతమ్) పుష్టి లేక ధారణ మొనర్చితివో (తస్య) దానిని (దోహమ్) పూర్ణత్వము మరియు (ఉత్తరాముత్తరామ్) ఉత్తరోత్తర (సమామ్) సమయమును (అశీమహి) పొందుచున్నామో, అట్టి (తే) నీయొక్క (క్రత్వే) బుద్ధికొరకు (త్విషః) ప్రకాశిత (దక్షస్య) బలముయొక్కయు (తే) నీయొక్క పుష్టిని మరియు ధారణను పొందుదుమో (సుషుమ్ణస్య) చక్కని సుఖములనిచ్చు (ఇన్ద్రపీతస్య) సూర్యుడు లేక జీవుడు గ్రహించిన (ప్రజాపతి భక్షితస్య) ప్రజారక్షకుడు ఈశ్వరుడు, లేక జీవుడు సేవించిన (ఉపహూతస్య) సమీపమునకు గొనిరాబడిన (మధుమతః) దుగ్ధములు లేక జలముల దోషములను (సంవృక్) చక్కగా వేరుచేయువాడను (ఉపహూతః) సమీపమునకు పిలువబడిన వాడను మరియు (అగ్నిహుతః) అగ్నియందు హోమ మొనర్చువాడనగు నేను (భక్షయామి) భుజించెదను లేక సేవించెదనుగాక! ॥౨౮॥

భావార్థము :-మానవులు సదా వీర్యమును వృద్ధినొందించుకొనుచు విద్యాది శుభగుణములను ధారణమొనర్చుచు సుఖములను వృద్ధిపరచుకొనవలయును. మరియు తమ సుఖములను వాంఛించుచున్నటులనే ఇతరుల సుఖములను ఆకాంక్షించదగును. ॥౨౮॥

28 O virtuous happy person, the strength through milk thou hast gained, may we through each succeeding year enjoy the bliss of drinking it. May we thereby for wisdom attain to thy wisdom and manifest strength. May I the remover of the defects of milk brought near, invited, the performer of Homa, enjoy a share of the invigorating and savoury milk, drunk and tasted by the soul!.

అస్మిన్నధ్యాయేఽస్యాం సృష్టౌ శుభగుణగ్రహణం స్వస్య పరస్య చ పోషణం యజ్ఞేన జగత్పదార్థశోధనం సర్వత్ర సుఖప్రాప్తిసాధనం ధర్మానుష్ఠానం పుష్టివర్ధనమీశ్వరగుణవ్యాఖ్యా సర్వతో బలవర్ధనం సుఖభోగశ్చోక్తోఽత ఏతదధ్యాయోక్తార్థస్య పూర్వాఽధ్యాయేన సహ సఙ్గతిరస్తీతి వేద్యమ్ ॥

ఈ యధ్యాయమున సృష్టియందు శుభగుణ గ్రహణము, తన మరియు ఇతరుల పోషణము, యజ్ఞముద్వారాజగత్తులోని పదార్థముల శోధనము, సర్వత్ర సుఖప్రాప్తికి సాధనము, ధర్మానుష్ఠానము, పుష్టివృద్ధి, ఈశ్వర గుణముల వ్యాఖ్య, అన్నివైపుల సుఖముల వృద్ధిపరచుట మరియు అనుభూతినొందు విషయములున్నందున ఈ యధ్యాయార్థముచే పూర్వాధ్యాయ అర్థముతో సంబంధముగలదని యెరుగవలయును.

ఇతి శ్రీమత్పరమ విద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయుత దయానందసరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభూషితే యజుర్వేదభాష్యే అష్టత్రింశోఽధ్యాయః పూర్తిమగాత్ ।

శ్రీ మత్పరమహంసపరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామి విరచిత సంస్కృతార్యభాషావిభూషిత యజుర్వేదభాష్యమునందలి ముప్పది ఎనిమిదవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండలాంతర్గత బీబిపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యుల ద్వితీయపుత్రుడు, శిష్యుడునునగు 'చతుర్వేద భాష్యానువాద భాస్కర' బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ పీఠాధిపతులునైన 'పం. లోకమలహరి సిద్ధాంతాచార్యుల'చే నొనర్చబడిన ఆంధ్రానువాదము; పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వ వేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకులునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య 'వంట్టి కృష్ణారెడ్డి' సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః

యజుర్వేదభాష్యము

39వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	అన్త్యేష్టికర్మవిషయం.	౧-౬,౧౦
2.	ఏ జీవము లే గుణములు కలిగి యున్నవి?	౭
3.	ఎవరు రెండుజన్మలందు సుఖమును పొందుచున్నారు?	౮
4.	మానవులెట్లు ఉగ్రస్వభావమును పొందుచున్నారు?	౯
5.	మానవులు జన్మాంతర సుఖము కొరకేమి చేయువలయును?	౧౧-౧౩

అథైకోనచత్వారింశో౽ధ్యాయః

అస్మిన్నధ్యాయే త్రయోదశమన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్న౽ ఆ సువ ॥య.30.3॥

౧౯౪౭.స్వాహా ప్రాణేభ్య ఇత్యస్య దీర్ఘతమా ఋషిః,ప్రాణాదయో లింగోక్తా దేవతాః, పఙ్క్తిశ్ఛన్దః,

పఞ్చమః స్వరః.

అథాన్త్యేష్టికర్మవిషయమాహ. అన్త్యేష్టికర్మవిషయము చెప్పబడుచున్నది.

౧౯౪౭ స్వాహా ప్రాణేభ్యః సాధిపతికేభ్యః। పృథివ్యై స్వాహా౽గ్నయే స్వాహా౽న్తరిక్షాయ స్వాహా వాయవే స్వాహా దివే స్వాహా సూర్యాయ స్వాహా॥౧॥

ప.వి:- స్వాహా, ప్రాణేభ్యః సాధిపతికేభ్య ఇతి సాధి + పతికేభ్యః, పృథివ్యై, స్వాహా, అగ్నయే, స్వాహా, అన్తరిక్షాయ, స్వాహా, వాయవే, స్వాహా, దివే, స్వాహా, సూర్యాయ, స్వాహా ॥ ౧ ॥

పదార్థః:- (స్వాహా) సత్యా క్రియయా (ప్రాణేభ్యః) జీవనహేతుభ్యః (సాధిపతికేభ్యః) అధిపతినా జీవేన సహ వర్తమానేభ్యః (పృథివ్యై) భూమ్యై (స్వాహా) సత్యా వాక్ (అగ్నయే) పావకాయ (స్వాహా) (అన్తరిక్షాయ) ఆకాశే గమనాయ (స్వాహా) (వాయవే) వాయుప్రాప్తయే (స్వాహా) (దివే) విద్యుత్ప్రాప్తయే (స్వాహా) (సూర్యాయ) సవితృప్రాపణాయ (స్వాహా).॥౧॥

అన్వయః:-హే మనుష్యా! యుష్మాభిః సాధిపతికేభ్యః ప్రాణేభ్యః స్వాహా, పృథివ్యై స్వాహా౽గ్నయే స్వాహా౽న్తరిక్షాయ స్వాహా, వాయవే స్వాహా, దివే స్వాహా, సూర్యాయ స్వాహా చ యథావత్ సంప్రయోజ్యా. ॥౧॥

భావార్థః :- అస్మిన్నధ్యాయే౽న్త్యేష్టిర్యస్యా నృమేధః పురుషమేధో దాహకర్మేత్యనర్థాన్తరం నామోచ్యతే. యదా కశ్చిన్మ్రియేత తదా శరీరభారేణ తుల్యం ఘృతం గృహీత్వా తత్ర ప్రతిప్రస్థమేకరక్తికామాత్రాం కస్తూరీం మాషకమాత్రం కేసరం చన్దనాదీని కాష్ఠాని చ యథాయోగ్యం సంభృత్య యావానూర్ధ్వబాహుకః పురుషస్తావదాయామప్రమితాం సార్ధత్రి హస్తమాత్రాముపరిష్టాద్విస్తీర్ణాం తావద్గభీరాం వితస్తిమాత్రా మర్వాగ్వేదీం నిర్మాయా౽

ధస్తాదర్ధమాత్రాం సమిద్భిః ప్రపూర్య తదుపరి శవం నిధాయ పునః పార్శ్వయో రుపరిష్టాచ్చ సమ్యక్ సమిధః సఞ్చిత్య వక్షఃస్థలాదిషు కర్పూరం సంస్థాప్య కర్పూరేణ ప్రదీప్తమగ్నిం చితాయాం ప్రవేశ్య యదా ప్రదీప్తోఽగ్నిర్భవేత్తదైతైః స్వాహాన్తైరేతద ధ్యాయస్థైర్మన్త్రైః పునః పునరనువృత్యా ఘృతం హుత్వా శవం, సమ్యక్ ప్రదహేయురేవం కృతే దాహకానాం యజ్ఞఫలం ప్రాప్నుయాన్న కదాచిచ్ఛవం భూమౌ నిదధ్యుర్నారణ్యే త్యజేయుర్న జలే నిమజ్జయేయుర్వినా దాహేన సమ్బన్ధినో మహత్పాపం ప్రాప్నుయుః కుతః ప్రేతస్య వికృతస్య శరీరస్య సకాశాదధికదుర్గన్ధోన్నతేః ప్రాణ్యప్రాణిష్వసంఖ్యరోగప్రాదుర్భా వాత్తస్మాత్పూర్వోక్త విధినా శవస్య దాహ ఏవ కృతే భద్రం నాన్యథా ॥ ౧ ॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు(సాధిపతికేభ్యః) ఇంద్రియాదుల కధిపతియగు జీవునితో నుండు (ప్రాణేభ్యః) జీవనమువంటి ప్రాణములకొరకు (స్వాహా) సత్యక్రియను (పృథివ్యై) భూమికొరకు (స్వాహా) సత్యవాణిని (అగ్నయే) అగ్నికొరకు (స్వాహా) సత్యక్రియను (అన్తరిక్షాయ) ఆకాశమందు నడచుటకై (స్వాహా) సత్యవాణిని (వాయవే) వాయువు ప్రాప్తికొరకు (స్వాహా) సత్యక్రియను (దివే) విద్యుత్తును పొందుటకు (స్వాహా) సత్యవాణిని మరియు (సూర్యాయ) సూర్యమండల ప్రాప్తికొరకు (స్వాహా) సత్యక్రియను యథోచితముగ ప్రయోగమొనర్చుడు.॥౧॥

భావార్థము :- ఈ యధ్యాయమునందు ''అంత్యేష్టికర్మ'' నరమేధము, పురుషమేధము, దాహకర్మగా చెప్పబడినది.. ఏ మానవుడైనను మరణించినప్పుడు ఆ శరీరభారమునకు సరితూకముగ మంచి ఘృతమును దీసికొని దానియందు ఒక కిలోకు ఒక రతి (గురివిందగింజ) కస్తూరి, ఒక గ్రాము కుంకుమ పూవును అనుకూలమున్నంత చందనపు కట్టెను సేకరించియుంచవలయును. సమున్నత ఎత్తుగల మనుష్యుడు చేతులు పైకెత్తినప్పుడున్నంత ఎత్తు పరిణామము గల నిలువు, మూడున్నర మూరల వెడల్పు, అంతేలోతు, అడుగు భాగమున ఒక జానెడు వెడల్పుండునట్టి వేదిని నిర్మించి, అందు సగమువరకు సమిధ [కట్టె] లను పేర్చవలెను. దానిపై శవమును తల ఉత్తర దిశకుండునట్లు సవరించి యుంచవలయును. ఆ పిదప ప్రేతమునకిరుప్రక్కల పైన చక్కగా సమిధలను పేర్చి, వక్షభాగము మున్నగు స్థలములందు యథానుకూలముగ కర్పూరమునుంచి, కర్పూరముచే అగ్నిని జ్వలనమొనర్చి చితియందుంచవలెను. అగ్నిజ్వాలలు పైకెగయునప్పుడు ఈ యధ్యాయమునందలి స్వాహాంతముగల మంత్రముల పునరావృత్తముతో ఘృతాహుతులచే హోమమొనర్చుచు ప్రేతమును చక్కగా భస్మ మొనర్చవలెను. ఇట్లొనర్చుటచే దహనమొనర్చువారికి యజ్ఞకర్మఫలము లభించును. శవము నెప్పుడును భూమియందు ఖననమొనర్చరాదు. వనములందో, నీటియందో వదలివేయవలదు. దహన మొనర్చనిచో సంబంధీకులు మహా పాపభాగులగుదురు. ఏలన శవము కుళ్లిపోయినప్పుడు దుర్భర దుర్గంధ వ్యాప్తిచే ఈ చరాచరజగమునందు అసంఖ్యాక రోగముల యుత్పత్తియగు అవకాశముండును. కావున పూర్వోక్త విధిగా దహన క్రియనొనర్చుట ద్వారానే శుభములు గలుగును. అన్యథా ఘోరపాపమేయని దెలియవలెను.॥౧॥

1. Swaha to the vital breathings with their controlling lord, he soul. To earth Swaha! To Agni Swaha!. To firmament Swaha! To Vayu Swaha! To Sky Swaha! To Surya(sun) Swaha!.

౧౯౪౮.దిగ్భ్య ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, దిగాదయో లింగోక్తా దేవతాః, భురిగనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.
పునస్తమేవ విషయమాహ. మఱల విషయ మయ్యదియే.

౧౯౪౮ దిగ్భ్యః స్వాహా చన్ద్రాయ స్వాహా నక్షత్రేభ్యః స్వాహోఽద్భ్యః
స్వాహా వరుణాయ స్వాహా। నాభ్యై స్వాహా పూతాయ స్వాహా॥౨॥

ప.వి:- దిగ్భ్య ఇతి దిక్ + భ్యః, స్వాహా, చన్ద్రాయ, స్వాహా, నక్షత్రేభ్యః స్వాహా, అద్భ్య ఇత్యత్ + భ్యః, స్వాహా, వరుణాయ, స్వాహా, నాభ్యై, స్వాహా, పూతాయ, స్వాహా॥౨॥

పదార్థః :- (దిగ్భ్యః) దిక్షు హుతద్రవ్యస్య గమనాయ (స్వాహా) (చన్ద్రాయ) చన్ద్రలోకస్య ప్రాప్తయే (స్వాహా) (నక్షత్రేభ్యః) నక్షత్రప్రకాశప్రాప్తయే (స్వాహా) (అద్భ్యః) అప్సు గమనాయ (స్వాహా) (వరుణాయ) సముద్రాదిషు గమనాయ (స్వాహా) (నాభ్యై) నాభేర్దహనాయ (స్వాహా) (పూతాయ) పవిత్రకరణాయ (స్వాహా) ॥౨॥

అన్వయః:- హే మనుష్యాః! యూయం శరీరస్య దాహే దిగ్భ్యః స్వాహా చన్ద్రాయ స్వాహా నక్షత్రేభ్యః స్వాహోఽద్భ్యః స్వాహా వరుణాయ స్వాహా నాభ్యై స్వాహా పూతాయ స్వాహా సత్యాం క్రియాం సమ్ప్రయుఙ్ధ్వమ్ ॥౨॥

భావార్థః :- మనుష్యాః పూర్వోక్తవిధినా శరీరం దగ్ధ్వా సర్వాసు దిక్షు శరీరావయవాన్ అగ్ని ద్వారా గమయేయుః ॥౨॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు శరీరమును దహన మొనర్చుటయందు (దిగ్భ్యః) దిశలందు హుతపదార్థముల నందించుటకు (స్వాహా) సత్యక్రియను (చన్ద్రాయ) చంద్రలోక ప్రాప్తికొరకు (స్వాహా) సత్యక్రియను (నక్షత్రేభ్యః) నక్షత్రలోకముల ప్రకాశప్రాప్తికొరకు (స్వాహా) సత్యక్రియను (అద్భ్యః) జలములందు నడచుటకై (స్వాహా) సత్యక్రియను (వరుణాయ) సముద్రాదులందు చరించుటకు (స్వాహా) సత్యక్రియను (నాభ్యై) నాభి దహనమగుటకై (స్వాహా) సత్యక్రియను మరియు (పూతాయ) పవిత్రపరచుటకొరకు (స్వాహా) సత్యక్రియను చక్కగా ప్రయోగించవలెను.॥౨॥

భావార్థము :-మానవులు పూర్వోక్తవిధిన శరీరదహనమొనర్చి సకల దిశలందు శరీరావయవములను అగ్నిద్వారా చేర్చవలయును.॥౨॥

2. To the Quarters-Swaha! To the Moon Swaha! To the Stars Swaha! To the Waters Swaha! To the Ocean Swaha! To the Navel Swaha! To the Purifyng light Swaha!.

౧౯౪౯.వాచ ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, వాగాదయో లిఙ్గోక్తా దేవతాః, స్వరాడనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౧౯౪౯ వాచే స్వాహా ప్రాణాయ స్వాహా। ప్రాణాయ స్వాహా చక్షుషే

స్వాహా చక్షుషే స్వాహా। శ్రోత్రాయ స్వాహా శ్రోత్రాయ స్వాహా ॥3॥

ప.వి:- వాచే, స్వాహా, ప్రాణాయ, స్వాహా, ప్రాణాయ, స్వాహా, చక్షుషే, స్వాహా, చక్షుషే, స్వాహా, శ్రోత్రాయ, స్వాహా, శ్రోత్రాయ, స్వాహా ॥3॥

పదార్థః:- (వాచే) వాగిన్ద్రియహోమాయ (స్వాహా) (ప్రాణాయ) శరీరస్యావయవాన్ జగత్ప్రాణే గమనాయ (స్వాహా) (ప్రాణాయ) ధనంజయగమనాయ (స్వాహా) (చక్షుషే) ఏకస్య చక్షుర్గోలకస్య దహనాయ (స్వాహా) (చక్షుషే) ఇతరస్య నేత్రగోలకస్య దహనాయ (స్వాహా) (శ్రోత్రాయ) ఏకస్య శ్రోత్రగోలకస్య విభాగాయ (స్వాహా) (శ్రోత్రాయ) ద్వితీయస్య శ్రోత్రగోలకస్య విభాగాయ స్వాహా.॥3॥

అన్వయః:- హే మనుష్యా! యూయం మృతశరీరస్య వాచే స్వాహా ప్రాణాయ స్వాహా ప్రాణాయ స్వాహా చక్షుషే స్వాహా చక్షుషే స్వాహా శ్రోత్రాయ స్వాహా శ్రోత్రాయ స్వాహోక్తా ఘృతాహుతీశ్చితాయాం ప్రక్షిపత.॥3॥

భావార్థః:- యే సుగన్ధియుక్తేన ఘృతాదిసమ్భారేణ మృతం శరీరం దాహయేయుస్తే పుణ్యభాజో జాయన్తే.॥3॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు ప్రేతశరీరముయొక్క (వాచే) వాణింద్రియ సంబంధమగు హోమముకొరకు (స్వాహా) సుందరక్రియను (ప్రాణాయ) శరీరావయవములను విశ్వమందలి ప్రాణవాయువులో చేర్చుటకై (స్వాహా) సత్క్రియను (ప్రాణాయ) ధనంజయ వాయువు ప్రాప్తికొరకు (స్వాహా) సత్క్రియను (చక్షుషే) ఒక నేత్ర గోళమును దహనమొనర్చుటకై (స్వాహా) చక్కని ఆహుతిని (చక్షుషే) రెండవ నేత్ర గోళమును దహన మొనర్చుటకై (స్వాహా) సుందర ఆహుతిని (శ్రోత్రాయ) ఒక కర్ణ విభాగముకొరకు (స్వాహా) చక్కని ఆహుతిని (శ్రోత్రాయ) రెండవ కర్ణవిభాగముకై (స్వాహా) ఈ శబ్దము నుచ్చరించుచు ఘృతాహుతిని చితియం దుంచవలయును.॥3॥

భావార్థము :- మృతక శరీరమును ఘృతము మున్నగు సామగ్రులచే ఆహుతుల నిచ్చుచు దహన మొనర్చువారు ఉత్తమ పుణ్యభాగులగుదురు.॥3॥

3. To speech Swaha! To Breath Swaha! To Dhananjaya Vayu Swaha! To the right eye Swaha! To the left eye Swaha! To the right ear Swaha! To the left ear Swaha!.

౧౯౫౦.మనస ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, శ్రీర్దేవతా, నిచృద్ బృహతీ ఛన్దః, మధ్యమః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౧౯౫౦ మనసః కామమాకూతిం వాచః సత్యమశీయ ।

పశూనాꣳ రూపమన్నస్య రసో యశః శ్రీః శ్రయతాం మయి స్వాహా॥౪॥

ప.వి:- మనసః, కామమ్, ఆకూతిమిత్యా౨౨కూతిమ్, వాచః, సత్యమ్, అశీయ,

పశూనామ్, రూపమ్, అన్నస్య, రసః, యశః, శ్రీః, శ్రయతామ్, మయి, స్వాహా. ॥౪॥

పదార్థః :- (మనసః) అన్తఃకరణస్య (కామమ్) ఇచ్ఛాపూర్తిమ్ (ఆకూతిమ్) ఉత్సాహమ్ (వాచః) వాణ్యాః (సత్యమ్) సత్సు సాధు వచః (అశీయ) ప్రాప్నుయామ్ (పశూనామ్) గవాదీనామ్ (రూపమ్) సున్దరం స్వరూపమ్ (అన్నస్య) అత్తుమర్హస్యౌదనాదేః (రసః) మధురాదిః (యశః) కీర్తిః (శ్రీః) శోభనైశ్వర్యం చ (శ్రయతామ్) సేవతామ్ (మయి) జీవాత్మని (స్వాహా) సత్యయా క్రియయా ॥ ౪ ॥

అన్వయః:- హే మనుష్యా! యథాహం స్వాహైవం పూర్వపరోక్తప్రకారేణ మృతాని శరీరాణి దగ్ధ్వా మనసో వాచశ్చ సత్యం కామమాకూతిం పశూనాం రూపమశీయ యథా మయ్యన్నస్య రసో యశః శ్రీః శ్రయతాం తథైవం కృత్వా యూయమేనం ప్రాప్నుత ఏతా యుష్మాసు శ్రయన్తామ్ ॥ ౪ ॥

భావార్థః:- అత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. యే మనుష్యాః సువిజ్ఞానోత్సాహసత్యవచనైర్మృతాని శరీరాణి విధినా దాహయన్తి తే పశూన్ ప్రజధనధాన్యాదీని పురుషార్థేన లభన్తే ॥౪॥

పదార్థము :- ఓ మానవులారా! నేనెట్లు (స్వాహా) సత్యక్రియ ద్వారా ముందు వెనకల చెప్పిన విధముగా మృతశరీరమును దహనమొనర్చి (మనసః) అంతఃకరణము మరియు (వాచః) వాణియొక్క (సత్యమ్) విద్యమానములందుత్తమమైన (కామమ్) ఇచ్ఛాపూర్తిని (ఆకూతిమ్) ఉత్సాహమును (పశూనామ్) గోవులు మున్నగువాని (రూపమ్) సుందర స్వరూపమును (అశీయ) ప్రాప్తించుకొనుచున్నానో, ఎట్లు (మయి) జీవాత్మనగు నాయందు (అన్నస్య) భుజించదగిన అన్నాది పదార్థముల (రసః) మధుర రసాదులను (యశః) కీర్తిని (శ్రీః) శోభ మరియు ఐశ్వర్యమును (శ్రయతామ్) ఆశ్రయింతునో, అదేవిధముగ మీరును పొందుడు. కీర్త్యాదులను నివి మీయందు ఆశ్రయమును పొందునుగాక! ॥౪॥

భావార్థము:-ఈ మంత్రమున వాచకలుప్తోపమాలంకారము గలదు. ఏ మనుష్యులు చక్కని విజ్ఞానము, ఉత్సాహము మరియు సత్యవచనములచే మృతకశరీరమును విధిపూర్వకముగ దహనసంస్కారమొనర్చెదరో, వారు ధనధాన్యాదులు, పశువులు, చక్కని సంతానాదులచే ఉత్తమ పురుషార్థపరులై యుండెదరు. ॥౪॥

4. The wish and purpose of the mind and truth of speech may I obtain. Bestowed on me be cattle's beauty, sweet taste of food, fame and grace, through truthful speech and virtuous conduct.

౩౯।౫। ప్రజాపతిరిత్యస్య దీర్ఘతమా ఋషిః, ప్రజాపతిర్దేవతా కృతిశ్ఛన్దః, నిషాదః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నదే విషయము.

౩౯।౫। ప్రజాపతిః సమ్భ్రియమాణః సమ్రాట్ సమ్భృతో వైశ్వదేవః సꣳసన్నో

ఘర్మః ప్రవృక్తస్తేజ ఉద్యత ఆశ్వినః పయస్యానీయమానే పౌష్ణో

విష్యన్దమానే మారుతః క్లథన్। మైత్రః శరసి సన్తాయ్యమానే

వాయవ్యో హ్రియమాణ ఆగ్నేయో హూయమానో వాగ్ఘుతః ॥౫॥

ప.వి:- ప్రజాపతిరితి ప్రజా + పతిః, సమ్భ్రియమాణ ఇతి సమ్ + భ్రియమాణః, సమ్రాడితి సమ్ + రాట్, సమ్భృత, ఇతి సమ్ + భృతః, వైశ్వదేవ ఇతి వైశ్వ + దేవః, సꣳసన్న ఇతి సమ్ + సన్నః, ఘర్మః, ప్రవృక్త ఇతి ప్ర + వృక్తః, తేజః, ఉద్యత ఇత్యుత్ + యతః, ఆశ్వినః, పయసి, ఆనీయమాన ఇత్యా + నీయమానే, పౌష్ణః, విష్యన్దమానే, విస్యన్దమాన ఇతి వి + స్యన్దమానే, మారుతః, క్లథన్, మైత్రః, శరసి, సన్తాయ్యమాన ఇతి సమ్ తాయ్యమానే, వాయవ్యః, హ్రియమాణః, ఆగ్నేయః, హూయమానః, వాక్, హుతః ॥ ౫ ॥

పదార్థః:-(ప్రజాపతిః) ప్రజాయాః పాలకో జీవః (సమ్భ్రియమాణః) సమ్యక్ పోష్యమాణో భ్రియమాణో వా (సమ్రాట్) యః సమ్యగ్రాజతే సః (సమ్భృతః) సమ్యక్

పోషితోధృతో వా (వైశ్వదేవః) విశ్వేషాం దేవానాం దివ్యానాం జీవానాం పదార్థనాం వా యః సమ్భృష్టీ (సంసన్నః) సమ్యక్ గచ్ఛన్ ప్రాప్నువన్ (ఘర్మః) (ప్రవృక్తః) శరీరాత్పృథక్ భూతః (తేజః) (ఉద్యతః) ఊర్ధ్వం గచ్ఛన్ (ఆశ్వినః) ఆశ్వినోః ప్రాణాపానగత్యోరయం సమ్భృష్టీ (పయసి) ఉదకే (ఆనీయమానే) సమన్తాత్ప్రాప్తే (పౌష్ణః) పూష్ణః పృథివ్యా అయం సమ్భృష్టీ (విస్యన్దమానే) విశేషేణ గమ్యమానే (మారుతః) మనుష్యదేహానామయమ్ (క్లథన్) హింసాం కుర్వన్ (మైత్రః) మిత్రస్యాయం సమ్భృష్టీ (శరసి) తడాగే (సన్తాయ్యమానే) విస్తార్యమాణే పాల్యమానే వా (వాయవ్యః) వాయౌ భవః (హ్రియమాణః) యో హ్రియతే సః (ఆగ్నేయః) అగ్నిదేవతాకః (హూయమానః) శబ్ద్యమానః (వాక్) యో వదతి సః (హుతః) శబ్దితః ॥ ౫ ॥

అన్వయః:-హే మనుష్యా ! యేనేశ్వరేణ సమ్భ్రియమాణః సమ్రాడ్ వైశ్వదేవః సంసన్నో ఘర్మస్తేజః ప్రవృక్త ఉద్యత ఆశ్విన ఆనీయమానే పయసి పౌష్ణో విస్యన్దమానే మారుతః క్లథన్మైత్రః సన్తాయ్యమానే శరసి వాయవ్యో హ్రియమాణ ఆగ్నేయో హూయమానో వాగ్ఘుతః ప్రజాపతిః సమ్భృతోఽస్తి తమేవ పరమాత్మానం యూయముపాధ్వమ్ ॥ ౫ ॥

భావార్థః:- యదాఽయం దేహం త్యక్త్వా సర్వేషు పృథివ్యాదిపదార్థేషు భ్రమన్ యత్ర కుత్ర ప్రవిశన్ యతస్తతో గచ్ఛన్ కర్మానుసారేణేశ్వరవ్యవస్థయా జన్మ ప్రాప్నోతి తథైవ సుప్రసిద్ధో భవతి ॥ ౫ ॥

పదార్థము :- ఓ మానవులారా! ఏ పరమేశ్వరుడు (సమ్భ్రియమాణః) చక్కగా పోషించబడిన లేక ధారణమొనర్చబడిన (సమ్రాట్) చక్కగా ప్రకాశించునట్టి (వైశ్వదేవః) సర్వోత్తమ జీవుల లేక పదార్థముల సంబంధమున (సంసన్నః) చక్కగా ప్రాప్తించుచున్నట్టి (ఘర్మః) ఎండరూపముగ నున్న (తేజః) ప్రకాశము, మరియు (ప్రవృక్తః) శరీరమునుండి వేరైనట్టి (ఉద్యతః) పైకి వెళ్లుచున్న (ఆశ్వినః) ప్రాణాపానసంబంధ తేజము (ఆనీయమానే) చక్కగా ప్రాప్తించినట్టి (పయసి) జలములందు (పౌష్ణః) పృథివిసంబంధమగు తేజము (విస్యన్దమానే) విశేషముగ లభించిన సమయములో (మారుతః) మానవశరీరసంబంధమగు తేజము (క్లథన్) హింసయొనర్చుచు (మైత్రః) మిత్రమమగు ప్రాణసంబంధ తేజము (సన్తాయ్యమానే) విస్తారమొనర్చబడిన లేక పాలనమొనర్చబడిన (శరసి) సరస్సు [చెరువు] నందు (వాయవ్యః) వాయు సంబంధమగు తేజము (హ్రియయాణః) హరించబడినట్టి (ఆగ్నేయః) అగ్నిదేవతసంబంధమగు తేజము (హూయమానః) పిలువబడినట్టి (వాక్) మాట్లాడునట్టి (హుతః) శబ్దమొనర్చబడిన తేజము మరియు (ప్రజాపతి) ప్రజారక్షకుడగు జీవము (సమ్భృతః) చక్కగా పోషణము లేక ధారణమొనర్చబడిన అట్టి పరమాత్మనే మీరు ఉపాసించుడు. ॥౫॥

భావార్థము :- ఈ శరీరమును వదలిన జీవుడు సమస్త పృథివ్యాది పదార్థములందు భ్రమించుచు ఇచ్చటచ్చట అంతటను ప్రవేశించుచు కర్మానుసారముగ ఈశ్వర వ్యవస్థయందు జన్మను పొందుచుండును. అప్పుడే అది మరల ప్రసిద్ధమగుచున్నది. ॥౫॥

5. Worship Him alone Who retains the soul called Prajapati, (the nourisher of men); the well protected soul called Samrat, (filled with lustre); the well received soul called Vaishvadeva (Connected with all material objects), the soul separated from the body, called Dharma (full of brilliance); the soul progressing called Teja (light); the soul well received in water called Ashwin (connected with Prana and Apanas); timely received soul called Paushan (the light connected with the Earth); the violent soul called Maruta (the light connected with the Earth; (the light connected with man's body); the soul reared in water called Maitra (connected with man's Prana); the attacking soul called vayavya (full of velocity like air); the soul invoked called Agneya (burning) lustrous like fire), the soul recognised as head called vak (one that commands and gives orders).

౩౯।౬.సవితేత్యస్య దీర్ఘతమా ఋషిః, సవితాదయో దేవతాః, విరాడ్ ధృతిశ్ఛన్దః, ధైవతః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల నా విషయమే.

౩౯।౬ సవితా ప్రథమేఽహన్నగ్నిర్ద్వితీయే వాయుస్తృతీయ ఆదిత్యశ్చతుర్థే
చన్ద్రమాః పఞ్చమఽఋతుః షష్ఠే మరుతః సప్తమే బృహస్పతిరష్టమే
మిత్రో నవమే వరుణో దశమఽఇన్ద్రఽఏకాదశే విశ్వే దేవా ద్వాదశే॥౬॥

ప.వి:- సవితా, ప్రథమే, అహన్, అగ్నిః, ద్వితీయే, వాయుః, తృతీయే, ఆదిత్యః, చతుర్థే, చన్ద్రమాః, పఞ్చమే, ఋతుః, షష్ఠే, మరుతః, సప్తమే, బృహస్పతిః, అష్టమే, మిత్రః, నవమే, వరుణః, దశమే, ఇన్ద్రః, ఏకాదశే, విశ్వే, దేవాః, ద్వాదశే. ॥ ౬ ॥

పదార్థః:- (సవితా) సూర్యః (ప్రథమే) ఆదిమే (అహన్) దినే (అగ్నిః) వహ్నిః (ద్వితీయే) ద్వయోః పూర్ణే (వాయుః) (తృతీయే) (ఆదిత్యః) (చతుర్థే) (చన్ద్రమాః) (పఞ్చమే) (ఋతుః) (షష్ఠే) (మరుతః) మనుష్యాదయః (సప్తమే) (బృహస్పతిః) బృహతాం పాలకః సూత్రాత్మా (అష్టమే) (మిత్రః) ప్రాణః (నవమే) (వరుణః) ఉదానః (దశమే) (ఇన్ద్రః) విద్యుత్ (ఏకాదశే) (విశ్వే) సర్వే (దేవాః) దివ్యగుణాః (ద్వాదశే) ॥ ౬ ॥

అన్వయః:- హే మనుష్యా! అనేన జీవేన ప్రథమేఽహన్ సవితా ద్వితీయేఽగ్నిస్తృతీయే వాయుశ్చతుర్థ ఆదిత్యః పఞ్చమే చన్ద్రమాః షష్ఠ ఋతుః సప్తమే మరుతోఽష్టమే బృహస్పతిర్నవమే మిత్రో దశమే వరుణ ఏకాదశ ఇన్ద్రో ద్వాదశేఽహని విశ్వే దేవాశ్చ ప్రాప్యన్తే ॥ ౬ ॥

భావార్థః:- హే మనుష్యా! యదేమే జీవాః శరీరం త్యజన్తి తదా సూర్యప్రకాశాదీన్ పదార్థాన్ ప్రాప్య కిఞ్చిత్కాలం భ్రమణం కృత్వా స్వకర్మానుయోగేన గర్భాశయం గత్వా శరీరం ధృత్వా జాయన్తే తదైవ పుణ్యపాపకర్మణా సుఖదుఃఖాని ఫలాని భుఞ్జతే. ॥ ౬ ॥

పదార్థము :- మానవులారా! ఈ జీవాత్మ (ప్రథమే) శరీరమును వదలి [మొదటి] (అహన్) దినమున (సవితా) సూర్యుడు (ద్వితీయే) రెండవదినమున (అగ్నిః) అగ్ని (తృతీయే) మూడవదినమున (వాయుః) వాయువు (చతుర్థే) నాలుగవదినమున (ఆదిత్యః) మాసము [నెల] (పఞ్చమే) ఐదవదినమున (చన్ద్రమాః) చంద్రుడు (షష్ఠే) ఆరవదినమున (ఋతుః) వసంతము మున్నగు ఋతువులు (సప్తమే) ఏడవదినమున (మరుతః) మానవులు మున్నగు ప్రాణులు (అష్టమే) ఎనిమిదవదినమున (బృహస్పతిః) గొప్ప రక్షకమగు సూత్రాత్మ వాయువు (నవమే) తొమ్మిదవ దినమునన (మిత్రః) ప్రాణము (దశమే) పదియవదినమున (వరుణః) ఉదానము (ఏకాదశే) పదునొకండవనాడు (ఇన్ద్రః) విద్యుత్తు మరియు (ద్వాదశే) పండ్రెండవ దినమున (విశ్వే) సమస్త (దేవాః) దివ్యమగు ఉత్తమగుణములు ప్రాప్తించుచున్నవి. ।౬॥

భావార్థము :- ఓ మానవులారా! ఈ జీవుడు శరీరమును వదలినప్పుడు సూర్యప్రకాశము మున్నగు పదార్థములను పొంది, కొంతకాల మీవిధముగ భ్రమణ మొనర్చి తన కర్మలకనుకూలమగు గర్భాశయమును పొంది శరీరమును ధరించును. పూర్ణత్వమును పొంది ఉత్పన్నమగును. అప్పటినుండియే పుణ్యపాపకర్మల ఫలితముగ సుఖదుఃఖరూపఫలమును అనుభవించుచుండును. ।౬॥

6. After death, the soul goes to the Sun on the first day; to Agni on the second; to Vayu on the third; to Aditya on the fourth; to Chandrama (the moon) on the fifth; to Ritu on the sixth; to Maruts on the seventh; to Brihaspati on the eighth; to Mitra on the ninth; to Varuna on the tenth; to Indra on the eleventh; to all divine, noble traits on the twelfth.

౧౯౫౩. ఉగ్రశ్చేత్యస్య దీర్ఘతమా ఋషిః, మరుతో దేవతాః, భురిగ్గాయత్రీ ఛన్దః, షడ్జః స్వరః.

పునః కే జీవాః కిం గుణాః సన్తీత్యాహ. ఏ జీవము లే గుణములు కలిగియున్నవి?

౧౯౫౩ ఉగ్రశ్చ భీమశ్చ ధ్వాన్తశ్చ ధునిశ్చ।
సాసహ్వాꣳశ్చాభియుగ్వా చ విక్షిపః స్వాహా॥౭॥

ప.వి:-ఉగ్రః, చ, భీమః, చ, ధ్వాన్త ఇతి ధు+ఆన్తః, చ, ధునిః, చ, సాసహ్వాన్, ససహ్వానితి ససహ్వాన్, చ, అభియుగ్వేత్యభి + యుగ్వా, చ, విక్షిప ఇతి వి + క్షిపః, స్వాహా ॥ ౭ ॥

పదార్థః :-(ఉగ్రః) తీవ్రస్వభావః (చ) శాన్తః (భీమః) బిభేతి యస్మాత్స భయంకరః (చ) నిర్భయః (ధ్వాన్తః) ధ్వాన్తమన్ధకారం ప్రాప్తః (చ) ప్రకాశం గతః (ధునిః) కమ్పమానః (చ) నిష్కమ్పః (సాసహ్వాన్) భృశం సహమానః (చ) అసహమానో వా (అభియుగ్వా) యోఽభిమతో యుంక్తే సః (చ) వియుక్తః (విక్షిపః) యో విక్షిపతి విక్షేపం ప్రాప్నోతి సః (స్వాహా) స్వకీయయా క్రియయా ॥ ౭ ॥

అన్వయః:-హే మనుష్యా! మరణం ప్రాప్తో జీవః స్వాహోగ్రశ్చ భీమశ్చ ధ్వాన్తశ్చ ధునిశ్చ సాసహ్వాంశ్చాభియుగ్వా చ విక్షిపో జాయతే ॥ ౭ ॥

భావార్థః:-హే మనుష్యా! యే జీవాః పాపాచరణాస్త ఉగ్రా, యే ధర్మాచరణాస్తే శాన్తా, యే భయప్రదాస్తే భీమా,యే భయం ప్రాప్తాస్తే భీతా యేఽభయప్రదాస్తే నిర్భయా యేఽవిద్యాయుక్తాస్తేఽన్ధకా రావృతా యే విద్వాంసో యోగినస్తే ప్రకాశయుక్తా యేఽజితేన్ద్రియాస్తే చఞ్చలాః యే జితేన్ద్రియాస్తే ఽచఞ్చలాః స్వస్వకర్మఫలాని సహమానాః సంయుక్తా విక్షేపం ప్రాప్తాః సన్తోఽత్ర జగతి నిత్యం భ్రమన్తీతి విజానీత ॥ ౭ ॥

పదార్థము :- మానవులారా! మరణముద్వారా శరీరమును వదలిన జీవుడు (స్వాహా) తా నొనర్చిన కర్మవలన (ఉగ్రః) తీవ్ర స్వభావముగల (చ) శాంతము (భీమః) భయంకరమైనట్టిది (చ) నిర్భయమైన (ధ్వాన్తః) అంధకార ప్రాప్తిని (చ) ప్రకాశప్రాప్తిని (ధునిః) కంపనముగలది (చ) కంపనరహితము [నిర్భయమగు] (సాసహ్వాన్) అతి సహనముగల (చ) సహనరహితమగు (అభియుగ్వా) అన్నివిధముల నియమముగలది (చ) అన్నిటికి దూరముగనుండు (విక్షిపః) కదలిక గలది యగుచున్నది.॥౭॥

భావార్థము :- ఓ మానవులారా! పాపాచరణముగల జీవులు కఠోర, ధర్మాత్ములగువారు శాంత, భయంకరులు భీమశబ్దముగల, భయపడుజీవులు భీతశబ్దముగలవి, అభయప్రదమైనవి నిర్భయములుగను, అవిద్యతో గూడినవి అంధకారయుక్తము,విద్వాంసులగు యోగులు ప్రకాశయుక్తులుగ, జితేంద్రియత్వములేనివి చంచలములుగను, జితేంద్రియత్వముగలవి స్థిర స్వభావముగలవిగను, తమతమ కర్మఫలముల ననుభవించుచు సంయుక్తములు, విక్షేపమును పొందుచు ఈ ప్రపంచమునందు సదా భ్రమణమొనర్చు చుండునని తెలిసికొనుడు. ॥౭॥

7.The soul after death, according to its actions becomes fierce and calm; terrible and fearless; ignorant and enlightened; trembling and steadfast; for bearing and unforbearing; passionate and ascetic; and a prey to bewilderment.

౧౯౫౮. అగ్నిమిత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్న్యాదయో లిఙ్గోక్తా దేవతాః,నిచృదత్యష్టిశ్ఛన్దః, గాన్ధారః స్వరః.

కే జనా ఉభయజన్మనోః సుఖమాప్నువన్తీత్యాహ.

ఏ మానవులు రెండు జన్మలయందు సుఖమును పొందుచున్నారు?

౧౯౫౪ అగ్నిం హృదయేనాశనిం హృదయాగ్రేణ పశుపతిం
కృత్స్నహృదయేన భవం యక్నా। శర్వం మతస్నాభ్యామీశానం
మన్యునా మహాదేవమన్తః పర్శవ్యేనోగ్రం దేవం
వనిష్ఠునా వసిష్ఠహనుః శిఙ్గీని కోశ్యాభ్యామ్ ॥౮॥

ప.వి:- అగ్నిమ్, హృదయేన, అశనిమ్, హృదయాగ్రేణేతి హృదయ + అగ్రేణ, పశుపతిమితి పశు + పతిమ్, కృత్స్నహృదయేనేతి కృత్స్న + హృదయేన, భవమ్, యక్నా, శర్వమ్, మతస్నాభ్యామ్, ఈశానమ్, మన్యునా, మహాదేవమితి మహా + దేవమ్, అన్తఃఉ పర్శవ్యేన, ఉగ్రమ్, దేవమ్, వనిష్ఠునా, వసిష్ఠహనురితి వసిష్ఠ + హనుః, శిఙ్గీని, కోశ్యాభ్యామ్ ॥౮॥

పదార్థః :-(అగ్నిమ్) పావకమ్ (హృదయేన) హృదయావయవేన (అశనిమ్) విద్యుతమ్ (హృదయాగ్రేణ) హృదయస్య పురోభాగేన (పశుపతిమ్) పశూనాం పాలకం జగద్ధర్తారం రుద్రం సర్వప్రాణమ్ (కృత్స్నహృదయేన) సంపూర్ణహృదయావయవేన (భవమ్) యస్సర్వత్ర భవతి తమ్ (యక్నా) యకృతా శరీరాఽవయవేన (శర్వమ్) విజ్ఞాతారమ్ (మతస్నాభ్యామ్) (హృదయపార్శ్వాఽవయవాభ్యామ్) (ఈశానమ్) సర్వస్య జగతః స్వామినమ్ (మన్యునా) దుష్టాచారిణః పాపం చ ప్రతి వర్తమానేన క్రోధేన (మహాదేవమ్) మహాంశ్చాసౌ దేవశ్చ తం పరమాత్మానం (అన్తః పర్శవ్యేన) అన్తః పార్శ్వావయవభావేన (ఉగ్రమ్) తీక్ష్ణస్వభావమ్ (దేవమ్) దేదీప్యమానమ్ (వనిష్ఠునా) ఆంత్రవిశేషేణ (వసిష్ఠహనుః) వసిష్ఠస్యాతిశయేన వాసహేతోర్హనురివ హనుర్యస్య తమ్. అత్ర సుపాం సులుగిత్యమః స్థానేసుః. (శిఙ్గీని) జ్ఞాతుం ప్రాప్తుం యోగ్యాని. అత్ర సగ్రిధాతోః పృషోదరాదినాభీష్టరూపసిద్ధిః. (కోశ్యాభ్యామ్) కోశ ఉదరే భవాభ్యాం మాంసపిణ్డాభ్యామ్.॥౮॥

అన్వయః :-హే మనుష్యా ! యే తే మృతా జీవా హృదయేనాగ్నిం హృదయాగ్రేణాశనిం కృత్స్నహృదయేన పశుపతిం యక్నా భవం మతస్నాభ్యాం శర్వం మన్యునేశానమన్తః పర్శవ్యేన

మహాదేవమున్గ్రం దేవం వనిష్ఠునా వసిష్ఠహనుః కోశ్యాభ్యాం శిజ్గీని ప్రాప్నువన్తీతి యూయం విజానీత.॥ ౮ ॥

భావార్థః :-యే మనుష్యాః సర్వాజ్గైర్ధర్మాచరణం విద్యాగ్రహణం సత్సజ్గం జగదీశ్వ రోపాసనం చ కుర్వన్తి తే వర్తమానభవిష్యతోర్జన్మనోః సర్వాణి సుఖాని ప్రాప్నువన్తి.॥ ౮ ॥

పదార్థము :-మానవులారా! శరీరములను వదలిపోయిన జీవులు (హృదయేన) హృదయరూప అవయవమునుండి (అగ్నిమ్) అగ్నిని (హృదయాగ్రేణ) హృదయముయొక్క పైభాగమునుండి (అశనిమ్) విద్యుత్తును (కృత్స్నహృదయేన) హృదయముయొక్క సంపూర్ణావయవములచే (పశుపతిమ్) పశువులు మున్నగు సర్వప్రాణుల రక్షకుడు, జగదుద్ధారణకర్త, సర్వమునకు జీవనహేతువగు పరమేశ్వరుని (యక్నా) యకృత్తురూప అవయవముచే (భవమ్) సర్వమున వ్యాప్తమైయున్న ఈశ్వరుని (మతస్నాభ్యామ్) హృదయముయొక్క ఇరుపక్ష అవయవములచే (శర్వమ్) విజ్ఞాన యుక్తుడగు పరమాత్మను (మన్యునా) దుష్టాచారులగు పాపాత్ములయెడ వర్తింపజేయు క్రోధముచే (ఈశానమ్) సమస్త జగత్స్వామియగు ఈశ్వరుని (అన్తః పర్శవ్యేన) లోపలనుండు ప్రక్కటెముకల అవయవములందున్న విజ్ఞానముచే (మహాదేవమ్) మహాదేవుడు (ఉగ్రమ్, దేవమ్) తీక్ష్ణ స్వభావుడు, ప్రకాశమానుడగు పరమేశ్వరుని (వనిష్ఠునా) విశేషమగు ఆంత్రము [ప్రేవు, ప్రేగు] చే (వసిష్ఠహనుః) అతిగా నివసించుటకు హేతువు, రాజువంటి హనువు [పెదవి] గలవారిని (కోశాభ్యామ్) ఉదరములోనుండు రెండు మాంసపిండములచే (శింగీని) తెలిసికొన లేదా పొందదగిన వస్తువుల నెట్లు పొందుచున్నవో, వానిని మీరు తెలిసికొనుడు.।౮॥

భావార్థము :- ఏ మనుష్యులు శరీరమునందలి సర్వాంగములచే ధర్మాచరణము, విద్యాగ్రహణము, సత్సంగము, పరమేశ్వరోపాసన నొనర్చుచుందురో, వారు ఇహపరజన్మలందును సుఖముల ననుభవించెదరు.।౮॥

8. The souls after death attain to fire with the heart; to lightning with the upper part of the heart; to Pashupati with the whole heart; to Bhava with the liver.

To Sharva with the two cardinal bones; to Ishana with righteous indignation; to Mahdeva with the intercostal flesh; to the Fierce God with the rectum; to handsome chinned person, to knowable and procurable powers with two lumps of flesh near the heart.

౯౫౫. ఉగ్రమిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఉగ్రాదయో లిఙ్గోక్తా దేవతాః, భురిగష్టిశ్ఛన్దః, మధ్యమః స్వరః.

మనుష్యాః కథముగ్రస్వభావాదీన్ ప్రాప్నువన్తీత్యాహ.

మానవు లెట్లు ఉగ్రస్వభావమును పొందుచున్నారు?

౯౫౫ ఉగ్రం లోహితేన మిత్రం సౌవ్రత్యేన రుద్రం దౌర్వ్రత్యేనేన్ద్రం ప్రక్రీడేన

మరుతో బలేన సాధ్యాన్ప్రముదా। భవస్య కణ్ఠ్యం రుద్రస్యాన్తః

పార్శ్వ్యం మహాదేవస్య యకృచ్ఛర్వస్య వనిష్ఠుః పశుపతేః పురీతత్ ॥౯॥

ప. వి:- ఉగ్రమ్, లోహితేన, మిత్రమ్, సౌవ్రత్యేన, రుద్రమ్, దౌర్వ్రత్యేనేతి దౌః + వ్రత్యేన, ఇన్ద్రమ్, ప్రక్రీడేనేతి ప్ర + క్రీడేన, మరుతః, బలేన, సాధ్యాన్, ప్రముదేతి ప్ర + ముదా, భవస్య, కణ్ఠ్యమ్, రుద్రస్య, అన్తఃఽ పార్శ్వ్యమిత్యన్తః + పార్శ్వ్యమ్, మహాదేవస్యేతి మహా + దేవస్య, యకృత్, శర్వస్య, వనిష్ఠుః, పశుపతేరితి పశు + పతేః పురీతత్, పురితదితి పురి + తత్ ॥ ౯ ॥

పదార్థః :-(ఉగ్రమ్) తీవ్రం గుణమ్ (లోహితేన) శుద్ధేన రక్తేన (మిత్రమ్) ప్రాణమివ సఖాయమ్ (సౌవ్రత్యేన) శ్రేష్ఠేన కర్మణా (రుద్రమ్) రోదయితారమ్ (దౌర్వ్రత్యేన) దుష్టాచారేణ (ఇన్ద్రమ్) పరమైశ్వర్యం విద్యుతం వా (ప్రక్రీడేన) (మరుతః) ఉత్తమాన్ మనుష్యాన్ (బలేన) (సాధ్యాన్) సాద్ధుం యోగ్యాన్ (ప్రముదా) ప్రకృష్టేన హర్షేణ (భవస్య) యః ప్రశంసితో భవతి తస్య (కణ్ఠ్యమ్) కణ్ఠే భవం స్వరమ్ (రుద్రస్య) దుష్టానాం రోదయితుః (అన్తఃపార్శ్వ్యమ్) అన్తః పార్శ్వే భవమ్ (మహాదేవస్య) మహతో విదుషః (యకృత్) హృదయస్థో రోహితః పిణ్డః (శర్వస్య) సుఖప్రాపకస్య (వనిష్ఠుః) ఆన్త్రవిశేషః. అత్ర సుపాం సులుగిత్యమః స్థానే సురాదేశః (పశుపతేః) (పురీతత్) హృదయస్య నాడీ ॥ ౯ ॥

అన్వయః:-హే మనుష్యా! గర్భాశయస్థా జీవా బాహ్యా వా లోహితేనోగ్రం సౌవ్రత్యేన మిత్రం దౌర్వ్రత్యేన రుద్రం ప్రక్రీడేనేన్ద్రం బలేన మరుతః ప్రముదా సాధ్యాన్ భవస్య కణ్ఠ్యం రుద్రస్యాన్తః పార్శ్వ్యం మహాదేవస్య యకృచ్ఛర్వస్య వనిష్ఠుః పశుపతేః పురీతత్ ప్రాప్నువన్తి.॥౯॥

భావార్థః:- హే మనుష్యా! యథా దేహినో రుధిరాద్యైరుగ్రాదిస్వభావాదీన్ ప్రాప్నువన్తి తథా గర్భాశయేఽపి లభన్తే ॥ ౯ ॥

పదార్థము :- ఓ మానవులారా! గర్భాశయములో నున్న లేదా బయటనుండునట్టి జీవులు (లోహితేన) శుద్ధమగు రుధిర [రక్త] ముచే (ఉగ్రమ్) తీవ్రగుణములను (సౌవ్రత్యేన) శ్రేష్ఠకర్మద్వారా (మిత్రమ్) ప్రాణములవంటి ప్రియమగు (దౌర్వ్రత్యేన) దుష్టాచరణముతో (రుద్రమ్) ఏడ్పించునట్టి (ప్రక్రీడేన) ఉత్తమక్రీడచే (ఇన్ద్రమ్) పరమైశ్వర్యము లేక విద్యుత్తు (బలేన) బలముతో (మరుతః) ఉత్తమమానవులను (ప్రముదా) మహానందముచే (సాధ్యాన్) సాధించుకొనదగిన పదార్థములను (భవస్య) ప్రశంసలను పొందువానియొక్క (కణ్ఠ్యమ్) కంఠమునందుగలుగు స్వరము (రుద్రస్య) దుష్టులనేడ్పించువాని (అన్తః పార్శ్వ్యమ్) లోపల ఎముకయందున్న (మహాదేవస్య) మహాదేవ విద్వాంసుని (యకృత్) హృదయములోనుండు

ఎల్లని పిండమును (సర్వస్య) సుఖప్రాపకుడగు మనుష్యుని (వనిష్ఠుః) ఆన్త్రవిశేషమును (పశుపతేః) పశురక్షకుడగువాని (పురీతత్) హృదయసంబంధనాడిని పొందుచున్నవి.।౯॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ దేహధారులు రుధిరము మున్నగు వానిచే తేజః స్వభావాదులను పొందుదురో అదేవిధముగ గర్భాశయమందును పొందుచుందురు.।౯॥

9. Souls inside or ouside the womb become virile through pure blood; lovely through virtuous deeds; chastisable through ignoble deeds; supreme through pastime; noble through spiritual force; achievers of aims through enjoyment. Suitable place for fire is between the ribs; for bile the liver; for waters the rectum; for soul the protector of bodily organs the pericardium.

౩౯.౧౦. లోమభ్య ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్నిర్దేవతా, ఆకృతిశ్ఛన్దః పఞ్చమః స్వరః.

మనుష్యైర్భస్మాన్తం శరీరం మన్త్రైర్దాహ్యమిత్యాహ.

మానవులు భస్మమగునంతవరకు శరీరమును మంత్రములతో దహనము చేయవలెను.

౩౯.౧౦ లోమభ్యః స్వాహా లోమభ్యః స్వాహా త్వచే స్వాహా త్వచే స్వాహా
లోహితాయ స్వాహా లోహితాయ స్వాహా మేదోభ్యః స్వాహా మేదోభ్యః
స్వాహా మాꣳసేభ్యః స్వాహా మాꣳసేభ్యః స్వాహా స్నావభ్యః స్వాహా
స్నావభ్యః స్వాహోఽస్థభ్యః స్వాహోఽస్థభ్యః స్వాహా మజ్జభ్యః
స్వాహా మజ్జభ్యః స్వాహా । రేతసే స్వాహా పాయవే స్వాహా ॥౧౦॥

ప.వి:- లోమభ్య ఇతి లోమ + భ్యః, స్వాహా, లోమభ్య ఇతి లోమ + భ్యః, స్వాహా, త్వచే, స్వాహా, త్వచే, స్వాహా, లోహితాయ, స్వాహా, లోహితాయ, స్వాహా, మేదోభ్య ఇతి మేదః + భ్యః, స్వాహా, మేదోభ్య ఇతి మేదః + భ్యః, స్వాహా, మాꣳసేభ్యః, స్వాహా, మాꣳసేభ్యః, స్వాహా, స్నావభ్య ఇతి స్నావ + భ్యః, స్వాహా స్నావభ్య ఇతి స్నావ + భ్యః, స్వాహా, అస్థభ్య ఇత్యస్థ

+ భ్యః, స్వాహా, అస్థభ్య ఇత్యస్థ + భ్యః, స్వాహా, మజ్జభ్య ఇతి మజ్జ + భ్యః, స్వాహా, మజ్జభ్య ఇతి మజ్జ + భ్యః, స్వాహా, రేతసే, స్వాహా, పాయవే, స్వాహా ॥ ౧౦ ॥

పదార్థః:-(లోమభ్యః) త్వగుపరిస్థేభ్యో బాలేభ్యః (స్వాహా) (లోమభ్యః) నఖాదిభ్యః (స్వాహా) (త్వచే) శరీరావరణదాహాయ (స్వాహా) (త్వచే) తదన్తరావరణదాహాయ (స్వాహా) (లోహితాయ) రక్తాయ (స్వాహా) (లోహితాయ) హృదయస్థాయ లోహితపిణ్డాయ (స్వాహా) (మేదోభ్యః) స్నిగ్ధేభ్యో ధాతువిశేషేభ్యః (స్వాహా) (మేదోభ్యః) సర్వశరీరావయవార్ద్రీకరేభ్యః (స్వాహా) (మాంసేభ్యః) బహిఃస్థేభ్యః (స్వాహా) (మాంసేభ్యః) శరీరాన్తర్గతేభ్యః (స్వాహా) (స్నావభ్యః) స్థూలనాడీభ్యః (స్వాహా) (స్నావభ్యః) సూక్ష్మాభ్యః సిరాభ్యః (స్వాహా) (అస్థభ్యః) శరీరస్థకఠినావయవేభ్యః (స్వాహా) (అస్థభ్యః) సూక్ష్మావయవాఽస్థిరూపేభ్యః (స్వాహా) (మజ్జభ్యః) అస్థ్యన్తర్గతేభ్యో ధాతుభ్యః (స్వాహా) (మజ్జభ్యః) తదన్తర్గతేభ్యః (స్వాహా) (రేతసే) వీర్యాయ (స్వాహా) (పాయవే) గుహ్యావయవదాహాయ (స్వాహా) ॥ ౧౦ ॥

అన్వయః:- మనుష్యైః ప్రేతక్రియాయాం ఘృతాదేర్లోమభ్యః స్వాహా లోమభ్యః స్వాహా త్వచే స్వాహా త్వచే స్వాహా లోహితాయ స్వాహా లోహితాయ స్వాహా మేదోభ్యః స్వాహా మేదోభ్యః స్వాహా మాంసేభ్యః స్వాహా మాంసేభ్యః స్వాహా స్నావభ్యః స్వాహా స్నావభ్యః స్వాహాఽస్థభ్యః స్వాహాఽస్థభ్యః స్వాహా మజ్జభ్యః స్వాహా మజ్జభ్యః స్వాహా రేతసే స్వాహా పాయవే స్వాహా సతతం ప్రయోజ్యా ॥ ౧౦ ॥

భావార్థః:-హే మనుష్యా! యావల్లోమాన్యారభ్య వీర్యపర్యన్తస్య తచ్ఛరీరస్య భస్మ న స్యాత్తావద్ ఘృతేన్ధనాని ప్రక్షిపత ॥ ౧౦ ॥

పదార్థము :- మానవులు దహనకర్మలందు ఘృతాదులచే (లోమభ్యః) చర్మముపైనుండు వెంట్రుకల [రోమముల] కై (స్వాహా) శబ్దమును (లోమభ్యః) నఖములు మున్నగు వానికొరకు స్వాహా (త్వచే) శరీరముయొక్క త్వచ [చర్మము]ను దహించుటకు స్వాహా (త్వచే) లోపలి త్వచను దహించుటకై స్వాహా (లోహితాయ) రుధిరమును దహించుటకు (స్వాహా, లోహితాయ) హృదయమున నుండు రుధిరపిండమును దహించుటకు స్వాహా (మేదోభ్యః) స్నిగ్ధ [మృదువు] ధాతువులను దహించుటకు స్వాహా (మేదోభ్యః) శరీరావయవముల నన్నింటిని ఆర్ద్ర [ద్రవ] మొనర్చు భాగములను దహించుటకు స్వాహా (మాంసేభ్యః) బాహ్య మాంసములను దహించుటకు స్వాహా (మాంసేభ్యః) లోపలి మాంసములను దహించుటకు స్వాహా (స్నావభ్యః) స్థూలనాడులను దహించుటకు స్వాహా (స్నావభ్యః) సూక్ష్మనాడులను దహించుటకు స్వాహా (అస్థభ్యః) శరీరస్థ కఠిన అవయవములను దహించుటకు స్వాహా (అస్థభ్యః) సూక్ష్మ అస్థికలరూప

అవయవములను దహించుటకు స్వాహా (మజ్జభ్యః) ఎముకలమధ్యనుండు మజ్జాధాతువుల కొరకు స్వాహా (మజ్జభ్యః) వాని అంతర్గత భాగములను దహించుటకు స్వాహా (రేతసే) వీర్యమును దహించుటకు స్వాహా (పాయవే) గుదారూప అవయవములను దహనమొనర్చుటకై (స్వాహా) ఈ స్వాహా శబ్దమును నిరంతరము ప్రయోగించవలెను. ॥౧౦॥

భావార్థము :- మానవులారా! మృతక కళేబరముయొక్క రోమములనుండి వీర్యమువరకు సంపూర్ణముగా భస్మమగునంతవరకు ఘృతము మరియు ఇంధనములను మండుచున్న చితావేదికయందు స్వాహాకారములతో ఆహుతుల నిచ్చుచుండవలయును. ॥౧౦॥

10. To the hair Swaha! To the nails Swaha. Swaha for burning the external skin. Swaha for burning the internal skin! Swaha for burning the blood. Swaha for burning the heart's blood. Swaha for burning the fats. Swaha for burning all the wet parts of the body! Swaha for burning the xternal fleshy parts. Swaha for burning the internal fleshy parts! Swaha for burning the gross sinews. Swaha for burning the subtle sinews. Swaha for burning the tough bones. Swaha for burning the soft bones. Swaha for burning the marrows. Swaha for burning the internal part of the marrows. Swaha for burning the semen. Swaha for burning the anus.

౧౯౫౭ ఆయాసాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్నిర్దేవతా, స్వరాడ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునర్మనుష్యై ర్జన్మాన్తరే సుఖార్థం కిం కర్తవ్యమిత్యాహ?

మానవులు జన్మాంతరసుఖముకొఱకు ఏమిచేయవలయును?

౧౯౫౭ ఆయాసాయ స్వాహా ప్రాయాసాయ స్వాహా సంయాసాయ స్వాహా
వియాసాయ స్వాహోద్యాసాయ స్వాహా। శుచే స్వాహా
శోచతే స్వాహా శోచమానాయ స్వాహా శోకాయ స్వాహా ॥౧౧॥

ప. వి:- ఆయాసాయేత్యా + యాసాయ, స్వాహా, ప్రాయాసాయ, ప్రయాసాయేతి ప్ర + యాసాయ, స్వాహా, సంయాసాయేతి సమ్ + యాసాయ, స్వాహా, వియాసాయేతి వి + యాసాయ, స్వాహా, ఉద్యాసాయేత్యుత్ + యాసాయ, స్వాహా, శుచే, స్వాహా, శోచతే, స్వాహా, శోచమానాయ, స్వాహా, శోకాయ, స్వాహా ॥౧౧॥

పదార్థః:-(ఆయాసాయ) సమన్తాత్ప్రాపణాయ (స్వాహా) (ప్రాయాసాయ) ప్రయాణాయ (స్వాహా) (సంయాసాయ) సమ్యగ్గమనాయ (స్వాహా) (వియాసాయ) వివిధప్రాప్తయే (స్వాహా) (ఉద్యాసాయ) ఊర్ధ్వం గమనాయ (స్వాహా) (శుచే) పవిత్రాయ (స్వాహా) (శోచతే) శుద్ధికర్త్రే (స్వాహా) (శోచమానాయ) విచారప్రకాశాయ (స్వాహా) (శోకాయ) శోచన్తి యస్మిఀస్తస్మై (స్వాహా) ॥౧౧॥

అన్వయః:-హే మనుష్యా! యుష్మాయ మాయాయాసాయస్వాహా ప్రాయాసాయ స్వాహా సంయాసాయ స్వాహా వియాసాయ స్వాహోద్యాసాయ స్వాహా శుచే స్వాహా శోచతే స్వాహా శోచమానాయ స్వాహా శోకాయ స్వాహా ప్రయుఙ్గ్ధ్వమ్ ॥౧౧॥

భావార్థః:- మనుష్యైః పురుషార్థాదిసిద్ధయే సత్యా వాగ్ మతిః క్రియా చానుష్ఠేయా యేన దేహాన్తరే జన్మాన్తరే చ మఙ్గలం స్యాత్ ॥౧౧॥

పదార్థము :-మానవులారా! మీరు (ఆయాసాయ) చక్కగా పొందుటకు (స్వాహా) స్వాహా శబ్దమును (ప్రాయాసాయ) పోవుటకు (స్వాహా) (సంయాసాయ) చక్కగా నడచుటకై (స్వాహా) (వియాసాయ) అనేక విధముల వస్తువుల ప్రాప్తికొరకు (స్వాహా) (ఉద్యాసాయ) పైకి పోవుటకై (స్వాహా) (శుచే) పవిత్రతకొరకు (స్వాహా) (శోచతే) శుద్ధియొనర్చువారికై (స్వాహా) (శోచమానాయ) ఆలోచనలను ప్రకాశపరచుటకొరకు (స్వాహా) మరియు (శోకాయ) శోకమొనర్చుదానికై (స్వాహా) స్వాహా శబ్దమును ప్రయోగమొనర్చుడు.॥౧౧॥

భావార్థము :- మానవులు పురుషార్థ సిద్ధికొరకు సత్యవాణిని, బుద్ధిని, క్రియను అనుష్ఠించుటచే ఈ జన్మము మరియు శరీరముల తరువాత శుభములు చేకూరగలవు.॥౧౧॥

11. Take nourishing diet for physical exertion, for lofty adventure, for concerted effort, for enmdeavour by different organs, for enterprise, for physical and mental purity, for contemplative soul, for expounding nice ideas, and for spiritual power.

౩౯।౧౨. తపస ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్నిర్దేవతా, త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః

పునర్మనుష్యైః కైః సాధనైః సుఖం ప్రాప్తవ్యమిత్యాహ?

మానవు లే సాధనములతో సుఖమును పొందవలయును?

౩౯।౧౨ తపసే స్వాహా తప్యతే స్వాహా తప్యమానాయ స్వాహా తప్తాయ

స్వాహా ఘర్మాయ స్వాహా। నిష్కృత్యై స్వాహా

ప్రాయశ్చిత్త్యై స్వాహా భేషజాయ స్వాహా॥౧౨॥

ప.వి:- తపసే, స్వాహా, తప్యతే, స్వాహా, తప్యమానాయ, స్వాహా, తప్తాయ, స్వాహా, ఘర్మాయ, స్వాహా, నిష్కృత్యై, నిః కృత్యా ఇతి నిః+కృత్యై, స్వాహా, ప్రాయశ్చిత్యై, స్వాహా, భేషజాయ, స్వాహా ॥౧౨॥

పదార్థః :-(తపసే) ప్రతాపాయ (స్వాహా) (తప్యతే) యస్తాపం ప్రాప్నోతి తస్మై (స్వాహా) (తప్యమానాయ) ప్రాప్తతాపాయ (స్వాహా) (తప్తాయ) (స్వాహా) (ఘర్మాయ) దినాయ (స్వాహా) (నిష్కృత్యై) నివారణాయ (స్వాహా) (ప్రాయశ్చిత్యై) పాపనివారణాయ (స్వాహా) (భేషజాయ) సుఖాయ. భేషజమితి సుఖనా. నిఘం. ౩.౬. స్వాహా ॥౧౨॥

అన్వయః :- మనుష్యైస్తపసే స్వాహా తప్యతే స్వాహా తప్యమానాయ స్వాహా తప్తాయ స్వాహా ఘర్మాయ స్వాహా నిష్కృత్యై స్వాహా ప్రాయశ్చిత్యై స్వాహా భేషజాయ స్వాహా చ నిరన్తరం ప్రయోక్తవ్యా ॥ ౧౨ ॥

భావార్థః :- మనుష్యైః ప్రాణాయామాదిసాధనైః సర్వం కిల్బిషం నివార్య సుఖం ప్రాప్తవ్యం ప్రాపయితవ్యం చ ॥౧౨॥

పదార్థము :- మానవులు (తపసే) ప్రతాపముకొరకు (స్వాహా) (తప్యతే) సంతాపమును పొందువారికొరకు (స్వాహా) (తప్యమానాయ) తాపముయొక్క ఉష్ణతను పొందువారికొరకు (స్వాహా) (తప్తాయ) తప్తమైన వారికొరకు (స్వాహా) (ఘర్మాయ) దినముగుటకు (స్వాహా) (నిష్కృత్యై) నివారణముకై (స్వాహా, ప్రాయశ్చిత్యై) పాపనివృత్తికొరకు (స్వాహా) మరియు (భేషజాయ) సుఖముకొరకు ఈ స్వాహా శబ్దమును నిరంతరము ప్రయోగించవలయును.॥౧౨॥

భావార్థము :- మానవులు ప్రాణాయామము మున్నగు సాధనములచే సకలకిల్బిషముల (సర్వపాపముల)ను నివారించుకొని స్వయముగా సుఖములను ప్రాప్తించుకొని ఇతరులకును ప్రాప్తింపజేయ వలయును.॥౧౨॥

Exert for the performance of religious duty, the advancement of the man of penance, the Brahmchari devoted to study, the recluse, the people lustrous like the Sun Try hard to avoid sins, expiate for them, and ward off physical ailments through medicine.

౧౩. యమాయేత్యస్య దీర్ఘతమా ఋషిః, అగ్నిర్దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

పునర్మనుష్యైః కిం కర్తవ్యమిత్యాహ.

మానవు లేమి చేయవలయును?

౧౯౫౯ యమాయ స్వాహాఽన్తకాయ స్వాహా మృత్యవే స్వాహా
బ్రహ్మణే స్వాహా బ్రహ్మహత్యాయై స్వాహా విశ్వేభ్యో
దేవేభ్యః స్వాహా ద్యావాపృథివీభ్యాం స్వాహా॥౧౩॥

ప. వి:- యమాయ, స్వాహా, అన్తకాయ, స్వాహా, మృత్యవే, స్వాహా, బ్రహ్మణే, స్వాహా, బ్రహ్మహత్యాయా ఇతి బ్రహ్మ+హత్యాయై, స్వాహా, విశ్వేభ్యః, దేవేభ్యః, స్వాహా, ద్యావాపృథివీభ్యామ్, స్వాహా.॥౧౩॥

పదార్థః :- (యమాయ) నియన్త్రే న్యాయాధీశాయ వాయవే వా (స్వాహా) (అన్తకాయ) నాశకాయ కాలాయ (స్వాహా) (మృత్యవే) ప్రాణత్యాగకారిణే సమయాయ (స్వాహా) (బ్రహ్మణే) బృహత్తమాయ పరమాత్మనే బ్రహ్మవిదుషే వా (స్వాహా) (బ్రహ్మహత్యాయై) బ్రహ్మణో వేదస్యేశ్వరస్య విదుషో వా హనననివారణాయ (స్వాహా) (విశ్వేభ్యః) అఖిలేభ్యః (దేవేభ్యః) విద్వద్భ్యో దివ్యేభ్యో జలాదిభ్యో వా (స్వాహా) (ద్యావాపృథివీభ్యామ్) సూర్యభూమి శోధనాయ (స్వాహా). ॥౧౩॥

అన్వయః :- హే మనుష్యా యూయం యమాయ స్వాహాఽన్తకాయ స్వాహా మృత్యవే స్వాహా బ్రహ్మణే స్వాహా బ్రహ్మహత్యాయై స్వాహా విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా ద్యావాపృథివీభ్యాం స్వాహా చ ప్రయుఙ్ ధ్వమ్ ॥ ౧౩ ॥

భావార్థః :-యే మనుష్యా న్యాయవ్యవస్థాం పాలయిత్వాఽల్పమృత్యుం వినివార్యేశ్వరవిదుషః సంసేవ్య బ్రహ్మహత్యాదిదోషాన్నివార్య సృష్టివిద్యాం విదిత్వాఽన్త్యేష్టిం విదధతి; తే సర్వేషాం మంగలప్రదా భవన్తి. సర్వదైవం మృతకశరీరం దగ్ధ్వా సర్వేషాం సుఖమున్నేయమితి ॥ ౧౩ ॥

పదార్థము :- ఓ మానవులారా! మీరు (యమాయ) నియంతయగు న్యాయాధీశునికొరకు లేక వాయువుకొరకు (స్వాహా) స్వాహా శబ్దము (అన్తకాయ) నాశనమొనర్చు కాలమునకై (స్వాహా, మృత్యవే) ప్రాణత్యాగ మొనర్చు సమయముకొరకు (స్వాహా, బ్రహ్మణే) బృహత్తముడు, సర్వోన్నతుడునగు పరమాత్మకొరకు లేక బ్రాహ్మణ విద్వాంసులకొరకు (స్వాహా) (బ్రహ్మహత్యాయై) బ్రహ్మ, వేదము లేక ఈశ్వరుడు వీరి హత్యను నివారించుటకు (స్వాహా, విశ్వేభ్యః) సమస్త (దేవేభ్యః) దివ్యగుణములతో గూడిన

విద్వాంసుల లేక జలములు మున్నగు వానికొరకు (స్వాహా) మరియు (ద్యావాపృథివీభ్యామ్) సూర్యుని మరియు భూమిని శోధించుటకొరకు స్వాహా శబ్దమును ప్రయోగించుడు.॥13॥

భావార్థము :- ఏ మనుష్యులు న్యాయవ్యవస్థను పాలించుచు, అల్పమృత్యువును దొలగించుచు, ఈశ్వరుడు మరియు విద్వాంసులను సేవించుచు, బ్రహ్మహత్య మున్నగు దోషములను నివారణమొనర్చుచు, సృష్టివిద్యను గూర్చి చక్కగా దెలిసికొని, అంత్యేష్టి కర్మవిధి నాచరించెదరో, వారు సర్వజనులకు, సకల ప్రాణులకు శుభములు గలిగించువా రగుచున్నారు. సర్వకాల, సర్వావస్థలయందును ఈ విధిగా మృతక శరీరమునకు దహన క్రియల నొనర్చి సర్వ మానవులకు సుఖోన్నతిని గలిగించవలయును.॥13॥

13. Honour the just ruler. Keep away Death, the great Finisher. Worship God, the Destroyer of the wicked. Contemplate on God, the Great. Try for the preservation of vedic knowledge. Revere all learned persons, utilise all the forces of nature. Acquire the knowledge of heaven and Earth.

అత్రాఽన్త్యేష్టికర్మవర్ణనాదేతదర్థస్య పూర్వాధ్యాయోక్తార్థేన సహ సఙ్గతిరస్తీతివేదితవ్యమ్

ఈ యధ్యాయములో అంత్యేష్టికర్మ వర్ణనగలదు. కావున దీనియర్థమునకు, పూర్వాధ్యాయములో నున్న యర్థమునకును సంబంధము గలదని గ్రహించవలయును.

ఇతి శ్రీమత్పరమవిద్వత్పరివ్రాజకాచార్యేణ శ్రీయుత దయానందసరస్వతీస్వామినా విరచితే సంస్కృతార్యభాషాభ్యాం సుభూషితే యజుర్వేదభాష్యే ఏకోనచత్వారింశోఽధ్యాయః పూర్తిమగాత్

శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య మహర్షిదయానందసరస్వతీస్వామివిరచితసంస్కృతార్యభాషావిభూషిత యజుర్వేదభాష్యమునందలి ముప్పది తొమిదవ అధ్యాయమునకు ఆర్యావర్తమునందలి ఆంధ్రప్రదేశస్థ ఇందూరు మండలాంతర్గత బీబిపేట కాపురస్థులైన స్వ. లోకా లక్ష్మయ్య, వేంకమాంబార్యులద్వితీయపుత్రుడు, శిష్యుడునునగు **'చతుర్వేద భాష్యానువాద భాస్కర'** బిరుదాంకితులు, వేదగిరి ప్రథమ పీఠాధిపతులునైన **'పం. లోకమలహరి సిద్ధాంతాచార్యుల'**చే నొనర్చబడిన ఆంధ్రానువాదము; పాలమూరు (మహబూబ్‌నగర్) జనపదమునందలి కొందుర్గు మండలాంతర్గత రావిర్యాల గ్రామవాస్తవ్యులు స్వ. శివనీలమ్మబుగ్గారెడ్డి గార్ల పుత్రుండు, కళాప్రపూర్ణ, వేదతత్త్వవేత్త పండిత గోపదేవశాస్త్రి దర్శనాచార్యుల శిష్యుండు, వేదగిరి స్థాపకులునైన సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద ఆచార్య **'మఱ్ఱి కృష్ణారెడ్డి'** సంపాదకత్వమున పరిష్కరింపబడిన

ముప్పది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

యజుర్వేదభాష్యము

40వ అధ్యాయము - విషయసూచిక

క్ర.సం.	విషయము	మంత్రములు
1.	మానవులు ఈశ్వరుని ఎరిగి ఏమి చేయవలయును?	౧,౧౦,౧౧
2.	వేదోక్తకర్మయొక్క ఉత్తమత్త్వము	౨
3.	ఆత్మను మరచినవారు ఎటువంటివారు?	౩
4.	ఎటువంటివాడు ఈశ్వరుని సాక్షాత్కరించును?	౪
5.	బ్రహ్మ విద్వాంసులకు దగ్గర, అవిద్వాంసులకు దూరముగా నున్నాడు.	౫
6.	ఈశ్వరవిషయం.	౬,౭
7.	ఎవరు అవిద్యాది దోషములను త్యజించుచున్నాడు?	౮
8.	అంధకారమును పొందువారెవరు?	౯
9.	విద్య, అవిద్యల ఉపాసనచే కలుగు ఫలము.	౧౨
10.	జడచేతనముల భేదము.	౧౩,౧౪
11.	దేహాన్త సమయమున ఏమి చేయవలయును?	౧౫
12.	ఈశ్వరుడెవరిపై దయచూపును?	౧౬
13.	ఈశ్వరోపదేశం.	౧౭

అథ చత్వారింశోఽధ్యాయః

అస్మిన్నధ్యాయే సప్తదశమన్త్రాఃసన్తీతివేదితవ్యమ్.

ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరా సువ । యద్భద్రం తన్నఽఆ సువ ॥య.30.3॥

౧౯౬౦.ఈశావాస్యమిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

అథ మనుష్యాః పరమాత్మానం విజ్ఞాయ కిఙ్కుర్య్యురిత్యాహ. మానవు లీశ్వరు నెఱిఁగి ఏమి చేయవలెను?

౧౯౬౦ ఈశా వాస్యమిదꣳ సర్వం యత్కిఞ్చ జగత్యాం జగత్ ।

తేన త్యక్తేన భుఞ్జీథా మా గృధః కస్య స్విద్ధనమ్ ॥౧॥

ప.వి:-ఈశా, వాస్యమ్, ఇదమ్, సర్వమ్, యత్, కిమ్, చ, జగత్యామ్, జగత్, తేన, త్యక్తేన, భుఞ్జీథాః, మా, గృధః, కస్య, స్విత్, ధనమ్ ॥౧॥

పదార్థః:-(ఈశా) ఈశ్వరేణ సకలైశ్వర్యసమ్పన్నేన సర్వశక్తిమతా పరమాత్మనా (వాస్యమ్) ఆచ్ఛాదయితుం యోగ్యం సర్వతోఽభివ్యాప్యమ్ (ఇదమ్) ప్రకృత్యాదిపృథివ్యన్తరమ్ (సర్వమ్) అఖిలమ్ (యత్) (కిమ్) (చ) (జగత్యామ్) గమ్యమానాయాం సృష్టౌ (జగత్) యద్గచ్ఛతి తత్ (తేన) (త్యక్తేన) వర్జితేన తచ్చిత్తరహితేన (భుఞ్జీథాః) భోగమనుభవేః (మా) నిషేధే (గృధః) అభికాంక్షీః (కస్య) (స్విత్) కస్యాపి స్విదితి ప్రశ్నే వా (ధనమ్) వస్తుమాత్రమ్.॥౧॥

అన్వయః:-హే మనుష్యాః! త్వం యదిదం సర్వం జగత్యాం జగదీశాఽఽవాస్యమస్తి తేన త్యక్తేన భుఞ్జీథాః కిఞ్చ కస్య స్విద్ధనం మా గృధః.॥౧॥

భావార్థః:- యే మనుష్యా ఈశ్వరాద్బిభ్యత్యయమస్మాన్ సర్వదా సర్వతః పశ్యతి జగదిదమీశ్వరేణ వ్యాప్తం సర్వత్రేశ్వరోఽస్తీతి వ్యాపకమన్తర్యామిణం నిశ్చిత్య కదాచిదప్యన్యాయాచరణేన కస్యాపి కిఞ్చిదపి ద్రవ్యం గ్రహీతుం నేచ్ఛేయుస్తే ధార్మికా భూత్వాఽత్ర పరత్రాభ్యుదయనిఃశ్రేయసే ఫలే ప్రాప్య సదాఽఽనన్దేయుః.॥౧॥

పదార్థము :- ఓ మానవా! నీవు (యత్) ఏ (ఇదమ్) ఈ ప్రకృతి మొదలుకొని పృథివి పర్యంతము (సర్వమ్) సమస్తము (జగత్యామ్) ప్రాప్తించుకొనదగిన సృష్టియందు (జగత్) జంగమ [చలనముగల] ప్రాణిమాత్రులు గలవో అవి (ఈశా) సంపూర్ణైశ్వర్యవంతుడు, సర్వశక్తిమంతుడునగు పరమాత్మచే (వాస్యమ్) ఆచ్ఛాదన మొనర్చునది, అనగా అన్నివైపులనుండి వ్యాప్తమై యున్నవి (తేన) అట్టి (త్యక్తేన) త్యాగమొనర్చబడిన జగములోని (భుంజీథాః) పదార్థముల, భోగముల ననుభవించుము (కించ) కాని (కస్య, స్విత్) ఏ యితరుల (ధనమ్) ధనమును, వస్తుమాత్రమును (మాగృధః) అభిలషించకుము.॥౧॥

భావార్థము:- పరమేశ్వరుడు సర్వత్ర వ్యాప్తమైయుండి సదా అన్నివైపులనుండి సర్వమును చూచు చున్నాడని, సదా మన మొనర్చు కర్మలను గాంచుచున్నాడని, ప్రత్యణువునందును విద్యమానుడై యున్నాడని నిశ్చయించుకొని భయపడుచు అన్యాయాచరణముచే ఎవ్వరిధనము నేమాత్రమును దీసికొనవలదు. ఇట్లొనర్చువారు ధర్మాత్ములై ఇహలోక సుఖములను మరియు పరలోకముక్తిరూప సుఖములను పొంది సదా ఆనందమయులై యుందురు.॥౧॥

1. O man, all moving beings in the universe are enveloped by the Omnipotent God. Enjoy what God hath granted thee. Covet not the wealth of any man!.

౧౯౬౧. కుర్వన్నిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, భురిగనుష్టుప్ ఛన్దః ధైవతః స్వరః.

అథ వైదికకర్మణః ప్రాధాన్యముచ్యతే. వేదోక్త కర్మయొక్క ఉత్తమత్వము.

౧౯౬౧ కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతꣳ సమాః।

ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే ॥౨॥

ప.వి:- కుర్వన్, ఏవ, ఇహ, కర్మాణి, జిజీవిషేత్, శతమ్, సమాః, ఏవమ్, త్వయి, న, అన్యథా, ఇతః, అస్తి, న కర్మ, లిప్యతే, నరే ॥౨॥

పదార్థః:-(కుర్వన్) (ఏవ) (ఇహ) అస్మిన్ సంసారే (కర్మాణి) ధర్మ్యాణి వేదోక్తాని నిష్కామకృత్యాని (జిజీవిషేత్) జీవితుమిచ్ఛేత్ (శతమ్) (సమాః) సంవత్సరాన్ (ఏవమ్) అమునా ప్రకారేణ (త్వయి) (న) నిషేధే (అన్యథా) (ఇతః) అస్మాత్ ప్రకారాత్ (అస్తి) భవతి (న) నిషేధే (కర్మ) అధర్మ్యమవైదికం మనోర్థసంబన్ధికర్మ (లిప్యతే) (నరే) నయన కర్తరి.॥౨॥

అన్వయః :-మనుష్య ఇహ కర్మాణి కుర్వన్నేవ శతం సమా జిజీవిషేదేవం ధర్మ్యే కర్మణి ప్రవర్త్తమానే త్వయి నరే న కర్మ లిప్యతే ఇతోఽన్యథా నాస్తి లేపాభావః ॥ ౨ ॥

భావార్థః :-మనుష్యా ఆలస్యం విహాయ సర్వస్య ద్రష్టారం న్యాయాధీశం పరమాత్మానం కర్తుమర్హాం తదాఽజ్ఞాం చ మత్వా శుభాని కర్మాణి కుర్వన్తోఽశుభాని త్యజన్తో బ్రహ్మచర్యేణ విద్యాసుశిక్షే ప్రాప్యోపస్థేన్ద్రియనిగ్రహేణ వీర్యమున్నీయాల్పమృత్యుం ఘ్నన్తు. యుక్తాహారవిహారేణ శతవార్షికమాయుః ప్రాప్నువన్తు. యథా యథా మనుష్యాః సుకర్మసు చేష్టన్తే తథా తథైవ పాపకర్మతో బుద్ధిర్నివర్త్తతే విద్యాయుః సుశీలతా చ వర్ద్ధతే.॥౨॥

పదార్థము :- మనుష్యుడు (ఇహ) ఈ జగమునందు (కర్మాణి) ధర్మయుక్త, వేదోక్త నిష్కామ కర్మలను (కుర్వన్) ఒనర్చుచు (ఏవ) మాత్రమే (శతమ్) నూరు (సమాః) సంవత్సరములు (జిజీవిషేత్) జీవించు కోరికగలిగియుండవలెను (ఏవమ్) ఈ విధమగు ధర్మయుక్త కర్మలందు ప్రవర్తించుచో (కర్మ) అధర్మయుక్తమగు అవైదిక కామ్యకర్మలందు (న లిప్యతే) లిప్తుడూగాజాలడు. కర్మ అంటకుండుటకు (ఇతః) ఇంతకన్నమించి ఇతర (అన్యథా) అన్యవిధమగు (న, అస్తి) మార్గములేదు.॥౨॥

భావార్థము :-మానవులు సోమరితనమును వదలి సర్వమును సదా చూచుచున్నట్టి పరమాత్మను, ఆచరించదగిన ఆతని యాజ్ఞలను స్వీకరించి శుభకర్మల నాచరించుచు దుష్కర్మలను త్యజించవలయును. బ్రహ్మచర్య సేవనమున విద్య మరియు ఉత్తమ శిక్షణను పొంది ఉపస్థేంద్రియ నిగ్రహమొనర్చి, పరాక్రమమును వృద్ధినొందించుకొని అల్పమృత్యువులను నిర్జించవలయును. యుక్తాహార విహారాదులచే నూరుసంవత్సరముల ఆయుష్యమును పొందవలయును. మానవు లెట్లెట్లు సత్కర్మలందు అభిరుచిని గలిగియుందురో, అట్లట్లే పాపకర్మలందు బుద్ధి ప్రవేశించకుండును. దానివలన విద్య, ఆయుష్యము, సుశీలత్వములు పెంపొందు చుండును. ॥౨॥

2. Man, only doing unselfish, religious deeds in this world, should wish to live for a hundred years. So Karma cleaveth not to man. No way is there for thee but this for emancipation.

౧౯౬౨. అసుర్యా ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథాత్మహన్తారో జనాః కీదృశా ఇత్యాహ.

ఆత్మహనన మొనర్చువారు అనగ ఆత్మను మరచినవారు ఎటువంటివారు అగుదురు?

౧౯౬౨ అసుర్యా నామ తే లోకా అన్ధేన తమసావృతాః।
తాంస్తే ప్రేత్యాపి గచ్ఛన్తి యే కే చాత్మహనో జనాః॥౩॥

ప.వి:– అసుర్యాః, నామ, తే, లోకాః, అన్ధేన, తమసా, ఆవృతా, ఇత్యా+వృతాః, తాన్, తే, ప్రేత్యేతి, ప్ర + ఇత్య, అపి గచ్ఛన్తి, యే, కే, చ, ఆత్మహన, ఇత్యాత్మ + హనః, జనాః.॥3॥

పదార్థః :-(అసుర్యాః) అసురాణాం ప్రాణపోషణతత్పరాణామవిద్యాదియుక్తానామిమే సమ్బన్ధిన స్తత్సదృశః పాపకర్మాణః (నామ) ప్రసిద్ధా (తే) (లోకాః) లోకన్తే పశ్యన్తి తే జనాః (అన్ధేన) అన్ధకారరూపేణ (తమసా) అత్యావరకేణ (ఆవృతాః) సమన్తాద్యుక్తా ఆచ్ఛాదితాః (తాన్) దుఃఖాన్ధకారావృతాన్ భోగాన్ (తే) (ప్రేత్య) మరణం ప్రాప్య (అపి) జీవన్తోపి (గచ్ఛన్తి) ప్రాప్నువన్తి (యే) (కే) (చ) (ఆత్మహనః) య ఆత్మానం ఘ్నన్తి తద్విరుద్ధమాచరన్తి తే (జనాః) మనుష్యాః.॥3॥

అన్వయః :-యే లోకా అన్ధేన తమసాఽఽవృతా యే కే చాత్మహనో జనాః సన్తి, తేఽసుర్యా నామ, తే ప్రేత్యాపి తాన్ గచ్ఛన్తి.॥3॥

భావార్థః:-త ఏవ అసురా దైత్యా రాక్షసాః పిశాచా దుష్టా మనుష్యాయ ఆత్మన్యన్యద్ వాచ్యన్యత్ కర్మణ్యన్యదాచరన్తి తే న కదాచిదవిద్యాదుఃఖసాగరాదుత్తీర్యాఽఽనన్దం ప్రాప్తుం శక్నువన్తి. యే చ యదాత్మనా తన్మనసా, యన్మనసా తద్వాచా, యద్వాచా తత్కర్మణాఽనుతిష్ఠన్తి, త ఏవ దేవా ఆర్యా సౌభాగ్యవన్తోఽఖిలం జగత్పవిత్రయన్త ఇహాముత్రాతులం సుఖమశ్నువతే ॥3॥

పదార్థము:-ఏ (లోకాః) చూచువారు (అన్ధేన) అన్ధకారరూప (తమసా) జ్ఞానమును చుట్టుకొనియుండు అజ్ఞానముచే (ఆవృతాః) అన్నివైపులనుండి కప్పబడి (చ) మరియు (యే) ఏ (కే) ఎవరు (ఆత్మహనః) ఆత్మకు విరుద్ధముగా ఆచరణమొనర్చువారగు (జనాః) మనుష్యులున్నారో (తే) వారు (అసుర్యా) స్వంత ప్రాణపోషణమందే తత్పరులై, అవిద్య మున్నగు దోషములతో గూడినవారి సంబంధముగలవారలై, అట్టి పాపములనే యొనర్చుటయందు (నామ) ప్రసిద్ధులగుచుందురో (తే) వారు (ప్రేత్య) మరణించిన పిదప (అపి) కూడ మరియు జీవితులై యున్నప్పుడును (తాన్) అదేవిధమగు దుఃఖములకులోనై అజ్ఞానరూప అంధకారముచే గూడిన భోగములను (గచ్ఛన్తి) పొందుచుందురు.॥3॥

భావార్థము :-ఏ మనుష్యులు ఆత్మయందొకటి భావించుచు, వాణిద్వారా వేరొకటి చెప్పుచు మరోవిధముగ నాచరించెదరో, అట్టివారే అసురులు, దైత్యులు, రాక్షసులు, పిశాచులునైయుందురు. అట్టివారెప్పుడును అవిద్యరూపమగు దుఃఖసాగరమునుండి తరింపజాలరు, ఆనందమును పొందజాలరు. ఎవరైతే ఆత్మ, మనస్సు, వాణి మరియు కర్మలచే నిష్కపటులై ఒకే విధముగా ఆచరణ మొనర్చెదరో అట్టివారు దేవతలు, ఆర్యులు, సౌభాగ్యశాలురునై, సర్వజగత్తును పవిత్రపరచుచు ఇహపరలోక సుఖముల కధికారు లగుదురు.॥3॥

3. Verily, the men engulfed in the darkness of ignorance, and those who disobey the dictates of conscience, are sinners given to carnal pleasures. They, in this life, and after death, attain to those sensual enjoyments enwrapt in affliction and ignorance.

౧౯౬౩ అనేజదిత్యస్య దీర్ఘతమా ఋషిః, బ్రహ్మ దేవతా, నిచృత్త్రిష్టుప్ ఛన్దః, ధైవతః స్వరః.

కీదృశో జన ఈశ్వరం సాక్షాత్కరోతీత్యాహ. ఎటువంటివాడు ఈశ్వరుని సాక్షాత్కరించుకొనును?

౧౯౬౩ అనేజదేకం మనసో జవీయో నైనద్దేవా ఆప్నువన్పూర్వమర్షత్।

తద్ధావతోఽన్యానత్యేతి తిష్ఠత్తస్మిన్నపో మాతరిశ్వా దధాతి ॥౪॥

ప.వి:- అనేజత్, ఏకమ్, మనసః, జవీయః, న, ఏనత్, దేవాః, ఆప్నువన్, పూర్వమ్, అర్షత్, తత్, ధావతః, అన్యాన్, అతి, ఏతి, తిష్ఠత్, తస్మిన్, అపః, మాతరిశ్వా, దధాతి ॥౪॥

పదార్థః:-(అనేజత్) న ఏజతే కమ్పతే తదచలత్ స్వావస్థాయాశ్చ్యుతిః కమ్పనం తద్రహితమ్ (ఏకమ్) అద్వితీయం బ్రహ్మ (మనసః) మనోవేగాత్ (జవీయః) అతిశయేన వేగవత్ (న) (ఏనత్) (దేవాః) చక్షురాదీనీన్ద్రియాణి వా (ఆప్నువన్) ప్రాప్నువన్తి (పూర్వమ్) పురఃసరం పూర్ణం (అర్షత్) గచ్ఛత్ (తత్)(ధావతః) విషయాన్ ప్రతి పతతః (అన్యాన్) స్వస్వరూపాద్విలక్షణాన్మనోవాగిన్ద్రియాదీన్ (అతి) ఉల్లంఘనే (ఏతి) ప్రాప్నోతి గచ్ఛతి (తిష్ఠత్) స్వస్వరూపేణ స్థిరం సత్ (తస్మిన్) సర్వత్రాఽభివ్యాప్తే (అపః) కర్మ క్రియాం వా (మాతరిశ్వా) మాతర్యన్తరిక్షే శ్వసితి ప్రాణాన్ధరతి వాయుస్తద్వద్వర్తమానో జీవః (దధాతి).॥౪॥

అన్వయః:-హే విద్వాంసో మనుష్యాః! యదేకమనేజన్మనసో జవీయః పూర్వమర్షద్ బ్రహ్మాఽస్త్యేనద్దేవానాప్నువంస్తత్స్వయం తిష్ఠత్సత్స్వానన్తవ్యాప్త్యా ధావతోఽన్యానత్యేతి తస్మిన్స్థిరే సర్వత్రాభి వ్యాప్తే మాతరిశ్వా వాయురివ జీవోఽపో దధాతీతి విజానీత.॥౪॥

భావార్థః:-బ్రహ్మణోఽనన్తత్వాద్యత్ర యత్ర మనో యాతి, తత్ర తత్ర పురస్తాదేవాఽభివ్యాప్త మగ్రస్థం బ్రహ్మ వర్తతే తద్విజ్ఞానం శుద్ధేన మనసైవ జాయతే చక్షురాదిభిరవిద్వద్భిశ్చ ద్రష్టుమశక్యమస్తి స్వయం నిశ్చలం సత్సర్వాన్ జీవాన్ నియమేన చాలయతి ధరతి చ తస్యాతిసూక్ష్మత్వాదతీన్ద్రియత్వాద్ధార్మికస్య విదుషో యోగిన ఏవ సాక్షాత్కారో భవతి నేతరస్య.॥౪॥

పదార్థము :- ఓ విద్వాంసులారా! ఏది (ఏకమ్) అద్వితీయము (అనేజత్) కంపించనిది, చలించనిది [అనగా తన స్థానమునుండి కదలనిది] (మనసః) మనోవేగము కన్నను (జవీయః) అతివేగవంతమైనది (పూర్వమ్) అన్నిటికన్న ముందుముందు (అర్షత్) నడచుచు, అనగా ఎవరైన ఎచ్చటికైన వెళ్లినచో అదివరకే అచ్చటికి చేరియున్న ఏ బ్రహ్మము గలదో (ఏనత్) ఆ పూర్వోక్త పరమేశ్వరుని (దేవాః) చక్షువులు [నేత్రములు] మున్నగు ఇంద్రియములు (న, ఆప్నువత్) పొందజాలవు (తత్) ఆ పరబ్రహ్మ తనంతటతానే (తిష్ఠత్) స్థిరమైయున్నాడు. తన అనంత వ్యాపకముచే (ధావతః) విషయములవైపు బడిపోవుచున్న (అన్యాన్) ఆత్మస్వరూపమునకు విలక్షణములగు మనస్సు, వాణి మున్నగు ఇంద్రియములను (అతి, ఏతి) ఉల్లంఘించి [అతిక్రమించి] పోవుచున్నది. (తస్మిన్) అట్టి సర్వత్ర అభివ్యాప్తమై స్థిరమైయున్న పరమేశ్వరుని స్థిరత్వమునందు (మాతరిశ్వా) అంతరిక్షమునందు ప్రాణములను ధారణమొనర్చు వాయువువలె జీవుడు (అపః) కర్మను లేక క్రియను (దధాతి) ధారణమొనర్చుచున్నాడని మీరు తెలిసికొనుడు.॥4॥

భావార్థము :- పరబ్రహ్మ అనంతుడగుటచే ఎచ్చటెచ్చటికి మనస్సు పోవుచున్నదో, అచ్చటచ్చట మొదటినుండియే అభివ్యాప్తుడై ముందునుండియే స్థిరుడైయున్నాడు. ఆయనవిజ్ఞానము శుద్ధమనస్సుచేతనే సాధ్యమగును. కాని చక్షురాదింద్రియములచేతగాని, అవిద్వాంసులుగాని చూచుటగాని పొందుటగాని సాధ్యము గాజాలదు. ఆతడు స్వయముగా నిశ్చలుడై యుండును. సమస్త జీవకోటిచే నిండియున్న లోకలోకాంతరములను నియమమునందు నడుపుచు ధారణమొనర్చుచున్నాడు. ఆయన అతి సూక్ష్మాతి సూక్ష్ముడు. ఇంద్రియ గమ్యమునకు అసాధ్యుడగు కారణమున ధర్మాత్ములగు విద్వాంసులు, యోగులు మాత్రమే యాతని సాక్షాత్కార జ్ఞానమును ప్రాప్తించుకొనగలరు. కాని అన్యులకు సాధ్యముగాదు. ॥4॥

4. God is permanent, One, swifter than mind, beyond the reach of physical organs, speeding on before them. He through His Omnipresence, outstrips the physical organs running after passion.

Residing in Him the souls perform action.

౧౯౬౪. తదేజతీత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

విదుషాం నికటేఽవిదుషాం చ బ్రహ్మ దూరేఽస్తీత్యాహ.

బ్రహ్మ విద్వాంసులకు దగ్గఱగను, అవిద్వాంసులకు దూరముగను ఉన్నాడు.

౧౯౬౪ తదేజతి తన్నైజతి తద్దూరే తద్వన్తికే ।

తదన్తరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః ॥౫॥

ప.వి:- తత్, ఏజతి, తత్, న, ఏజతి, తత్, దూరే, తత్, ఊం ఇత్యూం, అన్తికే, తత్, అన్తః, అస్య, సర్వస్య, తత్, ఊం ఇత్యూం, సర్వస్య, అస్య, బాహ్యతః.।౫॥

పదార్థః :- (తత్) (ఏజతి) కమ్పతే చలతి మూఢదృష్ట్యా (తత్) (న) (ఏజతి) కమ్పతే కమ్ప్యతే వా (తత్) (దూరే) అధర్మాత్మభ్యోఽవిద్వద్భ్యోఽయోగిభ్యః (తత్) (ఉ) (అన్తికే) ధర్మాత్మనాం విదుషాం యోగినాం సమీపే (తత్)(అన్తః) ఆభ్యన్తరే (అస్య) (సర్వస్య) అఖిలస్య జగతో జీవసమూహస్య వా (తత్) (ఉ) (సర్వస్య) సమగ్రస్య (అస్య) ప్రత్యక్షాఽప్రత్యక్షాత్మకస్య (బాహ్యతః) బహిరపి వర్తమానః.।౫॥

అన్వయః :- హే మనుష్యాస్తద్బ్రహ్మైజతి, తన్నైజతి తద్దూరే తద్వన్తికే తదస్య సర్వస్యాన్తస్తదు సర్వస్యాఽస్య బాహ్యతో వర్తత ఇతి నిశ్చినుత.।౫॥

భావార్థః :-హే మనుష్యాస్తద్బ్రహ్మ మూఢదృష్టౌ కమ్పత ఇవ తత్స్వతో వ్యాపకత్వాత్క్వాచిన్న చలతి యే తదాజ్ఞావిరుద్ధాస్తే ఇతస్తతో ధావన్తోఽపి తన్న విజానన్తి యే చేశ్వరాజ్ఞానుష్ఠాతారస్తే స్వాత్మస్థమతినికటం బ్రహ్మ ప్రాప్నువన్తి యద్బ్రహ్మ సర్వస్య ప్రకృత్యాదేర్బాహ్యాఽభ్యన్తరాఽవయవానభివ్యాప్య సర్వేషాం జీవానామన్తర్యామిరూపతయా సర్వాణి పాపపుణ్యాత్మకకర్మాణి విజానన్ యాథాతథ్యం ఫలం ప్రయచ్ఛత్యేతదేవ సర్వైర్ధ్యేయమస్మాదేవ సర్వైర్భేతవ్యమితి. ।౫॥

పదార్థము :- ఓ మానవులారా! (తత్) ఆ బ్రహ్మ (ఏజతి) మూర్ఖుల దృష్టిలో చలాయమానుడుగా నుండును (తత్, న, ఏజతి) కాని తన స్వరూపముచే చలాయమానుడు కాడు, చలించడు (తత్) ఆతడు (దూరే) ధర్మహీనులకు, విద్యావిహీనులకు, యోగులుగానివారికి చాల దూరము, అనగా కోట్ల కొలది సంవత్సరములందును ప్రాప్తించజాలడు. (తత్) అది (ఉ, అన్తికే) ధర్మాత్ములు, విద్వాంసులు యోగులకు మాత్రమే సమీపమున నుండును (తత్) అది (అస్య) ఈ (సర్వస్య) సకల జగత్తు మరియు జీవుల (అన్తః) లోపల [అన్తఃకరణములందు] (ఉ) మరియు (తత్) ఆయన (అస్య, సర్వస్య) ఈ ప్రత్యక్ష మరియు అప్రత్యక్షరూప జగత్తునకు (బాహ్యతః) బయటను వర్తమానుడైయున్నాడు.।౫॥

భావార్థము :- ఓ మానవులారా! ఆ పరబ్రహ్మ మూర్ఖుల దృష్టియందు కంపించుచున్నట్లుండును. కాని ఆయన సర్వవ్యాపకుడగుటచే ఎప్పుడును చలించడు. ఆతని యాజ్ఞకు విరుద్ధముగ నుండువారు అటు నిటు పరుగులెత్తుచును కూడ ఆతనిని దెలిసికొన లేరు. ఈశ్వరాజ్ఞానుష్ఠానవంతులు మాత్రమే తమ యాత్మయందే స్థిరమై అతి సమీపమునందేయున్న బ్రహ్మను ప్రాప్తించుకొనగలుగుదురు. ఏ పరబ్రహ్మ సమస్త ప్రకృత్యాదుల బాహ్యాభ్యంతరములందు అభివ్యాప్తుడైయుండి అంతర్యామిరూపమున సకల ప్రాణుల సమస్త పాపపుణ్యరూప

కర్మలను చక్కగా నెరుగుచు సరియైన ఫలము నిచ్చుచున్నాడో, ఆతనినే మానవులెల్లరును ధ్యానమందుంచుకొనవలెను. మరియు ఎల్లరును ఆతనికే భయపడవలయును. ।౫॥

5. God moves in the eyes of fools. He is motionless. He is far distant from the irreligious and ignorant, and near the yogis. He is within this entire universe, and surrounds it externally.

౧౯౬౫. యస్త్విత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథేశ్వరవిషయమాహ. ఈశ్వర విషయము.

౧౯౬౫ యస్తు సర్వాణి భూతాన్యాత్మన్నేవానుపశ్యతి ।

సర్వభూతేషు చాత్మానం తతో న వి చికిత్సతి ।౬॥

ప. వి:- యః, తు, సర్వాణి, భూతాని, ఆత్మన్, ఏవ, అనుపశ్యతీత్యను + పశ్యతి, సర్వభూతేష్వితి సర్వ + భూతేషు, చ, ఆత్మానమ్, తతః, న, వి, చికిత్సతి ॥ ౬ ॥

పదార్థః :- (యః) విద్వాన్ జనః (తు) పునరర్థే (సర్వాణి) అఖిలాని (భూతాని) ప్రాణ్యప్రాణిరూపాణి (ఆత్మన్) పరమాత్మని (ఏవ) (అనుపశ్యతి) విద్యాధర్మయోగాభ్యాసానన్తరం సమీక్షతే (సర్వభూతేషు) సర్వేషు ప్రకృత్యాదిషు (చ) (ఆత్మానమ్) అతతి సర్వత్ర వ్యాప్నోతి తమ్ (తతః) తదనన్తరమ్ (న) (వి) (చికిత్సతి) సంశయం ప్రాప్నోతి.॥ ౬ ॥

అన్వయః:-హే మనుష్యాః! య ఆత్మన్నేవ సర్వాణి భూతాన్యనుపశ్యతి, యస్తు సర్వభూతేష్వాత్మానం చ సమీక్షతే, స తతో న విచికిత్సతీతి యూయం విజానీత ॥ ౬ ॥

భావార్థః:-హే మనుష్యాః! యే సర్వవ్యాపినం న్యాయకారిణం సర్వజ్ఞం సనాతనం సర్వాత్మానం సకలస్య ద్రష్టారం పరమాత్మానం విదిత్వా సుఖదుఃఖహానిలాభేషు స్వాత్మవత్సర్వాణి భూతాని విజ్ఞాయ ధార్మికా జాయన్తే త ఏవ మోక్షమశ్నువతే ॥ ౬ ॥

పదార్థము :- మానవులారా! (యః) ఏ విద్వాంసులు (ఆత్మన్) పరమాత్మయందు (ఏవ) మాత్రమే (సర్వాణి) సమస్త (భూతాని) ప్రాణులను, ప్రాణరహితముల నన్నింటిని (అనుపశ్యతి) విద్య, ధర్మము, యోగాభ్యాసముల తరువాత ధ్యానదృష్టితో జూచెదరో (తు) మరియు నెవరు (సర్వభూతేషు) సమస్త ప్రకృత్యాది పదార్థములందును కూడ (ఆత్మానమ్) ఆత్మను (చ) చూచెదరో, అట్టి విద్వాంసులు (తతః) ఆ

భావార్థము:- ఓ మానవులారా! ఏ విద్వాంసులు సర్వవ్యాపి, న్యాయకారి, సర్వజ్ఞుడు, సనాతనుడు, సకలాత్మలందు అంతర్యామి, సర్వద్రష్టయగు పరమాత్మను దెలిసికొని సుఖదుఃఖములు, హానిలాభములందు తనయాత్మవలె సకల ప్రాణులను గాంచుచు ధార్మికులై యుందురో వారే మోక్షమును పొందగలుగుదురు.॥౬॥

6. The man, who sees all animate and inanimate creation in God, and God pervading all material objects, falls not a prey to doubt.

౧౯౬౬. యస్మిన్నిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, నిచృదనుష్టుప్ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ కేఽవిద్యాదిదోషాన్ జహతీత్యాహ. ఎవరు అవిద్యాది దోషములను త్యజించుచున్నారు?

౧౯౬౬ యస్మిన్సర్వాణి భూతాన్యాత్మైవాభూద్విజానతః ।

తత్ర కో మోహః కః శోక ఏకత్వమనుపశ్యతః ॥౭॥

ప. వి:- యస్మిన్, సర్వాణి, భూతాని, ఆత్మా, ఏవ, అభూత్, విజానత ఇతి వి + జానతః, తత్ర, కః, మోహః, కః, శోకః, ఏకత్వమిత్యేక + త్వమ్, అనుపశ్యత ఇత్యనుపశ్యతః ॥ ౭ ॥

పదార్థః:- (యస్మిన్) పరమాత్మని జ్ఞానే విజ్ఞానే ధర్మే వా (సర్వాణి) (భూతాని) (ఆత్మా) ఆత్మవత్ (ఏవ) (అభూత్) భవన్తి. అత్ర వచనవ్యత్యయేనైకవచనమ్. (విజానతః) విశేషేణ సమీక్షమాణస్య (తత్ర) తస్మిన్ పరమాత్మని స్థితస్య (కః) (మోహః) మూఢావస్థా (కః) (శోకః) పరితాపః (ఏకత్వమ్) పరమాత్మనోఽద్వితీయత్వమ్ (అనుపశ్యతః) అనుకూలేన యోగాభ్యాసేన సాక్షాద్ద్రష్టుః.॥౭॥

అన్వయః:- హే మనుష్యాః! యస్మిన్ పరమాత్మని విజానతః సర్వాణి భూతాన్యాత్మైవాభూత్, తత్రైకత్వమనుపశ్యతో యోగినః కో మోహోఽభూత్కః శోకశ్చ.॥౭॥

భావార్థః:- యే విద్వాంసః సంన్యాసినః పరమాత్మనా సహచరితాని ప్రాణిజాతాని స్వాత్మవద్విజానన్తి, యథా స్వాత్మనో హితమిచ్ఛన్తి, తథైవ తేషు వర్తన్త ఏకమేవాఽద్వితీయం పరమాత్మనః శరణముపాగతాః సన్తి తాన్ మోహశోకలోభాదయో దోషాః కదాచిన్నాప్నువన్తి యే చ స్వాత్మానం యథావద్విజ్ఞాయ పరమాత్మానం విదన్తి తే సదా సుఖినో భవన్తి.॥౭॥

పదార్థము :- ఓ మానవులారా! (యస్మిన్) ఏ పరమేశ్వరుని జ్ఞాన, విజ్ఞాన ధర్మములందు (విజానతః)

విశేషించి ధ్యానదృష్టితో జూచువారికి (సర్వాణి) సమస్త (భూతాని) ప్రాణులు (ఆత్మా,ఏవ) తన వలెనే సుఖదుఃఖములుగలవిగా (అభూత్) నుండుటను అనుభూతి నొందుదురు. వారికి (తత్ర) ఆ పరమాత్మ మున్నగు వానియందు (ఏకత్వమ్) అన్యభావములేకుండ (అనుపశ్యతః) అనుకూలమైన యోగాభ్యాసముచే సాక్షాత్కారము పొందిన యోగులగువారికి (కః, మోహః) మోహము [మూర్ఖత్వము] మరియు (కః, శోకః) శోకము లేక క్లేశము మున్నగునవి ఎక్కడుండును? అనగా ఉండజాలవు.॥౭॥

భావార్థము :- ఏ విద్వాంసులు, సన్న్యాసమహాపురుషులు పరమేశ్వరుని సహచారులగు ప్రాణిమాత్రులను తన ఆత్మకువలె నెరుగుదురో, అనగా స్వంత హితమును గోరుకొనునట్లే ఇతరుల హితమును అభిలషించెదరో, ఏకమాత్రుడు, అద్వితీయుడునగు పరమేశ్వరుని శరణమునే పొందుచున్నారో, అట్టివారికి మోహశోకములు గాని రాగద్వేషాదులుగాని ఎప్పుడును కలుగజాలవు. మరియు నెవరు తనయాత్మను యథావతుగా నెరిగి పరమాత్మను దెలిసికొనుచున్నారో, అట్టివారు సదా ఆనందము ననుభవించెదరు.॥౭॥

7. A man contemplating upon God, feels in Him all beings like unto him-self. Such a yogi looking upon God as an unequalled One, becomes free from delusion and grief.

౧౯౬౭.స పర్యగాదిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, స్వరాడ్జగతీ ఛన్దః, నిషాదః స్వరః.

పునః పరమేశ్వరః కీదృశ ఇత్యాహ. పరమేశ్వరు డెట్టివాడు?

౨౯౬౭ స పర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమస్నావిరꣳ శుద్ధమపాపవిద్ధమ్।

కవిర్మనీషీ పరిభూః స్వయమ్భూర్యాథాతథ్యతోఽ-

ర్థాన్వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః॥౮॥

ప.వి:-సః, పరి, అగాత్, శుక్రమ్, అకాయమ్, అవ్రణమ్, అస్నావిరమ్, శుద్ధమ్, అపాపవిద్ధమిత్యపాప + విద్ధమ్, కవిః, మనీషీ, పరిభూరితి పరి + భూః, స్వయమ్భూరితి స్వయమ్ + భూః, యాథాతథ్యత ఇతి యాథా + తథ్యతః, అర్థాన్, వి, అదధాత్, శాశ్వతీభ్యః, సమాభ్యః ॥౮॥

పదార్థః :- (సః) పరమాత్మా (పరి) సర్వతః (అగాత్) వ్యాప్తోఽస్తి (శుక్రమ్) ఆశుకరం సర్వశక్తిమత్ (అకాయమ్) స్థూలసూక్ష్మకారణశరీరరహితమ్ (అవ్రణమ్) అచ్ఛిద్ర మచ్ఛేద్యమ్ (అస్నావిరమ్) నాడ్యాదిసంబన్ధరహితమ్ (శుద్ధమ్) అవిద్యాదిదోషరహిత త్వాత్సదా పవిత్రమ్ (అపాపవిద్ధమ్) యత్ పాపయుక్తం పాపకారి పాపప్రియం కదాచిన్న భవతి తత్ (కవిః) సర్వజ్ఞః (మనీషీ) సర్వేషాం జీవానాం మనోవృత్తీనాం వేత్తా (పరిభూః) యే దుష్టాన్ పాపినః పరిభవతి తిరస్కరోతి సః (స్వయమ్భూః) అనాదిస్వరూపో యస్య సంయోగేనోత్పత్తిర్వియోగేన వినాశో మాతాపితరౌ గర్భవాసో జన్మవృద్ధిక్షయౌ చ న విద్యన్తే (యాథాతథ్యతః) యథార్థతయా (అర్థాన్) వేదద్వారా సర్వాన్ పదార్థాన్ (వి) విశేషేణ (అదధాత్) విధత్తే (శాశ్వతీభ్యః) సనాతనీభ్యోఽనాదిస్వరూపాభ్యః స్వస్వరూపేణోత్పత్తి వినాశరహితాభ్యః (సమాభ్యః) ప్రజాభ్యః.।౮॥

అన్వయః:- హే మనుష్యాః! యద్ బ్రహ్మ శుక్రమకాయమవ్రణమస్నావిరం శుద్ధమపాపవిద్ధం పర్యగా ద్యః కవిర్మనీషీః పరిభూః స్వయమ్భూః పరమాత్మా శాశ్వతీభ్యః సమాభ్యో యాథాతథ్యతోఽర్థాన్ వ్యదధాత్స ఏవ యుష్మాభిరుపాసనీయః..।౮॥

భావార్థః :- హే మనుష్యాః! యద్యనన్తశక్తిమదజం నిరన్తరం సదాముక్తం న్యాయకారి నిర్మలం సర్వజ్ఞం సర్వస్య సాక్షి నియన్తృ అనాదిస్వరూపం బ్రహ్మ కల్పాదౌ జీవేభ్యః స్వోక్తైర్వేదైః శబ్దార్థసమ్బన్ధవిజ్ఞాపికాం విద్యాం నోపదిశేత్తర్హి కోఽపి విద్వాన్న భవేత్, న చ ధర్మార్థకామమోక్ష ఫలం ప్రాప్తుం శక్నుయాత్ తస్మాదిదమేవ సదైవోపాధ్వమ్.।౮॥

పదార్థము :- ఓ మానవులారా! ఏ బ్రహ్మ (శుక్రమ్) శీఘ్రకారి, సర్వశక్తిమంతుడు (అకాయమ్) స్థూల సూక్ష్మ కారణ శరీరములు లేనివాడు (అవ్రణమ్) ఛిద్రరహితుడు మరియు ఛేదించసాధ్యముగానివాడు (అస్నావిరమ్) నాడి మున్నగువానితో గూడ సంబంధ రూప బంధనములు లేనివాడు (శుద్ధమ్) అవిద్య మున్నగు దోషములు లేని కారణమున సదా పవిత్రుడు మరియు (అపాపవిద్ధమ్) పాపయుక్తుడుగాని, పాపకారిగాని, పాపములందు ఎప్పుడును ప్రీతిగలవాడుగాని కాజాలడు (పరి, అగాత్) సర్వదిశలనుండి వ్యాప్తుడైయున్నవాడు (కవిః) సర్వత్ర, సర్వజ్ఞుడు (మనీషీ) సకల ప్రాణుల మనోవృత్తులనెరుగువాడు (పరిభూః) దుష్టులగు పాపాత్ములను తిరస్కరించువాడు (స్వయంభూః) అనాది స్వరూపుడు, అనగా ఆతడు సంయోగముచే ఉత్పత్తి, వియోగముచే నాశము లేనివాడు. మాతాపితాదులు, గర్భవాసము, జన్మము, వృద్ధి, మరణములు మున్నగునవి లేనివాడు. అట్టి పరమాత్మ (శాశ్వతీభ్యః) సనాతన అనాది స్వరూపులు - తమ తమ స్వరూపములచే ఉత్పత్తి వినాశరహితులగు (సమాభ్యః) ప్రజలకొరకు (యాథాతథ్యతః) యథార్థ భావముతో

(అర్థాన్) వేదములద్వారా సమస్త పదార్థములను (వ్యదధాత్) విశేషముగా సృష్టించెను. (సః) అట్టి పరమేశ్వరుడే మీ యందరకు ఉపాసించదగినవాడై యున్నాడని తెలిసికొనుడు.।౮॥

భావార్థము :- ఓ మానవులారా! ఎవడు అనంతుడు, శక్తిశాలి, అజన్ముడు, నిరంతరము సదాముక్తుడు, న్యాయకారి, నిర్మలుడు, సర్వజ్ఞుడు, సర్వసాక్షి, నియంత, అనాదిస్వరూపుడగు పరబ్రహ్మ కల్పారంభమున జీవులకు తాను చెప్పినట్టి వేదములద్వారా శబ్దములు, అర్థములు మరియు వాని సంబంధములను దెలిసికొనునటుల ఉపదేశములనిచ్చినాడు [అట్లీయకున్నచో ఎవ్వరును విద్వాంసులు గాకపోయెడివారు. మరియు ధర్మార్థకామమోక్షముల ఫలములను భోగించుటకు సమర్థులును గాకుండెడివారు] కావుననే అందరును ఆ పరమాత్మనే సదా ఉపాసించుచుండవలయును. ।౮॥

8. God is All pervading, Lustrous, Bodiless, Flawless, Sinewless, Pure, Inpierced by evil. He is Omniscient, Knower of the hearts of all, Censurer of the sinful and Self-existent. He truly reveals through the Vedas all things for His subjects from His immemorial attributes, free from birth and death.

౧౯౬౮. అన్ధన్తమ ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

కే జనా అన్ధన్తమః ప్రాప్నువన్తీత్యాహ. ఏ మానవు లన్ధకారమును పొందుదురు?

౧౯౬౮ అన్ధన్తమః ప్ర విశన్తి యేఽసమ్భూతిముపాసతే ।

తతో భూయఽఇవ తే తమో యఽఉ సమ్భూత్యాꣳరతాః ।౯॥

ప.వి:- అన్ధమ్, తమః, ప్ర, విశన్తి, యే, అసమ్భూతిమిత్యసమ్ + భూతిమ్, ఉపాసత ఇత్యుప + ఆసతే, తతః, భూయఽఇవేతి భూయః + ఇవ, తే, తమః, యే, ఊꣳ ఇత్యూꣳ, సమ్భూత్యామితి సమ్ + భూత్యామ్, రతాః ॥ ౯ ॥

పదార్థః :- (అన్ధమ్) ఆవరకమ్ (తమః) అన్ధకారమ్ (ప్ర) ప్రకర్షేణ (విశన్తి) (యే) (అసమ్భూతిమ్) అనాద్యనుత్పన్నం ప్రకృత్యాఖ్యం సత్త్వరజస్తమోగుణమయం జడం వస్తు (ఉపాసతే) ఉపాస్యతయా జానన్తి (తతః) తస్మాత్ (భూయ ఇవ) అధికమివ (తే) (తమః) అవిద్యామయమన్ధకారమ్ (యే) (ఉ) వితర్కేణ సహ (సంభూత్యామ్) మహదాదిస్వరూపేణ పరిణతాయాం సృష్టౌ (రతాః) యే రమన్తే తే.।౯॥

అన్వయః :- యే పరమేశ్వరం విహాయాఽసమ్భూతిముపాసతే తేఽన్ధన్తమః ప్రవిశన్తి యే సమ్భూత్యాం రతాస్త ఉ తతో భూయ ఇవ తమః ప్రవిశన్తి.॥౯॥

భావార్థః :- యే జనాః సకలజడజగతోఽనాది నిత్యం కారణముపాస్యతయా స్వీకుర్వన్తి తేఽవిద్యాం ప్రాప్య సదా క్లిశ్యన్తి యే చ తస్మాత్కారణాదుత్పన్నం పృథివ్యాదిస్థూలం సూక్ష్మం కార్యకారణాఖ్యమనిత్యం సంయోగజన్యం కార్యం జగదిష్టముపాస్యం మన్యన్తే తే గాఢామవిద్యాం ప్రాప్యాధికతరం క్లిశ్యన్తి తస్మాత్సచ్చిదానన్దస్వరూపం పరమాత్మానమేవ సర్వే సదోపాసీరన్.॥౯॥

పదార్థము :-(యే) ఎవరు, పరమేశ్వరుని వదలి (అసమ్భూతిమ్) అనాది, ఉత్పన్నరహితము, సత్వరజస్తమోగుణమయమునగు ప్రకృతిరూప జడ వస్తువును (ఉపాసతే) ఉపాసించదగిన దని యెరుగుదురో వారు (అన్ధమ్ తమః) ఆవరణ మొనర్చునట్టి అంధకారమును (ప్ర విశన్తి) చక్కగా పొందుచున్నారు. మరియు (యే) ఎవరు (సమ్భూత్యామ్) మహత్తత్త్వాది స్వరూపముచే పరిణామము పొందియున్న సృష్టియందు (రతాః) రమించుచుందురో (తే) వారు (ఉ) నిశ్చయముతో (తతః) దానికన్న (భూయ ఇవ) అధికముగా నుండు (తమః) అవిద్యారూప అంధకారమును పొందుచున్నారు.॥౯॥

భావార్థము :-ఏ మానవులు సమస్త జడజగత్తునకు అనాది, నిత్యమునగు కారణమును ఉపాసనాభావముతో స్వీకరించెదరో వారు అవిద్యయందు జిక్కుకొని క్లేశములను పొందుదురు. ఆ కారణమున నుత్పన్నమైన స్థూల సూక్ష్మ కార్యకారణములను అనిత్య సంయోగ జన్యంబగు కార్యజగత్తును ఉపాసనీయ దైవముగ నెవరు భావించెదరో, వారు గాఢమగు అవిద్యను పొంది అధికాధిక క్లేశములననుభవించుదురు. కావుననే సచ్చిదానంద స్వరూపుడగు పరమాత్మను మాత్రమే ఎల్లరును ఉపాసించవలయును.॥౯॥

9. Abandoning God, deep into the shade of blinding gloom fall the worshippers of eternal, unborn Matter. They sink to darkness deeper yet who are engaged in the material pleasures of the world.

౧౯౬౮. అన్యదిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునర్మనుష్యాః కిం కుర్యురిత్యాహ.

మానవు లేమి యొనర్చవలెను?

౧౯౬౮ అన్యదేవాహుః సమ్భవాదన్యదాహురసమ్భవాత్।

ఇతి శుశ్రుమ ధీరాణాం యే నస్తద్విచచక్షిరే ॥౧౦॥

ప.వి:-అన్యత్, ఏవ, ఆహుః, సమ్భవాదితి సమ్ + భవాత్, అన్యత్, ఆహుః, అసమ్భవాదిత్యసమ్ + భవాత్, ఇతి, శుశ్రుమ, ధీరాణామ్, యే, నః, తత్, విచచక్షిర ఇతి వి + చచక్షిరే ॥ ౧౦ ॥

పదార్థః :-(అన్యత్) కార్యం ఫలం వా (ఏవ) (ఆహుః) కథయన్తి (సమ్భవాత్) సంయోగ జన్యాత్ కార్యాత్ (అన్యత్) భిన్నమ్ (ఆహుః) కథయన్తి (అసమ్భవాత్) అనుత్పన్నాత్కారణాత్ (ఇతి) అనేన ప్రకారేణ (శుశ్రుమః) శృణుమః (ధీరాణాం) మేధావినాం విదుషాం యోగినామ్ (యే) (నః) అస్మాన్ ప్రతి (తత్) తయోర్వివేచనమ్ (విచచక్షిరే) వ్యాచక్షతే.॥౧౦॥

అన్వయః :-హే మనుష్యాః! యథా వయం ధీరాణాం సకాశాద్యద్వచః శుశ్రుమ యే నస్తద్విచచక్షిరే తే సమ్భవాదన్యదేవాహురసమ్భవాదన్యదాహురితి యూయమపి శృణుత.॥౧౦॥

భావార్థః:-హే మనుష్యాః! యథా విద్వాంసః కార్యాత్కారణాద్వస్తునో భిన్నమ్భిన్నం వక్ష్యమాణ ముపకారం గృహ్ణన్తి గ్రాహయన్తి, తద్గుణాన్ విజ్ఞాయాధివిజ్ఞాపయన్త్యేవమేవ యూయమపి నిశ్చినుత.॥౧౦॥

పదార్థము :-మానవులారా! మే మెటుల (ధీరాణమ్) మేధావులు యోగ్యులునగు విద్వాంసులచే ఏ యుపదేశములను (శుశ్రుమ) వినుచుందుమో (యే) ఎవరు (నః) మాకు (తత్, విచచక్షిరే) వ్యాఖ్యాన పూర్వకముగా చెప్పుచున్నారో, అట్టివారు (సమ్భవాత్) సంయోగజన్య కార్యమునుండి (అన్యత్, ఏవ) కార్యము లేక ఫలమును (ఆహుః) చెప్పుచుందురో, వారు (అసంభవాత్) ఉత్పన్నము గానట్టి కారణమునుండి (అన్యత్) భిన్నమైనదని (ఆహుః) చెప్పుచున్నారు (ఇతి) ఈ విషయమును మీరును నిశ్చయించుకొనుడు.॥౧౦॥

భావార్థము :- ఓ మానవులారా! ఏవిధముగ విద్వాంసులు కార్యకారణరూప వస్తువులు భిన్నములని వాని నుండి ఉపకారములను దీసికొందురో, తీసికొనజేయుదురో మరియు ఆ కార్యకారణముల గుణములను ఎరిగి తెలియజేయుదురో, అదేవిధముగ మీరును చేయుడు.॥౧౦॥

10. One fruit, they say, results from the knowledge of this created world, the Effect, another from the knowledge of eternal Matter, the Cause. That from the sages have we heard who have declared this lore to us.

౧౯౦ సమ్భూతిమిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

పునర్మనుష్యైః కార్యకారణాభ్యాం కిం కిం సాధనీయమిత్యాహ.

మానవులు కార్యకారణములచే నేమేమి సాధించవలయును?

౧౯౦ సమ్భూతిం చ వినాశం చ యస్తద్వేదోభయఀ సహ।

వినాశేన మృత్యుం తీర్త్వా సమ్భూత్యాఽమృతమశ్నుతే ॥౧౧॥

ప.వి:-సమ్భూతిమితి సమ్ + భూతిమ్, చ, వినాశమితి వి + నాశమ్, చ, యః, తత్, వేద, ఉభయమ్, సహ, వినాశేనేతి వినాశేన, మృత్యుమ్, తీర్త్వా, సమ్భూత్యేతి సమ్ + భూత్యా, అమృతమ్, అశ్నుతే ॥ ౧౧॥

పదార్థః :-(సమ్భూతిమ్) సమ్భవన్తి యస్యాం తాం కార్యాఖ్యాం సృష్టిమ్ (చ) తస్యా గుణకర్మస్వభావాన్ (వినాశమ్) వినశ్యన్త్యదృశ్యాః పదార్థా భవన్తి యస్మిన్ (చ) తద్గుణకర్మస్వభావాన్ (యః) (తత్) (వేద) జానాతి (ఉభయమ్) కార్యకారణస్వరూపం జగత్ (సహ) (వినాశేన) నిత్యస్వరూపేణ విజ్ఞాతేన కారణేన సహ (మృత్యుమ్) శరీరవియోగజన్యం దుఃఖమ్ (తీర్త్వా) ఉల్లఙ్ఘ్య (సమ్భూత్యా) శరీరేన్ద్రియాన్తఃకరణ రూపయోత్పన్నయా కార్యరూపయా ధర్మ్యే ప్రవర్త్తయిత్ర్యా సృష్ట్యా (అమృతమ్) మోక్షమ్ (అశ్నుతే) ప్రాప్నోతి.॥౧౧ ॥

అన్వయః:-హే మనుష్యాః! యో విద్వాన్ సమ్భూతిం చ వినాశం చ సహోభయం తద్వేద స వినాశేన సహ మృత్యుం తీర్త్వా సమ్భూత్యా సహాఽమృతమశ్నుతే.॥౧౧ ॥

భావార్థః:-హే మనుష్యాః! కార్యకారణాఖ్యే వస్తునీ నిరర్థకే న స్తః కిన్తు కార్యకారణయో ర్గుణకర్మస్వభావాన్ విదిత్వా ధర్మాదిమోక్షసాధనేషు సంప్రయోజ్య స్వాత్మకార్యకారణయోర్వి జ్ఞాతేన నిత్యత్వేన మృత్యుభయం త్యక్త్వా మోక్షసిద్ధిం సమ్పాదయతేతి కార్యకారణాభ్యా మన్యదేవ ఫలం నిష్పాదనీయమితి. అనయోర్నిషేధో హి పరమేశ్వరస్థాన ఉపాసనాప్రకరణే వేదితవ్యః.॥౧౧ ॥

పదార్థము:- మానవులారా! (యః) ఏ విద్వాంసుడు (సంభూతిమ్) సకల పదార్థములు త్పన్నమగునట్టి ఆ కార్యరూప సృష్టి (చ) మరియు దాని గుణకర్మ స్వభావములను మరియు (వినాశమ్) ఎద్దానియందు పదార్థములు నశించునో అట్టి కారణరూప జగత్తును (చ) మరియు దాని గుణకర్మస్వభావములను (సహ) వెన్వెంటనే [కలిపి] (ఉభయమ్) రెండింటిని (తత్) ఆ కార్య మరియు కారణ స్వరూపములను (వేద) ఎరుగునో అట్టి విద్వాంసుడు (వినాశేన) నిత్యస్వరూపముగా నెరుగబడియున్న కారణమును తెలిసికొని (మృత్యుమ్) శరీరత్యాగమును గూర్చిన దుఃఖమునుండి (తీర్త్వా) తరించి [దాటి] (సంభూత్యా) శరీరము, ఇంద్రియములు మరియు అంతఃకరణరూప, ఉత్పన్నమైన కార్యమునందు సృష్టితో ప్రవృత్తులై (అమృతమ్) మోక్ష సుఖమును (అశ్నుతే) ప్రాప్తిజేసికొనెదరు.॥౧౧॥

భావార్థము :- ఓ మానవులారా! కార్యకారణరూపవస్తువులు నిరర్థకములుగావు. కాని కార్యకారణముల గుణకర్మస్వభావములను దెలిసికొని ధర్మము మున్నగు మోక్షసాధనములందు సంయుక్తపరచి తమ శరీరము మున్నగు కార్యకారణములను, వాని నిత్యత్వమును దెలిసికొని, మరణభయమును వదలివేసి మోక్షమును సాధించుడు. ఈవిధముగా కార్యకారణములచే వేరైనట్టి మోక్షమును సాధించవలయును. కాని పరమేశ్వరుని స్థానమున ఈ కార్య కారణముల ఉపాసనా ప్రకరణమును నిషేధించవలయును.॥౧౧॥

11. the man who knows simultaneously the effect and the cause, overcoming death through the knowledge of the cause, attains to salvation through the knowledge of the effect, the created world.

౧౯౭౧. అన్ధన్తమ ఇత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, నిచృదనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ విద్యాఽవిద్యోపాసనఫలమాహ. విద్య-అవిద్యల ఉపాసనచే కలుగు ఫలము.

౧౯౭౧ అన్ధన్తమః ప్ర విశన్తి యేఽవిద్యాముపాసతే ।

తతో భూయ ఇవ తే తమో యఉ విద్యాయాఁరతాః ॥౧౨॥

ప.వి:-అన్ధమ్, తమః, ప్ర, విశన్తి, యే, అవిద్యామ్, ఉపాసత ఇత్యుప + ఆసతే, తతః, భూయఽ ఇవేతి భూయః + ఇవ, తే, తమః, యే, ఉఁ ఇత్యూఁ, విద్యాయామ్, రతాః.॥౧౨॥

పదార్థః :- (అన్ధమ్) దృష్ట్యావరకమ్ (తమః) గాఢమజ్ఞానమ్ (ప్ర) (విశన్తి) (యే) (అవిద్యామ్) అనిత్యాశుచిదుఃఖానాత్మసు నిత్యశుచిసుఖాత్మఖ్యాతిరవిద్యేతి జ్ఞానాదిగుణరహితం వస్తు కార్యకారణాత్మకం జడం పరమేశ్వరాద్భిన్నమ్ (ఉపాసతే) అభ్యస్యన్తి (తతః) (భూయ ఇవ) అధికమివ (తే) (తమః) అజ్ఞానమ్ (యే) పణ్డితంమన్యమానాః (ఉ) (విద్యాయామ్) శబ్దార్థసమ్బన్ధవిజ్ఞానమాత్రేఽవైదిక ఆచరణే (రతాః) రమమాణాః.॥౧౨॥

అన్వయః :- యే మనుష్యా అవిద్యాముపాసతే తేఽన్ధన్తమః ప్రవిశన్తి యే విద్యాయాం రతాస్త ఉ తతో భూయ ఇవ తమః ప్రవిశన్తి.॥౧౨॥

భావార్థః :- అత్రోపమాలఙ్కారః. యద్యచ్చేతనం జ్ఞానాదిగుణయుక్తం వస్తు తజ్జ్ఞాతృ, యదవిద్యారూపం తజ్జ్ఞేయం, యచ్చ చేతనం బ్రహ్మవిద్వదాత్మస్వరూపం వా తదుపాసనీయం సేవనీయం చ. యదతో భిన్నం తన్నోపాసనీయం కిన్తూపకర్తవ్యమ్. యే మనుష్యా అవిద్యాఽస్మితారాగద్వేషాభినివేశైః క్లేశై ర్యుక్తా స్తే పరమేశ్వరం విహాయాతో భిన్నం జడం వస్తూపాస్య మహతి దుఃఖసాగరే మజ్జన్తి యే చ శబ్దార్థాన్వయమాత్రం సంస్కృతమధీత్య సత్యభాషణపక్షపాతరహితన్యాయాచరణాఖ్యం ధర్మం నాచరన్త్యభిమానారూఢాః సన్తో విద్యాం తిరస్కృత్యావిద్యామేవ మన్యన్తే తే చాఽధికతమసి దుఃఖార్ణవే సతతం పీడితా జాయన్తే.॥౧౨॥

పదార్థము :-(యే) ఏ మనుష్యులు (అవిద్యామ్) అనిత్యమున నిత్యమును, అశుద్ధమందు శుద్ధిని, దుఃఖమునందు సుఖమును మరియు అనాత్మయగు శరీరాదులందు ఆత్మ బుద్ధిరూపమును, అవిద్య దాని అనగా జ్ఞానము మున్నగు గుణరహితమగు కారణరూపమును, అనగా పరమేశ్వరునకు భిన్నమగు జడపదార్థములను (ఉపాసతే) ఉపాసించెదరో, పూజించెదరో, వారు (అన్ధమ్, తమః) దృష్టినిరోధకమగు అంధకారము మరియు అత్యంత అజ్ఞానమును (ప్ర, విశన్తి) పొందుచున్నారు. మరియు (యే) ఎవరు పండితులమని యెంచుకొందురో (విద్యాయామ్) కేవలము శబ్దార్థములను, వాని సంబంధములను ఎరుగుట మాత్రముచే అవైదికాచరణమునందు (రతాః) రమణమొనర్చుచుండెదరో (తే) వారు (ఉ) కూడ (తతః) దానికన్నను (భూయ, ఇవ) అధికతరమగు (తమః) అజ్ఞానరూప అంధకారమునందు ప్రవేశించెదరని ఎరుగుడు. ॥౧౨॥

భావార్థము :- ఈ మంత్రమునందు ఉపమాలంకారము గలదు. జ్ఞానాది గుణయుక్తము చేతనము జ్ఞాత, అవిద్యారూపవస్తువు జ్ఞేయము(తెలుపుకోదగినది). చేతనమగు బ్రహ్మ ఉపాసనీయుడు, లేక చేతనమైన విద్వాంసుని ఆత్మ సేవించదగినది. తద్భిన్నమైనది ఉపకారము పొందదగినదే కాని ఉపాసనీయముగాదు. ఏ మానవులు అవిద్యా అస్మిత రాగద్వేష అభినివేశములను క్లేశములచే కూడియున్నారో వారు పరమేశ్వరుని వదలి, దానికి భిన్నమగు జడవస్తువులను ఉపాసించి, మహాదుఃఖసాగరమున మునిగిపోవుదురు. మఱియు నెవరు

శబ్దార్థముల అన్వయమాత్రమెఱుగునంతటి సంస్కృతమునే చదివి, సత్యభాషణము, పక్షపాతరహితమునగు న్యాయచరణరూప ధర్మమును ఆచరించరో, ఎవరు అభిమానారూఢులై విద్యను తిరస్కరించి అ విద్యనే స్వీకరించుదురో వారు అత్యంత తమోగుణరూప దుఃఖసాగరమున నిరంతరము పీడితులగుచుందురు. ॥౧౨॥

12. To blinding darkness go the men who worship Nescience. Those proud of little knowledge enter darkness that is darker still.

౧౯౭౨. అన్యదిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథ జడచేతనయోర్విభాగమాహ. జడచేతనముల భేదము చెప్పబడుచున్నది.

౧౯౭౨ అన్యదేవాహుర్విద్యాయా౨ అన్యదాహురవిద్యాయాః ।

ఇతి శుశ్రుమ ధీరాణాం యే నస్తద్విచచక్షిరే ॥ ౧౩ ॥

ప.వి:- అన్యత్, ఏవ, ఆహుః, విద్యాయాః, అన్యత్, ఆహుః, అవిద్యాయాః, ఇతి, శుశ్రుమ, ధీరాణామ్, యే, నః, తత్, విచచక్షిరే ఇతి వి + చచక్షిరే ॥ ౧౩ ॥

పదార్థః:- (అన్యత్) అన్యదేవ కార్యం ఫలం వా (ఏవ) (ఆహుః) కథయన్తి (విద్యాయాః) పూర్వోక్తాయాః (అన్యత్) (ఆహుః) (అవిద్యాయాః) పూర్వమన్త్రేణ ప్రతిపాదితాయాః (ఇతి) (శుశ్రుమ) శ్రుతవన్తః (ధీరాణామ్) ఆత్మజ్ఞానాం విదుషాం సకాశాత్ (యే) (నః) అస్మభ్యమ్ (తత్) విద్యా౨విద్యాజం ఫలం ద్వయోః స్వరూపం వా (విచచక్షిరే) వ్యాఖ్యాతవన్తః. ॥౧౩॥

అన్వయః :- హే మనుష్యా! యే విద్వాంసో నో విచచక్షిరే విద్యాయా అన్యదాహురవిద్యాయా అన్యదేవాహురితి తేషాం ధీరాణాం తద్వచః వయం శుశ్రుమేతి విజానీత. ॥౧౩॥

భావార్థః :- జ్ఞానాదిగుణయుక్తస్య చేతనస్య సకాశాద్య ఉపయోగో భవితుం యోగ్యో, న స అజ్ఞాన యుక్తస్య జడస్య సకాశాత్, యచ్చ జడాత్ప్రయోజనం సిధ్యతి న తచ్చేతనాదితి సర్వైర్మనుష్యైర్విద్వత్సఙ్గేన విజ్ఞానేన యోగేన ధర్మాచరణేన చానయోర్వివేకం కృత్వోభయోరుపయోగః కర్తవ్యః. ॥౧౩॥

పదార్థము :- ఓ మానవులారా! (యే) ఏ విద్వాంసులు (నః) మాకొరకు (విచచక్షిరే) వ్యాఖ్యతో గూడ చెప్పుచుండిరో (విద్యాయాః) పూర్వోక్త [మొదట చెప్పినట్టి] విద్యకు (అన్యత్) ఇతర కార్యము లేక

ఫలవముగలదని (ఆహుః) చెప్పుచుండిరో (అవిద్యాయాః) [పూర్వమంత్రమున ప్రతిపాదించినట్టి] అవిద్యయొక్క ఫలము (అన్యత్ ఏవ) వేరేయని (ఆహుః) చెప్పుచున్నారో (ఇతి) ఈ ప్రకారముగా చెప్పునట్టి (ధీరాణామ్) ఆత్మజ్ఞానులగు విద్వాంసులనుండి (తత్) ఆ వచనమును మేము (శుశ్రుమ) వినుచున్నామని ఎరుగుడు.॥౧౩॥

భావార్థము :- జ్ఞానము మున్నగు గుణములతో గూడిన చేతనములచే ఏ యుపయోగములు గలవో అవి అజ్ఞానయుక్తములగు జడములవల్ల ఎప్పుడును ఉండజాలవు. మరియు జడముచే ఏ ప్రయోజనములు సాధించబడునో అవి చేతనముచే సాధ్యముగాదు. మానవులెల్లరును విద్వాంసుల సాంగత్యము, యోగము, విజ్ఞానము మరియు ధర్మాచరణములచే ఈ రెండింటి వివేకము నెరిగి వీటి ఉపయోగమును పొందవలయును.॥౧౩॥

13. Different is the fruit, they say, of knowledge and Nescience. Thus from the sages have we heard who have declared this lore to us.

౧౯౭౩ విద్యామిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, స్వరాడుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

పునస్తమేవ విషయమాహ. మరల విషయ మయ్యదియే.

౧౯౭౩ విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయꣳ సహ।
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే ॥ ౧౪॥

ప.వి:- విద్యామ్, చ, అవిద్యామ్, చ, యః, తత్, వేద, ఉభయమ్, సహ, అవిద్యయా, మృత్యుమ్, తీర్త్వా, విద్యయా, అమృతమ్, అశ్నుతే ॥ ౧౪ ॥

పదార్థః :- (విద్యామ్) పూర్వోక్తామ్ (చ) తత్సమ్బన్ధిసాధనోపసాధనమ్ (అవిద్యామ్) ప్రతిపాదిత పూర్వామ్ (చ) ఏతదుపయోగిసాధనకలాపమ్ (యః) (తత్) (వేద) విజానీత (ఉభయమ్) (సహ) (అవిద్యయా) శరీరాదిజడేన పదార్థసమూహేన కృతేన పురుషార్థేన (మృత్యుమ్) మరణదుఃఖభయమ్ (తీర్త్వా) ఉల్లఙ్ఘ్య (విద్యయా) ఆత్మశుద్ధాన్తః కరణసంయోగధర్మజనితేన యథార్థదర్శనేన (అమృతమ్) నాశరహితం స్వస్వరూపం పరమాత్మానం వా (అశ్నుతే).॥౧౪॥

అన్వయః :-యో విద్వాన్ విద్యాం చాఽవిద్యాం చ తదుభయం సహ వేద సోఽవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే.॥౧౪॥

భావార్థః :- యే మనుష్యా విద్యాఽవిద్యే స్వరూపతో విజ్ఞాయాఽనయోర్జడచేతనౌ సాధకౌ వర్తతే ఇతి నిశ్చిత్య సర్వం శరీరాదిజడం చేతనమాత్మానం చ ధర్మార్థకామమోక్ష సిద్ధయే సహైవ సంప్రయుఞ్జతే తే లౌకికం దుఃఖం విహాయ పారమార్థికం సుఖం ప్రాప్నువన్తి యది జడం ప్రకృత్యాదికారణం శరీరాదికార్యం వా న స్యాత్తర్హి పరమేశ్వరో జగదుద్పత్తిం, జీవః కర్మోపాసనే జ్ఞానం చ కర్తుం కథం శక్నుయాత్తస్మాన్న కేవలేన జడేన, న చ కేవలేన చేతనేనాథవా న కేవలేన కర్మణా, న కేవలేన జ్ఞానేన చ కశ్చిదపి ధర్మాదిసిద్ధిం కర్తుం సమర్థో భవతి.॥౧౪॥

పదార్థము :-(యః) ఏ విద్వాంసుడు (విద్యామ్) పూర్వోక్త విద్యను (చ) మరియు దానికి సంబంధించిన సాధనోపసాధనములను (అవిద్యామ్) పైన దెలిపినట్టి అవిద్యను (చ) మరియు దాని ఉపయోగవంతమగు సాధన సమూహమును మరియు (తత్) దాని ధ్యానగమ్య మర్మమును (ఉభయమ్) ఈ రెండింటిని (సహ) తోడ్తోడనే (వేద) ఎరుగుచున్నాడో, ఆతడు (అవిద్యయా) శరీరము మున్నగు జడపదార్థ సమూహముతో చేయబడిన పురుషార్థముచే (మృత్యుమ్) మరణదుఃఖ భయమును (తీర్త్వా) ఉల్లంఘించి (విద్యయా) ఆత్మ మరియు శుద్ధాంతఃకరణముల సంయోగమునందు ఏ ధర్మము గలదో దానిచే నుత్పన్నమైన యథార్థ దర్శనరూప విద్యద్వారా (అమృతమ్) నాశరహితమగు తన స్వరూపమును మరియు పరమాత్మను (అశ్నుతే) ప్రాప్తించుకొనుచున్నాడు. ॥౧౪॥

భావార్థము :-ఏ మనుష్యుడు విద్య అవిద్యలను వాని యథార్థ స్వరూపమును దెలిసికొని వీనికి జడ చేతనములు సాధకములని నిశ్చయించుకొని శరీరము మున్నగు జడపదార్థములను మరియు చేతనమగు ఆత్మను ధర్మార్థకామమోక్షముల సిద్ధికొరకు తోడ్తోడుగ ప్రయోగమొనర్చుకొనునో ఆతడు లౌకిక దుఃఖములను త్రోసివేసి పరమార్థ సుఖమును ప్రాప్తించుకొనును. ఈ జడప్రకృతి మున్నగు కారణములు, మరియు శరీరము మున్నగు కార్యరూపములు లేకున్నచో పరమేశ్వరుడు జగదుత్పత్తికి, జీవుడు జ్ఞానకర్మోపాసనల నొనర్చుట కెట్లు సమర్థులగుదురు? కావున కేవలము జడముచేతను మరియు కేవలము చేతనముచేతను లేక కేవలము కర్మచేతను, కేవలము జ్ఞానముచేతను ఎవ్వడును ధర్మము మున్నగు పదార్థములను సాధించుటకు సమర్థుడు గాజాలడు. ॥౧౪॥

14. He who simultaneously knoweth well these two, knowledge and Action, overcoming death by Action, by knowledge gaineth salvation.

౧౫౭౪.వాయురిత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, స్వరాడుష్ణిక్ ఛన్దః, ఋషభః స్వరః.

అథ దేహాన్తసమయే కిం కార్యమిత్యాహ. దేహాన్త సమయమున నేమేమి చేయవలయును?

౧౫౭౪ వాయురనిలమమృతమథేదం భస్మాన్తꣳ శరీరమ్ ।
ఓ౩మ్ క్రతో స్మర క్లిబే స్మర కృతꣳస్మర॥౧౫॥

ప.వి:-వాయుః, అనిలమ్, అమృతమ్, అథ, ఇదమ్, భస్మాన్తమితి భస్మ + అన్తమ్, శరీరమ్, ఓ౩మ్, క్రతో ఇతి క్రతో, స్మర, క్లిబే, స్మర, కృతమ్, స్మర.॥౧౫॥

పదార్థః:- (వాయుః) ధనంజయాదిరూపః (అనిలమ్) కారణరూపం వాయుమ్ (అమృతమ్) నాశరహితం కారణమ్ (అథ) (ఇదమ్) (భస్మాన్తమ్) భస్మ అన్తే యస్య తత్ (శరీరమ్) యచ్ఛీర్యతే హింస్యతే తదాశ్రయమ్ (ఓ౩మ్) ఏతన్నామవాచ్యమీశ్వరమ్ (క్రతో) యః కరోతి జీవస్తత్సమ్బుద్ధౌ (స్మర) పర్యాలోచయ (క్లిబే) స్వసామర్థ్యాయ (స్మర) (కృతమ్) యదనుష్ఠితమ్ (స్మర) తత్ ॥ ౧౫ ॥

అన్వయః:-హే క్రతో! త్వం శరీరత్యాగసమయే (ఓ౩మ్) స్మర క్లిభే పరమాత్మానం స్వస్వరూపం చ స్మర కృతం స్మర. అత్రస్థో వాయురనిలమనిలోఽమృతం ధరతి. అథేదం శరీరం భస్మాన్తం భవతీతి విజానీత.॥౧౫॥

భావార్థః :-మనుష్యైర్యథా మృత్యుసమయే చిత్తవృత్తిర్జాయతే శరీరాదాత్మనః పృథగ్భావశ్చ భవతి తథైవేదానీమపి విజ్ఞేయమ్. ఏతచ్ఛరీరస్య భస్మాన్తా క్రియా కార్యా నాతో దహనాత్పరః కశ్చిత్సంస్కారః కర్తవ్యో వర్తమానసమయ ఏకస్య పరమేశ్వరస్యైవాజ్ఞాపాలనముపాసనం స్వసామర్థ్యవర్ధనఞ్చైవ కార్యమ్. కృతం కర్మ విఫలం న భవతీతి మత్వా ధర్మే రుచిరధర్మేఽప్రీతిశ్చ కర్తవ్యా ॥ ౧౫ ॥

పదార్థము :- (క్రతో) కర్మలనొనర్చు ఓ జీవుడా! శరీరమును వదలివేయుసమయమున నీవు (ఓ౩మ్) ఈ ఓ౩మ్ నామవాచ్య పరమేశ్వరుని (స్మర) స్మరించుము (క్లిబే) నీ సామర్థ్యముకొరకు పరమాత్మను మరియు నీ స్వరూపమును (స్మర) స్మరించుము (కృతమ్) నీవుచేసిన కర్మలను (స్మర) స్మరించుము. ఓ మానవులారా! ఈ ప్రపంచముయొక్క (వాయుః) ధనంజయము మున్నగు వాయువులు (అనిలమ్) కారణరూప వాయువును

(అమృతమ్) అవినాశియగు కారణరూపమును ధరించుచున్నది. (అథ) ఆ తరువాత (ఇదమ్) ఈ (శరీరమ్) నష్టమగునట్టిసుఖాదుల కా(శయమగు ఈ శరీరము (భస్మాన్తమ్) అంతమందు భస్మమగునదియే యగునని మీరెరుగుడు.॥౧౫॥

భావార్థము :- మరణసమయమున చిత్తవృత్తులెట్లుండునో మరియు శరీరమునుండి ఆత్మ వేరగునప్పుడు ఎట్లుండునో దాని నిప్పుడు స్మరించవలయును. ఈ శరీరమునకు మరణపర్యంతము క్రియలొనర్చవలయునే గాని శవదహనమైన శరీరమున కేవిధముగను సంస్కారముగాని, కర్మలుగాని చేయవలదు. బ్రతికియున్నప్పుడే ఏకేశ్వరుని ఆజ్ఞనుపాలించుచు, ఆతని యుపాసనయే యొనర్చవలయును. మరియు తన సామర్థ్యమును పెంచుకొనవలయును. చేయబడిన కర్మ నిష్ఫలము గాజాలదని యెరిగి ధర్మమునందు ప్రియము, అధర్మమునం దప్రియము గలిగియుండవలయునని యెరుగవలయును.॥౧౫॥

15. O active soul, at the time of death, remember Om, remember God for thy vitality and thy eternity, remember thy deeds. Know that soul is immaterial and immortal but the body is finally reduced to ashes!.

౧౯౭౫.అగ్నే నయేత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, నిచృత్త్రిష్టుప్ఛన్దః, ధైవతః స్వరః.

ఈశ్వరః కాననుగృహ్ణాతీత్యాహ. ఈశ్వరు డే మానవులపై దయ చూపును?

౧౯౭౫ అగ్నే నయ సుపథా రాయే అస్మాన్విశ్వాని దేవ వయునాని విద్వాన్।

యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాం తే నమఉక్తిం విధేమ ॥౧౬॥

ప.వి:-అగ్నే, నయ, సుపథేతి సు + పథా, రాయే, అస్మాన్, విశ్వాని, దేవ, వయునాని, విద్వాన్, యుయోధి, అస్మత్, జుహురాణమ్, ఏనః, భూయిష్ఠామ్, తే, నమఉ‿ ఉక్తిమితి నమః +ఉక్తిమ్, విధేమ.॥ ౧౬ ॥

పదార్థః :-(అగ్నే) స్వప్రకాశస్వరూప కరుణామయ జగదీశ్వర! (నయ) గమయ (సుపథా) ధర్మ్యేణ మార్గేణ (రాయే) విజ్ఞానాయ ధనాయ వసుసుఖాయ (అస్మాన్) జీవాన్ (విశ్వాని) అఖిలాని (దేవ) దివ్యస్వరూప (వయునాని) ప్రశస్యాని ప్రజ్ఞానాని. వయునమితి ప్రశస్యనా...నిఘం. 3.౮. ప్రజ్ఞానామసు. నిఘం. 3.౯. (విద్వాన్) యః సర్వం వేత్తి సః

(యుయోధి) పృథక్కురు (అస్మత్) అస్మాకం సకాశాత్ (జుహురాణమ్) కౌటిల్యమ్ (ఏనః) పాపాచరణమ్ (భూయిష్ఠామ్) బహుతమామ్ (తే) తుభ్యమ్ (నమ ఉక్తిమ్) సత్కారపురః సరాం ప్రశంసామ్ (విధేమ) పరిచరేమ.॥౧౬॥

అన్వయః :- హే దేవాగ్నే పరమేశ్వర! యతో వయం తే భూయిష్ఠాం నమఉక్తిం విధేమ తస్మాద్విద్వాంస్త్వమస్మజ్జుహురాణమేనో యుయోధ్యస్మాన్ రాయే సుపథా విశ్వాని వయునాని నయ ప్రాపయ.॥౧౬॥

భావార్థః :- యే సత్యభావేన పరమేశ్వరముపాసతే యథాసామర్థ్యం తదాజ్ఞాం పాలయన్తి సర్వోపరి సత్కర్తవ్యం పరమాత్మానం మన్యన్తే తాన్ దయాలురీశ్వరః పాపాచరణమార్గాత్ పృథక్కృత్య ధర్మ్యమార్గే చాలయిత్వా విజ్ఞానం దత్వా ధర్మార్థకామమోక్షాన్ సాద్ధుం సమర్థాన్ కరోతి. తస్మాత్ సర్వ ఏకమద్వితీయ మీశ్వరం విహాయ కస్యాప్యుపాసనం కదాచిన్నైవ కుర్యుః ॥౧౬॥

పదార్థము :- (దేవ) దివ్యస్వరూపుడవు (అగ్నే) ప్రకాశస్వరూపుడవు కరుణామయుడవునగు జగదీశ్వరా! మేము (తే) నీకొరకు (భూయిష్ఠామ్) అధికతరమగు (నమ ఉక్తిమ్) సత్కారపూర్వకమగు ప్రశంసలను (విధేమ) సేవింతుముగాక! కావున (విద్వాన్) సర్వజ్ఞుడవగు నీవు (అస్మత్) మానుండి (జుహురాణమ్) కుటిలతారూపమగు (ఏనః) పాపాచరణమును (యుయోధి) తొలగించుము (అస్మాన్) జీవులమగు మమ్ము (రాయే) విజ్ఞానము, ధనము, ధనముచే గలుగు సుఖములకొరకు (సుపథా) ధర్మానుకూలమగు మార్గమందు (విశ్వాని) సమస్త (వయునాని) ప్రశస్తమగు జ్ఞానములను (నయ) ప్రాప్తింపజేయుము.॥౧౬॥

భావార్థము :-సత్యభావముతో నెవరు పరమేశ్వరుని ఉపాసించెదరో, ఆతని యాజ్ఞలను యథాశక్తిగా ఎవరు పాలించెదరో మరియు సర్వోపరి సత్కరించదగినవానిగ ఆ పరమాత్మను నమ్ముదురో అట్టివారిని దయాళువగు పరమేశ్వరుడు పాపాచరణ మార్గమునుండి వేరుగానుంచి ధర్మయుక్తమార్గమునందు నడుపుచు, విజ్ఞానమును ప్రసాదించి ధర్మార్థకామమోక్షములను సాధించుకొను సమర్థతను ఇచ్చుచున్నాడు. కావున అద్వితీయుడగు ఏకేశ్వరుని వదలి ఇంకెవరి యుపాసననో ఎప్పుడును జేయవలదు.॥౧౬॥

16. O Divine, Lustrous, Benevolent God, most ample, respectful adoration do we bring Thee. Thou art All-Knowing. Remove from us the sin that leads us astray. Lead us through virtuous path to riches, happiness and all sorts of wisdom!.

౧౯౭౬.హిరణ్మయేనేత్యస్య దీర్ఘతమా ఋషిః, ఆత్మా దేవతా, అనుష్టుప్ ఛన్దః, గాన్ధారః స్వరః.

అథాన్తే మనుష్యానీశ్వర ఉపదిశతి. అంతమున మానవుల కీశ్వరు డుపదేశించుచున్నాడు.

౧౯౭౬ హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖమ్ ।

యోఽసావాదిత్యే పురుషః సోఽసావహమ్ । ఓ౩మ్ ఖం బ్రహ్మ ॥౧౭॥

ప.వి:-హిరణ్మయేన, పాత్రేణ, సత్యస్య, అపిహితమిత్యపి + హితమ్, ముఖమ్, యః, అసౌ, ఆదిత్యే, పురుషః, సః, అసౌ, అహమ్, ఓ౩మ్, ఖమ్, బ్రహ్మ. ॥౧౭॥

పదార్థః:-(హిరణ్మయేన) జ్యోతిర్మయేన (పాత్రేణ) రక్షకేణ (సత్యస్య) అవినాశినః యథార్థస్య కారణస్య (అపిహితమ్) ఆచ్ఛాదితమ్ (ముఖమ్) ముఖవదుత్తమాఙ్గమ్ (యః) (అసౌ) (ఆదిత్యే) ప్రాణే సూర్యమణ్డలే వా (పురుషః) పూర్ణఃపరమాత్మా (సః) (అసౌ) (అహమ్) (ఓ౩మ్) యోఽవతి సకలం జగత్తదాఖ్యా ఖమ్ ఆకాశవద్ వ్యాపకమ్ (బ్రహ్మ) సర్వేభ్యో గుణకర్మస్వరూపతో బృహత్.॥౧౭॥

అన్వయః:- హే మనుష్యా! యేన హిరణ్మయేన పాత్రేణ మయా సత్యస్యాపిహితం ముఖం వికాశ్యతే యోఽసావాదిత్యే పరుషోఽస్తి సోఽసావహం ఖమ్బ్రహ్మాస్మ్యో౩మితి విజానీత.॥౧౭॥

భావార్థః:-సర్వాన్మనుష్యాన్ ప్రతీశ్వర ఉపదిశతి. హే మనుష్యా! యోఽహమత్రాస్మి స ఏవాన్యత్ర సూర్యాదౌ యోఽన్యత్ర సూర్యాదావస్మి స ఏవాఽత్రాఽస్మి సర్వత్ర పరిపూర్ణః ఖవద్వ్యాపకో న మత్తః కిఞ్చిదన్యద్ బృహదహమేవ సర్వేభ్యో మహానస్మి మదీయం సులక్షణపుత్రవత్ ప్రాణప్రియం నిజస్య నామ ఓ౩మితి వర్తతే యో మమ ప్రేమసత్యాచరణ భావాభ్యాం శరణం గచ్ఛతి. తస్యాన్తర్యామిరూపేణాహ మవిద్యాం వినాశ్య తదాత్మానం ప్రకాశ్య శుభగుణకర్మస్వభావం కృత్వా సత్యస్వరూపావరణం స్థాపయిత్వా శుద్ధం యోగజం విజ్ఞానం దత్వా సర్వేభ్యో దుఃఖేభ్యః పృథక్కృత్య మోక్షసుఖం ప్రాపయామీత్యో౩మ్.॥౧౭॥

పదార్థము :- ఓ మానవులారా! జ్యోతిఃస్వరూపుడను (పాత్రేణ) రక్షకుడనునగు నాచే ఏ (సత్యస్య) అవినాశి, యథార్థమునగు కారణముయొక్క (అపిహితమ్) ఆచ్ఛాదితమైయున్నదో (ముఖమ్) ముఖమువంటి ఉత్తమాంగమును ప్రకాశమొనర్చబడుచున్నదో (యః) ఏ (అసౌ) ఆ (ఆదిత్యే) ప్రాణము లేక

సూర్యమండలమునందు (పురషః) పరిపూర్ణుడగు పరమాత్మయున్నాడో (సః) అట్టి (అసౌ) పరోక్షరూపుడనగు (అహమ్) నేను (ఖమ్) ఆకాశమువలె వ్యాప్తమైయుండి (బ్రహ్మ) అన్నిటికన్న గుణకర్మ స్వభావములం దధికుడను (ఓ౩మ్) సర్వరక్షకుడను. నా ముఖ్యనామము ''ఓ౩మ్'' అని గ్రహించుడు.॥౧౭॥

భావార్థము :- సర్వమానవులయెడ పరమేశ్వరు డిట్లుపదేశించుచున్నాడు, ఓ మానవులారా! ''ఏ నేను ఇచ్చటనున్నానో అట్టి నేను ఇతరత్ర సూర్యాదిలోకములందును, అన్యస్థానములగు సూర్యాదులందునున్నాను'', ఆ నేను ఇచ్చటను యున్నాను. పరిపూర్ణాకాశమువలె వ్యాపకుడనగు నాకన్న గొప్పదేదియునులేదు. నేనే సర్వము కన్న గొప్పవాడను. నాయొక్క సులక్షణములతో గూడిన పుత్రులవలె ప్రాణములకన్న ప్రియమైన నా నిజనామము ''ఓ౩మ్'' యైయున్నది. ప్రేమ, సత్యాచరణ భావముతో ఎవరు నా శరణమును కోరుదురో వారిని అంతర్యామిరూపమున నేను వారి అవిద్యను నశింపజేసి వారి యాత్మలను ప్రకాశితమొనర్చి శుభగుణకర్మస్వభావములు గలవిగా నొనర్చెదను. మరియు సత్యస్వరూపావరణమును స్థిరపరచి యోగముచే లభించినట్టి శుద్ధవిజ్ఞానమును ప్రసాదించి సకల సంకటములనుండి, దుఃఖములనుండి వేరుగా నుంచి మోక్షసుఖమును ప్రాప్తింపజేయుదును. ఇతి. ॥౧౭॥

17. O men, by Me, the Resplendant Protector, is covered the face of Eternal Cause, The Matter. The Spirit yonder in the Sun, that spirit dwelling there am I. I am vast like the atmosphere, Greatest of all in merit, action, and nature am I. Om is My name!.

